
మోహిని

అరవై ఎనిమిది సంవత్సరాల తెలుగు సినిమా ప్రస్థానం



ఆంధ్రప్రభ

విశేష ప్రచురణ 1999

రెండవ భాగం

చందన బ్రదర్స్ ప్యాట్నీ సెంటర్ చందన బ్రదర్స్ ప్యాట్నీ సెంటర్



తరతరాల నమ్మకానికి
సరికొత్త రూపం
క్రొత్త
FAROOKY
RED
TOOTH
POWDER
Nature's dental care
Strong Teeth
& Healthy Gums
ఫారూఖి
ఎర్ర
పండ్ల పొడి
75
ఏడున్నర
దశాబ్ధాల
నమ్మకం
ఒక నాణ్యమైన ఉత్పాదన
ఖార్ఖానా జిందా తిలిస్మాత్
అంబర్‌పేట, హైదరాబాద్—5 0 0 0 0 1 3. ఆం.ప్ర.

68 సంవత్సరాల

తెలుగు సినిమాపై ఆంధ్రప్రభ

వెలువరిస్తున్న ప్రత్యేక సంచికకు

శుభాకాంక్షలు !

తెలుగు చలన
చిత్ర నిర్మాతల మండలి

TELUGU FILM PRODUCERS COUNCIL

(Regd. under Socities Registration act of 1860)

605, Anna Salai, Chennai - 600 006. Hyderabad Office : Room NO. 15, Film Nagar Co-operative, Housing Society Complex, Jubleehills, Hyderabad.

12




58



93






వెల రూ. 30
(రెండు భాగాలు కలిపి)

100




154


159

ఆంధ్రప్రభ

సంపాదకుడు
వి. వాసుదేవ దీక్షితులు

నిర్వహణ
టి. రఘురాములు

డిజైనింగ్, ముఖ పత్రరచన
సూర్య


సలహాదార్లు
కల్లూరి భాస్కరం
బి.ఎస్. రామకృష్ణ

బిజినెస్ మేనేజర్
వెంకట్ డి. రావు


రచనా సహకారం
గౌతమ్, భగీరథ, సతీష్, విశ్వనాథ్, విజయకుమార్

చిత్రాలు అందించిన హస్తాలు
గీతా సుబ్బారావు, సంజయ్ కిషోర్, గడియారం శ్రీను

Printed and Published by **H.R.S. Manian** on behalf of Express Publications (Madurai) Ltd., at Express Press, 1-2-528 to 591, Lower Tank Bund Road, Domalguda, Hyderabad - 500 029. Ph : 3223586.
Editor : **V. Vasudeva Deekshitulu**



'ప్రతిజ్ఞ' చిత్రం షూటింగ్‌లో కొత్తహీరో కాంతారావుకు గుర్రం మీద నుండి సీన్ వివరిస్తున్న హెచ్.ఎం. రెడ్డి



సాక్షిని, చెబుతున్నాను వినండి

స్వామి చిత్రానంద

ఈ వ్యాసకర్త హెచ్.ఎం. రెడ్డి గారి దగ్గర సహాయ దర్శకునిగా సినీ జీవితం ప్రారంభించి ఆదుర్తి, బాపు వంటి మహామహుల దగ్గర పనిచేసిన కురువృద్ధులు. స్వామి చిత్రానంద అనే కలం పేరుతో పత్రికా వ్యాసాలు రాసే ఈ సినీ రంగ సీనియర్ అసలు పేరు కె.వి. రావు.

అది 1950 సం॥ హెచ్.ఎమ్. రెడ్డిగారు దర్శకత్వం వహించిన ఆఖరి చిత్రం రోహిణీవారి 'నిర్దోషి' విడుదలైన సంవత్సరం.

ఆ చిత్రం విడుదల సందర్భంగా ఆ చిత్రానికి సహాయ దర్శకుడుగా పని చేసిన టి.కృష్ణ (ఈయన తర్వాత దర్శకుడై ఖైదీ బాబాయ్, మంచి బాబాయ్ చిత్రాలు తీశారు. ఈయన ఎడిటర్ కూడా) సికింద్రాబాద్ వచ్చారు. ఆ చిత్రానికి డిస్ట్రిబ్యూటర్స్ (పూర్ణాపిక్చర్స్) చేసిన పబ్లిసిటీ ఏర్పాట్లు చూసి మెచ్చుకుని పబ్లిసిటీ-ఇన్-ఛార్జి శ్రమను-ప్రతిభను మెచ్చుకుంటూ రెడ్డిగారికి వుత్తరం రాశారు. అప్పుడు రెడ్డిగారు, తమ గుంతకల్లు డిస్ట్రిబ్యూషన్ ఆఫీసుకు మేనేజర్‌కోసం వెతుకుతున్నారు. డిస్ట్రిబ్యూషన్‌లో అనుభవం వున్న ఈ 'పబ్లిసిటీ ఇన్‌ఛార్జి'ని ఆ గుంతకల్లు ఆఫీసుకు మేనేజర్‌గా తీసుకుంటానని పూర్ణా పిక్చర్స్ వారిని అడిగి తీసుకున్నారు.


కాని- ఆ గుంతకల్లు మేనేజర్- రెడ్డిగారితో "సార్! నేను కొత్తగా పెళ్లి చేసుకున్నాను. నన్ను ఉద్యోగంలోంచి తీసేస్తే, నేనూ నా పెళ్లాం ఏం కావాలి." అని ప్రాధేయపడగా - ఈ పబ్లిసిటీ ఇన్‌ఛార్జిని తమ సెక్రటరీగా వుండమన్నారు.

ఆ సెక్రటరీ చేయవలసిన పనులు :- రెడ్డిగారు రమ్మన్న సమయానికి ఇంటికి రావడం- ఆనాడు వారు చేయవలసిన పనులు రాసుకుని టైం ప్రకారం వారికి గుర్తు చేయడం, అంతే.

కొన్నాళ్ల తర్వాత రెడ్డిగారి ప్రొడక్షన్ మేనేజర్ సెలవు పెట్టడం చేత- ఈ సెక్రటరీని ఆఫీస్ ఇన్‌ఛార్జిగా వేశారు. అవి 'ప్రతిజ్ఞ' - (1952) బీదల ఆస్తి (1952) చిత్రాల షూటింగు జరుగుతున్న రోజులు.

ఆ సెక్రటరీ ఆ చిత్ర సహాయ దర్శకునికి కొన్ని పనులు చెప్పగా అతను చెయ్యలేదు పైగా - ఆ సెక్రటరీ నాకు చెప్పలేదని రెడ్డిగారితో అన్నారు.

'ఆ సెక్రటరీ అబద్ధం చెప్పడు. అతన్ని నేను ఆర్నెల్లు పరీక్ష చేశాను.నిజం చెప్పు' అన్నారు



'వంశవృక్షం' సెట్‌లో బాపూ తదితరులు

"మీకు నాకు బేధాభిప్రాయాలొచ్చాయి. నామీద మీకు నమ్మకం లేదు. ఈ పరిస్థితుల్లో నేను డైరెక్ట్ చేయలేను. మీరు మరొకర్ని పెట్టుకోండి. వారితో నేను తీసిన చిత్రం గురించి అవసరమైతే చర్చిస్తాను" అన్నారు. ఇవ్వవలసిన పారితోషికం ఇవ్వక్కర్లేదు- నేను నియమించిన సిబ్బందిని మాత్రం తీసెయ్యకండి" అని తప్పుకున్నారు సి.ఎస్.రావు.

రెడ్డిగారు.

సహాయ దర్శకుడు తాను చెప్పిందేనిజం అన్నాడు. కాని మిగతా సిబ్బంది- సహాయదర్శకుడు చెప్పింది అబద్ధం అన్నారు.

వెంటనే రెడ్డిగారికి కోపం వచ్చింది. సహాయ దర్శకుడితో 'నువ్వు అబద్ధం చెప్పడం- పాపం. పైగా ఆ తప్పును ఇంకోడి మీదకు తోయడం మహాపాపం' అని అతడిని వెంటనే ఉద్యోగంలోంచి తీసేసి సెక్రటరీని సహాయ దర్శకుడిని చేశారు.

అలా సహాయ దర్శకుడైన ఆ సెక్రటరీ - బీదల ఆస్తి చిత్రంతోపాటు వద్దంటే డబ్బు చిత్రానికి కూడా పని చేశాడు. ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం ఆరు గంటల వరకూ బీదల ఆస్తి, షూటింగు. సాయంత్రం ఆరు గంటల నుంచి రాత్రి ఒంటి గంట వరకూ వద్దంటే డబ్బు షూటింగు. ఆ సహాయ దర్శకుడు అలాగే పని చేసేవాడు. అతని శ్రమను గుర్తించిన రెడ్డిగారు ఓసారి అతడిని పిలిచి ఓ కాగితం ఇచ్చి-

'దీన్ని ఇంటికి వెళ్లాకా, మీ ఆవిడ ముందు చదువు' అన్నారు.

ఆ సహాయ దర్శకుడు ఆ కాగితం మడతను జేబులో పెట్టుకుని వెళ్తుంటే-

'యూ, ఫెలో! ఇక్కడ చదువు' అన్నారు.

అందులో-

'నీజీతం - వంద నుంచి వందేభైకి పెంచాను. గత నెల ఏభై క్యాషియర్ దగ్గర తీసుకో' అని ఉంది.

అంతవరకూ నెలకు ఆ సహాయ దర్శకుడికి - ఎడ్వాన్సు కట్ పోగా నెలకు రు. 85/- వచ్చేది. ఇప్పుడు ఆ కట్ చెల్లిపోగా ఒక్కసారిగా జీతం రెండింతలు చేతికి వచ్చింది. సహాయ దర్శకుడి ఆనందానికి అవధుల్లేవు.

సిబ్బందికి ఇస్తానన్న జీతం, ఇస్తానన్న రోజుకు ఇవ్వడం రెడ్డిగారికి అలవాటు.

'ప్రతిజ్ఞ' చిత్రంలో మహారాజు పాత్రకు పొదిలి కృష్ణమూర్తి అనే నటుణ్ణి తీసుకున్నారు. అడ్వానుకూడా ఇచ్చారు.

కాని - ఆ నటుడు మొదటి రోజు షూటింగులో ఏమీ చేయలేకపోయాడు. డైలాగు చెప్పలేకపోయాడు. ముచ్చెమటలూ పోశాయి. దుస్తులు తడిసిపోయాయి. వెంటనే శ్రీరెడ్డిగారు అతనితో -

"మిస్టర్ కృష్ణమూర్తి! షూటింగు మానేద్దాం. సాయంత్రం ఆఫీసులో కలుద్దాం' అని షూటింగు ఆపేశారు.

సాయంత్రం ఆఫీసులో ఆ నటుణ్ణి కలిశారు.

'మిస్టర్ కృష్ణమూర్తీ! నువ్వేమీ చేయలేకపోయావు. నేను మరో నటుణ్ణి తీసుకుంటాను. నువ్వు ఒప్పుకోవాలి. బట్ - ప్రతినెలా 10తేదీన ఆఫీసుకు వచ్చి నీ జీతం తీసుకో' అన్నారు.

ఆ నటుడు అలాగే నెలనెలా ఆరు మాసాలపాటు జీతం (500/-) తీసుకున్నారు.

సిబ్బందిని నవ్విస్తూ తాను నవ్వుతూ పని చేయడం రెడ్డి గారికి అలవాటు. ఎప్పుడైనా రాత్రులు పని చేయవలసి వస్తే 'యు.ఆర్.ఏ. బాచిలర్ టు నైట్' (రాత్రికి బ్రహ్మచర్యం అవలంబించు) అనేవారు.

ఆ బ్రహ్మచారి గాని, కొత్త పెళ్లి కొడుకుగానీ, నవ్వుతూ పని చేసేవారు.

వారి రోహిణీ స్టూడియోలో క్యాంటీన్ వుండేది. దానిలో సిబ్బంది ఇష్టప్రకారం వంటకాలు చేయించేవారు. ఎప్పుడూ నవకాయ పిండివంటలతో విందు భోజనాలు. రెడ్డిగారిది చాలా పెద్ద కుటుంబం. ప్రతి నెలా ఎవరో ఒకరి పుట్టినరోజు వస్తూ వుండేది. ఆ రోజు సిబ్బంది అందరికీ విందుభోజనాలు. రెడ్డిగారి భార్య స్వయంగా వడ్డించేది!

"ఎన్నో నెలా?' అని అడుగుతూ వుండేవారు.

'ఆరోనెల' అని సమాధానం.

'నీ పాపకి కాదు' - మీ ఆవిడకి అనేవారు ఆవిడ.

కథా చర్చల్లో సహాయ దర్శకుడు మొహమాటపడి నోరు విప్పకపోతే -

'ఏం మాట్లాడవ్-నువ్వేం అనుకుంటున్నావ్?" అని రెచ్చగొట్టి మాట్లాడించేవారు హెచ్.ఎం. రెడ్డి.

Introducing

SUJI CEMENT

to build a strong future



Dealership enquiries solicited

Marvels of Mushrooms

for the First Time in India

Every bite peps you up



Mushroom Biscuits, Mushroom Tea, Mushroom Pickles, Conned White Button Mushroom



As a visionary Mr.Kaveti Prasad Chairman and Managing Director has always envisioned future trends. Be it in the export led Agro Products, or the implementation, of state of the art technologies. His global focus has made SUJI GROUP a force to reckon with, all over the world

Produced & Marketed by

SUJI CEMENTS INDIA LIMITED

SUJI FOODS INDIA LIMITED (SUJI EXPORTS)

Corp. Office: 5th Floor, Palace Heights Building, Abids, Hyderabad-AP. INDIA Phones : 230301, 243907, 231474,231463. Fax:(091.40) 230301

తన అభిప్రాయాన్ని చెప్పేవాడు సహాయ దర్శకుడు. కొన్ని సందర్భాల్లో అతను రచయితతో ఏకీభవించకపోతే-

'మిస్టర్ కవీ ! వాడిని ఒప్పించు' అనేవారు. సహాయదర్శకుడు నిర్భయంగా తన అభిప్రాయాన్ని చెప్పాలి. తాను తీసిన షాట్ నచ్చకపోతే-

'నువ్వెలా తీస్తావ్?' అని అడిగి అతన్నే తీయమనేవారు!

షూటింగ్ ముగిసిన తర్వాత ఆయన ఎప్పుడూ వెంటనే వెళ్లేవారు కారు. సిబ్బంది ఏఏ కార్లలో ఎలా వెళ్తారో తెల్సుకుని మరీ వెళ్లేవారు.



పాటల చిత్రీకరణలో కూడా ఆయన ధోరణి ఆయనదే! ఎప్పుడూ పల్లవీ చరణాలు ముందు షూట్ చేసేవారు- ఆ తర్వాతనే తీసేవారు "టైమ్ చాలకపోతే మ్యూజిక్ కట్ చేద్దాం" అనేవారు ఆదుర్తి. కాని అలా ఎన్నడూ జరగలేదు.

ఆయన ఇల్లు చేరగానే. ' ఆ కారు వచ్చిందా? వాళ్లంతా వెళ్లారా?' అని అడిగేవారు.

నిర్మాతా,సిబ్బందీ ఒక కుటుంబంలా ఉండేవారు.

'తన బలం నమ్ముకుని చిత్రం తీయాలిగాని, తారాబలం నమ్ముకుని కాదు' అనే రెడ్డిగారు తారాబలంతో ప్రారంభించిన 'గజదొంగ చిత్రం పూర్తి కాకుండానే 1960 జనవరి 14న కన్నుమూశారు.

★ ★ ★

సి.యస్. రావుగారు 'ఆడపెత్తనం' చిత్రానికి మొదట దర్శకుడు. ఆయనకూ, నిర్మాతలకూ భేదాభిప్రాయాలు వచ్చాయి. ఆయనకు చెప్పకుండానే ఓ రోజు షూటింగు కాన్సిల్ చేశారు. ఆయన స్టూడియోకి వచ్చిన తర్వాతగాని ఆయనకు షూటింగు లేదని తెలియలేదు. ఆ మర్నాడు ఆయన నిర్మాతలను కలిసి-

"మీకు నాకు బేధాభిప్రాయాలొచ్చాయి. నామీద మీకు నమ్మకంలేదు. ఈ పరిస్థితుల్లో నేను డైరెక్ట్ చేయలేను. మీరు మరొకర్ని పెట్టుకోండి. వారితో నేను తీసిన చిత్రం గురించి అవసరమైతే చర్చిస్తాను" అన్నారు. ఇవ్వవలసిన పారితోషికం ఇవ్వక్కర్లేదు- నేను నియమించిన సిబ్బందిని మాత్రం తీసెయ్యకండి" అని తప్పుకున్నారు సి.యస్.రావు.

ఆతర్వాత మిగతా చిత్రాల్ని ఆదుర్తి డైరెక్ట్ చేశారు. కొన్నేళ్ల తర్వాత ఆదుర్తిగారు మరణించడంతో సగంలో ఆగిపోయిన 'క్షేత్రయ్య' చిత్రాన్ని రావుగారు పూర్తిచేశారు.

★ ★ ★

ఆదుర్తి సుబ్బారావుగారు స్వతహాగా ఫిలిం ఎడిటర్. తర్వాత దర్శకుడై, నిర్మాతగా కూడా మారారు. ఆయన ఒకప్పుడు రచయిత కూడా. ఆయన బొంబాయిలో వున్న రోజుల్లో 'వనరాణి' అనే చిత్రానికి ఓ పాట కూడా రాశారు - 'హారతి' అనే పత్రికకు సంపాదకుడుగా పనిచేశారు.

ఆయన దర్శకత్వం వహించే 'అమర సందేశం' (1954) (అమరనాథ్, జా. శ్రీ రంజని, పద్మిని) చిత్రానికి ఆయన భాగస్వామి కూడా. (డిబి నారాయణ, యస్ భావనారాయణ ఇతర భాగస్వాములు), ఆ చిత్రంలో ఆయన ప్రతిభను గుర్తించిన అన్నపూర్ణా పిక్చర్స్ వారు తోడికోడళ్లు (శరత్ నవల 'నిష్కృతి' ఆధారంగా) చిత్రానికి దర్శకుడుగా తీసుకున్నారు. ఆ తర్వాత వారు తీసిన చాలా చిత్రాలకు ఆయన దర్శకత్వం వహించారు. ఆ రోజుల్లో చిత్రాలను తెలుగు తమిళ భాషల్లో నిర్మించేవారు. వారి చిత్రాలకు చాలా వరకు ఆత్రేయ సంభాషణలు రాసేవారు. పూర్తి స్క్రిప్టు షూటింగుకు కొన్ని మాసాలు ముందుగానే సిద్ధం చేసేవారు. వారి మాటల్లో ఒక్క అక్షరం కూడా మార్చేవారు కాదు. ఏ నటుడైనా తమ సౌలభ్యం కోసం మార్చాలని చూసినా, యథాలాపంగా మార్చబోయినా అంగీకరించేవారు కాదు. రాసిన మాటల్ని రాసినట్టు చెప్పాల్సిందే! (ఆ మాటల్ని ఎలా చెప్పాలో, ఆత్రేయగారే ఎర్ర సిరాతో స్క్రిప్టులో ఎడమ పక్కన రాసేవారు)

అన్నపూర్ణ సంస్థలో సహాయ దర్శకుడు నెల జీతం మీద పనిచేసే శాశ్వత సిబ్బందిలో భాగం. ఇప్పటిలాగా, చిత్రం పూర్తి కాకుండానే, తడిని సంప్రదాయం లేదు. షూటింగు ప్రారంభం ముందు విడుదలైన తమిళ, హిందీ చిత్రాలను చూడ్డం - వాటి కథను గుర్తుంచుకోవడం అతడు చేయవలసిన పనులు. వాటి పోలికలు తీయబోయే చిత్రంలో రాకుండా జాగ్రత్త పడడం కోసమే అదంతా ! ఆ సన్నివేశాలను కాపీ చేయడానికి కాదు.

చిత్రం విడుదలైన తర్వాత సహాయ దర్శకుడు ప్రతి పట్టణం వెళ్లి, అక్కడ ప్రేక్షకుల స్పందన ఎలా ఉన్నదీ తెలుసుకునేందుకు ప్రేక్షకులతో కలిసి సినిమా చూసి రావాలి. పబ్లిసిటీ ఏర్పాట్లు చూడాలి. ఆ విధంగా నెల్లూరు నుంచి శ్రీకాకుళం వరకూ విడుదలైన అన్ని కేంద్రాలు చుట్టి రావాలి.

అన్నపూర్ణావారి చిత్రాలకు ఎక్కువగా పని చేయడం. ఆ చిత్రాల్లో సావిత్రి నాయికగా వుండడం యాదృచ్ఛికంగా వున్నా ఆయన మాత్రం "నాకు ఇద్దరు అక్కయ్యలు వుండేవారు. అన్నపూర్ణ, సావిత్రి అని - వారు పోయారు - అంచేత నాకు ఈ అన్నపూర్ణనీ, సావిత్రినీ భగవంతుడు ప్రసాదించాడు" అనేవారు.

ఆయన బయట చిత్రాలకు కూడా దర్శకత్వం వహించేవారు. ఓసారి సీను కాగితం చదివి (అది రాసినది ఆత్రేయ కాదు) ఆ సంభాషణల్లో కొన్నింటికి పక్కన అంకెలు వేసి - ఆ అంకెల క్రమంలో చదవమన్నారు.

సహాయ దర్శకుడు చదివారు.

"ఇది బాగుందా? ఆ రచయిత రాసింది బాగుందా?"

"ఇదే బాగుందండి"

"ఆ కవి రాసింది ఏమన్నా పోయిందా?"

"ఏం లేదండి"

"ఆ విషయం ఆయనకి ఫోన్ చేసి చెప్పు ఆయన 'సరే' అన్న తర్వాత సీన్ తీద్దాం' అన్నారు.

ఫోన్ చేసి కవిగారి అనుమతి పొందిన తర్వాత ఆయన అనుకున్న ప్రకారం షూటింగ్ చేశారు.

నిర్మాత, దర్శకుడుగా ఆయన దృశ్యాన్ని ఎంత విపులంగా చిత్రీకరించినా, ఎడిటర్‌గా టేబిల్ ముందు కూచుంటే ఆ నిర్మాత దర్శకుడు వెనక్కి పోవాల్సిందే!

ఓసారి 'గాజుల కిష్టయ్య' (1976) చిత్రంలో ఎడిటింగ్ జరుగుతుంటే "ఈ ఆరు వందల అడుగుల్లో మనం ఏం చెబుతున్నాం? హీరో - జైలుకెళ్లాడని- అంతేగా? అది చెప్పడానికి జనాన్ని ఇంతసేపు తోమాలా? తీసెయ్. సీన్ మొత్తం పీకెయ్- ఎక్కడేనా జైలు నెట్ వుంటే చూడు అని- తానే సీను రాసుకుని 80 అడుగుల్లో ఓ దృశ్యాన్ని షూట్ చేశారు.

షూట్ చేసిన దృశ్యాన్ని చూసేప్పుడు - పునరాలోచన చేసి "ఇది ఎందుకు? ఇది లేకపోతే ఏం?" అని పదే పదే ఆలోచించేవారు. అనవసరం అని తోస్తే, ఆ దృశ్యాన్ని నిర్దాక్షిణ్యంగా తీసి కుప్పలో పడేసేవారు.

రచయిత ఆలోచనకూ, భావనకూ అమిత గౌరవం ఇచ్చేవారు.

గుణవంతుడు (1976) చిత్రానికి ఆత్రేయగారు రాసిన పల్లవి-

"సీతమ్మ నడిచింది రాముని వెంట
రాముడు వున్నాడు సీతమ్మ కంట"

చదివి-


"బ్రహ్మాండంగా వుందయ్యా- చరణాలు కూడా రాయమను- దీన్ని సినిమాలో ఎలా ఇరికిద్దామో తర్వాత ఆలోచిద్దాం" అని ఆ పాటకు సరిపోయే "ముందు" దృశ్యాన్ని సృష్టించి తీశారు!

పాటల చిత్రీకరణలో కూడా ఆయన ధోరణి ఆయనదే! ఎప్పుడూ పల్లవీ చరణాలు ముందు షూట్ చేసేవారు- ఆ తర్వాతనే సంగీతం తీసేవారు. "టైమ్ చాలకపోతే మ్యూజిక్ కట్ చేద్దాం" అనేవారు. కాని అలా ఎన్నడూ జరగలేదు.

★ ★ ★

ఎడిటర్ డైరెక్టర్ అక్కినేని సంజీవిగారు (ఎ.ఎల్.వి. ప్రసాద్‌గారి తమ్ముడు) ఆయన ధర్మదాత, ఇల్లాలు మొదలైన తెలుగు సినిమాలేగాక ఒరియా భాషలో సతీ అనసూయ (రోజా రమణి, చక్రపాణి) చిత్రం తీశారు.

తెలుగు స్క్రిప్టును దగ్గర వుంచుకుని దాన్నే ఎడిట్ చేస్తూ - ఒరియా స్క్రిప్టు రాయించారు. 23 రోజుల్లో షూటింగు పూర్తి చేశారు. 23వేల



'పద్దంటే డబ్బు' అవుట్‌డోర్ షూటింగ్ సందర్భంగా తీసిన ఈ ఫోటోలో ఎన్.టి.ఆర్., పేకేటి, షావుకారు జానకి, జమున, తంగవేలు, తదితరులతో సహాయ దర్శకుడు కె.వి. రావు (కింద కూర్చున్నవారు)

అడుగులు ముడి ఫిలిం వుపయోగించారు. ఎడిట్ చేయగా 11 వేల అడుగుల ఫిలిం నికరంగా తేలింది. చూసిన నిర్మాతలూ, డిస్ట్రిబ్యూటర్లూ చాలా బాగుంది అన్నారు, కాని 12వేల అడుగులు ఉంటేగాని సబ్సిడీరాదు. (అప్పుడు ఆంధ్రప్రభుత్వం రాష్ట్రంలో తీసిన ఏ భాషా చిత్రానికైనా సబ్సిడీ యిచ్చేది. అంచేత సీతారాములు తమ వనవాసకాలంలో అనసూయ ఆశ్రమానికి రావడం - అనసూయ వారికి అతిథ్యం ఇవ్వడం, వంటివి, మరిన్ని హాస్య దృశ్యాలు చిత్రీకరించి కలిపారు. చిత్రం ఘనవిజయం సాధించింది.

ఆ తర్వాత ఆయన విశాలి, మల్లమ్మకథ చిత్రాలకు దర్శకత్వం వహించారు. ఆయన దగ్గర పని చేసే సహాయకుల కష్ట సుఖాలను ఆయన గమనించేవారు.

★ ★ ★

తాతినేని రామారావుగారు ఎన్నో విజయవంతమైన చిత్రాలు- తెలుగు హిందీ భాషల్లో తీశారు.

కథాచర్చల్లో, సంభాషణల్లో చాలా ఎక్కువగా పాల్గొంటారు. నిర్మాతల సాధకబాధకాలకు దృష్టిలో ఉంచుకుంటారు.

యమగోల (1977) చిత్రానికి రామారావు గారిచ్చిన 22 రోజుల్లో వారి దృశ్యాలన్నీ పూర్తి చేశారు. అంతా ఆశ్చర్యపోయారు.

అదే చిత్రాన్ని హిందీలో 'లోక్ పర్‌లోక్' అని నిర్మించారు. అది కూడా ఓ ప్రణాళిక ప్రకారం జరిగింది. ఏ ఇబ్బందీ లేకుండా అనుకున్న నాటికి పూర్తి చేశారు.

★ ★ ★

రచయిత రాసిన దృశ్యానికి పూర్తి రూపకల్పన చేసుకుని షూటింగ్ ప్రారంభించే దర్శకులు బాపుగారు. పాటల రచనలూ వాటికి బాణీలు కూర్చడంలో బాపుగారు పూర్తిగా పాల్గొంటారు. పాటల చిత్రీకరణకు నృత్య దర్శకులు వున్నా - ఈయన ప్రమేయం లేకుండా ఏ పాటూ తీయడానికి వీల్లేదు. అందుకే వారి పాటల్లో పాత్రలు పాడుతున్నట్టు వుంటుందిగాని ఏ చిత్రంలో పాటనో తెచ్చి ఈ చిత్రంలో అతికించినట్టు వుండదు. ఆయన అనుకున్న టైముకు షూటింగు ప్రారంభం కావాలి. అవుట్ డోర్‌లో సూర్య కాంతి, ప్రదేశం అందచందాలు వీటికి ఎక్కువ ప్రాధాన్యత వుంటుంది.

రచయిత రాసిన దృశ్యాన్ని అక్షరం కూడ మార్చరు. ఆ దృశ్యాన్ని ఎన్నిషాట్సుగా తీయాలో ముందుగానే నిర్ణయించుకుని నటీనటుల హావభావాలను వారు బొమ్మల్లో ముందుగానే వేసుకుంటారు.

అందుకే ఆయన 'స్టోరీ బోర్డ్' చూసిన మిథున్ చక్రవర్తి -

'ఆ బొమ్మల్ని కాపీ చేయగలిగితే మాది ఉత్తమ నటన అవుతుంది' అనేవారు. బాపుగారి మీద ఆయనకు అత్యంత గౌరవం.

వంశవృక్షం (1980) చిత్రాన్ని

హరిశ్చంద్రారెడ్డిగారు నిర్మించారు. నిర్మాణ కాలంలో 30 రోజుల్లో ఎవరికి ఏ యాక్సిడెంట్ జరిగినా నష్ట పరిహారం వచ్చేలా ఇన్సూరెన్స్ చేశారు!

అనిల్ కపూర్ ఆ చిత్రంలో హీరో. అతనికి తెలుగు అసలు రాదు. అతనిలోంచి అద్భుతనటన రాబట్టారు. బాపుగారి దర్శకత్వంలో అతను హిందీలో ఓ సాత్ దిన్ (రాధా కళ్యాణం) మొహబత్ (పెళ్లి చూపులు) చిత్రాల్లో నటించారు.

నటిని గాని, నటునిగాని చూడగానే తన పాత్రకు సరిపోతారా లేదా అని ఇట్టే పసిగడతారు బాపుగారు. బాపు ఆ విధంగా - వంశ వృక్షంలో లలితా సుబ్బలక్ష్మి కోన మధుసూధనరావులకు ముఖ్యపాత్రలిచ్చారు.

బాల నటీనటులతో పని చేయడం చాలా సరదా. బాపుగారికి బాలరాజుకథ(1969)లో మాస్టర్ ప్రభాకర్‌ను ఉత్సాహపరుస్తూ - పందెం వేశారు. మొదటి టేకు ఒకే చేస్తే - పది రూపాయలు ఇస్తా అన్నారు.

బాగా తనలో తాను డైలాగుచెప్పుకుని- మొదటి టేకు ఒకే చేశాడు ప్రభాకర్.

మర్నాడు మళ్లీ - పందెం వేస్తారా అంకుల్? అని అడిగేవాడు ప్రభాకర్.

'ఓసాత్ దిన్' (1984) చిత్రంలో ఓ మార్వాడీ దుకాణంలో షూటింగు జరుగుతుంటగా - బాల నటుడు మాస్టర్ రాజు

"అంకుల్! ఆ మార్వాడీ వేషం మీరు వెయ్యండి డైరెక్టర్ వేషం వేస్తే పిక్చర్ హిట్" అని ఆయన్ని ఒప్పించాడు. ఒకే ఒక షాట్‌గా తీసిన ఆ దృశ్యంలో శ్రీ బాపుగారు కనిపిస్తారు- చిన్న పిల్లల మాట అంటే ఆయనకి వేదవాక్కు.

గోదావరి నదికి, రాజమండ్రి నగరానికి శ్రీ బాపుగారికి అవినాభావ సంబంధం వుంది. ఆ ప్రాంతాల్లో ఆయన చాలా చిత్రాలు తీశారు.

త్యాగయ్య (1981) చిత్రం కోసం కుంభకోణం వెళ్లి అక్కడ కావేరి తీరాన సెట్ వేసి షూట్ చేసినా, కొన్ని పత్రికలు-

"గోదావరి ఒడ్డున షూట్ చేసి, కావేరి అనుకోమన్నారు" అని రాశాయి.

బాపుగారి భాగస్వామి - రచయిత శ్రీ ముళ్లపూడి వెంకటరమణ గారు. వీరికి గోదావరి అన్నా, పాపి కొండలు అన్నా భద్రాచలం అన్నా మహాప్రీతి. చాలా స్క్రిప్టులను గోదావరి లాంచిలో వెళ్తూనే రాశారు. నిర్మాతగా వీరికి ఓ అలవాటు ఉంది. చిత్రం విడుదలకు ముందే, తాము ఇవ్వవలసిన బాకీలు - నటీ నటులకూ, టెక్నీషియన్లకూ ఇచ్చేయడం - వీరంతా సంతోషించిన తర్వాతే చిత్రం విడుదల చేసేవారు. 'గోరంత దీపం' విడుదలైన చాలా సంవత్సరాల తర్వాత 1987లో వాణిశ్రీ, శ్రీధర్‌లకు మరికొంత పైకం మళ్లీ పంపారు. 'ఆ చిత్రంలో మీకు తక్కువ ఇచ్చాను' అని వివరిస్తూ. సిబ్బంది వసతి సౌకర్యాలు, భోజన సదుపాయాలూ చూడ్డంలో వారిది పెట్టింది పేరు. ఏ పూట ఏ కూరలు వండాలి - ఎలా వండాలి అని, చాలా నిర్దుష్టంగా ఆలోచించి చేయించేవారు. బాపు, శ్రీ రమణ. ఇద్దరూ భోజన ప్రియులే ! షూటింగు రోజుల్లోనూ, ఆఫీసులోనూ ఎప్పుడూ విందు భోజనాలే ! అంతా ఒకటే పంక్తి' ఒకటే భోజనం.

'పెళ్లి కొడుకు' చిత్రం షూటింగు రాజమండ్రిలో జరుగుతుండగా ఒకరోజు బంద్ వచ్చింది. షూటింగ్ జరపడానికి వీల్లేదు. అంచేత ఖాళీగా హోటల్ గదుల్లో కూచోడం ఏమిటని - బంద్ టైమ్‌కు ముందుగానే అందర్నీ లాంచి ఎక్కించి, గోదావరిలో ప్రయాణం చేయించారు. ఓ చక్కటి తిన్నెమీద షామియానా వేసి - అందరికీ మధ్యాహ్నం విందు భోజనం ఏర్పాటు చేశారు. యూనిట్ అంతా అక్కడ సాయంత్రం వరకు విహరించి - చల్లబడ్డాక టిఫిన్లు చేశాక బయల్దేరి చీకటి పడేసరికి - రాజమండ్రి చేరారు. మర్నాడు షూటింగు మామూలే ! బాపుగారు నటీ నటులను కెమెరాలు చూడొద్దు, "ఎదురుగా వున్న పాత్రనే చూడాలి" అంటారు. మిగతా డైరెక్టర్లంతా కెమెరా చూడమంటారు. మాకు అది అలవాటు. వీరిదగ్గర కెమెరా చూస్తే తిట్లు. రెండు రోజులు వీరి వద్ద పనిచేసి మరో దర్శకుడి వద్ద పని చేస్తూ, కెమెరా చూడకపోతే తిట్లు - మా బతుకంతా తిట్లు" అని వాపోయాడు ఓ నటుడు.

ఓ నటుడు పేకాట్లో వుండి - షాటుకు ఆలస్యంగా వచ్చారు.

" సారీ అండీ" అన్నారు బాపుగారితో

"ఆ స్టేజి దాటిపోయింది"- అన్నారు ముక్తసరిగా బాపుగారు. (అంటే నటుడు అంత లేటుగా వచ్చారు) మర్నాడు షూటింగుకు సమయానికి వచ్చిన ఆ నటుడు బాపుగారి మాటల్లో వ్యంగ్యం అందరికీ చెప్పాడు.

రీ-రికార్డింగ్ - మిక్సింగ్‌లకు బాపుగారు చాలా శ్రద్ధ చూపిస్తారు. (వీరి చిత్రం కన్నప్పకు నేషనల్ అవార్డు వచ్చింది) వారి దగ్గర వున్న సౌండ్ ఎఫెక్ట్స్, సంగీతం బిట్స్ సిద్ధం చేసుకుని మిక్సింగ్‌కు వస్తారు. వీరి 'హోంవర్క్'కు రికార్డిస్టులే నిర్ఘాంతపోతారు.

కాని ఇప్పుడు చిత్రాలు ఎలా తయారవుతున్నాయి? తణుకులో షూటింగు జరుగుతుంటే, నర్సాపూర్ పేసింజర్లో వచ్చే సంభాషణలను భీమవరం నించి తెచ్చుకోవలసి వస్తోంది. ఈ సౌకర్యం లేకపోతే, ఫాక్స్ చేస్తున్నారు. కథా చర్చలు అర్ధరాత్రి షూటింగు ముగిసిన తర్వాత టెలిఫోన్లలో జరుగుతున్నాయి.

'కథ ఎవరిది?' అని అడగడం లేదు.

'ఎంతకి కొన్నారు?' అని అడుగుతున్నారు

తెలుగు భాష రాని నటీ నటులు వస్తున్నారు. వారికి ఎవరో గాత్రదానం చేస్తున్నారు. వారికి 'ఉత్తమ నటన'కు బహుమతి ఇస్తున్నారు. కాని - ఈ గాత్రధారులకు చాలా కాలం వరకూ గుర్తింపు రాలేదు. ఈ మధ్యనే గాత్రధారణకు బహుమతులు ప్రకటించింది ప్రభుత్వం.

కాని, గాత్రధారణ చేసే మిగతా వారి పరిస్థితి అంతంత మాత్రమే ! వారికి రావలసిన పారితోషికం చిత్రం విడుదలకు ముందు ఇస్తారట! ఆ చిత్రం విడుదల అవకపోతే ?

ఆనాడు - చిత్ర నిర్మాణం ఎంతకాలం పట్టుతుంది, పారితోషికం ఎంత అని నిర్మాత ముందుగానే చెప్పేవారు. ఆ విధంగా నిర్మాణం జరిగేది. పారితోషికం అనుకున్నట్టు ముట్టేది.

కాని - నేడు - ఎంత ఇస్తారో, ఎప్పుడు ఇస్తారో ఎవ్వరికీ తెలియదు.

'డబ్బు అడిగితే - మీ నోరు పడిపోతుందా - ఇస్తే, మా చెయ్యిపడిపోతుందా" అన్నట్టు ప్రవర్తిస్తున్నారు కొందరు నిర్మాతలు - శ్రమించే వారెందరో ఉన్న పరిశ్రమ ఇది. అన్ని విధాలా కష్ట నిష్టూరాలకూ తలవంచి పనిచేస్తున్నారు టెక్నీషయన్లు. ఇది వరకు 'ఈ చిత్రం నాది' అన్న ధీమాతో నిర్మించేవారు. కాని ఇప్పుడు - ఈ చిత్రం మీది పూర్తయింది - కొనుక్కు పట్టుకెళ్లండి' అంటూ తీస్తున్నారు. 'మీరు సినిమా బాగా తీశారు' అనేవారు చూసినవారు -

నేడు 'మా సినిమా బాగా వచ్చింది' అంటున్నారు నిర్మాతలు.


ఇంట్లో గోడకి వున్న ఫోటోను చూసినవారు ఆ ఫోటో ఎవరిదండీ? మీ నాన్నగారిదా?' అని అడగాలి- అలా అడిగితే ఫోటోలో ఉన్న వ్యక్తి మీద వున్న గౌరవం తెలుస్తుంది.

కాని "ఆ ఫ్రేము ఎక్కడ కట్టించారు?" అని అడక్కూడదు.

నేటి సినిమాల పరిస్థితి అదే.

ఫోటోను- ఫ్రేము డామినేట్ చేస్తోంది. ■

శాల్యూట్లన్నీ హీరోలకే హీరోయిన్లు ఆ తర్వాతే



'షావుకారు' జానకి

'సినిమా' అంటేనే అంటరానిదిగా చూసేవారా రోజుల్లో ! సంప్రదాయబద్ధమైన కుటుంబంలో పిల్ల ఈ రంగంలోకి వచ్చిందంటే మరింత ఘోరంగా తలిచేవారు. కావాలని, ఈ రంగంలోకి రావాలని వచ్చి నిలబడినవాళ్లు కొందరే అయితే, నిలబడలేని వాళ్లెందరో! అలాంటిది, కావాలనుకోకుండానే వచ్చి నేనీ రంగంలో నిలబడిపోయాను. అదీ విచిత్రం !

"ఈ రంగాన్ని నమ్ముకుని వచ్చాను. నన్ను ఇది మోసం చేయలేదు. ఆదుకుంది. ఆశ్రయం ఇచ్చింది. అనునయించింది. బయటవాళ్లనుకునేటంత అశ్లీలంగాని, అవినీతిగాని, అగౌరవంగాని, నాకు ఈ రంగంలో కనిపించలేదు. ఇదొక పవిత్రమైన కళాక్షేత్రంగానే సాక్షాత్కరించింది. మా నాన్నగారు ఆంధ్రాపేపర్ మిల్సు కెమికల్ ఎక్స్‌పర్ట్. టేకుమళ్ల వెంకోజీ గారంటే దేశమంతటా పెద్ద పేరుండేది. ముగ్గురమ్మాయిలు, ముగ్గురబ్బాయిలు మా అమ్మగారికి. కృష్ణకుమారి, దేవకి నా తర్వాత వాళ్లు. అన్న రాము మిగిలిన ఇద్దరు తమ్ముళ్లు. మూడు నెలల బేబి 'యజ్ఞప్రభ' ను పొత్తిళ్లలో పెట్టుకుని 1949లో ఈ రంగంలోకి వచ్చాను నేను. ఎల్.వి. ప్రసాద్‌గారు, ఎన్.టి.రామారావుగారు, బి.ఎన్. రెడ్డి గారు ఎంతగానో ఓదార్చి 'షావుకారు' లో నటించే అవకాశం కలిగించారు. కొమ్మూరి పద్మావతి, కొడవటిగంటి కుటుంబరావు, వరూధుని, నన్ను అటు రేడియోకి, ఇటు సినీ రంగానికి పరిచయం చేశారు. వాళ్లకు తెలుసు - నా వివాహం ఎంత విచిత్రంగా జరిగిందో ! శంకరమంచి శ్రీనివాసరావు గారితో నా వివాహం జరిగింది. పెద్దల నిర్ణయం అది. ఓ బిడ్డ తల్లినయ్యాను. ఆయనకు ఇల్లు, సంసారం ఏమీ పట్టేవిగావు. ఏ బాధ్యతా లేకుండా తిరిగేవారు. పైగా సినిమాల్లో చేరితే బాగా డబ్బు వస్తుందని నన్ను ప్రోత్సహిస్తూ వచ్చారు. ఆయనదంతా 'ఈజీ గోయింగ్ తత్వం' ఏమైతేనేం ? ఆర్టిస్టునయ్యాను. తెలుగు, తమిళం, కన్నడ భాషలు నాకు బాగా రావడం, డబ్బింగ్ వేరే వాళ్లెవరూ చెప్పే పనిలేకపోవడం, ఇవన్నీ నాకు ప్లస్ పాయింట్సయ్యాయి. పైగా నాకు వెరైటీ పాత్రలు లభించాయి... ఎంత బిజీ ఆర్టిస్టుగా నా జీవితం మలుపు తిరిగినా నేను నా కుటుంబం మరచి పరుగులు దీయలేదు.

నా పిల్లలకు తల్లిగా, తండ్రిగా, ఇంటికి పెద్దగా, అన్ని బాధ్యతలు నేనే తీసుకుని వ్యవహరించక తప్పలేదు. ఇప్పుడు ఇప్పుడు నా ముగ్గురు మనవలు అమెరికాలో ఉన్నారు. ఓ మనవరాలు, మరొక మునిమనవరాలుంది (నా పెద్ద కూతురు మనువరాలు). నా భర్త శ్రీనివాసరావు గారు చనిపోయి రెండు సంవత్సరాలయింది ! వారి భార్యగా నేను చేయవలసిన ప్రతీది అత్యంత శాస్త్రీయంగా, శ్రద్ధగా నిర్వర్తించాను.

సినిమాల్లో పాత్రల ఎన్నికల్లో ఎల్లా కాంప్రమైజ్ కాలేనో, అలాగే ఫామిలీ లైఫ్‌లో కూడా ఎక్కడా కాంప్రమైజనేది లేదు నాకు. మనస్సుకు నచ్చని దాన్ని నిర్మొహమాటంగా చెప్పేయడం


నాకలవాటు. అది అవతల వారెలా అర్థం చేసుకుంటారనిగాని, ఎలా స్పందిస్తారనిగాని ఆలోచించడం తెలియదు. ఆర్టిఫీషియల్‌గా బ్రతకడమంటే నాకిష్టం ఉండదు. అందుకే 'మేక్ బిలీవ్ పాటలు - డాన్సులు నేను చేయలేదు. ఎమోషనల్ సీన్సు అయితే ఓ ఛాలెంజ్‌గా తీసుకుని చేశాను. 1955 లో 'రోజులు మారాయి' చిత్రం చూడడానికి జనం బళ్లు కట్టుకుని వచ్చేవారా రోజుల్లో. న్యాయం కోసం నిలబడిన 'రాధ' పాత్ర నేను వేశాను అందులో. అంతా నన్ను మగరాయుడని, ఆడహీరో అని అనేవారారోజుల్లో!

100 రోజుల పండుగ చేసుకుందా చిత్రం. ఆ ప్రభావం మరచిపోలేను నేను. ఎ.ఎన్.ఆర్.తో డా॥చక్రవర్తి బాటసారి, మంచి మనసులు, మంచి కుటుంబం వంటి చిత్రాల్లో నటించాను. తృప్తి ఇచ్చిన పాత్రలు అవన్నీ : అటువంటి పాత్రలు లభిస్తేనే ఆర్టిస్టు మరింత ఎదగగలుగుతాడు. కాకుంటే స్టీరియో టైప్ - బ్రాండ్ పడిపోతూ ఉంటుంది.

సావిత్రి ఎంత గొప్పగా నటించినా దేవదాసులో నాగేశ్వరరావుగారికే స్థిరమైన పేరు దక్కింది. బాటసారిలోనూ అంతే ! ఎ.ఎన్.ఆర్. పేరు తర్వాతే మరే తారైనా ! అంటే ఈ చిత్రరంగంలో పురుషాధిక్యత వద్దన్నా - కాదన్నా - తప్పదనేది సత్యం. కౌసల్యాదేవి నవలలు, శరత్ నవలలు ఎన్ని చిత్రాలుగా తెరకనువదించి చూపినా, సింపతీ రావచ్చునేమోగాని స్థిరమైన పేరు ఏదీ హీరోయిన్స్‌కు రాలేదు. మూగమనసులు చిత్రంలో సావిత్రిని మరవగలమా? కాని ఆ చిత్రం పేరు చెబితే గుర్తుకు వచ్చేది ఎఎన్నారే గదా ! అనార్కలి వంటి స్త్రీల ప్రాధాన్యత గల చిత్రాలు - అవే టైటిల్సుతో వచ్చినా కూడా, వాటిలోనూ హీరోలకే ప్రాధాన్యత వచ్చేది. ఇదీ మన సమాజం విధానం ! అది మార్చడం మన వలన సాధ్యపడదు. యద్దనపూడి సులోచనారాణి, కోడూరు కౌసల్యాదేవి, శరత్‌బాబు, వంటి వారి నవలలెన్ని సినిమాలుగా వచ్చినా, చివరికి మిగిలేది హీరో గొప్పతనమే !

ఎందుకు నటిస్తున్నారని ఎవరైనా ఇప్పుడు నన్నడిగితే బ్రతుకుతెరువు కోసమే అని సమాధానమిస్తాను నేను.

రాజమండ్రిలో డి. రామానాయుడుగారి పెద్ద మనుషులు షూటింగ్ జరుగుతోంది. పెద్ద లాల్చి, కండువా, బిళ్లగోచి పంచె, నోట్లో చుట్ట, తలకి పాగాతో ఓ భారీ విగ్రహం నా దగ్గరకు వచ్చాడు.


తొలిచిత్రం 'షావుకారు'లో శాంతకుమారితో....

నేనా చిత్రంలో సుమన్ అమ్మమ్మ పాత్ర వేస్తున్నాను. 'ఏవమ్మా ! నీ సినిమాలు చాలా చూశాం. చాలా బాగా యాక్ట్ చేశావ్! ఇపుడేమిటమ్మా - ఈ వేషాలు ? ఎందుకివన్నీ?" అంటూ అడిగాడు. "ఏం చేయమంటారు?" బ్రతకాలిగా?" అన్నాను. ఆయన చుట్ట పారేసి, నాకేసి తదేకంగా చూశాడు. 'అమ్మయో నాకు నచ్చిపోయావ్ పో! ఈ ప్రశ్నే చాలా మందిని అడిగాను. ఏమన్నారో వాళ్లు తెల్సా - " మేము చచ్చేవరకు ఆర్టిస్టులుగానే బ్రతుకుతాం" అన్నారమ్మో ! నువ్వు నిజం చెప్పావు. నువ్వు చచ్చినా బ్రతికే ఉంటావ్ తల్లో !" అనేశాడు. నా కళ్లల్లో నీరు నిలిచింది. అతని ప్రేమాభిమానాలు నా మనస్సును కదిలించి వేశాయి.

ఇపుడు ఎల్.వి. ప్రసాద్, తాపీ చాణక్య, కృష్ణన్ పంజు, భీమ్‌సింగ్, ఎ.పి. నాగరాజన్, దాదామిరాసీ వంటి దర్శకులేరీ ? కుటుంబ చిత్రాలు, చక్కని ప్రేమ కథా చిత్రాలు తీసిన ఆదుర్తి వంటివారు ఏరీ ?


ఈ మీడియాకున్న శక్తి, ప్రభావం, సమాజం మీద ఎంతగా ఉంటోందో గ్రహించగలిగిన వారెందరున్నారు? టి.వి. ఛానల్సు వల్లనైతేనేం, సినిమాల వల్లనైతేనేం ? సమాజం ఎటు నడక ప్రారంభించింది ? ఆకాశంలోకి ఎగిరిపోతున్నాం - స్పేస్ షిప్‌లో ప్రయాణం చేస్తున్నాం - అనుకుంటున్నామే గాని, భూమిమీద నిలబడినపుడే ఆ విలువనేది మరచిపోతున్నాం. ■

ఈ చిత్రరంగంలో పురుషాధిక్యత వద్దన్నా - కాదన్నా - తప్పదనేది సత్యం. కౌసల్యాదేవి నవలలు, శరత్ నవలలు ఎన్ని చిత్రాలుగా తెరకనువదించి చూపినా, సింపతీ రావచ్చునేమోగాని స్థిరమైన పేరు ఏదీ హీరోయిన్స్‌కు రాలేదు.

జై తెలుగుదేశం - జై జన్మభూమి



శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి



శ్రీ కరణం రామచందర్‌రావు
శాసనసభ్యులు, మెదక్

ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మార్చేందుకు ప్రజల భాగస్వామ్యంతో శ్రమదానం, ప్రజలవద్దకుపాలన, ఆదరణ, జన్మభూమి, 2020 విజన్ వంటి వినూత్న పథకములను చేపట్టి, వివిధ సంక్షేమ పథకములను కొనసాగించుచు ప్రజలచే జేజేలు అందుకుంటూ, ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్న ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు గారికి శుభాభినందనలు.

శ్రీ కరణం రామచందర్‌రావు, శాసనసభ్యులు
మెదక్ (మెదక్‌జిల్లా)

OWN A PLOT IN
A POSH POLLUTION FREE Spot within
HYDERABAD CITY
Also win Fabalous Prizes

MOON CITY ENCLAVE

Next to Suncity (6.5 Kms from Mehdipatnam)
Only Limited Plots

After Recent Tremors in Film Nagar (Jubilee Hills), Film Elite's Destination is Moon City Enclave

- Plots of 200 sq. yards or more. Reasonable Price.
- If client wants we will construct independent Bunglow at the cost of a flat.
- Posh SUPER MARKET (european type) proposed on plot no. 71 on Moon City Enclave.
- Posh location like Jubliee Hills, with panoromic city view.
- Very Very Clear Title.
- Video Show and Site Visit from our Office.

RAINBOW GROUP registered Office At:
6-2-967/18/A/5, Opp. Nirankari Bhavan, RajBhavan Road,
Khairatabad, Hyderabad-4, A.P.
Cell: 0091-9848041289 Tel: 0091-40-3324275/3324389.
Fax: 0091-40-3324389 E-mail: rainbow @ hd1. vsnl. net. in
Overseas Representatives are Welcome

మహా శివరాత్రి
పర్వదిన శుభాకాంక్షలు



మహాశివరాత్రి
పర్వదినం
శుభ సందర్భంగా
ప్రజలెల్లరకు
శుభాకాంక్షలు.
సర్వేశ్వరుడు
ప్రజలందరకు
సుఖ, సౌఖ్యములను,
ఆయురారోగ్యములను
ప్రసాదించాలని ప్రార్థిస్తూ...

మిత్రులు, శ్రేయోభిలాషులు
మెదక్ జిల్లా


ప్రగతి పథంలో శంకరంపేట (R) మండల పరిషత్
మెదక్ జిల్లా



శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు
ఆంధ్రప్రదేశ్
ముఖ్యమంత్రి



శ్రీ వాసుదేవరావు
శాసనసభ్యులు
రామాయంపేట



శ్రీ తాళ్ళ పండరీగౌడ్
ఎం.పి.పి. అధ్యక్షులు
చిన్నశంకరంపేట (R)

ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుగారి నాయకత్వంలో శ్రీ వాసుదేవరావు శాసనసభ్యులు రామాయంపేటగారి కృషితో మండలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమములు.

* జన్మభూమి కార్యక్రమంలో 167 పనులు 2 కోట్ల 62 లక్షల 10 వేలతో చేపట్టినాము.
* మండలంలో 72 రోడ్ల నిర్మాణము 1.59 లక్షలతో చేపట్టినాము.
* మైనర్ ఇరిగేషన్ క్రింద 39 పనులు 24 లక్షలతో గావించినాము.
* సైడ్ డ్రయిన్స్‌కు 18 లక్షల రూపాయలు వెచ్చించినాము.
* 32 కాంపౌండు వాల్స్ 47 లక్షలతో నిర్మించినాము.
* రక్షిత మంచినీటి సరఫరా పథకమునకు 10 లక్షల రూ॥ ఖర్చు చేసినాము.

ఎం.పి.టి.సి. సభ్యులు

శ్రీ విఠల్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు
శ్రీ సిద్ధి రాంరెడ్డి, శ్రీ సిద్ధి రాములు, శ్రీ సోములనాయక్,
శ్రీ బాలకిషన్‌రావు, శ్రీమతి విజయ, శ్రీమతి సక్కుబాయి,
శ్రీమతి సిద్ధమ్మ, శ్రీ సత్తయ్య, శ్రీ కిష్టాగౌడ్ మరియు సర్పంచ్



టి. రామస్వామి
మండల పరిషత్
అభివృద్ధి అధికారి

నేను విలువ కట్టిన నవరత్నాలు

- డా. ఇంటూరి

1931వ సంవత్సరం నుంచి 1955 వ సంవత్సరం వరకూ విడుదలైన సుమారు 280 చిత్రాలకు సంబంధించి ఓ తొమ్మిది చిత్రాలను 'నవరత్నాలు'గా నేను భావిస్తాను. ఆ తొమ్మిది నవరత్నాల కాంతి వైభవాలను చూసుకుందాం.

1. మొదటి రత్నం-భక్త ప్రహ్లాద (1931)

భారత చలన చిత్ర చరిత్రలో 1931 వ సంవత్సరం సువర్ణాక్షరాలతో చెక్కవలసిన సంవత్సరం. బొంబాయిలోని ఇంపీరియల్ కంపెనీ అధినేత ఆర్దేషిర్ ఇరానీ తీసిన "ఆలం ఆరా", అదే సమయంలో బొంబాయిలో హెచ్. ఎమ్. రెడ్డి తీసిన తెలుగు చిత్రం "భక్త ప్రహ్లాద" మొదటి హిందీ, తెలుగు టాకీ చిత్రాలు.

హెచ్.ఎమ్. రెడ్డి భక్త ప్రహ్లాదలో మునిపల్లె సుబ్బయ్య హిరణ్యకశిపుడుగానూ, సురభి కమలాభాయి లీలావతిగానూ నటించారు. ఆ సినిమాలో ఎల్.వి. ప్రసాద్, చిత్రపు నరసింహారావు హాస్యపాత్రలు వేశారు.

భక్త ప్రహ్లాద చిత్ర నిర్మాణానికి ఆ రోజుల్లో సుమారు ఇరవై వేల రూపాయలు ఖర్చయింది. ప్రజలకు బాగా తెల్సిన పురాణగాథల్ని సినిమాలుగా తీయటం వల్ల నిర్మాతల పెట్టుబడికి ఆ రోజుల్లో "గ్యారంటీ" ఉండేది. భక్త ప్రహ్లాద బాగా విజయవంతమై డబ్బు సంపాదించడం వల్ల తెలుగు చిత్ర నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లయింది. హెచ్.ఎమ్. రెడ్డిగారు లైట్‌బాయ్ దగ్గర్నుంచి దర్శకునిదాకా సినిమా నిర్మాణానికి సంబంధించిన అన్ని శాఖలను క్షుణ్ణంగా అధ్యయనం చేసిన ఘనుడు కాబట్టే భక్త ప్రహ్లాద ఆ రోజుల్లో విజయ ఢంకా మ్రోగించింది. సురభి నాటకాల కంపెనీవారు నటించే స్టేజీ నాటకం ఆధారంగా రెడ్డిగారి భక్త ప్రహ్లాద నిర్మించబడింది. సురభి నాటక బృందాన్ని రెడ్డిగారు బొంబాయి తీసుకెళ్ళి 'భక్తప్రహ్లాద" స్టేజీ నాటకానికి సంబంధించిన మాటలు, పద్యాలు, పాటలతో యథాతథంగా వెండితెరకెక్కించారు.

మునిపల్లె సుబ్బయ్యగారిది బాపట్ల. మన వేమూరి గగ్గయ్యగారిలాగా మంచి కంఠం ఆయనది. పైగా స్టేజీ మీద మంచి పౌరాణిక నటుడు.

స్టేజీ మీద పద్యాలు, పాటలు గంభీరమైన గొంతుతో పెద్దగా పాడటం అలవాటయిపోయిన మునిపల్లె సుబ్బయ్య ఈ చిత్రంలో పెద్దగా పద్యాలు పాడుతున్నప్పుడు మైకులు బద్దలయిపోయిన సంఘటనల గురించి చెప్పుకొనేవారు.

అందుకేనేమో భక్త ప్రహ్లాద చిత్రం ద్వారా ఆనాటి ఆర్టిస్టులకు మైక్ సెన్స్ తెలిసింది. సినిమా అంటే ఏమిటో, డైలాగ్స్, పద్యాలు ఎలా చెప్పాలో, ఎలా పాడాలో అనే ఓ అవగాహన ఆర్టిస్టులకు భక్త ప్రహ్లాద కల్గించింది. అందుకే ఆ చిత్రం నవరత్నాల్లో మొదటిదిగా భావిస్తున్నాను.

2. లవకుశ - (1934)

"లవకుశ" చిత్రం మొట్టమొదట బెంగాలీ భాషలో తీశారు. బెంగాలీ చిత్రానికి దేవకీబోస్ డైరెక్టర్ కాగా, పృధ్వీరాజ్‌కపూర్ రాముడి పాత్ర వేశాడు. తెలుగు "లవకుశ" చిత్ర దర్శకత్వ బాధ్యత సి. పుల్లయ్యగారికి అప్పగించబడింది. బలిజేపల్లివారు పాటలు మాటలు రాశారు. పారుపల్లి సుబ్బారావు రాముడి పాత్ర ధరించగా, సీనియర్ శ్రీరంజని సీత పాత్ర వేసింది. సీత పాత్రలో శ్రీరంజనిని చూసి ప్రేక్షకులు నీరాజనాలర్పించారు, బ్రహ్మరథం పట్టారు. లవకుశ గ్రామీణ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఆ రోజుల్లో మారుమూల పల్లెలనుంచి ఆ సినిమా చూడటానికి బళ్ళు కట్టుకుని మరీ వచ్చేవారు.

ఈ లవకుశ చిత్రం పూర్తిగా స్టేజీ నాటకం ఆధారంగా తీశారు. నటనాపరంగానూ, సాంకేతికపరంగానూ లవకుశ కొంత విజయాన్ని సాధించిందనే చెప్పవచ్చు.

3. మాలపిల్ల (1938)

సినిమాకు పరమార్థం వినోదం మాత్రమే కాదు, అంతకుమించిన సామాజిక ప్రయోజనం ఉందని చాటి చెప్పిన దార్శనికుడు, సామాజిక చిత్ర బ్రహ్మ గూడవల్లి రామబ్రహ్మం. దక్షిణాది రాష్ట్రాల్లో బ్రాహ్మణేతరుల ఆత్మగౌరవ సంరక్షణ ఉద్యమంతో పాటు, గాంధీజీ హరిజనోద్ధరణ ఉద్యమం కూడా జోరుగా సాగుతున్న రోజుల్లో

భక్త ప్రహ్లాద చిత్ర నిర్మాణానికి ఆ రోజుల్లో సుమారు ఇరవై వేల రూపాయలు ఖర్చయింది. ప్రజలకు బాగా తెల్సిన పురాణగాథల్ని సినిమాలుగా తీయటం వల్ల నిర్మాతల పెట్టుబడికి ఆ రోజుల్లో "గ్యారంటీ" ఉండేది.



మాలపిల్లలో గోవిందరాజుల సుబ్బారావు, కాంచనమాల

ప్రజామిత్ర సంపాదకుడైన రామబ్రహ్మం పత్రికలకన్నా సినిమాయే బలమైన ప్రచార సాధనమని గ్రహించి ఊపిరిపోసిన చిత్రం మాలపిల్ల. రామబ్రహ్మం మాలపిల్ల చిత్రంతో సమాజంలోని సనాతనవాదులను ఎండగట్టారు.

రామబ్రహ్మంగారు కుల వ్యవస్థకు వ్యతిరేకంగా మాలపిల్ల చిత్రాన్ని 1938వ సంవత్సరంలో ఉన్నత ప్రమాణాలతో నిర్మించారు. మాల పిల్లకు కథను చలం సమకూర్చగా, తాపీధర్మారావు సంభాషణలనూ, బసవరాజు అప్పారావు గీతాలను, భీమవరపు నరసింహారావు సంగీతాన్ని అందించారు. ప్రజామిత్ర సంపాదకుడైన రామబ్రహ్మం పత్రికలకన్నా సినిమాయే బలమైన ప్రచార సాధనమని గ్రహించి ఊపిరిపోసిన చిత్రం మాలపిల్ల. రామబ్రహ్మం మాలపిల్ల చిత్రంతో సమాజంలోని సనాతనవాదులను ఎండగట్టారు. మాలపిల్లలో హీరోయిన్ కాంచనమాల. ఆ పాత్రను ఎంతో శక్తిమంతంగా చిత్రించడం ద్వారా రామబ్రహ్మం తాను ఫెమినిస్ట్‌ను కూడానని నిరూపించుకొన్నారు. అలాగే ఈ సినిమాలో బసవరాజు అప్పారావు గీతం "గొల్లవాడే నల్లపిల్లవాడే" అటు బసవరాజుగారికి, ఇటు కాంచనమాలకి మంచిపేరు తెచ్చిపెట్టింది. సామాజిక ప్రయోజనంతో తీసిన మొట్టమొదటి రివల్యూషనరీ ఫిలిమ్‌గా నా దృష్టిలో మాలపిల్ల ఒక అపురూప రత్నం.

4. బాలనాగమ్మ - (1942)

మాయలమరాటీగా గోవిందరాజుల సుబ్బారావు అద్భుతంగా ఈ చిత్రంలో నటించాడు. ఈ చిత్రానికి సంబంధించిన మరో గొప్ప విశేషం కెమెరా పనితనం. అప్పటికే "సావిత్రి", "లవకుశ", "వరవిక్రయం" చిత్రాల ద్వారా దర్శకునిగా మంచిపేరు తెచ్చుకున్న సి. పుల్లయ్యగారు "బాలనాగమ్మ" విడుదల తర్వాత సూపర్ హిట్ డైరెక్టర్ అయిపోయారు. అలాగే ఈ చిత్రం జెమినీ సంస్థకు ఆర్థికంగా లాభాల్ని చేకూర్చిపెట్టింది. సాంకేతికంగా ఎదుగుతున్న తెలుగు సినిమా బాల నాగమ్మ చిత్రం ద్వారా తన మార్గానికి గట్టి పునాదులను వేసుకుంది. బాల నాగమ్మ అప్పట్లో గొప్ప చరిత్రను సృష్టించింది. బాల నాగమ్మ చిత్రంలో కాంచనమాల సరసన బందా కనకలింగేశ్వరరావు నటించారు. ఈ చిత్రంతోనే జెమినీ వాళ్ళు భారీ సెట్టింగులకు శ్రీకారం చుట్టారు. ఇంతవరకూ వచ్చిన బాల నాగమ్మలన్నింటిలోనూ జెమినీవారి బాల నాగమ్మే సజీవమైనదిగా నిలిచిపోయింది.

5. త్యాగయ్య - (1946)

కర్ణాటక సంగీత లక్ష్మిని పల్లకీ మీద ఊరేగించిన చిత్రం నాగయ్యగారి 'త్యాగయ్య'గా చెప్పుకోవచ్చు. త్యాగయ్య చిత్రానికి నాగయ్యగారు నిర్మాణ బాధ్యతను స్వీకరించడమేగాక దర్శకత్వం వహించి, సంగీత కల్పన చేసి, త్యాగయ్యగా నటించారు. త్యాగయ్య చిత్రం తెలుగు సినిమా చరిత్రలో ఓ "క్లాసిక్" చిత్రంగా -ఒక కావ్యంగా నిలిచిపోయింది. నటుడిగా, దర్శకుడిగా నాగయ్యగారి సినీ జీవితంలో త్యాగయ్య ఓ మైలు రాయిగా నిలిచిపోయింది. ఇప్పటి సినీ పరిభాషలో చెప్పాలంటే నాగయ్యగారి "త్యాగయ్య ఒక పెద్ద హిట్, నాగయ్యగార్ని పెద్ద స్టార్‌ని చేసింది త్యాగయ్య సినిమా. త్యాగరాజు కథకోసం ఆయన ఎన్నో గ్రంథాలు చదివారు. తంజావూరు లైబ్రరీకి వెళ్ళి మరెన్నో పుస్తకాలు చదివారు. కల్పితాలు అనేవి లేకుండా వాస్తవాలను ఆధారంగా చేసుకొని త్యాగరాజు కథను ఆయన తయారు చేశారు.

ఈ ప్రయత్నాలలోనే నాగయ్యగారికి త్యాగయ్యకు సంబంధించిన అనేక కొత్త సంగతులు తెలిసి వచ్చాయి. త్యాగయ్య స్క్రిప్టు వర్క్ చూసే రోజుల్లో నాగయ్యగారు ఉదయాన్నే శుచిగా, స్నానం చేసిన తడిబట్టలతోనే త్యాగరాజు సమాధి ముందు బాసింపట్టు వేసుకుని స్క్రిప్టులో మునిగిపోయేవారు. బి.ఎన్. రెడ్డిగారి సలహాలతో, సముద్రాల రచనతో, లింగమూర్తిగారి సహకారంతో స్క్రిప్టు తయారు చేశారు. ఆ రోజుల్లో త్యాగయ్య చిత్రానికి రెండేళ్ళు సంగీత చర్చలు జరిగాయి.

త్యాగయ్య చిత్రానికి ముందు విడుదలైన చిత్రాల్లో ఎక్కువగా హిందుస్థానీ సంగీతాన్ని ఉపయోగించేవారు. కానీ త్యాగయ్య చిత్రం వచ్చిన తరువాత కర్ణాటక సంగీతానికి ప్రజల్లో ఆదరణ హెచ్చింది. దానికో ప్రత్యేకతను, మరింత ఆకర్షణను కల్గించింది. త్యాగయ్య చిత్రం

అనేకచోట్ల శతదినోత్సవాలు జరుపుకుంది, బెంగుళూరులో రజతోత్సవాలు జరుపుకుంది. అంతేకాక తిరువాన్కూరు, మైసూరు సంస్థానాలతో మహాపండితులు, విద్వాంసుల మధ్య నాగయ్యకు రాజ సత్కారాలు, అఖండ సన్మానాలు జరిగాయి. అలా ప్రతి తెలుగువారి హృదయం ఆనందంతో పరవశించింది. తెలుగు కళామతల్లి కంఠసీమలో నాగయ్యగారి "త్యాగయ్య", ఓ ఆణిముత్యంలా భాసిల్లుతోంది.

6. యోగి వేమన - (1947)

నాగయ్య నటజీవితాన్ని మలుపుతిప్పిన చిత్రంగా "యోగివేమన"నుచెప్పవచ్చు. యోగివేమన చిత్రం చూసిన తర్వాతనే ముమ్మిడివరం బాలయోగి సమాధిలోకి వెళ్ళాడు. ఒక నటుడి గొప్పతనం సమాజంలో ఎలాంటి ప్రభావాన్ని చూపగలదో చెప్పడానికి ఇదో నిదర్శనం. యోగివేమన చిత్రంలో మొదటి రీల్ నుంచి ఆఖరి రీలు వరకూ, అలాగే మొదటి ఫ్రేమ్ నుంచి ఆఖరి ఫ్రేమ్ వరకూ రక్తికట్టించే కథనంవుంది. వేమనపాత్రలో నాగయ్యగారు లీనమై నటించిన తీరు ఈనాటి సినిమా ప్రపంచంలో కనిపించదు. అందుకు ఉదాహరణగా ఈ సినిమాకి సంబంధించిన విశేషాన్ని నేను మీముందు ఉంచుతాను.

యోగి వేమన చిత్రంలో ఆఖరి సన్నివేశంలో వేమన గెటప్‌లో నాగయ్యగారు సజీవ సమాధి అయ్యేందుకు బిలంలోకి వెళ్ళిపోతారు. ఆ సీను న్యూటోన్ స్టూడియోలో తీసే సమయంలో నేనున్నాను. కె.వి. రెడ్డిగారు డైరెక్టర్. "యాక్షన్" అన్నారు. కెమెరా స్టార్టయింది. నాగయ్యగారు జనం మధ్యలోనుంచి నిరామయంగా చూసుకుంటూ బిలంలోకి వెళ్ళిపోయారు. అక్కడున్నవారందరూ నాగయ్యగారి నట సమ్మోహనాస్త్రంలో పడిపోయారు. డైరెక్టర్ దగ్గర్నించి, లైట్ బాయిస్ వరకూ ప్రతిఒక్కరూ కన్నీరు మున్నీరుగా విలపించారు.

"అయ్యా కె.వి.రెడ్డిగారు షాట్ ఓ.కే.నా! మీరు ఓ.కే. చెప్పలేదు. నాకు లోపల గాలి ఆడటంలేదు, నేను నిజంగానే చచ్చిపోయేట్లు ఉన్నాను" అని నాగయ్యగారు బిలం సెట్‌లోపల్నించి గట్టిగా అరిచారు. అంత వరకూ అక్కడ ఎవరికీ నాగయ్యగారి గురించిగానీ, సినిమా షూటింగ్ గురించిగానీ ధ్యాసేలేదు! యోగి వేమన చిత్రంలో మనకు నాగయ్యగారి ఋషిత్వం స్పష్టంగా కనిపిస్తుంది. యోగివేమన చిత్రాన్ని ఆనాటి సినీ ప్రేక్షకులకు అద్భుతమైన కానుకగా వాహిని సంస్థవారు అందించారు.

7. మల్లీశ్వరి (1951)

తెలుగు చలనచిత్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ కళాఖండంగా నిలిచే చిత్రం బి.ఎన్.రెడ్డిగారి "మల్లీశ్వరి" అలాగే తెలుగు చలనచిత్ర జగత్తులో బి.ఎన్.రెడ్డిగారి స్థానం చిరస్మరణీయంచేసిన చిత్రంకూడా మల్లీశ్వరి! ఈ చిత్రంలోని దేవులపల్లి కృష్ణశాస్త్రిగారి పాటలు సాలూరి రాజేశ్వరరావుగారి సంగీతం, భానుమతిగారి నటన ప్రేక్షకుల హృదయాల్ని దోచుకున్నాయి. మల్లీశ్వరి చిత్రంవల్ల భావగీతాలకు ప్రాధాన్యత వచ్చింది. అలాగే ప్రేక్షకుల్లో సాహితీ అభిరుచి పెంపొందింది. అనేక అంతర్జాతీయ చలనచిత్రోత్సవాల్లో ప్రదర్శితమైన "మల్లీశ్వరి" సెట్టింగులు, అలనాటి చరిత్ర పునర్నిర్మాణపరంగా, అలాగే కాస్ట్యూమ్స్ పరంగా "మొఘల్-ఏ-అజంకు" తీసిపోదని సినీ విమర్శకుల ప్రశంసలుసైతం పొందింది మల్లీశ్వరి! "కోతీ బావకు పెళ్ళంటా", "పిలిచిన బిగువటరా" లాంటి పాటల్ని, మల్లీ, నాగరాజు పాత్రల్లో ఎన్.టి.ఆర్., భానుమతిగార్ల నటనని మనం మర్చిపోగలమా?

8. పాతాళభైరవి (1951)

విజయావారి "పాతాళభైరవి" ఎన్.టి. రామారావు గార్ని పెద్దస్టార్‌ని చేసింది. అలాగే ఈ చిత్రంతో ఎస్.వి. రంగారావు కూడా చిత్రసీమలో నిలదొక్కుకున్నారు. విజయా సంస్థ ప్రేక్షక జన ప్రియులను గిలిగింతలు పెట్టి, వారిని రంజింప చేసే చిత్రాలనే నిర్మించేది. విజయా సంస్థనుంచి 1951లో వచ్చిన జానపద కథా చిత్రం పాతాళభైరవి. చిత్రవిచిత్ర మాయాజాలంతో, భారీ సెట్టింగులతో ప్రేక్షకుల్ని మంత్రముగ్ధుల్ని చేసింది. ఆంధ్రా, కర్నాటక, తమిళనాడుల్లో 28 థియేటర్లలో శతదినోత్సవాలు చేసుకుని చరిత్ర సృష్టించింది పాతాళభైరవి. ఇంకో విశేషం ఏమిటంటే 1952లో మనదేశంలో మొట్టమొదటిసారిగా జరిగిన అంతర్జాతీయ ఫిల్మోత్సవానికి ఎంపికైన నాలుగు చిత్రాల్లో "పాతాళభైరవి" ఒకటి. కె.వి.రెడ్డిగారి పాతాళభైరవి జానపద చిత్రాలకు కొత్త వొరవడిని దిద్దింది. కె.వి. రెడ్డిగారి దర్శకత్వ ప్రతిభ ఈ చిత్రంలోని ప్రతి ఫ్రేములో కనిపిస్తుంది. ఈ సినిమాలో ఎక్కడా ఒక్క సన్నివేశంకాని ఒక్క ఫ్రేముకాని అనవసరమని అనిపించదు.

సంభాషణల పరంగా ప్రజల ఆదరణ పొందిన మొట్టమొదటి సినిమాగా పాతాళభైరవిని మనం చెప్పుకోవచ్చు. "సాహసం శాయరా డింభకా", "నరుడా ఏమి నీకోరిక?' లాంటివి మచ్చుతునకలే. పాతాళభైరవికి మాటలు, పాటలు పింగళి నాగేశ్వరరావుగారు రాస్తే, సంగీతాన్ని ఘంటసాలగారు సమకూర్చారు. "ప్రేమకోసమై వలలోపడెనే", "వినవేబాల నా ప్రేమగోల", "ఎంత ఘాటు ప్రేమయో" లాంటి ఆణిముత్యాల్లాంటి పాటలను మనం మరువగలమా!

కె.వి.రెడ్డిగారి పాతాళభైరవి జానపద చిత్రాలకు కొత్త వొరవడిని దిద్దింది. కె.వి. రెడ్డిగారి దర్శకత్వ ప్రతిభ ఈ చిత్రంలోని ప్రతి ఫ్రేములో కనిపిస్తుంది. ఈ సినిమాలో ఎక్కడా ఒక్క సన్నివేశంకాని ఒక్క ఫ్రేముకాని అనవసరమని అనిపించదు.

9. రోజులు మారాయి (1955)

తాపీ చాణక్య దర్శకత్వంలో సారథీ సంస్థ నిర్మించిన "రోజులు మారాయి" చిత్రం తెలుగు రైతు జీవితానికి దగ్గరగా ఉండటంతో పెద్ద హిట్ అయింది. హైద్రాబాద్‌లో రజతోత్సవం జరుపుకున్న తొలి తెలుగు చిత్రం ఇదే. "షావుకారు" చిత్రంలో జానకి తొలిసారిగా ఎన్.టి.ఆర్. సరసన నటిస్తే "రోజులు మారాయి" చిత్రంలో నాగేశ్వరరావు సరసన తొలిసారిగా నటించింది ఈ చిత్రంలో "ఆడుదుమా జోడు కలిసి పాడుదుమా", అలాగే "ఏరువాక సాగారోరన్న చిన్నన్న" పాటలు ప్రతివారినోటికీ వచ్చాయి. వహీదా పాల్గొన్న "ఏరువాక" పాట దృశ్యం వచ్చినప్పుడు ప్రేక్షకులు తెరపై డబ్బులు వెదజల్లేవారు. గీత రచయిత కొసరాజు ఈ పాటలో తప్పెట వాయిద్యం వుండడం ఎంతో అవసరమని భావించి దానికోసం ఎంతో ప్రయత్నించారు. చివరికి సారథీవారి "రైతుబిడ్డ" చిత్రం నాటి తప్పెట దొరికింది దాన్ని తీసి ఉపయోగించారు సంగీత దర్శకులు మాష్టరు వేణు. పల్లెటూర్లే మనదేశానికి వెన్నెముక. రైతులు బాగుంటే దేశం బాగుంటుందన్న అంశం ఆధారంగా నిర్మించబడ్డ రోజులు మారాయి మరో రత్నంవంటి చిత్రం. ఆరోజుల్లో ఓ సంచలనాత్మక చిత్రంగా నిలిచిపోయింది. ■

విజయ నిర్మలా విజయమ్

తన ఏడవ ఏటనే బాలనటిగా చిత్ర రంగంలో ప్రవేశించిన విజయ నిర్మల 250 చిత్రాలకు పైగా నటించి, 42 చిత్రాలకు దర్శకత్వం వహించి అత్యధిక చిత్రాల దర్శకురాలిగా గిన్నీస్‌బుక్‌లోకి ఎక్కనున్నారు.

మీరు సినిమా రంగంలో 7వ ఏటనే ప్రవేశించారు కదా.... అందుకు కారకులు ఎవరు? తొలినాటి కబుర్లు కాస్త చెప్పండి....

రావు బాల సరస్వతిగారు మా బంధువులు! ఆనాటి హీరో టి ఆర్ మహాలింగం నటిస్తున్న తమిళ చిత్రంలో.. చిన్న హీరో వేషానికి ఓ బాల నటుడు కావల్సి వచ్చింది. అప్పుడు మా బాల సరస్వతిగారు.. నన్ను తీసుకువెళ్ళి .. దర్శక నిర్మాతలకు పరిచయం చేసి... నాచేత వేషం వేయించారు. ఆ తర్వాత- బాల నటుల వేషాలు కొన్ని వేశాను. బాల నటిగా నా ఆఖరి చిత్రం... పాండు రంగ మహాత్మ్యం- ఆ తర్వాత... వేషాలు మానేసి... భరతనాట్యం మీద మక్కువ శ్రద్ధ చూపించాను- సుమారుగా.. నా 16వ ఏట మళ్ళీ సినిమా రంగంలో ప్రవేశించాను- మళయాళ చిత్ర రంగంలోనే సూపర్‌స్టార్... అత్యధిక చిత్రాల్లో హీరోగా నటించిన ప్రేమ్‌నజీర్‌తో కలసి... మళయాళ చిత్రంలో నటించాను- నేను హీరోయిన్‌గా నటించిన తొలి తెలుగు చిత్రం బియన్ రెడ్డిగారి రంగుల రాట్నం- ఆ తర్వాత ఎన్నో వైవిధ్యంగల పాత్రలు.. ధరించిన నా జీవితం రంగులరాట్నంగానే సాగింది! నటిగా నన్ను అందరూ అభినందించారు-. ఇటు దర్శక నిర్మాతలు... అటు ప్రేక్షకులు... నటిగా..నేను ఊహించినదానికంటే ఎక్కువ అభిమానించారు.. ప్రోత్సహించారు.. ఇవాళ్టికీ... నటిగా... నా గౌరవం అలాగే వుంది! అది నా అదృష్టం... అంతకు మించి... పెద్దల ఆశీస్సులు లభించాయి.

- నటిగా అంతటి విజయం సాధిస్తున్న దశలో మీరు దర్శకత్వం ఎందుకు చేపట్టారు?

నిజమే! నా జీవితం గురించి పరిశీలిస్తే... అలాగే అనిపిస్తుంది. కానీ- నేను నటించిన మూడో చిత్రం.. సాక్షి! సాక్షి చిత్రానికి దర్శకులు బాపుగారు- దర్వకత్వంలో ఆయన తీసుకుంటున్న శ్రద్ధ... విధానం అవీ చూసినపుడు... ఓ చిత్రానికి దర్వకత్వం వహించాలనే కోరిక కలిగింది. అయితే... దర్శకత్వం చెయ్యడానికి నేను తొందరపడకుండా... దర్శకత్వంలోగల



మెళకువలన్నీ పరిశీలించడం ప్రారంభించాను. ఆ విధంగా.. పదేళ్లు.. చిత్రాల్లో నటిస్తూనే.. దర్శకత్వం గురించి దూరంగా వుండి... స్టడీ చేశాను- దర్శకత్వం వహించాలని అనుకున్న తర్వాత... సుమారుగా 250 చిత్రాలుపూర్తి చేసిన తర్వాత.. తొలిసారిగా దర్శకత్వం వహించాను-. అదీ... మళయాళంలో.. కవిత అనే చిత్రానికి. పైగా... కవిత చిత్రం యాంటీ సెంటిమెంట్ కథ! ఆ చిత్రం మళయాళంలో విజయం సాధించడమేగాక.. దర్శకురాలిగా.. నటిగా... నాకు మంచిపేరు తెచ్చింది- ఆ తర్వాత... తెలుగులో తొలి దర్శకత్వం వహించిన చిత్రం మీనా- మీనాగా నేనే నటించి.. దర్శకత్వం వహించాను- ఆ చిత్రం సూపర్‌హిట్ కావడంతో.. నాకు ధైర్యం వచ్చింది!... ఆ ధైర్యంతో 42 చిత్రాలకు దర్శకత్వం వహించాను- వాటిలో.. అంతం కాదిది ఆరంభం వంటి ప్రయోగాలు వున్నాయి... శంకుతీర్థం లాంటి సాహసాలు వున్నాయి- విజయాలతోపాటు.. అపజయాలు వున్నాయి... కానీ... దర్శకురాలిగా నేను నిలబడ్డాను.. అదే నాకు ఆనందం...

ఎన్‌టిఆర్‌గారితో నటించాను- అక్కినేనిగారితో నటించాను- అగ్ర హీరోలందరితో నటించాను... అక్కినేని చెల్లెలు ఇలా వుంటుంది... అనిపించేలా బంగారు గాజుల్లో నటిస్తే.. బుద్ధిమంతుడులో హీరోయిన్‌గా నటించాను.

మరి.. మీరు నటించిన చిత్రాల్లో... మీకు నచ్చిన పాత్రలు...

చాలా వున్నాయి- ముఖ్యంగా కవితలో కవిత... మీనాలో మీనా.. దేవదాసులో పార్వతి.. అల్లూరి సీతారామరాజులో సీత పాత్ర... బంగారుగాజులులో అక్కినేని చెల్లెలి పాత్ర... ఇలా చాలా వున్నాయి. ఎన్‌టీఆర్‌గారితో నటించాను- అక్కినేనిగారితో నటించాను- అగ్ర హీరోలందరితో నటించాను... అక్కినేనిగారి చెల్లెలు ఇలా వుంటుంది... అనిపించేలా బంగారు గాజుల్లో నటిస్తే.. బుద్ధిమంతుడులో హీరోయిన్‌గా నటించా- ఎన్నో మంచి అవకాశాలు వచ్చాయి. మధురానుభూతులు వున్నాయి... నటిగా... నేను అనుకున్న వైవిధ్యంగల పాత్రలు లభించాయి.. ఇంకా నటిస్తే.. ఇంకా ఎన్నో చిత్రాలు వచ్చేవి... కానీ... నేను దర్శకత్వం చేపట్టిన తర్వాత... నటిగా





'మోసగాళ్ళకు మోసగాడు'లో కృష్ణతో...

తెలుగులో దర్శకత్వం వహించిన తొలి చిత్రం మీనా- మీనాగా నేనే నటించి.. దర్శకత్వం వహించాను- ఆ చిత్రం సూపర్‌హిట్ కావడంతో.. నాకు ధైర్యం వచ్చింది!... ఆ ధైర్యంతో 42 చిత్రాలకు దర్శకత్వం వహించాను- వాటిలో.. అంతం కాదిది ఆరంభం వంటి ప్రయోగాలు వున్నాయి... శంకుతీర్థం లాంటి సాహసాలు వున్నాయి- విజయాలతోపాటు.. అపజయాలు వున్నాయి.

న్యాయం చెయ్యలేను అనే ఉద్దేశంతో నాకుగానేను చిత్రాలు తగ్గించుకున్నాను...

నవలా దర్శకురాలిగా మంచి పేరున్న మీరు.. నవలా చిత్రాలు తీయడమే మానేశారు.. ఎందుకని?...

ఇప్పుడు.. ప్రజలమీద టీవీ ప్రభావం బాగా వుంది. ఒక నవలని చిత్రంగా తీసేప్పుడు.. అందులో వున్న పాత్రలని. సన్నివేశాలను రెండున్నర గంటలకు కుదించుకోవాలి. అదే... టీవీ సీరియల్ అయితే... నవలకు ఎక్కువ న్యాయం చేయగలుగుతాం!... నా అభిమానులు.. మిత్రులూ అందరూ.. నవలను.. టీవీకి అనువదించమని అడుగుతున్నారు- అందుకే-టీవీ సీరియల్స్ తీసే ప్రయత్నంలో వున్నాను- కొన్ని కథలు... కొన్ని నవలలు టీవీ సీరియల్స్‌గా తయారు చేసుకుంటున్నాను- నవలా చిత్రాల దర్శకురాలిగా మంచి పేరు తెచ్చుకున్నాను కాబట్టి... సరి అయిన నవల దొరక్క... నవలా చిత్రాలు తీయలేదు! ఎవరయినా మంచి నవలలు సూచిస్తే... నవలా చిత్రంగానో... టీవీ సీరియల్‌గానో తీయడానికి సిద్ధంగానే వున్నాను. మీనా అంత మంచి నవల దొరకాలి కదా!... ఏమయినా... ఇక ముందు ఇంత గ్యాప్ రాదు! టీవీ సీరియల్స్ ద్వారా... నా అభిమానులందర్నీ కలుసుకోబోతున్నాను.

సినిమారంగంలో అగ్రస్థాయిలో వుంటూ... బిజీగా వుంటూ... పెళ్ళి చేసుకున్న తారామణులు... పెళ్ళి అవగానే.. సినిమాలకు దూరం అయిపోతూ వుంటారు- పూర్ణిమా జయరాం... సీత ఇలా ఎందరో వున్నారు.. మీకు తెలుసు కదా!...

తెలుసు కానీ ... నా జీవితంలో మీరు చెప్పినది రివర్స్ అయింది! నేను పెళ్ళికి ముందు సుమారుగా 50 చిత్రాల్లో నటిస్తే... పెళ్ళి అయిన తర్వాత ... 200 చిత్రాలు వరకూ నటించాను! అయితే... వాటిలో ఎక్కువ చిత్రాలు.. కృష్ణగారితోనే కలసి నటించాను. కానీ... పెళ్ళి అయిన తర్వాత... నటనకు బ్రేక్ పడుతుంది. అంటే వొప్పుకోను- శాంతకుమారిగారికి పుల్లయ్యగారు... భానుమతిగారికి రామకృష్ణగారు... అంజలీగారికి ఆదినారాయణరావుగారు... నాకేమో... కృష్ణగారు దొరికినట్టు.. మంచి భర్తలు దొరకాలి అనుకుంటాను.. ఏదయినా.. అభిరుచులు కలవకపోతే... కష్టాలు తప్పవు మరి !

- గీతా దుర్గ

విషాదాంత వేదాంతి

శంకర రెడ్డి నిర్మించిన 'రహస్యం' జయాపజయాల మాట అటుంచితే శాస్త్రీయ సంగీత, సాహిత్య, నృత్య, కళారూపాలకు పెద్ద పీట వేసి ఆ చిత్రాన్ని తీసిన దర్శకులు వేదాంతం రాఘవయ్య 1919లో కృష్ణా జిల్లాలో జన్మించిన వేదాంతం రాఘవయ్య శాస్త్రీయ నృత్యానికి పుట్టి నిల్లయిన కూచిపూడిలో నృత్య విద్యను అభ్యసించి, ఆపైన చలన చిత్ర రాజధాని మద్రాసు చేరి గూడవల్లి రామబ్రహ్మంగారి ప్రోత్సాహంతో రైతుబిడ్డ చిత్రానికి ఆ తర్వాత వాహినీవారి వందేమాతరం, స్వర్గసీమ చిత్రాలకు భరణివారి రక్షరేఖ, లైలామజ్ను చిత్రాలకు నృత్య దర్శకునిగా వ్యవహరించారు. సరదాగా 1943లో గరుడ గర్వభంగం తరువాత రక్షరేఖ చిత్రంలో నటించి తొలిసారిగా వినోదా వారి జానపద చిత్రం "స్త్రీ సాహసం"కు దర్శకత్వం వహించారు. ఆ చిత్ర కథ యెన్నో మలుపులతో కూడినది. ఆ


తెరపై వేదాంతం

తర్వాత 'దేవదాసు' చిత్రానికి దర్శకత్వం వహించారు. అంతకు ముందు హిందీలో వచ్చిన 'సైగల్' దేవదాసు ఛాయలు ఏమాత్రం రానీయకుండా లైట్ అండ్ షేడ్ ఎఫెక్ట్‌ను మూడ్‌కు తగ్గట్టుగా కెమెరా ద్వారా రాబట్టుకొని ట్రాజెడీల్లో 'ఎ' వన్ చిత్రంగా ఎవర్‌గ్రీన్ చిత్రంగా 'దేవదాసు' ను తీర్చిదిద్దారు వేదాంతం రాఘవయ్య. ఆ తర్వాత ఆయన దర్శకత్వం వహించిన ట్రాజెడీలు అంజలివారి 'అనార్కలి'. ఇది దాదాపు ఫిలిమ్‌స్థాన్ వారి చిత్రంమీద ఆధారపడి నిర్మించినదే! తరువాత వచ్చిన 'చిరంజీవులు' హిందీలో హిట్టయిన దీదార్, మేలా చిత్రాల మేలు కలయికతో తీర్చి దిద్దిన కథ- మల్లాది సాహిత్యం ప్రాణంగా చెప్పుకోవల్సిన యీ చిత్రం తరువాత వేదాంతం రూపొందించిన సూపర్‌హిట్ 'సువర్ణసుందరి' అద్భుతమైన క్లిష్టమైన కథ. సంగీత, నృత్య ప్రధానమైంది. ఇక చెప్పేదేముంది. చిత్రీకరణలో దర్శకునిగా వేదాంతం విశ్వరూపాన్ని ప్రదర్శించారు యీ చిత్రంలో.

ఈయన చిత్రాల్లో హాస్యం అంతర్లీనంగా ఆహ్లాదపరుస్తూ వుంటుంది. అయితే హాస్యానికి పెద్దపీట వేసి తీసిన 'మామకు తగ్గ అల్లుడు' మారుతీ టాకీస్‌వారు 'కిస్మత్'కు తెలుగు వెర్షన్ 'భలేరాముడు' కూడా వేదాంతంకు మంచిపేరును తెచ్చిపెట్టాయి. దాదాపు ముప్పై అయిదు చిత్రాలకు దర్శకత్వం వహించిన వేదాంతం పేరు తెలుగు చలన చిత్ర సువర్ణాధ్యాయంలో 'సువర్ణసుందరి' చిత్రం ద్వారా సువర్ణాక్షరాలతో లిఖింపదగ్గది అనటం సముచితం అంతే కాదు సంగీత దర్శకుడు. సి.ఆర్. సుబ్బరామన్ లైలామజ్ను తర్వాత అద్భుతమైన బాణీలు అందించింది వేదాంతం చిత్రాలకే (దేవదాసు-స్త్రీ సాహసం) అనేది సంగీతమర్మజ్ఞులకు తెలిసిన 'రహస్యం'.

- ఎస్.

'సైగల్' దేవదాసు ఛాయలు ఏమాత్రం రానీయకుండా లైట్ అండ్ షేడ్ ఎఫెక్ట్‌ను మూడ్‌కు తగ్గట్టుగా కెమెరా ద్వారా రాబట్టుకొని ట్రాజెడీల్లో 'ఎ' వన్ చిత్రంగా ఎవర్‌గ్రీన్ చిత్రంగా 'దేవదాసు' ను తీర్చిదిద్దారు వేదాంతం


'దేవదాసు' లో నాగేశ్వరరావు, సావిత్రి

PLANT A TREE AND PERPETUATE YOUR MEMORIES



INDIRA GANDHI MEMORIAL PARK is where you can plant a tree in memory of a person or an event.

The **Forest Department** has created an unique **opportunity** for you to perpetuate the memories of **a person or an event** for ever by planting a **tree in the Indira Gandhi Memorial Park** situated about 10 Kms. from Visakhapatnam to wards Vizianagarm.

Anyone can plant a tree of his / her choice in **memory of a birth, passing** of an examination, **graduation,** getting **employment, marriage,** or **any auspicious event** of your beloved and also in memory of any special event such as Platinum Jubilee/GoldenJubilee/Silver Jubilee of a company, success of a venture and visit of a dignitary to the city of destiny. One you can also plant a tree in memory of a person who has left for heavenly abode.

You have to deposit an amount of Rs.500/- in the form of a demand in favour of Divisional Forest Officer, Visakhapatnam. The Forest Department will take care of planting and maintenance of the plant. you can choose the species of the plant and also the locaiton. You are welcome to visit the park and see for your self the flourishing of your plant. These plants will be protected from biotic interference, will be watered and treated with fertilizers and pesticides etc.,

Already more than 1000 people have utilised this unique facility since 1984. You are welcome to see the trees flourishing in the park.

Please take advantage of this one and only facility to plant a tree and extend your hand of co operation is improving the environment of our beloved City of Destiny.

For further detials please contact the Divisional Forest Officer, Vanavikas complex, R.K. Beach Road, Visakhapatnam personally or on telephone or by post on any working day from 10.30 A.M. to 5 P.M. The telephone numbers are (O) 563784 and (R) 552658.

It's a better Life with Trees
Gives you Wealth
Good for Health

What do we Plant when we Plant a Tree ? A thousand Things we daily see ?

Sri K.D.R. JAYAKUMAR, I.F.S.
CONSERVATOR OF FORESTS,
VISAKHAPATNAM CIRCLE,
VISAKHAPATNAM.

A PERPETUAL STEP TOWARDS CLEAN AND GREEN ENVIRONMENT

సినీ కాలమానంలో



నామ సంవత్సరం

శ్రీరమణ


తెలుగు సినీ కాలమానంలో 1967 "సాక్షి" నామ సంవత్సరం ! అది బాపు దర్శకత్వంలో రూపుదిద్దుకున్న మొదటి సినిమా 'సాక్షి' విడుదలైన సంవత్సరం. మొత్తం అవుట్‌డోర్‌లో, మేకప్పులూ విగ్గులూ విచిత్ర వేషధారణలూ, బుకిష్ డైలాగులూ లేకుండా - స్టార్స్ మీద భారం వేసి కథని గాలికి వదిలెయ్యకుండా నిర్మించిన చిత్రం 'సాక్షి'.

అనగనగా ఒక పల్లెటూరు. అటు గోదావరి, ఇటు పంటకాలవ ఆ ఊరికి హద్దులు. కొబ్బరి తోటలూ, ఆకుపచ్చటి వెన్నెల, అమ్మోరి గుడి ఆ ఊరికి అలంకారాలు. మామూలు ప్రజలూ, కరణమూ మునసబూ, కాలవ మీద బల్లకట్టు నడిపే కిష్టప్ప వీళ్లందరితోపాటు పకీరు అనే "గ్రామదాదా", దాదా చెల్లెలు చుక్క ఇవిగాక మరికొన్ని పాత్రలతో నడిచే కథ. తక్కువ బడ్జెట్‌లో తీశారు.

"పక్కింటికి నిప్పంటుకుంటే నాకేంలే అని ఉదాసీనంగా కూచోకు. తర్వాత అది నీ కొంప మీదికే వస్తుంది" అనే సందేశాన్ని ప్రబోధాత్మకంగా చెప్పకుండా వినోదాత్మకంగా చెప్పి నప్పించారు. లొకేషన్స్ సహజంగా ఉండడం, పాత్రలు వేషధారుల్లా కనుపిస్తూ కృతకంగా మాట్లాడక మామూలుగా మాట్లాడడం, పాటలు అతికించినట్టు కాకుండా కథలో ఇమిడిపోవడం - ఇవన్నీ ప్రేక్షకులకి కొత్తగా కనిపించాయి. ఇది మా ఊరికథే అని కొందరు, ఇది మేం విన్న స్టోరీయే అని కొందరు అన్నారు. "మా ఊరి కరణం అచ్చం ఇట్టాగే మాట్లాడతాడు. మా ఊళ్లో అచ్చం చుక్కలాంటి పిల్ల ఉంది. ఆ కాలవ, బల్ల కట్టు, అది నడిపే కిష్టప్ప... ఇవన్నీ మేం ఎరుగుదుం" ఇలాంటి ఐడింటిఫికేషన్స్‌తో ఆంధ్ర ప్రేక్షక మహాశయులు 'సాక్షి' సినిమాకి



'సాక్షి' చిత్రంలో కృష్ణ, సాక్షి రంగారావు, శివరామకృష్ణయ్య, బొడ్డపాటి, విన్నకోట రామన్నపంతులు


ముళ్ళపూడి వెంకటరమణ, బాపూ...

పాస్ మార్కులు వేశారు.

బాపురమణలు నిర్మాతలుగా, బాపు దర్శకత్వంలో వచ్చిన సాక్షి కోటకి కొత్త తలుపు తెరిచినట్టయింది. ఆ సినిమాలో వెండితెరకి పరిచయమైన రంగారావు సాక్షిరంగారావుగా నాటి నించి నేటి దాకా నటుడిగా స్థిరపడ్డారు. సాక్షిలో చూపించిన సమస్య దాని పరిష్కారం కేవలం కోనసీమలోని దాచింపాడు గ్రామానిదే కాదు ఎక్కడిదైనా కావచ్చు. ఎక్కడైనా జరగచ్చు - అనే దానికి తార్కాణం సాక్షి సినిమా తాష్కెంట్ ఫిలిం ఫెస్టివల్‌కి ఎంపికై పలుదేశాలలో ప్రదర్శితమవడం - ఇది 'సాక్షి' కథ కమామిషు.

ఇక్కడ కొంచెం ఆగి చిన్న "ఫ్లాష్ బాక్" చెప్పాలి. తెలుగు సినిమా చరిత్ర 1931లో ప్రారంభమైంది. 1938 దాకా కేవలం అప్పటిదాకా ప్రజల్లో ప్రాచుర్యం పొందిన పౌరాణిక నాటకాలను సెల్యులాయిడ్ మీద చూపేవారు. 1948 దాకా ప్రబోధాత్మక సాంఘిక కథలూ వచ్చాయి. 54, 55 ల దాకా కళాత్మక విలువలున్న చిత్రాలు వచ్చాయి. అక్కడ నుంచి వ్యాపార దృష్టి హద్దుమీరి తెలుగు సినిమా దోవ డొంక లేక కదను తొక్కడం ప్రారంభించింది. జానపదాలు, బెంగాలీనించి దిగుమతి చేసుకున్న కథాచిత్రాలు, తర్వాత సీరియల్ నవలల కథలతో తీసిన ఉత్త ఊహ్ కథ చిత్రాలు వ్యాప్తి చెందాయి. అప్పటికి అతి తక్కువ ఖర్చుతో మూడు నాలుగు గంటల వినోదం ఇవ్వకలిగిన శక్తి ఒక్క సినిమాకి మాత్రమే ఉండడం వల్ల - విధిలేక కొన్ని చిత్రాలు ప్రజాదరణకి నోచుకోవడం, దాంతో నిర్మాతలు ఇదే సక్సెస్ ఫార్ములా అని ఆ మార్గాన్నే కొనసాగించడం.... ఇలా అపార్థాల మధ్య సినిమా లోపలా బయటా కొట్టుమిట్టాడుతున్న సమయం -

రమణగారు అప్పుడు సినిమా ప్రతినిధిగా ఆంధ్రవార పత్రికలో పనిచేస్తున్నారు. బాపుగారు చిత్రకారులుగా, అడ్వర్‌టైజింగ్ శాఖలో ఆర్ట్ డైరెక్టర్‌గా వాసికెక్కారు. ఇద్దరూ కలిసి మద్రాసులో సినిమాలు చూడడం, మనం తీస్తే ఎలా తీస్తాం అని దానిమీద ఊహించుకోవడం ఓ సరదా కాలక్షేపంగా ఉండేది.

రమణగారి సినిమా సమీక్షలు ఆ రోజుల్లో కొత్త ఒరవడిని సృష్టించాయి. వద్దంటే పెళ్లి (1957) సినిమా సమీక్ష -

నిడివి : 3 మైళ్ల - 5 ఫర్లాంగులు - 9 గజాలు లేక 3 గంటల 37 నిమిషాల 10.5 సెకన్లు.

హుషారైన ప్రహసనం చూసి సరదాగా కాలం గడపాలంటే "వద్దంటే పెళ్లి" (విఠల్ ప్రొడక్షన్స్) చిత్రం ఆడుతున్న సినిమాకు వెళ్లి కూర్చోవచ్చును. రెండో ఆటకి పిల్లాజెల్లాతో వెళ్లేవాళ్లు పకోడీలు, జంతికలు వగైరా చేసుకుని, రెండు మరచెంబులతో మంచి నీళ్లు పట్టుకుని మరీ వెళ్లడం మంచిది. ఎందుకంటే ఈ చిత్రం పొడుగు 19,600 అడుగులు...." - ఇలా ప్రారంభం అవుతుంది.

అన్న - తమ్ముడు సినిమా సమీక్షిస్తూ - " ధర్మము తప్పక జయిస్తుంది అన్న సత్యాన్ని తిరగేసి అధర్మము ఏదో ఒక రీలులో పరాజయం పొందగలదు" అని చాటడం ఈ చిత్రకథలో విశేషం' అని రాశారు.

కృష్ణలీలలు (రాజ్యం పిక్చర్స్) రివ్యూ రాస్తూ - కృష్ణుడ్ని గురించి నాటికీ నేటికీ తుదీ మొదలూ పసిగట్టాలని చాలామంది తిప్పలు పడుతూనే ఉన్నారు. ఆ రెండూ ఉండవని తెలిసినా - ఏమాట కామాటే చెప్పుకోవాలి; ఋషుల తరవాత ఈ విషయమై గట్టిగా ప్రయత్నం చేసింది సినిమా వాళ్లే!" అని ప్రారంభించి - మొత్తం మీద మిగతా లీలలూ ఆట పాటలూ హాయిగానే ఉన్నాయి. కాబట్టి పిల్లలతో ఓసారి వెళ్లి చూడచ్చు. అప్పుడేనా కృష్ణుడి నోట్లో భూగోళం (ఆస్ట్రేలియా, ఇండియా వగైరా మ్యాపులతో ఉండును) కనబడే దృశ్యం వచ్చినపుడు పిల్లల దృష్టి అట్నించి మళ్లించడం మంచిది" అని ముగిస్తారు (1959).

పాత్రని ధరించడం, భరించడం, సినీ కథోచితం, చిత్రశుద్ధి, రసపట్టుదల, దుస్సంకల్ప బలం, జనరంజకంగారుగా లాంటి అనేక మాటల్ని కొత్తగా తయారు చేసుకున్నారు రమణగారు. ఆయన 'పలుకుబడి' పాఠక ప్రేక్షకుల్నీ, నిర్మాతల్నీ ఆకర్షించింది. కథా రచయితగా, ఫిలిం క్రిటిక్‌గా తెలుగు పాఠకుల అభిమానాన్ని పొందిన ఆ ముళ్లపూడి వెంకట రమణ 'రక్త సంబంధం' సినిమాతో డైలాగ్ రైటర్‌గా సినిమా రంగంలో అడుగు పెట్టారు. తర్వాత 'గుడిగంటలు', 'దాగుడు మూతలు', 'మూగ మనసులు' మాటల రచయితగా రమణగారికి మంచి పేరు తెచ్చి పెట్టాయి. అంతకు ముందు ఫిలిం క్రిటిక్‌గా ఉండి సినిమా స్క్రిప్ట్ ఎలా ఉండకూడదో ఒక సామాన్య ప్రేక్షకుడి దృష్టినించి గమనించిన రమణగారు తను మంచి స్క్రిప్ట్ ఎలా రూపొందించాలో అవగతం చేసుకున్నారు.

కదిలే బొమ్మలతో రమణగారు, కదలని బొమ్మలతో బాపుగారు ఉంటూ ఉండగా - ఓ ఫైన్ మార్నింగ్ "మనం సినిమా తీద్దాం" అనుకున్నారు. ఆ రోజుల్లో సినిమా నిర్మాణం అంటే చిన్న సంగతి కాదు. బాపురమణల 'గుడ్‌విల్' పెట్టుబడిగా సినిమా ప్రారంభించారు. బాపు డైరెక్టర్‌గా సాక్షి నిర్మాణం జరిగింది. చిత్ర రచయితగా రమణగాని, దర్శకత్వశాఖలో బాపుగాని ఎవరి వద్దా అంతకు ముందు ప్రత్యక్షంగా పనిచెయ్యలేదు. ఒక కొత్త ఒరవడికి అదే కారణం అయింది.

మళ్లీ అసలు విషయానికి వస్తే - అక్కినేని ద్విపాత్రాభినయంతో బుద్ధిమంతుడు తీశారు. సాంకేతిక విలువలు, వ్యాపార విలువలు సమకూడి "చిత్రకల్పనా వారి బుద్ధిమంతుడు"

హిట్‌లిస్ట్‌లో పడ్డాడు. మామూలుగా డబుల్ రోల్ అనగానే అన్నదమ్ములు... కవల పిల్లలు... మొదటి సగంలో వాడు వీడనుకోడం, రెండో సగంలో వీడు వాడనుకోడం ఇలాంటి షరా మామూలే. ఆ టెక్నిక్‌ని తీసుకోకుండా ఒక గొప్ప కథని రూపొందించారు రమణగారు. ఇహం, పరం అనే రెంటికీ సంకేతాలుగా బడి గుడి అనే రెండు పవిత్రమైన అంశాలను తీసుకుని వాటికి అన్నదమ్ముల్ని ప్రతినిధులుగా చేసి కథ నడిపించారు. రమణ గారు రచన చేసిన వాటిల్లో అన్నీ ఒక ఎత్తు - బుద్ధిమంతుడు ఒక ఎత్తు. ఈ కథకి కూడా రంగస్థలం ఒక అందమైన పల్లెటూరే! కనిపించని దైవత్వం కంటే కనిపించే మానవత్వం గొప్పదనీ, మానవ సేవే మాధవ సేవనీ చాలా సున్నితంగా చెప్పారు. భగవంతుడు అనే నమ్మకం గొప్పదే. కలడు కలండనెడు వాడు కలడో లేడో.. కాని ఉండాలి. అయితే దేవుడిని అడ్డం పెట్టుకుని భయపెట్టి అమాయకుల్ని ఆఖరికి దేవుణ్ని కూడా దగా చేసేవారి మీద తిరుగుబాటు. రెండు విభిన్న తత్వాలుగల అన్నా - తమ్ముడు పాత్రలని అక్కినేని అద్భుతంగా పోషించారు. పల్లెటూరి వాతావరణంలో బళ్లూ-గుళ్లూ వాటి నిర్వహణల తీరుతెన్నులూ చక్కగా చూపించారు.

కనబడని దేవుడిని ఆరాధించటమే ఒక కల. అందుకే బుద్ధిమంతుడులో అన్నగారి (మాధవాచార్యులు) బతుకు కలకు, భ్రమకు అంకితమై పోయింది. కృష్ణుడి చేత ఒక విలువైన మాట అనిపిస్తారు - నన్ను నమ్మడానికి నేనెలా కనపడగలను చెప్పు ? నామాట ఎలా వినిపిస్తుంది? మానవా ! నీకెంత అహంకారమయ్యా ! నీకన్నా అందమైన రూపం లేదనేగా దేవుణ్ణి నీ ప్రతిరూపంగా తీర్చిదిద్దుకున్నావు..."

రమణ గారెప్పుడూ డైలాగుల కోసం డైలాగులు రాయలేదు. కథ కోసమే రాశారు. బుద్ధిమంతుడులో లంచానికి పర్యాయ పదంగా వాడిన "ఆమ్యామ్యా" అనే మాట ప్రతినోటా నానింది. ఇప్పటికీ అది న్యూస్ పేపర్లలో సైతం తరచు హెడ్డింగులలో కనిపిస్తూ ఉంటుంది.

బాపు కొత్తవారలతోనే కాదు, నిత్య నూతన అగ్ర తారలతో కూడా ప్రజామోదాన్ని పొందేలా డైరెక్ట్ చేయగలరని "బుద్ధిమంతుడు" సినిమా నిరూపించింది. రెండు విభిన్న పాత్రల్లో అక్కినేని




'సీతా కళ్యాణం'

హద్దు మీరకుండా జీవించారు. "గురువు గారి ఇమేజ్‌ని నాలుగింతలు చేశాడీ డైరక్టు" అని అభిమాన సంఘాల వాళ్లు మెచ్చుకున్నారు. బాపు బొమ్మల్లాగే - సినిమాల్లో ప్రతి దృశ్యాన్ని అందమైన ఫ్రేముల్లో బిగించడం వల్ల "బాపు బొమ్మ" పండిత పామరుల మెప్పు పొందింది. బుద్ధిమంతుడులో కృష్ణుడిగా పౌరాణిక గెటప్‌లో శోభన్‌బాబు తెలుగు ప్రేక్షకుల గౌరవాభిమానాల్ని పొందారు. తర్వాత చిత్రం "సంపూర్ణ రామాయణం" తీయాలని బాపు రమణ సంకల్పించినపుడు - శోభన్‌బాబుని రాముడుగా ఊహించారు. అప్పటికి పౌరాణిక పాత్రలలో ముఖ్యంగా రాముడు, కృష్ణుడుగా ఎన్.టి.ఆర్.ని తప్ప మరొకరిని ప్రజలు అంగీకరించే ప్రసక్తి లేదు. అయినా సరదాగా ఎదురీతకి సాహసించారు. ఎన్.టి.ఆర్. ఆశీస్సులు తీసుకుని రంగంలోకి దిగారు. సంపూర్ణ రామాయణం ఒక మహాయజ్ఞం. ఎస్వీ రంగారావు రావణ బ్రహ్మగా, దశరథునిగా గుమ్మడి, కైక పాత్రలో జమున నటించారు. ఆరుద్ర, ముళ్లపూడి పౌరాణిక సంభాషణలను సామాన్య ప్రేక్షకులకి అందే రీతిలో రాశారు. రవికాంత్ నగాయిచ్ ట్రిక్ ఫోటోగ్రఫీ పాతికేళ్ల క్రితమే ప్రేక్షకుల్ని ఆశ్చర్య పరిచింది. దేవులపల్లి వారి శబరి పాట, కొసరాజు వారి గుహుడు పాట తెలుగు వారిని ఉర్రూతలూగించాయి. కైక అలక, రావణాసురుడు చివరగా పశ్చాత్తాప పడే ఘట్టం సంపూర్ణ రామాయణంలో అపురూప దృశ్యాలుగా ప్రేక్షకుల మనసుల్లో నిలిచి పోయాయి. సువిశాలమైన కైక మందిరం, కాంతి విహీనంగా ఏదో ఒక విపత్తుని సూచిస్తున్న మూడ్‌ని వెలుగు నీడలు కల్పించడం, రావణుడి పశ్చాత్తాప దృశ్యంలో అత్యంత వైభవమైన తన కొలువులో ఒంటరిగా, సింహాసనం దిగి మొట్ల మీద నిర్లిప్తంగా కూచుని రావణాసురుడు జరిగినదంతా తలుచుకుని కుమిలి పోవడం, ఇలాంటివి చిత్రీకరించడంలో బాపు ప్రత్యేకత కనిపిస్తుంది.

సంపూర్ణ రామాయణం కూడా చాలా వరకు ఔట్ డోర్‌లో తీసిందే ! పచ్చని చెట్ల మధ్య, కొండలు, సెలయేళ్లు, జలపాతాలు, సహజ వాతావరణంలో ఆశ్రమాలు నిర్మించారు. వాల్మీకి అభివర్ణించిన రాముణ్ని ఎక్కడా హెచ్చు తగ్గులు లేకుండా కనులకు కట్టించారు. రామాయణాన్ని సంపూర్ణంగా వెండి తెరపై రక్తి కట్టించారు. నేపథ్యంలో రామాయణమంతా సందర్భానుసారంగా త్యాగ రాజస్వామి వారి కృతులను లలిత లలితంగా పొందు పరిచారు. రాముడుగా శోభన్‌బాబుని ప్రజలు సమాదరించారు. సంపూర్ణ రామాయణం దర్శకుడిగా బాపు గారిని అగ్రశ్రేణిలో నిలిపింది. తమిళం, కన్నడ, హిందీ భాషలలో డబ్బింగ్ చేశారు. అన్ని భాషల ప్రేక్షకులూ ఆదరించారు.

ముళ్లపూడి వెంకట రమణ గారి జనతా ఎక్స్‌ప్రెస్ కథలోని పాత్రలను పునాదిగా వేసి అందాల రాముడు కథని తయారు చేశారు. ఒక సాదా లాంచిలో జనతా కాలనీని, రాజహంస అనే డీలక్స్ లాంచిలో ఒక డబ్బున్న మారాజుని ఎక్కించి గోదావరి మీద కథని నడిపారు. పుట్టెడు డబ్బు పట్టెడు అన్నాన్ని పుట్టించలేదనే సత్యాన్ని నిరూపించారు. మధ్య తరగతి మనుషుల్ని వాళ్ల ఆశల్ని, నిరాశల్ని, డబ్బున్న వాళ్ల అహంకారాలని నవ్వుల నేపథ్యంలో తెరకెక్కించారు. మంచీ - చెడూ, పేదా - గొప్పా, అనే తేడాలు ఏ దేశంలో అయినా ఏ కాలంలో అయినా ఒకటే - సినిమా మొత్తం గోదారి మీద ఫ్లోటెల్ మీద నిర్మించారు. సామాలమ్మ, సరంగు, తీ.తా (తీసేసిన తాశీల్దారు) అప్పారావు... అన్ని సజీవమైన పాత్రలు. హీరో అక్కినేని అందాల రాముడిగా



నటించారు. సినిమా విడుదల కాగానే - కథా నడవడం లేదు, లాంచీలు కదలడం లేదు అన్నారు ప్రేక్షకులు. "నేల వదిలి సాము చేస్తే ఇంతే మరి..." అన్నారు సినీ పండితులు. బాపు రమణ ఇంతటి భారీ చిత్రం ఇలాంటి విమర్శకి గురి కావడం అప్ సెట్ చేసినా, ప్రేక్షకుల్ని మనం రీచ్ కాలేక పోయాం - "అంచనాలు తారుమారు చేసిన చిత్రం అందాల రాముడు" అనీ, ఇంకా రకరకాల కార్టూన్స్‌తో పబ్లిసిటీ మీద కొన్ని వేలు ఖర్చు చేశారు. వాళ్ల మీద వాళ్లే ఖరీదు కట్టి జోకులు వేసుకున్నారు. నిజంగానే తరువాత అంచనాలు తారుమారు అయి, సెకండ్‌రన్‌తో అందాల రాముడు పేరూ డబ్బూ కూర్చి పెట్టాడు. అందాల రాముడు ఎవర్ గ్రీన్ పిక్చర్!

సీతాకల్యాణంలో రాముడు "పుంసాం మోహన రూపాయ" అన్న ఆర్యోక్తిలా వెండి తెరపై సాక్షాత్కరించాడు. స్టార్ ఇమేజ్ లేదు. అందుకే రాముడు సందర్భానుసారంగా - దశరథ రాముడుగా, కోదండ రాముడుగా, కల్యాణ రాముడుగా, సీతా రాముడుగా రూపు దిద్దుకున్నాడు. అప్పుడప్పుడే తారాపథంలో అడుగు పెడుతున్న జయప్రద సీతగా ముగ్ధగానూ ముచ్చటగానూ వొదిగి పోయింది. తెలుగు సినిమాలో అతి తక్కువ సంభాషణలున్న చిత్రం సీతా కల్యాణం. రాముడు కార్యశూరుడే గాని వాక్శూరుడు కాడని ఈ మిత భాషణం భాష్యం చెప్పింది. చిత్రం మొత్తం సంగీత రూపకంలా, ఇక్ష్వ గానమై సాగింది. సీతాకల్యాణం చిత్రానికి బాపు తీసిన షాట్స్ కొటేషన్స్ లాంటివి. చిన్న సీత అవతార ఘట్టాల్ని చూసి (ఈ చిత్రాలను శ్రీ పిలకా నరసింహ మూర్తిగారు రచించారు) మురిసి పోవడం, గంగావతరణం, వామనావతారం, సీతా రాముల కల్యాణ ఘట్టం వైభవంగా చిత్రీకరించారు. సీతా స్వయంవరం వేళ, రావణాసురుడు శివధనుస్సు ఎత్తడానికి ప్రయత్నించి నపుడు ఆ కదలికలను వధువు సీత కనుల కంగారు మీద ఫ్రేం చేయడం బాపు ప్రతిభకి ప్రతీక. భారతీయ పౌరాణిక చిత్రాలకి మచ్చు తునకగా ప్రపంచమంతా "కొని"ఆడింది. లండన్ ఫిలిం ఇన్‌స్టిట్యూట్‌లో పాఠ్యగ్రంథమైంది. దర్శకుడిగా బాపు అనుసరణీయుడే గాని అనుకరణ సాధ్యుడు కాడని రుజువైంది. బాపు రమణల సీతాకల్యాణంతో కీర్తి ధనాన్ని మాత్రమే పుష్కలంగా ఆర్జించుకోగలిగారు.

"థియేటర్‌లో నాలుగు హృదయాల్ని కదిలించే చిత్రం కన్నా - నలుగుర్నీ థియేటర్‌కి నడిపించేదే మంచి చిత్రం అని నా అభిప్రాయం" అంటారు బాపు.

"ఇది వ్యాపారం. కస్టమర్‌కి నచ్చిన ప్రొడక్ట్ ఇవ్వాలి. అందులో క్వాలిటీని ఏ కస్టమరూ వద్దనడు. మన సినిమా హిట్ అయినప్పుడు ప్రేక్షకుల అభిరుచి గొప్పదనీ, లేనప్పుడు టేస్టు లేదనీ వ్యాఖ్యానించడం మర్యాద కాదు" అంటారు రమణగారు.

అందాల రాముడు, సీతాకల్యాణం మధ్యలో అంటే 1975లో ముత్యాల ముగ్గు విడుదలై తెలుగు సినిమా చరిత్రలో సువర్ణ అధ్యాయానికి శ్రీకారం పలికింది. దర్శకుడిగా బాపు పనితనం, రమణ డైలాగులు, కె.వి. మహదేవన్ సంగీతం ఆకు వక్క సున్నంలా సమపాళ్లలో అమరిన తాంబూలమై పండింది. ముత్యాల ముగ్గులో దాదాపు అందరూ కొత్త నటులనే చెప్పొచ్చు. అప్పటికే కొంత ముఖ పరిచయం ఉన్న వారు కూడా ముత్యాల ముగ్గుతో పెద్ద నిచ్చెన ఎక్కి, పంటగడిలో నిలబడ్డారు. నాటుగా నీటుగా రూపొందిన కంట్రాక్టర్ పాత్ర సంచలనాన్ని సృష్టించింది. అప్పటి దాకా విలన్ పాత్రలకి ఉన్న "డెన్-మార్క్"ని మార్చేసి సరికొత్త తరహాలో "కంట్రాక్టర్" తెరకెక్కాడు. కరుణ రస ప్రధానమైన కథని తీసుకుని దానికి వినోద ప్రధానమైన హంగులు చేర్చి - హిట్ సినిమాకి కొత్త ఫార్ములా కనిపెట్టారు. ముత్యాల ముగ్గు కమర్షియల్ సినిమా మాత్రమే కాదు "కళర్షియల్" కూడా అన్నారు. మాన్యులు, సామాన్యులూ కూడా సమాదరించారు. రమణగారి డైలాగులు రికార్డులుగా రిలీజై రికార్డులు బద్దలు కొట్టాయి.

ఇందులో నటించిన రావు గోపాలరావు తర్వాత నటించిన అన్ని సినిమాలలో ఇదే ఒరవడి కనిపిస్తుంది. ఇప్పుడే తీసినట్లు అనిపిస్తుంది. వెలిసిపోని ఇతివృత్తం, కమ్మటి సంగీత బాణీలు దీనికి కారణం. 'టేకింగ్ చాలా సుపర్బ్' అన్నారు బాల్కనీ వాళ్లు. "బొమ్మ బాగా లాగాడు" అన్నారు నేల ప్రేక్షకులు. 'మనం ఆంధ్రప్రేక్షక మహాశయులని రీచ్ అయ్యాం' అని ఆనందించారు బాపు రమణ.

డైరెక్టర్‌కి ఉండాల్సిన అర్హతలో మొదటిది రసికత. కథ, మాటలూ, పాటలూ, డాన్సులూ, ఫైట్సూ ఏవైనా ప్రేక్షకుల ప్రతినిధిగా వంట ప్రారంభించడానికి ముందే రుచిని సరిగ్గా అంచనా వేయాలి. అన్నిటినీ సమపాళ్లలో రంగరించాలి. అలా కుదిరి తెలుగు ప్రేక్షకుల జిహ్వని సంతృప్తి పరిచింది ముత్యాలముగ్గు. ఇంతకు మించి మాట మీరితే భజంత్రీలు వినిపించే ప్రమాదం ఉంది !

ఒక దుర్మార్గుడు నశిస్తే మరొకడు పుడతాడు. నశించాల్సింది దుర్మార్గం" అనే కథాంశంతో "మనవూరి పాండవులు" తీశారు. ఈ చిత్రంలో కృష్ణంరాజు నటించిన అభినవ కృష్ణ పాత్ర రమణగారు సృష్టించిన విలక్షణమైన పాత్ర. చిరంజీవి నటించి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన చిత్రం ఇది. అటు పౌరాణికం కాకుండా పూర్తి జానపదం కాకుండా తీసిన సినిమా భక్త కన్నప్ప. ఈ రెండు చిత్రాలలోనూ కృష్ణంరాజుకి నటుడిగా పేరు ప్రఖ్యాతులూ, నిర్మాతగా పుష్కలంగా లాభాలు వచ్చాయి. అన్ని విధాలా కృష్ణంరాజు బాపురమణలకి శాశ్వతంగా రుణపడ్డారు!

1980లో 'మనవూరి పాండవులు' హిందీలో 'హం పాంచ్' గా బాపు దర్శకత్వంలో రూపొంది సూపర్ హిట్ అయింది. అందులో రమణగారి స్క్రీన్‌ప్లే, మాటలూ ముక్కకి ముక్క హిందీలోకి తర్జుమా చేసి వాడారు. హం పాంచ్ ద్వారా మిథున్ చక్రవర్తి, అమరిష్ పురి హిందీ తెరకి పరిచయమయ్యారు. బాపురమణల కాంబినేషన్ ఉత్తరాదిన కూడా మంచిపేరు తెచ్చుకుంది. తర్వాత వరసగా పది హిందీ సినిమాలు హిందీలో బాపు దర్శకత్వంలో వెలువడ్డాయి. అక్కడ కూడా బాపు శిల్పానికి ప్రత్యేక గుర్తింపు, గౌరవం లభించాయి. బాపురమణల సినిమాలలో 'పాత్రల పరిచయం' ఒక ప్రత్యేక తరహాలో జరుగుతుంది. నేపథ్య సంగీతంలో కూడా ఒక థీమ్ మ్యూజిక్‌ని సందర్భోచితంగా వాడి దృశ్యానికి మరింత శక్తిని కల్పించడం బాపు ముద్ర.

సినిమాలో ప్రధానమైంది కథ, దాన్ని చెప్పే తీరూ. మిగతా టెక్నికల్ నైపుణ్యాలన్నీ అలంకారాలు. కేవలం సాంకేతిక విలువలు ఉంటే సినిమా సక్సెస్ కాదు. పాటలన్నీ హిట్ అయినా చాలదు. వీటిని ప్రేక్షకుల్లోకి తీసికెళ్లడానికి పునాది మంచి కథ' అని బాపురమణల నమ్మకం.

'డైలాగ్ కోసం డైలాగులు రాయకూడదు. షేక్స్పియర్ నాటకాల్ని, కన్యాశుల్కం నాటకాన్ని చూపులేని వాడు కూడా ఆనందించగలడు. చాప్లిన్ సినిమాలు ఆనందించడానికి చెవులతో పనిలేదు. విజువల్ మీడియాలో మాటలు కథ నడపడానికి ఉండాలి గాని, దృశ్యాన్ని మింగేసేలా ఉండకూడదు' అన్నది రమణగారి విశ్వాసం.

రాజాధిరాజు, త్యాగయ్య, వంశవృక్షం, శ్రీనాథ కవి సార్వభౌముడు లాంటి క్లాసిక్స్ సామాన్య ప్రజలకు అందలేదు. ఒక వర్గం ప్రేక్షకులని మాత్రమే ఇవి అలరించాయి. వంశవృక్షం సినిమాతోనే హిందీ హీరో అనిల్ కపూర్ ఆరంగ్రేటం జరిగింది.

పెళ్లి పుస్తకం (1991) మిస్టర్ పెళ్లాం (1993) ఇవి రెండూ పట్టణం రంగస్థలంగా, మధ్య తరగతి భార్యాభర్తల మధ్య జరిగే కథలు. చెప్పాలంటే ఇవి రెండూ సీక్వెల్‌లా ఉంటాయి. ఇప్పుడు మానవ సంబంధాల కంటే ఆర్థిక సంబంధాల బలం పెరిగిన మాట వాస్తవం. ఈ వాస్తవాన్ని చెబుతూనే భార్యాభర్తల మధ్య ఉండాల్సినవి నమ్మకం, గౌరవం అని సుందరంగా సున్నితంగా చెప్పారు. ప్రజలు మెచ్చారు. కలెక్షన్లకీ, సెలెక్షన్లకీ నిలబడ్డాయి. మిస్టర్ పెళ్లాం జాతీయ స్థాయిలో ఎంపిక అయింది. అప్పటికే లైమ్‌లైట్‌లో ఉన్న హీరో రాజేంద్ర ప్రసాద్ ఈ రెండింటిలోనూ పాత్రోచితంగా నటించి ప్రతిష్ట పెంచుకున్నారు. రాజేంద్ర ప్రసాద్ మద్రాసు ఫిలిం ఇన్‌స్టిట్యూట్ విద్యార్థిగా ఉండగానే బాపు 'స్నేహం' చిత్రంతో మొదటిసారి కెమెరా ముందుకు వచ్చారు. మరింక సినిమా పాటలు రాయనని సమగ్రాంధ్ర సాహిత్య దీక్ష పూనిన ఆరుద్ర - బాపురమణలతో తమకుగల ఆత్మీయత అభిమానాల కారణంగా వ్రతభంగం చేసి పెళ్లి పుస్తకం సినిమాకు పాట రాశారు. ఇక ఆకారం దాల్చనుంది కొత్త జీవితం' అనే పాట ఎక్కడ పచ్చతోరణం కట్టినా వినిపిస్తుంది. సాక్షిలో 'అమ్మ కడుపు చల్లగా.. అత్త కడుపు చల్లగా బతకరా... బతకరా' అనే పాట ఆరుద్ర గారే రాశారు. బాపు ఆ పాటని హీరో హీరోయిన్ (కృష్ణ, విజయ నిర్మల) లపై డాన్స్ మాస్టర్ లేకుండా ఆయనే మూమెంట్స్ కంపోజ్ చేసి మూడు గంటల వ్యవధిలో చిత్రీకరించారు. మళ్లీ ఇన్నేళ్ల తర్వాత పెళ్లి పుస్తకంలో పెళ్లి పాటని బాపుగారే కంపోజ్ చేసి ఎంతో అర్థవంతంగా చిత్రీకరించారు.

'బాపు పనిచేసే సెట్లో సందడే ఉండదు. వర్క్ టర్నోవర్ బావుంటుంది. ఆయన ప్రతి షాటూ ముందే ప్లాన్ చేసుకుని, బొమ్మలతో సహా గీసుకుని, బ్యాగ్రౌండ్ మ్యూజిక్కూ - సౌండ్ ఎఫెక్టులతో సహా నిర్ధారించేసుకుంటారు...' అని దగ్గరగా చూసినవారు అంటారు. 'ఇవన్నీ మరీ అంత గొప్ప సంగతులు కావు. నాకు అప్పటికప్పుడు ఆశువుగా నిర్ణయించి షాట్ తీయడం రాదు. అందుకే ఎక్కువ హోం వర్క్ చేసుకుంటాను.." అని బాపు అంటారు.

సామాజిక స్పృహ, దొడ్డ సందేశాలు ఉన్నాయని బాపు రమణ ఎలుగెత్తి చాటకపోయినా - వాళ్ల సినిమాలు సంసార పక్షంగా ఉంటాయ్. సమస్యలూ, పరిష్కారాలూ ఉంటాయి. వాళ్ల సినిమాలలో 'హీరోయిజమ్' ఎక్కువ 'హీరోయిన్' లో ఉంటుంది. సాక్షి, గోరంత దీపం, ముత్యాల ముగ్గు, పెళ్లి పుస్తకం, మిస్టర్ పెళ్లాం దీనికి సాక్ష్యం.

ముత్యాల ముగ్గులో జమీందారు కోడలు దగ్గరకు వచ్చి 'ఇంటికి రమ్మని పిలుస్తాడు. బతిమాల్తాడు." కోడలు తన మనసులో బాధని, తను భరించిన అవమానాన్ని మర్యాదగా చెప్పి బంగళాకి రావడానికి నిరాకరిస్తుంది. ఆఖరికి ఒక్క మాట అంటుంది - 'మీరూ ఇక్కడే ఉండండి. నాకు ముగ్గురు పిల్లలనుకుంటాను' అని. ఆత్మ గౌరవం, అభిమానం, మాతృత్వం, అన్నీ ఈ ఒక్క మాటలో ఉన్నాయి.

ఇలా ఉదాహరిస్తూ పోతే వారి చిత్రాల స్క్రిప్టులన్నిటినీ రాసుకు పోవల్సి వస్తుంది.

మూడు దశాబ్దాలలో రకరకాల చిత్రాలు ఎన్నో తీశారు బాపు రమణ. కొన్ని సూపర్ హిట్లూ, కొన్ని హిట్లూ, కొన్నిసామాన్యం... అవచ్చు గాని పర్‌ఫెక్షన్ విషయంలో వేలెత్తి చూపే అవకాశం ఉండదు. సక్సెస్ అయితే ప్రేక్షకుల అభిరుచి గొప్పదనీ, ఫెయిలైతే మనవాళ్లకి బొత్తిగా టేస్ట్ లేదనీ వాళ్లు ఎప్పుడూ విమర్శించరు. తుది నిర్ణయం ప్రేక్షకులదే. అదే మనకు సరైన తీర్పు' అంటారు. అందుకే బాపురమణ అంటే తెలుగు ప్రేక్షకులకి ఇష్టం ! అందుకే తెలుగు ప్రేక్షకులంటే బాపురమణలకి పరమ ఇష్టం !

■



నాట్యలోచని

(సీనియర్ నటి రాజసులోచన తాను నటిగా రాణించినా తనకు నాట్యమంటేనే ఎక్కువ అభిమానం అని తెలియజేస్తూ రాసిన వ్యాసం.)

నేను పుట్టింది విజయవాడలోనే అయినా పెరిగింది, విద్యాభ్యాసం అంతా తమిళనాడులోనే. నా తొమ్మిదేళ్ళ వయసులో ఓ చిత్రాన్ని చూశాను. అందులో లలిత, పద్మిని, కుమారి కమలా నటించారు. ఆ పిక్చర్ చూసినప్పటి నుంచి డాన్స్ నేర్చుకోవాలన్న సంకల్పం నాలో కలిగింది.

మాది చాలా సాంప్రదాయ కుటుంబం. డాన్స్ నేర్చుకోవాలనుకున్న నా కోర్కెను మా ఇంట్లో వాళ్ళు ముందు అంగీకరించలేదు. మా నాన్నగారు రైల్వే ఉద్యోగి. ఆయనెప్పుడూ బిజీగా ఉండేవారు. కాబట్టి డాన్స్ నేర్చుకొంటానన్న నా గోడు మొదట్లో ఆయన పట్టించుకోలేదు. నేను ఇంట్లో కూర్చుని సంగీతం నేర్చుకుంటూ ఉండేదాన్ని. అవకాశం చిక్కినప్పుడల్లా డాన్స్, డాన్స్ అని గోల చేస్తూ ఉండేదాన్ని. పట్టుపట్టి ఆఖరికి మా ఇంట్లో వాళ్ళని ఒప్పించి ట్రిప్లికేన్‌లోని సరస్వతీ గాన నిలయంలో డాన్స్ నేర్చుకోడానికి శ్రీకారం చుట్టాను.

చిన్నప్పుడు నేను డాన్స్ నేర్చుకుంటూనే నాకన్నా చిన్న పిల్లలకు అంటే ఐదారు సంవత్సరాల పిల్లలకు డాన్స్ నేర్పుతూ ఉండేదాన్ని. నా చిన్నప్పటినుంచి కూడా నేను ఏ డాన్స్ చూసినా వెంటనే ఆ డాన్స్ నేర్చుకోవాలని, పెర్ఫార్మెన్స్ ఇవ్వాలన్న పట్టుదల, ఉత్సాహం నాలో ఉండేవి. అదే పట్టుదలతో భరతనాట్యం బాగా ప్రాక్టీస్ చేశాను. స్టేజి మీద నా డాన్స్ ప్రదర్శన చూసి కొందరు ప్రొడ్యూసర్స్ నాకు సినిమాల్లో నటించే అవకాశం ఇచ్చారు. నా మొట్టమొదటి చిత్రంలో కూడా నాకు డాన్స్‌కు ప్రాధాన్యత ఉండే పాత్రనే ప్రొడ్యూసర్స్ ఇచ్చారు. "కన్నతల్లి" చిత్రం ద్వారా తెలుగు తెరకు నేను పరిచయం అయ్యాను. అంతకు ముందు "గుణసాగరి' అనే కన్నడ చిత్రంలో, 'సత్యశోధనై' అనే తమిళ చిత్రంలో నటించాను. తొలిసారిగా నేను హీరోయిన్‌గా నటించిన చిత్రం ఘంటసాలగారు నిర్మించిన 'సొంతవూరు' ఇందులో హీరో ఎన్.టి.ఆర్.గారు.

తమిళంలో ఎం.జి.ఆర్., శివాజీ గణేషన్ గార్లతో, అలాగే కన్నడంలో రాజ్‌కుమార్‌గారు, మళయాళంలో ప్రేమ్ నజీర్ గారితో కలిసి నటించే అదృష్టం నాకు కలిగింది. ఇప్పటిదాకా తెలుగు, తమిళ, కన్నడ , మళయాళ, హిందీ భాషల్లో కలిపి దాదాపు 275 చిత్రాల దాకా నేను నటించాను. ప్రతి భాషలోని నా పాత్రకు నేనే స్వయంగా డైలాగ్స్ చెప్పుకున్నాను. డబ్బింగ్ అనే ప్రసక్తే లేదు.

నా మొట్టమొదటి చిత్రానికి డాన్స్ డైరెక్టర్ పసుమర్తి కృష్ణమూర్తి మాష్టారుగారు! నా మొట్టమొదటి చిత్రంలో ఆయనే హీరో! వీధి భాగోతం స్టయిల్‌లో సాగే నా నృత్య ప్రదర్శనకు మంచి పేరు వచ్చింది. అప్పటినుంచి కూడా డాన్స్ ప్రాధాన్యతగల పాత్రలకే నన్ను పిలిచేవారు! 'చెరపకురా చెడేవు', 'అంతా మనవాళ్ళే' చిత్రాలకు పెద్ద సత్యంగారు డాన్స్ డైరెక్టర్! ఆ చిత్రాల్లో కూడా డాన్సర్‌గా నన్ను ఎంతో మెరుగు దిద్దారు పెద్ద సత్యం మాష్టారు! పెద్ద సత్యంగారు 'జావళీ' ఎలా చేయాలి అనేది మాకు కూచిపూడి స్టయిల్‌లోనే నేర్పించారు.

1950 ప్రాంతంలో మద్రాస్ సంగీత నాటక అకాడమీ వాళ్ళు వేదాంతం సత్యనారాయణ శర్మగారి డాన్స్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేశారు. లేడీ గెటప్‌లో వేదాంతంగారి అద్భుత నాట్య ప్రదర్శన నన్ను బాగా ఆకట్టుకుంది. ఆ తర్వాత నేను కథాకళి. కథక్ నృత్యాలు కూడా నేర్చుకున్నాను. అలాగే వెస్టర్న్ డాన్స్ కూడా నేర్చుకున్నాను.

విభిన్న నృత్యరీతుల్లో ఎన్నెన్నో డాన్స్ ప్రదర్శనలను మన దేశంలోనూ, అలాగే వివిధ దేశాల్లోనూ ఇచ్చాను. ముఖ్యంగా విదేశాల్లో జరిగే ఫిల్మోత్సవ్‌లలో నా డాన్స్ ప్రదర్శనలు విరివిగా జరిగాయి. 1962లో 'పుష్పాంజలి' నృత్య కళా కేంద్రం పేరుతో మద్రాస్‌లో కూచిపూడి నృత్య శిక్షణా కేంద్రాన్ని స్థాపించి ఆ ప్రాచీన కళకు నా

వంతు దోహదపడుతున్నాను.

పెద్ద సత్యం మాష్టారు డాన్స్ డైరెక్టర్‌గా ఉన్న అనేక చిత్రాల్లో నాకు మంచి అవకాశాలు ఇచ్చారు. ఓసారి కూచిపూడిలో ఫంక్షన్ జరిగింది. ఒకోరోజు ఒకో వెరైటీ ఐటమ్ డాన్సర్స్ అందరూ చేస్తూ ఉంటారు. అలాగే నేను అర్థనారీశ్వరుడు ఐటమ్ చేశాను. నా ప్రదర్శనకు అక్కడి వారందరూ ప్రశంసల వర్షం కురిపించడం నా జీవితంలో మరిచిపోలేని మధురానుభూతి. భామా కలాపం, అర్థనారీశ్వర ఐటమ్స్ నాకు మంచి పేరు తెచ్చిపెట్టాయి.

పసుమర్తి కృష్ణమూర్తిగారు, చిన్న సత్యం మాష్టారు, పెద్ద సత్యంగారు, అలాగే జగన్నాథశర్మగారు ఇలా ఎందరెందరో నన్ను ఓ డాన్సర్‌గా తీర్చి దిద్దారు. ముఖ్యంగా పసుమర్తి మాష్టారు ఎక్స్‌ప్రెషన్స్ ఎలా ఇవ్వాలో నాకు బాగా నేర్పారు. ఓ గురువుకి మంచి స్టూడెంట్ దొరకడం ఎంత అదృష్టమో అలాగ ఓ స్టూడెంట్‌కి మంచి గురువు దొరకడం కూడా మహద్భాగ్యం. అదిగో అలాంటి అద్భుత వరం నాకు లభించింది.

మా 'పుష్పాంజలి' నృత్య కళాకేంద్రం ఆధ్వర్యాన భామా కలాపం, అర్థనారీశ్వర, శ్రీనివాస కల్యాణం, అష్టలక్ష్మి వైభవం లాంటి ఎన్నెన్నో ప్రదర్శనలు ఇచ్చాం. వాటికి ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ, ప్రశంసలు లభించాయి.

అమెరికా, జపాన్, చైనా, సిలోన్, రష్యా, సింగపూర్ తదితర దేశాల్లో నా నాట్య ప్రదర్శన, నా గ్రూప్ నాట్య ప్రదర్శన అక్కడివారిని ఎంతగానో ఆకట్టుకోవడం నా అదృష్టం.


చిత్ర రంగంలో ఇది వరకు మేము డాన్స్ చేసే వాళ్ళమంటే ముద్రలు పర్ఫెక్ట్‌గా పట్టేవాళ్ళం. డాన్స్ మూవ్‌మెంట్స్ కూడా ఎంతో పర్ఫెక్ట్‌గా ఉండేవి! ఏమాత్రం తప్పు చేసినా ఎంతో భయపడేవాళ్ళం. షాట్ ఓకే అయ్యేవరకూ ఎంతో శ్రమ పడేవాళ్ళం! షాట్ ఓకే అయిన వెంటనే పడిన శ్రమను ఇట్టే మరిచిపోయేవాళ్ళం. ఆ రోజులు, ఆ రోజుల్లోని నృత్య రీతులు వేరు. మా రోజుల్లో ముద్రలు, అభినయం ప్రస్ఫుటంగా వచ్చేంతవరకూ డాన్స్ డైరెక్టర్‌లు కూడా ఆర్టిస్ట్‌లను వదిలేవారు కాదు.

ఆనాటి ఆర్టిస్టులు టైమ్ చిక్కినప్పుడల్లా స్టేజీ మీద డాన్స్ పెర్ఫార్మెన్స్‌లు ఇచ్చేవారు. దాని వల్ల అటు నాట్య రంగానికి వారు దూరంగా ఉన్నట్లుగా భావించేవారు కాదు, ఇటు వాళ్ళకు ఆ ఆత్మతృప్తి కూడా ఉండేది. ఆ తృప్తిని, ఆ ఆనందాన్ని ఇప్పటికీ నేను పొందుతూనే ఉన్నాను. ■

పాలిష్డ్ విలన్ నుంచి హీరోయిజానికి...



అభినయంలోను, వాచకంలోను, నాణ్యమైన నడకలోనూ తనదైన బాణిని సృషించుకున్న నటుడు కృష్ణంరాజు. విలన్‌గా వచ్చి హీరోవేషాలలో రాణించగలరనే సాంప్రదాయానికి శ్రీకారంచుట్టింది మొట్టమొదట కృష్ణంరాజనే చెప్పాలి. తొలిసారి హీరోగా 'చిలకా-గోరింక' చిత్రంలో అవకాశం సంపాదించి పరిశ్రమను ఆకర్షించిన కృష్ణంరాజుకు తరువాత రెండు సంవత్సరాలపాటు ఎటువంటి వేషాలు రాలేదు. అనంతరం డూండీగారు నిర్మించే 'నేనంటే నేనే' చిత్రంలో విలన్‌గా నటించే అవకాశం వచ్చింది. హీరోగా పరిచయమై విలన్‌వేషాలు వెయ్యాలా వద్దా అనే ప్రశ్న కృష్ణంరాజులో తలెత్తింది. సంశయంలోవున్న అతన్ని 'అనుభవం వస్తుంది చెయ్' మని పెద్దలు ప్రోత్సహించడంతో నటించారు. ఆ చిత్రం సక్సెస్ కృష్ణంరాజుకి మంచిపేరు తెచ్చిపెట్టింది. దీంతో విలన్‌వేషాలు కుప్పలుతెప్పలుగా రాసాగాయి. ఆ తరువాత 'పాలిష్ విలన్', 'రొమాంటిక్ విలన్'గా కృష్ణంరాజు ఎనలేని పేరు ప్రఖ్యాతులు సంపాదించారు. అటువంటి తరుణంలోనే ఆయనకు హీరోవేషాలు రాసాగాయి. తిరిగి విలన్‌నుండి హీరో పాత్రలవైపు ప్రయాణం ప్రారంభించారు. ఈ ప్రయాణంలోనే కృష్ణంరాజులోని నటుడు బయటకు రావడానికి మిత్రులతో కలిసి తొలిసారిగా 'కృష్ణవేణి' చిత్రాన్ని నిర్మించారు. తరువాత నటించిన 'భక్త కన్నప్ప' చిత్రం కృష్ణంరాజుని బిజీహీరోని చేసేసింది. 'మనవూరి పాండవులు', 'అమరదీపం' చిత్రాలలో సాత్వికతను ప్రదర్శించే హీరోగానే కాదు 'కటకటాల రుద్రయ్య', 'బొబ్బిలి బ్రహ్మన్న', 'తాండ్ర పాపారాయుడు', 'శివమెత్తిన సత్యం', 'రావణబ్రహ్మ' లాంటి చిత్రాలు అవేశభరితమైన కధానాయకుడుగా కృష్ణంరాజు కీర్తిని పెంచాయి. 'బొబ్బిలి బ్రహ్మన్న' చిత్రంలోని నటనకు ఆయనకి రాష్ట్రప్రభుత్వం అవార్డుని అందిస్తే - 'కటకటాల రుద్రయ్య' చిత్రం తెలుగుసినిమాల్లో హీరోల ఇమేజ్‌నే మార్చేసింది. ■



చక్రపాణి

పట్టి ప్రేక్షకజనం నాడి ఇట్టై వేసెను చక్రపాణి తిరుగులేని హాస్యాల బాణి

> చక్రపాణిగారు ఏం చెప్పినా నిష్కర్షగా చెప్పేవారు. ఒక్కోసారి కర్కశంగానూ చెప్పేవారు. అయితే ఆయన మాటల్లో సారాంశం మాత్రం అందరికీ ఆమోదకరమైనదిగా ఉండేది. ఆయన ఏ వ్యాఖ్య చేసినా దాని వెనుక 'కామన్‌సెన్స్' జోడుగ ఉండేది.


తెలుగు సినీ రంగ చరిత్రను ఎప్పుడు ఏ సందర్భంలో గుర్తు చేసుకున్నా విజయా సంస్థను ప్రస్తావించకుండా ఎవరూ ఉండలేరు. విజయా ప్రొడక్షన్స్ ప్రస్తావన వచ్చినప్పుడు ఆ సంస్థ సంస్థాపకులు, సంచాలకులు అయిన నాగిరెడ్డి, చక్రపాణిగార్లు గుర్తురాక తప్పదు. చక్రపాణి బహుముఖ ప్రజ్ఞావంతులు. ఆయన చక్కటి హాస్యం రాయడమే కాదు, ఛలోక్తులు ఎన్నో విసిరే వారు. చక్రపాణిగారి మాట తీరు గురించి చెప్పాలంటే విజయావారి మాయాబజార్‌లో పింగళిగారు రాసిన ఒక డైలాగ్ చెప్తే చాలు. 'శాస్త్రం ఏం చెప్పినా కర్కశంగాను, నిష్కర్షగాను చెప్తుంది. మనం అందులోని సారాంశాన్ని మాత్రమే గ్రహించాలి" అని ఆ డైలాగ్. చక్రపాణిగారు ఏం చెప్పినా నిష్కర్షగా చెప్పేవారు. ఒక్కోసారి కర్కశంగానూ చెప్పేవారు. అయితే ఆయన మాటల్లో సారాంశం మాత్రం అందరికీ ఆమోదకరమైనదిగా ఉండేది. ఆయన ఏ వ్యాఖ్య చేసినా దాని వెనుక 'కామన్‌సెన్స్' జోడుగ ఉండేది. చక్రపాణిగారి చిట్ట చివరి సినీ సృష్టి 'శ్రీ రాజేశ్వరీ విలాస్ కాఫీ క్లబ్'. ఈ చిత్రం ముగింపు దశలో చక్రపాణిగారు కన్నుమూశారు. అంటే ఆ చిత్రానికి ఆయన తనదైన బాణీలో తుదిమెరుగులు దిద్దలేదు. ఆ చిత్రం ఆశించినంత విజయం సాధించకపోవటానికి అది కూడా ఒక కారణం కావచ్చు. ఒక మళయాళ చిత్రం కథ ఆధారంగా చక్రపాణి తనదైన బాణీలో సృష్టించిన చిత్రం 'కాఫీ క్లబ్'.

కామెడీలో సస్పెన్స్ కూడదు అన్నది చక్రపాణిగ ప్రగాఢ విశ్వాసం. అయితే కొన్ని పరిస్థితులలో - చక్రపాణిగారు ఈ లోకం నుంచి నిష్క్రమించిన అనంతరం - 'కాఫీక్లబ్' చిత్రంలో సస్పెన్స్ ఇమిడింది. అది ఆ చిత్రం విజయం సాధించలేకపోవడానికి ఒక కారణం కావచ్చు. ఆ చిత్రంలో పొట్టకూటికోసం బ్రాహ్మణ వేషం వేసుకున్న ఒక క్రైస్తవుడి కథ ప్రధాన అంశం.

బ్రాహ్మణ వేషం వేసుకుని, ఒక కాఫీక్లబ్ నడుపుతున్న క్రైస్తవుడు జగ్గయ్య. ఆయన కుమార్తె జయప్రద. ఆ అమ్మాయిని చిన్నతనం నుంచి పెంచి పెద్ద చేసిన చాదస్త బ్రాహ్మణ వితంతువు జి. వరలక్ష్మి. పొట్టకూటికోసం జగ్గయ్యలాగే బ్రాహ్మణ వేషం వేసుకున్న క్రైస్తవుడు కృష్ణ. జగ్గయ్య బ్రాహ్మణుడు కాదు అని జి. వరలక్ష్మికి, జయప్రదకు కూడా తెలియదు. కృష్ణ బ్రాహ్మణుడు అని భావించి జయప్రదకు అన్ని విధాల తగిన వరుడు అని జి. వరలక్ష్మి భావిస్తుంది. జయప్రద, కృష్ణ మధ్య ప్రేమ

అంకురించడానికి, పెరగడానికి ఆమె ప్రోత్సాహమిస్తుంది. అయితే తాను క్రైస్తవుడ్ని కాదు, ఆ బ్రాహ్మణ పిల్లని ఎలా మోసంచేస్తాను అనుకొని కృష్ణ జయప్రద నుంచి తప్పించుకుంటూ ఉంటారు. అయితే జయప్రద మాత్రం కృష్ణను గాఢంగా ప్రేమిచేస్తుంది. ఇలా అసలు సంగతి తెలియక పాత్రలు రక రకాల విచిత్ర సన్నివేశాలలో ఇరుక్కుంటాయి. బోలెడంత కామెడి. అయితే చక్రపాణిగారి స్క్రీన్‌ప్లే ప్రకారం సినిమాలో మొదటి సన్నివేశంలో జగ్గయ్య క్రైస్తవుడు- బ్రాహ్మణ వేషం వేసుకున్నాడు అన్న సంగతి స్పష్టంగా ప్రేక్షకులకు తెలియజేస్తారు. మళయాళ చిత్రంలో జి. వరలక్ష్మి పాత్ర లేనేలేదు. ఆ పాత్ర చక్రపాణి, పాలగుమ్మి పద్మరాజుగార్లు సృష్టించారు.

మళయాళ చిత్రంలో జగ్గయ్యపాత్ర క్రైస్తవుడే అన్న సంగతి చివరి దాకా సస్పెన్స్‌గానే ఉంటుంది. అయితే తెలుగు చిత్రంలో చక్రపాణి పథకం ప్రకారం సస్పెన్స్ పాత్రల వరకే తప్ప ప్రేక్షకులకు లేదు. ఆ సస్పెన్స్ ఉంటే చిత్రంలో కామెడి అంతబాగా పండదని చక్రపాణిగారి నమ్మకం. అందుకు ఆ చిత్ర దర్శకుడు అయిన బాపుగారు కూడా అంగీకరించారు.



అయితే 'శ్రీరాజేశ్వరి విలాస్ కాఫీక్లబ్' చిత్రం ఫైనల్ ఎడిటింగ్ భాగానికి ముందే చక్రపాణిగారు మరణించారు. ఆ చిత్రం రషెస్ మొత్తం మళయాళ చిత్ర దర్శకుడు వాసు గారికి చూపించారు నాగిరెడ్డి. వాసుగారు మాత్రం తనకు మలయాళంలో చేసినట్లు సస్పెన్స్ ఉంటేనే బాగుంటుందన్నారు. ఒక వంక చక్రపాణిగారు లేని లోటు, మరొక వంక ఒరిజనల్ చేసిన దర్శకుడవడం కారణాలుగా నాగిరెడ్డిగారు సస్పెన్స్ పెట్టడానికే ఒప్పుకున్నారు. ఆ చిత్రంలో మూడే మూడు షాట్స్ తొలగిస్తే సస్పెన్స్ అలాగే ఉండిపోతుంది. నాగిరెడ్డిగారి మాట ప్రకారం ఆ షాట్స్ తొలగించారు బాపుగారు.

చక్రపాణిగారు సజీవులుగా ఉన్నప్పుడు కూడా ఈ సస్పెన్స్ ప్రసక్తి వచ్చినప్పుడు ఆయన నిష్కర్షగానూ, కర్కశంగానూ కూడా చెప్పేశారు. కామెడీలో సస్పెన్స్ ఏమిటి, బాగుండదు. సస్పెన్స్ ఏదో పాత్రల వరకూ ఉండాలి. ప్రేక్షకులకు స్పష్టంగా నిజం చెప్పెయ్యాలి అని. అందుకు ఆయన 'మిస్సమ్మ' చిత్రం ఉదాహరణగా కూడా చెప్పారు. చిన్నప్పుడే తప్పిపోయిన సావిత్రి క్రైస్తవుల ఇంట్లో మేరిగా పెరుగుతుంది. ఆ మేరీయే తప్పిపోయిన మహాలక్ష్మి అని ఎస్.వి. రంగారావు పెద్ద కూతురనీ చిత్రంలో సావిత్రి పాత్ర కనిపించిన మొదటి షాట్‌లోనే స్పష్టంగా చెప్పేశారు చక్రపాణి. తప్పిన మహాలక్ష్మి కుడికాలిమీద పెద్ద పుట్టుమచ్చ వుంటుంది. అదే ఆ అమ్మాయిని గుర్తించడానికి ఒక ఆధారం. 'మిస్సమ్మ'లో సంగీతంపాఠాలు నేర్పిస్తూ పరిచయం అవుతుంది సావిత్రి పాత్ర. ఆ దృశ్యంలో సావిత్రి కాలిమీద పెద్ద పుట్టుమచ్చ కూడా ఉందని ఒకటికి రెండుసార్లు స్పష్టంగా చూపించారు చక్రపాణిగారు. కామెడీలో సస్పెన్స్ కూడదు అనడానికి తనదైన బాణీలో చక్రపాణిగారు ఛార్లీచాప్లిన్ ఉదాహరణ కూడా చెప్పేవారు. ఎవరి దగ్గర్నుంచో తప్పించుకొని పారిపోతున్నాడు చాప్లిన్. అలా పారిపోతున్న దాంటో అరటి పండు తొక్క ఉంచి లేదా ఏదో మురికి గుంట ఉంచి, అది ఉన్నదని ప్రేక్షకులకు ముందే చూపిస్తే, పారిపోతున్న చాప్లిన్ అరటిపండు తొక్క మీద కాలువేసి జారిపడినప్పుడు లేదా మురికి గుంటలో పడిపోయినప్పుడు బోలెడంత నవ్వులు విరుస్తాయి. అలా కాకుండా హఠాత్తుగా చాప్లిన్


బి. నాగిరెడ్డి

పడిపోతే అయ్యో పాపం అని జాలిపడటమో, లేదా ఎలా పడిపోయాడు అని ఆలోచించడమో జరుగుతుంది తప్ప కామెడీ పండదు.

దాదాపు పాతికేళ్ల కిందటి 'కాఫీ క్లబ్' విషయంగాని, అంతకు ముందునాటి మిస్సమ్మ' విషయంగాని చక్రపాణిగారు చెప్పిన శాస్త్రం చాలా అనుసరణీయం ఆచరణీయం. అయితే ఆ సస్పెన్స్ తొలగిస్తే 'కాఫీ క్లబ్' చిత్రం ఘనవిజయం సాధించేదా? అని నిలదీసి అడిగితే అప్పుడేమైదో ఇప్పుడు చెప్పేలేంగానీ, కామెడీలో సస్పెన్స్ కూడదు అన్నది మాత్రం సినీ వ్యాకరణంలో 'చక్రపాణీనీయం' గా పాటించ దగ్గ సూత్రం

- పిళ్లా శ్రీనివాస్

ప్రగతి పథంలో సిద్దిపేట మండల పరిషత్



శ్రీ క. చంద్రశేఖర్ రావు
రాష్ట్ర రవాణాశాఖామాత్యులు





శ్రీ ముఖ్యాల కొమురయ్య,
అధ్యక్షులు, మండల పరిషత - సిద్దిపేట





శ్రీమతి డి. అనిత, ఉపాధ్యక్షురాలు
మండల పరిషత - సిద్దిపేట

మండల పరిషత్ కార్యాలయము, సిద్దిపేట మం. 1997-98 సం. అభివృద్ధి కార్యక్రమములు చేపట్టబడినవి.

1. ఒక లక్ష 20 వేల రూపాయలు జనరల్ ఫండ్‌తో అభివృద్ధి కార్యక్రమములు చేపట్టబడినవి.
2. 247 ఇన్‌వెల్ బోర్లు రూ. 12,35,000 జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా మంజూరు గాబడినవి.
3. 144 లబ్ధిదారులకు రూ. 18, 30,800సబ్సిడీపై రుణాలు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా మంజూరు గాబడినవి.
4. 1565 లబ్ధిదారులకు జాతీయ వృద్ధాప్య పెన్షన్ రూ. 3,52,000 మంజూరు.
5. గర్భిణి స్త్రీలకు జాతీయ సాంఘిక సహాయ పథకము 600 లబ్దిదారులకు రూ. 3,00,000 పంపిణీ చేయబడినవి.
6. ముఖ్యమంత్రి యువశక్తి పథకంకు 105 సభ్యులకు దరఖాస్తు చేయగా 60 మంది యువతీ/యువకులకు శిక్షణ శిబిరాలు నిర్వహించబడినవి.
7. జిల్లా వికలాంగుల సంక్షేమ సహకార సంస్థ సంగారెడ్డి ద్వారా (3) మూడు చక్రముల సైకిళ్ళు (21) లబ్దిదారులకు పంపిణీ చేయబడినవి.
   మరియు చేతి కర్రలు (8) పంపిణీ చేయబడినవి.
8. మరుగుదొడ్లు నిర్మాణం 1094 చేపట్టబడినవి, మంజూరు చేయనైనది.
9. పొగలేని పొయ్యిలు 50 శాతం సబ్సిడీపై (20) లాభోక్తులకు రూ. 2,300.
10. కూరగాయల విత్తనాలు మినికిట్స్ 200 మంది లాభోక్తులకు పంపిణీ చేయడం జరిగినది.
11. మామిడి మొక్కలు సరఫరా 400 లాభోక్తులకు రూ. 2,000 పంపిణీ చేయడము జరిగినది.
12. డ్వాక్రా పథకం మహిళలకు 36 గ్రూపులు మంజూరు కాబడినవి.
13. హరిజన లాభోక్తులకు 16 సాముహిక సేద్యపు బావులు మంజూరు కాబడినవి. ప్రతి బావికి రూ. 27,200/- చొ. గలదు.
14. వెనుకబడిన తరగతి వారికి 20 సాముహిక సేద్యపు బావులు మంజూరు కాబడినవి. ప్రతి బావికి రూ. 27,200/- చొ. గలదు.
15. జన్మభూమి పనులు: * రోడ్లు మరమ్మతులు (70) రూ. 1,94,75,000/- * స్కూల్ బిల్డింగులు (24) రూ. 13,34,000/- * మురికి కాల్వలు నిర్మాణము (63) రూ. 1,25,79,000/- * కాంపౌండువాల్ నిర్మాణం 18 రూ.38,22,500/- * మైనర్ ఇరిగేషన్ వర్క్స్ (12) రూ. 15,25,000/- * ఇతర పనులు (14) రూ. 7,65,000/- * పాత బావులు పూడ్చుట (9) రూ. 1,60,000/-
16. జిల్లా ప్రాథమిక పథకంలో భాగంగా సిద్దిపేట మండలంనకు పాఠశాలలు లేనటువంటి నివాస ప్రాంతములను గుర్తించి ప్రభుత్వం 26 పాఠశాలలు మంజూరు చేసినారు. వీటి విలువ రూ. 77,75,000/- మంజూరు అయినది. మరియు 6 అదనపు గదులు 6 పాఠశాలలకు మంజూరి అయినది. వీటి విలువ రూ. 5,10,000/- మంజూరు చేసినారు. మరియు పిల్లలకు విద్యాబోధన ఉపయోగపడుటకు 5 పాఠశాలలకు టీవీలు ప్రభుత్వం సరఫరా చేసినారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు లేని కారణంగా ప్రభుత్వం విద్యా వాలంటీర్లను నియామకము చేయుటవలన విద్యాభివృద్ధికి ఉపయోగపడుతుంది. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా కొన్ని పాఠశాలలకు ప్రహరీ గోడలు నిర్మించడం వలన పాఠశాలలకు భద్రత మరియు మొక్కలు పెంపకమునకు ఉపయోగపడుతూ విద్యార్థులకు అహ్లాదకరమైన వాతావరణము ఏర్పడుటకు తోడ్పడుతుంది. కొన్ని పాఠశాలలో త్రాగునీరు కొరకు చేతి పంపుల నిర్మాణము మరియు కొన్ని పాఠశాలలకు పైపులైను ద్వారా నీటిని ఇవ్వడానికి కొన్ని గ్రామ పంచాయతీలు ఉపయోగపడుతున్నది.

1565కు అదనంగా -

కొత్తగా 266 వృద్దాప్య పింఛన్లు 9వ విడత జన్మభూమిలో మంజూరి ఇవ్వనైనది., 20 మంది వికలాంగులకు మూడు చక్రముల సైకిళ్ళు ఇవ్వనైనది.

240 మందికి గర్భిణీ స్త్రీల సంక్షేమ పథకంలలో ఒక్కొక్కరికి 500 రూ.ల చొ.న పంపిణీ

1993 వ్యక్తి గత మరుగు దొడ్లకు మంజూరి ఇవ్వనైనది.

క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో 40 ప్రభుత్వ పాఠశాల భవనాలకు సున్నం వేయబడినది.

9వ విడత జన్మభూమి వరకు 18 నిరంతర విద్యాకేంద్రాలు ప్రారంభించి వాటి నిర్మాణ నిధులు ఒక్కొక్క భవనానికి 1,20,000ల చొ.న మంజూరి చేయనైనది.

26 ప్రాథమిక పాఠశాలలు జిల్లా ప్రాథమిక విద్యాపథకంలో ప్రారంభించబడి వాటి నిర్మాణానికి నిధులు మంజూరి ఇవ్వనైనది.

జిల్లా ప్రాదేశిక సభ్యురాలు: ***శ్రీమతి బి. విజయ***

ఎంపిటిసి సభ్యులు: ఇంద్రసేనారెడ్డి, బి. లింగం, శ్రీనివాస్, సక్కుబాయి, నరేష్‌కుమార్, జనార్ధన్, శ్రీమతి ఎల్లవ్వ, ఎస్. నర్సింహారెడ్డి ఎ. నాంపల్లి, శ్రీమతి ఎం. లక్ష్మి, శ్రీమతి బి. అంజమ్మ, వై. నర్సయ్య, వెంగళరావు, పి. ఎల్లయ్య, జి. దుర్గయ్య, శ్రీమతి ఎస్. సత్తమ్మ, శ్రీమతి బి. చంద్రమ్మ.

డా. ఎస్. భూమయ్య
మండల అభివృద్ధి అధికారి

తక్కీర్ ముర్షదు, కో-ఆప్షన్ మెంబర్

మండల పరిషత్ సిద్దిపేట, మెదక్ జిల్లా



డబ్బింగ్‌కు ఆద్యుడు... శ్రీశ్రీ

పెదవులకు మాటలు అతికించడం... అది ఓ చిత్కళ!

- వసంత కుమార్

'డబ్బింగ్ సినిమా అనేది నిర్జీవ దేహం లాంటిది. దానికి ప్రాణం పోసేది రచయితే' అని నిర్వచనం చెప్పిన శ్రీశ్రీయే తెలుగులో మొట్టమొదటి డబ్బింగ్ సినిమాకు మాటలు పాటలు రాశారు.

'నీరా ఔర్ నందా' అనే హిందీ సినిమాను 'ఆహుతి' పేరుతో ఆయన తెలుగులోకి అనువదించారు. మాధవ పెద్ది, చదలవాడ, వల్లం, కనకం తదితరులు ఆ చిత్రానికి డబ్బింగ్ చెప్పారు. 'జయభేరి'తో ప్రఖ్యాతుడైన నిర్మాత నారాయణరావు దీన్ని నిర్మించారు. తెలుగువాళ్లకు తెలిసిన తారలు ఇందులో లేరు. మొత్తం సినిమా ఔట్‌డోర్‌లో తీయడం దీని ప్రత్యేకత. పడవవాళ్ల కథ. తెలుగు డబ్బింగ్‌కు ఎస్. రాజేశ్వరరావు సంగీతం సమకూర్చారు. హిందీ సంగీతానికి, తెలుగు సంగీతానికి ఎక్కడా పొంతన లేకుండా రిథమ్ మాత్రమే ఉంచి విడిగా ట్యూన్‌లు కట్టారాయన. ప్రేమయే జనన మరణ లీల (ఆర్. బాల సరస్వతి, ఘంటసాల), హంసవలె నా పడవ ఊగుచురావే అన్న పాటలు పాపులర్ అయ్యాయి. డబ్బింగ్ ఆదిమ స్థితిలో ఉంది. ఇదీ డబ్బింగ్ చిత్రాల ఆరంభం.

ఇలా హిందీతో మొదలైనప్పటికీ కాలక్రమంలో హిందీకన్నా ఇతర భాషా చిత్రాలే తెలుగులోనికి ఎక్కువగా డబ్ అయ్యాయి. కొన్నాళ్లపాటు తమిళ సినిమాలు డబ్బింగ్ రంగంలో రాజ్యమేలాయి. తర్వాత మలయాళ చిత్రాలు. మాటకు, పెదాల కదలికకు ఏమాత్రం పొంతన ఉండదనే అపప్రధ నుండి డబ్బింగ్ చిత్రాలు బైటపడి స్ట్రెయిట్ చిత్రాలతో సమానస్థాయిలో, కొండొకచో పైస్థాయిలో ఆడి నిర్మాతలకు కనకవర్షం కురిపించడం తెలిసిందే. డబ్బింగ్ సినిమా గౌరవార్హత పొందడం వెనుక ఎందరో రచయితల కృషి దాగి ఉంది. శ్రీశ్రీ తరువాత ఆరుద్ర, ఆత్రేయ, అనిసెట్టి, మహారథి, రాజశ్రీ, గోపి, బైరాగి పాప, డి.వి. నరసరాజు, మాగాపు అమ్మిరాజు, గణేశ్ పాత్రో, గురుచరణ్, వెన్నలకంటి, శ్రీ రామకృష్ణ, సూర్యదేవర, కోల వెంకట్, గబ్బిట వెంకట్రావు వంటి ఎందరో రచయితలు డబ్బింగ్ రంగాన్ని సుసంపన్నం చేశారు. తొలి తరపు గాత్ర దాతలలో కాటూరి అన్నపూర్ణ, టి.జి. కమలాదేవి, పార్వతి, ప్రమీల, తిలకం, కె. ఉదయలక్ష్మి, వీరమాచనేని సరోజిని, జగ్గయ్య, కె.వి.ఎస్. శర్మ, చంద్రు సూర్యనారాయణ, అల్లురామ లింగయ్య, జూనియర్ ఎ.వి. సుబ్బారావు, మోదుకూరి సత్యం, రామకోటి, దశరథ రామిరెడ్డి వంటి వారు ప్రముఖులు, తర్వాతి కాలంలో సాయికుమార్, రత్నకుమార్, శ్రీనివాసమూర్తి, పి.జె.శర్మ, రవిశంకర్, రవీంద్రనాథ్, భీమేశ్వరరావు, కాకరాల, ఈశ్వరరావు, సాయికిశోర్, ఉమామహేశ్వరరెడ్డి, ప్రవీణ్, మిమిక్రీ నాగేశ్వరరావు వంటివారు వచ్చారు. గుమ్మడి, పుండరీకాక్షయ్య, రంగనాథ్

తొలి రోజులలో డబ్బింగ్ పట్ల ఉన్న అవగాహన తక్కువ కావడంతో మూలంలో ఉన్న దానిని ఉన్నదున్నట్టుగా తెలుగులోకి అనువదించేవారు. అర్థమే ముఖ్యం. లిప్‌సింక్ ఎలా ఉన్నా పట్టించుకునేవారు కాదు.

కూడా డబ్బింగ్‌కు వాయిస్ ఇచ్చారు. సుత్తివేలు, నూతన్‌ప్రసాద్, బ్రహ్మానందం, బాబూమోహన్, రాళ్లపల్లి, పద్మనాభం, రాజేంద్రప్రసాద్ వంటి స్ట్రెయిట్ చిత్రాల తారలు అప్పుడప్పుడు డబ్బింగ్‌కు వాయిస్ ఇచ్చారు. ఇక సరిత, రోజారమణి, రోషిణి, తులసి, దుర్గ, లక్ష్మి, గౌరీప్రియ వంటి వారు స్త్రీ పాత్రలకు డబ్బింగ్ చెప్పడంలో పేరుగడించారు.

తొలి రోజులలో డబ్బింగ్ పట్ల ఉన్న అవగాహన తక్కువ కావడంతో మూలంలో ఉన్న దానిని ఉన్నదున్నట్టుగా తెలుగులోకి అనువదించేవారు. అర్థమే ముఖ్యం. లిప్‌సింక్ ఎలా ఉన్నా పట్టించుకునేవారు కాదు. ఇప్పుడు పూర్తిగా లిప్‌సింక్ మీదే దృష్టి. అవసరమైతే మూలంలోని 'థాట్'ని ఓవర్ టేక్ చేసి తెలుగు 'నేటివిటీ' జొప్పించే ప్రయత్నం జరుగుతోంది. మూలంలో ప్లెయిన్‌గా ఉన్న డైలాగ్‌ని తెలుగువాళ్లకు ఎంతో ఇష్టమైన భారత రామాయణ సామ్యాల్ని చూపిస్తూ మార్చడం జరుగుతోంది. అంతేకాదు, మూలంలో ఏదైనా యాస వాడితే తెలుగులో మన యాసలు (రాయలసీమ, తెలంగాణా, గోదావరి) వాడుతున్నారు. సెక్స్, కామెడీ, సెంటిమెంట్ లేకుండానే ఈనాడు డబ్బింగ్ సినిమాలు విజయవంతంగా ఆడుతున్నాయంటే డబ్బింగ్ టెక్నిక్‌లో సాధించిన అభివృద్ధి ఏమిటో అర్థమవుతుంది. ముఖ్యంగా చెప్పాలంటే డైలాగులే డబ్బింగ్ సినిమా విజయానికి ప్రధాన కారణమవుతున్నాయి. డబ్బింగ్ సినిమాకు డైలాగులు రాయాలంటే రచయిత బ్రెయిన్ ప్రాజెక్టర్ స్పీడుతో పరుగెత్తాలి. ముందుగా ఎంత బాగా డైలాగులు రాసుకున్నా రికార్డింగ్ సమయంలో ఇంప్రొవైజేషన్ తప్పనిసరి. పాత్ర వయసు, స్టైల్‌ను బట్టి వాయిస్ ఎంపిక చేసుకుని ముందుకు దూకాల్సి ఉంటుంది.

36

డబ్బింగ్‌లో ఒక్కో రచయితది ఒక్కో స్టైల్. శ్రీశ్రీ మాతృకను అనుసరించి మక్కీకి మక్కీగా పోయేవారు. ఆరుద్ర లిప్‌సింక్ కంటే కూడా అందమైన తెలుగు జొప్పించేందుకు ఆరాటపడేవారు. అనిసెట్టికి 'సింక్' ముఖ్యం, భాష కాదు. రాజశ్రీది శ్రీశ్రీ స్కూల్. అయితే ఆయనలాగా పాటలూ, మాటలూ రెండుచేతులతో రాసిపారేసేవారు డబ్బింగ్ రంగంలో అరుదు.

డబ్బింగ్ సినిమాకు పాట రాయడం కష్టం. మామూలు సినిమాలకు ట్యూన్‌కు అనుగుణంగా



రాజశ్రీ

రాయడం జరుగుతుంది. డబ్బింగ్ సినిమాలకైతే అదనంగా లిప్‌సింక్ దృష్టిలో పెట్టుకోవాల్సి ఉంటుంది. కృష్ణసాయి పిక్చర్స్ 'గాంధారి గర్వభంగం'లో ఘంటసాల పాడిన 'మానవుడే ఇల మహానుభావుడు' (శ్రీశ్రీ), 'కొండవీటి దొంగలో 'సాహసమే జీవిత పూబాటరా' (అనిసెట్టి) వంటి పాటలు జనాదరణ పొందాయి. ఆరుద్ర 'ప్రేమలేఖలు'కు రాసిన పాటలు ఇప్పటికీ మారుమ్రోగుతుంటాయి. వేటూరి, భువనచంద్ర, వెన్నెలకంటి, జొన్నవిత్తుల వంటివారు డబ్బింగ్ పాటలు రాయడంలో ప్రత్యేక ప్రావీణ్యం చూపారు.

తొలి రోజులలో పెద్ద పెద్ద సంస్థలు, నిర్మాతలు డబ్బింగ్ రంగంలో ఉండేవారు. రానురానూ ఎవరు పడితేవారు సినిమా హక్కులు కొనుక్కుని డబ్బింగ్ చేసి విడుదల చేసే పరిస్థితి వచ్చింది.

ఇప్పుడు నిర్మాతకు, రచయితకు మధ్య 'కాంట్రాక్టరు' అనే వ్యవస్థ వచ్చింది. నిర్మాతల నుంచి డబ్బు ఠంచనుగా పుచ్చుకునే కాంట్రాక్టర్లు ఆర్టిస్టులకు సరిగా చెల్లింపులు జరపడంలేదు. దాంతో ఆర్టిస్టుల పరిస్థితి దయనీయంగా తయారైంది. క్రమేణా చక్కగా గాత్రదానం చేయగల ఆర్టిస్టుల సంఖ్య కూడా తగ్గిపోతుంటే డబ్బింగ్ పరిశ్రమ ఎటు పోతోందనీ, వృద్ధ రచయితల పరిస్థితి ఏమవుతుందనీ దిగులు వేస్తోంది.

జాతీయ ఉత్తమ చిత్రాలను ఇండియన్ పనోరమ చిత్రాలను భారతీయ భాషలన్నింటిలోకి డబ్బింగ్ చేయాలనే సదాశయాన్ని అందరూ వ్యక్తం చేసేవారు. కాని ఆ విషయమై పెద్దగా కృషి జరగకపోవడం విచారకరం.

(ఈ వ్యాసకర్త సీనియర్ డబ్బింగ్ రచయిత)

లలిత గాన వాహిని ఏ.యం. రాజా

1954, 1955 సంవత్సరాల్లో ఆంధ్రదేశంలో విపరీతంగా విహారంచేసింది ఏ.యం.రాజా గాత్రం. విప్రనారాయణ (మధురమధురమీ చల్లనిరేయి - పాలించరా రంగా) చక్రపాణి (ఓ ప్రియురాలా, ఓ జవరాలా) ప్రేమలేఖలు (విధి రాకాసి, నీవెవ్వరివో, రారాదా మది నిన్నే పిలిచెగాదా), మిస్సమ్మ (బృందావనమది అందరిదీ, రావోయి చందమామ) పాటలు రాజా



గాత్రమాధుర్యానికి కొన్ని మచ్చుతునకలు.

ప్రముఖ గాయని జిక్కిని వివాహం చేసుకొన్న సమయంలో వీరిద్దరూ పాడిన 'ప్రేమలేఖలు' సూపర్‌హిట్ కావటం ఓ విశేషం. రాజా సరదాగా నటించి, పాడిన హాస్యరస చిత్రం "పక్కింటి అమ్మాయి". అశ్వత్థామ స్వరకల్పనలో రూపొందిన ఆ చిత్రంలోని గీతాలు హాయిగొలిపే లలితగాన మాధుర్యానికి సంకేతాలు. అలాగే 'అమర సందేశం' గీతాలుకూడా రాజా శక్తిని నిరూపించాయి.

'శోభ', 'పెళ్ళికానుక' చిత్రాలకు ఏ.యం.రాజా సంగీత దర్శకత్వం వహించారు. కొన్ని తమిళ చిత్రాలు కూడా చేశారు. 'పెళ్ళికానుక'లోని నేపథ్యసంగీతంకూడా ఎంతో భావగర్భితంగా వుండి చిత్రవిజయానికి దోహదం చేసిందని చెప్పాలి. ఇహ అందులోని పాటలు సరేసరి. ఏమయినా నేపథ్యగాయకుల్లో ఓ ప్రత్యేకస్థానం రాజాది. ■

ఎంతగా దిగజారింది సినిమా!

- బి. సరోజాదేవి

సినిమారంగం కూడా ఓ వ్యాపారమే ప్రపంచంలోని ఎన్నో వ్యాపారాల్లో ఇదీ వొకటి. కాని నమ్మకం... నమ్మకం.... నమ్మకం కేవలం నమ్మకం, విశ్వాసం, చిత్తశుద్ధి... వీటి మీద ఆధార పడివున్న వ్యాపారం ఇదొక్కటే అని నా దృఢ విశ్వాసం. కళాకారుల మాట మీద నమ్మకం వుంచి, ఏడాది, ఏడాదిన్నర తర్వాత డేట్లు పుచ్చుకొని, లక్షలు ఇచ్చిపోయే రంగం మరేదైనా వుందంటారా? చెప్పండి.. అన్నారు అగ్రశ్రేణి సినిమానటి బి. సరోజాదేవి.· నేను ఈ మాత్రం కడుపులో చల్లకదలకుండా జీవిస్తున్నానంటే నేను చెయ్యెత్తి మొక్కాల్సిన దైవాలు సినిమారంగం, స్వర్గస్థులైన మావారు (భర్త శ్రీహర్ష), మా తల్లి. బెంగుళూరు, సదాశివనగర్‌లోని స్వగృహంలో హుందాగా, వినయంగా కూర్చొని ఆత్మ విశ్వాసం, ఆత్మగౌరవం పుట్టిపడేలా మాట్లాడారు బి. సరోజాదేవి.

సంభాషణ ప్రారంభంలోనే బెంగుళూరులో ఆడుతున్న ఫైర్ సినిమా గురించి ఆవేశంగా మాట్లాడారు. ప్రాయంలో వున్న తన కూతురు ఇందిర వైపు చూపిస్తూ నేను ఫైర్ సినిమా సిడి డిస్క్‌లో చూశాను. నా కూతురుతోకాక, నేనొక్కతే చూశాను. ఆమె విడిగా చూసింది. అసాధారణ లైంగిక సంబంధాలు విదేశాల్లో ఎక్కువగా వుండొచ్చు. మన దేశంలో కూడా గతంలోనూ, నేడూ అక్కడక్కడ వుండొచ్చు గాక! కాని ఇలాంటి విషయాల్ని మాస్ మీడియా అయిన సినిమాల ద్వారా వ్యక్తం చెయ్యడం తప్పంటాను. తప్పు తప్పు... తప్పున్నర తప్పు కొంతమంది స్త్రీవాదులు, పురుష పుంగవులు, సినీ ప్రపంచంలోని పెద్దలు ఫైర్‌ను సమర్థించవచ్చు గాక, నేను మాత్రం ముమ్మాటికి సమర్థించను. ఇప్పటికే కలుషితమైపోయిన సమాజాన్ని మరింత దిగజార్చడానికే ఇలాంటి సినిమాలు దోహదం చేస్తాయి. చిత్రాల్లో శృంగారాన్నీ, హింసను కాదనలేము. అవన్నీ లోగడ కూడా వున్నాయి... కాని కళాకారులు కూడా తమకు తగిన గౌరవం లభించని సందర్భాల్లో నిరసన ప్రదర్శించాలి. మర్యాదగా తప్పుకోవాలి. ఆత్మ గౌరవం కోల్పోవడం కంటే హీనమైన పని మరొకటి లేదన్నారు. పాండురంగమహత్మ్యం, సినిమా ద్వారా నలభైఏళ్ల క్రితం తాను తెలుగు చిత్రసీమలో కాలుమోపి సుమారు 40 చిత్రాల్లో నటించాననీ వెరైటీ పాత్రలు ధరించి ప్రేక్షకుల



మెప్పుపొందడం తన అదృష్టమనీ అన్నారు.

అలనాటి మేటి తారలతో తీసే నేటి చిత్రాల్లో టైటిల్స్ వేసేటప్పుడు వాళ్లకు అగ్ర స్థానం కల్పించాలన్నారు.

హిందీలో ఈ సంప్రదాయం వుందన్నారు పార్థాల్ పసితీరు తమిళ సినిమాలో శివాజీ గణేశన్, జెమినీ గణేశన్, సావిత్రి, షావుకార్ జానకి తోపాటు తన ఫోటోలు పెద్ద వలయంలో వేసి టైటిల్స్ డిస్‌ప్లేలో తారలకు సముచిత స్థానం కల్పించారని ఆమె చెప్పారు. కథ, సందేశం, కాలక్షేపం వుండేలా సినిమాలు రావాలన్నారు. పాత నటులతో కూడ ఈ రోజుల్లోనూ మంచి హిట్ చిత్రాలు తీయొచ్చన్నారు. ఇరువర్ వర్ ఉళ్లం (తెలుగులో భార్య భర్తలు) తమిళ సినిమాలో తానూ, శివాజి గణేశన్ 30 ఏళ్ల క్రితం నటించాననీ, దానికి తరువాయి భాగంగా ఒన్స్‌మోర్ అనే సినిమా నిర్మిస్తే మంచి హిట్ అయిందని అన్నారు.


బి. సరోజాదేవి అటు చిత్రాలోనూ, ఇటు జీవితంలోనూ హుందాగా, ఆత్మ గౌరవంతో జీవిస్తున్నారు అయితే ఇదంతా తమ తెలివి తేటలవల్లే అనే భ్రమ లేదన్నారు. జీవితంలో కొన్ని ట్రాజిడీలు సంభవిస్తాయనీ, వాటికి కారణం మనుషుల అజాగ్రత్త పొరపాట్లు మాత్రమే కాదు, దైవ నిర్ణయం అని చెప్పారు. నాటి సినిమాలలో శృంగారం మోతాదులో వుండి ప్రేక్షకుల మనస్సులను చూరగొనేది. కాని నేడు హింస, శృంగారం కట్టలు తెంచుకొని ప్రవహిస్తోంది. ఇది కళకానే కాదు, వ్యాపారం పేరిట జరుగుతున్న అన్యాయం. ఇలాంటి సినిమాలు వస్తున్నందుకు నిర్మాతలను, దర్శకులను, కళాకారులను కాకుండా ముఖ్యంగా ప్రేక్షకుల్నే తప్పు పట్టారు. మంచి చిత్రాలు వస్తున్నా, అశ్లీలం, హింస ఎక్కువగావున్న చిత్రాలను ప్రేక్షకులు బాగా - మాబాగా ఆదరిస్తుండనటంతో అలాంటి సినిమాలు ఎక్కువగా నిర్మాతలు తీస్తున్నారన్నారు.

పాతసినిమాలు మాత్రమే మంచివనీ, కొత్తవి కావనీ తన అభిప్రాయం కాదంటూ నేడుకూడా మంచి చిత్రాలు వస్తున్నాయన్నారు. కాని ప్రేక్షకుల అభిరుచి పతనావస్థలో వుందన్నారు. ప్రైవేట్ టీ.వి. ఛానల్స్ వల్ల పాత కాలం నాటి మంచి సినిమాలు కూడా నేడు ప్రేక్షకులు చూడగలుగుతున్నారని అన్నారు. జగదేకవీరుని కథ, ఎంత రోమాంటిక్ సినిమా. కాని ఎక్కడా శృంగారం హద్దు మీరలేదు. ఆత్మబలంలో శృంగారానికి కొదవలేదు. కాని ఎంతో హుందాగా వుంది, మాటలు, పాటలు, నటన, కథ అన్నీ చక్కగా వున్నాయి. ఇప్పుడు ఇలా సాంఘిక సందేశం, కళ సమపాళ్లల్లో మేళవించి, ప్రేక్షకులకు ఆనందం కలిగించే చిత్రాలు చాలా తక్కువగా వస్తున్నాయన్నారు.

భానుమతి, అంజలీదేవి, సావిత్రిలాంటి నటీమణులు, ఎన్టీరామారావు, నాగేశ్వరరావు, జగ్గయ్యలాంటి మహానటులు, చిరంజీవి లాంటి మెగాస్టారు వున్న తెలుగు సినిమారంగం చాలా గొప్పదన్నారు. భారతదేశంలో జరిగే జాతీయ, అంతర్జాతీయ చలనచిత్రోత్సవాల్లో దక్షిణభాషా నటీనటులకు కళాకారులకు తగిన గౌరవం లభించడం లేదన్నారు. భారతీయ చిత్రరంగం అంటే హిందీ సినిమాలు మాత్రమే కాదన్న సంగతి నిర్వాహకులు తెలుసుకోవాలన్నారు. భారత ప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వాలు కోట్లు ఖర్చు పెట్టి నిర్వహించే ఇలాంటి జాతీయ, అంతర్జాతీయ చిత్రోత్సవాల్లో కళాకారుల గౌరవానికి భంగం రాకుండా నిర్వాహకులు చూసుకోవాలన్నారు. ఒకటి, రెండు సందర్భాల్లో సాటి కళాకారులకు తగిన గౌరవం ప్రదర్శించకుండా, నిర్లక్ష్యాన్ని చూపడం పట్ల తాను బాధపడ్డానన్నారు. ఏ నటి కాని జీవితంలో రెండు, మూడు పెళ్లిళ్లు చేసుకోవాలని కోరుకోదు. సుఖంగానే బతకాలనుకుంటుంది. అలాగే నటులు కూడా, లక్షలు, కోట్లు సంపాదించి కూడా చివరి దశలో దయనీయ స్థితిలో మరణించడం - తలరాత... తలరాత... వొట్టి తలరాత సుమండీ అని మరీ మరీ అన్నారు. బి. సరోజాదేవి సంభాషణకో మధ్య తన భర్త శ్రీహర్షగారిని స్మరిస్తూ, అలాంటి భర్త ఎంత మంది నటీమణులకు లభిస్తారండీ అని అదంతా నేను చేసుకున్న పుణ్యం... నా అదృష్టం. జీవితం కొంతమందికి పూలపాన్పు అయితే మరికొంత మందికి ముళ్ల మంచం. అదంతా అదృష్టం, తలరాత తప్ప మరేం కాదు అంటూ కొన్ని నిముషాల పాటు మౌనం వహించారు. దక్షిణ భారత చిత్రరంగంలో అగ్రతారగా ఒక్క వెలుగు వెలిగిన బి. సరోజాదేవి, నేటికీ ఆ వెలుగు బాటలోనే పయనిస్తున్నారు. జీవితంలో సంతృప్తి ప్రశాంతి పొందిన ఆమె జీవనతరంగాల ఆటుపోట్లను భరిస్తూ, ఆత్మగౌరవంతో హుందాగా కాలంగడుపు తున్నారు. కట్టుబొట్టులో కనిపించే హుందాతనం, మాటల్లో తొణికిసలాడే ఠీవి ఎదుటివాళ్లతో మాట్లాడేటప్పుడు చూపించే గౌరవ ఔదార్యాలు, పద్మభూషణ బి. సరోజాదేవి జీవితం ఇలా పూలపడవలా సాగేందుకు మూల కారణమేమో!

- ఘట్టమరాజు

డైలాగు హీరో



నటీనటులు ఎందరో వుంటారు. కాని అన్ని రసాలు సమపాళ్ళలో రంగరించి నటించే నవరస నటీనటులు కొందరే ఉంటారు. వారిలో ఒకరిగా చెప్పదగిన హీరో మోహన్‌బాబు. ఎందుకంటే ముందు విలన్‌గా ఆయన ఫేస్‌లో క్రూరత్వాన్ని అద్భుతంగా అభినయిస్తారు. ఆ క్రూరత్వంలో కామెడీని కూడా మిక్స్ చేసి 'ఆహా' అనిపించగల దిట్ట మోహన్‌బాబు. అసోసియేట్ డైరెక్టర్ స్థాయి నుండి విలన్ గిరికి ఎదిగి అక్కడి నుండి హీరోగా అగ్రస్థాయిలో కూర్చోవడం అంటే ఆషామాషీ కాదు. అది తనకే సొంతం అనిపించుకున్నారు మోహన్‌బాబు. కావల్సినంత ఎత్తు, వినసొంపైన డైలాగ్ డెలివరీ సొంతం చేసుకున్న మోహన్‌బాబు, హీరోగా నటిస్తూ కామెడీతో పలికే ఊతపదాలు.. మేనరిజాలు, అటు క్లాస్‌ని ఇటు మాస్‌ని ఆకట్టుకున్నాయి. అయితే ఆయన చిత్రాలలో ద్వంద్వార్థాలు ఉంటాయనే విమర్శ లేకపోలేదు. నిర్మాతగా మోహన్‌బాబు ఎన్నో విజయాలు సాధించారు. పెద్ద హీరోల చిత్రాల సరసన ఆయన చిత్రాలు సైతం విడుదల చేసి విజయాలు సాధించారు. ఆయన హీరోగా తన టాలెంట్‌ని తన సొంత చిత్రాలద్వారానే రుజువు చేసుకున్నారు. కొన్ని చిత్రాలు అతన్ని 'కలెక్షన్ కింగ్'ని చేసినా మరి కొన్ని చిత్రాలు నిరాశ పరచినా, హీరోగా మాత్రం మోహన్‌బాబు కొనసాగుతూనే ఉన్నారు. ■



కదలని బొమ్మల కథా.... కమామిషు.....

- మన సత్యం

స్టిల్‌ఫోటోగ్రఫీ గురించి పెద్దగా చదువుకోకపోయినా ఎన్నో పరిశోధనలు మాత్రం చేశాను. 60 రూపాయల చౌకబారు కెమెరాతో అద్భుతమైన ఫోటోలు తీశాను. నా కెమెరాలో బంధించని నటీనటులు లేరు. అందరూ అనుకున్నట్టు సినిమాలకు స్టిల్స్ తీయటం సులువైన పనికాదండోయ్. అదొక యాగమనో లేక తపస్సు అనో చెప్పుకోవచ్చు.

తెలుగు చలన చిత్ర రంగంలో 'మన సత్యం', 'వేమన సత్యం', 'జైహింద్ సత్యం' ఇలా వివిధ పేర్లతో పలువుర్ని ఆకట్టుకున్న 'స్టిల్స్ సత్యం' పేరు తెలియని వారెవరూ చిత్ర సీమలో ఉండరు గాక ఉండరు. బెజవాడనుండి అయిదు రూపాయలతో రైలు బండెక్కి మద్రాసు చేరుకున్న సత్యం భవిష్యత్తులో చలన చిత్రరంగంలో స్టిల్ ఫొటోగ్రాఫర్‌గా కీర్తి గడిస్తాడని ఎవరూ ఊహించి ఉండరు. రంగుల హరివిల్లు లాంటి చిత్ర సీమలో తారలకు రంగులు అద్ది, మెరుగులు తీర్చి నిశ్చలన ఛాయా చిత్రాలను తీసి ఎందరో తారలకు చిత్ర రంగ ప్రవేశానికి కారణమయ్యారు.

తెలుగుతనం కొట్టవచ్చినట్లు మల్లెపువ్వు లాంటి తెల్లని ఖద్దరు దుస్తులు ధరించే సత్యం అసలు పేరు 'ముసునూరు సత్యనారాయణమూర్తి' అని ఇప్పటికీ చాలా మందికి తెలియదు. ఏ హీరోయిన్ అయినా, హీరో అయినా సినిమాలలో చేరటానికి ముందు ఎదుర్కొనే లిట్మస్ టెస్ట్ మేకప్ టెస్టు. తారల ముఖ కవళికలు ఎలా ఉన్నాయో, సెల్యులాయిడ్‌పై వారి ఫేస్ వేల్యూ ఎంతో లెక్కగట్టి చెప్పగలిగేది స్టిల్ ఫోటోగ్రాపర్లు తీసే తొలి స్టిల్సేనని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. స్టిల్ ఫొటోగ్రాఫర్ తీసే రెండు మూడు ఫోటోలే వారి భవిష్యత్‌ను నిర్ణయించేవి ఆ కాలంలో. నిశ్చల ఛాయా చిత్రకారుడు తీసే ఆ ఫోటోలు దర్శకులకు, నిర్మాతలకు మాత్రమే కాక సాంకేతిక నిపుణులకు కూడా నచ్చాలి. అప్పుడే వారి చిత్ర రంగప్రవేశం జరుగుతుంది. లేకుంటే అంతే సంగతులు.

సత్యం తీసే నలుపు తెలుపు ఫోటోలు నిర్మాతల కళ్లకు రంగులుగా మెరిసేవి. నలుపు తెలుపు ఫోటోలే అయినా సత్యం కెమెరా వాటం వల్ల వారికి హీరో, హీరోయిన్ల ఫేస్ వాల్యూ స్పష్టంగా తెలిసేవి. తొలినాళ్లలో ఆయన తీసిన ఫోటోలు ఇంకా ఇయన వద్ద భద్రంగా ఉన్నాయి. సినిమా రంగానికి గుడ్‌బై చెప్పి దశాబ్దం దాటినా ఇంకా ఆయనను మరచిపోని వ్యక్తులు లేరు. ఇప్పుడు కూడా ఆయన అందరికి సుపరిచితులుగా ఉన్నారు. నటీనటుల సాధకబాధకాలను గమనిస్తూనే ఉన్నారు. ఆపత్సమయాలలో ఆదుకుంటూనే ఉన్నారు. ప్రస్తుతం చెన్నై అణ్ణానగర్‌లో నివాసంలో ప్రశాంతమైన వాతావరణంలో విశ్రాంతి తీసుకొంటున్న మన సత్యం 'ఆంధ్రప్రభ' కోసం ప్రత్యేకంగా తన అనుభవాలను వివరించారు....

'కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా ఆతుకూరులో పుట్టిన నేను ఆర్థికంగా ఇబ్బందుల్లో పడి చదువు సాగక 1936లో మా బాబాయి అడుసుమిల్లి బసవయ్య చౌదరిగారి ఫోటో స్టూడియో (బెజవాడ) లో చేరాను. ప్రముఖ దర్శకులు గూడవల్లి రామబ్రహ్మం బెజవాడ వచ్చినప్పుడు పారుపల్లి శేషయ్య (డిస్ట్రిబ్యూటర్) ఆఫీసులో బస చేసేవారు. బసవయ్య చౌదరికి ఆయన బంధువు. ఆయన ఇంటి నుంచి నేను రోజూ వారికి టిఫిన్ క్యారియర్‌లు తీసుకెళ్లేవాడిని. ఒకరోజు రామబ్రహ్మంగారు 'ఒరేయ్ సత్యం నిన్ను చూస్తే అందంగా చురుకుగా ఉన్నావు.... మద్రాసుకు వస్తావురా' అని అడిగారు. అప్పటికి నాకు పదహారేళ్ల వయస్సు. పేరు ప్రఖ్యాతులున్న గూడవల్లి రామబ్రహ్మంగారి ఆహ్వానంతో ఎగిరి గంతేశాను. అలాగే వస్తానని ఆయనకు చెప్పాను.

అయిదు రూపాయలు ఇచ్చారు. పూరీ ప్యాసింజర్ రైలులో హాఫ్ టికెట్ రెండున్నర రూపాయలు, పోతే 50 పైసలుపై ఖర్చయ్యింది. తక్కిన రెండు రూపాయలు లాయిడ్స్ రోడ్డులోని సారథి ఫిలింస్ ఆఫీసుకు చేరేలోగా ఖర్చయ్యింది. తొలుత ఆ సంస్థలో ఆఫీసుబాయ్‌గా చేరి, ఫోటోస్టూడియో అసిస్టెంట్‌గా కొద్దిరోజులు పనిచేశాను.

తొలి స్టిల్


స్టిల్‌ఫోటోగ్రాఫర్‌గా తొలి అనుభవం గురించి మీకు చెబుతాను. తెలుగు చలన చిత్రరంగంలో సంచలనం సృష్టించిన 'మాలపిల్ల' సినిమా షూటింగ్ జరుగుతోంది. ఆ చిత్రానికి అహమ్మద్ అనే ఆయన స్టిల్‌ఫోటోగ్రాఫర్‌గా పనిచేశారు. ఉన్నట్టుండి ఒక రోజు ఆయన సెట్‌కు రాలేదు. డైరెక్టర్ రామబ్రహ్మంగారు ఆరోజు స్టిల్స్ తీసే బాధ్యత నాకు అప్పగించారు. హీరోయిన్ కాంచనమాల ఫోటోను తీసే ఛాన్సు వచ్చింది. అప్పటికే ఫోటోగ్రఫీలో కాస్త అనుభవం సాధించిన నేను ఆ ఛాన్సును ఒక సవాలుగా తీసుకొని కొన్ని ఫోటోలు తీశాను. ఆనాటి ప్రఖ్యాత నటి కాంచనమాల నేను తీసిన ఫోటో చూసి చాలా సంతోషపడి మెచ్చుకున్నారు. ఇకనుంచి స్టిల్స్‌ను నేనే తీయాలని ఆమె పట్టుబట్టారు. అప్పటి నుంచి నేను స్టిల్ సత్యంగా మారాను. సారథి సంస్థలో వరుసగా 'మాలపిల్ల', 'రైతుబిడ్డ', 'ఇల్లాలు', 'అపవాదు', 'పత్ని' చిత్రాలకు స్టిల్ ఫోటోగ్రాఫర్‌గా పనిచేశాను. సారథి సంస్థలో పనిచేసేటప్పుడు భోజనం పెట్టి నెలకు ఇరవై రూపాయలు ఇచ్చేవారు. ఆ సంస్థలో 1942 వరకూ పనిచేశాను. ఆ తర్వాత మహానటుడు చిత్తూరు నాగయ్య గారి కంపెనీలో నెలకు నలభై రూపాయల జీతం తీసుకొని పనిచేశాను.

స్టిల్‌ఫోటోగ్రఫీ గురించి పెద్దగా చదువుకోకపోయినా ఎన్నో పరిశోధనలు మాత్రం చేశాను. 60 రూపాయల చౌకబారు కెమెరాతో అద్భుతమైన ఫోటోలు తీశాను. నా కెమెరాలో బంధించని నటీనటులు లేరు. అందరూ అనుకున్నట్టు సినిమాలకు స్టిల్స్ తీయటం సులువైన పనికాదండోయ్. అదొక యాగమనో లేక తపస్సు అనో చెప్పుకోవచ్చు. సినిమాలలో చేరాలనుకునేవారికి తొలి మేకప్ టెస్ట్ జరిగేది స్టిల్ ఫోటోతోనే కదండీ! హీరో అయినా హీరోయిన్ అయినా ముఖానికి మేకప్ వేసుకున్నంత మాత్రాన సరిపోదు. డైరెక్టర్లు, ప్రొడ్యూసర్లు తక్కిన టెక్నీషియన్లు అందరూ చూసి ఓకే అయ్యేలా యాక్టర్ల ఫోటోలు తీయాలండోయ్! అప్పుడే తారలు వెండి తెరపై మెరిసేది. అయిదు దశాబ్దాలకు పైగా నేను తీసిన ఫోటోలు ప్రతిదీ మాయనివి... మరపురానివి... సాంఘీక చిత్రాల తారలు, జానపద చిత్రాల తారలు, పౌరాణిక చిత్రాల తారలు ఇంకా మెప్పు కోసం నా చేత బలవంతం పెట్టి కొందరు కళాకారులు తీసుకున్న ఫోటోలు... అబ్బో... ఒక్కటేమిటి ఒక పెద్ద ఫోటో లైబ్రరీని పెట్టగలిగేంత స్టిల్స్ నా దగ్గర ఉన్నాయి. 'రైతు బిడ్డ' బళ్లారి రాఘవాచార్య, గోవిందరాజుల సుబ్బారావు, కాంచనమాల, భానుమతి, అంజలీదేవి, దేవిక, జమున, నాగయ్య, ఎన్టీఆర్, నాగేశ్వరరావు, రేలంగి, జగ్గయ్య, నాగభూషణం నుంచి నిన్న మొన్నటి మంజుల, జయసుధ, జయప్రద వరకూ నా కెమెరా ఎదుట పరీక్షకు నిలబడినవారే! అందంగా నిండైన జీవితం గడుపుతున్న నాకు చిత్రసీమలో ప్రతివారు ఆత్మీయులే. వారి సుఖదుఃఖాలలో నేను పాలుపంచుకుంటూనే ఉంటాను. వయోభారం వల్ల నా పాతమిత్రులు అందరినీ జ్ఞప్తికి తెచ్చుకోలేకపోతున్నాను పాఠకులూ మన్నించండి.

గుప్తులకాలం స్వర్ణయుగమన్నట్లు చిత్రసీమలో ఎందరో మహానుభావులు, కళాకారులు, దర్శకులు, నిర్మాతలు, సాంకేతిక నిపుణుల మధ్య నేను పనిచేసిన పాతరోజులన్నీ నాకు అమృతతుల్యాలు. కంప్యూటర్ యుగంలో నేడు కెమెరా టెక్నిక్‌లు వేగవంతంగా పెరిగి ఫోటోలు తీయటం, వాటి రిజల్టు అనుకున్నంతగా రావటం సులభతరం అయ్యుండొచ్చు. కానీ మేం పనిచేసే రోజుల్లో ఇప్పుడున్నంత టెక్నిక్‌లు లేవండి. లైటింగ్‌లు, మేకప్‌ల మధ్య మార్పులు చేర్పులు చేస్తూ శ్రమ పడి ఫోటోలు తీసేవాళ్లం. పైగా నలుపు తెలుపు ఫోటోలు. అప్పుడన్నీ నలుపు తెలుపు చిత్రాలే కదండీ. అందుకే తీసేవి నలుపు తెలుపు చిత్రాలయినా ప్రతి ఫోటోలోను రంగులు మెరిసేలా కష్టపడి తీసేవాళ్లం. అలా నేను బాగా శ్రమపడి తీసిన కొన్ని స్టిల్స్ వివరాలను మీకు చెబుతాను. చిత్తగించండి.

ఏయన్నార్, ఎన్టీఆర్ స్టిల్స్

దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత, పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు తొలి మేకప్ స్టిల్ నేనే తీశానండి. సారథి సంస్థను విడిచి ఘంటసాల బలరామయ్యగారి కంపెనీలో పనిచేస్తున్నప్పుడు 'సీతారామజననం' చిత్రంలో నాగేశ్వరరావుకు మొదటి స్టిల్‌ను తీశానండి. ఆ ఫోటో తీసేటప్పుడే భవిష్యత్‌లో ఆయన మహానటుడవుతాడని నా



హీరోయిన్ కాంచనమాల ఫోటోను తీసే ఛాన్సు వచ్చింది. అప్పటికే ఫోటోగ్రఫీలో కాస్త అనుభవం సాధించిన నేను ఆ ఛాన్సును ఒక సవాలుగా తీసుకొని కొన్ని ఫోటోలు తీశాను. ఆనాటి ప్రఖ్యాత నటి కాంచనమాల నేను తీసిన ఫోటో చూసి చాలా సంతోషపడి మెచ్చుకున్నారు. ఇకనుంచి స్టిల్స్‌ను నేనే తీయాలని ఆమె పట్టుబట్టారు. అప్పటి నుంచి నేను స్టిల్ సత్యంగా మారాను.

'ఏమోయ్ సత్తిబాబు ఎప్పుడూ టాప్‌స్టార్‌లనే ఫోటో తీస్తావా! ఎన్టీఆర్‌లా... ఏయన్నార్‌లా... నన్ను కూడా వారితో సమానంగా ఒక స్టిల్ తీయవోయ్' అంటూ రేలంగి నన్ను అడిగారు.

మనసుకు తోచింది. ఇక మనదేశం చిత్రంలో ఎన్.టి.రామారావుగారి మేకప్ టెస్ట్ స్టిల్ కూడా నేను తీశానండి. అప్పట్లో స్టిల్‌కు ఇంత అని ఛార్జి చేసేవాళ్లం. రామారావును ఫోటో తీయటానికి ఇరవై రూపాయలు ఛార్జి చేశాను. ఫోటో తీసిన తర్వాత అందమైన ఆ ముఖాన్ని చూశాక ఎందుకనో ఇరవై రూపాయలను తీసుకోవటానికి మనస్సు రాలేదు. ఇలా నా మనస్సు పలువిధాలా మారటానికి నేను తీసిన ప్రముఖుల ఫోటోలు కూడా కారణమయ్యాయండి ! అయితే ఫోటోలు తీసినప్పుడు నేను వేసిన అంచనాలు మాత్రం ఎన్నడూ అసత్యాలు కాలేదండి! ఇందుకొక ఉదాహరణ చెబుతా.

ప్రముఖ దర్శకులు ఆదుర్తి సుబ్బారావుగారు ఒక అందమైన అమ్మాయికి మేకప్ టెస్ట్ స్టిల్ తీయమన్నారండి. ఆవిడ ముఖం చూసిన వెంటనే సినిమాల్లో నటించేందుకు అవసరమైన అన్ని లక్షణాలు ఆమెలో కనిపించాయి. స్టిల్ తీసి నేను ఓకే చేశాను. కాని ఆదుర్తి సుబ్బారావుగారు మాత్రం ఆమెను ఎంపిక చేయటానికి ఎందుకో వెనుకంజ వేశారు. ఆ తర్వాత ఆవిడ తమిళ దర్శకుడు శ్రీధర్ కంపెనీలో హీరోయిన్‌గా చేరి టాప్‌స్టార్‌గా రాణించారు. ఇంతకీ ఆవిడ ఎవరనుకొన్నారు? తెలుగు, తమిళ చిత్రాలలో హీరోలందరి సరసన నటించి తమిళనాడు ముఖ్యమంత్రి పదవిని కూడా చేపట్టిన కుమారి జయలలిత !

ఒకవేళ జయలలితకు తెలుగు సరిగ్గారాదన్న కారణంతో ఆదుర్తిగారు ఆమెను ఎంపిక చేయలేదేమో అనుకొంటాను. అయితే నా అంచనా మటుకు అబద్ధం కాలేదన్నది ఆ తర్వాత రుజువైంది. భానుమతి గారి ఫోటో తీసేటప్పుడు, అంజలీదేవి గారి స్టిల్స్ తీసేటప్పుడు కూడా వెండితెరపై వారు సుస్థిర స్థానం సంపాదిస్తారని అనుకొన్నాను. నేను అనుకొన్నట్లే వారు తెలుగు చిత్రసీమలో విజయపతాకం ఎగురవేశారు.

తెలుగు చిత్రసీమ ఉన్నంతకాలం హాస్యనట చక్రవర్తి రేలంగిని ఎవరూ మరిచిపోలేం. ఆ మహానటుడితో నాకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. 'ఏమోయ్ సత్తిబాబు ఎప్పుడూ టాప్‌స్టార్‌లనే ఫోటో తీస్తావా! ఎన్టీఆర్‌లా... ఏయన్నార్‌లా... నన్ను కూడా వారితో సమానంగా ఒక స్టిల్ తీయవోయ్' అంటూ రేలంగి నన్ను అడిగారు. 'అయ్య బాబోయ్ మీ ముఖం హాస్యానికే సరిపోతుంద'ని నేను చెప్పినా పట్టించుకోలేదు. పట్టుబట్టి మరీ ఫోటో తీయించుకున్నాడు. ఆ ఫోటో రిజల్ట్ చూసి 'సత్తి బాబు నీవు చెప్పేది నిజమేనోయ్... హీరోలు హీరోలే... కమెడియన్లు... కమెడియన్లే నా ముఖం వారితో సమానంగా లేకపోయినా 20 శాతం వరకు వారి మాదిరిగానే తీశావోయ్' అంటూ రేలంగి మెచ్చుకున్నాడు. అలాగే 'రక్తకన్నీరు' నాగభూషణం కూడా. నాగభూషణం స్టిల్ తీస్తే ఆయన ముఖంలో విలనిజం కనిపించింది. తెలుగుచిత్రసీమకు మంచి విలన్ దొరికారని చెప్పాను.... అంటూ ముగించారు మన సత్యం.

(ఆఫీసుబాయ్ నుంచీ, స్టిల్ సత్యంగా పెరిగి, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్‌గా స్థిరపడిన సత్యం తెలుగు చలన చిత్ర పరిశ్రమకు పాతకాపు. పదహారేళ్లలో సినీ రంగంలో అడుగిడిన సత్యం దాదాపు అయిదు దశాబ్దాల పాటు నిశ్చల ఛాయా చిత్రకారుడిగా సుస్థిర స్థానం సంపాదించారు. ఆయన తీసిన ఫోటోల సంఖ్య వేలు దాటింది. కదలని బొమ్మలు తీసేవాళ్లకు కూడా ప్రత్యేక స్థానం వచ్చిందంటే అది మన సత్యం పుణ్యమేనని చెప్పాలి. అయితే ఉన్నత శిఖరాలను అందుకోవటానికి ఆయన పడిన శ్రమ అంతా ఇంత కాదు. ఎవరూహించారు ఆయన చాలా చాలా సీనియర్ సాంకేతిక నిపుణుడవుతాడని? ఇప్పటికీ మన సత్యం మాట్లాడితే మనం ఊకొడుతూనే ఉండాల్సిందే. ఒక సాధువు ప్రవచనం విన్నంత అనుభూతి కలుగుతుంది. చిత్రపరిశ్రమ గత చరిత్ర అంతా ఆయన సంభాషణలలో దొరుకుతుంది. తెలుగు సినిమా చరిత్రలో సత్యం సంపాదించిన స్థానం మటుకు సమున్నతమే... ఇది సత్యం... 'వే' మన సత్యం!)

- ఇంటర్వ్యూ ఎ. విజయకుమార్

శభాష్ చలం



1950-52 ప్రాంతాల్లో పినిశెట్టి రచన, దర్శకత్వంలో పాలకొల్లు కళాకారులు ప్రదర్శించిన "పల్లె పడుచు" నాటకం ఆంధ్రదేశాన్ని ఉర్రూతలూపింది. ఓసారి ఆ నాటక ప్రదర్శన చూసిన హిందీ నటుడు పృథ్వీరాజ్‌కపూర్ అందులో హీరోగా నటించిన చలం (అసలు పేరు రమణాచలం)ను చూసి "ఆంధ్రా దిలీప్" అని ప్రశంసించారు. "పల్లె పడుచు" సినిమాల్లోకూడా అదే పాత్ర పోషించిన చలం పదిమంది కళ్లల్లోనూ పడటం వెంటవెంటనే 'నా చెల్లెలు', 'పదిసగారి గాజులు', 'ఇలవేల్పు' మొదలైన చిత్రాల్లో ప్రముఖ నటుల సరసన గుర్తింపుగల పాత్రలు పోషించి శభాష్ అనిపించుకున్నారు.

అమాయకత్వం పుట్టిపడే కథానాయకుడుగాను, హాస్య నటుడుగాను నటించి "సవ్యసాచి" అనిపించుకున్న నటుడు చలం. పినిశెట్టి దర్శకత్వం వహించిన "నిత్య కళ్యాణం-పచ్చతోరణం"లో కథానాయకుడుగా నటించారు.

స్వయంగా రమణ చిత్ర అనే నిర్మాణ సంస్థ స్థాపించి "మట్టిలో మాణిక్యం", "బుల్లెమ్మ-బుల్లోడు", "తోట రాముడు", "సన్నాయి అప్పన్న"వంటి పలు చిత్రాల్ని నిర్మించారు చలం. ■

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, కడప

గ్రామీణ స్త్రీ శిశు అభివృద్ధి పథకము (డ్వాక్రా)

స్త్రీ శక్తిని చాటుదాం : శ్రమశక్తిగా ఎదుగుదాం

కడప జిల్లాలో డ్వాక్రా కార్యక్రమాన్ని **1982-83**వ సంవత్సరములో ప్రారంభించారు. దీని ముఖ్య ఉద్దేశము దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న గ్రామీణ పేద మహిళల అభివృద్ధి కొరకు ఏర్పాటు చేశారు. **1982-83** నుండి **1997-98** వరకు గల గ్రూపు వివరములు.

	గ్రూపుల సంఖ్య	సభ్యురాండ్రు
ఎ) షె.కు. చెందిన గ్రూపులు	1184	19410
బి) షె.తె. చెందిన గ్రూపులు	389	3735
సి) వె.తె. చెందిన గ్రూపులు	1053	14589
డి) ఇతర కులములు	1773	6391
మొత్తము	3399	44123

- 1998-99వ సంవత్సరమునకు 156 గ్రూపులు లక్ష్యం కాగా రూ. 39.000 లక్షలు చక్రనిధి కొరకు ప్రభుత్వం నిర్దేశించినది.
- జిల్లా యందు 400 పైగా స్వయం సహాయక పొదుపు సంఘాలను ఏర్పాటు చేశారు.
- ఐ.ఆర్.డి.పి. క్రింద సబ్సిడీ రుణము మంజూరు చేయునప్పుడు, వృత్తి పనిముట్లు నందు డ్వాక్రా గ్రూపులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
  ఈ ఆర్థిక సంవత్సరము నందు డ్వాక్రా మహిళల స్థితిగతులు మెరుగుపరచుకొనుటకుగాను శిక్షణా కార్యక్రమములు ఏర్పాటు చేయడమైనది.
- డ్వాక్రా మహిళలు తయారుచేసిన వస్తువులు నేరుగా ప్రజలకు అమ్ముటకుగాను 'డ్వాక్రా బజార్లు' జిల్లాలోని ముఖ్యమైన పట్టణములయందు ఏర్పాటు చేయబడుచున్నవి.
- శాశ్వతముగా డ్వాక్రా బజార్లు నిర్వహించుటకు కడప, ప్రొద్దుటూరులలో భవనములు కట్టుటకు చర్యలు తీసుకొనబడుచున్నవి.
- డ్వాక్రా మహిళల కొరకు ప్రతి గ్రామములో ఒక పరస్పర సహాయక సహకార సంఘము మరియు మహిళల సహకార బ్యాంకు ఏర్పాటు చేయబడుచున్నవి.
- స్వయం సహాయక పొదుపు సంఘాలకు ఒక్కొక్క సంఘమునకు రూ. 10,000/-లు మ్యాచింగ్ గ్రాంటు రూపంలో మంజూరు చేయబడినది.
- గ్రామీణ మహిళలలో డ్వాక్రా గురించి అవగాహన పెంపొందించుటకు సంచార డ్వాక్రా రథమును ఏర్పాటు చేయడమైనది.
- పేద కుటుంబాలలో మహిళలందరినీ స్వశక్తి బృందాలుగా ఏర్పరచడం.
- స్వశక్తి బృందాలకు నాబార్డు రుణ సహాయం, మహిళలందరికీ కావలసిన శిక్షణ, సాంకేతిక పరిజ్ఞానం, మార్కెటింగ్ సదుపాయాల కల్పన.

"డ్వాక్రా ఆవిర్భావం మహిళాభ్యుదయానికి శ్రీకారం"

బి. శరత్‌చంద్ర
ప్రాజెక్టు డైరెక్టరు,
జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, కడప

అధర్ సిన్హా, ఐ.ఎ.ఎస్.,
జిల్లా కలెక్టరు మరియు చైర్మన్
జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, కడప



క్వాలిటీ నా బాట... మంచి కోసం నా వేట

- శరత్‌బాబు

హీరోగా నా తొలి చిత్రం రామరాజ్యం. సినిమా షూటింగ్ జరుగుతుండగానే ప్రత్యగాత్మ దర్శకత్వంలో రూపొందుతున్న 'స్త్రీ'లో అవకాశం వచ్చింది. కొమ్మూరి వేణుగోపాలరావు 'ఆరతి' కథ ఆధారంగా తీసే చిత్రంలో జగ్గయ్య నేను తండ్రీ కొడుకులుగా నటించాల్సి ఉండింది. కానీ జరగలేదు. నా తొలి చిత్రాలు రెండూ ఉగాదినాడే విడుదలయ్యాయి. తర్వాత 'కన్నెవయసు'లో నటించాను. ఈ మూడూ పెద్దగా ఆడలేదు. దాంతో నెగెటివ్ రోల్స్, సపోర్టింగ్ రోల్స్ తీసుకోవడం మొదలుపెట్టాను. ఇలా రెండు మూడేళ్ల గడిచాయి. 1976లో ఒక ఫంక్షన్‌లో కె. బాలచందర్‌గారిని కలుసుకోవడం నా నటజీవితాన్ని గొప్ప మలుపు తిప్పింది. నేను నా ఫ్రెండ్స్‌తో మాట్లాడుతున్నాను. బాలచందర్ సింగీతం శ్రీనివాసరావుతో మాట్లాడుతున్నారు. బాలచందర్ నాకేసి చూపిస్తూ ఎవరతను అని సింగీతంను అడిగారు. అప్పటికే నేను సింగీతం తీసిన 'పంతులమ్మ', 'అమెరికా అమ్మాయి' చిత్రాల్లో నటించాను. సింగీతం ఏం చెప్పారో తెలియదుగానీ బాలచందర్ నన్ను దగ్గరికి పిలిచి 'తమిళం వచ్చా'? అని అడిగారు కొద్దిగా వచ్చండీ అన్నాను. 'రేపు ఒకసారి ఆఫీసుకు రా' అని చెప్పారు. అలాగే వెళ్లాను. ఆయన అప్పటికే తెలుగులో వచ్చిన 'చిలకమ్మ చెప్పింది' చిత్రాన్ని తమిళంలో తీస్తున్నారు. అందులో నాకొక ముఖ్యమైన పాత్ర ఇచ్చారు. ఆ సినిమా షూటింగ్ జరుగుతుండగానే 'పట్టణ ప్రవేశం' అనే మరో సినిమా మొదలుపెట్టారు. అందులోనూ నాకు మంచి పాత్ర ఇచ్చారు. అందులో నా పాత్రకు 'ఐయామ్ ఎ జంటిల్మన్' అనే ఊతపదం ఇచ్చారు. ముందుగా ఆ చిత్రమే రిలీజ్ అయింది. సక్సెస్ అయింది. జనం ఎక్కడికెళ్లినా 'జంటిల్మన్' అని పిలిచేవారు. అలా కెరియర్ టేకాఫ్ స్థాయికి వచ్చింది.

తర్వాత రజనీకాంత్‌తో 'ముళ్లుం మలరుమ్' అనే చిత్రంలో నటించాను. దాన్ని తెలుగులో రీమేక్ చేశారు. ఆచిత్రంతోనే, అంటే 1978లోనే నా కెరీర్ నిజంగా మొదలైందని భావిస్తాను నేను. ఎందుకంటే అప్పటివరకు పరిస్థితి పెద్దగా ప్రోత్సాహకరంగా ఉండేది కాదు. కానీ 1978 తర్వాత ఇక వెనుకకు తిరిగి చూసుకునే అవసరం లేకుండా పోయింది. ఈ 20 సంవత్సరాలలో దక్షిణాది భాషలన్నిటిలో, ప్రముఖ దర్శకులు అందరి దగ్గరా పనిచేసే భాగ్యం కలిగింది. ఓ 40 దాకా మంచి చిత్రాల్లో నటించాను. తెలుగులో విశ్వనాథ్, బాపు, జంధ్యాల, రవిరాజా, ఇ.వి.వి. సత్యనారాయణ, రాఘవేంద్ర రావు వంటి మంచి దర్శకుల చిత్రాల్లో పెర్ఫార్మెన్స్‌కు అవకాశమున్న పాత్రలు లభించాయి. అలాగే తమిళంలో బాలచందర్, భారతీరాజా, మహేంద్రన్, ఆర్.సి.

శక్తి, కె.ఎస్. రవికుమార్, మణిరత్నం వంటి దర్శకుల చిత్రాల్లో నటించాను. మంచిపేరున్న దర్శకుల చిత్రాలు కావడంతో నాకెంతో సంతృప్తి కల్గించాయవి. కన్నడంలో, మలయాళంలో పదేసి చిత్రాల్లో నటించాను. అన్నీ మంచి చిత్రాలే, నా కెరీర్ సెటిల్ అయిన తరువాత నేను సెలెక్టివ్‌గా పోయాను. 78 వరకు ఏదో నిలదొక్కుకోవాలనే తాపత్రయంతో పాత్రలు ఒప్పుకునేవాణ్ణి. తర్వాత కాలంలో కొన్నిటి విషయంలో రాజీలు, తప్పుడు ఎంపికలు ఉండవచ్చు. కానీ మొత్తంమీద నాకు సంతృప్తి లభించిందనే చెప్పాలి. దక్షిణాది భాషలన్నీ కలిపితే 190-200 వరకు చిత్రాలు చేసి ఉంటాను. హిందీలో ఒకేఒక సినిమా 'క్రిమినల్' చేశాను. ఇదికథ కాదు, గుప్పెడు మనసు, రాధాకళ్యాణం, అభినందన, ప్రతిధ్వని, అనురాగ బంధం, స్వాతి ముత్యం, స్వాతి, సితార, సాగర సంగమం, సీతాకోకచిలుక ఇలా కనీసం 20 చిత్రాలైనా ఉంటాయి తెలుగులో నా కెరీర్ గురించి చెప్పుకోవడానికి.


నేనెప్పుడూ పెర్‌ఫార్మెన్స్ యాక్టర్‌గానే ఉన్నాను. ఇమేజ్ బంధంలో ఇరుక్కోవాలని ఏనాడూ అనుకోలేదు. బాగా నటించేందుకు అవకాశం కల్పించే పాత్రలు దొరికితే చాలన్నదే నా ఉద్దేశం. డిఫరెంట్ కారెక్టర్స్ చేసి ఎక్కువకాలం ప్రజల మనసుల్లో నిలిచిపోవాలని కోరుకుంటాను. దాదాపుగా నేను వేసే పాత్రలన్నీ ఆయా దర్శకులు శరత్‌బాబు వేస్తేనే బాగుంటుందని అనుకున్నవే కావడం నా అదృష్టం. సినిమాలు కొన్ని సక్సెస్ కావచ్చు, ఫెయిల్ కావచ్చు. కానీ ఆర్టిస్టుగా నేనుచేసిన పాత్రలు మాత్రం నాకెంతో తృప్తి నిచ్చాయని చెప్పకతప్పదు. కొన్ని పాత్రలు ప్రజల మెప్పు పొందిన తర్వాత ప్రభుత్వ గుర్తింపు వస్తుందని ఆశించిన సందర్భాలు కొన్ని లేకపోలేదు. అయితే మంచిగా నటించడం వరకే నా బాధ్యత అనుకుంటాను నేను. ప్రతి పాత్రకూ అవార్డు రావాలని కాదు కానీ ప్రశంస ఎప్పుడూ నటునికి ప్రోత్సాహం కలిగిస్తుంది. 20 సంవత్సరాల కెరీర్‌లో ఒకటి రెండు చేదు అనుభవాలున్నా అవి మరీ చేదుగా మాత్రం లేవు.

మహా మహా దర్శకుల దగ్గర, మంచివి అనిపించుకున్న పాత్రలు వేసిన నేను నటనలో ఎలాంటి శిక్షణా తీసుకోలేదు. పుణే ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో చేరాలని ఉన్నా కొన్ని కారణాలవల్ల అది జరగలేదు. గొప్ప దర్శకుల దగ్గర పని చేయడమే నేను పొందిన శిక్షణ. ఇన్‌స్టిట్యూట్ అనేది నటనా సామర్థ్యం ఉన్నవారికి తప్పకుండా తోడ్పడుతుంది. కానీ నటులు కానివారిని నటులుగా తీర్చిదిద్దలేదు. శివాజీ గణేశన్, ఎన్.టి రామారావు ఏ శిక్షణ లేకుండానే మహానటులయ్యారు కదా!

ఒకానొక నటుడు లేదా నటి తమకు ఆదర్శమని చెప్పుకుంటారు కొందరు. కానీ నా మీద మటుకు ఏ ఒక్కరి ప్రభావమూ లేదు. నటించాలన్న తపన ఉండేది తప్పితే ఎలా నటిస్తే సరిగా ఉంటుందో తెలిసేది కాదు మొదట్లో. దర్శకులు చెప్పేది వింటూ, ఎందరో మహానటుల పెర్‌ఫార్మెన్స్ అధ్యయనం చేస్తూ నేర్చుకున్నాను. దర్శకుని అవగాహన మేరకు పాత్రకు ఒకరూపం కల్పించడమే నటుడు చేసే పని.

ఇటీవలి కాలంలో నేను టీవీ సీరియల్స్ కూడా చేస్తున్నాను. 1988 తర్వాత నేను చేసిన నాలుగవ సీరియల్ అంతరంగాలు. కానీ ఈ నాలుగు సీరియల్స్‌తోనే బాగా గుర్తింపు వచ్చింది. టీవీ అనేది మారుమూల పల్లెలోని ప్రేక్షకునికీ అందుబాటులో ఉంటుంది. ఇదొక అడ్వాంటేజ్ అని నా అభిప్రాయం. అంతేకాకుండా టీవీలో నటించేటప్పుడు నటునిపై ప్రెషర్ ఉండదు. పెర్‌ఫార్మెన్స్‌పరంగా చాలా స్కోప్ ఉంటుంది. కానీ స్పీడ్ తట్టుకోగలగాలి. రెండు రోజుల్లో ఎపిసోడ్ చేయాలనో, ఒకటిన్నర రోజుల్లో ఎపిసోడ్ చేయాలనో అంటే క్వాలిటీపై రాజీ పడక తప్పదు. ఆర్థికపరమైన ప్రతిబంధకాలు ఎటూ ఉంటాయి. తెలుగులో బడ్జెట్ తక్కువ కనుక చారిత్రకాలు, పౌరాణికాలు ఎక్కువగా తీయడం కుదరడంలేదు. సినిమా ఎంత శక్తివంతమైందో, టీవీ కూడా అంతే శక్తి వంతమైందని నా అభిప్రాయం. రెండు పరస్పర వ్యతిరేకమైనవని భావించకుండా ఆరోగ్యకరమైన పోటీకి దిగితే రెండూ బాగుపడతాయి, మంచి క్వాలిటీ వస్తుందని నా విశ్వాసం.

ఇక్కడ సినిమా రంగం ముఖ్యంగా గమనించాల్సింది ఏమంటే క్వాలిటీ ఒక్కటే ప్రేక్షకుని థియేటర్‌కు రప్పించగలదు. ఇది వెస్ట్‌లోనూ జరిగింది. మనదేశంలోనూ అంతే. సినిమాపై జనానికి ఇంకా వెగటు పుట్టలేదు. మంచి సినిమా వచ్చిందంటే టిక్కెటు రేట్లు ఎంతో పెరిగినా ఈ రోజుల్లో సైతం ప్రేక్షకులు థియేటర్‌లకు పరుగులు పెడుతున్నారు. నాడు 'షోలే' చూశారు. ఇప్పటికీ చూస్తున్నారు. ఇక ముందూ చూస్తారు. ■



■ **నేనెప్పుడూ పెర్‌ఫార్మెన్స్ యాక్టర్‌గానే ఉన్నాను. ఇమేజ్ బంధంలో ఇరుక్కోవాలని ఏనాడూ అనుకోలేదు. బాగా నటించేందుకు అవకాశం కల్పించే పాత్రలు దొరికితే చాలన్నదే నా ఉద్దేశం. డిఫరెంట్ కారెక్టర్స్ చేసి ఎక్కువకాలం ప్రజల మనసుల్లో నిలిచిపోవాలని కోరుకుంటాను.**

మణులూ మాణిక్యాలూ 'మండలి' నజరానా

డా॥ మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి

ఆంధ్ర సాంస్కృతిక చరిత్రలో నవశకాన్ని సృష్టించి ప్రజలను జాగృతం చేసి దేశ భక్తిని రగుల్కొల్పిన నాటక సంస్థ ప్రజానాట్యమండలి. రాష్ట్రవ్యాప్తంగా శాఖలు స్థాపించిన ఆంధ్రప్రజానాట్యమండలి ఉత్సాహంకొద్దీ నిర్మించింది కాదు. అదొక ఉధృత వాతావరణంలో ఉద్భవించింది, ఒక ఉన్నతాశయ ప్రబోధంతో దేశానికి ప్రజలకు సేవ చేయటానికి పుట్టింది. కళ కళకోసం కాదనీ, అది ప్రజలకోసమనీ నిరూపించింది. కళ వ్యక్తుల సొత్తు కాదనీ అది ప్రజలకు చెందిన ఆస్తి అనీ చాటింది.

ప్రజాపోరాటాల రంగస్థలం ప్రజానాట్యమండలి శ్రామిక జన సంస్కృతిని ప్రతిబింబించింది. కడుపుకాలే ప్రజలకోసం అవిశ్రాంతంగా పనిచేసింది.

భూమికోసం భుక్తి కోసం సాంస్కృతిక వికాసంకోసం పోరాడే పీడిత ప్రజల ప్రతిధ్వనిగా తెలుగు ప్రజల పురోగమన ప్రస్థానంలో ప్రజానాట్యమండలి అనూహ్యమైన, అపూర్వమైన, అనితర సాధ్యమైన పాత్రను నిర్వహించి, ముక్కోటి తెలుగు ప్రజల ఐక్యత లక్ష్యంగా దేశ ప్రజల భవిష్యత్తును తీర్చిదిద్దటానికి, ప్రజల మధ్యనున్న అసమానతలు తొలగించి పీడిత ప్రజల గుండెల్లో గూడుకట్టుకున్న భయాలను తొలగించటాకి గొంతెత్తింది. వారికి తిండి, బట్ట, నివాసంకోసం గజ్జెకట్టింది. కుళ్ళిపోయిన, కులతత్వాలను, జీర్ణించుకుపోయిన మత తత్వవాదుల ఛాందసాన్ని, బూజు పట్టిన మూఢ విశ్వాసాలనూ, మూర్ఖపు ఆచారాలనూ, ఎండగట్టి ప్రజల కళ్ళు తెరిపించేందుకు కృషి చేసింది. కమ్యూనిస్టుపార్టీ అండదండలతో అసామాన్యమైన విప్లవ పాత్రను పోషించి ఆనాటి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజానాట్యమండలి గణనీయంగా పనిచేసిన విషయం ఈతరం వారెవరికీ తెలియదనటంతో ఏమాత్రం అతిశయోక్తి లేదు.

ఆ కాలంలో ఫాసిస్టులకు వ్యతిరేకంగా, తెలంగాణా రైతాంగ సాయుధపోరాటకాలంలో నిజాంప్రభుత్వానికి వ్యతిరేకంగా, జమిందారీ భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా, దోపిడి దొంగలకూ, వ్యతిరేకంగా ప్రజా నాట్యమండలి దాదాపు *30* జానపద, ఆధునిక కళాకారులనూ, ప్రజలను మేలుకొలిపే గేయాలనూ, నాటకాలనూ, నాటికలను ప్రదర్శించి ఆంధ్ర ప్రజానీకాన్ని ఉత్తేజపర్చింది. ప్రజానాట్యమండలి ప్రదర్శనలో ఉత్తేజం పొంది ప్రభుత్వం మీద జనం తిరగబడతారనే ఉద్దేశంతో, నాటి కాంగ్రెసు ప్రభుత్వం ప్రజానాట్యమండలి నాటకాలనూ, బుర్ర కథలను నిషేధించింది. కళాకారులను అరెస్టుచేసింది. లాఠీ దెబ్బలతో చింతబరికెలతో కళాకారుల రక్తాన్ని కళ్ళ చూచింది. కళాకారుల ఇళ్ళమీద దారుణంగా దాడులు సాగించింది. ఇళ్ళల్లో వున్న సామాన్లు బద్దలుకొట్టింది. స్త్రీలను అవమానించింది. ప్రతిరోజూ ఇళ్ళమీదపడి కమ్యూనిస్టు లెక్కడున్నారో చెప్పమని కుటుంబాలను హింసించింది. తల్లులూ, పిల్లలూ, పెద్దలూ తల్లడిల్లిపోయారు.

ఈ పరిస్థితుల్లో, రాష్ట్రవ్యాపిత ప్రజా నాట్యమండలి ఉద్యమం దెబ్బతినిపోయింది. ప్రభుత్వం మండలి ప్రదర్శనలను ఆపుచేసింది. కళాకారులంతా కుటుంబాలతో సహా చెల్లాచెదురైపోయారు. కొందరు జైళ్ళలో వున్నారు. కొందరు కేసుల్లో ఇరుక్కుని జరిమానాలనూ శిక్షలనూ అనుభవించారు.

ఈ నేపథ్యంలో ఎటూ దిక్కుతోచక కొందరు ప్రముఖ కళాకారులు తెలుగుసినిమా ప్రముఖుల సహాయ సహకారాలతో సినిమా రంగంలో ప్రవేశించారు. అక్కడా ప్రజానాట్యమండలి కార్యకలాపాలను సాగించారు. కమ్యూనిస్టు పార్టీ రాజకీయాల పట్ల వ్యతిరేకత ఉన్న కొంతమంది నిర్మాతలు, ప్రజానాట్యమండలి కళాకారులపై కన్నెర్ర చేశారు. అయితే ప్రజానాట్యమండలి కళాకారుల క్రమశిక్షణ కష్టపడి పనిచేయటం, సింప్లి సిటీ లాంటి మంచి లక్షణాలు ఆకర్షించాయి.

అలా ప్రజానాట్యమండలి నుంచి మద్రాసు సినిమా రంగంలో చేరిపోయినవారిలో కొంతమంది నటులుగానూ, అసిస్టెంటు డైరెక్టర్సుగాను, గాయకులుగానూ సంగీత దర్శకులుగానూ, నిర్మాతలుగానూ, వెలుగులోకి వచ్చారు. చలనచిత్ర రంగంలో గణనీయమైన పేరు తెచ్చుకున్నారు. ఇంత క్లుప్తంగానే అయినా ఈ వివరాలను తెలియచేయటానికి కారణం ప్రజానాట్యమండలి కళాకారుల చరిత్రను, తెలియచేయటానికే. అలా సినిమా రంగంలో ప్రవేశించినవారిలో ....

తాతినేని ప్రకాశరావు



కృష్ణాజిల్లా కపిలేశ్వరపురంలో జన్మించిన ప్రకాశరావు కృష్ణాజిల్లాలో యువజనోద్యమాన్ని వైజ్ఞానికోద్యమాన్ని నిర్మించారు. ప్రజానాట్యమండలి ఉద్యమానికి ఊపునిచ్చారు. కమ్యూనిస్టుపార్టీలో పనిచేశారు. ప్రభుత్వ నిర్బంధకాలంలో సినిమారంగంలో చేరి యల్.వి. ప్రసాద్‌గారి దగ్గర అసిస్టెంటు డైరెక్టరుగా అసోసియేట్ డైరెక్టరుగా పనిచేశారు. విజయావారి 'షావుకారు'కు పనిచేశారు. కె.వి. రెడ్డిగారితో పాతాళభైరవికి పనిచేయటమేకాక అందులో పాత్రనుకూడా ధరించారు. పరివర్తన - పల్లెటూరు - జయంమనదే మొదలైన ఎన్నో తెలుగుచిత్రాలకు దర్శకత్వం వహించారు. అన్నీ ఉత్తమ చిత్రాలే. అన్నీ విజయవంతమైన చిత్రాలే, హిందీలో దాదాపు పెద్దతారలందరితోనూ 25 చిత్రాలవరకూ దర్శకత్వం వహించారు. ఒకటి రెండు తప్పా, అన్న విజయవంతమైన చిత్రాలే, ఎన్నో చిత్రాలు శతదినోత్సవాలు జరుపుకున్నాయి. ఎన్నో అవార్డులను అందుకున్నాయి. శివాజీ గణేశన్, జెమినీ గణేశన్, యం.జి.ఆర్. మొదలైన అగ్రనటులతో ఎన్నో తమిళ చిత్రాలకు దర్శకత్వం వహించారు. వాటిలో ఎన్నో చిత్రాలు శతదినోత్సవాలు జరుపుకున్నాయి. దాదాపు 60 చిత్రాల వరకూ దర్శకత్వం వహించారు. తమిళ ప్రజల ఆదరాభిమానాలనందుకున్నారు. తాష్కెంట్ చలన చిత్రోత్సవంలోనూ, ఉజ్‌బెకిస్థాన్‌లోనూ రెండుసార్లు ఫిలిమ్ డెలిగేషన్‌లో పాల్గొన్నారు. క్రమశిక్షణతో కష్టపడి పనిచేసి మంచి దర్శకుడుగా పేరు తెచ్చుకున్నారు.

వి. మధుసూధన రావు

కమ్యూనిస్టు సభ్యుడుగా ప్రజానాట్యమండలి కళాకారుడుగా, రాష్ట్రవ్యాపిత విద్యార్థి ఉద్యమ నాయకుడుగా ఎదిగిన వి. మధుసూధనరావు కృష్ణాజిల్లా ఈడ్పుగల్లులో జన్మించారు. బాల్యమంతా కష్టాలతో గడిచిపోయింది. విద్యార్థి ఉద్యమంలో పనిచేసి జైలుకు వెళ్ళారు. ప్రజానాట్యమండలి నాటకాలలో కళారూపాలలో ముఖ్య పాత్ర వహించారు. ప్రజానాట్యమండలి కళాకారిణి సరోజినిని వివాహంచేసుకున్నారు. తరువాత సినిమారంగంలో ప్రవేశించారు. కె.యస్.ప్రకాశరావు, టి.ప్రకాశరావు, ఆదుర్తి మొదలైన వారివద్ద అసిస్టెంట్ డైరెక్టరుగా బాధ్యతలు నిర్వహించారు. ప్రథమంగా 'సతీ తులసి' చిత్రానికి దర్శకత్వం వహించారు. జగ్గయ్య నిర్మించిన 'పదండి ముందుకు' చిత్రానికి దర్శకత్వం వహించటమేకాక, రష్యా ఫిలిమ్ ఫెస్టివల్‌లో పాల్గొన్నారు. దాదాపు 75 చిత్రాలకు దర్శకత్వం వహించారు. దాదాపు అన్నీ విజయవంతమైన చిత్రాలే. ఎన్నో చిత్రాలు శతదినోత్సవాలు జరుపుకున్నాయి. ప్రభుత్వ నంది అవార్డుల కమిటీలో పనిచేశారు. అనేక చిత్రాలకు నంది అవార్డులు నందుకున్నారు. ఫిలిమ్ ఇన్‌స్టిట్యూటును స్థాపించారు. ఎంతో మంది కొత్తనటులకు నటీమణులకు, దర్శకులకు మార్గదర్శకుడయ్యారు. ప్లాటినం జరుపుకున్న ప్రజానాట్యమండలి కళాకారుడు.



గరికిపాటి రాజారావు

రాజారావుగారు 1915లో రాజమండ్రిలో జన్మించారు. సికింద్రాబాదులో చదువుకున్నారు. స్కూలు నాటకాల్లో పాత్రలు ధరించారు. మద్రాసులో మెడికల్ కాలేజీలో చదివి డాక్టర్ డిగ్రీని అందుకున్నారు. అక్కడ విద్యార్థి ఉద్యమంలో పాల్గొన్నారు. విజయవాడవచ్చి పోరంకిలో ప్రజావైద్యశాలను స్థాపించారు. తరువాత రాష్ట్ర ప్రజానాట్యమండలి దర్శకుడుగా, ఆర్గనైజరుగా పనిచేశారు. మా భూమి పరివర్తన, పోతుగడ్డ, సీతారామరాజు. జై భవాని నాటకాలకు దర్శకత్వం వహించారు. ప్రభుత్వ నిర్బంధ కాలంలో అరెస్టై పళనియప్పన్ పోలీస్ క్యాంపులో చిత్రహింసలు అనుభవించారు. రాజమండ్రి వెళ్ళి ప్రజావైద్యశాలను నడిపారు. తరువాత సినిమా రంగంలో ప్రవేశించి నిర్మాతగా అభ్యదయ భావాలతో పుట్టిల్లు చిత్రాన్ని నిర్మించారు. జమునను, సంగీత దర్శకులు మోహన్‌దాసును, టి. చలపతిరావును, ఆర్టుడైరెక్టరు, మాగోఖలేను, రూపశిల్పి కుమార్‌ను, అల్లు రామలింగయ్యను, నాజరు, బుర్ర కథ దళాన్ని పెరుమాళ్ళను, కుటుంబరావును, డ్యాన్స్ డైరెక్టరు డి. వేణుగోపాల్‌ను తొలిసారిగా సినీరంగానికి పరిచయం చేశారు. పుట్టిల్లు చిత్రంలో కథానాయకుడుగాను, బొబ్బిలియుద్ధం చిత్రంలోనూ నటించారు. ఆయన మంచి నటుడు, దర్శకుడు, డ్యాన్సరు, డైరెక్టరు.



సుంకర సత్యనారాయణ



మాతృదేశ దాస్య విముక్తికి పీడిత ప్రజల విముక్తి పోరాటానికి తన సాహిత్యం ద్వారా ఎనలేని కృషి చేశారు. 1909లో కృష్ణా జిల్లా ఈడ్పుగల్లులో జన్మించారు. జాతీయ ఉద్యమంలో సత్యాగ్రహంలో పాల్గొన్నారు. దేశభక్తి గీతాలను పాడి లాఠీ ఛార్జికి గురయ్యారు. జైలు జీవితం అనుభవించారు. హిందీ చదువుకున్నారు. ప్రజానాట్యమండలి రచయితగా కమ్యూనిస్టు పార్టీలో చేరారు. రచయితగా ఎన్నోపాటలను రచించారు. స్టాలిన్‌గ్రాడ్ యుద్ధం - కష్టజీవి - రైతు విజయం, సీతారామరాజు బుర్రకథలను వ్రాశారు. ముందడుగు, అపనింద, మాభూమి మొదలైన నాటకాలను వాసిరెడ్డితో కలిసి రచించారు. ఎన్నో అభ్యుదయ నాటికలను వ్రాశారు. ప్రభుత్వ నిర్బంధాలతో రహస్య జీవితం గడిపి సినిమారంగంలో ప్రవేశించారు. పుట్టిలు - పల్లెటూరు - పరివర్తన చిత్రాలకు వాసిరెడ్డితో కలిసి సంభాషణలు వ్రాశారు. నమ్మిన బంటు చిత్రానికి పదునైన సంభాషణలు వ్రాశారు. ఆ చిత్రం స్పెయిన్ ఫిలిం ఫెస్టివల్‌లో అవార్డునందుకున్నది. సోవియట్ రష్యాలో పర్యటించారు. జీవితమంతా అష్టకష్టాలు పడ్డారు. జీవితాన్ని ప్రజాసేవకే అంకితంచేసి ప్రజా రచయితగా నిలిచిపోయారు.

వాసిరెడ్డి భాస్కరరావు



కృష్ణాజిల్లా, నందిగామ తాలూకా, వరులపాడులో జన్మించారు. ఇంగ్లీషు, హిం[illegible] తెలుగు సాహిత్యాన్ని బాగా చదువుకున్నా[illegible] నిశిత పరిశీలకుడు, అభ్యుదయ కవి, కమ్యూనిస్టు కార్యకర్త, తాలూకా కమ్యూని[illegible] ఉద్యమాన్ని నిర్మించారు. సుంకరతో కలిసి ముందడుగు, మా భూమి, అపనింద

నాటకాలను వ్రాశారు. ప్రజా నాట్యమండలి ఉద్యమానికీ, అభ్యుదయ రచయితల సంఘానికీ ఎనలేని సేవలు చేశారు. అరెస్టయ్యారు. అజ్ఞాతవాసంలోకి వెళ్ళారు. ప్రభుత్వ హింసకు గురి అయ్యారు. సుంకరతో కలిసి - పల్లెటూరు - పుట్టిల్లు - పరివర్తన మొదలైన చలనచిత్రాలకు సంభాషణలు వ్రాశారు. అజ్ఞాతవాస కాలంలో ఆరోగ్యం చెడిపోవటంవల్ల అనతికాలంలోనే అమరులయ్యారు.

సి. మోహనదాసు



మోహనదాసు నెల్లూరు జిల్లా వెంకటగిరిలో జన్మించారు. హైస్కూలు విద్య చదివారు. కొంతకాలం ప్రెస్ నడిపారు. వెంకటగిరి అమెచ్యూర్స్ నాటక సమాజంలో సంగీత దర్శకుడుగా పనిచేశారు. తరువాత ప్రజానాట్యమండలి రాష్ట్రదళంలో సంగీత దర్శకుడుగా వుండి గేయాలకు జానపద కళారూపాలకు వీధినాటకాలకూ, నాటకాలకూ, సంగీత దర్శకత్వాన్ని అందించారు. నాటక సమాజ నిర్వహణలో ప్రధాన బాధ్యతలు పోషించారు. 1950లో ప్రభుత్వ నిర్బంధాలకు గురై చలనచిత్రరంగంలో ప్రవేశించారు. టి. చలపతిరావుతో కలిసి పుట్టిల్లు - పరివర్తన, మొదలైన పలుచిత్రాలకు సంగీత దర్శకుడుగా పనిచేశారు. విజయాలో ఆర్కెస్ట్రా కండక్టరుగా పనిచేశారు. నాగభూషణం రక్తకన్నీరు నాటకానికి సంగీతాన్ని అందించారు. జీవితాన్ని ప్రజా నాట్యమండలికి అంకితం చేశారు.

టి. చలపతిరావు

చలపతిరావు స్వగ్రామం, కృష్ణాజిల్లా కపిలేశ్వరపురం, హైస్కూలు విద్య పూర్తిచేశారు. ఆసక్తి, హార్మోనియం వాయించటంలో సిద్ధహస్తుడు. ప్రజానాట్యమండలి కృష్ణాజిల్లా దళంలో సంగీత దర్శకుడుగా పనిచేశారు. ముందడుగు, మా భూమి, అపనింద నాటకాలకు కళారూపాలకు అద్భుతంగా సంగీతాన్ని సమకూర్చారు. కమ్యూనిస్టుపార్టీలో ప్రజానాట్యమండలిలో బహుముఖ కృషి చేశారు. కాంగ్రెసు ప్రభుత్వం అరెస్టుచేసి, రెండు సంవత్సరాలు డిటెన్యూగా పంపించింది. విడుదలై వచ్చి సినీరంగంలో ప్రవేశించి కొంతకాలం మోహన్‌దాసుతో సంగీతాన్ని నిర్వహించి స్వయంగా తెలుగు, తమిళ, కన్నడ భాషలలో 50 చిత్రాలకు సంగీతాన్నందించి దక్షిణ భారత ప్రజల ఆదరాభిమానాలను అందుకోవడమేకాక ఎందరో ప్లేబాక్ గాయకుల్ని అందించారు.



డా॥ మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి

జననం గుంటూరుజిల్లా లింగాయపాలెం. పెరిగింది కృష్ణాజిల్లా కోలవెన్ను. జానపద కళారూపాలతో ప్రభావితులైనారు. కపిలవాయి రామనాథశాస్త్రి శిష్యులైనారు. పౌరాణిక జానపద సాంఘిక నాటకాలలో స్త్రీ పురుష పాత్రలు ధరించారు. జాతీయ ఉద్యమం కాంగ్రెసు ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం, సాయుధ తెలంగాణా రైతాంగ పోరాటాలలో అరెస్టయ్యారు. చిత్రహింసలకు గురి అయ్యారు. 5 సార్లు జైలు జీవితం అనుభవించారు. ప్రజానాట్యమండలి రాష్ట్రవ్యాపిత ఉద్యమంలో ముఖ్య వ్యవస్థాపకుడుగా పనిచేశారు. ప్రజానాట్యమండలిలో బుర్రకథలు - జముకుల కథలు - వీధినాటకాలలో పాత్రలు ధరించారు. భార్య సీతారత్నంతో నాటకాలలో పాత్రలు ధరింపచేశారు. ప్రభుత్వ దమనకాండతో సినిమారంగంలో చేరారు. పౌరాణిక, జానపద సాంఘిక చిత్రాలలో వైవిధ్యమున్న భిన్నవిభిన్న పాత్రలలో క్యారెక్టరు నటుడుగా నటించారు. మొత్తం 400 చిత్రాలలో నటించారు. సినిమారంగంలో ఉంటూనే ఆంధ్రప్రభలో 400 మంది నటీనటుల జీవితాలను, 'నటరత్నాలు'గా వ్రాశారు. ఆంధ్రనాటక రంగ చరిత్ర - నట రత్నాలు, తెలుగువారి జానపద కళారూపాల గ్రంధాలకు అవార్డులందుకున్నారు. 1982లో ఆంధ్ర విశ్వవిద్యాలయం ద్వారా కళాప్రపూర్ణ గౌరవ డాక్టరేటును అందుకున్నారు.



బి. గోపాలం

స్వగ్రామం గుంటూరుజిల్లా తుళ్ళూరు. వారణాసి బ్రహ్మయ్యగారివద్ద సంగీతాభ్యాసంచేసి, ఫిడేల్ వాయిద్యంలో దిట్ట అనిపించుకున్నారు. కమ్యూనిస్టు పార్టీ పాటలతో ప్రభావితుడై తానే పాటలు వ్రాసి ప్రజానాట్యమండలి కార్యక్రమాలలో పాల్గొని రాష్ట్రప్రజానాట్యమండలి దళంలో ప్రవేశించి శ్రీకృష్ణ వ్రాసిన చేయెత్తి జైకొట్టు తెలుగోడా, పులుపుల శివయ్య వ్రాసిన పలనాడు వెలలేని మాగాణిరా, మొదలైన అనేక గేయాలకు బాణీలుకట్టి అద్భుతంగా పాడి ప్రజాహృదయాలను చూరగొన్నారు., నాటకాలలో పాత్రలు ధరించారు. చలనచిత్రరంగంలో ప్రవేశించి ఘంటసాల, టి.వి.రాజు వద్ద శిక్షణ పొంది సహాయ దర్శకుడుగా వుండి దాదాపు 50 డబ్బింగ్ చిత్రాలకు సంగీత దర్శకత్వాన్ని అందించారు. రేడియో సంగీత నాటకాలకు సంగీతాన్నందించారు. సినిమాలలో పాటలు పాడారు. వెంపటి సత్యం బృందంతో అమెరికా పర్యటించారు. అనేక రికార్డులు ఇచ్చారు.



అల్లు రామలింగయ్య

రామలింగయ్య జన్మస్థలం పాలకొల్లు. 1929లో జననం. పాలకొల్లు సమాజాల నాటకాలలో పాత్రలు ధరించారు. ప్రజానాట్యమండలి నాటకాలలో పాత్రలు ధరించారు. హాస్యనటుడుగా మంచిపేరు తెచ్చుకున్నారు. ఒకప్రక్క సినిమాల్లో నటిస్తూ.. హోమియోవైద్యంలో దిట్టగా పేరుతెచ్చుకున్నారు. ప్రజానాట్యమండలిలో పనిచేసే కాలంలో ప్రభుత్వం అరెస్టుచేసి కడలూరు జైలుకు డిటెన్యూగా పంపింది. హాస్యనటుడుగా పేరుతెచ్చుకున్న రామలింగయ్య నిరుపేదలు, చక్రపాణి, మేనరికం, తోడుదొంగలు, విప్రనారాయణ, పల్లెపడుచు, భాగ్యరేఖ, పెళ్ళినాటి ప్రమాణాలు, మిస్సమ్మ, దొంగరాముడు మొదలైన వందలాది చిత్రాలలో





భారతదేశంలో మొదటిసారి పెట్‌బాటిల్స్‌లో సోడా లభ్యం
నురగల తరగల....
SRICO
పెట్ సోడా
మినరల్ వాటర్‌తో తయార్
HIGHLY CARBONATED
FIRST PET SODA IN INDIA
SRICO
SODA
MINERAL WATER
గాజు బాటిల్స్‌తో ఉండే ఇబ్బందులేమీ లేవు
డిపాజిట్ కట్టనక్కరలేదు.
బాటిల్ తిరిగివ్వపనిలేదు
ఎప్పుడైనా, ఎక్కడికైనా తీసుకెళ్లే సౌలభ్యం
కావలసినంత సోడా వాడుకొనే వీలు.
పైగా ఎంతో డబ్బు ఆదా.
Manufactured and Marketed by
SRICO FOODS & BEVERAGES (Pvt) Ltd.,
'SRICO HOUSE' Yousufguda Main Road, Hyderabad-73
Ph : 3740309, 3745187
SRICO మినరల్ వాటర్ 250 మి.లీ, 600 మి.లీ, 1 లీ., 1.5 లీ., డిస్పెన్సర్స్ మరియు బల్క్

ఆంధ్రరాష్ట్రాభివృద్ధి సారథులందరకు శుభాకాంక్షలు



గౌ॥ శ్రీ నారాచంద్రబాబు నాయుడు గారు
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి



గౌ॥ శ్రీ జి.యం.సి. బాలయోగి గారు
లోక్ సభ స్పీకర్



గౌ॥ డా॥ మెట్ల సత్యనారాయణరావు గారు
రాష్ట్ర సహకార శాఖామాత్యులు



శ్రీ గణపతి నాగసత్యనారాయణరావు గారు
(బాబులు)
వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్, అంబాజీపేట



శ్రీ ఎన్.వి.వి. భాస్కర ప్రసాద్ గారు
(బాచి)
గ్రామ సర్పంచ్, ముక్కామల



శ్రీమతి ఏలేశ్వరపు రాధాకుమారి గారు
ఎం.పి.టి.సి. సభ్యురాలు,
ముక్కామల

ఆంధ్రరాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధిగా తీర్చిదిద్దుతున్న
ముఖ్యమంత్రి గౌ॥ **శ్రీ నారాచంద్రబాబునాయుడు** గారికి
కోనసీమాభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతున్న లోక్‌సభ స్పీకర్ **శ్రీ జి.యం.సి. బాలయోగి** గారికి
మా అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న
రాష్ట్ర సహకార శాఖామంత్రి డా॥ మెట్ల సత్యనారాయణరావు గారికి, రైతాంగ అభివృద్ధికి
నిరంతర సేవలందిస్తున్న అంబాజీపేట మార్కెట్ కమిటీ ఛైర్మన్ **శ్రీ గణపతి
నాగసత్యనారాయణరావు** గారికి, మా ముక్కామల గ్రామాభివృద్ధికి
సారధులైన సర్పంచ్ **శ్రీ ఎన్.వి.వి. భాస్కర ప్రసాద్** గారికి, ఎం.పి.టి.సి. సభ్యురాలు
శ్రీమతి ఏలేశ్వరపు రాధాకుమారి గారికి మా శ్రేయోభిలాషులకు, మిత్రులకు
ఇవియే మా కృతజ్ఞతాభివందనములు.



శ్రీ దంగేటి బాబూరావు



శ్రీ దంగేటి సాయిబాబు

STD : 08856
27474, 27317

శ్రీ దుర్గా వెంకట లక్ష్మీ ట్రాన్స్‌పోర్ట్

ప్రొ॥ దంగేటి బాబూరావు
దంగేటి సాయిబాబు
ముక్కామల-533 241
అంబాజీపేట మండలం, తూ॥ గో॥ జిల్లా.

కొమ్ముల రామచంద్రరావు, ఆంధ్రప్రభ, అంబాజీపేట.

నటించి హాస్యంలో భిన్న రుచుల్ని ప్రదర్శించారు. మొరటు హాస్యానికి, జుగుప్సకు స్వస్తిచెప్పి ఆరోగ్యకరమైన, మృదువైన హాస్యాన్ని అందించి అఖిలాంధ్ర ప్రేక్షకుల మన్ననలందుకున్నారు. ప్రతాభావంతుడైన రామలింగయ్యకు ప్రభుత్వం పద్మశ్రీ అవార్డునిచ్చి గౌరవించింది.

కోడూరు అచ్చయ్య

అచ్చయ్యగారు గుడివాడ తాలూకా ముదినేపల్లిలో జన్మించారు. రైతుబిడ్డ, మంచి స్ఫురద్రూపి, సమర్థుడైన నటుడు. ముదినేపల్లి ఎక్సల్షియర్ నాటక సమాజంలో దర్శకుడుగావుండి ఆశాజ్యోతి, తెలుగుతల్లి లాంటి ఉత్తమ నాటకాలకు దర్శకత్వం వహించారు. అక్కినేని నాగేశ్వరరావును మంచినటుడుగా, పెండ్యాలను మంచి సంగీతదర్శకుడుగా తీర్చిదిద్దారు. తరువాత ప్రజానాట్యమండలి కృష్ణా జిల్లా దళంలో ముందడుగు, మాభూమి, అపనింద నాటకాలకు దర్శకత్వం వహించిన అచ్చయ్యగారు సినిమా రంగంలో ప్రవేశించి పలు పాత్రలు ధరించారు.

టి.ఆర్ జయదేవ్

ఒంగోలుకు చెందిన టి.ఆర్. జయదేవ్ సుప్రసిద్ధ ప్రజానాట్యమండలి గాయకుడు. ప్రజానాట్యమండలి సభలు ఎక్కడ జరిగినా జయదేవ్ తన పాటలతో ప్రజలను ముగ్ధులను చేసేవారు. తరువాత సినిమాలలో ప్రవేశించి ఎన్నో చిత్రాలలో ప్లేబ్యాక్ గాయకుడుగా మంచి పాటలుపాడారు. అనేక రేడియో కార్యక్రమాలలో దూరదర్శన్‌లో లలిత గీతాలనూ, అభ్యుదయ గీతాలను అద్భుతంగా గానం చేసి ఉత్తమ గాయకుడనిపించుకున్నారు.

కోగంటి

అర్జంటు ప్రజానాట్యమండలి కవి అని అందరిచేతా కీర్తింపబడి శ్రీశ్రీ కంటే గొప్పకవి అని ఆరుద్రగారి పొగడ్తలందుకున్న కోగంటి గోపాలకృష్ణయ్య గుడివాడ తాలూకా బొమ్మలూరులో జన్మించారు. కాలేజీలో ఉండగా జాతీయ గీతాలు రాసి అరెస్టు కాబడి తొమ్మిది మాసాల కారాగారవాసం అనుభవించారు.



ప్రజానాట్యమండలి కళారూపాలకు ఆద్యుడు. గేయాలు, నాటికలు, వీధినాటకాలు, కళారూపాలు రాశారు. ప్రజానాట్యమండలి వ్యవస్థాపకుల్లో ఒకరు. ప్రజానాట్యమండలి కళారూపాలన్నిటిలోనూ పాల్గొన్నారు. తిరిగి డిటెన్యూగా రెండు సంవత్సరాలు జైల్లో వున్నారు. విడుదలై అందరితోపాటు సినిమా రంగంలో యల్.వి.ప్రసాద్‌గారి వద్ద సహాయ దర్శకుడుగా పనిచేశారు. అలాగే టి. ప్రకాశరావువద్ద కో-డైరెక్టర్‌గా పనిచేశారు. నిర్మాతగా ఒక చిత్రాన్ని ప్రారంభించి కొంతవరకు తీసిన తరువాత అది ఆగిపోగా విజయవాడ చేరుకున్నారు.




పెరుమాళ్ళు

కృష్ణాజిల్లా ఉంగుటూరులో జన్మించిన పెరుమాళ్ళు ఉత్తర హిందూస్థాన్ వెళ్ళి హిందీ చదువుకుని వచ్చారు. ఆనాటి యువజన, వైజ్ఞానిక ఉద్యమం ద్వారా ప్రజానాట్యమండలిలో చేరి బుర్రకథలలో పాల్గొన్నారు. జిల్లా దళం ప్రముఖ బాధ్యతలు వహించారు. ముందడుగు నాటకంలో స్త్రీ పాత్రను ధరించారు. మా భూమిలో దాదా పాత్రను ధరించారు. ప్రజానాట్యమండలి నిర్బంధాలకు గురికాగా అజ్ఞాతవాసంలోకి వెళ్ళి పట్టుబడి అతి దారుణంగా హింసింపబడి, సినిమారంగంలో ప్రవేశించి తండ్రి పాత్రల్లో, మామపాత్రల్లో రైతు పాత్రలో, సేవకుని పాత్రల్లో అత్యద్భుతంగా నటించి మంచి క్యారెక్టరు నటుడనిపించుకున్నారు.

చదలవాడ కుటుంబరావు

కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా వెల్దిపాడులో జన్మించారు. కొంతకాలం అధ్యాపకుడుగా పనిచేశాడు. 1943లో ఉపాధ్యాయవృత్తికి స్వస్తిచెప్పి ప్రజానాట్యమండలిలో బుర్రకథలో హాస్యపాత్రను



పోషించారు. 'యల్లమంద'గా గొప్ప పేరుతెచ్చుకున్నారు. వివిధ కళారూపాలలో పాల్గొన్నారు. ప్రభుత్వ నిర్బంధం సమయంలో విజయావారి ఆహ్వానంమీద టి. ప్రకాశరావు పిలువగా నటించేందుకు వెళ్లారు. అనేక చిత్రాలలో హాస్యపాత్రలకు పెట్టిందిపేరుగా, తనకంటూ ఒక స్థానాన్ని నిలబెట్టుకున్న ఈ ప్రజానాట్యమండలి హాస్యనటరత్నం 60 చిత్రాల్లో నటించారు.

వల్లం నరసింహారావు

తిరువూరులో జన్మించిన వల్లం నరసింహారావు కమ్మని కంఠంతో శ్రావ్యంగా పాటలు పాడుతూ ప్రజానాట్యమండలి కార్యక్రమాలతో ఉత్తేజితుడై బుర్రకథల్లో పాల్గొని



జిల్లా ప్రజానాట్యమండలి ముందడుగు, మా భూమి నాటకాలలో నాయక పాత్రలు ధరించి అందరిలాగే విజయావారి ఆహ్వానంమీద సినిమా రంగంలో ప్రవేశించారు. సారథి వారి అంతా మనవాళ్ళే చిత్రంలో నాయకపాత్ర ధరించారు. చిత్రాలలో భిన్న విభిన్న పాత్రలు ధరించటమేకాక అనేక డబ్బింగు చిత్రాలలో ప్రముఖపాత్రలకు డబ్బింగు చెప్పారు. దాదాపు నూరు చిత్రాలలో ప్రముఖ పాత్రలు ధరించారు.

ఏపూరు రామకోటి

రామకోటి నాజరు బుర్రకథ దళంలో హాస్యం చెప్పటంలో అందెవేసిన చెయ్యి. చిన్నతనంనుంచీ సంగీతం - నాటకాలు, బుర్రకథలంటేఇష్టం. రాష్ట్ర ప్రజానాట్యమండలిలో చేరి నాటకాలలో కళారూపాలలో పలు పాత్రలుధరించారు. 1952లో రాజారావు పుట్టిల్లుద్వారా సినిమారంగంలో ప్రవేశించి సినిమాలలో నాజరుచెప్పిన బుర్రకథలకు వంతగా పాల్గొన్నారు. నలభై తెలుగు చిత్రాలలో అందరూ మెచ్చదగిన సునిశిత హాస్యాన్ని అందించారు.

రక్తకన్నీరు నాగభూషణం

నెల్లూరు జిల్లాలో జన్మించిన చుండి నాగభూషణం కొంతకాలం రైల్వే ఉద్యోగం చేశారు. అక్కడ అనేక నాటకాల్లో పాత్రలు ధరించారు. ప్రజానాట్యమండలిమీద నిర్బంధాలకాలంలో మద్రాసు చేరుకుని 'ఏది నిజం'

చిత్రంలో కథానాయకుని పాత్ర ధరించారు. రక్తకన్నీరునాటకాన్ని ఆంధ్రదేశమంతటా ప్రదర్శించారు. రక్తకన్నీరు కుష్టురోగి పాత్రలో జీవించి రక్తకన్నీరు నాగభూషణంగా పేరుతెచ్చుకుని ఎన్నోచిత్రాలలో అనేక పాత్రలు ధరించారు. ఒక ప్రక్క నాటకం, మరోప్రక్క సినిమారంగం. సినిమాల్లో కామెడీ విలన్ పాత్రల్లో గణనీయమైన పేరుతెచ్చుకున్నారు. ప్రజానాట్యమండలిని పునర్నిమించిన సమయంలో అధ్యక్షుడుగా కొన్ని సంవత్సరాలు పనిచేశారు.



ప్రత్యగాత్మ

గుడివాడకు చెందిన కొల్లి ప్రత్యగాత్మ కృష్ణాజిల్లా యువజన సంఘంలోనూ, ముఖ్యంగా దివితాలూకా కమ్యూనిస్టుపార్టీ యువజనోద్యమాలలో పనిచేశారు. యువజనోద్యమం ద్వారా ప్రజానాట్యమండలి కార్యక్రమాలకు ఎంతో దోహదంచేశారు. ప్రభుత్వ నిర్బంధాలకు గురియై మద్రాసుకు చేరి జర్నలిస్టుగా కొంతకాలం పనిచేశారు. తరువాత టి.ప్రకాశరావు దర్శకత్వంలో పి. ఏ.పి. వారు నిర్మించిన ప్రముఖ చిత్రాలలో సంభాషణల రచయితగాను, సహాయ దర్శకుడుగాను పనిచేసి తొలిసారిగా భార్యాభర్తలు చిత్రానికి దర్శకత్వం వహించారు. తరువాత అనేక చిత్రాలకు ప్రతిభావంతమైన దర్శకత్వాన్ని అందించారు.

అనిసెట్టి

నరసరావుపేటలో జన్మించిన అనిసెట్టి సుబ్బారావు ఉన్నత విద్యాభ్యాసాన్ని అభ్యసించారు. అభ్యుదయ రచయిత, నవ్యసాహిత్య పరిషత్తులో ఆతరం హేమాహేమీల సరసన పరిషత్తుకోసం పనిచేశారు. ప్రముఖ అభ్యుదయరచయితగా అభ్యుదయ రచయితల సంఘంలో పనిచేశారు. ఎన్నో అభ్యుదయ గేయాలను వ్రాశారు. నాటకాలను, నాటికలను రచించారు. ప్రజానాట్యమండలికి అనుబంధంగా వుండి ఎన్నో గేయాలను - శాంతి మూకాభినయం - డేగా పావురం, రిక్షావాలా మొదలైన ప్రముఖ కళారూపాలకు రచనలందించారు. పోలీసు నిర్బంధాలకు గురిఅయ్యారు. అరెస్టు అయ్యారు. తరువాత సినిమాల్లో చేరి కొన్ని చిత్రాలకు సంభాషణలు వ్రాశారు. పరివర్తన, సంతానం, సంకల్పం మొదలైన చిత్రాలకు రచన చేశారు. ఎన్నో చిత్రాలకు పాటలు వ్రాశారు. ముఖ్యంగా రెండువందల డబ్బింగ్ చిత్రాలకు అత్యద్భుతంగా సంభాషణలు రాశారు.



52

ఆచార్య ఆత్రేయ

తెలుగు నాటకాన్ని మరో మలుపుత్రిప్పి కొత్త వరవళ్ళు దిద్దిన ఆత్రేయ సూళ్ళూరుపేట వద్దనున్న మంగళంపాడులో జన్మించారు. జాతీయ ఉద్యమంలో జైలుకు వెళ్ళారు. నాటకాల్లో పాత్రలు ధరించారు. వెంకటగిరి అమెచ్యూర్సుకు నాటకాలను రచించటమేకాక, ఆ నాటకాల్లో మంచి నటుడుగా పేరుతెచ్చుకున్నారు. పరిషత్తుల్లో ప్రైజులు తెచ్చుకున్నారు. ప్రజానాట్యమండలి రాష్ట్రదళంలో ప్రవేశించి పరివర్తన నాటకం రచించి మద్రాసులో ప్రదర్శించి గొప్ప నాటకరచయితగా నటుడుగా పేరు తెచ్చుకున్నారు. ప్రజానాట్యమండలికి - ప్రగతి - ఎవరు దొంగ - విశ్వశాంతి - ఈనాడు మొదలైన నాటకాలను వ్రాశారు. చలనచిత్రరంగంలో ప్రవేశించి సంభాషణల రచయితగా, ఎన్నో చిత్రాలకు కథలను సంభాషణలను, ప్రజా హృదయాలను హత్తుకునే ఎన్నో అద్భుత గేయాలను రచించి, మనసుకవిగా పేరు తెచ్చుకున్నారు.



పరుచూరి హనుమంతరావు

హనుమంతరావు కృష్ణాజిల్లా చిట్టూర్పులో జన్మించారు. విద్యార్థి ఉద్యమాలలో ప్రజానాట్య మండలిలో పనిచేశారు. బొంబాయి పీపుల్సు థియేటరులో పనిచేశారు. నిర్బంధాలవల్ల సినిమారంగంలో చేరి సారధి ప్రొడక్షన్స్‌లోనూ, సారధి స్టూడియోస్‌లోనూ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేసి హైదరాబాదులో ప్రగతి ప్రింటర్సు స్థాపించి ఇండియాలో ప్రముఖ ప్రింటరుగానేకాక భారత ప్రింటర్సు అసోసియేషన్ ప్రెసిడెంటుగా వున్నారు.

జి. వరలక్ష్మి



1926వ సంవత్సరంలో ఒంగోలులో జన్మించారు. చిన్నతనంనుంచి నటుడైన అన్నద్వారా ప్రభావితురాలైన వరలక్ష్మి విజయవాడ వెళ్ళి తుంగల చలపతిరావు కంపెనీలో పనిచేశారు. రాజమండ్రిలో నాటకాలు ప్రదర్శిస్తూ వుండగా ఈమె నటనను చూచిన ఆర్.యస్.ప్రకాష్ తమ బారిష్టర్ పార్వతీశంలో నటింపచేశారు. తరువాత ప్రహ్లాద, దక్షయజ్ఞం మొదలైన చిత్రాల్లో నటించారు. అనేక తెలుగు, తమిళ, కన్నడ చిత్రాలలో నటించిన జి. వరలక్ష్మి అభ్యుదయ కళాకారిణి. మద్రాసులో ప్రజానాట్యమండలి కళాకారులకు అండగా వుండటమేగాక, వారితోపాటు రెండుసార్లు ఆంధ్రదేశమంతటా నాటకాలలో పాల్గొన్నారు. గొప్పక్యారెక్టర్ నటి జి. వరలక్ష్మి.

తమ్మారెడ్డి కృష్ణమూర్తి



గుడివాడ వాస్తవ్యుడైన తమ్మారెడ్డి యువజనోద్యమంలో, వైజ్ఞానిక ఉద్యమంలో ప్రజానాట్యమండలిలో పనిచేశారు. కమ్యూనిస్టు నాయకులెక్కడ ఉన్నారో చెప్పమని పోలీసులు హింసించారు. రాష్ట్రంనుంచి ప్రభుత్వం బహిష్కరించింది. చావు బ్రతుకులమధ్య మద్రాసుచేరిన తమ్మారెడ్డి తోటి ప్రజానాట్యమండలి కళాకారులకు అండగావుంటూ పల్లెటూరు చిత్రానికి ప్రొడక్షన్ మేనేజర్‌గా పనిచేసి తరువాత సారధి సంస్థలో చేరి ఆనాడు సారధి పిక్చర్సు నిర్మించిన అన్ని చిత్రాలకు ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్‌గా వుండి, ఆ తరువాత నిర్మాతగా రవీంద్ర ఆర్ట్సును స్థాపించి తొలిగా లక్షాధికారి - బంగారుగాజులు - జమిందారు - - ధర్మదాత మొదలైన చిత్రాలను నిర్మించి గొప్ప నిర్మాతగా పేరుతెచ్చుకున్నారు. నాటినుంచి నేటి వరకూ ప్రజానాట్యమండలికి వెన్నుదన్నుగా వున్నారు.

వెంపటి రాధాకృష్ణ

వెంపటి కృష్ణాజిల్లా కనకవల్లిలో జన్మించారు. ఆవేశపరుడు, స్వాతంత్ర్యపిపాసి. స్వాతంత్రోద్యమంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించాడు. కమ్యూనిస్టు పార్టీ ఆశయాలతో ప్రభావితులై ప్రజానాట్యమండలిలో చేరారు. జానపద కళారూపాలలో పాల్గొన్నారు. చారిత్రాత్మకమైన వీర తెలంగాణా పోరాటగాధ 'మా భూమి' నాటకంలో అమీన్ పాత్ర ధరించారు నిజాం నిరంకుశ పాలనలోని అమాయక ప్రజలమీద అమీనుచేసే పైశాచికకృత్యాలకు ప్రేక్షకులు ఉద్రేకపడేవారు. వెంపటి ఆ పాత్రలో జీవించారు. రాష్ట్రదళం ప్రదర్శించిన కళారూపాలన్నిటిలో నటించారు. పోలీసు చిత్రహింసలకు గురిఅయ్యారు. ఆయన నాటకాల నూతన ప్రయోగాలకోసం స్వంతఖర్చుతో విదేశాలనుంచి సాంకేతిక పరికరాలనూ, గ్రంధాలనూ, షో కేసింగ్ లైట్లనూ తెప్పించారు. ఎప్పుడూ ఏదో చేయాలని తహతహలాడేవారు. అందరితోపాటుచలనచిత్రరంగంలో ప్రవేశించి డబ్బింగ్ చెప్పడంలో ఆద్యులై నూటయాభై చిత్రాలకు డబ్బింగు చెప్పటమేకాక డబ్బింగ్ ఆర్టిస్టుల బాగోగులకోసం ఒక యూనియన్ ఉండాలని చాటిన కళాకారుడు. ■

'ప్లే బ్యాక్ కాదయ్యా కట్టు కట్టే'

(పి. పుల్లయ్య 1981లో ఇచ్చిన ఇంటర్వ్యూ నుంచి....)



అప్పుడంతా వీక్షణమే. చూసి నేర్చుకొనడమే. అందుకే నేను కొల్హాపూర్ పోయినాను. నా మొదటి పిక్చర్ హరిశ్చంద్ర, తర్వాత సారంగధర, ఆ తర్వాత ధర్మపత్ని. ఆ పిక్చర్‌లేవీ లేవు ఇపుడు. ఎందుకంటే బొంబాయిలో నెగిటివ్‌లు దగ్ధమయిపోయినాయి. లేబరేటరీలో ఫయిర్ ఏక్సిడెంట్‌లో అన్నీ పోయినాయి. నా మటుకు నేను 49 చిత్రాలనుకుంటాను తీసానని నమ్మకం. అందులో 13 అరవ పిక్చర్లు. రెండు కన్నడ పిక్చర్లు. ఎన్ని సినిమాలు తీసినా చెప్పబోయేది ఏమిటంటే ఆనాడు సినిమాలు తీయడానికి ఈనాడు సినిమాలు తీయడానికి పోలిక లేదు. సారంగధర తీసేటి రోజుల్లో ఇంగ్లండ్ పోయి ప్లేబ్యాక్ సిస్టం పట్టుకొచ్చారు. మొట్టమొదట నాకు తెలిసినంతవరకు రాజాచంద్రశేఖర్ ఒక అరవ పిక్చర్ తీసాడు. ఆ కథ మనకు కూడా తెలుసు. అది సాయిబుల కథ. ఆ కథలో ఫస్టు ప్లేబ్యాక్ ప్రవేశపెట్టారు. నేనపుడు సారంగధర తీస్తున్నాను అక్కడ. 1936లో అనుకుంటాను. సారంగధరలో ఎందుకు ప్రవేశపెట్టలేదని అడగండి. దానికి డబ్బు ఇవ్వాలి. సారంగధర కేపిటలే యాభైవేలు. అరవై రెండు వేల రూపాయలయింది మొత్తం ఖర్చు. ప్లే బ్యాకు తెచ్చుకోవాలంటే దీనికి అయిదారువేలు ఇవ్వాలి స్పెషల్‌గా. కానీ నేను మాత్రం సారంగధర తీసినపుడు ప్లేబాక్ షాట్లు లాగనే తీసాను. కొంతమంది అడిగారు కూడాను. ఇది ప్లేబ్యాక్ సిస్టమా అని. 'కాదయ్యా కట్టు కట్టే' అని చెప్పాను. ■

టి.వి. రాజు సంగీత మహాత్మ్యం



బి.ఏ. సుబ్బారావు తీసిన 'పల్లెటూరి పిల్ల' చిత్రానికి సంగీత శాఖలో పి. ఆదినారాయణరావు వద్ద సహాయ దర్శకునిగా పనిచేసిన టి.వి.రాజు (తోటకూర వెంకటరాజు) సరదాగా అదే చిత్రంలో తాపీ చాణక్యతోపాటు గూఢచారిగా ఓ వేషం కూడా వేశారు.

తరవాత బి.ఏ., సుబ్బారావుగారు తీసిన "టింగు-రంగా" చిత్రం ద్వారా తొలిసారిగా సంగీత దర్శకునిగా పరిచయమయ్యారు. ఆ చిత్రం అంత ప్రోత్సాహకరంగా లేకపోయినా అతని సత్తా గ్రహించిన నందమూరి సోదరులు వారి యన్.ఏ.టి. పతాకంపై నిర్మించిన "తోడు దొంగలు" చిత్రానికి సంగీత దర్శకునిగా నియమించారు. ఆ వెంటనే వచ్చిన "జయ సింహ" చిత్రంలో ఆయన సమకూర్చిన పాటలన్నీ సూపర్‌హిట్ అయ్యాయి. అందులోని "ఈనాటి ఈ హాయి కలకాదోయి నిజమోయి" అన్న పాటకు దాదాపు 18 వరసలు చేశారు రాజు. అప్పుడు అయన వద్ద సహాయకునిగా పనిచేశారు సత్యం. ఎన్.ఎ.టి.వారి "పాండురంగ మహాత్మ్యం" సంగీత దర్శకునిగా టి.వి.రాజు బహుముఖ ప్రజ్ఞను చాటిచెప్పింది. "నీవని నేనని తలచితిరా" అన్న యుగళగీతంలో తేనెలు చిందితే నాగయ్యగారి గాత్రంతో ప్రాణం పోసుకున్న 'జయజయ గోకుల బాల మురళీ గానలోలా గోపాలా' అన్న పాటకు కట్టిన బాణీ ఎంత కమనీయంగా ఉందో అంతకు మించిన భక్తిభావం తొణికిసలాడింది "హే కృష్ణా ముకుందా మురారి" అన్న గీతంలో. "అమ్మా అని పిలిచినా ఆలకించవేమమ్మా" పాట ఆర్ద్రతతో గుండె తలుపుల్ని తట్టింది.

ఆ తరువాత యన్.ఏ.టి.వారి "శ్రీ కృష్ణ పాండవీయం, ఉమ్మడి కుటుంబం, తల్లా పెళ్లామా" చిత్రాలకు సంగీతం సమకూర్చారు.

టి.వి.రాజు పేరు చెప్పగానే పదిమందికీ గుర్తుకు వచ్చే చిత్రాలలో డి.వి.యస్.రాజుగారు నిర్మించిన "మంగమ్మ శపథం, పిడుగురాముడు, గండికోట రహస్యం" ఉంటాయి. ఈ చిత్రాలకు ఆయన చేసిన వరసలు అన్నీ జానపద శైలిలో రూపొంది ప్రజల నోళ్లల్లో ప్రతిధ్వనించాయి.

షమ్మీ కపూర్ హీరోగా నటించిన హిందీ చిత్రం 'చైనా టౌన్'ను ఎ.పుండరీకాంక్షయ్య తెలుగులో 'భలేతమ్ముడు' పేరుతో నిర్మించినపుడు మహమ్మద్ రఫీ చేత తెలుగుపాటలు పాడించారు. టి.వి. రాజు (ఎంతవారుగానీ; నేడే ఈనాడే, ముద్దుల తలపులు మొదలాయె) దాదాపు 40 సినిమాలకు సంగీతం అందించిన టి.వి. రాజు కుమారుడు రాజ్ కూడా సంగీత దర్శకుడయ్యాడు (రాజ్-కోటిలలో ఒకరు).

-ఎస్.వి.ఆర్.

సిరిసిరి దేవి



తెలుగులో 'గ్లామర్', 'అందం' అనే పదాలు ముందుగా వినిపించింది కాంచనమాలతోనే అంటారు. అయితే ఆ స్థాయి గ్లామర్, అందం ప్లస్ టాలెంట్‌కు ప్రతీకగా శ్రీదేవి నిలిచింది. శ్రీదేవి ఆ స్థాయికి ఎదగడానికి- బాలనటిగా సినీ జీవితం ప్రారంభించిన రోజుల నుండి-ఆమెకృషి ఎంతో వుంది. ఇండియాలోనే నెంబర్‌వన్ కథానాయికగా ఆమె ప్రశంసలు పొందడం విశేషం. బాలనటిగా వచ్చి నెంబర్ వన్ స్థానం పొందిన తొలి కథానాయిక శ్రీదేవే అని చెప్పొచ్చు. నటిగా ఎదగాలనే ఆశించాను తప్ప నెంబర్‌వన్ కావాలని కలలు కనలేదని అంటుంది శ్రీదేవి. కలలు కనకపోయినా కుర్రకారుకి మాత్రం కలల రాణిగానే ఆమె మిగిలిపోయింది. మన తెలుగు చలన చిత్ర రంగంలో దిగ్గజాలుగా చెప్పబడే ఎన్టీఆర్, ఎఎన్నార్, కృష్ణ, శోభన్‌బాబు, కృష్ణంరాజులాంటి హీరోలకి (బాలనటిగా) కూతురుగాను, మనుమరాలిగాను శ్రీదేవి నటించి కథానాయికగా అదే హీరోల సరసన నటించడం సంచలన విషయంగా చెప్పుకోవచ్చు. అయితే అదే హీరోల కొడుకుల సరసన కూడా కథానాయికగా నటించడం మరో విశేషం. శ్రీదేవి ఐదు భాషలలో అగ్రనటిగా వెలుగొందితే తెలుగులో మాత్రం ఆమెని గ్లామర్ నటిగానే గుర్తించడం ఆమె అదృష్టం, దురదృష్టం కూడా. తెలుగులో శ్రీదేవి తొలి రోజులలో కథానాయికగా నటించిన 'అనురాగాలు' చిత్రంలో గుడ్డిపిల్ల పాత్ర వేసింది. దాసరి 'బంగారక్క' చిత్రంలోని శ్రీదేవి నటన చూసి ఎంతో భవిష్యత్ వున్న నటిగా ప్రశంసించారు. ఆ తరువాత ఆ స్థాయి పాత్రలు ఆమెకు రాలేదు. ఈలోపు తమిళంలో 'పదనారు వయదునిలే' చిత్రం ఆమెకో ఉన్నత స్థానాన్ని ఇచ్చింది. ఆ చిత్రం తెలుగులోకి 'పదహారేళ్ళ వయసు' పేరుతో విడుదల కావడంతో శ్రీదేవి ఒక్కసారిగా పైకి దూసుకుపోయింది. ఆ తరువాత ఎన్టీఆర్ సరసన 'వేటగాడు' చిత్రంలో నటించడంతో తెలుగు సినిమా బాక్సాఫీసు హీరోయిన్‌గా శ్రీదేవి పేరు మారు మ్రోగిపోయింది. 'పదహారేళ్ళవయసు' హిందీ వెర్షన్ ఫ్లాప్‌తో శ్రీదేవి నార్త్ నుండి వెనుదిరిగినా 'హిమ్మత్‌వాలా'తో హిందీలో దశతిరిగింది. అక్కడ అగ్ర హీరోయిన్స్‌గా వెలుగుతున్న తారలకు దడ పుట్టించి 'నెంబర్‌వన్' స్థానంలో కూర్చుంది. 'కార్తీకదీపం', 'పదహారేళ్ళ వయసు', 'అనురాగదేవత', 'ఇల్లాలు', వంటి పలు చిత్రాలు శ్రీదేవిలోని నటనకు అద్దం పడితే. 'వసంతకోకిల' చిత్రంలో నటన మాత్రం శ్రీదేవి విశ్వరూపాన్ని చూపుతుంది. రాను రాను గ్లామర్ పాత్రలకే శ్రీదేవి పరిమితమై పోయింది. వయసుతోబాటు నటిగా ఉన్నత శిఖరాలు ఎక్కిన శ్రీదేవిలో పసితనం ఇంకా వాచకంలో వినిపిస్తూనే వుంటుంది. బోనీకపూర్‌ను పెళ్ళాడి ఆ తరువాత ఓ పాపకు తల్లి కూడా అయిన శ్రీదేవి తాను నటనకు గుడ్‌బై చెప్పలేదనే అంటుంది.. ■

తనదైన 'బాణీ' శ్రీ

చక్కటి వాచకం, అభినయాల మేళవింపు వాణిశ్రీ. జూనియర్ ఆర్టిస్టుగా హాస్య నటుల సరసన నటిస్తూ అగ్ర హీరోల సరసన నటించే హీరోయిన్‌గా ఎదిగింది. ఎన్టీఆర్ నిర్మించి నటించిన 'ఉమ్మడి కుటుంబం' చిత్రంలో యముడుగా ఎన్టీఆర్ నటిస్తే, సావిత్రిగా వాణిశ్రీ ఒక స్టేజి నాటకంలో కనిపించి హాస్యం పండించింది. అదే వాణిశ్రీ సావిత్రిగా, అదే ఎన్టీఆర్ యముడుగా 'సతీ సావిత్రి' చిత్రం రావడం విశేషం. అదే ఎన్టీఆర్ సరసన అనేక చిత్రాలలో కథానాయకిగా నటించి మెప్పించింది. అలాగే అక్కినేని వాణిశ్రీ జంట ఎంతో పాపులర్ అయింది. గ్లామర్ పాత్రలలో కూడా వాణిశ్రీ తనదైన కొత్త బాణీని తెచ్చారు. వాణిశ్రీ 'గోరంత దీపం'లో మేకప్ లేకుండా నటించారు. అలాగే 'ఇద్దరమ్మాయిలు' 'ఇల్లు-ఇల్లాలు', 'గంగ-మంగ' చిత్రాలలో ద్విపాత్రాభినయం చేసింది. తెలుగు నవలలు పాపులారిటీ పొందుతూ సినిమాలుగా వస్తున్న తరుణంలో అనేక నవలా చిత్రాలలో కథ నాయకిగా వాణిశ్రీ నటించింది. అలాగే 'కృష్ణవేణి', 'అభిమానవతి' వంటి చిత్రాలు ఆమెకు పేరు తెచ్చాయి. వాణిశ్రీ పెళ్ళి చేసుకుని జీవితంలో స్థిరపడి సినిమారంగానికి 'గుడ్‌బై' చెప్పేసినా మరి కొంత కాలానికి ఆమె తన వయసుకి తగిన పాత్రలతో మళ్ళీ తెరమీదకు వచ్చింది. 'అత్తకు యముడు- అమ్మాయికి మొగుడు' చిత్రంలో అత్తగా వైవిధ్యాన్ని చూపిన వాణిశ్రీ తెలుగు తెరపై అత్త పాత్రలకు కొత్త వరవడి చూపారు. ఆ తరువాత ఆమె చాలా అత్త పాత్రలు వేసారు. వాటిలో 'అల్లరి అల్లుడు' మినహా వాణిశ్రీకి ఏదీ పెద్దగా పేరు తీసుకు రాలేదు. ■




BEDSY

80-D

ANTI-STRESS MATTRESS

మాత్రమే కావాలని అడగండి



80-డెన్సిటితో ఇండియాలో ఒక్క బెడ్సి యాంటి-స్ట్రెస్ పరుపులు మాత్రమే రాత్రంతా సుఖ నిద్ర కలుగచేస్తూ సుఖాన్నిస్తూ దీర్ఘ-కాలం మన్నేలా తీర్చబడ్డాయి. పరుపులో 80-డి అంటే ఏమిటి? 80-డి అంటే 80-డెన్సిటి (సాంద్రత) అన్నమాట. పరుపు శరీరానికి సరియైన ఆధారాన్ని కల్పించాలంటే అందులో సరియైన సాంద్రత (నార-రబ్బరుల మిశ్రమ నిష్పత్తి) అవసరమని పరిశోధనల్లో తేలింది. బెడ్సి 80-డి యాంటి-స్ట్రెస్ పరుపులు ఈ అవసరాన్ని పూరిస్తున్నాయి. ఇవి మీకు ఉత్తమ ఆధారాన్ని కలుగచేసి, దీర్ఘ కాలం మన్నిక కలిగి మెత్తబడి క్రుంగిపోకుండ మీవెన్నుకు సరియైన ఆధారాన్ని కల్పిస్తాయి.

ఇండియాలో బెడ్సి యాంటి-స్ట్రెస్ పరుపులు మాత్రమే ఈ 80-డి లాభాలను తన సంపూర్ణ శ్రేణి పరుపుల్లో అందిస్తున్నవి. ఫ్లెక్సింగ్ మెషీన్‌పై జరిపిన ఫ్లెక్స్ టెస్టుల్లో అనుమతింపబడిన స్టాండర్డుల మేరకు ఇవి 2.5 లక్షల సార్లు ఒత్తిడి పడ్డా తమ యథా స్థానానికి తిరిగి రాగలవని నిరూపించబడింది. పరుపు పటుత్వంగా ఉండాలంటే అందులో 80-డెన్సిటి గట్టిదనం అవసరం అని నిర్దేశించే BIS ప్రామాణికతకు ఇది దీటుగా ఉన్నది.

బెడ్సి యాంటి-స్ట్రెస్ పరుపులు మాత్రమే ఎందుకు? 80-డి అనుకూల లాభాలే కాక ఒక్క బెడ్సి యాంటి-స్ట్రెస్ పరుపులు మాత్రమే ఉన్నత-నాణ్యత గల, తీర్చబడ్డ, పొడపైన కొబ్బరి నారతో తయారుచేయబడ్డాయి. మూడు సార్లు అతికించిన రబ్బరు ఉత్తమ సౌఖ్యాన్ని కల్పించి ఇవి ఎక్కువ కాలం మన్నేలా చేస్తుంది. పైపెర ఎక్కువ సాంద్రత గల ఫోమ్‌తో బెడ్సి యాంటి-స్ట్రెస్ పరుపులు విస్తృత శ్రేణిలో లభిస్తున్నాయి.

కాబట్టి హాయిగా సుఖాన్నిచ్చే పరుపులు కావాలనుకుంటే బెడ్సి 80-డి యాంటి-స్ట్రెస్ పరుపులు మాత్రమే కావాలని అడగండి. ఎందుకంటే బెడ్సి రాత్రంతా సుఖ నిద్రను కలుగజేసి శారీరిక శ్రమ మరియు అలసట నుండి ఉపశమనాన్ని కలుగజేస్తుంది.

THE ANTI-STRESS MATTRESS

Bedsy

• MATTRESSES • PILLOWS • CUSHIONS •

SHAKTI COMFORTS PVT. LTD. Regional Office: 2nd Floor, Panchavathi Mall Complex, Himayat Nagar Main Road, Narayanaguda, Hyderabad 500 029. Tel: 3226118. **VIJAYAWADA:** ✆ 436107 **VISHAKAPATNAM:** ✆ 547983 **TIRUPATHI:** ✆ 25040

everest/Blr/SCPL/99/013

గాత్రదాన కర్ణులూ పుట్టారు



- పి.జె. శర్మ

తెలుగు డబ్బింగ్ ఆర్టిస్టుగా నేను చాలామంది రచయితలతో పనిచేశాను. ఆరుద్రకి అసిస్టెంటుగా వున్నాను. ఆ అనుభవంతో యీ సందర్భంగా తెలుగు డబ్బింగ్ సినిమా వెలుగునీడలు గురించి క్లుప్తంగా మీ ముందుంచుతున్నాను.

చలనచిత్ర చరిత్ర చిత్రమైంది. చిత్ర విచిత్రాలు చాలా జరిగాయి. వాటిలో మూకీ టాకీ కావడమొకటి. మూకీల్లో శరీరసౌష్టవం వున్నవాళ్లు తారలయ్యారు. వారిలో చాలామంది గాత్రపుష్టిలేక టాకీ తారాపథంలోకి రాలేకపోయారు. వచ్చినా నిలవలేకపోయారు.

అనువాదం కత్తిమీద సాము. సాహిత్యంతో సన్నిహిత సంబంధం వున్నవారికే అదెంత కష్ట సాధ్యమో తెలుస్తుంది. సినిమా అనువాదం కత్తిమీద కలిసికట్టుగా చేసే సాము. సినిమా సాంకేతిక విషయాలలోనూ సాహిత్యంలోనూ సమాన పరిచయం వున్నవారికే యిదెంత కష్టసాధ్యమో తెలుస్తుంది. తెలుగు సాహిత్యం లోతుల్ని సినిమా సాంకేతిక విషయాల్ని తరిచి చూసిన రచయితలతో తెలుగు డబ్బింగ్ సినిమా పరిశ్రమ ఆరంభమై కొనసాగుతోంది. అలాగే గాత్రధారణచేసేవారుకూడా అటు నాటకరంగంలోనూ యిటు సినిమా రంగంలోనూ అపారానుభవం వున్నవారితో ఆరంభమై కొనసాగుతోంది.

భావవ్యక్తీకరణ సాధనాల్లో భాష ప్రధానమైంది. ఏ భాషకైనా దానిదైన రంగూ రుచీ వాసనా వుంటాయి. ప్రత్యేకతతో కూడిన ప్రవాహలక్షణం వుంటుంది. ఒక భాషకీ మరోభాషకీ విలక్షణమైన గతి భేదమూ వుంటుంది. ఇలాంటి ప్రత్యేకతలు ఆ భాషా సాహిత్యాలతో పరిచయం వున్నవారికే తెలుస్తాయి. తొలి మలి దశల్లోని రచయితలందరూ వినూత్న ప్రయోగాలెన్నోచేసి డబ్బింగ్ ప్రక్రియా వికాసానికి దోహదం చేశారు.

హిందీ పౌరాణిక చిత్రాన్ని "గాంధారి గర్వభంగం" పేరుతో తెలుగులోకి డబ్బింగు చేశారు. అందులో అర్జునుడు శరాలతో కట్టిన నిచ్చెన మీంచి భీముడు స్వర్గానికి వెడతాడు. దానికి రచయితైన శ్రీశ్రీ ఆ దృశ్యానికి నేపథ్యంగావున్న గీతాన్ని యథాతథంగా అనువదించలేదు. స్వతంత్రంగా మనిషి సాధించిన ప్రగతి ధ్వనించేలా మనిషిని కీర్తిస్తూ గీతాన్ని రచించాడు.

"మానవుడిల మహానుభావుడూ చూడగా
మానవుడే తలచినచో గిరుల నెగరవేయడా
మానవుడే తలచినచో నదుల గతులు
మార్చడా" అని సాగే ఆ పాట ఆరోజుల్లో అందర్నీ ఆకట్టుకుంది.

ఆరుద్రకూడా యిలాగే హిందీ తమిళ కన్నడ మళయాళ చిత్రాల్ని స్వతంత్ర దృశ్యకావ్యాల్లా భాషాంతరీకరించాడు. ఆరుద్ర పాటల్లో లాగే మాటల్లోనూ తెలుగునుడికారాలు చాలా సహజంగా వుంటాయి. కనక ప్రత్యేకంగా వుదాహరణని చూపించక్కర్లేదు. కావాలంటే "మురిపించే మువ్వలు"లో ఎస్. జానకి పాడి ఆంధ్రదేశాన్ని వుర్రూతలూగించిన "నీలీల పాడెద దేవా" పాటని గుర్తుచేస్తే సరిపోతుంది.

రాజ్‌కపూర్ ఆర్.కె. ఫిల్ము "ఆహ్" ని తెలుగులో "ప్రేమలేఖలు"గా తీశారు. ఆ సినిమాకి రచయితైన ఆరుద్రే హిందీ నటీనటులికి తెలుగు వారితో గాత్రధారణ చేయించారు. ఆ సినిమా మాటల్లోనూ పాటల్లోనూ తెలుగు పలుకుబడులు కోకొల్లలు.

ఎల్.వి. ప్రసాద్ దర్శకత్వంలో "మనోహర" సినిమాని తమిళ తెలుగు భాషల్లో ఒకేసారి తీశారు. తెలుగులో శివాజీ గణేశన్‌కి జగ్గయ్యగారు గాత్రధారణ చేశారు. రచయితలు బలిజేపల్లి, ఆత్రేయ, పినిశెట్టి. మాటల రచన సమాసాలతో ప్రవాహ సదృశంగా సాగింది. వాటిని మంద్రగంభీరస్వరంతో జగ్గయ్యగారు జలపాతవేగాన్ని స్ఫురింపజేస్తూ చెప్పారు. అదేస్థాయిలో మిగిలిన పాత్రధారులూ చెప్పారు. సంభాషణల్ని రచించడంలోనూ చెప్పడంలోనూ రసోద్దీపితంగా నిలిచిందా చిత్రం. సంగీతాన్ని పదేపదే వినాలని ఆ సినిమాని అనేకసార్లు చూసినవారున్నారు. జగ్గయ్యగారి సంభాషణలు గ్రామఫోను రికార్డుగా వచ్చి పాటల్లా అమ్ముడవడం అందరికీ తెలిసిన విషయం.

ఈనాడు "ట్రాక్ ఛేంజ్" అంటున్న ప్రక్రియకు యీ రెండూ తెలుగులో తొలి ప్రయోగాలనుకోవచ్చును. ఇలాంటి ప్రయోగాలతో తెలుగు డబ్బింగ్ సినిమా తొలిమలిదశల్లో బాగా వికసించింది. ప్రత్యేకమైన పరిశ్రమగా ప్రేక్షకుల్ని వుర్రూతలూగిస్తూ యీనాటికీ కొనసాగుతోంది. పరిశ్రమగా దాని వికాసాన్ని తెలుసుకునేందుకు ఒక్క వుదాహరణచాలు. ముందు డబ్బింగ్ సినిమాలు చేసి తరువాత "స్ట్రైట్" నిర్మాతలుగా ఎదిగినవారే డబ్బింగు సినిమాల పోటీని తట్టుకోలేక డబ్బింగ్ పరిశ్రమనే లేకుండా చెయ్యాలని శతవిధాల ప్రయత్నించారు. కాని వారీనాటికీ సఫలం కాలేదు.

సినిమాగాని డబ్బింగ్ సినిమాగాని కేవలం మిషన్స్‌తో చేసే పనికాదు. మిషన్స్ వెనకున్న మానవ మేధస్సులు చేయాల్సినపని. పరిశ్రమలోని పని పరిస్థితులు మంచైనా చెడ్డైనా వాటిమీద పడతాయి. ఒకవిధంగా ఆ మానవ మేధస్సుల వికాస పతనాలే సినిమాల్లో డబ్బింగు సినిమాల్లో ప్రతిబింబిస్తాయి.

డబ్బింగ్ ఆరంభమయ్యేనాటికే సినిమా కళకాదు వ్యాపారం అన్న వైఖరికి పరిశ్రమలో

విత్తనాలు పడ్డాయి. ఆ దశాంతానికే వృత్తిపోటీ వ్యాపార వైరం పెరిగిపోయాయి. పరిశ్రమ వైఖరిలోనే వస్తున్న అసంగతమైన యీ మార్పు పరిస్థితుల్ని తారుమారుచేసింది.

రచయితలికీ గాత్రధారులికీ మధ్య వైరం పెరిగిపోయింది. చాలామంది రచయితలు యీ విభేదాలను మిత్రస్థాయిలో వుంచుకోగలిగారు. హిరణ్యాక్షుడు భూమిని చాపగా చుట్టి చంకనపెట్టుకున్నట్టు డబ్బింగ్ పరిశ్రమనే గుప్పెట్లో పెట్టుకోవాలనుకున్న కొందరు మాత్రం మేలిముసుగుల్లో వైరాల్ని పెంచుతూ వచ్చారు.

రచయితలకి పోటీగా గాత్రధారులు రచయితల్ని తయారుచేశారు. గాత్రధారులికి పోటీగా రచయితలు గాత్రధారుల్ని తయారుచేశారు. ఈ పోటీలో వారూ వీరూ "కండక్టర్స్"గా కూడా పనిచేస్తూ వచ్చారు. అలా అలా అనారోగ్యకరమైన పోటీ వాతావరణం పెరిగిపోతూ వచ్చింది. అంతర్గతంగా వైరాలూ పెరుగుతూ వచ్చాయి. ఈ పోటీ వైరం నిర్మాతకి "సేఫ్"గా కనిపించినా యీ పని తప్ప మరే జీవనాధారం లేనివారి బతుకుల్ని బాగా దెబ్బతీస్తూ వచ్చింది.

మలిదశకే - అరవైల్లో - యీ వ్యాపార వైరాలు వృత్తిపోటీలు బాగా పెరిగిపోయాయి. కండక్టర్స్ యీ దశలో కాంట్రాక్టర్స్ కూడా అయ్యారు. తెలుగునాటక రంగాన్ని "కరి మింగిన వెలగపండు"గా చేసే కాంట్రాక్ట్ విధానమే చాపకింద నీరులా సినిమా పరిశ్రమలోకి అందులో భాగమైన డబ్బింగ్ పరిశ్రమలోకి వచ్చేసింది.

మరోమాటలో మిషన్స్ వెనక పనిచేసే మేధస్సుల్ని మిషన్స్‌ని చేసే పరిస్థితులది పై చెయ్యి అయింది. బతుకు భయం పరిస్థితులకు బానిసలైన రచయితల్ని గాత్రధారుల్ని సాంకేతిక నిపుణుల్ని మరల్లో మరల్ని చేసింది.

ఈ దుస్థితి ఒక్క డబ్బింగు క్రాఫ్టకే రాలేదు. సినిమా పరిశ్రమలోని అన్ని క్రాఫ్ట్లోనూ వుంది. దక్షిణ భారతావనికే పరిమితం కాలేదు. ఈస్టువెస్టు సౌత్ ఫెడరేషన్స్ డెబ్బయి మూడులో కాన్ఫెడరేషన్‌గా కలిశాయి. వెలుగులు వెనక్కి వెళ్లి నీడలు గాఢంగా కమ్ముకున్నట్టున్న డబ్బింగ్ క్రాఫ్టలోని ఆర్టిస్టులు "సినీ ఆర్టిస్టు యూనియన్లో భాగమయి "యూనియన్" యేర్పాటు చేసుకున్నారు.

డబ్బింగే జీవనాధారమైనవారికి కాస్త వూపిరి తిరిగింది. అంటే యూనియన్ కండక్టర్ల కాంట్రాక్టర్ల ఆటని పూర్తిగా కట్టించలేదుగాని కొంతవరకూ పరిస్థితిని అదుపుచేయ గల్గింది. ఒక్కమాటలో ఆరంభదశలో ఆరోగ్యకర వాతావరణానికి అతి సహజంగా దోహదం చేసిన అంశాల్నే యూనియన్ డిమాండ్స్‌రూపంలో ముందుకు తెచ్చింది.

సినిమా పరిశ్రమల్ని రాష్ట్రాల రాజధానులికి మార్చాలనే వూహలికి విత్తనాలు అరవై ద్వితీయార్థంలోనే పడ్డాయి. అటుమీదట రెండు దశాబ్దాలపాటు 'అమృత మథనం' జరిగి జరిగి అది ఆచరణాత్మకంగా ఎనభయ్యో దశాంతానికి సఫలమైంది. ఈ భగీరథ ప్రయత్నం పూర్తిగా జరిగేవరకూ డబ్బింగ్ పరిశ్రమ మద్రాసులోనే వుంది.

ఎనభయ్యో దశాబ్దంలో చాలా పరిణామాలు జరిగాయి. పాత రచయితలు కొందరు కీర్తిశేషులైతే మరికొందరు మారిన పరిస్థితులకు యిమడలేక యీపనే మానుకున్నారు. పాత తరాల రచయితల గాత్రధారుల స్థానాల్ని పూరిస్తూ కొత్త తరాల రచయితలూ గాత్రధారులూ వచ్చారు. రచనా గాత్రధారణల్లో నైపుణ్యాన్ని సాధించి పేరు ప్రఖ్యాతుల్ని ఆర్జించుకున్నారు. ఫెడరేషన్‌లో భాగంగా వున్న పాత యూనియన్ 'డిజాల్వ్' అయిపోయింది. కొత్త యూనియన్ తమిళ సోదరుల చొరవతో మళ్ళీ అదేవిధంగా యేర్పడింది. తెలుగుసినిమా డబ్బింగు పరిశ్రమ తన వెలుగునీడల సమ్మేళనంతో ఆటుపోటుల్ని తట్టుకుంటూ అడుగేస్తోంది.

తొంభైల్లో "ట్రాక్ ఛేంజ్"లు హైదరాబాదుకి వెళ్లిపోయాయి. అదే జీవనాధారం అనుకున్నవాళ్ళు హైదరాబాదుకి వెళ్లిపోయారు. డబ్బింగులే ఆధారమనుకున్నవారు వుండిపోయారు.

టి.వి. ప్రయివేటు ఛానల్స్ పెరిగి వాటి "ట్రాక్ ఛేంజ్"లు చన్నీళ్లకి వేణ్ణీళ్లయ్యాయి. కాని మరోవైపు స్ట్రైట్ సినిమాల నిర్మాణమే మూడు వంతుల్లో ఒకవంతుకు పడిపోయింది. ఫలితంగా తెలుగు డబ్బింగ్ సినిమా పరిశ్రమే నీళ్ళెండిపోతున్న చెరువైంది.

తొంభయ్యో దశాంతానికి డబ్బింగ్ సినిమా అంటే కేవలం భాషాంతరీకరణం చేస్తున్నదే కాదు. స్ట్రైట్ సినిమా "ట్రాక్ ఛేంజ్"లు, టి.వి. "ట్రాక్ ఛేంజ్"లు కూడా డబ్బింగులో భాగమైపోయాయి. అయితే రక్తబలం తగ్గాక రోగం బైటపడినట్టుగా వూపు వెనక ముఖంపట్టిన యీ దశలో నిరంకుశంగా రాజ్యం చేస్తున్న "డిక్టేటింగ్" స్కూలు స్పష్టంగా బైటపడి కనిపిస్తుంది.

రచయితలకీ గాత్రధారులకీ మధ్య అని వార్యంగా వున్న వైరం పెరిగిపోతోంది. చాలామంది రచయితలు యీ వైరాన్ని మిత్రస్థాయిలో వుంచుకోగలిగారు. హిరణ్యాక్షుడు భూమిని చాపగా చుట్టి చంకనపెట్టుకున్నట్టు డబ్బింగ్ పరిశ్రమనే గుప్పెట్లో పెట్టుకోవాలనుకున్న కొందరు మాత్రం మేలిముసుగుల్లో వైరాల్ని పెంచుతూ వచ్చారు.

ప్రజాస్వామిక లక్షణాలున్న "క్రియేటివ్" స్కూలు కనుమరుగవుతోంది. అక్షరం మారకుండా అలాగే చెప్పాలనే రచయితల సంఖ్యా, మేం చెప్పినట్టే చెప్పాలని శాసించే "డిక్టేటర్స్" సంఖ్యా పెరిగిపోతోంది. ఫలితంగా వికాసపు వెలుగుల వైవిధ్యం కనుమరుగై మొనాటనస్ కారుచీకటే కళ్లముందుంటోంది.

రిమోట్ కంట్రోల్స్‌తో టి.వి.ఛానల్స్‌ని మార్చవచ్చు. హైటెక్ యంత్రాల్నీ నడపచ్చు. మిషన్స్ వెనక పనిచేసే మానవ మేధస్సుని శాసించి సహజంగా కళా సృజనని మాత్రం చేయలేం. అయినా మొండిగా చేయదల్చుకుంటే మా'నవ' మేధ జంతుస్థితికి పతనంకాక తప్పదు. వస్తువుని బట్టి పనిచేయించుకునే విధానాలు మారతాయి. తనలాంటి ప్రాణ చైతన్యాలున్న సాటి మనిషితో ఏవిధంగా పనిచేయించుకోవాలన్న 'వివేకం' కీలకస్థానంలో వుండి పనిచేయించుకునే మనిషికుండాలి. ఈ వివేకోదయం మీదే తెలుగు డబ్బింగ్ సినిమా వెలుగుల వికాసం ఆధారపడివుంది.

దీన్నే "చిలకా గోరింక" సినిమాలోని 'పాట'లో వ్యంగ్యంగా సూచించారు శ్రీశ్రీ.

"కమ్చీతో విమానాన్ని తోల సాధ్యమా
చెమ్చాతో సముద్రాన్ని తోడ శక్యమా" ■

సమ్మోహ'నాగార్జున'మ్



తెలుగు సినిమా రంగంలో రోమాంటిక్ హీరో ఎవరు అంటే వెంటనే వచ్చే సమాధానం 'నాగార్జున'.

నాగార్జునకు ప్రేరణ వాళ్లనాన్న అక్కినేని నాగేశ్వరరావే. ఆయన స్టూడియో నుంచి ఇంటికి రాగానే ఆయనకు తెలియకుండా ఆ డ్రస్ వేసుకొని అమ్మ దగ్గర నటిస్తూ వుండేవాడట.

అలా నటుడు కావాలన్న ఆయన కోరిక 'విక్రమ్' చిత్రంతో నెరవేరింది. ఆ చిత్రంలో నాగార్జున ప్రదర్శించిన హావభావాలు, వాచకం చాలా అపరిపక్వంగా వున్నాయని విమర్శకులు అభిప్రాయపడ్డారు. అయినా నాగేశ్వరరావుగారబ్బాయి ఎలా చేశాడో చూద్దాం' అన్న ప్రేక్షకుల ఆసక్తి వల్ల ఆ చిత్రం హిట్ అయ్యింది.

అయితే, ఆ తర్వాత చేసిన చిత్రాలు నాగార్జున ఇమేజ్‌ని ఏమాత్రం పెంచకపోగా - ఒక రకమైన నిరుత్సాహానికి గురిచేశాయి. సరిగ్గా అలాంటి టైమ్‌లోనే 'మజ్ను', 'కలెక్టరుగారి అబ్బాయి', 'గీతాంజలి' లాంటి చిత్రాలు రావడం అవి సూపర్‌హిట్ కావడం జరిగింది.

అప్పటినుంచి నాగార్జున పాత్రల్నేకాకుండా, దర్శకులనుకూడా జాగ్రత్తగా ఎంపిక చేసుకోవడం మొదలుపెట్టారు. ఈ చర్య కొంతమంది దర్శకులకు రుచించలేదు. అయినా నాగార్జున తన పంథాను మార్చుకోలేదు. 'కిల్లర్', 'క్రిమినల్', 'రక్షకుడు', 'నిర్ణయం' లాంటి చిత్రాల విడుదల తర్వాత నాగార్జున ఆలోచనా సరళిలో మార్పు వచ్చిందని చెప్పవచ్చు.

నాగార్జున నటించిన శివ చిత్రం ద్వారా దర్శకుడిగా పరిచయమైన రామ్‌గోపాల్‌వర్మ ఇవాళ తెలుగు, హిందీ రంగాలలో టాప్ దర్శకుడు. 'శివ' చిత్రం రామ్‌గోపాల్ వర్మకు దర్శకుడుగా జన్మనిస్తే - అదే చిత్రం నాగార్జున సినిమా జీవితాన్ని అనూహ్యమైన మలుపుతిప్పి 'ట్రెండ్‌సెట్టర్'గా నిలిచింది. అంతవరకు సాఫ్ట్ హీరోగా వున్న నాగార్జున యాంగ్రీయంగ్‌మన్‌లా మారడం అన్నది ఈ సినిమా తెచ్చిన మార్పు.

నటుడు అన్నవాడిలో టాలెంట్ వుంటే అతను ఏపాత్రలోనైనా ఒదిగిపోగలడు అని 'శివ', 'అన్నమయ్య' చిత్రాలు రుజువుచేశాయి.

పదమూడు సంవత్సరాలక్రితం ప్రారంభమైన నాగార్జున నటజీవితం అనేక మలుపులు తిరుగుతూ, మార్పులకు గురవుతూ నేడు స్థిరంగా కదిలిపోతోంది. ■

తాతగారి అడుగు జాడలలో...



అక్కినేని నాగేశ్వరరావు కుటుంబం నుంచి మూడవ తరం తెలుగు సినిమా రంగంలోకి అడుగుపెట్టింది. ఆరు దశాబ్దాల తెలుగు సినిమా రంగంతో అక్కినేని మమేకమైపోయారు. ఆయన కుమారుడు అక్కినేని నాగార్జున 'విక్రమ్' చిత్రంతో నటుడయ్యారు.

ఇప్పుడు అక్కినేని పెద్దకూతురు సత్యవతి, అల్లుడు యార్లగడ్డ సురేంద్ర కుమారుడు సుమంత్ 'ప్రేమకథ'తో హీరోగా పరిచయం అవుతున్నాడు.

మంచి ఎత్తు, ఆ ఎత్తుకు తగ్గ పర్సనాల్టీతో వున్న సుమంత్‌కుమార్ తొలి చిత్రం 'ప్రేమకథ'కు రామ్‌గోపాల్‌వర్మ దర్శకుడు.

మా కుంటుంబం నుంచి మూడవ తరం కూడా తెలుగు సినిమా రంగంలో ప్రవేశించడం నాకెంతో ఆనందాన్ని కలిగిస్తోంది అంటున్నారు అక్కినేని.

మా అమ్మ పున్నమ్మ నన్ను కని పెంచితే, తెలుగు సినిమా నన్ను ఇంతవాడిని చేసింది- అందుకే తల్లి తరువాత ఆ స్థానం తెలుగు తల్లికే ఇస్తాను అంటారు అక్కినేని.

యార్లగడ్డ సుమంత్ కుమార్ లక్ష్యం; మంచి నటుడుగా ఎదగాలని. ■

సాధన సాహిణి రేణుక వాహిని రోహిణి భరణి ఇవన్నీ ఇంటిపేర్లు...

ఎస్.వి. రామారావు

(తెలుగు చలనచిత్ర చరిత్రకు సంబంధించి నిర్మాణ సంస్థలు, నిర్మాతలు వారు రూపొందించిన చిత్రాల వివరాలను తెలిపే ప్రయత్నమే ఈ వ్యాసం.)

తొలి తెలుగు టాకీ చిత్రం 'భక్తప్రహ్లాద'ను ఆర్దెషీర్ ఇరానీ 'ఇంపీరియల్' పతాకంపై నిర్మించగా చలన చిత్ర పితామహుడు హెచ్. ఎం. రెడ్డి దర్శకత్వం వహించారు.

తెలుగు టాకీ ప్రారంభమైన తొలి దశకంలోనూ, మలి దశకం ప్రథమార్థంలోనూ (1931-45) ఎన్నో నిర్మాణ సంస్థలు బహుకొద్ది చిత్రాల్ని అందించాయి. సరస్వతీ సినీటోన్ (పృథ్వీ పుత్ర, భూకైలాస్) వేల్ పిక్చర్స్ సి.హెచ్. నరసింహారావు దర్శకత్వంలో సీతా కళ్యాణం, శ్రీకృష్ణ లీలలు, మాయాబజార్; లక్ష్మి ఫిలింస్ ద్రౌపది మాన సంరక్షణ, సరస్వతీ టాకీస్ ద్రౌపదీ వస్త్రాపహరణం దుర్గ సినీ టాకీస్ సంపూర్ణ రామాయణం నేషనల్ మూవీ టోన్ మోహినీ రుక్మాంగద, ఆంధ్రా సినీటోన్ భక్తజయదేవ ఇంపీరియల్ ఆర్ట్స్ వారి తొలి సాంఘికచిత్రం ప్రేమ విజయం, ఆంధ్రా టాకీస్ మోహినీ భస్మాసుర, జగదీష్ ఫిలింస్ వై.వి. రావు దర్శకత్వంలో మళ్ళీ పెళ్ళి, విశ్వమోహిని, సత్యభామ, తహసీల్దార్, ఫేమస్ ఫిలింస్ పి. పుల్లయ్య-దర్శకత్వంలో శ్రీ వెంకటేశ్వర మహత్యం, భవానీ పిక్చర్స్ (చండిక); తమిళనాడు టాకీస్ చెంచులక్ష్మి, జానకి పిక్చర్స్ చూడామణి స్టార్ కంబైన్స్ కృష్ణప్రేమ శోభనా చల పిక్చర్ మిర్జాపూర్ రాజావారి కీలుగుర్రం, ఎం. ఆర్.ఎ. ప్రొడక్షన్ మనదేశం చెప్పుకోదగ్గవి.

ఈస్టిండియా కంపెనీవారు సి. పుల్లయ్యగారి దర్శకత్వంలో సావిత్రి, లవకుశ, వర విక్రయం (భానుమతి తొలి పరిచయం) సంక్రాంతి, పక్కింటి అమ్మాయి మొ॥ చిత్రాల్ని అందించారు.

రోహిణి పిక్చర్స్ పతాకంపై హెచ్. ఎం. రెడ్డి తను దర్శకుడుగా కొన్ని వై. ఆర్. స్వామి దర్శకుడుగా కొన్ని చిత్రాలు నిర్మించారు. (నాగయ్యను కథానాయకునిగా పరిచయం చేసిన గృహలక్ష్మి, తెనాలి రామకృష్ణ, నిర్దోషి, వద్దంటే డబ్బు, కాంతారావు, రాజనాలను పరిచయం చేసిన ప్రతిజ్ఞ).

దర్శక నిర్మాత కడారు నాగభూషణం ఆయన భార్య నటి కన్నాంబ కలసి స్థాపించిన రాజరాజేశ్వరీ ఫిలిం కంపెనీ పతాకంపై తల్లి ప్రేమ, పేదరైతు, లక్ష్మి, అన్న-తమ్ముడు, దక్షయజ్ఞం, సతీ సక్కుబాయి, శ్రీ కృష్ణ తులాభారం వంటి యెన్నో చిత్రాలు తెలుగు తమిళ భాషల్లో అందించారు.

ప్రముఖ నటుడు, గాయకుడు చిత్తూరు వి. నాగయ్య రేణుక ఫిలింస్ పేరిట భాగ్యలక్ష్మి, త్యాగయ్య, అవరిందియా పేరిట నాయిల్లు చివరిదశలో రామదాసు చిత్రాలు నిర్మించారు.

అంతకు ముందు సారథీ చిత్రాలకు దర్శకత్వం వహించిన గూడవల్లి రామబ్రహ్మం శారదా ఫిలింస్ పేరిట పల్నాటి యుద్ధం నిర్మించారు. (రామబ్రహ్మం దర్శకునిగా ప్రారంభించి మధ్యలో కాలధర్మం చెందగా ఎల్.వి.ప్రసాద్ పూర్తి చేశారు)

నిర్మాత దర్శకుడు ఘంటసాల బలరామయ్య ప్రతిభా పిక్చర్స్ బేనర్‌పై గరుడ గర్వభంగం, స్వప్న సుందరి, ముగ్గురు మరాఠీలు, సీతారామజననం, శ్రీ లక్ష్మమ్మకథ, రేచుక్క, బాలచందర్ దర్శకత్వంలో కేంద్ర బహుమతి పొందిన 'ఏది నిజం'- హీరో నాగభూషణం, దొంగలున్నారు జాగ్రత్త మొ॥ చిత్రాలు అందించారు.

తెలుగు టాకీ తొలిదశకంలోనే ఉన్నత, ఆదర్శభావాలతో, సామాజిక చైతన్యానికి విలువలతో చిత్ర నిర్మాణం సాగించిన సంస్థ సారథీ పిక్చర్. గూడవల్లి రామబ్రహ్మం దర్శకత్వంలో నిర్మించిన మాలపిల్ల రైతు బిడ్డ

చిత్రాలు ఆనాడు ఎంతో సంచలనాన్ని సృష్టించాయి. తరువాత పత్ని, గృహప్రవేశం, అంతా మనవాళ్ళే, రోజులు మారాయి వంటి యెన్నో చిత్రాలు నిర్మించారు. యాజమాన్యం మారిన తరువాత హైద్రాబాద్‌లో స్టూడియో నిర్మాణం జరిగాక సారథీ స్టూడియోస్ పేరిట 'ఆత్మబంధువు', కలసి వుంటే కలదు సుఖం మొ॥ చిత్రాల్ని యితరుల భాగస్వామ్యంలో కొన్ని చిత్రాల్ని నిర్మించారు.

అంతే ఘనంగా ఆవిర్భవించిన మరో మహత్తర సంస్థ వాహినీ పిక్చర్స్. ఇందులో బి.ఎన్.రెడ్డి. కె.వి. రెడ్డి రామనాథ్, శేఖర్, మూలా నారాయణస్వామి ముఖ్యులు. ఈ పతాకంపై వచ్చిన అన్ని చిత్రాలు ఆణిముత్యాలు. కొన్ని విదేశాలలో ప్రదర్శించగా, కొన్నింటికి ప్రభుత్వ ప్రశంసలు లభించాయి. కొన్ని చిత్రాలకు బి.ఎన్. రెడ్డి దర్శకత్వం వహించారు. (వందేమాతరం, సుమంగళి దేవత, స్వర్గసీమ, మల్లీశ్వరి, బంగారుపాప, రంగులరాట్నం, బంగారుపాప, రాజమకుటం); కాగా యోగివేమన గుణసుందరి కథ, భక్తపోతన, పెద్ద మనుషులు, చిత్రాలకు కె.వి. రెడ్డి దర్శకత్వం వహించారు.

60

'రాగిణి' పతాకంపై దర్శకులు పి. పుల్లయ్య తిరుగుబాటు, ధర్మదేవత, అర్థాంగి మొ॥ చిత్రాలను తరువాత 'పద్మశ్రీ' పతాకంపై శ్రీ వెంకటేశ్వర మహత్మ్యం. సిరి సంపదలు, మురళీకృష్ణ ప్రేమించిచూడు, మొ॥ చిత్రాలు అందించారు.

'స్వతంత్ర పిక్చర్స్' పతాకంపై "ద్రోహి" చిత్రాన్ని ఎల్.వి. ప్రసాద్ దర్శకత్వంలో తానే కథానాయకుడుగా నిర్మించిన కె.ఎస్. ప్రకాశరావు తరువాత 'ప్రకాష్ పిక్చర్స్' స్థాపించి "కన్నతల్లి, మేలుకొలుపు అంతే కావాలి" చిత్రాలు నిర్మించారు. ప్రత్యేకించి పిల్లలకోసం 'బాలానందం' పేరిట మూడుచిత్రాల్ని (బూరెల మూకుడు, కొంటె కృష్ణయ్య - రాజయోగం) ఒకే చిత్రంగా అందించారు.

ఎలైడ్ పిక్చర్ పతాకంపై హాస్య నటుడు శివరావు స్వీయదర్శకత్వంలో 'పరమానందయ్య శిష్యులకథ' అందించారు.

బి.ఎ. సుబ్బారావునిర్మాత దర్శకుడుగా బి.ఏ.ఎస్. ప్రొడక్షన్ స్థాపించి వైవిధ్యంగల జానపద పౌరాణిక చిత్రాల్ని నిర్మించారు (పల్లెటూరిపిల్ల, రాజూపేద, చెంచులక్ష్మి, భీష్మ మొ॥)

నిర్మాత సి.వి. రంగనాధదాసు 'సాధన' పతాకంపై సంసారం, సంతానం, సంకల్పం, తోబుట్టువులు చిత్రాలు అందించారు.

నటి లక్ష్మీరాజ్యం ఆమె భర్త శ్రీధరరావు నిర్మాతగా 'రాజ్యం పిక్చర్' పేరిట దాసి, హరిశ్చంద్ర, శకుంతల, గోవులగోపన్న మొదలైన చిత్రాలు అందించారు. వీరి 'నర్తనశాల' అంతర్జాతీయ ప్రశంసలు పొందింది.

తమిళ నిర్మాణ సంస్థ జెమినీవారు (నిర్మాత ఎస్.ఎస్.వాసన్ - తరువాత ఎస్.ఎస్. బాలన్), బాలనాగమ్మ, ముగ్గురు కొడుకులు, కలెక్టర్ జానకి, కన్నవారి కలలు వంటి ఎన్నో చిత్రాలు అందించారు. ఆనాటి వారి 'చంద్రలేఖ' - 'అపూర్వ సహోదరులు'ప్రేక్షకుల్ని ఎంతగానో ఆకర్షించాయి. ప్రస్తుతం వారు సినిమాలు తీయకపోయినా జెమినీ గుర్తు ప్రజల్లో బాగా ప్రాచుర్యం పొందింది.

మరో సంస్థ ఎ.వి. మెయ్యప్పన్ చెట్టి గారి ఎ.వి.ఎం. పతాకంలో 'జీవితం, వదిన, సంఘం, భూకైలాస్, రాము, మూగనోము, భక్త ప్రహ్లాద వంటి చిత్రాలు వచ్చాయి. మొత్తం అన్ని భాషల్లోనూ నూరుచిత్రాలకు పైగా నిర్మించింది ఈ సంస్థ. మెయ్యప్పన్ తరువాత వారి సంతానం, శరవణన్, కుమరన్, బాలసుబ్రహ్మణ్యం నిర్మాతగా చిత్రాలు అందిస్తున్నారు. ఈ సంస్థ నిర్మించిన అనేక చిత్రాలకు ఎమ్.వి. రామన్ దర్శకత్వం వహించారు.

బహుముఖ ప్రజ్ఞానిధి భానుమతి ఆమె భర్త విశిష్ట దర్శకులు పి.యస్. రామకృష్ణారావులు కలసి వారి చిరంజీవి భరణి పేరిట 'భరణి పిక్చర్స్' స్థాపించి రత్నమాలతో ప్రారంభించి లైలా మజ్ను, విప్రనారాయణ, బాటసారి, వివాహ బంధం వంటి ఎన్నో ఉత్తమ చిత్రాల్ని అందించారు.

భరణివారి చిత్రాల్లో అనుభవం గడించిన డి.యల్.నారాయణ నిర్మాతగా 'వినోదా పిక్చర్స్' స్థాపించి శాంతి, దేవదాసు, కన్యాశుల్కం, చిరంజీవులు చిత్రాలు నిర్మించి తరువాత చందమామ పతాకంపై దొంగల్లోదొర, దొరికితే దొంగలు చివరగా 'ఏకవీర' చిత్రాల్ని నిర్మించారు.

నటి అంజలీదేవి సంగీత దర్శకులు ఆదినారాయణ దంపతులు అంజలీ పిక్చర్స్ స్థాపించి పరదేశి, అనార్కలి, సువర్ణసుందరి, స్వర్ణమంజరి చిత్రాలు తరవాత వారి సంతానం పేరిట చిన్ని బ్రదర్స్ బేనర్‌లో అమ్మకోసం, ఆ తరువాత భక్త తుకారాం, మహాకవి క్షేత్రయ్య వంటి గొప్ప చిత్రాల్ని నిర్మించారు. ఒక అభిరుచికి కట్టుబడి చిత్ర నిర్మాణం సాగించిన సంస్థ "అంజలీ పిక్చర్స్'

మేకప్‌మాన్ గోపాలరావు నిర్మాతగా గోకుల్ పిక్చర్స్ పేరిట, కనకతార, వదినగారి గాజులు చిత్రాలు నిర్మించారు. పక్షిరాజా పతాకంపై నిర్మాత ఎస్.ఎమ్ శ్రీరాములు నాయుడు 'బీదలపాట్లు ' (దర్శకత్వం-రామనాథ్) అగ్గిరాముడు, విమల మొ॥ చిత్రాలు నిర్మించారు.

భరణి సంస్థతో పరిచయం వున్న కెమెరామన్ బి.ఎస్. రంగా విక్రం ప్రొడక్షన్, స్థాపించి 'మా గోపి, తెనాలి రామకృష్ణ (కేంద్ర ప్రభుత్వ బహుమతి పొందింది), అమరశిల్పి జక్కన, వసంతసేన, కుటుంబ గౌరవం, రాజామలయసింహ మొ॥ చిత్రాలు అందించారు.

యన్.టి. రామారావు విద్యార్థిగా వున్న రోజుల్లో నేషనల్ ఆర్ట్ థియేటర్స్ పేరిట నాటకాలడేవారు. ఆ పేరుతోనే ఆయన సోదరుడు త్రివిక్రమరావు నిర్మాతగా 1953లో 'పిచ్చిపుల్లయ్య'తో ప్రారంభించి, తోడు దొంగలు (ప్రభుత్వ బహుమతి) జయసింహ, పాండురంగ మహత్మ్యం, గులేబకావళికథ, ఉమ్మడి కుటుంబం, శ్రీకృష్ణపాండవీయం వంటి ఎన్నో విశిష్ట చిత్రాలు నిర్మించారు. తరువాత హైద్రాబాద్‌లో వారి అబ్బాయి రామకృష్ణ పతాకంపై స్టూడియో నిర్మించి రామకృష్ణ

స్టూడియోస్ పతాకంపై 'దానవీరశూరకర్ణ, చాణక్య-చంద్రగుప్త, బ్రహ్మర్షి విశ్వామిత్ర, వీరబ్రహ్మేంద్ర స్వామి చరిత్ర' వంటి పలు చిత్రాలు నిర్మించారు. ఇప్పుడు వారి కుమారులు నిర్మాతలుగా చిత్ర నిర్మాణాన్ని కొనసాగిస్తున్నారు.

హీరో అక్కినేని నాగేశ్వరరావు, దుక్కిపాటి మధుసూధనరావు మరికొందరు మిత్రులు కలసి స్థాపించిన అన్నపూర్ణ పిక్చర్స్ మధుసూధనరావు నిర్మాతగా దొంగ రాముడు, తోడి కోడళ్ళు, మాంగల్యబలం, వెలుగునీడలు, డాక్టర్ చక్రవర్తి, పూలరంగడు వంటి ఆణిముత్యాల్ని అందించారు. తరువాత అక్కినేని హైద్రాబాద్‌లో అన్నపూర్ణ స్టూడియో నిర్మించి వారి అబ్బాయి వెంకట్ నిర్మాతగా ప్రేమాభిషేకం, శివ, శ్రీరంగనీతులు వంటి యెన్నో చిత్రాలు అందించారు. అక్కినేని, ఆదుర్తి సారథులుగా ప్రారంభించిన చక్రవర్తి చిత్ర సుడిగుండాలు, మరో ప్రపంచం అనే రెండు ప్రయోజనాత్మక చిత్రాల్ని అందించింది.

అంతకుముందు చిత్ర నిర్మాణంలో అనుభవం పెంచుకున్న యస్. భావన్నారాయణ, డి.బి. నారాయణ సాహినీ పిక్చర్స్ ప్రారంభించి ఆదుర్తి సుబ్బారావును దర్శకునిగా 'అమర సందేశం' చిత్రం ద్వారా పరిచయం చేశారు. తరువాత 'పెంకిపెళ్ళాం', 'బండరాముడు' నిర్మించారు.

ఆ తరువాత యిద్దరూ విడిపోయి భావన్నారాయణ గౌరీ పిక్చర్స్ పేరుతో కొన్ని చిత్రాలు (గోపాలుడు భూపాలుడు, పాల మనసులు మొ॥) డి.బి. నారాయణ డి.బి.యస్. పతాకంపై (దాగుడు మూతలు, ప్రైవేటు మాస్టారు) నిర్మించగా భావన్నారాయణ గారి వద్ద పని చేసిన వై.వి. రావు రవి చిత్ర పతాకంపై కొన్ని యాక్షన్ చిత్రాలు (రౌడీ రాణి-రివాల్వర్‌రాణి) నిర్మించారు.

1950లో బి నాగిరెడ్డి, సాహితీవేత్త, రచయిత చక్రపాణి కలసి 'విజయావారి' పేరిట తొలి చిత్రం 'షావుకారు' నిర్మించారు. వినోదం, విజ్ఞానం వ్యాపారం యీ మూడింటి సమ్మేళనంతో విజయపథాన పాతాళభైరవి, మిస్సమ్మ, మాయాబజార్, జగదేకవీరుని కథ, గుండమ్మకథ అనే చిత్రాల్ని తీసారు. వారికి 'చంద్రహారం' చేదు అనుభవాల్ని అందించింది. బాపు-రమణల కాంబినేషన్‌లో రాజేశ్వరీ విలాస్ కాఫీక్లబ్ చివరగా అందించారు. తరువాత నాగిరెడ్డి వారి కుమారులు వెంకట్రామరెడ్డి నిర్మాతగా విజయ-చందమామ కంబైన్స్ పేరిట యిటీవల చిత్ర నిర్మాణాన్ని పునఃప్రారంభించి బృందావనం, భైరవద్వీపం, శ్రీకృష్ణార్జున విజయం చిత్రాలు అందించారు. ఎ.ఎస్.ఆర్ ఆంజనేయులు మాధవీ పతాకంపై అందించిన ఆణిముత్యం 'పాండవ వనవాసం'

జానపదబ్రహ్మగా పేరొందిన బి. విఠలాచార్య విఠల్ ప్రొడక్షన్ పేరిట ముందుగా కన్యాదానం, వద్దంటే పెళ్ళి, పెళ్ళి మీద పెళ్ళి వంటి సాంఘిక చిత్రాలు నిర్మించినా, తరువాత అందించిన వరలక్ష్మీవ్రతం, కనకదుర్గ పూజామహిమ, జగన్మోహిని, అగ్గిబరాటా వంటి చిత్రాలు ఆయనకు ఆర్థికంగా లాభాలు సంపాదించి ప్రజానీకానికి వినోదాన్ని అందించాయి.

తమిళ చిత్ర రంగంలో ప్రసిద్ధమైన మోడరన్ థియేటర్స్ కొన్ని తెలుగు చిత్రాలు (మొనగాళ్ళకు మొనగాడు, ఎవరు మొనగాడు వ॥) ఆర్. ఆర్. పిక్చర్స్ (కార్తవరాయనికథ, ఇంటికిదీపం యిల్లాలే మొ॥) జూపిటర్‌వారు (మర్మయోగి) కొన్ని తెలుగు చిత్రాలు నిర్మించారు.

కె.వి. రెడ్డి కొందరు మిత్రులతో కలసి ఏర్పాటు చేసిన జయంతి పిక్చర్స్ మూడు చిత్రాలు నిర్మించింది (పెళ్ళినాటి ప్రమాణాలు, భాగ్యచక్రం, శ్రీ కృష్ణార్జున యుద్ధం)

పొన్నలూరి బ్రదర్స్ 'భాగ్యరేఖ, శోభ, దైవబలం' చిత్రాలు తీసి నిర్మాణం ఆపివేశారు.

మొదట్లో సుందర్‌లాల్ నహతా, ఆదినారాయణ నిర్మాతలుగా తరువాత సుందర్‌లాల్ నహతా, డూండీ నిర్మాతలుగా 'రాజశ్రీ' పతాకంపై పలు చిత్రాలు నిర్మించారు (జయంమనదే, శభాష్ రాముడు, శాంతి నివాసం, బందిపోటు, ఖైదీ కన్నయ్య మొ॥) ఆ తరువాత సుందర్‌లాల్ కుమారుడు శ్రీకాంత్ నహతా శ్రీకాంత్ పిక్చర్స్ పేరిట కొన్ని చిత్రాలు నిర్మించారు.

యార్లగడ్డ వెంకన్న చౌదరి నిర్మాతగా 'శంభూ ఫిలింస్' పతాకంపై 'నమ్మినబంటు, పూజాఫలం, శ్రీకాకుళ ఆంధ్ర మహావిష్ణువు కథ' నిర్మించారు. కొందరు మిత్రుల భాగస్వామ్యంలో పి. గంగాధర రావు 'నవశక్తి' సంస్థను స్థాపించి తొలిసారిగా జి.రామినీడు దర్శకత్వంలో నిర్మించిన 'మాయింటి మహాలక్ష్మి' చిత్రానికి ప్రభుత్వ ప్రశంసలు లభించాయి. తరువాత కలిమి లేములు, నిండు సంసారం వంటి చిత్రాలు నిర్మించడమే గాక వేరుగా హైద్రాబాద్ మూవీస్ సంస్థ పేరిట 'జల్సారాయుడు, పెళ్ళికాని పిల్లలు వంటి చిత్రాల్ని అందించారు.

అనుపమ పతాకంపై ముద్దుబిడ్డ, ఎం.ఎల్.ఏ. అత్త ఒకింటి కోడలే, ఈడూ జోడూ, ఉయ్యాల జంపాల వంటి చిత్రాల్ని అందించిన నిర్మాత, దర్శకుడు కె.బి. తిలక్.

నిర్మాత ఎ. శంకరరెడ్డి, లలితా ఫిలింస్, లలితా శివజ్యోతి పతాకంపై కొన్ని చిత్రాలు నిర్మించారు. (మానవతి, చరణదాసి, లవకుశ, సతీసావిత్రి, రహస్యం)

అనుమోలు సుబ్బారావు నిర్మాతగా ప్రసాద్ ఆర్ట్ ప్రొడక్షన్స్ (పి.ఏ.పి) స్థాపించి ఎల్.వి. ప్రసాద్ దర్శకత్వంలో 'పెంపుడు కొడుకు' తొలి చిత్రంగా నిర్మించి ఆ తదుపరి ఇల్లరికం, భార్యాభర్తలు, కులగోత్రాలు, భార్యాభర్తలు వంటి ఎన్నోచిత్రాలు అందించారు.

'అన్నపూర్ణ' చిత్రంతో నిర్మాత వి.బి. రాజేంద్ర ప్రసాద్ ప్రారంభించిన 'జగపతి' సంస్థ ఆరాధన, ఆత్మబలం, అంతస్థులు, ఆస్తిపరులు, అదృష్టవంతులు, చిత్రాల్ని వి. మధుసూధన రావు దర్శకత్వంలో తర్వాత స్వీయదర్శకత్వంలో 'దసరాబుల్లోడు, బంగారుబాబు, బంగారు బొమ్మలు మొ॥ చిత్రాలు నిర్మించారు. ఇటీవల యస్.వి. కృష్ణారెడ్డి దర్శకత్వంలో 'పెళ్ళిపీటలు'

అభివృద్ధిపథంలో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ
ఉట్నూరు, ఆదిలాబాద్ జిల్లా

ఆదిలాబాద్ జిల్లా పరిపాలనా సౌలభ్యం కోసం జిల్లాను (5) రెవెన్యూ డివిజనులుగాను, (52) మండలాలుగా విభజించి (866) గ్రామ పంచాయతీలుగా (1,748) గ్రామాలుగా విభజించారు. జిల్లా ఉప ప్రణాళిక ప్రాంతం పరిధిలో (44) మండలాలు ఉన్నవి. వీటి క్రింద (646) గ్రామాలున్నవి. వీటికి ఉట్నూరు కేంద్రంగా ఉన్నది. జిల్లాలో 1975 వ సంవత్సరంలో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ యేర్పాటు చేయనైనది. ఈ సంస్థ తొలుత ఆదిలాబాద్ జిల్లా కేంద్రం నందు నెలకొల్పబడినది. తదనంతరం గిరిజనులకు ఆలవాలమైన ఉట్నూరుకు 1979 సంవత్సరంలో మార్చబడినది.

ఈ సంస్థ 1979 లో ఉట్నూరులో యేర్పాటు చేసినప్పటి నుంచి నేటి వరకూ గిరిజనుల అభ్యున్నతికి అనేక రకాలుగా తోడ్పడుతూ ఆర్థిక, సాంఘిక, సామాజిక రంగాలలో పెనుమార్పులు తీసుకుని రావడంలో ఈ సంస్థ గణనీయమైన కృషి సల్పుతూ గిరిజనులకు తోడ్పాటు అందజేయుచున్నది.

అందులో భాగంగా ఈ ఆర్థిక సంవత్సరం 1998-99 యొక్క వార్షిక ప్రణాళిక కార్యాచరణ ప్రణాళిక తయారు చేసి అమలు పరచబడుతున్నది. ఇందులో రూ. 503.978 లక్షలు ఖర్చు చేసి 32,953 మంది గిరిజనులను అభివృద్ధిలోనికి తీసుకుని వచ్చుట లక్ష్యముగా నిర్ణయించనైనది. అందులో ప్రత్యేక కేంద్ర సహాయం (ఎస్. సి. ఏ. క్రింద రూ. 87.840 లక్షలు ఖర్చు చేయబడును. రూ. 17,970 లక్షలు ప్రీ మేట్యూవ్ ట్రైబల్ గ్రూపు (జి. టి. జి.) క్రింద ఖర్చు చేయబడును. డిస్టర్బ్‌డ్ ట్రైబల్ గ్రూపు (డి. టి. జి.) క్రింద రూ. 8.760 లక్షలు, క్లస్టర్ క్రింద రూ. 1.560 లక్షలు ఖర్చు చేయవలసి యున్నవి. మరియూ ఇతర నిధుల క్రింద రూ. 168.041 లక్షలు ఖర్చు చేయవలసి యున్నవి.

ఇప్పటి వరకూ వివిధ పథకాల ద్వారా ఖర్చు చేయబడిన రూ. 250.847 లక్షలు ఖర్చు చేసి (835) యూనిట్ల ద్వారా (19,808) గిరిజన లబ్దిదార్లకు లాభం చేకూర్చనైనది. ఇందులో ప్రత్యేక కేంద్ర సహాయం (ఎస్. సి. ఏ.) క్రింద రూ. 94.280 లక్షలు, ప్రిమేట్యువు ట్రైబల్ గ్రూపు (పి. టి. జి.) క్రింద రూ. 23.623 లక్షలు ఖర్చు చేయగా, డిస్టర్బ్‌డ్ ట్రైబల్ గ్రూపు (డి. టి. జి.) క్రింద రూ. 7.728 లక్షలు ఖర్చు చేయనైనది. క్లస్టర్ క్రింద రూ. 2.980 లక్షలు ఖర్చు చేయబడినవి.

ఐఫాడ్ పథకం

ఈ పథకం ద్వారా వరదలకు కొట్టుకునిపోయే భూసార భూములకు అడ్డుకట్టలు వేసి చెక్ డ్యామ్, వాటర్ షెడ్ నిర్మాణం ద్వారా నీరు నిలువ చేసి వ్యవసాయ రంగానికి ముందుకు తీసుకుని పోవుటకు "ఐఫాడ్" (వ్యవసాయ అభివృద్ధికి అంతర్జాతీయ నిధి) అను ఏడు సంవత్సరముల పథకం రూపొందించారు. ఇందులో చిన్న నీటి పారుదల, భూసార సంరక్షణ, పండ్ల తోటల పెంపకం, వ్యవసాయ భూముల అభివృద్ధి, పశు సంవర్ధకము, కమ్యూనిటీ అభివృద్ధి మొదలగునవి. ఈ పథకం క్రింద (23) మండలాల్లోని (213) గ్రామాలలో అమలు జరుగుచున్నవి.

ఈ ఆర్థిక సంవత్సరం 1998—99 కి రూ. 299.838 లక్షలు ఖర్చు చేయవలసి యున్నవి. ఇప్పటి వరకూ రూ. 223.939 లక్షలు ఖర్చు చేయనైనది. వాటి వివరములు ఈ క్రింది తెలుపనైనది.

(1) చిన్న నీటి వనరుల క్రింద —రూ. 103.756 లక్షలు
(2) భూసార సంరక్షణ —44.266 లక్షలు.
(3) వ్యవసాయం —4.348 లక్షలు.
(4) పండ్ల తోటల పెంపకము —రూ. 44.744 లక్షలు.
(5) పశు సంవర్ధకం —రూ. 2.307 లక్షలు
(6) టూసరు, పట్టు పరిశ్రమ —రూ,. 5.927 లక్షలు.
(7) కమ్యూనిటీ అభివృద్ధి క్రింద రూ. 9.705 లక్షలు.
(8) ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ క్రింద రూ. 8,886 లక్షలు.

ఈ పథకం క్రింద గత మూడు సంవత్సరములలో అనగా 1995—96; 1996—97 మరియూ 1997—98 లలో రూ. 324.97 లక్షలు ఖర్చు చేయనైనది. వాటి వివరములు ఈ క్రింది తెలుపనైనది.

(1) చిన్న నీటి వనరుల క్రింద రూ. 126.053 లక్షలు.
(2) భూసార సంరక్షణ రూ. 38.472 లక్షలు.
(3) వ్యవసాయం రూ. 15.191 లక్షలు.
(4) పండ్లలో తోటల పెంపకము రూ. 73.558 లక్షలు.
(5) పశు సంవర్ధకం రూ. 4.189 లక్షలు.
(6) టూసరు, పట్టు పరిశ్రమ రూ. 7.289 లక్షలు.
(7) కమ్యూనిటీ అభివృద్ధి క్రింద రూ. 30.216 లక్షలు.
(8) ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ రూ. 29.929 లక్షలు.

స్పోర్ట్స్ స్కూల్‌ను ప్రారంభించుట

ఆశ్రమ ఉన్నత పాఠశాల (బాలుర), ఉట్నూరును స్పోర్ట్స్ స్కూలుగా పునః ప్రారంభించబడుచున్నది. ఇందులోని విద్యార్థులకు వాలీబాల్, అథ్లెటిక్స్ నందు ప్రత్యేక శిక్షణలు నిర్వహించబడి గిరిజన విద్యార్థులను పై క్రీడాంశమునందు సమర్థవంతమైన వారిగా తీర్చి దిద్దగలరు. ఇందులో చదువుకొను విద్యార్థులకు మంచి ఆహారాన్ని సరఫరా చేయుటకు అదనంగా ఒక్కొక్కరికి రూ. 4—00 చొప్పున ఒక రోజుకు చెల్లించబడును.

జాతీయ షెడ్యూల్డు ఆర్థిక అభివృద్ధి సంస్థ [ఎన్. ఎస్. ఎఫ్. డి. సి.]

1998—99 ఆర్థిక సంవత్సరంలో జాతీయ షెడ్యూల్డు కులాల ఆర్థిక అభివృద్ధి సంస్థ ద్వారా రూ. 53.420 లక్షలు ఖర్చు చేసి (21) ట్రాన్స్‌పోర్ట్ యూనిట్లను నిరుద్యోగ గిరిజన యువకులకు సమగ్ర గిరిజనాభివద్ధి సంస్థ ద్వారా పంపిణీ చేయుట లక్ష్యము కాగా ఇందులో ఇప్పటి వరకూ (19) యూనిట్లను రూ. 49,92,306—00, లక్షలు ఖర్చు చేసి (19) మంది గిరిజన యువకులకు పంపిణీ చేయడమైనది. ఇందులో (9)ట్రాక్టర్లు, (4)టాక్సీజీపులు (6) ఆటో రిక్షాలు : ఈ ట్రాన్స్‌పోర్ట్ వాహనములు కొనుగోలు చేయుటకు ఈ క్రింది విధముగా నిధులను సమకూర్చనైనది.

(1) సబ్సిడీ క్రింద ఒక్కొక్కరికి రూ. 6,000 లు చొప్పున — 1,14,000—00 లు
(2) జాతీయ షెడ్యూల్డు ఆర్థిక అభివృద్ధి సంస్థ (ఎన్.ఎస్.ఎఫ్.డి.సి.) ద్వారా —36,51,748—00 లు
(3) మార్జిన్ మనీ రూ. 9,98,459—00 లు.
(4) ప్రమోటర్స్ కంట్రిబ్యూషన్ —రూ. 1,39,570—00
(5) ఎస్. సి. ఏ. లోన్ —పి. టి. జి. లోన్ —పి. టి. జి. వారికి సబ్సిడీ —88,529—00.


మొత్తం : రూ. 49,92,306—00 లు

కలెక్టర్ అండ్ చైర్మన్
సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ(ఐ. టి. డి. ఏ.)
ఉట్నూరు, ఆదిలాబాద్ జిల్లా.



శ్రీచంద్రబాబు నాయుడు
ముఖ్యమంత్రి

స్వాతంత్ర్యం సిద్ధించి అయిదు దశాబ్దాలు గడిచినప్పటికీ అందరికి విద్య అనేది అందని ద్రాక్షపండు కావడంతో పాటు వ్యక్తి వికాసానికి ముఖ్యమైన విద్యా వ్యవస్థ అనేక సమస్యలను సవాళ్ళను ఎదుర్కొంటున్న తరుణంలో సమస్యలను సవివరంగా సమీక్షించి విద్యా వ్యవస్థలో అవసరమైన మార్పులను తీసుకుని రావడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



శ్రీ దేవినేని వెంకటరమణ
పాఠశాల విద్యాశాఖామాత్యులు

మార్గదర్శనంలో అనేక చర్యలు తీసుకుంటున్నాం. అయితే ప్రభుత్వం వైపు నుంచి ఎంత కృషి చేసినప్పటికి సమాజంలోని అన్ని వర్గాల ప్రజల మద్దతు కూడా ఉండటం ఆశించిన మార్పును తీసుకొని రావడానికి సాధ్యమవుతుంది. స్వామి వివేకానంద అన్నట్టుగా చీకటిని తిడుతూ కూర్చునేకంటే ప్రయత్నించి ఒక చిరు దీపాన్ని వెలిగించడం మంచిదన్న విషయాన్ని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకుని తమ సహాయ, సహకారాలను అందజేయాల్సిందిగా కోరుతున్నాం.

30వ అంతర్జాతీయ చలన చిత్రోత్సవ సంబరాలకు హాజరవుతున్న మీరందరూ ప్రభుత్వ సదాశయాన్ని సహృదయంతో అర్థం చేసుకుని విద్యా వ్యవస్థలో తీసుకుని రావాల్సిన ప్రగతిశీలమైన మార్పులపై సహాయ సహకారాలను అందజేయాల్సిందిగా సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

గత మూడు సంవత్సరాల కాలంలో ప్రభుత్వం సాధించిన విజయాలను, తీసుకున్న ముఖ్యమైన విధాన నిర్ణయాలను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

* రాష్ట్ర వార్షిక బడ్జెట్‌లో 14.00 కోట్ల రూపాయల కేటాయింపు.
* కోట్ల రూపాయలు మంజూరు అయిన డి.పి.ఇ.పి. పథకాన్ని 19 జిల్లాలకు విస్తరించడం జరిగింది.
* 250 కోట్ల రూపాయల ఖర్చుతో 25 వేల పాఠశాల భవనాలను నిర్మించాలని లక్ష్యంగా నిర్ణయించాం.
* 102 కోట్ల రూపాయల వ్యయంతో 7.50 కోట్ల పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయాలని లక్ష్యంగా నిర్ణయించాం.
* పదవ ఆర్థిక సంఘం అందజేసిన 59 కోట్ల రూపాయల నిధులతో అన్ని పాఠశాలలకు తాగునీటి సౌకర్యం కల్పించాలని నిర్ణయించాం.
* రాష్ట్రంలో ఇప్పటి వరకూ 1,38,000 విద్యా కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది.
* రాష్ట్రంలో కొత్తగా 4,897 కొత్తగా పాఠశాలలను ప్రారంభించడం జరిగింది.
* బి.ఇడి., టి.టి.ఐ.లలో కంప్యూటర్ కోర్సులను ప్రారంభించాం.
* 142 పాఠశాలల్లో కంప్యూటర్ విద్యను ప్రారంభించడం జరిగింది.
* గత కొన్ని సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న 67వేల ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయడం జరిగింది.
* పాఠశాలలోని విద్యార్థుల ఆరోగ్య పరీక్షలను నిర్వహించడానికి ప్రతి పాఠశాలకు రెండు వేల రూపాయలను కేటాయించడం జరిగింది. బోధన పరికరాల కోసం 500 కోట్ల రూపాయల కేటాయింపు.
* విద్యాశాఖ కార్యక్రమాలపై క్యాలండర్ విడుదల.

జైహింద్ - జై జన్మభూమి

దేవినేని వెంకటరమణ
పాఠశాల విద్యాశాఖామాత్యులు,
ఆంధ్రప్రదేశ్

> **ఒక్కో సినిమాకు ఒక్కో బేనర్ మార్చినా బాపు-రమణల కాంబినేషన్‌లో నిర్మించిన చిత్రాల్లో మొదటిది 'సాక్షి'. తర్వాత వారి కీర్తి పతాకను, బుద్ధిమంతుడు, అందాల రాముడు,' ముత్యాలముగ్గు, మిస్టర్ పెళ్ళాం, పెళ్ళిపుస్తకం చిత్రాలు సినీవినీలాకాశంలో ఎగురవేశాయి.**

అందించారు.

తన భాగస్వామ్యంలో 'అనురాగం' చిత్రాన్ని నిర్మించిన డి. రామానాయుడు వారి అబ్బాయి 'సురేష్' పేరిట సురేష్ ప్రొడక్షన్స్ స్థాపించి తొలి ప్రయత్నంలో 'రాముడు-భీముడు'తో విజయఢంకా మ్రోగించి 'ప్రేమనగర్'తో తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారు. డి. రామానాయుడు పలు భాషల్లో వంద చిత్రాలదాకా నిర్మించి 'రామానాయుడు స్టూడియోస్'ను ప్రతిష్ఠాత్మకంగా నిర్మించారు.

విశిష్ట దర్శకులు ఎల్.వి. ప్రసాద్ లక్ష్మి ప్రొడక్షన్స్ పేరిట 'ఇలవేల్పు' ఆ తరువాత 'ఇల్లాలు' చిత్రాన్ని నిర్మించారు. ఎక్కువగా ఆయన హిందీ చిత్రాలే నిర్మించారు. రిపబ్లిక్ ప్రొడక్షన్స్ పేరిట నిర్మాత సీతారాం పెళ్ళి సందడి, బొబ్బిలి యుద్ధం చిత్రాలు అందించారు.

'మాబాబు' చిత్రంతో నిర్మాతగా రంగప్రవేశం చేసిన డి.వి.యస్. రాజు 'డి.వి.యస్. పిక్చర్స్' పతాకంపై మంగమ్మ శపథం, గండికోట రహస్యం, తిక్క శంకరయ్య, జీవనజ్యోతి వంటి పలు చిత్రాలు నిర్మించారు. జయరామిరెడ్డి 'ధర్మపత్ని' చిత్రాన్ని రెడ్డి అండ్ కో పేరుతో నిర్మించారు.

వేస్ట్ ఫిలిం రాజుగా పేరొందిన జి.వి.యస్. రాజు 'అమ్మమాట, ఆడజన్మ' వంటి చిత్రాలు నిర్మించారు.

పింజల సుబ్బారావు 'పి.యస్.ఆర్. పిక్చర్స్' పేరిట 'రణభేరి, పేదరాసిపెద్దమ్మ కథ, లక్ష్మీపూజ, త్రిలోక సుందరి, సీతాకళ్యాణం, లక్ష్మికటాక్షం మొదలైన చిత్రాలు నిర్మించగా వారి అబ్బాయిలు నాగేశ్వరరావు పి.ఎస్.ఆర్. పేరిట (జ్వాల) ఆనందరావు, బాలాజీ పేరిట కొన్ని చిత్రాలు నిర్మించారు. జయరామిరెడ్డి 'ధర్మపత్ని' చిత్రాన్ని రెడ్డి అండ్‌కో పేరుతో నిర్మించారు.

నటుడు రచయిత బాలయ్య ప్రారంభించిన అమృత ఫిలింస్ నిర్మించిన చిత్రాల్లో బహుమతి పొందిన 'చెల్లెలి కాపురం' ఆణిముత్యం వంటిది.

ప్రముఖ నటుడు రచయిత ఎం. ప్రభాకర రెడ్డి నిర్మించిన చిత్రాల్లో టాప్ "పండంటి కాపురం".

గౌతమీ బేనర్‌లో రామబ్రహ్మం (నిర్దోషి, ఆలీబాబా నలభైదొంగలు) తారకరామా పతాకంపై ఎ. పుండరీకాక్షయ్య శ్రీకృష్ణావతారం, ఆరాధన మొ॥ చిత్రాలు అందించారు.

ఒక్కో సినిమాకు ఒక్కో బేనర్ మార్చినా బాపు-రమణల కాంబినేషన్‌లో నిర్మించిన చిత్రాల్లో మొదటిది 'సాక్షి'. తర్వాత వారి కీర్తి పతాకను, బుద్ధిమంతుడు, అందాల రాముడు, ముత్యాలముగ్గు, మిస్టర్ పెళ్ళాం, పెళ్ళిపుస్తకం చిత్రాలు సినీవినీలాకాశంలో ఎగురవేశాయి.

కృష్ణంరాజు సోదరుడు సూర్యనారాయణరాజు నిర్మాతగా 'అమరదీపం, కృష్ణవేణి, తాండ్రపాపారాయుడు, బొబ్బిలిబ్రహ్మన్న' చిత్రాల్ని గోపీకృష్ణ పతాకంపై అందించారు.

రామ అరంగణ్ణల్ నిర్మాతగా కె. బాలచందర్ దర్శకత్వంలో అంతులేని కథ, మరో చరిత్ర చిత్రాల్ని ప్రేక్షకులు ఆదరించారు.

నిజజీవితంలోనూ సినీ జీవితంలోనూ సక్సెస్‌ఫుల్ పెయిర్‌గా పేరొందిన కృష్ణ-విజయనిర్మల, కృష్ణ సోదరులు హనుమంతరావు, ఆదిశేషగిరిరావు నిర్మాతలుగా పద్మాలయా పతాకంపై మోసగాళ్లకు మోసగాడు, అల్లూరి సీతారామరాజు వంటి విశిష్ట చిత్రాల్ని విజయ కృష్ణా మూవీస్ పతాకంపై విజయనిర్మల దర్శకత్వంలో దేవదాసు, మీనా, హేమాహేమీలు మొ॥ చిత్రాల్ని అందించారు.

కొన్ని డబ్బింగ్ చిత్రాలు అందించిన నిర్మాత ఎస్.గోపాలరెడ్డి భార్గవ్ ఆర్ట్ ప్రొడక్షన్స్ పేరిట 'ముక్కుపుడక, మంగమ్మగారి మనవడు, ... వంటి యెన్నో చిత్రాలు అందించారు. ఎం. అర్జున రాజు రోజా మూవీస్‌పై రెండు చిత్రాలు 'వేటగాడు, కొండవీటి సింహం' నిర్మించారు.

అభిరుచిగల నిర్మాత కె. మురారి-నరసింహం నాయుడు నిర్మాతగా యువచిత్ర పతాకంపై 'సీతామాలక్ష్మి, గోరింటాకు, శ్రీనివాసకళ్యాణం, త్రిశూలం, నారీనారీ నడుమ మురారి, సీతారామ కళ్యాణం వంటి చిత్రాల్ని అందించారు.

నిర్మాత వాకాడ అప్పారావు, దర్శకులు కోడి రామకృష్ణ 'లలిత కళాంజలి' పేరిట పాలకొల్లులో ఒక నాటక సంస్థ స్థాపించారు. అదే పతాకంపై చిత్ర నిర్మాణ సంస్థ స్థాపించి' ఇంటి దొంగ, అత్తగారూ స్వాగతం, అత్త మెచ్చిన అల్లుడు' చిత్రాల్ని నిర్మించారు.

విజయలక్ష్మి ఆర్ట్స్ పేరిట టి. త్రివిక్రమరావు యన్.టి.ఆర్‌తో, చిరంజీవితో విజయవంతమైన చిత్రాలు నిర్మించారు.

అలాగే గోపీ ఆర్ట్‌మూవీస్ పేరిట చలసానిగోపీ, దేవి ఫిలింస్ పేరిట కె. దేవీవరప్రసాద్ అటు రామారావుతోనూ యిటు చిరంజీవితోనూ విజయవంతమైన చిత్రాలు నిర్మించారు.నిర్మాత తమ్మారెడ్డి కృష్ణమూర్తి రవీంద్ర ఆర్ట్స్ పతాకంపై 'ధర్మదాత, లక్షాధికారి,

1950లో బి నాగిరెడ్డి, సాహితీవేత్త, రచయిత చక్రపాణి కలసి 'విజయావారి' పేరిట తొలి చిత్రం 'షావుకారు' నిర్మించారు. వినోదం, విజ్ఞానం వ్యాపారం యీ మూడింటి సమ్మేళనంతో విజయపథాన పాతాళభైరవి, మిస్సమ్మ, మాయాబజార్, జగదేకవీరుని కథ, గుండమ్మకథ చిత్రాల్ని తీసారు.

బంగారు గాజులు' వంటి చిత్రాలు నిర్మించారు. ప్రస్తుతంవారి అబ్బాయి దర్శకులు భరద్వాజ చరిత చిత్ర పతాకంపై చిత్రాలు నిర్మిస్తున్నారు. బాబూ మూవీస్ పతాకంపై ఆదుర్తి సుబ్బారావు దర్శకత్వంలో నిర్మాత సి. సుందరం మనసులు పేరిట (మంచి, మూగ తేనె, కన్నె) చిత్రాలు నిర్మించగా పూర్తిగా కొత్త వారితో 'తేనెమనసులు' తీసిన ఘనతవారిదే !

రామోజీరావు ఉషాకిరణ్ మూవీస్ స్థాపించి నిర్మించిన చిత్రాలన్ని విరివిగా బహుమతులు పొంది ప్రశంసలు పొందటమేకాక ఆర్థికంగా ఘన విజయాల్ని సాధించాయి. (మయూరి, ప్రతిఘటన) శ్రీకాంతిచిత్ర, అన్నపూర్ణ సినీ చిత్ర పతాకంపై నిర్మాత క్రాంతికుమార్, శారద, స్వాతి, సర్దార్ పాపారాయుడు మొదలగు చిత్రాలు నిర్మించాడు.

దాసరి నారాయణరావును, కోడిరామకృష్ణను దర్శకులుగా పరిచయం చేసిన కె. రాఘవ ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్ పేరిట యెన్నో చిత్రాలు నిర్మించారు. (తాతా మనవడు మొ॥).

మొదట్లో కొన్ని డబ్బింగ్ చిత్రాలు నిర్మించి, రేడియో ద్వారా చిత్రాలకు పబ్లిసిటీ యిచ్చిన కె.ఎస్. రామారావు క్రియేటివ్ కమర్షియల్స్ పేరిట ఛాలెంజ్, రక్షకుడు, అభిలాష వంటి యెన్నో చిత్రాలు తీసి, బహుమతి పొందిన 'మాతృదేవోభవ' చిత్రాన్ని నిర్మించారు.

ఒకప్పటి నటుడు ఏడిద నాగేశ్వరరావు పూర్ణోదయా పతాకంపై నిర్మించిన అన్ని చిత్రాలు ఇటు ప్రజా ప్రశంసలతోపాటు అటు ప్రభుత్వ ప్రశంసలు అందుకున్నాయి. (స్వాతిముత్యం, సాగరసంగమం, శంకరాభరణం, సితార మొ॥)

సత్యచిత్ర పతాకంపై వచ్చిన చిత్రాల్లో సూపర్‌హిట్ 'అడవిరాముడు'. దర్శకుడు దాసరి నారాయణరావు 'తారకప్రభు' పతాకంపై యెన్నో చిత్రాలు అందించారు. వాటిల్లో మరువలేని మణిపూసలు శివరంజని, మేఘసందేశం, బహుదూరపుబాటసారి.

నటుడు మురళీమోహన్‌వారి సోదరుడు కిషోర్ నిర్మాతగా జయభేరి సంస్థ పేరిట తీసిన చిత్రాలన్నిట్లో 'ఓ తండ్రి తీర్పు' కు ప్రభుత్వ ప్రశంసలు లభించాయి.

'శ్రీనాథ్' పతాకంపై ఆలపాటి రంగారావు కొన్ని చిత్రాలు నిర్మించారు. మాగంటి రవీంద్రనాథ్‌చౌదరి నిర్మాతగా విజయబాపినీడు దర్శకత్వంలో శ్యామ్‌ప్రసాద్ ఆర్ట్స్ నిర్మించిన చిత్రాల్లో పేర్కొనదగినవి 'మగమహారాజు, గ్యాంగ్ లీడర్'. ఆ రోజుల్లో మధు ఫిలిమ్స్ పేరిట పి. మల్లికార్జునరావు 'మంచి కుటుంబం' నిర్మించారు.

విశ్వశాంతి విశ్వేశ్వరరావు బేనర్ ఏదయినా నిర్మించిన హిట్ చిత్రాలలో కంచుకోట, నిలువుదోపిడీ, పెత్తందార్లు, దేశోద్ధారకులు ఉన్నాయి. దర్శకత్వం వహించిన ప్రయోగాత్మక చిత్రాలలో తీర్పు - మార్పు', 'నగ్నసత్యం', 'హరిశ్చంద్ర' కీర్తి, కాంత, కనకం ఉన్నాయి.

హాస్యనటుడు చలం రమణ చిత్ర పతాకంపై (బుల్లెమ్మ, బుల్లోడు) పద్మనాభం రేఖా అండ్ మురళి ఆర్ట్స్ పతాకంపై (దేవత) ఎన్నో చిత్రాలు నిర్మించారు.

లక్ష్మీ ఫిలింస్ పతాకంపై ఎస్.ఆర్. అనూరాధా దేవి (శ్రీవారి ముచ్చట్లు) విజయమాధవీ పతాకంపై వడ్డే రమేష్ (కటకటాల రుద్రయ్య, విశ్వనాథ నాయకుడు) చాలా చిత్రాలు నిర్మించారు. కౌముదీ పేరిట ఎమ్.ఎస్. రెడ్డి చిత్రాలు నిర్మించగా (కోడెనాగు వ॥) వారి అబ్బాయి శ్యాంప్రసాద్ రెడ్డి యం.ఎస్. ఆర్ట్స్ పేరిట చిత్రాలు నిర్మించారు (అంకుశం).

కె. రాఘవేంద్రరావు, కృష్ణమోహన్ సోదరులు ఆర్.కె. ఎసోసియేట్స్ (అపూర్వ సహోదరులు) చిరంజీవి సోదరులు నాగబాబు అంజన ప్రొడక్షన్స్ (ముగ్గురు మొనగాళ్ళు) అల్లు అరవింద్ గీత ఆర్ట్స్ వారితో కలిసి కొన్ని, వైజయంతీ మూవీస్ అశ్వనీదత్ (దాదాపు అన్ని హిట్ చిత్రాలే జగదేకవీరుడు-అతిలోకసుందరి, ఆఖరిపోరాటం) తో కలసి కొన్ని నిర్మించారు. వి.యం.సి. దొరస్వామి రాజు చిత్రాల్లో ఆయనకు పేరు తెచ్చేవి సీతారామయ్య గారి మనువరాలు, అన్నమయ్య.

వైజయంతీ మూవీస్‌పై అశ్వనీదత్ జగదేకవీరుడు-అతిలోకసుందరి, ఆఖరిపోరాటం వంటి ఎన్నో చిత్రాలు అందించారు. నిర్మాతలు పూర్ణాచంద్రరావు (పాపం పసివాడు) జి. బాబు (ఇల్లాలు, ఇల్లాలు కోరికలు) మొ॥ నిర్మించారు. నవత పతాకంపై నిర్మాత కృష్ణంరాజు పంతులమ్మ, అమెరికా అమ్మాయి, నాలుగు స్తంభాలాట మొ॥ నిర్మించారు. విజయభట్ మూవీస్‌పై నిర్మాత యన్.యన్. భట్ తోడూ నీడా, భలే రంగడు, విచిత్ర జీవితం మొ॥ నిర్మించారు.

మేకప్ రంగంలో పేరొందిన జయకృష్ణ మనవూరి పాండవులు, రావు గోపాలరావు మొ॥ అందించారు. అన్నపూర్ణ పతాకంపై కాట్రగడ్డ ప్రసాద్ పోలీస్ భార్య, ప్రాణదాత మొ॥ చిత్రాలు నిర్మించారు. గీతచిత్ర ఇంటర్నేషనల్ పతకాంపై నిర్మాతలు శివరాజు, వెంకట్రాజు పవిత్రబంధం మొ॥ నిర్మించారు.

నటుడు సత్యనారాయణ రమాఫిలింస్ పతాకంపై ఆయన సోదరుడు కె. నాగేశ్వరరావు నిర్మాతగా 'అడవిరాజా, కొదమసింహం, బంగారు కుటుంబం' చిత్రాల్ని అందించారు. సూపర్‌గుడ్ ఫిలింస్‌పై ఆర్.బి. చౌదరి, ఎడిటర్ మోహన్ ఎం.ఎల్. ఆర్ట్ మూవీస్ పేరిట, ఎం.ఎం. రత్నం సూర్యమూవీస్ పేరిట, శివలెంక కృష్ణప్రసాద్, శ్రీదేవి మూవీస్ పేరిట చిత్రాలు అందించారు. ఇంకా చిత్రాలు నిర్మించిన వారిలో ప్రముఖులు టి. సుబ్బరామిరెడ్డి (స్టేట్ రౌడి) ఛటర్జీ - ముఖర్జీ సోదరులు కుమార్జీ, విజయచందర్, డా॥ డి.వి.యన్. రాజు, సానాయాదిరెడ్డి, మహేంద్ర, కళ్యాణ్, యస్. వెంకటరత్నం (యమగోల), కొన్ని చిత్రాలు అందించారు.

అచ్చిరెడ్డి, కృష్ణారెడ్డి మనీషా ఫిలింస్ (యమలీల) రవికిషోర్ స్రవంతి ఆర్ట్స్ (లేడీస్ టైలర్) కెమెరామన్ ఎస్. గోపాలరెడ్డి దుర్గా ఆర్ట్స్, శివప్రసాద్‌రెడ్డిగారి కామాక్షి ఆర్ట్ మూవీస్ కాస్ట్యూమ్స్ కృష్ణ అమ్మా ఆర్ట్స్, చదలవాడ సోదరుల అనూరాధ ఫిలింస్ డివిజన్ రామలింగేశ్వరరావు రాంప్రసాద్ ప్రొడక్షన్స్, రాశి మూవీస్ నరసింహారావు డైరెక్టర్ రాంగోపాల్‌వర్మ సంస్థ వర్మ క్రియేషన్స్ కృష్ణవంశీ సంస్థ ఆంధ్రా టాకీస్, నాగార్జున మొదలెట్టిన గ్రేట్ యిండియా ఎంటర్‌టైనర్స్, మోహన్‌బాబు నిర్మాణ సంస్థ లక్ష్మీ ప్రసన్న పిక్చర్స్ (పెదరాయుడు) మొ॥ యెన్నో సంస్థలు యీనాడు చిత్ర నిర్మాణంలో వున్నాయి. ఎందరో సినీస్రష్టలు! అందరూ అభినందనీయులే.

(మనవి : ఏ చిత్ర నిర్మాణ సంస్థనైనా పై వ్యాసంలో ఉదహరించకపోతే అది కేవలం యాదృచ్ఛికమేకానీ ఉద్దేశపూర్వకంగా జరిగింది కాదని గ్రహించగోర్తాను) ■

హాస్యనాభుడు కదా, పొట్ట కదిలిస్తే నవ్వులు రాల్తాయి



(సీనియర్ హాస్య నటుడు పద్మనాభం అనుభవాలు జ్ఞాపకాలు....)

కడప జిల్లా సింహాద్రిపురంలో 1931 ఆగస్టు 20న పుట్టాన్నేను. మా ఊళ్లో ఉన్న 'టెంట్' సినిమా హాల్లో సినిమాలు చూస్తూ - ఆ సినిమాలో పాత్రల్ని అనుకరించడం, ఆ పాటలు, పద్యాలు పాడుతూండడంతో ఊళ్లో వారంతా సంతోషించేవారు. 'ద్రౌపది వస్త్రాపహరణం', 'భక్త ప్రహ్లాద' 'సుమంగళి' - 'దేవత' చిత్రాల పాటలు, హెచ్.ఎం.వి. రికార్డులు, కపిలవాయి రామనాథ శాస్త్రిగారి పాటలు తిరిగి నేను పాడి వినిపిస్తూంటే, నాకు అందరూ డబ్బులిచ్చేవారు. 1937లో - నా ఆరోయేట శ్రీకృష్ణుడుగా చింతామణిలో వేషం వేశాను. అయిదో తరగతితో చదువు ఆగిపోయింది. నా చిన్నాన్న సుదర్శనంగారు, మా అవ్వ సుబ్బమ్మతో కలిసి పొద్దుటూరు వచ్చేశాం. వచ్చింది నా చదువుకనే! కాని నాకా దృష్టే లేదు. కృష్ణ ప్రేమ సినిమా 40 సార్లు చూశాను. భానుమతి, అద్దంకి శ్రీరామమూర్తిగారి పాటలు, పద్యాలు పాడుతూ అనుకరించేవాణ్ణి. భక్త పోతన 50 సార్లు చూశాను. నాగయ్యగారి పాటలు పద్యాలు పాడి అనుకరించేవాణ్ణి. కన్నాంబగారి "చండిక" చూశాను. ఎల్లాగైనా వీరందరినీ కలవాలని, చూడాలని తాపత్రయం మొదలయింది. 1943లో మద్రాస్ వచ్చాను. ఓ సైకిల్ మీద తిరుగుతూ, ఈ పాటలు, పద్యాలు వినిపిస్తూ - డబ్బులు ప్రోగు చేసుకుంటూ కాలం గడిపేవాణ్ణి. నేను మొట్టమొదట కలసిన ఆర్టిస్టు 'కన్నాంబ', నన్ను పాడమన్నారు, పాడేశాను. తరువాత వారి చేత్తో అన్నం పెట్టారు నాకు. కడారు నాగభూషణంగారికి చెప్పారు నా పాట సంగతి. ఆవాళ 'పాదుకా పట్టాభిషేకం' షూటింగ్‌లో ఉన్నారప్పుడు. అందరూ నా పాట వినడం, మంచి స్టారవుతాడీ అబ్బాయి అనడం మాత్రం జరిగింది. అద్దంకి, సి.యస్.ఆర్., దాసరి కోటి రత్నం, కె. రఘురామయ్య, కన్నాంబగార్ల సమక్షంలో పాడాను. అందరూ ఆశీర్వదించారు. 'పాదుక'లో ఓ కోరస్‌లో పాడే ఛాన్సు తగిలింది చివరికి. జెమినీలో రికార్డు చేశారు. నన్ను అక్కడ లింగం సుబ్బారావు చూశాడు. గూడవల్లి రాంబ్రహ్మంగారికి పరిచయం చేశాడు. నెలకు 40 రూపాయలు ఇచ్చి 'మాయలోకం'లో రాజకుమారుడుగా నటింప చేశారు. సి.యస్.ఆర్. బాలుడుగా ఉన్న పాత్ర నేను వేశాను. ఎ.ఎన్.ఆర్. రాకుమారుడు వేషం వేశాడీ చిత్రంలో. ఆ తర్వాత వరసగా చిత్రాలు వచ్చాయి. తొలిదశ బాల్యదశగా గడిచింది. యోగివేమన, త్యాగయ్య, నారదనారది, వింధ్యరాణి, రాధిక - భక్త సిరియాళ చిత్రాలన్నీ బాల్యదశలోనే నటించాను.

1949లో ఎల్.వి.ప్రసాద్, తాతినేని ప్రకాశరావు గారి ఆశీస్సులతో 'షావుకారు', చిత్రంలో అవకాశం దొరికింది. నాగిరెడ్డి - చక్రపాణి గారు నిర్మాతలు. ఎన్టీఆర్‌తో నాకు తొలిచిత్రం ఇది. నిజానికి గుర్తింపు కె.వి. దర్శకత్వం వహించిన పాతాళ భైరవి చిత్రం ద్వారా వచ్చింది. నేపాళ మాంత్రికుని శిష్యునిగా నటించాను. ఆ సంస్థలో మూడేళ్లు పనిచేశాను. ఓ కమెడియన్‌గా నిలబడిపోయాను. 1964లో రేఖా అండ్ మురళి ఆర్ట్స్ పేర చిత్ర నిర్మాణ సంస్థ ప్రారంభించి దేవత, పొట్టిప్లీడర్, శ్రీశ్రీశ్రీ మర్యాద రామన్న నిర్మించాను. మర్యాద రామన్నతోనే యస్.పి. బాల సుబ్రహ్మణ్యాన్ని గాయకుడుగా తొలిసారి పరిచయం చేశారు మా మ్యూజిక్ డైరెక్టర్ కోదండపాణి. 1968లో శ్రీరామకథ నిర్మించడమే కాకుండా దర్శకత్వం కూడా వహించాను. 1970లో కథానాయిక మొల్ల తీశాను. బంగారు నంది పొందాను. నటుడుగా సంపూర్ణమైన తృప్తి ఇచ్చే పాత్రలు పోషించాను.

మాలో జ్ఞానదీపం వెలిగించి, ప్రతి షాట్‌లోనూ తానాశించిన ఎఫెక్ట్ మాలో తీసుకు వచ్చేందుకు ఎంత కష్టపడేవారో గూడవల్లి రాంబ్రహ్మం గారు.... అలా మెరుగుపెట్టే నాలో నటుణ్ణి పైకి తెచ్చారాయన. నన్ను 'రాస్కెల్' అని ముద్దుగా పిలిచేవారు ఆయన. ఒకే కుటుంబ సభ్యులం మేమంతా అనిపించేది. ప్రేమానురాగాలు ఎక్కువ, పెద్దలంటే గౌరవం ఉండేది. నటుడన్నా - దర్శకుడన్నా - గంధర్వాంశ గలవాళ్లనే వారాయన. ఆర్ట్ డైరెక్టర్సంద రినీ మయ మాయగాళ్లనేవారు. ఉద్యానవనాలు, అంతఃపురాలు, స్టూడియోలో ఎంత కళాత్మకంగా నిర్మించేవారో చూస్తూ ఆనందించే వారాయన. టి.వి.ఎస్. శర్మ, యస్.వి.యస్. రామారావు, శేఖర్ వంటి కళాదర్శకుల్ని రామనాథ్, రహ్మాన్ వంటి కెమేరా విజర్డుని, మంగయ్య, హరిబాబు, భద్రయ్య వంటి మేకప్ ఆర్టిస్టుల్ని మరచిపోలేం. వాళ్లంతా వారి వారి ప్రొఫెషన్స్‌లో మాకు దైవసమానంగానే తోచేవారు. ఆ రోజుల్లో డ్రామా ఉండేది కథల్లో. అందరికీ నచ్చేవి అవి. పైగా ఏదో నీతి ఉండేదా కథల్లో. అవి నిజమైన వినోదాన్ని ఇచ్చేవి. ఇప్పుడు వస్తున్న చిత్రాల్ని వాటితో ఎల్లా పోలుస్తాం? సన్నివేశాలే హాస్యం కలిగించే చిత్రాలు. అది ఎంతో సహజత్వంతో కనిపించేది. పరమానందయ్య శిష్యుల కథలో, ఎన్టీఆర్, కె.ఆర్. విజయ, ఎంత సహజమైన హాస్యం కనబరిచారు ?

ఆ రోజులలో ప్రతి సన్నివేశం హాస్య రసభరితంగా తీర్చిదిద్దేవారు. ఆర్టిస్టును బట్టి కామెడీ ట్రాక్ మోల్డ్ చేసేవారు. ఎంత చేసినా కమెడియన్‌కు హీరో ఇమేజ్ రానేరాదు. కమెడియన్ ప్రధానంగా పొట్టి ప్లీడర్, శ్రీశ్రీశ్రీ మర్యాద రామన్న తీశాను. హీరో ఇమేజ్ ఇవ్వలేదు ఆ చిత్రాలు నాకు. ఆజన్మ బ్రహ్మచారి చిత్రం కూడా అంతే ! అందుకే ప్రతి కమెడియన్ పదిమందినీ నవ్వించడానికి వందసార్లు చస్తూండాల్సిందే ! అదే అతని జీవితం ! మూడు, నాలుగు వందల చిత్రాల్లో నటించి, చిత్రాలు నిర్మించి, డైరెక్ట్ చేసి చివరికి తెలుసుకున్న సత్యం - ఈ చిత్రసీమలో సెంటిమెంట్స్ ఉండవని. ■

తెరవెనుక రాగసఖి వేషమూ మారింది

ఎస్.బి. శ్రీరామమూర్తి

సినిమా సంగీతం అనగానే చాలామందికి పాటలు తప్ప మరేవీ గుర్తుకురావు. కానీ నేపథ్య సంగీతం కూడా సినిమా సంగీతంలో భాగమే, ప్రధాన అంశమే. ఆ మాట కొస్తే నేపథ్య సంగీతం విషయమే ముందర చెప్పుకోవాలి పాటల కన్నా కూడా. ఇదే మాటని నొక్కి వక్కాణించారు ఇటీవలే, ప్రసిద్ధ సినీ గాయకులు, సంగీత దర్శకులు బాలసుబ్రహ్మణ్యంగారు. పాటకి సంగీతం సమకూర్చడం అంటే ఒక ఫ్రేమ్‌లో ఇమిడ్చినట్టుగానూ, అదే నేపథ్య సంగీతం కంపోజ్ చెయ్యడం అంటే పక్షి స్వేచ్ఛగా విహరించినంత ఫ్రీడమ్ ఉంటుందని ఆయన అభిప్రాయం వెలిబుచ్చారు. ఎందుకంటే పాటకు ట్యూన్ తయారు చేయడం కన్నా, ఒక సీన్‌కుసరైన నేపథ్య సంగీతం సమకూర్చడం చాలా క్లిష్టమైనది. అంతేకాదు, ఇది మిక్కిలి శ్రమ, ఓర్పు, నేర్పు, కాల వ్యవధితో కూడిన పని. ఇంత ప్రాముఖ్యం గల నేపథ్య సంగీతాన్ని, తెర వెనకనే ఉండిపోవడం వల్ల చాలామంది విస్మరిస్తూ ఉంటారు. తగిన గుర్తింపును ఇవ్వరు.

కానీ నేపథ్య సంగీతం తెరవెనుక ఉండిపోయినా, అది నిర్వహించే బాధ్యత అపారమైనది. ఎంత చక్కటి సినీ సమీక్షలలో కూడా సాధారణంగా దీని ప్రసక్తే కనిపించదు. ఇంతటి విశేష ప్రాధాన్యం గల నేపథ్య సంగీతం గురించి కొంతవరకైనా తెల్సుకోవడం ఎంతైనా అవసరం.

నేపథ్య సంగీతం అసలు ఎలా పుట్టింది? ఇది ఈ నాటిది కాదు. చలన చిత్రాలు ఉద్భవించిన నాటినుంచీ - అంటే మూగ చిత్రాల కాలం నుండీ- ఈ నేపథ్య సంగీతం వాడుకలో ఉంది. సినిమా హాల్లో తెరముందు ఒక ప్రత్యేక స్థానంలో కూర్చుని 'ఆర్కెస్ట్రా పార్టీ' వారు వాయించేవారు. కానీ, ఆ సంగీతం చాలా విధాల ఉపయోగించేది. ప్రొజెక్టర్ చేసే యాంత్రికమైన రణగొణధ్వనిని అణిచేందుకూ మాటా మంతీ లేని మూగబొమ్మల బోర్‌నుంచి ప్రేక్షకులను రక్షించడానికీ, వారి దృష్టిని ఇతరత్రా పోకుండా తెరవైపు మరలించడానికీ - ఇలాగ ఎన్నో బహుళ ప్రయోజనాలను సాధించేది ఆదిలోని నేపథ్య సంగీతం! హాలు యజమాని తాహతు బట్టి ఒకే సినిమాకు ఒక్కొక్క హాలులో వేరు వేరు రకాల సంగీతం వినబడే ప్రమాదం ఉండేది. అంతేగాక ప్రతిరోజా ఆర్కెస్ట్రా పార్టీ వారు ఒకే స్థాయిలో వాయించలేకపోవడం ఇబ్బంది కూడా ఉంది. అప్పటికప్పుడు ప్రతి ఆటకీ సినిమాని అనుసరించి వాయించడం వల్ల, మరి కొన్ని మానవ సహజమైన ఇబ్బందులు కలిగేవి.

కానీ శబ్ద చిత్రాల రాకతో ఈ బాధ తొలగిపోయింది. మాటలు, పాటలు, సంగీతం అన్నీ చిత్రంతో సహా ఫిలిం మీదనే రికార్డు అయే ఏర్పాటు రావడంతో చలనచిత్రానికి ఇన్నాళ్ల నుంచి ఎదురు చూసిన పరిపూర్ణత, సాంకేతిక నైపుణ్యం లభించాయి. 'మల్టీ ఛానల్ మిక్సర్' వంటి అత్యంత ఉపయోగకరమైన సాంకేతిక పరికరాల రాకవల్ల శబ్ద గ్రహణ శాఖలో చక్కని అవకాశాలు కలిగాయి. దానితో పాటు నేపథ్య సంగీత స్థాయి సాంకేతికంగా చాలా పెరిగింది.

నేపథ్య సంగీతాన్ని అధ్యయన పరంగా విశ్లేషించేటప్పుడు ముఖ్యంగా రెండు తరహాలుగా విభజిస్తారు. మొదటిది సింక్రోనస్ రకం. అంటే సన్నివేశాలను అనుసరించి సాగేది. రెండోది ఎసింక్రోనస్ రకం. ఇది మామూలు ధోరణిలో కాకుండా, ప్రయోగాత్మకంగా ఉంటుంది. మనం సాధారణంగా వ్యాపార ధోరణిలో నిర్మించే చిత్రాల్లో వినేది మొదటి రకం సంగీతం. సంఘటనలను, సన్నివేశాలను ఆధారం చేసుకుని, భావోద్రేకాన్ని, రసపుష్టినీ కలిగించడానికి ప్రయత్నించే సంగీతం ఇది. దాదాపుగా సినిమా రిలీజ్ డేట్ నిర్ణయం అయిపోయాక, రెండు మూడు రాత్రుళ్లు హడావుడిగా కష్టపడి. సంగీత దర్శకుడు సమకూర్చే నేపథ్య సంగీతం ఇది. నిర్మాతల హడావుడి, చిత్రరంగంలో స్పీడ్, పోటీలే దీనికి ప్రధాన కారణాలు. కానీ స్క్రిప్టు దశలోనే ఈ నేపథ్య సంగీతం గురించి కూడా చక్కని ప్లానింగ్ చేసే దర్శక నిర్మాతలు లేకపోలేదు. అటువంటి సందర్భాలలోనే నేపథ్య సంగీతాన్ని కల్పనాత్మకంగానూ, కళాత్మకంగానూ తీర్చిదిద్దే

అవకాశం లభిస్తుంది. కళాభిమానం గల దర్శకులైతే ఈ విషయంలో ఆది నుంచీ తగిన శ్రద్ధాసక్తులు కనబరుస్తారు. సింక్రోనస్ పద్ధతిలో కూడా వినూత్న ప్రయోగాలు చేసిన దర్శక నిర్మాతలు మనకి తెలుగు సినిమాలలో కూడా కనిపిస్తారు. బంగారు పంజరం చిత్రానికి ఎస్. రాజేశ్వరరావుగారు సమకూర్చిన సంగీతం ఎటువంటి శ్రోతలనైనా రంజింపచేస్తుంది. నిర్మాతల అభిరుచి కూడా ఇందుకు ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు. దీనికి తార్కాణంగా పై చిత్రంలో ఒక సన్నివేశాన్ని పేర్కొనవచ్చు. వేణు, నీలను వివాహం చేసుకుని ప్రతి రాత్రి ఆమెకు చదువు చెప్తాడు. ఆమెకు అక్షరాభ్యాసం చేస్తున్న సన్నివేశంలో నేపథ్యంలో హార్మోనియం మీద సంగీతంలో నేర్చుకునే తొలిపాఠాలు సరిగమల రూపంలో మనకి వినిపిస్తాయి. తెరపై కనిపించే సన్నివేశానికీ వెనుక వినిపించే సంగీతానికీ ఎంతో చక్కని సాదృశ్యం కనిపిస్తుంది. ఆ చిత్రంలో టైటిల్ మ్యూజిక్ దగ్గర్నుంచి, చివరివరకూ ఇలాంటి ఎన్నో చక్కని విశేషాలున్నాయి. వినగలిగే చెవి, ఆస్వాదించగల అభిరుచి ఉండాలి మరి. అలాగే సుడిగుండాలు చిత్రం లోని విశిష్టమైన నేపథ్య సంగీతం. గంభీరమైన ఇతివృత్తం, చక్కని ఆలోచనాత్మకమైన నేపథ్య సంగీతం, ఆ చిత్రానికి పెట్టని హంగులు. శ్రీ కె.వి. మహదేవన్ కంపోజ్ చేసిన కొన్ని సంగీత ఖండికలు, సన్నివేశానుగుణమైన సంగీతం ఎంతో నేర్పుతో, ఓర్పుతో చేసినది. కుమారుడు తప్పిపోయిన రాత్రంతా, ఆవేదనతో జడ్జి ఆరు బయటనే గడిపిన సన్నివేశం దాని వెనువెంటనే వచ్చే సన్నివేశాలలో వినబడే సంగీతం ఉన్నత స్థాయికి చెందినది. సమస్త లలిత కళలకూ కూడలి అయిన చలన చిత్రంలో నేపథ్య సంగీతం ఎంత అపురూపంగా వాడాలో ఈ చిత్రం చాలా మటుకు నిరూపిస్తుంది. గతంలో పెండ్యాల వంటి కొంత మంది నైపుణ్యం గల సంగీత దర్శకులు తాము దర్శకత్వం వహించిన చిత్రాల్లో ఎంతో ప్రతిభను కనపరిచారు. రమేష్‌నాయుడు గారిని కూడా ఈ సందర్భంలో గుర్తు చేసుకోక తప్పదు. నేపథ్య సంగీతం సమకూర్చేటప్పుడు చక్కని వాద్య సమ్మేళనం, శాస్త్రీయ సంగీతం మేళవించి వీరు వినిపించే వారు. అలాంటి విశేష చిత్రాల కోవలో మేఘ సందేశం వంటి చిత్రాలను ప్రత్యేకంగా పేర్కొనాలి. నేపథ్య సంగీతం విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబరిచే దర్శకుల కోవలోకి, కె. విశ్వనాథ్, జంధ్యాల, బాపు, వంశీ ప్రథములుగా నిలుస్తారు.


ఇక ఎసింక్రోనస్ తరహాకి చెందిన సంగీతం మన తెలుగు చిత్రాలలో అరుదనే చెప్పాలి. పాత్రల సంభాషణలు లేకున్నా, సన్నివేశాన్ని ప్రేక్షకుల హృదయానికి సూటిగా హత్తుకుపోయేటట్లు చేస్తుంది ఎసింక్రోనస్ సంగీతం. 'థీమ్ మ్యూజిక్' రికరింగ్ రిథమ్ వంటివి ఈ రకం సంగీతంలో భాగాలు. మామూలుగా మనం చూసే వ్యాపార సరళి చిత్రాలలో ఒకో సన్నివేశానికి ఒక తరహా సంగీతం అని శాశ్వతంగా నిర్ణయం అయిపోయింది. కానీ పై తరహా సన్నివేశానికి విచిత్రమైన అందాన్ని చేకూర్చటమే దీనిలోని ప్రత్యేకత. విడిగా ఆ సంగీత ఖండిక విన్నప్పుడు ఎటువంటి భావం కలిగినా సన్నివేశంతో పాటు చూస్తూ విన్నప్పుడు మాత్రం వేరొక కొత్త భావాన్ని కలుగు జేయటమే ఎసింక్రోనస్ సంగీతంలోని ముఖ్యోద్దేశం. ఇలాంటి చిత్రాలు చాలా ఆకర్షణ కలిగిస్తాయి. థీమ్ మ్యూజిక్ అంటే ఒక కథా చిత్రంలో పలుసార్లు వివిధ సన్నివేశాల వెనుక వినవచ్చే సంగీత ఖండిక అని స్థూలంగా చెప్పవచ్చు. ఈ థీమ్ మ్యూజిక్ ఒకోసారి వాద్య సమ్మేళనంతోనూ, ఒకోసారి గాత్ర సమ్మేళనంతో (కోరస్‌తో) రూపొందించవచ్చు. దీనివల్ల చిత్రం మొత్తానికి ఒకసమగ్రత ఏర్పడుతుంది. సంగమ్, బంగారు పిచుక, శ్రీ కనక మహాలక్ష్మి రికార్డింగ్ డ్యాన్ ట్రూప్, ఇరుమలర్‌గళ్, వీడు, చెమ్మీన్ మొ॥ చిత్రాలలో థీమ్ మ్యూజిక్‌ను వినియోగించి వింత అందం చేకూర్చిన ఉదాహరణలు ఉన్నాయి.

రికరింగ్ రిథమ్ థీమ్ మ్యూజిక్ లాంటిదే అయినప్పటికీ అన్ని వేళలా ఇది సంగీత వాద్యాల సమ్మేళనమే కానక్కరలేదు. కేవలం ఒక్క తాళ వాద్యమైనా కావచ్చు. దీని ప్రయోజనం కూడా వేరుగా ఉంటుంది. ఇది ప్రేక్షకులకు వినిపించినప్పుడల్లా, వారు గడిచిపోయిన సన్నివేశాల తాలూకు అనుభూతులు తిరిగి పొందుతారు. ఎక్కడైతే పాత సన్నివేశాలను, వాటి తాలూకు భావావేశాలను ప్రేక్షకుల మనసులలో తిరిగి కల్గించాలని దర్శకుడు భావిస్తాడో, అలాంటి ప్రదేశాలలో ఈ రికరింగ్ రిథమ్ ను తిరిగి తిరిగి వినిపిస్తారు చిత్ర దర్శకులు, సంగీత దర్శకులు. దీన్ని కళాత్మకంగానూ, సున్నితంగానూ వాడినపుడు ఇది ప్రేక్షకుల హృదయాలలో కల్గించే అపారమైన ప్రభావం చెప్పనలవి కాదు. ఇలాంటి ప్రయోగాలు మన ప్రాంతీయ భాషా చిత్రాలలో అరుదనే చెప్పాలి.

నేపథ్య సంగీతం చాలా ప్రతిభావంతమైనది. కేవలం వాద్యాల సమ్మేళనంతో క్షణాలలో ఎడారినీ, మరు క్షణంలో నందనవనాన్నీ తలపింపచేయవచ్చు. అంతేకాదు, తెరపైన కథాగమనం సాగుతున్నప్పుడు అనివార్యమైన రక రకాల షాట్స్ మధ్య గల జంప్ జెర్క్‌ని కప్పి వేస్తుంది ఈ నేపథ్య గానం. అలాగే ఒకోసారి నిశ్శబ్దం కూడా ఎంతో గొప్ప ఎఫెక్ట్ కల్గిస్తుంది. (సైలెన్స్ ఈజ్ ది లీడెస్ట్ విష్పర్ అన్నట్లు) ఇదే సూత్రం అన్ని సస్పెన్స్ చిత్రాలోనూ వాడటం జరుగుతోంది నేటికీ.

ఏది ఏమైనా మన ప్రాచీన కాలపు 18 రీళ్ల సినిమాకి 20 రీళ్ల సంభాషణలుండే చిరకాలపు అలవాటు పోవాలి. సినిమా దృశ్య ప్రధానమైనది. కాకపోతే అది తెరమీద కనిపించే రంగస్థల నాటకమే అవుతుంది. ఒక్క అడుగైనా సంభాషణ లేని ప్రదేశం ఉండకపోతే, నేపథ్య సంగీతానికి చోటెలా కలుగుతుంది? సంగీత దర్శకులు కష్టపడి కంపోజ్ చేసిన నేపథ్య సంగీతం ప్రేక్షకులకు ఎలా వినబడుతుంది? కాబట్టి చిత్రంలోని సన్నివేశాలను కేవలం సంభాషణల వల్ల మాత్రమేగాక, చక్కని భావ స్ఫోరకమైన విజువల్ షాట్స్ ద్వారా వ్యక్తీకరించడానికి ప్రయత్నిస్తే అలాంటి ఆదర్శప్రాయమైన నిజమైన సినిమా స్క్రిప్టుని తయారు చేసుకోగల్గితేనే, చక్కని నేపథ్య సంగీతం మన సినిమాలలో కూడా వినిపించే అవకాశం కలుగుతుంది. సంగీత దర్శకులు మరింత కళాత్మకంగా స్వర కల్పన చేసి వినూత్న ప్రయోగాలు చేసుకోటానికి వీలు కల్గుతుంది. అప్పుడే చలన చిత్ర కళకు అసలు అర్థం ఏర్పడుతుంది. ఆనాడే నేపథ్య సంగీతం విలువ స్థాయి పెరుగుతాయి.


మన భారతీయ సంగీత వాద్యాలలో ఎంతో చక్కని, సున్నితమైన ఎఫెక్ట్ తేగలిగేవి ఎన్నో ఉన్నాయి. సితార్, సారంగి షహనాయి, సంతూర్ మొదలైనవి. ఇవి గాక పాశ్చాత్య వాద్యాలలో కూడా వైబ్రోఫోన్, గ్జయిలోఫోన్, డబుల్ బేస్, హార్ప్ లాంటివి ఉన్నాయి. ఇటువంటి అతి తక్కువ వాద్యాలతోనే అత్యుత్తమ సంగీతం వినిపించవచ్చు. ఏది ఏమయినా ఎప్పుడూ కొత్త దనానికి తగిన ప్రయత్నం చేసినప్పుడే ఏ కళ అయినా రాణిస్తుంది. ■



నా స్మృతివీచికలో...

ఎన్నటికీ తరగని సిరిమల్లె పరిమళాలు కొన్ని మొరటుదనాల నాటు పోకడలు మరిన్ని

నండూరి రామమోహనరావు



'మాలపిల్ల'

> ప్రపంచంలో జరిగే దుర్మార్గాలే సినిమాలలో చూపిస్తున్నారు. ఎటొచ్చీ సినిమాలలో దుర్మార్గాలను చాలా ఆకర్షణీయంగా చూపిస్తున్నారు. వాటిని అంతగా మితిమీరిన రీతిలో చూపించడం వల్ల వాటిపట్ల ప్రేక్షకుల మనస్సులు మొద్దుబారిపోతున్నాయి.

తెలుగు సినిమాలలో మీకు బాగా నచ్చినవి ఏవి అని అడిగితే, నేను తడుముకోకుండా గబగబ చెప్పగలిగినవి పది, పన్నెండుకంటే ఎక్కువ వుండవనుకుంటాను. మరి కొంచెం ఆలోచించి చెప్పమంటే ఇంకొక పది పదిహేను సినిమాలను ఆ జాబితాకు చేరుస్తాను. ఇది మరీ బడాయి అనిపించవచ్చుగాని, అది మాత్రం నిజం.

తెలుగులో మొదటి టాకీ 1931లో వెలువడిన హెచ్ ఎం రెడ్డిగారి భక్త ప్రహ్లాద. ఆనాటి నుంచి కడచిన 67 ఏళ్లలో ఏ మూడువేల పై చిలుకో తెలుగు సినిమాలు వచ్చాయనుకుంటే, వాటిలో బహుశా మూడు నాలుగువందల కంటే ఎక్కువ నేను చూసి వుండను. ఎక్కువ భాగం 1970లకు ముందు చూసినవే. ఆ తర్వాత నుంచి సినిమాలు చూడడం బాగా తగ్గిపోయింది. ఈ మధ్య మరీని. ఏడాదికి మూడు నాలుగు సినిమాలకు మించి చూసే ఓర్పు, ఓపిక తగ్గిపోయింది. సినిమాలలో వచ్చిన మార్పు ఒక కారణం. వయస్సు తెచ్చిన మార్పు మరొక కారణం. వయస్సు పైబడుతున్నకొద్దీ సినిమాలపై ఆసక్తి తగ్గిపోతోంది. దానికి తోడు అభిరుచులలో తేడా వచ్చేస్తుంది. దేశకాల పాత్రలకు తగినట్టుగా అభిరుచులు మారిపోతూ వుంటాయి. కొత్త తరం వారిని ఉద్దేశించి తీసే సినిమాలు పాతతరం వారిని ఎంటర్‌టెయిన్ చేయడం మానేస్తాయి.

నా మట్టుకు నాకు 1980ల నుంచి వస్తున్న సినిమాలలో చాలా అరుదుగా తప్ప ఆసక్తి కలిగించినవి ఆట్టే లేవు. అసలు లేవని చెప్పనుగాని, చాలా అరుదు. ఆప్తులైనవారు చాలా బాగుంది చూడండని సలహా (ఆప్తవాక్యం) ఇచ్చినప్పుడో, డైరెక్టరు పేరు ప్రతిష్ఠలను బట్టి, నటీనటులను బట్టి, ఇతివృత్తాన్ని బట్టి, చూడాలనిపిస్తేనో తప్ప సినిమాలు చూడడం తటస్థించడం లేదు.

ఉదాహరణకు ఇప్పుడు వస్తున్న సినిమాల ఇతివృత్తాలన్నీ ఒకే మూసలో పోసినట్టే వుండడం గమనించవచ్చు. ఒక పరమ దుర్మార్గుడు; వాడు ధనదాహంతోనో, సెక్సు దాహంతోనో, దురంతాలపై దురంతాలు చేస్తూ పోవడం, వాడిని హీరో చివరికి హతమార్చడమో, చట్టానికి అప్పగించడమో- ఇదే ఇతివృత్తాన్ని అటు తిప్పి ఇటు తిప్పి కొద్దిపాటి తేడాలతో మళ్ళీ మళ్ళీ సినిమాలు తీస్తున్నారు. వాటిలో చూపించే దుర్మార్గాలు మన సమాజంలో జరగడంలేదని కాదు. రోజూ పత్రికలలో వార్తలు చూస్తూనే వున్నాము. సినిమాలలో చూపించే దుర్మార్గాలే ప్రపంచంలో జరుగుతున్నాయి; ప్రపంచంలో జరిగే దుర్మార్గాలే సినిమాలలో చూపిస్తున్నారు. ఎటొచ్చీ సినిమాలలో దుర్మార్గాలను చాలా ఆకర్షణీయంగా చూపిస్తున్నారు. వాటిని అంతగా మితిమీరిన రీతిలో చూపించడం వల్ల వాటిపట్ల ప్రేక్షకుల మనస్సులు మొద్దుబారిపోతున్నాయి; ముఖ్యంగా టీనేజర్ల మనస్సులు బ్రూటలైజ్ అయిపోతున్నాయి. వాటిపట్ల జనంలో ఎటువంటి ప్రతిస్పందన కలగాలో అటువంటి ప్రతిస్పందన కలగడంలేదు. ఆ దుర్మార్గాలను కూడా ఎంటర్‌టెయిన్‌మెంటుగా తీసుకుని ఆనందించే పరిస్థితి ఏర్పడుతోంది. నిజమే; ప్రతి సినిమాలోను చివరికి విలన్

చట్టానికి దొరికిపోవడమో, చిత్ర హింసకు గురై దారుణంగా చనిపోవడమో జరిగి మొత్తంమీద ధర్మం జయించినట్టు, అధర్మం ఓడిపోయినట్టు చూపిస్తున్నారు. కాని, చూసేవారికి అలా అనిపించదు. నిజానికి ఇప్పటి మన సినిమాలలో ధర్మం ఎప్పుడు జయిస్తోంది? న్యాయం ఎలా గెలుస్తోంది?

హీరో ఒంటరిగా నిరాయుధుడై విలన్ ఇంటికి వెళతాడు. అక్కడ పది, పదిహేనుమంది సాయుధులైన గూండాలు హీరోమీద పడతారు. పది నిమిషాలసేపు స్టంటు పద్ధతిలో పోరాటం జరుగుతుంది. జుట్టు చెదరకుండా, బట్టలు నలగకుండా హీరో అందరినీ వరసగా చితకబాదుతాడు; లేదా చంపేస్తాడు. విలన్‌ని కూడా చావగొట్టకుండా వూరుకుంటే, అంతా అయిపోయాక పోలీసులు వచ్చి విలన్‌ని అరెస్టు చేస్తారు. చంపేస్తే మాత్రం, ఇక బావుండదని చట్టానికి హీరో లొంగిపోతాడు. నూటికి 99 సినిమాలలో కొద్దిపాటి వెరైటీతో ఇదే ఫార్ములా.

అసలు, సినిమా ప్రారంభం కావడమే అయిదు నిమిషాల ఫైట్‌తో ప్రారంభమవుతుంది. హీరోయిన్ ఒంటరిగా ఎక్కడికో వెడుతూ వుంటుంది. అయిదారుగురు రౌడీలు ఆమెను అటకాయిస్తారు. హీరో వచ్చి వారిని చితకబాది ఆమెను కాపాడతాడు. వెంటనే ఆమె అతడిని ప్రేమించేస్తుంది. ప్రేమించీ ప్రేమించగానే ఆమె ఊహలో

అసంభవమైనదాన్ని సంభవమైనదిగా చూపించడం దర్శకుని చేతిలోపని కనుక, వాస్తవ ప్రపంచంలో అసంభవమైనది సినిమా ప్రపంచంలో సంభవమవుతోంది. అంటే ఒక్క వ్యక్తి ఇరవైమంది గూండాలను ఒకేసారి చావగొట్టగలిగితే ధర్మం జయిస్తుంది, అధర్మం ఓడిపోతుంది. అది ఇటీవలి ప్రతి తెలుగు సినిమా నుంచి జనం నేర్చుకునే నీతి

యుగళగీతంతో కూడిన "యుగళ డాన్స్" సీను ప్రారంభమవుతుంది. ఆ డాన్సు ఫిజికల్ ఫిట్‌నెస్ కోసం చేసే ఎక్సర్‌సైజ్ పద్ధతిలో వుంటుంది తప్ప డాన్సులా వుండదు. ఆమె వెనక ఒకే రకం డ్రెస్సుతో పది మంది స్త్రీలు, అతని వెనక పది మంది ఒకేరకం డ్రెస్సుతో పురుషులు డాన్సు అనబడే ఏవో విన్యాసాలు చేస్తూ వుంటారు. అలా ప్రారంభమైన సినిమాలో ప్రతి ఇరవై నిమిషాలకు ఒక ఫైటు, ఒక డాన్సు చొప్పున చివరిదాకా వస్తూనే వుంటాయి.

ఏ సినిమా చూసినా ఇదే పద్ధతి. ఎన్నేళ్లు గడిచినా, ఎన్ని వందల సినిమాలు వచ్చినా ఈ ఫార్ములా మారదు. అయితే ఎంత విపరీతంగా హింసని, దుర్మార్గాన్ని చూపిస్తే అంత వెరైటీ. ఎంత అతిగా సెక్సు భంగిమల్ని చూపిస్తే అంత ఆకర్షణ. ఆఖరుకి హీరో, హీరోయిన్‌ల డాన్స్ దృశ్యాలలో రతి క్రీడ విన్యాసాలు కూడా సర్వసామాన్యమై పోయాయి. ఇవన్నీ టీనేజర్ల మీద ఎటువంటి ప్రభావాన్ని కలగజేస్తాయో వేరే చెప్పనక్కరలేదు. ఆ మాట అంటే "సినిమాలు చూసి జనం చెడిపోతారన్నది వట్టిది. అసలు, జనాన్ని చూసే సినిమాలు చెడిపోతున్నాయి. మేము కేవలం ఎంటర్‌టెయిన్‌మెంటు కోసమే సినిమాలు తీస్తున్నాము. జనానికి నీతులు బోధించడానికి, సంఘాన్ని మరమ్మతు చేయడానికి కాదు, అది మా పని కాదు. ఆ మాటకొస్తే మన ప్రబంధాలలో రతి వర్ణనలకంటే, దేవాలయాలపై బూతు బొమ్మలలోకంటే ఎక్కువ సెక్సు మన సినిమాలలో వుందా? వాటిని గౌరవిస్తున్నప్పుడు, సహించి వూరుకుంటున్నప్పుడు మన సినిమాలని ఎందుకు నిరసించడం?" అని నిర్మాతలు ఎదురు ప్రశ్న వేస్తారు. నిజమే మరి. ఈ ఎదురు ప్రశ్నకు ఎదురు సమాధానం చెప్పడం కష్టమే. మన ప్రబంధాలు కొన్నింటిలో మితిమీరిన శృంగార వర్ణనలున్నాయి. జనం పవిత్రంగా భావించి సందర్శించే దేవాలయాల స్తంభాలపై విపరీత భంగిమలతో సహా రతిక్రీడల శిల్పాలున్నాయి. కాని, వాటిని ఉదాహరణలుగా తీసుకుని సినిమాలలో మితిమీరిన, సందర్భశుద్ధిలేని శృంగార సన్నివేశాలను, భంగిమలను సమర్థించబూనడం సరికాదు. ఒక వల్గారిటీ మరొక వల్గారిటీకి సమర్థన కాబోదు. సాహిత్యపు మీడియమ్‌కు, సినిమా మీడియమ్‌కు చాలా తేడా వున్నది. సెక్సు లేనిదే జీవితం లేదు; సృష్టీ లేదు, కళా సృష్టీ లేదు. అలాగే సన్మార్గంతో పాటూ ప్రపంచంలో దుర్మార్గమూ వుంది; సృష్టి నుంచి మినహాయించలేము. కాని, వాటిని ఏ దృష్టి నుంచి చూపిస్తున్నాము. ఏ దృక్పథంతో, ఏ అభిరుచితో చిత్రిస్తున్నాము అనేది ముఖ్యం. కేవలం పశు ప్రవృత్తిని రెచ్చగొట్టడానికే అయితే అది సమర్థనీయం కాదు.

ఇంతకీ చెప్పవచ్చింది ఇది: ప్రతి సినిమాలోను చివరికి అధర్మం ఓడిపోతుంది; ధర్మం జయిస్తుంది. కాని ఎప్పుడు? ఎలా? పౌరాణిక చిత్రాలలో చివర్లో దేవుడు దిగివచ్చి దుష్టులను శిక్షించి శిష్టులను రక్షించిన పద్ధతిలో, హీరో ఒక్కడే తాను చెక్కు చెదరకుండా, ఇరవైమంది గూండాలను చావచితకగొట్టినప్పుడు. ఇది వాస్తవ ప్రపంచంలో సాధ్యం కాదని అందరికీ తెలుసు. అది అసంభవమని తెలుసు. అయినా అది సినిమాలో కనుక, అసంభవమైనదాన్ని సంభవమైనదిగా చూపించడం దర్శకుని



పాతాళభైరవి ఎన్నటికీ పాతబడని ఒక ఆల్‌టైమ్ క్లాసిక్. మాంత్రికుడుగా ఎస్వి రంగారావు, తోటరాముడుగా ఎన్‌టి రామారావుల నటన, ఘంటసాల మధుర సంగీతం, పింగళి నాగేంద్రరావు మాటలు, పాటల సాహిత్యం, మార్కస్ బార్ట్లే ఫోటోగ్రఫీల ఇంద్రజాలంతో దర్శకుడు కె.వి. రెడ్డి ఒక అపూర్వ స్వప్నలోకం సృష్టించారు.

బాపు దర్శకత్వంలో ముళ్లపూడి రచనతో వచ్చిన "ముత్యాల ముగ్గు" మరొక ట్రెండ్‌సెట్టర్. ఆ చిత్రం ఒక కొత్త తరహా విలన్‌ను, ఒక కొత్త తరహా విలనీని తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేసింది. ఆనాటి నుంచి విలన్‌గా రావుగోపాలరావు నటనవంటిది సర్వసాధారణ మైపోయింది.

చేతిలోపని కనుక, వాస్తవ ప్రపంచంలో అసంభవమైనది సినిమా ప్రపంచంలో సంభవమవుతోంది. అంటే ఒక్క వ్యక్తి ఇరవైమంది గూండాలను ఒకేసారి చావగొట్టగలిగితే ధర్మం జయిస్తుంది, అధర్మం ఓడిపోతుంది. అది ఇటీవలి ప్రతి తెలుగు సినిమా నుంచి జనం నేర్చుకునే నీతి.

ఇది నా వ్యక్తిగతాభిప్రాయం మాత్రమే. ప్రపంచం వ్యక్తిగతాభిప్రాయాల దగ్గిర, వ్యక్తిగత అభిరుచుల దగ్గిర ఆగిపోదు. ప్రతి కొత్తతరం కొత్త విలువలను, కొత్త అభిరుచులను సృష్టించుకుంటూ ముందుకుపోతూనే ఉంటుంది. దాన్ని వెనక్కి మరలించడం ఎవరితరం కాదు. ఈ తరం సినిమాలను ఈ తరం జనం చూస్తూనే వున్నారు, ఆదరిస్తూనే వున్నారు. వాటిలో కొన్ని అఖండ విజయం కొన్ని ఖండ విజయం పొందుతూనే వున్నాయి. మొత్తం మీద సినిమా వ్యాపార కళ మూడు పువ్వులు, కనీసం మూడు కాయలుగా వర్ధిల్లుతూనే వుంది.

ఈ ఉపోద్ఘాతాన్ని అలా వుంచి, నాకు నచ్చిన తెలుగు సినిమాల గురించి చెబుతాను. రెండు మూడువేల సినిమాలలో అయిదారు వందలో, ఇంకా తక్కువో చూసి, ఇందులో నాకు నచ్చిన అతి స్వల్ప శాతం చిత్రాలను మాత్రమే పేర్కొన్నంత మాత్రాన, నేను చూడని వాటిలో ఉత్తమ చిత్రాలు లేవని కాని, ఈ జాబితా సమగ్రమైనదని కాని అర్థం చేసుకోరాదు. అన్నిటినీ పేర్కొనడం సాధ్యం కాదు కూడా. జ్ఞాపకం వున్నంతలో కొన్నింటిని మాత్రమే పేర్కొంటున్నాను.

హాలీవుడ్ నుంచి మొట్టమొదటి టాకీ చిత్రం "జాజ్ సింగర్" 1927లో వెలువడింది. ఆ తర్వాత నాలుగేళ్లకు 1931లో "ఆలం ఆరా" హిందీ చిత్రంతో మొదలుపెట్టి వరసగా వివిధ భారతీయ భాషలలో టాకీల నిర్మాణం ప్రారంభమైంది. తెలుగు టాకీలకు 1931 నాటి భక్త ప్రహ్లాద ఒరవడి. రంగస్థలం నుంచి నేరుగా పౌరాణిక నాటకాలు ప్రసిద్ధ నటీనటులు, వారి "స్టేజీ" నటన, పద్యాలు, వాచికం, భాష, ఆహార్యంతో సహా వెండి తెరకెక్కాయి. సైలెంటు సినిమాల స్థానంలో టాకీలు ఒక వింత. లవకుశ, కృష్ణలీలలు, ద్రౌపదీ వస్త్రాపహరణం, ద్రౌపదీ మాన సంరక్షణం, శశిరేఖా పరిణయం(మాయాబజారు), హరిశ్చంద్ర, పాదుక, సతీసావిత్రి మొదలైన పౌరాణిక చిత్రాలదే తొలి రోజులలో పైచేయి. నాటకం అంటే ఏదో ఒక వూళ్లోనే ఏ రెండు మూడు రోజుల పాటో ఆడేది. సినిమాలు అలా కాక, పట్టణాలలో, పల్లెలలో నెలల తరబడి ఆడేవి. దగ్గర పట్టణంలోనో, పల్లెలోనో సినిమా ఆడుతుంటే జనం బళ్లు కట్టించుకుని వెళ్లి ఎగబడి చూసేవారు. ఇప్పుడు ఆ సినిమాలకు చారిత్రక ప్రాధాన్యం తప్ప మరే విలువ లేదు.

క్రమంగా నిర్మాతల దృష్టి సాంఘిక చిత్రాలపైకి మళ్లింది. మొదటి సాంఘిక చిత్రం 1936 నాటి ప్రేమ విజయం. అది ఇప్పుడు కాలగర్భంలో కలిసిపోయింది. గూడవల్లి రామబ్రహ్మం, వైవి. రావు, బి.ఎన్. రెడ్డి వంటి దర్శకులు సాంగిక చిత్రాలకు మార్గదర్శకులు. బ్రాహ్మణ యువకుడు దళిత బాలికను ప్రేమించి వివాహం చేసుకోవడం ఇతివృత్తంగా మాలపిల్ల, వేశ్యావృత్తిని, మద్యపాన వ్యవసనాన్ని ఖండిస్తూ గృహలక్ష్మి, నిరుద్యోగ సమస్యను తీసుకుని వందేమాతరం, జమీందారీ వ్యతిరేకోద్యమానికి చేయూతగా రైతుబిడ్డ, వితంతుపునర్వివాహాన్ని ప్రోత్సహిస్తూ మళ్లీ పెళ్లి, సుమంగళి మొదలైన సంఘ సంస్కరణాత్మక చిత్రాలు ఆ రోజులలో బాగా ప్రజాదరణ పొందాయి. ఇప్పుడు వాటికి కూడా చారిత్రక ప్రాధాన్యం తప్ప మరే విలువ లేదు.

ఇంకొక వైపుకనకతార, చండిక (మాక్‌బేత్), మాయలోకం, ముగ్గురు మరాఠీలు, బాలనాగమ్మ, బాలరాజులాంటి జానపద చిత్రాలు వచ్చేవి. ఇవేవీ కాల పరీక్షకు నిలిచేవి కావు. అవికాక భక్తుల జీవిత కథలను తీసుకుని నిర్మించిన పోతన, త్యాగయ్య, వేమనలాంటి చిత్రాలు వచ్చాయి. వీటిలో ఇప్పటికీ కాస్త చూడదగినవనిపించేవి ఈ మూడే. ఈ మూడింటిలోను నాగయ్య ప్రధాన పాత్రలు ధరించి, అటువంటి శాంతరస ప్రధాన పాత్రలలో తనకు సాటి మరొకరు లేరనిపించుకున్నారు. తిరిగి ఈ మూడింటిలోను నాగయ్య స్వయంగా తీసిన త్యాగయ్య ఇప్పటికీ గొప్ప చిత్రంగా పరిగణించదగింది. తెలుగు టాకీల మొదటి రెండు దశాబ్దాలు హీరో పాత్రధారిగా నాగయ్యకు చెందినవి కాగా, హీరోయిన్ పాత్రలలో కాంచనమాలది అగ్రస్థానం. తెలుగువారి మొదటి గ్లామర్‌క్వీన్ కాంచనమాల.

ఇవన్నీ 1930లు, 1940ల నాటి చిత్రాలు. కాగా తెలుగు సినిమా టెక్నిక్ దృష్ట్యా ఆధునిక యుగంలో అడుగుపెట్టింది 1950ల నుంచే. ఆ దశాబ్దపు ప్రారంభంలో ఒక మైలురాయిలా నిలబడేది విజయావారి షావుకారు. దర్శకుడుగా ఎల్.వి. ప్రసాద్ ప్రతిభ పరిణతి పొందింది కూడా ఆ చిత్రం నుంచే. గ్రామీణ వాతావరణాన్ని చాలా సహజంగా చిత్రించిన షావుకారు ఒక ట్రెండ్ సెట్టర్.

మొదటి రెండు దశాబ్దాలలో వాహినీ సంస్థకున్న విశిష్ట స్థానమే 1950 దశాబ్దంలో విజయా సంస్థకుండేది. ఇంచుమించుగా ఆ దశాబ్దమంతా అత్యుత్తమ చిత్రాలు నిర్మించిన ఘనత నాగిరెడ్డి, చక్రపాణి సంయుక్త సారధ్యంలో ఆ సంస్థదే. పాతాళభైరవి ఎన్నటికీ పాతబడని ఒక ఆల్‌టైమ్ క్లాసిక్. మాత్రికుడుగా ఎస్.వి. రంగారావు,, తోటరాముడుగా ఎన్.టి. రామారావుల నటన, ఘంటసాల మధుర సంగీతం, పింగళి నాగేంద్రరావు మాటలు, పాటల సాహిత్యం, మార్కస్ బార్ట్లే ఫోటోగ్రఫీల ఇంద్రజాలంతో దర్శకుడు కె.వి. రెడ్డి ఒక అపూర్వ స్వప్నలోకం సృష్టించారు.

పాతాళభైరవి తోపాటు విడుదల అయిన వాహినీవారి

మల్లీశ్వరి తెలుగు చిత్రాలలో మరొక ఆల్‌టైమ్ క్లాసిక్. దేవత, స్వర్గసీమ లాంటి చిత్రాలతోఅప్పటికే కళాఖండాల దర్శకుడుగా పేరు పొందిన బిఎన్ రెడ్డి ఆచిత్రంతో మళ్లీ తానే అందుకోలేరేమో అనిపించేటంత ఉన్నత శిఖరాలు చేరుకున్నారు. ఎన్‌టి రామారావు, భానుమతి నటన, రాజేశ్వర రావు సంగీతం, కృష్ణశాస్త్రి పాటల సాహిత్యం, ఘంటసాల, భానుమతి గాన మాధుర్యం, ఆంధ్ర సాహిత్యంలో స్వర్ణయుగంగా భాసించే కృష్ణ దేవ రాయల కాలం నాటి చారిత్రక నేపథ్యంతో కల్పించిన గొప్ప ప్రేమ కథ, ఇవన్నీ కలిసి 'మల్లీశ్వరి'కి ఒక ఉత్తమ కావ్య గౌరవం చేకూర్చాయి.

జానపద చిత్రాలలో పాతాళ భైరవి లాగా సోషల్ కామెడీలలో మిస్సమ్మ, పౌరాణిక చిత్రాలలో మాయాబజారు ఎన్నటికీ పాతబడని క్లాసిక్స్. ఆ రెండు చిత్రాలలోను సావిత్రి నటన అపూర్వం. మాయా బజారులో కృష్ణుడుగా ఎన్‌టి రామారావు, ఘటోత్కచుడుగా ఎస్‌వి రంగారావు ప్రేక్షకుల జ్ఞాపకాలలో శాశ్వత స్థానం సంపాదించుకున్నారు. ప్యూర్ ఎంటర్‌టెయిన్ మెంట్‌కు పరమోదాహరణలైన పాతాళభైరవి, మిస్సమ్మ, మాయాబజారులాంటి చిత్రాలు తెలుగులో అప్పటికీ ఇప్పటికీ రాలేదు, రాబోవు.

సాధారణంగా ట్రాజెడీ చిత్రాలు తీయడానికి నిర్మాతలు సాహసించరు. ప్రేక్షకులకు ముఖ్యంగా కావలసింది ఎంటర్‌టెయిన్‌మెంటు అని, రోజంతా పడిన శ్రమను మరిచిపోవడానికి ఒక వినోద సాధనంగా ప్రజలు ఎంచుకునే సినిమాలో వినోదం బదులు విషాదం అందిస్తే చూడడానికి జనం ఇష్టపడరని నిర్మాతల నమ్మకం. కాని 1940లలో లైలా మజ్ను (చివరిలో ప్రేయసీ ప్రియులు స్వర్గంలో కలుసుకుంటారు) వలె 1950లలో వినోదా వారి విషాదాంత చిత్రం దేవదాసు అపూర్వ విజయం పొందింది. శరత్ చటర్జీ వ్రాసిన ఆ గొప్ప విషాద ప్రేమకథను వేదాంతం రాఘవయ్య తెరకెక్కించిన తీరు, దేవదాసుగా నాగేశ్వరరావు అద్భుత నటన, సుబ్బరామన్ సంగీతం దాన్ని ఒక చిరస్మరణీయ కళాఖండంగా తీర్చిదిద్దాయి. సోషల్ హీరోగా, ముఖ్యంగా ట్రాజిక్ హీరోగా నాగేశ్వరరావుకు శాశ్వత కీర్తి తెచ్చిపెట్టింది దేవదాసు. నాగేశ్వరరావు, సావిత్రి వంటి గ్లామర్ తారల నటన ముందు చాలామందికి స్ఫురించి వుండదుగాని, దేవదాసు కథలో ఒక విలక్షణమైన, ప్రేక్షకుల సానుభూతిని విశేషంగా చూరగొనే ఒక పాత్ర వేశ్య చంద్రముఖి. ఆ పాత్రలో లలిత ఎన్నటికి మరువలేని విధంగా నటించింది. దేవదాసు తాగి వీధిపక్కన పడి వుండగా అతడిని ఆమె తన ఇంటికి తీసుకు వచ్చి సేవచేయడం వంటి సన్నివేశాలు కలకాలం జ్ఞాపకం వుండి పోతాయి.

సినిమాలలో పాటలు కథా కథనానికి అడ్డు తగులుతాయని, అసహజమైనవని, అనవసరమైనవని మొదటినుంచి నమ్ముతున్నవారిలో నేనొకడిని. కానీ సినిమాలలో పాటలే లేకపోతే సినిమా సంగీతం అనే అద్భుతమైన ప్రక్రియ ఉద్భవించి వుండేది కాదు.


కొన్ని సినిమాలలో కొన్ని సన్నివేశాలు అలా చిరకాలం జ్ఞాపకం వుండిపోయేవి వుంటాయి. అటువంటి వాటిలో ఒకటి "పెళ్లి చేసి చూడు"లో అర్థంతరంగా పెళ్లి ఆగిపోతూనే శూన్యంగా మిగిలిపోయిన పెళ్లి పందిరి దృశ్యం దర్శకుని భావుకత్వానికి ఉదాహరణ.

సార్వకాలిక కళాఖండాలలో ఒకటిగా ఎన్నదగిన ఆనాటి చిత్రాలలో మరొకటి భరణీవారి విప్రనారాయణ. రామకృష్ణ దర్శకత్వంలో ఇంచుమించుగా మల్లీశ్వరితో పోల్చదగినంత ఉత్తమ ప్రమాణాలతో వచ్చిన ఆ చిత్రంలో నాగేశ్వరరావు మళ్లీ భక్తుల పాత్రలలో నాగయ్యగారి నటనను జ్ఞాపకం చేసే విధంగా నటించాడు. అలాగే భానుమతి, నాగేశ్వరరావుల నట జీవితాలలో మరొక మైలురాయి అనదగిన చిత్రం బాటసారి. దేవదాసులాగా అదికూడా తెలుగులో వచ్చిన అత్యుత్తమ చిత్రాలలో ఒకటిగా నిలిచిపోతుంది.

పూర్తిగా కొత్త తరహా కథనంతో వచ్చిన మరొక మంచి చిత్రం రామ్‌గోపాల్ వర్మ తీసిన క్షణం క్షణం. సినిమా టెక్నిక్ అంతగా అర్థం చేసుకున్న తెలుగు దర్శకులు అరుదు.

చాలా తర్వాత కాలానికి వస్తే బాపు దర్శకత్వంలో ముళ్లపూడి రచనతో వచ్చిన "ముత్యాల ముగ్గు" మరొక ట్రెండ్‌సెట్టర్. ఆ చిత్రం ఒక కొత్త తరహా విలన్‌ను, ఒక కొత్త తరహా విలనీని తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేసింది. ఆనాటి నుంచి విలన్‌గా రావుగోపాలరావు నటన సర్వసాధారణమైపోయింది. అలాగే బాపు, ముళ్లపూడి, నాగేశ్వరరావు కాంబినేషన్‌లో రూపుదిద్దుకున్న అందాల రాముడు ప్యూర్ ఎంటర్‌టెయిన్‌మెంటుకు ఉదాహరణ. అలాంటిదే మోస్ట్ డిలైట్‌ఫుల్ కామెడిగా ఎన్నదగిన బాపు చిత్రం ఈ మధ్య కాలంలో రాజేంద్రప్రసాద్, ఆమని ఎంతో ఆహ్లాదకరంగా నటించిన మిస్టర్ పెళ్లాం. కాని బాపు దర్శకత్వపు ప్రతిభ అత్యున్నత స్థాయికి చేరిన ఒకేఒక చిత్రం సీతాకళ్యాణం. అది పూర్తిగా దర్శకుడి చిత్రం.

ఆదుర్తి చిత్రాలలో బాగాలేనివి తక్కువ. కాని అన్నిటిలోను ఒకదాన్ని ఎంచుకోవలసి వస్తే ముందుకు వచ్చి నిలబడేది మూగమనసులు. ట్రాజిక్ హీరో, హీరోయిన్లుగా నాగేశ్వరరావు, సావిత్రి తమకు సాటి లేరనిపించుకున్న మరొక చిరస్మరణీయ చిత్రం అది.



భావుకుడైన దర్శకుడుగా అజరామరమైన చిత్రాలు తీసిన ఘనత విశ్వనాథ్‌ది. మూస చిత్రాలతో విసుగెత్తిపోయిన ప్రేక్షకులకు ఆయన శంకరాభరణం ఎడారిలో ఒయాసిస్‌లా ఎదురై నడి వేసవిలో చల్లని వానజల్లులా అలరించింది.

భావుకుడైన దర్శకుడుగా అజరామరమైన చిత్రాలు తీసిన ఘనత విశ్వనాథ్‌ది. మూస చిత్రాలతో విసుగెత్తిపోయిన ప్రేక్షకులకు ఆయన శంకరాభరణం ఎడారిలో ఒయాసిస్‌లా ఎదురై నడి వేసవిలో చల్లని వానజల్లులా అలరించింది. సంగీత ప్రధానమైన ఇతివృత్తం, సోమయాజులు గంభీర నటన, అంతకంటే ఎక్కువగా మంజుభార్గవి నటన స్మృతిపథంలో చిరకాలం నిలిచిపోతాయి. సంగీత విద్వాంసుడైన శంకరశాస్త్రి పట్ల మంజుభార్గవి (ఆమెపాత్ర పేరుజ్ఞాపకం లేదు) మౌన ఆరాధన మళ్లీ దేవదాసు పట్ల చంద్రముఖి ఆరాధనను జ్ఞాపకం చేస్తుంది. బహుశా ఈ ఉపమానం సరైనది కాదేమో. జర్మన్ రచయిత స్టిఫాన్ జ్వీగ్ రాసిన 'ఎ లెటర్ ఫ్రమ్ ఏన్ అన్‌నోన్ వుమన్'లో కథానాయిక ఒక ప్రఖ్యాత రచయితను చివరివరకు అతనికి తెలియకుండానే ప్రేమిస్తుంది. అది భగవంతుని పట్ల భక్తునికి గల ఆరాధనను పోలిన ప్రేమ. శంకరాభరణంలో మంజుభార్గవి ప్రేమోపాసన చూసినప్పుడు జ్వీగ్ కథానాయిక ప్రేమ జ్ఞాపకం వస్తుంది.

విశ్వనాథ్ చిత్రాలన్నీ ఒకే స్థాయిలో వున్నాయని చెప్పనుకాని, శుభలేఖ, సాగర సంగమం, శ్రుతి లయలు, స్వాతిముత్యం, మరీ ముఖ్యంగా స్వర్ణకమలం తెలుగు చలన చిత్ర కళకు అమూల్యాలంకారాలు.

చాలాకాలం తర్వాత ఒక గొప్ప చిత్రం చూసిన అనుభవం క్రాంతికుమార్ తీసిన సీతారామయ్యగారి మనుమరాలు చూసినప్పుడు కలిగింది. పూర్తిగా కొత్తదనం, చివరి వరకు సస్పెన్సుతో కూడిన కొత్త సంవిధానంతో నడిచిన ఇతివృత్తాన్ని దర్శకుడు చిత్రించిన తీరు ఒక ఎత్తు; నాగేశ్వరరావు తన వయస్సుకు తగిన పాత్రలో అత్యంత సహజంగా నటించిన తీరు ఒక ఎత్తు.

అలాగే పూర్తిగా కొత్త తరహా కథనంతో వచ్చిన మరొక మంచి చిత్రం రామ్‌గోపాల్ వర్మ తీసిన "క్షణం క్షణం". సినిమా టెక్నిక్ అంతగా అర్థం చేసుకున్న తెలుగు దర్శకులు అరుదు. దాదాపు ఆయన అన్ని చిత్రాలలోను సినిమా టెక్నిక్‌పై మాస్టరీ కనిపిస్తుంది. కానీ అన్నీ ఒకేస్థాయిలో లేవు. క్షణ క్షణం లాంటి చిత్రాన్ని మళ్లీ వర్మ కూడా తీయలేకపోవచ్చు.

సినిమాలలో పాటలు కథా కథనానికి అడ్డు తగులుతాయని, సినిమా టెక్నిక్‌కు పాటలు వ్యతిరేకమైనవని, అసహజమైనవని, అనవసరమైనవని మొదటినుంచి నమ్ముతున్నవారిలో నేనొకడిని. ఇప్పటికీ అదే నా నమ్మకం. కాని, సినిమాలలో పాటలే లేకపోతే సినిమా సంగీతం అనే అద్భుతమైన ప్రక్రియఉద్భవించి వుండేది కాదు. సినిమా సంగీతంతో మొత్తం భారతీయ సంగీతమే సుసంపన్నం కావడం పరోక్షంగా కలిగిన మేలు.

తెలుగు సినిమాలలో మధురాతి మధురమైన పాటలు కొన్నింటిని గబగబ పేర్కొనమంటే స్వర్గసీమలో ఓహోహో పావురమా (భానుమతి), షావుకారులో ఏమనెనే చిన్నారి ఏమనెనే (ఘంటసాల), పలుకవేలనే చిలుకా (బాల సరస్వతి) పాతాళభైరవిలో ఎంత ఘాటు ప్రేమయో (ఘంటసాల, లీల), మల్లీశ్వరిలో పిలచిన బిగువటరా, మనసున మల్లెల మాలలూగెనే, ఎందుకే నీకింత తొందరా (భానుమతి) అందాల ఓ మేఘమాలా (ఘంటసాల, భానుమతి), విప్రనారాయణలో చూడుమదే చెలియా (ఏఎం రాజా) మిస్సమ్మలో బృందావనమది అందరిదీ (ఏఎం. రాజా), రోజులు మారాయిలో ఏరువాకా సాగారో (జిక్కీ), దేవదాసులో జగమే మాయా (ఘంటసాల), దొంగరాముడులో రారోయి మాయింటికి(జిక్కీ), మాయాబజారులో లాహిరి లాహిరి (ఘంటసాల, లీల), బంగారు పిచికలో ఓహోహో బంగారు పిచికా (ఎస్.పి బాలసుబ్రహ్మణ్యం), ముత్యాల ముగ్గులో ముత్యమంతా పసుపు (సుశీల)... ఈ జాబితాను ఇలా చాలాసేపు పొడిగించవచ్చుగాని, ఎక్కడో ఒక చోట ఫుల్ స్టాప్ పెట్టాలి కనుక ఇంతటితో ముగిస్తాను.

అన్నట్టు ఇటీవలి చిత్రాలలో వచ్చిన పాటలలో నాకు చాలా ఇష్టమైనది రోజాలోని "చిన్ని చిన్ని ఆశ... (చిత్ర). పైన పేర్కొన్న పాటలు నా దృష్టిలో ఎన్నటికీ పాతబడనివి. మళ్లీ మళ్లీ వినాలనిపించేవి. వాటికోసం, వాటి సన్నివేశాలకోసం ఆ చిత్రాలను మళ్ళీ మళ్ళీ చూడాలనిపిస్తుంది. ఈ మధ్య వస్తున్న చాలా చిత్రాలలో వినవస్తున్నది సంగీతం కాదు; కేవలం ధ్వని కాలుష్యం.

సుమారు ఏడు దశాబ్దాల చరిత్ర కలిగిన తెలుగు సినిమా రంగాన్ని గబగబా సింహావలోకనం చేస్తే, వెనుకటి తరానికి చెందిన ఒక ప్రేక్షకుని మనస్సులో మెదిలిన వ్యక్తిగతాభిప్రాయాలకు అక్షరరూపం ఈ వ్యాసం. ఇదొక లౌడ్ థింకింగ్. అంతకన్నా దీనికి విలువలేదు. ఇది సమగ్రమైన దృశ్యం కాదు, కావడానికి వీలులేదు. ఏ ఒక్క వ్యక్తి దృక్కోణం సర్వ సమగ్రం కాబోదు కదా? ■

ఎంతో ఎదిగిన చంటి

నిర్మాత డి. రామానాయుడు విజయవంతమైన ఎన్నో చిత్రాలు తీసిన ప్రొడ్యూసర్. ఆయన తన కుమారుడు వెంకటేశ్‌ని హీరోగా పరిచయం చేసినప్పుడు అతను గొప్ప స్టార్ అవుతాడని మాత్రం ఎవరూ ఊహించలేదు. కానీ వెంకటేశ్ స్టార్‌గానే కాదు విలక్షణమైన నటుడుగా ఎదిగాడు.

ఒక హీరో నటించిన చిత్రాలలో ఇరవై ఐదు శాతం విజయవంతమైతే ఒడిదుడుకులు వచ్చినా అతని చిత్రం జీవితం కొనసాగుతూ వుంటుంది. అలాంటిది వెంకటేశ్ నటించిన చిత్రాలు డెబ్బయ్ ఐదుశాతం వరకు విజయవంతమయ్యాయి.

అయితే వెంకటేశ్ దీపం వుండగానే ఇల్లు చక్కపెట్టుకుందాం అనుకొని వుంటే వచ్చిన ప్రతి చిత్రం ఒప్పుకుని ఉండేవాడు. కానీ సంస్థ ఏదయినా, దర్శకుడెవరైనా, అతనికి ఒక్కటే - ముందుగా చూసేది కథ - అందులో తన పాత్ర. అన్నీ నచ్చితేనే ఒప్పుకుంటాడు.

వెంకటేశ్ నటించిన చిత్రాలలో బ్రహ్మపుత్రుడు, బొబ్బిలి రాజా, కూలీ నంబర్ వన్, చంటి, చినరాయుడు, స్వర్ణకమలం, సుందరకాండ, ప్రేమించుకుందాం రా!, సూర్యవంశం, పవిత్రప్రేమ, పెళ్లి చేసుకుందాం, ఇంట్లో ఇల్లాలు - వంటింట్లో ప్రియురాలు, క్షణ క్షణం, గణేష్, ప్రేమ, సూర్య, ప్రేమంటే ఇదేరా, రాజా - చిత్రాలు విజయం సాధించాయి. యాంటీ సెంటిమెంట్ చిత్రాలలో సహజంగా హీరోలు నటించరు - ప్రేక్షకులు రిసీవ్ చేసుకోలేరు అనే భయంవల్ల, కానీ, వెంకటేశ్ అలా కాదు అతనికి నచ్చితే తప్పకుండా ఆ పాత్ర చేయడానికి ఒప్పుకుంటారు.

ఇమేజ్ చట్రంలో ఇమడని నటుడు. వివాదాలకు దూరంగా పనిలో నిమగ్నమయ్యే తత్త్వం ఆయనది. ■



వీరంగం నుంచి వలపు బాటలకు



టి. కృష్ణ స్కూలు నుండి వచ్చిన మరో హీరో రాజశేఖర్. చిన్న హీరోగా చిత్ర రంగ ప్రవేశం చేసిన రాజశేఖర్‌కి, నట జీవితంలో చెప్పుకోదగ్గ చిత్రాలు అతి తక్కువ కాలంలో లభించాయి. 'అంకుశం', 'మగాడు', 'తలంబ్రాలు' వంటి పలు చిత్రాలు రాజశేఖర్‌కు మంచి పేరు తెచ్చి పెట్టాయి. ఆదర్శ భావాలుగల యువకుడి పాత్రల్లో టి. కృష్ణ చిత్రాలు అతనికి గుర్తింపుని తెస్తే, హీరోయిన్స్‌తో ఆడుతూ పాడే హీరోగా, కె. రాఘవేంద్ర రావు 'అల్లరి ప్రియుడు' చిత్రంలో ఆయనను మలిచారు. 'అక్కమొగుడు' చిత్రంలో మెకానిక్ పాత్ర మహిళా ప్రేక్షకులలో కొత్త ఇమేజ్‌ని సృష్టించింది. అంకుశం' చిత్రంలో నిజాయితీపరుడైన పోలీస్ ఆఫీసర్‌గా రాజశేఖర్ నటన ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. నిజ జీవితంలో డాక్టరై యాక్టర్‌గా మారిన రాజశేఖర్ స్వతహాగా మద్రాసునివాసి కావడం వల్ల తెలుగు భాషని స్పష్టంగా మాట్లాడలేకపోవడం వల్ల అతని కెరీర్‌లో వాయిస్‌కి డబ్బింగ్ చెప్పించవలసి వచ్చినా పాత్రకు మాత్రం పూర్తి న్యాయం జరిగేది. అది రాజశేఖర్ అదృష్టం, దురదృష్టం అని కూడా కొందరంటారు. రాజశేఖర్‌కి డబ్బింగ్ చెప్పే సాయికుమార్ హీరో కావడంతో - అతనికి కొంత ఇబ్బంది కరమైన పరిస్థితులు ఎదురయ్యాయి. అదే సమయంలో ఆయన నటించిన చిత్రాలు ఊహించిన స్థాయిలో సక్సెస్‌లు పొందలేక పోవడంతో కొంత ఇబ్బంది వచ్చింది. మొదట్లో రాజశేఖర్ ఒకే తరహా పాత్రలకే పరిమితమౌతారని అంతా అనుకున్నా, క్రమంగా వచ్చిన కొన్ని చిత్రాలు ఆ ఇమేజ్‌ని తుడిచేసాయని చెప్పొచ్చు. ■

సరసం... విరసం సినిమా - పత్రిక సంసారం



గౌతమ్

సినిమాలను, వాటిలోని విశిష్టతను, సాహిత్య విశేషాలను విశ్లేషించి ప్రజలకందించడానికి 'పత్రికలు' అవసరమయ్యాయి. అప్పుడున్న దినపత్రికలు (ఆంధ్రపత్రిక) మాసపత్రికలు (భారతి), వారపత్రికలు (కృష్ణా పత్రిక) తప్ప పూర్తిగా సినిమాల కోసం వేరే పత్రికలు లేవు. ఈ పత్రికల్లో సినిమాలపై విమర్శలకు ఓ పేజీ కేటాయించేవారు.

సినిమా నిర్మాణం మద్రాస్‌లోనే రావడంతో దానితో ముడిపడివున్న అన్ని అనుబంధ కార్యకలాపాలు మద్రాస్‌లోనే జరగవలసి వచ్చేది. సినిమా వార్తలకోసం ప్రత్యేకంగా ఓ పత్రిక వుండడం అవసరమనిపించింది ఇంటూరి వెంకటేశ్వర రావుగారికి. అప్పట్లో సినిమాలలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా వున్నారాయన అలాగే నటుడుగా వచ్చాడు పేకేటి శివరాం. పత్రిక పెట్టాలనే ఆలోచన రాగానే ఏం చేయాలా అని వీళ్లంతా బుర్ర వేడెక్కించుకుంటూంటే "పెట్టుబడి నేనిస్తా పత్రిక పెట్టండి" అన్నారు పసుమర్తి యజ్ఞ నారాయణ. 1938లో ఆ పత్రిక మొదటిసారిగా వెలుగులోకి వచ్చింది. అదే "చిత్రకళ". మొదటి సంచిక ఇంటూరి ఎడిటర్‌గా వచ్చింది. పసుమర్తి వారి వందరూపాయల పెట్టుబడి హరించుకుపోయింది. ఎలాగో రెండో సంచిక 'పేకేటి' సంపాదకత్వంలో బయటపడింది. ఆ విధంగా తొలి సినీ (తెలుగు) జర్నల్ ఆవిర్భవించింది.

రాజమండ్రిలో 'శ్రమజీవి అనే పత్రిక వుండేది. నేను యస్.యస్.ఎల్.సి. చదువుతున్న రోజులవి. ఆ పత్రికకో 'కథ' రాసి పంపాను. అది ప్రింటయింది. దాన్ని చదివారు ఎం.ఎస్. రామాచారి. "రేయ్ ! నాతో మద్రాస్ వస్తావేంటి? పత్రిక పెడుతున్నా" అన్నారు. 'పరీక్షలు దగ్గర పడ్డాయి. 'ఎట్టా యిపుడు' అనేశాను. ఆయన మద్రాస్ వెళ్లారు. బాలన్నయ్య (రాఘవేంద్రరావుగారు) సలహా తీసుకుని 'నటన' అనే పత్రిక ప్రారంభించారు. రామాచారిని 'డ్రామాచారి' అని 'సన్మానాలాచారి' అని రకరకాల పేర్లతో పిలిచేవారంతా. ఇపుడు 'నటనాచారి' అయ్యారాయన. ఎలా పిలిచినా రామాచారే. ఎల్లాగో అలాగ ఎటునుంచి చదివినా ఆయన పత్రిక 'నటన'గానే వుంటుందని 'జోక్' చేశారు బాలన్నయ్య. 'నటన' నాకు రాజమండ్రికి పోస్టులో వచ్చింది. ఆయన పిలిచిన పిలుపు గుండెల్లో గుబులు రేకెత్తించింది. ఓ రోజున ధైర్యం చేసి మద్రాస్ వెళ్లిపోయాను. తమిళం రాదు. పెద్దగా తెలివి కూడా లేదు. లౌకికం తెలియదు.

అటువంటిది ఒంటరిగా సెంట్రల్‌లో దిగాను. ఎవరేం మోసం చేస్తారోనని, ఓ సైకిల్ రిక్షావాడు తెలుగు మాట్లాడుతూంటే వాడికి నేను వెళ్లవలసిన ఎడ్రస్ చెప్పాను. అప్పుడు రామాచారిగారు వెస్ట్ మాంబళంలో వుండేవారు. అలా అడుగుపెట్టా ఆ నగరంలో.

తీరా 'నటన' చూస్తే కవితలు, సాహిత్య వ్యాసాలు, ఏమిటేమిటో దానిలో వుండేది. “మామిడిపూడి వెంకట రంగయ్యగారిని కలుసుకో. ఆర్టికల్ యిస్తారు. తే.. ప్రెస్‌కు వెళ్లి ప్రూఫ్‌లు దిద్దు -'' యిలా వుండేది నాకు చెప్పే పని! నాకు ఇంటరెస్ట్ ఏముంటుంది? ఏదో షూటింగ్‌లో యాక్సిడెంట్ అయి అంజలికి ఒళ్లు (చేతులు) కాలిందని, హాస్పిటల్‌లో వుంటే నటనాచారితో బాటు నేనూ చూడ్డానికి వెళ్లాను. అక్కడే రేలంగి కూడా కలిశారు. అలా నాకు సినిమా వ్యక్తుల పరిచయమయింది. 'నటన'లో వీళ్ల వార్తలు వేద్దాం బాబాయ్' అన్నాను భయపడుతూ “మన పత్రికలో సినిమా వార్తలంటే మర్యాదగా వుండదేమోరా'' అన్నాడాయన. టైటిల్ పేజీ (అప్పుడు ట్రైకలర్ ప్రింటింగ్) వేద్దాం పోనీ!' అన్నాడాయన. 'మరి బొమ్మలుతే' అన్నారు. అప్పట్లో తిరువాన్కూర్ సిస్టర్స్ పేరు మారు మ్రోగిపోతోంది. లలిత, పద్మిని, రాగిణి డాన్సర్సుగా, ఆర్టిస్టులుగా పాప్యులర్ అయ్యారు. వాళ్లింటికి వెళ్లి - పత్రిక విషయం చెప్పి, వాళ్ల ఫోటో తెచ్చాను. బ్లాక్ చేయించి మూడు రంగుల్లో ప్రింట్ చేశాం టైటిల్ మీద. సినిమా తారల ఫోటోలు టైటిల్‌పై రావడానికి ప్రప్రథమంగా సాహసించింది 'నటనే' - చాల బాగుంది అన్నారంతా. 'ఆ బ్లాక్ కయిన ఖర్చు మీరే యిచ్చుకోవాలి' అని నటనాచారి వెళ్లి వాళ్ల దగ్గర ఆ డబ్బు వసూలు చేసేవారు. అలాగే తొలిసారిగా ఓ కమెడియన్ 'రేలంగి' కలర్‌ఫుల్ టైటిల్ నటనపై వచ్చింది. హీరోలు - హీరోయిన్లు మాత్రమే టైటిల్ పేజీ మీద వుండాలనేది మార్చి కమెడియన్ బొమ్మ వేసింది గూడా 'నటనే'. అట్లా 'నటన'లో కొద్దికొద్దిగా సినిమా వాసనలు తెచ్చాను. కాని యీలోగా మా నాన్నగారు వచ్చారు. నా వీపు బ్రద్దలు కొట్టారు. “ముందు చదువ య్యాక - యీ ఏడుపులు ఏడు - పద యింటికి'' అని లాక్కుపోయారు. నా పత్రికా వ్యాసంగం అప్పటికి ఫుల్‌స్టాపై పోయింది. తిరిగి కాలేజీ, చదువు వగైరా లోకంలో పడిపోయాను.


అదిగో ఆ రోజుల్లోనే అస్తవ్యస్తంగా సినీరంగం వుంటున్న సమయంలో పి. సీతారామయ్య 'రూపవాణి' పత్రిక ప్రారంభించారు. 1940లో ఉవ్వి 'తెలుగు సినిమా' పత్రిక మొదలుపెట్టారు. 'ఉవ్వి' అంటే ఎవరోగాదు. ప్రముఖ డిటెక్టివ్ నవలా రచయిత కొమ్మూరి సాంబశివరావు. ఆయన తండ్రి వెంకట్రామయ్య, తల్లి పద్మావతీదేవి, బావ కొడవటిగంటి కుటుంబరావు అందరూ ఉద్దండులే. నిజానికి తెలుగు సినిమాకు పత్రికల ద్వారా 'గ్లామర్' తెచ్చి, పెంచిన ప్రప్రథమ ఫిలిమ్ జర్నలిస్టు కొమ్మూరి సాంబశివరావు. ఆర్ట్ పేపర్, గ్లేజ్ పేపర్, కలర్ ప్రింటింగ్, తారలతో ఇంటర్వ్యూలు, ప్రశ్నలూ - జవాబులూ వంటి ఎన్నో ఆకర్షణలకు 'నాంది' పలికిన తెలుగు సినిమా పత్రిక యిదే. యుద్ధం రావడంతో మొత్తం స్తబ్దత వచ్చింది మద్రాస్‌లో యీ రంగానికి. అప్పుడు చాలా పత్రికలు ఆగిపోయాయి. అందులో యిదొకటి. తిరిగి 1947లో ప్రారంభించారు దీన్ని. రూపవాణి చాలామంది రచయితలకు ఆశ్రయం కలిగించింది. కొత్త కొత్త పత్రికలు పెడుతూ వచ్చారు. ఏది ఎన్నాళ్లు నడిచేదీ ఎవరూ చెప్పలేని స్థితి. సినీ రంగ పరిణామగతికి యీ పత్రికలు నిలువుటద్దాలు. ఫిలిం జర్నలిజం గూడా సినిమానే ఆశ్రయించుకుని ఎదుగుతూ రావడంతో వాటి ఆటుపోట్లు పత్రికల మీద పడక తప్పదుగదా! ఆంధ్ర జనత, గోల్కొండ పత్రిక వంటి పత్రికలు సినిమా పత్రికలుగా గాకపోయినా, సినిమా

ఆ రోజుల్లోనే సినీరంగం అస్తవ్యస్తంగా వుంటున్న సమయంలో పి. సీతారామయ్య 'రూపవాణి' పత్రిక ప్రారంభించారు. 1940లో 'ఉవ్వి' 'తెలుగు సినిమా' పత్రిక మొదలుపెట్టారు. 'ఉవ్వి' అంటే ఎవరోగాదు, ప్రముఖ డిటెక్టివ్ నవలా రచయిత కొమ్మూరి సాంబశివరావు.

రివ్యూలు, వ్యాసాలు ప్రచురించేవి. పి.యస్.ఆర్. ఆంజనేయ శాస్త్రిగారు గోల్కొండ పత్రికలో సినీ వార్తలు, విశ్లేషణలు, రివ్యూలు, వ్రాస్తూ సినీ జన బంధువు కాగలిగారు. అలాగే 1975లో సినీ హెరాల్డ్ ప్రారంభించారు ఠాకూర్ వి.హరిప్రసాద్‌గారు. హైదరాబాద్ నుంచి ప్రచురణ జరిగినా, మద్రాస్‌లో కూడా వీరి కార్యాలయం పని చేసింది. అర్జునరావు ఇన్‌ఛార్జిగా వుండేవారు.

ఓ ప్రక్కన 'హెల్దీ ఫిలిమ్ జర్నలిజం' కోసం వ్యక్తిగతమైన కృషి జరుగుతూన్న రోజుల్లోనే 'బ్లాక్‌మెయిలింగ్' ప్రధానంగా హిందూనేషన్, కలైనేషన్, వగైరా పత్రికలు వస్తూండేవి. పోలీసులు అరెస్టు చేస్తే టైటిల్ మార్చి మరో పేరుతో ప్రచురించేవారు. తార సితార, సినీ డిటెక్టివ్ వంటి పత్రికలు - సర్క్యులేషన్ దృష్ట్యాగాక అల్లరి పెట్టేవి - అలజడి రేపేవిగా వుండేవి. ఓనర్, పబ్లిషర్, ఎడిటర్, రిపోర్టర్, సర్క్యులేషన్ మేనేజర్, వగైరా వగైరాలన్నీ ఒకే వ్యక్తిగా యీ పత్రికలు నిర్వహించబడేవి. రూపవాణి రావడంతో రచయితలకు ప్రోత్సాహం మొదలయింది. ధనికొండ వారప్పుడే తెనాలినుంచి మద్రాస్‌కు తన పత్రికలతో వచ్చారు. క్రాంతి ప్రెస్ ప్రారంభించారు. వారితో వచ్చిన వ్యక్తి కొలను బ్రహ్మానందరావు.

1954లో నిజమైన మలుపు తీసుకుంది సినీ పత్రికా నిర్వహణ. టి.వి. రామనాథన్ ఒకేసారి మూడు భాషల్లో సినిమా పత్రికలను ప్రారంభించారు. ఇంగ్లీషులో పిక్చర్ పోస్ట్, తమిళంలో పేశుంపడమ్, తెలుగులో సినిమా రంగం ఆయన పత్రికలు. సినిమా రంగం సంపాదక బాధ్యతలు జి.వి.జి కృష్ణ చూసేవారు. ప్రముఖ స్టూడియో అధిపతి నాగిరెడ్డిగారు బి.ఎన్.కె. ప్రెస్ పెట్టడం - దానితో 'సినిమా' పేర సినీ పత్రిక వెలువరించడం ఆ సంవత్సరమే మొదలయింది. 1955లో 'గౌతమి' పేర నేను రాజమండ్రిలో ప్రారంభించిన పత్రికను, కె. కె. శర్మ ప్రోద్బలంతో మద్రాస్‌కు తరలించి పూర్తి సినిమా పత్రికగా దినపత్రిక సైజులో పది సంవత్సరాలబాటు 1967 వరకు నిర్వహించాను. కె. కె. శర్మ నానుండి వేరై తను స్వయంగా 'కాగడా' ప్రారంభించి 'కాగడా శర్మ'గా బాగా పాప్యులరయ్యాడు. సినిమా గ్లామర్, పబ్లిక్ టేస్ట్ తెలిసిన శర్మ తన రచనా బలంతో యువతరం పాఠకుల్ని ఓ విధంగా వెర్రెక్కించే వాడనవచ్చును. నన్ను 'గురువుగారూ' అనేవాడు. 'గురువుగారూ'



పత్రికలు నడపడానికి మీరు వేస్తండి. పాలాలు అమ్మి పత్రికలు నడపడమేమిటి సార్! బాగా డబ్బున్న వారైనా నడపాలి. లేదా నాలాగ దెబ్బలు తినగలిగిన వాళ్లైనా నడపాలి. అంతే!' అనేవాడు. అలాగే అందరిచేతా అప్పుడప్పుడు దేహశుద్ధి పొందుతూ సంచలనం తెస్తూండేవాడు. 'మధురవాణి' గోటేటి ప్రారంభించారు. 'చిత్రాలయ' దర్శకనిర్మాత శ్రీధర్ ప్రారంభించారు. మాగాపురామన్ 'ధ్వని' మొదలయింది. రమణమూర్తి 'కొరడా' అన్నాడు. నరసింహారావు 'చిత్ర', లక్ష్మి నారాయణ "తుఫాన్' ' శ్రీ కృష్ణ 'మెరుపు'. ఇలా చిన్న చిన్న సినిమా పత్రికలు విరివిగా రావడం మొదలయింది. అపుడే నెల్లూరు, విజయవాడ వంటి చోట్లనుంచి కూడా యిటువంటి సినిమా పత్రికలు వచ్చేవి. నెల్లూరు సలీంబేగ్ 'చిత్రజగత్', డేగా 'తరంగిణి', బలరామ్‌రెడ్డి డైరెక్టరీ బాగా పాప్యులరయ్యాయి. 1956 నుంచి ఇంటూరివారి సినిమా పత్రిక సినీ రంగానికి నిలువుటద్దంలా వుంటూ ఆరోగ్య ప్రదమైన, ఆదర్శవంతమైన ఫిలిమ్ జర్నలిజానికి దోహదపడింది. 1956-60 మధ్య ఎన్నో పత్రికలు వచ్చాయి. ఏవి, ఎన్నాళ్లు నిలిచాయి అనేదికాదు ఇక్కడ తర్కించడం. ఎంతగా ఈ ఫిలిమ్ జర్నలిజం ప్రజలనాకట్టుకుని ప్రోత్సాహాన్ని కలిగించిందీ యీ పత్రికలు చెబుతాయి. కాలక్షేపానికి పత్రిక ప్రారంభించిన వారు కొందరైతే యీ రంగం మీదున్న ఆకర్షణతో వచ్చి, పత్రికలు మొదలుపెట్టినవారు మరి కొందరయ్యారు. టెంపో రావు మంచి రచయితగా పేరు పొందాడు. బెంగుళూరునుంచి 'ప్రజామత' వచ్చేది. ఆంధ్రప్రదేశ్‌లో సినీ రంగం పరివ్యాప్తి పొందాలనే కృషిలో భాగంగా కోటేశ్వరరావు హైదరాబాద్ నుంచి సినీ జనత ప్రారంభించి నిర్వహించారు. జనతా కోటేశ్వరరావుగా పేరు పొందారు. 1966లో తారస్థాయి నందుకున్న పత్రికా నిర్వహణకు నిదర్శనగా విజయా నాగిరెడ్డిగారి 'విజయచిత్ర' వెలువడింది. రావికొండలరావు సారథ్యం వహించి నిర్వహించారు. 1969లో బి.ఎ.వి. శాండిల్య హైదరాబాద్ నుంచి 'వెండి తెర' ప్రారంభించారు. క్రమంగా పబ్లిసిటీ అవసరం సినిమాలకు పెరిగింది. సినిమా నిర్మాణ వ్యయం అంచనాలు మించింది. విడుదలయ్యే సినిమాల సంఖ్య పెరిగింది. ఒకే రోజున మూడు - నాలుగు చిత్రాలు రిలీజవుతూ వస్తున్నాయి. ప్రేక్షకుడికి ఆ సినిమా గురించిన విశేషాలు ముందుగా తలకెక్కించి, విడుదల ఎపుడవుతుందోనని ఎదురు చూసే స్థితి తీసుకుని రావలసిన అవసరం రావడంతో 'ఈనాడు' రామోజీరావుగారు 'సితార' పేరుతో పూర్తి సినీ వారపత్రిక ప్రారంభించారు. 1976లో సితార మొదలయింది. ఆంధ్ర జ్యోతి వారు 1977లో 'జ్యోతిచిత్ర' మొదలుపెట్టారు. ఉదయంవారు 'శివరంజని' తెచ్చారు. దాసరి 'మేఘసందేశం' మరొక ఆకర్షణ అయింది. ఇంటూరి నాంది పలికిన పత్రికా వ్యాసంగాన్ని పేకేటి, ఆకుండి వెంకటేశ్వరరావు, కొడవటిగంటి కుటుంబరావు, కొమ్మూరి సాంబశివరావు, మాగాపురామన్, ముళ్ళపూడి వెంకటరమణ వంటి ప్రముఖులు కొనసాగించారు, సాగిస్తున్నారు.

ఈనాటి సినీ పత్రికలు :

ఇపుడు చాలమంది ఉత్సాహవంతులైన యువకులు యీ ఫిలిమ్ జర్నలిజంలో ప్రవేశించడంతో కొత్త ఊపు వచ్చింది. షేపు మారింది. పోటీ హెచ్చింది. గ్లామర్ వచ్చింది. 'విమర్శ'కు తావులేని వ్యాసంగం రావడంతో ఫిలిమ్ జర్నలిజంలో జర్నలిస్టుల అసలు లక్ష్యం అడుగున పడిపోయిందనిపిస్తుంది. పోటా పోటీగా బ్లోఅప్స్, సెంటర్ స్ప్రెడ్స్ వస్తున్నాయి. న్యూస్, వ్యూస్, ఇంటర్వ్యూస్ అన్నీ హిందీ ఫిలిం పత్రికలకు దీటుగా ఉంటున్నాయి. ఈ రచనా ధోరణిలో మార్పు కాలానుగుణం అంటున్నారు. అందుకే "ఎప్పటికెయ్యది ప్రస్తుతమొ అప్పటికా రాత రాసి బ్రతుకుట మేలు" అనే సిద్ధాంతంలో నడుస్తోంది యీనాటి జర్నలిజం బండి. ■



భారత చలనచిత్ర రథసారథి, అభినవ సవ్యసాచి,

దర్శక బ్రహ్మ శ్రీ.శ్రీ. దాసరి నారాయణరావుగారు



నాటక రంగంపై 300 ప్రదర్శనలతోపాటు 17 నాటికల రచయితగా
ఆంధ్రనాటక రంగానికి అనుపమానమైన సేవ.
1972లో సినీప్రపంచ ప్రవేశం. నిరంతర కృషికి, సృజనాత్మకత జోడించి
తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషలలో 132 చిత్రాలకు దర్శకత్వం వహించి
"వరల్డ్ గిన్నిస్ బుక్"లో స్థానం సంపాదించిన ప్రప్రథమ భారత దర్శకునిగా
తెలుగు వారికి గర్వకారణం, భారత చలనచిత్రసీమకు మకుటమైన
నిత్యప్రకాశిత భాస్కరుడు.

అవార్డులకే రివార్డుగా నిల్చిన దర్శకరత్న

1974 —వెండినంది —తాతమనవడు
1976 —బంగారునంది —స్వర్గం— నరకం
1982 —బంగారునంది —మేఘసందేశం
1986 —డాక్టరేట్ —కళాప్రపూర్ణ
1991 —రఘుపతి వెంకయ్య అవార్డు —ఆం.ప్ర. ప్రభుత్వం
1992 —బెస్ట్ యాక్టరు —నందిఅవార్డు —మామగారు
1994 —బంగారు నంది —నాన్నగారు
1976 —1984 దక్షిణ భారత దర్శకుల సంఘం —ప్రెసిడెంట్

దక్షిణ భారత సినీ కార్మికుల సంఘానికి అధ్యక్షుని హోదాలో నిరంతర సేవా తత్పరత

దక్షిణ భారత సినిమా వాణిజ్య సంఘానికి అధ్యక్షునిగా సినీ పరిశ్రమ పలు సమస్యల పరిష్కారకర్త.

చిత్రసీమకే కాక ఒక జర్నలిస్టుగా సాంఘిక అరాచకత్వంపై తన కలం ద్వారా నిరంతర పోరాటం సాగిస్తున్న ధీరుడు.

పలు విద్యాసంస్థలకు (ఆంధ్ర, ఉస్మానియా, మద్రాసు, కేరళ విశ్వవిద్యాలయాలకు) భూరి విరాళాలద్వారా విద్యకు సముచిత స్థానం కల్పించి, స్త్రీ విద్యకై తన స్వస్థలమైన పాలకొల్లులో దాసరి నారాయణ మహిళా కళాశాల స్థాపన. చెన్నైలో పేద విద్యార్థులకై "పద్మ విద్యాలయ" స్థాపన. ఆపన్నుల పాలిట ఆపద్బాంధవునిగా, తానే ఒక మహాసంస్థగా నిరంతరకృషికి రూపంగా కారుచీకటుల ఛేదించి ఆర్తులకు వెలుగు చూపుతున్న

దర్శకబ్రహ్మ శ్రీ.శ్రీ. దాసరినారాయణరావు.

సినీ వ్యాసుడు



"ఏ దర్శకుడికయినా తొలిచిత్రం ఆర్థికంగా పరాజయాన్ని చవిచూస్తే ఆ దర్శకుడి మనుగడ, భవిష్యత్తు ప్రశ్నార్థకమే ! అయితే దీనికి ప్రత్యేకమైన మినహాయింపు కమలాకర కామేశ్వరరావు.

ఈయన దర్శకత్వం వహించిన తొలి చిత్రం "చంద్రహారం" బాక్సాఫీస్ వద్ద పల్టీ కొట్టినా, రెండవ చిత్రం 'పెంకి పెళ్ళాం' అంతంతమాత్రమే ఆడినా 'తెలుగు సినిమా చరిత్ర'కు సంబంధించి దర్శకత్వ శాఖలో ప్రథమ పంక్తిలో పేర్కొనదగిన దర్శకునిగా తన స్థాయిని కమలాకర కామేశ్వరరావు సాధించుకొన్నారంటే అందుకు కారణం ఆయన మూడవ చిత్రం "పాండురంగ మహత్మ్యం" ఘన విజయం సాధించటమేకాదు- అంతకుమించి ఆయన అనుభవం మీద శక్తి సామర్థ్యాల మీద చలన చిత్ర పరిశ్రమ వుంచిన అపారమైన నమ్మకం. 1911లో బందరులో జన్మించిన కమలాకర కామేశ్వరరావు సినిమా జర్నలిజంపై ఆసక్తితో 'కృష్ణాపత్రిక'లో సినిమా సమీక్షలు వ్రాసేవారు.

తెలుగు టాకీయుగం తొలి సంవత్సరాలలో పోటీగా నిర్మించిన చిత్రాలు "ద్రౌపది మాన సంరక్షణ"- 'ద్రౌపది వస్త్రాపహరణం' విడుదల కాగా ఆర్థికంగా విజయవంతమయిన 'వస్త్రాపహరణం' కంటే పరాజయం పొందిన 'మాన సంరక్షణ'లోనే విలువలువున్నాయని 'కృష్ణా పత్రిక'లో కామేశ్వర రావు సమీక్ష రాశారు. దాన్ని సహృదయంతో స్వీకరించిన నిర్మాత హెచ్. యం. రెడ్డి ప్రశంసించి ఆయన నిర్మిస్తున్న "గృహలక్ష్మి" చిత్రానికి పని చేయమని కామేశ్వరరావును ఆహ్వానించారు.



హెచ్.ఎం. రెడ్డి తర్వాత 'వాహినీ' సహచర్యంతో బి.ఎన్. రెడ్డి, కె.వి. రెడ్డి. వద్ద స్క్రిప్టు దశ నుంచి దర్శకత్వం వరకూ అన్నిటా సహచరునిగా వుండటం ఆయనకు అపారమైన సినిమా జ్ఞానాన్ని ప్రసాదించింది. సన్నివేశ చిత్రీకరణకు, కథాగమనానికి చెందిన అనేక విషయాల్ని కూలంకషంగా తెలుసుకొనే అవకాశం కలిగింది.

'పాండురంగ మహత్మ్యం' తర్వాత ఆయన అనేక పౌరాణిక, సాంఘిక, జానపద చిత్రాలకు దర్శకత్వం వహించారు.

భారత, భాగవత, రామాయణాది పురాణగ్రంథాలు అందలి పాత్రలు, సన్నివేశాలు, కథాంశాలు ఆయనకు కరతలామలకం. అందుకే ఆయన దర్శకత్వం వహించిన పౌరాణిక చిత్రాలు నర్తనశాల (జకర్తాలో ప్రదర్శించబడి కీచకుని పాత్రకు యస్.వి. రంగారావుకు ప్రతిష్ఠ తెచ్చినది), బాల భారతం, పాండవ వనవాసం, శ్రీకృష్ణావతారం, వీరాంజనేయ, శ్రీకృష్ణవిజయం చిత్రాలు సెల్యులాయిడ్ పౌరాణిక డిక్షనరీలుగా ప్రశంసలు పొందాయి. పౌరాణిక పాత్రల రూపకల్పనకు యీ చిత్రాలపైనే ఉత్తరభారత చిత్ర నిర్మాతలు ఆధారపడ్డారనటం అతిశయోక్తి కాదు. అగ్ర తారాగణంతో విజయ దుందుభి మ్రోగించిన విజయవారి "గుండమ్మ కథ" తరాలు మారినానిండుగా నవ్వుకుని ఆనందించే ఎవర్‌గ్రీన్ ఎంటర్‌టైనర్. ఆయన సెల్యులాయిడ్ జీవితానికి "మహాకవి కాళిదాసు" చిత్రం ఓ మధురస్మృతి. "మహామంత్రి తిమ్మరసు" ఓ మరపురాని చిత్రం.

ఏవిధమైన ప్రలోభాలకి, ఆవేశకావేశాలకు, అభిమాన దురభిమానాలకు లొంగక మహోన్నత వ్యక్తి, వ్యక్తిత్వం అనే మాటలకు పర్యాయపదంగా జీవితం గడిపిన కామేశ్వరరావు "కురుక్షేత్రం" దర్శకత్వం వహించే సమయంలో యెన్నో వివాదాల్ని చిరునవ్వుతో ఎదుర్కొన్నారు.

వ్యాపారాత్మకమైన మానవ జీవితంలో దేనికోసం ఆశపడక, అర్రులు జాచక, వ్యక్తిత్వాన్ని నిలుపుకొంటూ తుది శ్వాస వరకు తెలుగు సినిమా కోసం కృషి చేసిన కర్మయోగి కమలాకర కామేశ్వరరావు. ■

రెండవ తరంలో మరపురాని నటి



తెలుగు చలన చిత్ర చరిత్రలో రెండో తరానికి చెందిన కథానాయికలు నలుగురూ (సావిత్రి, జానకి, జమున, కృష్ణకుమారి) ఒకటి రెండు సంవత్సరాల తేడాలో (1950-53) సినీ రంగ ప్రవేశం చేశారు. ఎవరి ప్రత్యేకత వారిదే అన్న విధంగా తొలి నాళ్ళలోనే వారికి చక్కటి వైవిధ్యమున్న పాత్రలు ధరించే అవకాశాలు లభించాయి. 1951లో సౌందరరాజన్‌వారి 'నవ్వితే నవరత్నాలు' చిత్రం ద్వారా పరిచయమైన కృష్ణకుమారి అంతకు ముందు సంవత్సరం షావుకారు ద్వారా నాయికగా పరిచయమైన జానకికి స్వయానా చెల్లెలు.

1953లో తాతినేని ప్రకాశరావు యన్.ఎ.టివారి 'పిచ్చి పుల్లయ్య'లో ప్రాముఖ్యంగల కథానాయిక వేషం వేయించారు కృష్ణకుమారి చేత అందులో రామారావు కాంబినేషన్‌లో చక్కని నటన ప్రదర్శించిన కృష్ణకుమారి ఆమరు సంవత్సరమే పినిశెట్టిగారి 'పల్లె పడుచు' చిత్రంలోనూ అంతకు మించి బి.యన్. రెడ్డిగారి 'బంగారు పాప'లోనూ కథానాయికగా నటించటంతో ఆమెలోని ఆర్టిస్టుకు పరిశ్రమలో మంచి గుర్తింపు వచ్చింది. 'ఏ పాత్ర ధరించినా చాలా బాలెన్స్‌డ్‌గా నటించే మంచి నటి అని ముద్ర పడింది.


ఆ తరువాత రేలంగి కాంబినేషన్‌లో 'ఇలవేల్పు'లో హాస్యపాత్రలో విఠలాచార్యగారి 'జయ విజయ' జానపదంలో నటించినా 'అభిమానం'లో చలం సరసన, 'దేవాంతకుడు'లో యన్.టి.ఆర్.తో నాయికగా నటించినా కథానాయికగా 'కృష్ణకుమారి' గ్లామర్‌స్టార్ కంటే మంచి టాలెంటు గల ఆర్టిస్టు అని నిరూపించిన చిత్రం కె. ప్రత్యగాత్మగారి 'భార్యాభర్తలు' (1961). అందులో అభిమానంగల టీచరు శారదగా ఆమె చూపిన నటన ముఖ్యంగా శోభనం గదిలో భర్త సమీపించినప్పుడు చూపిన అసహనం ఆ తరువాత వచ్చి వేడుకలో పాల్గొని 'ఏమని పాడెదనోయీవేళ' అన్న వీణ పాట పాడినప్పుడు చూపిన భావాలు శ్రీశ్రీ పాట భావానికి చక్కటి రూపాన్నిచ్చాయి. క్లిష్టమైన పాత్రకు నూటికి నూరుపాళ్ళు న్యాయం చేసి ప్రేక్షకుల చేత, పరిశ్రమచేత శభాష్ అనిపించుకొన్నారు. ఆ వెంటనే 1962లో వచ్చిన 'కులగోత్రాలు'లోని భూమిక కూడా చెప్పుకోదగినదే.

1963లో వచ్చిన 'లక్షాధికారి', బందిపోటు, ఎదురీత, కానిస్టేబుల్ కూతురు' చిత్రాల్లో ఆమె వేసిన పాత్రల్లో ఎంతో వైవిధ్యం వుంది. అయితే కానిస్టేబుల్ కూతురులోని భూమిక నటిగా కృష్ణకుమారి ప్రతిభను మరోసారి చాటి చెప్పింది. ప్రభుత్వ బహుమతి పొందిన జగపతివారి 'అంతస్తులు'లో నాయికగా నటించారు.

మరో బంగారు అవకాశం మళ్ళీ ఆమెకు 1967లో లభించింది. ఉమ్మడి కుటుంబం, భువనసుందరి కథ, రహస్యం, చిక్కడు-దొరకడు, స్త్రీ జన్మ చిత్రాల్లో వైవిధ్యమున్న పాత్రలు ధరించారు. 1968లో 'వరకట్నం' చిత్రంలో నాయికగా గ్లామరస్ పాత్ర పోషించిన తరువాత కథానాయిక పాత్రలు ఇంచుమించు తగ్గిపోగా 1970 తర్వాత వయసు మళ్ళిన పాత్రలు బహు తక్కువగా నటించగలిగారు. దాదాపు వంద సినిమాల్లో నటించారు. సినీ రంగం నుంచి రిటరయ్యాక, రీ ఎంట్రీ చేయలేదనే చెప్పాలి.

- సి.వి. ఆర్. మాణిక్యేశ్వరి

మనో'హరనాథ్'



1960-70ల మధ్య హరనాథ్ - జమున కాంబినేషన్‌లో వచ్చిన అన్ని చిత్రాలు దాదాపు హిట్ అయ్యాయి. వారిద్దరినీ హిట్ ఫెయిర్‌గా అప్పట్లో చెప్పుకొన్నారు. ఇందుకు "లేత మనసులు, ఆడజన్మ, నాదీ ఆడజన్మే" చిత్రాలు పేర్కొన్నదగ్గవి.

1958లో ఆంధ్రప్రదేశ్‌లో మొదటిసారిగా సారథీ స్టూడియోలో నిర్మించిన నశక్తివారి "మా ఇంటి మహాలక్ష్మి" చిత్రానికి కథానాయకుని కోసం అన్వేషిస్తున్న గుత్తారామినీడు గారి దృష్టిని ఆకర్షించిన హరనాథ్ ఆ చిత్రంలో కథానాయకుడిగా నటించడం అందరిచేత మెప్పుపొందటం మొదటి మెట్టయితే యన్.ఏ.టి. పతాకంపై వచ్చిన "సీతారామకళ్యాణం"లో హరనాథ్‌ను రాముని పాత్రకు ఎంపిక చేయటం ముఖ్యమైన రెండవ మెట్టు.

అక్కడ నుంచి బి.ఏ. సుబ్బారావు "భీష్మ"లో శ్రీ కృష్ణునిగా మరో పౌరాణిక చిత్రంలో నారదునిగా నటించిన హరనాథ్ సాంఘిక చిత్రాల హీరోగా పేరు తెచ్చుకున్న వాటిల్లో ముందుగా "లేతమనసులు"ను చెప్పుకోవాలి. అరడుగుల అజానుబాహు విగ్రహంతోపాటు పాత్రోచిత నటనతో, జమునకు దీటుగా తాను ఓ మెట్టు కూడా తగ్గకుండా, ముందు ప్రేమికుడుగా తర్వాత భగ్నజీవిగా నటనలో వైవిధ్యాన్ని చూపారు. "పల్నాటి యుద్ధం"లో బాలచంద్రునిగా "ధర్మపత్ని"లో కథానాయకునిగా, "అమరశిల్పి జక్కన్న"లో జక్కన కుమారుడు లక్కనగా, కొన్ని జానపద చిత్రాలలో కాంతారావు సరసన, మరికొన్ని జేమ్స్‌బాండ్ టైపు చిత్రాలలో హీరో కృష్ణ సరసన సహాయ భూమికలు ధరించిన హరనాథ్, తన ఆరోగ్యం గూర్చి, భవిష్యత్తు గూర్చి, నటన గూర్చి తగిన శ్రద్ధ తీసుకొని ఉంటే మరింతగా రాణించేవాడేమో! అను క్షణం పోటీ ఎదురయ్యే సినీ మాయలోకంలో హరనాథ్ జీవితం ఓ గుణపాఠం.

- ఎస్.వి.ఆర్.

నట కాంచనం



1965-67 ప్రాంతంలో కథానాయికలుగా సినీ రంగ ప్రవేశం చేసిన నలుగురు (కె.ఆర్. విజయ, విజయ నిర్మల, జయలలిత, కాంచన) గ్లామరస్ నాయికలుగా పేరు తెచ్చుకొన్నారు. కాంచన 1960లోనే 'మహా కవి కాళిదాసు' లో ఓ దేవతగా అలా తళుక్కున కనిపించి మాయమౌతుంది.

అయితే కథానాయికగా ఆమె ఎంట్రీ శ్రీధర్ తీసిన 'ప్రేమించి చూడు' (ఇందులో మరో నాయిక రాజశ్రీ)తో అని చెప్పుకోవాలి. ఇది 1965లో - అదే సంవత్సరం మధుసూధనరావుగారి 'వీరాభిమన్యు'లో కథానాయిక ఉత్తరగా నటించడం ఆమె నటజీవితానికి బంగారు బాట వేసింది.

ఆ మరుసటి సంవత్సరమే వచ్చిన అన్నపూర్ణావారి 'ఆత్మగౌరవం' (కె.విశ్వనాథ్ దర్శకుడుగా- తొలి చిత్రం)లో పోషించిన నాయిక పాత్రలో అటు గ్లామర్‌తోబాటు కొంత హెవీనెస్ కూడా వుండటంతో ఆమె నటనకు మంచి మార్కులు లభించాయి.

ఆ తరువాతి సంవత్సరాల్లో కృష్ణతో నటించిన 'అవేకళ్ళు' 'నేనంటేనేనే' చిత్రాల్లో గ్లామరస్ పాత్రలు ధరించగా స్విమ్మింగ్ డ్రస్‌లో మోస్ట్ గ్లామరస్ స్టార్‌గా నేనంటేనేనే, ధర్మదాత చిత్రాల్లో కనిపించి ఓ రకమైన క్రేజ్ క్రియేట్ చేశారు.

కాంచన సాంఘిక చిత్రాలే కాదు, జానపద, పౌరాణికాలను కూడా పనికి వస్తుందని కొన్ని చిత్రాలు (దేవకన్య, అందంకోసం పందెం, శ్రీకృష్ణావతారం) నిరూపించాయి.

మనుషులు మారాలి, మంచి కుటుంబం చిత్రాల్లో కథకు కీలకమయిన పాత్రలు పోషించిన కాంచన నట జీవితానికి మిగిలిపోయే పాత్రను 'కళ్యాణ మంటపం'లో పోషించారు. ఈ చిత్రానికి మాతృక కన్నడంలో వచ్చిన 'గజ్జె పూజ', ఒక వేశ్య కూతురుగా సంఘంలో గౌరవం పొందటం కోసం తండ్రి కాని తండ్రిని చూసి ఆనందం, ఆశ్చర్యం, తన్మయం, తృప్తి, అవ్యక్తమధురానుభూతితో మథనపడుతూ 'మిమ్మల్ని ఒక్కసారి నాన్నా అని పిలవొచ్చా' అని గుమ్మడిని అడిగినప్పుడు ప్రేక్షకుల కళ్ళు చెమర్చాయి. నటిగా ఆ సన్నివేశం కాంచన సాధించిన పరిణతికి మంచి ఉదాహరణ. అదే చిత్రంలో కథాపరంగా బలమైన సన్నివేశంలో వున్న 'పిలిచేవారుంటే అన్న పాటలో కూడా కాంచన పరిణితి చెందిన నటన ప్రదర్శించారు. హీరోయిన్‌గా రిటైరయ్యాక 'ఆనందభైరవి'లో ఓ మంచి పాత్ర ధరించారు కాంచన. ■


అభినయ వి'శారద'



తెలుగువారి ప్రతిభ తెలుగువారు ముందుగా గుర్తించలేరనే నిజం ఎందరి విషయంలోనో నిజమయింది. శారద విషయంలోనూ అదే జరిగింది. అందుకేనేమో ఆమెనంతా 'రచ్చగెలిచి ఇంట గెలిచిన నటి' అంటుంటారు. ముందుగా మళయాళ రంగంలో గుర్తింపు పొందినప్పుడు మాత్రం తెలుగు పరిశ్రమ 'మా శారద' అంది. శారద మూడు సార్లు 'ఊర్వశి' కాగలిగింది. మంచి నాటకానుభవం వున్న శారద 'దాగుడు మూతలు' చిత్రంలో పద్మనాభం సరసన "డువ్వి డువ్వి డవ్విట్టం... అంటూనర్తిస్తూ నటించడం చూసినవారు ఆమెహాస్యపాత్రలకి పరిమితమై పోతుందేమోననుకున్నారు. చిన్న పాత్రల నుండి ఎదిగి హీరోయిన్ ఓరియంటెడ్ చిత్రాల స్థాయిలో నిలబడిన శారదకి మహిళా ప్రేక్షకులు ఎక్కువే. 'మనుషులు మారాలి' చిత్రంలో శారద నటన ఉన్నత శిఖరాలను తాకింది. అదే చిత్రం మళయాళంలో తీస్తే ఆమెకు బహుమతులు వచ్చాయి. ఆ చిత్రం ఎన్ని భాషలలో తీస్తే అన్ని భాషలలోను కథానాయికగా శారదనే పెట్టడం విశేషం, 'ఊర్వశి' చిత్రంలో శారద కురూపిగా నటించిన తీరు అత్యద్భుతం.


ఆ చిత్రంలో ఆమె ద్విపాత్రాభినయం చేయడం ఓ విశేషమైతే, 'రాధమ్మ పెళ్ళి' చిత్రంలో తల్లీ కూతుళ్ళుగా శారద చూపిన అభినయం ప్రశంసలు పొందింది. 'అమాయకురాలు', 'జీవితం', 'మనుషులు మారాలి', 'బలిపీఠం', 'మంగళగౌరి', 'స్వాతి', 'ప్రతిధ్వని','ముద్దాయి', 'శారదాంబ', 'చండశాసనుడు', 'మాతెలుగు తల్లి' వంటి చిత్రాలలో శారద నటన తెలుగు సినీ చరిత్రలో గీటురాళ్ళుగా మిగిలిపోతాయి. హీరోయిన్‌పేరుతో సినిమా టైటిల్ పెట్టడం అనేది 'శారద'తోనే మొదలయింది. 'న్యాయం కావాలి' చిత్రంలో జీవితంలో ఓడిపోయి తనలా మరో స్త్రీ జీవితం నాశనం కాకూడదనే ఆశయంతో లాయర్ పాత్రలో శారద నటన ఎందరో మహిళా ప్రేక్షకులను మైమరిపిస్తే,'నారీ నారీ నడుమ మురారి', 'అనసూయమ్మగారి అల్లుడు' చిత్రాలలో శారద అత్తగా నటించారు. ■

ఎన్నెన్ని వేషాలు వేసిందీ కెమెరా



వి.ఎస్.ఆర్. స్వామి

సినిమా తొలినాళ్లలో కెమెరాకు సంబంధించి బెంగాలీల పెత్తనమే ఉండేది. ఎందుకంటే మొదట్లో స్టూడియోలు వచ్చిందే కలకత్తాలో. మనవాళ్లందరూ అక్కడికే వెళ్లి సినిమాలు తీసేవారు (సి పుల్లయ్య తదితరులు). అప్పట్లో నితిన్‌బోస్ ఎక్కువగా తెలుగు సినిమాలకు పని చేసేవారు. తర్వాత పక్షిరాజా స్టూడియోవారు శైలెన్ బోస్‌ను రప్పించారు. ఆయన శిష్యుడే కమల్‌ఘోష్. ఇలా బెంగాలీల డామినేషన్ నిరాఘాటంగా కొనసాగుతున్న సమయంలో కర్నాటకలోని కొడగుకు చెందిన పి.ఎల్. రాయ్, ఆంగ్లో ఇండియన్ అయిన మార్కస్ బారట్లే, ఆదీ ఇరానీ రంగంలోకి వచ్చారు. తర్వాత ప్రవాసాంధ్రుడైన పి. శ్రీధర్ వచ్చారు. ఆ తర్వాత బందరుకు చెందిన సి. నాగేశ్వరరావునే చెప్పుకోవాలి. ఈయన ఓ 20 సంవత్సరాలపాటు కెమెరా తిప్పుతూ సినిమా రంగాన్ని ఏలేశారు.



వి.ఎస్.ఆర్. స్వామి

ప్రతిష్ఠాత్మక సంస్థలకు అపురూపమైనసినిమాలు తీసిపెట్టారాయన. ఛాయాగ్రహణంలో నిష్ణాతుడుగా ఎంతో పేరుంది నాగేశ్వరరావుకు. ఈలోగా బొంబాయి వెళ్లి ఇద్దరు తెలుగువారు కెమెరామెన్‌లుగా అనుభవం సంపాదించారు. (వి.ఎన్. రెడ్డి, రహమాన్) 'సీతారామ కళ్యాణం' చిత్రంకోసం రవి నగాయిచ్ వచ్చారు. తర్వాత ఆయన రాజ్యలక్ష్మి పిక్చర్స్ వారికి స్టాఫ్ కెమెరామన్ అయ్యారు. ఆ సంస్థ 'బందిపోటు' చిత్రం తీస్తున్నప్పుడు నేను, వెంకటరత్నం అసిస్టెంట్లుగా చేరాం.

నేను సినిమాలలోకి రావడం కూడా చిత్రంగానే జరిగింది. గుడివాడలో నేను చదువుకునే రోజుల్లో గోపీచంద్‌గారితో పరిచయం ఏర్పడింది. ఆయన నాకు సినిమాల్లో కెమెరామెన్‌గా చేరమని సలహా ఇచ్చారు. ఆ సలహా మేరకు బొంబాయి వెళ్లి వి.ఎన్. రెడ్డిని కలుసుకున్నాను. ఆయన 'నాకే పనిలేదు నీకేం నేర్పుతా' అంటూ గురుదత్‌చిత్రాలకు పని చేస్తున్న వి.కె. స్వామి దగ్గరకు పంపారు. స్వామి నన్ను సంవత్సరం పాటు తన వెంట తిరుగుతూ ఎలా పని చేస్తానో చూసి నేర్చుకోమన్నారు. ఆయన 'ప్యాసా' పూర్తి చేస్తున్న రోజుల్లో నేను మద్రాస్‌కు వచ్చేశాను. తర్వాత కొన్నాళ్లకు పుణె ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్ (అప్పుడేకొత్తగా ఏర్పాటైంది) వారు ఆ సరికే కొంత కెమెరా అనుభవం ఉన్నవారిని ఎంపిక చేసి శిక్షణ ఇచ్చే కార్యక్రమం చేపట్టారు. అందులో నేనూ చేరిపోయాను. మాదే కెమెరామెన్‌ల తొలి బ్యాచ్. కె.ఎ. అబ్బాస్, బారట్లే వంటి మహామహులతో లెక్చర్లు ఇప్పించారు. రకరకాల కెమెరాలు ఉండేవక్కడ. శాంతారాం సినిమాలు మాకు టెక్స్‌టుబుక్స్. గొప్ప అనుభవమది. ఇన్‌స్టిట్యూట్ అధిపతిగా ఉన్న గజానన్ జాగిర్దార్ నన్ను అక్కడే ఉండి లెక్చరర్‌గా బాధ్యతలు చేపట్టమన్నారు. నేనేమో ఫిలిమ్స్ డివిజన్‌లో చేరాలనుకున్నాను. రెండూ కుదరలేదు. మద్రాస్ వచ్చి రాజ్యలక్ష్మి పిక్చర్స్ కెమెరా డిపార్టుమెంటులో చేరాను. వెంకటరత్నం చీఫ్‌గా ఉండేవారు. నేను వి.ఎన్.ఆర్.కృష్ణ మొత్తం ముగ్గురం పని చేసేవాళ్లం. 'రక్త సంబంధం' సినిమాకు మేం పనిచేశాం. 'వీరాభిమన్యు' నాటికి నాకు ఆపరేటివ్ కెమెరామెన్‌గా అవకాశం లభించింది. గూఢచారి 116 సినిమాలో కెమెరామెన్‌గా టైటిల్స్‌లో నా పేరు వేశారు. పూర్తి స్వతంత్రంగా నేనొక్కణ్ణే ఛాయాగ్రహణ బాధ్యతలు నిర్వహించిన చిత్రం 'అసాధ్యుడు'. నా ముందుతరంలో నాగేశ్వరరావు, బారట్లే వంటి మహామహులున్నారు. వారు అందంగా దృశ్యాన్ని చూపించడంలో అద్భుతమైన ప్రజ్ఞ చూపేవారు. కానీ అసాధ్యుడు చిత్రంతో నేను కెమెరా కదలికల్లో కొత్తదనం తేవడానికి ప్రయత్నించాను. ఆడ్ యాంగిల్స్ ఉపయోగించి అడ్వెంచరస్‌గా తీశాను. ప్రేక్షకులు కొత్తదనం ఫీలయ్యారు. ఇక అక్కడినుంచి ప్రయోగాలు చేస్తూ పోయాను. హాలివుడ్ సినిమాలు చూసి కొత్త టెక్నిక్‌లను ప్రవేశ పెడుతూ పోయాను. తర్వాతికాలంలో అనేక సాంకేతిక మార్పులు వచ్చాయి. ముఖ్యంగా కలర్, స్కోప్, 70 ఎం ఎం వంటివి. వీటన్నిటితో తొలినాళ్లలో ప్రయోగాలు చేసింది నేనే కావడం నా అదృష్టం.

కమల్‌ఘోష్, పి.ఎల్. రాయ్, తొలి రోజుల్లో

బారట్లే వీరంతా డెబ్రీ అనే కెమెరాతో పని చేసేవారు. ఆ కెమెరాకు ముసుగు వేసుకోవడం తప్పనిసరి. ఫిల్మ్ గుండా కనిపించే దృశ్యాన్ని చూస్తూ తీయాల్సి వచ్చేది. తర్వాత మిచెల్ వచ్చింది. ఇది చాలా విస్తృతంగా వాడుకలోకి వచ్చిన కెమెరాలలో ఒకటి. విడిగా ఉండే వ్యూఫైండర్‌లోంచి చూస్తూ దృశ్యాన్ని చిత్రీకరించడం దీని ప్రత్యేకత. వాహినీలో బారట్లే న్యూఅల్ కెమెరా తెప్పించారు. ఇది కొంత అధునాతనమైందే అయినప్పటికీ బరువు ఎక్కువ. హాయిగా కంపోజ్ చేసుకుని షూట్ చేయడమనే సౌలభ్యం దీని ద్వారా లభించినప్పటికీ ఇది మౌలికంగా ఇండోర్ కెమెరా. బరువు కారణంగా ఔట్‌డోర్‌కు వాడడం చాలా కష్టంగా ఉండేది. అంతేకాకుండా వీటికి జనరేటర్స్ అవసరమయ్యేవి. మిచెల్ కూడా అంత తక్కువ బరువైందేమీ కాదు. ఈ నేపథ్యంలో 'ఆరిఫ్లెక్స్' వచ్చింది. దీన్ని బొమ్మ కెమెరా అనేవారు. ఒక మనిషి అలవోకగా భుజం మీద పెట్టుకుని షూట్ చేసే సౌలభ్యం దీనివల్ల కలిగింది. ఈ కెమెరా రావడంతో సినిమా ప్రపంచంలోనే విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయి. ఔట్‌డోర్ చిత్రీకరణ సులభమైపోయింది. కొనగలిగిన వాళ్లందరూ కొన్నారు. ప్రసాద్ ఔట్‌డోర్ సప్లై యూనిట్ వారు పెద్ద సంఖ్యలో ఈ కెమెరాలు తెప్పించారు. తర్వాత జూమ్ కూడా వచ్చి చేరింది. ఆరిఫ్లెక్స్ కెమెరాకు అంతకు ముందు మిచెల్‌కు మాత్రమే జూమ్ ఉండేది. (అదీ కేవలం అన్నపూర్ణా సంస్థలోనే). మనకు ఆరిఫ్లెక్స్ వచ్చిన రోజుల్లోనే విదేశాల్లో సినిమా టెక్నికలర్‌కు మారిపోయింది. మూడు కెమెరాలతో మూడు మౌలిక వర్ణాలలో చిత్రీకరించిన దృశ్యాన్ని కలిపి ప్రింట్ చేయడం టెక్నికలర్ పద్ధతి. ఇండియాలో అరుదుగా ఉపయోగించారు దీన్ని. తెలుగులో టెక్నికలర్ చిత్రం రానేలేదు. ఎందుకంటే కెమెరా, టెక్నీషియన్స్ బయటినుంచే రావాలి. ప్రాసెసింగ్ కూడా విదేశాలలోనే జరపాల్సి వచ్చేది.

అల్లూరి సీతారామరాజు తొలి తెలుగు సినిమా స్కోప్ చిత్రం. సినిమా స్కోప్‌ను సాంకేతిక భాషలో 'అనమార్ఫిక్' అని వ్యవహరిస్తారు. 35 ఎం.ఎం.లోనే దృశ్యాన్ని ప్రత్యేకమైన లెన్స్ సహాయంతో అడ్డంగా కుదిస్తారు. తర్వాత ప్రొజెక్టర్‌లో అలాంటిదే మరో లెన్స్ ఉపయోగించి దృశ్యాన్ని సరిచేసినపుడు తెరమీద పడే బొమ్మ వెడల్పు పెరుగుతుంది. 'పాకీజా' చిత్రం కోసం ఉపయోగించిన లెన్స్‌లను తెచ్చి మేము 'సీతారామరాజు' షూట్ చేశాం. చివరి దాకా ఒక్క ఫ్రేమ్ కూడా చూడకుండా తీయాల్సి వచ్చింది. ఆ సినిమా తెలుగు సినీ చరిత్రలో మైలు రాయిలా నిలిచింది. ఇప్పుడు తెలుగులో అందరూ స్కోప్‌లోనే తీస్తున్నారు. 35 ఎం. ఎం. మూలకు పడింది. ఫిల్మ్‌లోనూ అనేక మార్పులు వచ్చాయి. మొదట్లో బ్లాక్ అండ్ వైట్ ఫిలిమ్ ప్లస్-ఎక్స్, డబుల్ ఎక్స్ అనే రకాలలో లభించేది. ట్రై-ఎక్స్ అనేది ఉండేదట కానీ మా జనరేషన్‌కు దాని గురించి అంతగా తెలియదు. అయితే దానికి ప్రాసెసింగ్ ఉండేది కాదు. మా కాలంనాటికి ఉన్న బ్లాక్ అండ్ వైట్ ఫిలిమ్ వల్ల క్లారిటీ హెచ్చింది. తర్వాత గేవా కలర్ వచ్చింది. కలర్స్ బ్రైట్‌గా లేకపోవడంతో అది అంతగా ప్రాచుర్యంలోకి రాలేదు. ఈస్ట్‌మన్ కలర్ వచ్చిన తర్వాత ఇక ఏ సమస్యా లేకపోయింది. అందరూ దాన్నే వాడడం మొదలుపెట్టిరు. మధ్యలో ఆగ్ఫాగేవార్ట్ కలర్ వచ్చినప్పటికీ అదీ నిలవలేకపోయింది. ఖరీదైన ఈస్ట్‌మన్ కలర్‌కు ప్రత్యామ్నాయంగా వచ్చిన ఈ కలర్ ఫిలిమ్‌లో రంగుల గాఢత ఎక్కువ. మన దక్షిణాదికి అలాంటి రంగులు బాగా ఎక్కుతాయని కొన్నాళ్లపాటు ఆగ్ఫా గేవార్ట్‌ను నేను ప్రమోట్ చేశాను. 'భలేదొంగ' ఈ కలర్‌లో తీసిందే. ఏదేమైతేనేం. మొత్తం మీద ఈస్ట్‌మన్ కలర్ రాజ్యం వచ్చేసింది. నిజానికి ఇదొక ఒప్పందంలో భాగంగానే జరిగింది. ఆ ఒప్పందం ప్రకారం ఈస్ట్‌మన్ వారు నెగెటివ్, గేవార్ట్ వారు పాజిటివ్ ఫిలిం మాత్రమే తయారు చేస్తారు. ఇప్పుడు అంతా స్టాండర్డ్ అయిపోయింది. ఈస్ట్‌మన్ ఫిలిమ్, సినీ విజన్ లెన్స్‌లతో ఆరీ-3 కెమెరా సినిమా తయారీకి తప్పనిసరి సాధనాలుగా మారిపోయాయి. ఇకపోతే నాకు ముందుతరం వాళ్ల గురించి చెప్పాలంటే అప్పటికీ, ఇప్పటికీ పనితీరులో ఎంతో మార్పు వచ్చింది. మార్కస్ బారట్లే అంటే తెలుగు సినిమాలకు ఉన్నతస్థాయి సాంకేతిక విలువలు సమకూర్చిన ఛాయాగ్రాహకుడుగా అందరికీ తెలుసు. సినిమాటోగ్రఫీలో ఆయన విప్లవం తెచ్చారు. మొదటి తరంలో ప్రముఖంగా చెప్పుకునే బారట్లే ఔట్‌డోర్ చేసింది - అంటే తొలి రోజుల్లో - తక్కువ. తను అనుకున్నట్టుగా పనిచేసే స్వేచ్ఛ


నడుస్తున్న కెమెరా... స్టడీ కామ్

ఉండడం బారట్లేకు ఎంతగానో ఉపకరించాయి. రేపు షూటింగ్ అంటే ఈరోజే డూప్‌కి మేకప్ వేసి సెట్టింగ్స్ సరిచూసుకునేవారాయన. వెన్నెల ఎఫెక్ట్‌కు ఆయనకు బాగా పేరుండేది. ఎఫెక్ట్ ఫిల్టర్స్ ఆయన దగ్గర ఉండేవి. వెన్నెల దృశ్యాలకోసం కొన్ని ప్రత్యేకమైన చెట్లు కూడా ఆయన తెప్పించేవారు. లైటింగ్, ఫిల్టర్స్ కలిపి వెన్నెల సృష్టించేవారు బారట్లే. తర్వాత మేం చాలామందిమి దీన్ని కాపీ చేశాం. బారట్లే గొప్పతనం లైటింగ్‌లోనే ఉందనిపిస్తుంది. 'ఝాన్సీకి రాణి' కోసం మినర్వా (బొంబాయి) వారు తెప్పించి వాడి అమ్మేసిన బ్రూట్ లైట్స్‌ను వాడి బారట్లే అద్భుతమైన ఎఫెక్ట్స్ సాధించేవారు. తర్వాత సి. నాగేశ్వరరావు, విన్సెంట్, సెల్వరాజ్ వంటి వారు కెమెరా యాంగిల్స్‌లోనూ, ఔట్‌డోర్ షూటింగ్‌లోనూ ప్రయోగాలు చేస్తూ వచ్చారు. హాలీవుడ్ టెక్నిక్‌లు ఉపయోగంలోకి తేవడం అంటే నాకెంతో ఇష్టం. 'మోసగాళ్లకు మోసగాడు' చిత్రంలో కెమెరా మూమెంట్స్ మరింత డిఫరెంట్‌గా వచ్చాయి. మేం బెంగుళూరులో 'దేవుడు చేసిన మనుషులు' తీస్తున్నప్పుడు కొత్తగా 'స్టడీకామ్' వచ్చింది. కెమెరామెన్ కెమెరాను తన శరీరానికి కట్టుకుని ఎక్కడికి పడితే అక్కడికి వెళ్లగలగడం దీనిలో ఉన్న సౌలభ్యం కెమెరామన్ ఎంత వంకర టింకరగా పరుగెత్తినా ఫిల్మ్ మీద జెర్క్ రాదు. సందుల్లో పరుగెత్తుతూ, మెట్లెక్కుతూ, లేదా ఇంట్లోని ఆగదినుంచి ఈ గదికి తిరుగుతూ ఇలా ఎన్నో యాంగిల్స్ అయినా సులభంగా దీంతో చేసుకోవచ్చు. కెమెరా ఇలా అనేక అవతారాలెత్తింది. ఇంకేం అవతారాలెత్తుతుందో వేచి చూడాల్సిందే. ■

ఊరు పాలకొల్లు
హాస్యాల వీరమల్లు
వెయ్యివైపే విల్లు
చిత్రలింగడికే చెల్లు



తెలుగు సినిమా గురించి సింహావలోకనం చేస్తే... హాస్యనటులలో స్వర్గీయ వంగర వెంకట సుబ్బయ్య గుర్తురాక తప్పదు!... వంగర తర్వాత అంతగొప్ప నటుడు మరి పుట్టడనే అనుకున్నారు - కానీ... వంగర సినిమా రంగంలో ఉండగానే... తెలుగు సినిమాలో అడుగుపెట్టిన నటుడు... శ్రీ అల్లు రామలింగయ్య -. గత 50 సంవత్సరాలుగా సినిమాల్లో నటిస్తున్న ఏకైక హాస్యనటుడు అల్లు రామలింగయ్య -.

నిన్నటికి 900 చిత్రాలకు పైగా నటించిన అల్లురామలింగయ్య లక్ష్యం 1000 చిత్రాలు పూర్తి చెయ్యాలని, ఆ మధ్య అనారోగ్యం పాలు కాకుండా వుంటే... ఈ పాటికి ఎప్పుడో సహస్ర చిత్ర వీరుడుగా రికార్డులు బద్దలుకొట్టేవారే!

నిజానికి - అల్లు రామలింగయ్య చిత్రాల్లో నటించడం ఆయన ఆరోగ్యరీత్యా ఇంట్లోవారికి ఇష్టంలేదు! కానీ... సినిమాల్లో నటించడమే ఆయనకి టానిక్! చిత్రాల్లో నటించడమే ఆయన హుషారుకి కారణం -.

'ఈ బొందిలో ప్రాణాలు వున్నంతవరకూ నటించాలన్నదే నా ధ్యేయం! నటించడంలోనే నాకు కావలసిన విశ్రాంతి లభిస్తుంది...' అంటారు ఆయన.

పాలకొల్లు స్వస్థలమైన అల్లు రామలింగయ్య స్వాతంత్ర్య పోరాట సమయంలో గాంధీజీ ఉపన్యాసానికి ఉత్తేజితుడై... అమలాపురంలో యువతరాన్ని వెంటబెట్టుకొని - స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. లాఠీదెబ్బలు తిన్నారు. జైలుకి వెళ్ళారు -.

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత - కమ్యూనిస్టు భావాలకు ఆకర్షితుడయ్యారు - ఎర్ర జెండా పుచ్చుకు తిరగకపోయినా - వారి భావాలూ... వారి విధానాలు నచ్చేవి -. కానీ... ప్రజాసేవ చెయ్యడానికి పార్టీ ఎందుకూ... పదవులు ఎందుకూ... అంటారు అల్లు రామలింగయ్య. అందుకే ఆయన హోమియోవైద్యం నేర్చుకున్నారు. ఉచితంగా హోమియో వైద్యం చెయ్యడం ఆయన హాబీ! ఇప్పటికీ చాలామంది ఆయన దగ్గర హోమియో మందులు తీసుకుంటూ వుంటారు - అల్లు వారి చెయ్యి మంచిదనే 'టాక్' కూడా వుంది.

అల్లు రామలింగయ్య చలనచిత్రరంగంలో ప్రవేశించిన తర్వాత - క్షణం తీరికలేని హాస్యనటునిగా... కామెడీ విలన్‌గా చాలా కాలం చాలా బిజీగా వుండేవారు. గీతా ఆర్ట్స్ పేరుతో కొన్ని చిత్రాలు నిర్మించారు. బంట్రోతుభార్య... దేవుడే దిగివస్తే... లాంటి చక్కని కథాచిత్రాలు నిర్మించిన అల్లు రామలింగయ్య ఒక దశలో నిర్మాణ రంగానికి టాటా చెప్పి, ఆ బాధ్యతని కుమారునికి అప్పచెప్పారు. 'కాలం మారింది! కుర్రాళ్ళ భావాలకు... నాభావాలకు కుదరదు! అలాంటప్పుడు చిత్ర నిర్మాణంలో నా చెయ్యిపెట్టకుండా వుండడమే బాగుంటుంది...' అన్నారు ఆయన. అల్లు రామలింగయ్య సినిమాల్లోకి రాకముందు రంగస్థలనటుడు, దర్శకుడు. కానీ సినిమా రంగంలో ప్రవేశించిన తర్వాత దర్శకత్వం జోలికి వెళ్ళలేదు -.

అల్లు మంచి గాయకుడు - ఆయన సినిమాలకు ఎన్నో పాటలుకూడా పాడారు.

చిత్రరంగంలో ప్రవేశించిన తర్వాత - ఆయనకి పోటీగా ఎవరో రావడం... వేషాలు తగ్గడం అలాంటి కష్టాలు అల్లుకి తెలియవు! ఎందుకంటే -. చిత్రరంగంలో అల్లు అంటే అంత గౌరవం... అంత అభిమానం. ఆయన శైలి ఆయన సొంతం. ఆయన పాత్రలు వేరెవరూ వేసి మెప్పించడం అసాధ్యం. అందరు నిర్మాతలకి... అందరు నటీనటులకు... హితుడు... సన్నిహితుడు అల్లురామలింగయ్య - అయితే - మానసికమయిన ఇబ్బందులు, (చదువుకుంటున్న కొడుకు ఎలక్ట్రిక్ రైలు ప్రమాదంలో మరణించడం) కష్టాలు... ఆయన నట జీవితానికి మధ్యలో బ్రేకులు వేశాయి!.... కానీ - కొడుకు అల్లు అరవింద్ మంచి నిర్మాతగా పేరుతెచ్చుకోవడం... అల్లుడు చిరంజీవి మెగాస్టార్ కావడంలాంటి మలుపులు అల్లుకి ఉత్సాహాన్ని ఇచ్చాయి -.

అశేష ప్రజల అభిమానం... ఆశీస్సులు... ఆయన్ని అనారోగ్యంనుంచి కాపాడి పునర్జన్మనిచ్చాయి -

'నేను మళ్ళీపుట్టాను ! నేనిప్పుడు కుర్రాణ్ణే' అంటూ... ఉత్సాహంగా వుండే అల్లు రామలింగయ్య 'సహస్ర చిత్ర రామలింగడు'గా తెలుగు చలనచిత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోవాలనుకుంటున్నారు.

- జి.ఎస్.



శ్రీ నారా చంద్రబాబునాయుడు
రాష్ట్ర ముఖ్యమంత్రి

జన్మభూమి ప్రగతిపథంలో విజన్ - 2020 లక్ష్యంగా పురోగమించే యువ నేతలకు మా శుభాభినందనలు



శ్రీ పెండ్యాల వెంకట కృష్ణారావు
కొవ్వూరు అసెంబ్లీ శాసనసభ్యులు

బొబ్బా సుబ్బారావు ఫోన్: 31910
కొవ్వూరు అసెంబ్లీ రథసారథి,
నగర పంచాయతీ వైస్ చైర్మన్

కోడూరి గంగరాజు ఫోన్: 31445
అధ్యక్షులు, కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు
కొవ్వూరు

ఫోన్: 31653
బూరుగుపల్లి సుబ్బారావు అండ్ బ్రదర్స్
శ్రీ సూర్యా ఫిల్లింగ్ స్టేషన్, ఇండియన్ ఆయిల్ డీలర్, కొవ్వూరు

ఫోన్: 31448
పడాల రామకృష్ణారెడ్డి
గణేష్ ఎంటర్ ప్రైజెస్, ఐ.బి.పి. డీలర్, కొవ్వూరు

ఫోన్: 31590
శ్రీ లక్ష్మి వెంకటేశ్వర బాయిల్డ్ అండ్ రా రైసుమిల్
మద్దుల కాశీ విశ్వనాథం, మట్టి వీర వెంకట వరప్రసాద


ఫోన్: 32318
ఇమ్మణ్ణి వీరశంకరం, బి.కాం.బి.ఎల్
అడ్వకేట్, మలకపల్లి

ఫోన్: 31549
వేములపల్లి శ్రీనివాసరావు
ఎల్.ఐ.సి. ఏజెంట్, కొవ్వూరు

ఫోన్: 31481 *రామాంజనేయ లారీ ట్రాన్స్‌పోర్టు* ఉప్పులూరి వెంకట్రావు	ఫోన్: 31179 *తిరుమల ఆటో ఫైనాన్స్* వి.వి.ఎస్.ఎస్.కె. ప్రసాద్	ఫోన్: 31422 *హనుమాన్ లారీ ట్రాన్స్‌పోర్టు* తాతిన రామారావు	ఫోన్: 31366 *శ్రీనివాస లారీ ట్రాన్స్‌పోర్టు* ఆర్. వెంకట్రావు
ఫోన్: 31164 *మెహర్ సాయి కార్ ట్రావెల్స్* పి. సోమశేఖర్	*పాలడుగుల సత్యనారాయణ* చిడిపి తెలుగుదేశం నాయకుడు	*పాలడుగుల శ్రీనివాసరావు* చిడిపి తెలుగుదేశం నాయకుడు	*పాలడుగుల వీరభద్రరావు* చిడిపి తెలుగుదేశం నాయకుడు
పాలడుగుల మంగారావు చిడిపి తెలుగుదేశం నాయకుడు	*అనపర్తి కృష్ణమూర్తి* ఉప సర్పంచ్ చిడిపి	*చిట్టూరి ప్రసాదరావు* చిడిపి తెలుగుదేశం నాయకుడు	*ఈదుప్పగంటి ధర్మరాజు* చిడిపి తెలుగుదేశం నాయకుడు
కొమ్మరాజు దుర్గారావు చిడిపి తెలుగుదేశం నాయకుడు	*కొయ్య సూర్యారావు* చిడిపి తెలుగుదేశం నాయకుడు	*జుజ్జవరపు వీరకృష్ణారావు* చిడిపి తెలుగుదేశం నాయకుడు	*జుజ్జవరపు రాజశేఖర్* చిడిపి తెలుగుదేశం నాయకుడు
ఎండపల్లి రంగారావు ఎం.పి.పి. సభ్యుడు, సాగునీటి సంఘం అధ్యక్షుడు, కుమారదేవం	*ఎండపల్లి రమేశబాబు* చాగల్లు చెరకు అభివృద్ధి మండలి చైర్మన్, కుమారదేవం	*ఎండపల్లి వీరరాజు* తెలుగుదేశం నాయకుడు కుమారదేవం	*మద్దుకూరి వెంకట్రావు* లెక్చరర్ కుమారదేవం
వట్టికూటి వెంకటేశ్వరరావు తెలుగుదేశం నాయకుడు కుమారదేవం	*మల్లిన వసుప్రసాద* వెంకటేశ్వరస్వామి ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్, కుమారదేవం	*ఎండపల్లి వెంకట హరిశ్చంద్రప్రసాద* తెలుగుదేశం నాయకుడు కుమారదేవం	*కుందుల శ్రీనివాసరావు* తెలుగుదేశం నాయకుడు కుమారదేవం
కుందుల రమేశ తెలుగుదేశం నాయకుడు కుమారదేవం	*కోడూరి సత్యనారాయణ* కాంట్రాక్టర్, తెలుగుదేశం నాయకుడు కుమారదేవం	*బొర్ర తాతారావు* కల్లుగీత సంఘం అధ్యక్షులు కుమారదేవం	*ఎండపల్లి తాతారావు* తెలుగుదేశం నాయకుడు కుమారదేవం


జైహింద్ — జై జన్మభూమి — జై తెలుగుదేశం

తారక తనయాభిరామం



తెలుగు సినీ పరిశ్రమ 'మహా నటుడు' అని పిలిచే స్వర్గీయ ఎన్టీఆర్‌కి వారసుడు బాలకృష్ణ. ఈ రోజు అగ్రహీరోలుగా వున్న అందరికంటే సీనియర్ హీరో బాలకృష్ణే. బాల నటుడుగా ఎన్టీఆర్ అడుగు జాడలలో అనుభవం పొందిన బాలకృష్ణకి పేరు తెచ్చి పెట్టిన చిత్రాల సంఖ్య తక్కువే అయినా మాస్ ఫాలోయింగ్ తెచ్చిపెట్టిన చిత్రాలు మాత్రం ఎక్కువే. 'బొబ్బిలి సింహం', 'ధర్మక్షేత్రం', 'రౌడీ ఇన్‌స్పెక్టర్', 'పెద్దన్నయ్య' వంటి చిత్రాలు నటుడిగా హీరోగా బాలకృష్ణ ఇమేజ్‌ని పెంచాయి. అలాగే జానపద చిత్రాల ఒరవడికి తెలుగులో ఫుల్‌స్టాప్ పడిపోయిందని అనుకున్న సమయంలో 'భైరవ ద్వీపం' లాంటి చిత్రంలో బాలకృష్ణ నటించారు. ఎస్.గోపాల రెడ్డి చిత్రాలు 'మంగమ్మగారి మనవడు', 'ముద్దుల మేనల్లుడు', 'మువ్వ గోపాలుడు' వంటి చిత్రాల సక్సెస్‌లు బాలకృష్ణ స్టార్ వాల్యూని పెంచాయి. అలాగే జగపతి వారి 'బంగారు బుల్లోడు' బాలకృష్ణ కెరీర్‌లో మరో మంచి చిత్రంగా నిలబడింది. 'మాతో పెట్టుకోకు, 'వంశానికొక్కడు' చిత్రాలు నిరాశకు గురి చేశాయని చెప్పొచ్చు. మరే ఇతర హీరోలతో ఇప్పటివరకు కలిసి నటించని బాలకృష్ణ ప్రస్తుతం కృష్ణ - కృష్ణంరాజు లాంటి అగ్ర హీరోలతో కలిసి నటిస్తున్నారు. ■

'జగమేమాయ' పాటకు ట్యూన్ చేసిందెవరు?



దేవదాసు చిత్రంలో 'జగమేమాయ బ్రతుకేమాయ' అన్న పాటకు స్వరకల్పన చేసింది ఎవరో తెలుసా?

'ఎం.ఎస్. విశ్వనాథన్' అంటే చాలా మంది ఆశ్చర్యపోవచ్చు. కారణం ఆ చిత్రానికి సంగీత దర్శకుడు 'స్వర్గీయ సుబ్బరామన్'. సుబ్బరామన్ ఆ పాటకు ట్యూన్ చేయకుండా విశ్వనాథన్ ఎందుకు చేసినట్టు?

ఆ పాటకు స్వరకల్పన చేసే సమయానికి సుబ్బరామన్ జబ్బుపడ్డారట. అతనికి సహాయకుడుగా వున్న విశ్వనాథన్ ఆ పాటకు ట్యూన్ చేశారట.

విఖ్యాత కథకుడు, నవలా చక్రవర్తి శరశ్చంద్ర ఛటర్జీ నవల ఆధారంగా 'దేవదాసు' చిత్రాన్ని వినోదావారు నిర్మించారు. నిర్మాత డి.ఎల్ నారాయణ, దర్శకుడు వేదాంతం రాఘవయ్య. ఆ పాత్రకు జీవం పోసింది డా॥ అక్కినేని నాగేశ్వరరావు. ఈ చిత్రం 26-6-1953 విడుదలైంది. ■

ఆదిలో శిఖిపింఛమౌళి ఆనక శకునీ భవానీ అన్నిటా భాసించిన శిఖామణి

అయ్యదేవర పురుషోత్తమరావు

నాటక చలన చిత్రరంగాలకు వారధిగా నిలచిన ప్రతిభావంతుడైన నటుడు సి.ఎస్.ఆర్. ఆయన నట సవ్యసాచి.

స్వతహాగా మేధావి, కుశాగ్రబుద్ధి, విద్యావంతుడు, పాత్రలో పరకాయ ప్రవేశం చేయగల దిట్ట. ప్రేక్షకులను తన నటనతో మైమరపింపజేసి తన వశం చేసుకుని ప్రశంసల వర్షం కురిపించుకోగల ప్రజ్ఞావంతుడు.

తనకు నాటక రంగం పుట్టినిల్లైతే చలన చిత్ర రంగం మెట్టినిల్లని నాటక రంగమైన పుట్టినిల్లు వదిలి మెట్టినిల్లు మదరాసులో స్థిరపడ్డా అప్పుడప్పుడు పుట్టినింటికి చుట్టం చూపుగా వస్తూ ఉండేవాడినని సి.ఎస్.ఆర్. అనేవారు. నాటక సినిమా రంగాలలో మకుటంలేని మహారాజుగా భాసించిన ప్రతిభావంతుడు సి.ఎస్.ఆర్ ఒక్కడే.


చిలకపూడి సీతారామాంజనేయులు అన్న సుదీర్ఘమైన పేరు కుదించబడి పొడి అక్షరాలలో- సి.ఎస్.ఆర్. అన్న పేరు చిరస్థాయి అయిపోయింది.

1907 జూలై 11వ తేదీ ప్లవంగ నామ సం॥ర ఆశ్వయుజ శు॥పాడ్యమి ఉదయం 9.30 గంటలకు సి.ఎస్.ఆర్. నరసరావు పేటలో జన్మించారు. తండ్రి గాయకుడు హరి ప్రసాదరావుగారి అభిమాని. ఆ రోజులలో హరి ప్రసాదరావుగారు హరిశ్చంద్ర, సారంగధర పాత్రలకు పెట్టింది పేరు. ఆయన ఆంధ్ర నటపితామహుడు.

సి.ఎస్.ఆర్. తండ్రిగారికి జ్యోతిష్యం తెలుసు. తన కొడుకు మహానటుడౌతాడని తనను తానేగాక కుటుంబాన్ని కూడా గొప్పగా పోషించగలడని భావించి తాను ఉద్యోగాన్ని విరమించి కొడుకుని కో ఆపరేటివ్ సబ్ రిజిస్ట్రార్ ఉద్యోగం నుంచి విరమింపజేసిన జ్ఞాన చక్షువు. ప్రోత్సాహపూరితమైన ఆ తండ్రి ఆశీస్సులే సి.ఎస్.ఆర్.ను మహా నటునిగా కళా పోషణలో చిరకీర్తినందేట్టూ చేసినాయి.

చిన్నప్పుడు మాస్టారి ప్రోత్సాహంతో మర్చంట్ ఆఫ్ వెనిస్ నాటకంలో షైలాక్‌గా, బొబ్బిలి యుద్ధంలో బుస్సీగా నటించారు.

సి.ఎస్.ఆర్. చేత చిన్నతనంలో చిరుతిండ్లు తినిపించి తనివితీర పద్యాలు పాడించుకునే వారు బంధువులు, స్నేహితులు, తండ్రిగారితోసహా. స్కూలు ఫైనల్ ప్యాసైన సి.ఎస్.ఆర్. తన పదిహేడవ ఏట 'రాధాకృష్ణ' నాటకంలో మొదట



శ్రీకృష్ణ పాత్ర ధరించి నాలుగు దశాబ్దాల పాటు తరగని తన నటనా వైదుష్యంతో చివరి వరకు రసజ్ఞుల్ని రంజింపజేశారు.

సి.ఎస్.ఆర్. శ్రీకృష్ణ పాత్ర ప్రశంసనీయంగా ఉండడానికి అంగసౌష్ఠవం గల ఆయన నిండైన విగ్రహం, స్ఫురద్రూపం, కనుముక్కు తీరు, ఆ రోజులలో నటుడికి అవసరమైన కమ్మని కంఠం ప్రధాన కారణాలైనాయి.

సి.ఎస్.ఆర్. ఆంజనేయులు సంగీత సాహిత్యాభినయ త్రివేణి. అప్పటికే కీర్తి ప్రతిష్ఠలనార్జించిన స్థానం నరసింహారావుగారి సరసన కొంత ఆలస్యం అయినా- శ్రీకృష్ణ పాత్ర ధరించి సమర్థుడనిపించుకున్నారు.

స్థానం సత్యభామ, టి. రామకృష్ణ శాస్త్రి, నారదుడు, రఘురామయ్య, రుక్మిణి, వంగర వేంకట సుబ్బయ్య వసంతకుడు, సి.ఎస్.ఆర్. శ్రీకృష్ణ పాత్ర ఒక మేలుకలయికగా ఉండేది ఆ రోజుల్లో. ఆ నాటకంలో పాత్రలు ఆరే. పాటలు పద్యాలు కోకొల్లలు. ప్రతి పాత్రకు కొద్దో గొప్పో చేతినిండా పని ఉన్న నాటకం అది. రాష్ట్రమంతటా, మైసూరు మొదలైన రాష్ట్రేతర ప్రాంతాలలోనే గాక రంగూన్ మొదలైన యితర దేశాలలో కూడా ఆ నాటకాన్ని వీళ్ళు ప్రదర్శించి ప్రశంసలొందారు.

తెలుగువారి ఉత్తమ నాటకం శ్రీకృష్ణ తులాభారం. అందునా శ్రీకృష్ణుడుగా సి.ఎస్.ఆర్. ఆంజనేయులు, సత్యభామగా స్థానం నరసింహారావులు నటించటం ఆ రోజులలో చాలా గొప్ప విశేషం. ఆ కారణంగానే ఆ కాలం తెలుగు నాటక స్వర్ణయుగంగా భాసించింది.

శ్రీకృష్ణ పాత్రలో మంచి పేరు తెచ్చుకున్న సి.ఎస్.ఆర్.కు 1936లో సరస్వతీ టాకీసువారు తీసే ద్రౌపది వస్త్రాపహరణం సినిమాలో శ్రీకృష్ణ పాత్రకు అవకాశం వచ్చింది. అందులో యడవల్లి, దొమ్మేటి, కన్నాంబ, చొప్పల్లి సూర్యనారాయణ భాగవతార్, సింహాద్రి నాగరాజా రావు, రామతిలకం మొదలైనవారు యితర ప్రధాన పాత్రలు. అందరికన్నా అధికంగా అయిదువేలు ఇవ్వటానికి అంగీకరించారు నిర్మాతలు. అలా అధిక పారితోషికంతో ఆరంభమైంది ఆయన సినీ జీవితం.

అంతకు పూర్వం 1933లో తీసిన రామదాసులో సి.ఎస్.ఆర్. శ్రీరాముడి పాత్ర కొన్ని

కారణాలవల్ల వెలుగు చూడలేదు. హెచ్.ఎం. రెడ్డిగారు సి.ఎస్.ఆర్. గురించి విని శ్రీకృష్ణ రాయబారం సినిమా తీయాలని సి.ఎస్.ఆర్.ని అడిగితే పద్యానికి అయిదు వందల లెక్కన చెల్లించమన్నారట. 'నీకిచ్చేది పెడితే అసలు సినిమాయే తీయవచ్చు' అనటంతో అది ఆగిపోయింది.

మొత్తం మీద 'ద్రౌపది'లో సి.ఎస్.ఆర్. కృష్ణ పాత్ర ఖాయమైంది. అయితే పోటీగా కావలి గుప్తా 'ద్రౌపదీ మాన సంరక్షణ' తీయటం ప్రారంభించారు. అందులో యడవల్లికి పోటీ బళ్ళారి రాఘవ, సి.ఎస్.ఆర్.కి పోటీ బందా.

ఈ పోటీలో ద్రౌపదీ వస్త్రాపహరణం విజయం సాధించింది. సి.ఎస్.ఆర్.కి అఖండ కీర్తి లభించింది. వైస్రాయి కూడా ఆ సినిమా చూశారు.

అధిక వ్యయప్రయాసలతో తీసిన ఆ చిత్రంతో సి.ఎస్.ఆర్. సినిమాలలో స్థిరపడిపోయారు. అయినా సంవత్సరానికి ఒకటో రెండో సినిమాలు తప్ప రాలేదు.

సి.ఎస్.ఆర్.కు భవానీ శంకరుడుగా చింతామణి నాటకంలో మంచి పేరుండేది. బిల్వ మంగళుడుగా బందా, చింతామణిగా స్థానం, సుబ్బిసెట్టిగా గండికోట జోగినాథం, శ్రీహరిగా సూరవరపు వెంకటేశ్వర్లు ఆ నాటకానికి మంచి పేరు తెచ్చారు.

స్థానం సి.ఎస్.ఆర్. పోటీ పడి నటించేవారు. సందర్భానుసారంగా సమయస్ఫూర్తితో జనరంజకంగా వారి స్వకపోల కల్పనతో కూడిన, చతురోక్తులతో ఆ రోజులలో రసజ్ఞలను మైమరిపింపచేసినా తర్వాత ఆ సంప్రదాయం వెర్రితలలు వేసి ఆ నాటకానికి కొంత అపకీర్తి తెచ్చి పెట్టింది.

సి.ఎస్.ఆర్. సారంగధరుడు, స్థానం చిత్రాంగిగా సారంగధర నాటకం మంచి పేరు తెచ్చుకుంది. సి.ఎస్.ఆర్. సంగీత సాహిత్యాభినయాలు మేళవించి జనం ముక్కుమీద వేలు వేసుకొనేట్టు చేసేవాడు.

స్థానానికి తాను భర్తగా శ్రీకృష్ణ తులాభారంలో, విటుడుగా చింతామణిలో పుత్రుడిగా సారంగధరలో నటించి కీర్తినార్జించారు.

స్థానం సి.ఎస్.ఆర్.ను గురించి చెబుతూ ఆ మాట, ఆ పాట, ఆ ఆట ఆయనకే చెల్లింది అనేవారు.

సి.ఎస్.ఆర్.కు సతీసావిత్రిలో సత్యవంతుడి పాత్ర, బొబ్బిలి యుద్ధంలో విజయరామరాజు పాత్ర, కన్యాశుల్కంలో గిరీశం పాత్ర పేరు తెచ్చినాయి.

సి.ఎస్.ఆర్. రామదాసు పాత్ర బళ్ళారి రాఘవ ప్రశంసలందుకుంది. 'నేను పాడలేను. నువు పాడతానన్నావు. ఇకనుంచి ఈ పాత్రనువే వేయాలి' అని ఆశీర్వదించి రాఘవ ఆ అవకాశం సి.ఎస్.ఆర్.కు కల్పించారు.

కళాపోషకుడైన కాశీనాధుని నాగేశ్వరరావుగారి కోరిక మేరకు హరిజనాభ్యుదయం దృష్టితో సి.ఎస్.ఆర్. తాండ్రి సుబ్రహ్మణ్యంగారితో పతిత పావన అన్న నాటకం రాయించి అందులో పరదేశి పాత్ర ధరించి గొప్ప ఖ్యాతిని గడించారు.

మహారాష్ట్ర భక్తుల పరంపరకు చెందిన సంత్ తుకారాంను తెలుగువారికి పరిచయం చేసిన ఘనత సి.ఎస్.ఆర్.కే దక్కింది.

కె. బాలసరస్వతిగారి చేత తుకారాం నాటకం వ్రాయించి తన శ్రీ లలిత కళా దర్శమండలి పక్షాన సి.ఎస్.ఆర్. ఎన్నో ప్రదర్శనలిచ్చారు. తుకారాం నాటకం సి.ఎస్.ఆర్.కు ప్రాణం. సి.ఎస్.ఆర్. పోయినప్పుడు తుకారాం పోయాడన్నారు. తుకారాం నాటకం ప్రదర్శన వల్ల వచ్చిన పదివేల రూపాయలు సుభాష్ చంద్రబోస్ ఇండియన్ నేషనల్ ఆర్మీకి కెప్టెన్ లక్ష్మి ద్వారా అందజేశారు.

ఆ రోజులలో బ్రిటీషు ప్రభుత్వం వారు 'వార్ ఫండ్ నాటకాలు' ఆడించేవారు. జాతీయవాది అయిన సి.ఎస్.ఆర్. కు అది ఇష్టం లేక సినిమాలవైపే ఎక్కువ దృష్టి సారించారు.

సి.ఎస్.ఆర్. దేశభక్తుడు, జాతీయవాది. 1938లో తుకారాం చిత్రాన్ని సినిమాగా తీశారు. ఆయనే సంభాషణలు వ్రాశారు.

సి.ఎస్.ఆర్. సినిమాలలో వెలుగునీడలు చూశారు.

'శ్రీరామ పాదుకాపట్టాభిషేకము నాటకంలో' శ్రీరాముడిపాత్ర ధరించేవారు సి.ఎస్.ఆర్. అది తరువాత చలనచిత్రంగా తీశారు. అద్దంకి దశరథుడు, కన్నాంబ కైక, దాసరి కోటిరత్నం కౌసల్య, బందా భరతుడు, కొచ్చెర్ల కోట లక్ష్మణుడు, రఘురామయ్య భరద్వాజుడుగా నటించారు.


సి.ఎస్.ఆర్. చలన చిత్ర జీవితంలో కలికితురాయి 'శ్రీవేంకటేశ్వర మహాత్మ్యం' 1935లో ఈ సినిమా తీశారు. అది కనకవర్షం కురిపించింది. తెలుగువారి ఇష్ట దైవమైన శ్రీ వేంకటేశ్వరుడుగా సి.ఎస్.ఆర్. అందరి హృదయాలను ఆకట్టుకున్నారు. ఆ చిత్రం నెగెటివ్ అగ్నికి ఆహుతి అయింది.

సి.ఎస్.ఆర్. కు అఖండ కీర్తి తెచ్చిపెట్టిన మరో చిత్రం శోభనాచలవారి 'భీష్మ'. అందులో బలిజేపల్లి వారు రచించిన సీసపద్యం ప్రేక్షకుల్ని వెర్రెత్తించేసింది.

సి.ఎస్.ఆర్. నటించిన జయప్రద చిత్రం విజయం సాధించలేదు. అయినా దాన్నే 1950 ప్రాంతంలో 'రాజవిక్రమ' అనే పేరుతో కొంత మెరుగులు దిద్ది విడుదల చేసినా లాభం లేక పోయింది. 'చూడామణి' సి.ఎస్.ఆర్. నటించిన మంచి చిత్రం. వాల్మీకి చిత్రంలో ఒక మంచి పద్యం సి.ఎస్.ఆర్. పాడారు.

తరువాత సి.ఎస్.ఆర్.కు మంచి పేరు తెచ్చిన చిత్రం సారధీవారి 'గృహప్రవేశం' 'హల్లో మైడియర్ తులశమ్మక్కా' అంటూ రంగప్రవేశం చేసిన తీరు గిరీశం పాత్రని మరపింప చేస్తుంది. ఆయన అందులో పాడిన రెండు పాటలు, ఒక పద్యం నటుడుగా గాయకుడుగా ఆయనకున్న అధికారాన్ని తెలియజేస్తాయి.


మాయాబజార్‌లో శకునిగా...



చివరలో భక్త శిరియాళ, వాలిసుగ్రీవ, మాయా రంభ మొదలైన చిత్రాలలో తానుగా పాడారు.

శివరావు నిర్మించి 'పరమానందయ్య శిష్యులు' చిత్రంలో పరమానందయ్య పాత్ర సి.ఎస్.ఆర్. నటనకు మరో గీటురాయి. 'రామానుజ' అన్న పదాన్ని, సంతోషంతో, కోపంతో, వైరాగ్యంతో, వెటకారంతో ఎలా అనాలో చూపిన ప్రతిభాశాలి. నిత్య కళ్యాణం పచ్చతోరణం, కన్యాదానం, కన్యాశుల్కం ఆయన నటనకు మచ్చుతునకలు. శ్రీ రాజరాజేశ్వరి ఫిలింస్ కంపెనీవారి తల్లిప్రేమ, సురభి, పాదుక, సౌదామిని, లక్ష్మి, సతీ సక్కుబాయి సి.ఎస్.ఆర్.కి పేరు తెచ్చిన చిత్రాలు. సారధీవారి మాయా లోకం, గృహప్రవేశం, అంతా మనవాళ్ళే, ఎత్తుకుపైఎత్తు, రోజులు మారాయి సి.ఎస్.ఆర్. నటనా వైవిధ్యానికి నిదర్శనాలు.

భరణీవారి రత్నమాల, లైలామజ్ను, ప్రేమ, చక్రపాణి సి.ఎస్.ఆర్. నటనకు నిలువుటద్దాలు.

వినోదావారి దేవదాసు, స్త్రీ సాహసం, కన్యాశుల్కం విజయావారి పాతాళభైరవి, అప్పుచేసి పప్పుకూడు, మాయాబజార్ చిత్రాలు ఆయన నటనకు మైలురాళ్ళు. భక్త కుచేల చిత్రం చిత్రపు నారాయణ మూర్తిగారు సి.ఎస్.ఆర్ కుచేలుడుగా తీశారు. అందులో సి.ఎస్.ఆర్. నటన పరాకాష్ట చెందింది. అందులో ఆయన పాడతారని చాలా ఆశించారు. కానీ ఆయనకు ఘంటసాల ప్లేబాక్ పాడారు.

ఆ చిత్రాన్ని చూసి మళయాళంలో 'శ్రీకృష్ణ కుచేల' నిర్మించారు. ఏ ఒక్క తమిళ చిత్రంలోనూ నటించని తాను మలయాళ కుచేలలో నటించి ఘనకీర్తి తెచ్చుకుని అప్పటి గవర్నర్ వి.వి. గిరిగారితో ఉత్తమ నటుడుగా పురస్కారాన్నందుకున్నారు.

ఆ చిత్రం విజయంతో దాన్ని తెలుగులో డబ్ చేశారు. అప్పటికి సి.ఎస్.ఆర్. పోవడంతో మద్దాలి కృష్ణమూర్తి సి.ఎస్.ఆర్.కి కంఠం యిచ్చారు.

1945లో దక్షిణభారత సినిమా వార్షికోత్సవానికి ఇంటూరి వెంకటేశ్వరరావు గారి పిలుపుపై- సి.ఎస్.ఆర్. మదరాసు సినీ వర్కర్సు యూనియన్‌కి అధ్యక్షుడయ్యాడు. సి.యస్.ఆర్. దర్శకత్వంలో ప్రారంభించిన 'శివగంగ', 'రిక్షావాలా' చిత్రాలు మధ్యలోనే ఆగిపోయాయి.

తీరుబడి అయినపుడు పాండీ బజారులో మిత్రులతో సినిమా ముచ్చట్లు చెప్పుకునేవారు.

సిఎస్ఆర్ లేని పాండీబజారు శివుడు లేని కైలాసం' అని ఇంటూరివారి తమ సినిమా పత్రికలో సి.ఎస్.ఆర్. పోయినపుడు తన ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. నాగయ్య అంత మహానటుడు 'ఒకరకంగా సిఎస్ఆర్ నాకు గురువు' అన్నారు. ముక్కామల, ఎస్.వి. రంగారావు, గుమ్మడి సి.ఎస్.ఆర్.ని ఎంతో గౌరవించేవారు. లలిత హాస్య ప్రదర్శనలో సిఎస్ఆర్‌ని మించిన నటుడు లేరని దర్శకుడు కె.వి. రెడ్డిగారు అనేవారు.

సిఎస్ఆర్ నాలుగు దశాబ్దాల పాటు తిరుగులేని, మరపురాని మహానటుడుగా భాసించారు.

నాలుగు దశాబ్దాలపాటు జయప్రదంగా నట జీవితం సాగించిన ఆ నటయోగి 1963 అక్టోబర్ 8న తనువు చాలించి నట రాజ సాయుజ్యం పొందాడు. ఆయనకు నలుగురు కుమార్తెలు, ఒక కుమారుడు.

గుప్త దానాలకు ఆయన పెట్టింది పేరు.

భేషజం, ఆడంబరం, ప్రచారం ప్రాపకం ఆయనకు ఆమడదూరం.

నవ్వినవ్వించగల శక్తి ఆయనకుండేది.

ప్రజాహిత కార్యక్రమాల పట్ల అధిక ఆసక్తి గల వ్యక్తి ఆయన. బ్యాట్‌మింటన్ ప్లేయర్. తీరిక సమయాలలో ఆడుతూ ఉండేవారు చలోక్తులతో అందరినీ అలరిస్తూ.

నటన ఆయన జీవితం. నాటకం సినిమా ఆయన రెండు కళ్లు. మానవతావాదం ఆయన హృదయం. ఆ మహామనీషి జీవితం సార్థకం.

మహానటుడుగా ఆయన ఎందరికో మార్గదర్శకుడు. భక్తి పాత్రలకు పేరు గాంచిన (రామదాసు, తుకారాం) ఆయన ప్రియశిష్యుడు శ్రీచుండూరు మధుసూధనరావు నేటికి మళ్ళీ సి.ఎస్.ఆర్.ని ప్రత్యక్షం చేయగల ప్రతిభాశాలి. సి అంటే క్రియేటివ్ ఎస్ అంటే స్టాండర్డు, 'ఆర్' అంటే రియాలిటీ అని సి.ఎస్.ఆర్. అనే అక్షరాలకు ఆయన నిర్వచనం చెబుతారు. ■


మలుపుల్లో నిలబడి పన్నీరు చిలికిన ఆ నలుగురు

ఇ.ఎస్. మూర్తి

స్పందించే మనసున్న ప్రతి మనిషికి సినిమా పాట ఒక టానిక్ లాంటింది. మన యాంత్రిక జీవితంలో కూడా ఒక్కోసారి ఒక సబ్బువాసన వల్లనో కొత్త పుస్తకాల వాసనో కొన్నికొన్ని పౌడర్లు రాసుకున్నా మనసు గతంలోకి వెళ్లిపోతుంది. మన కిష్టమైన సంఘటనలని గుర్తు చేస్తుంది. అలాంటి అనుబంధమే సినిమా పాటతో మనిషికి ఉన్నది అని నా కనిపిస్తుంది.


తెలుగు సినిమా సంగీత నందనవనంలో వివిధ పరిమళాల పువ్వుల మొక్కలు ఎదిగాయి. ప్రతి దానికీ ఓ ప్రత్యేకత ఉంది. అరుదైన ఆ మొక్కలు మన సంగీత దర్శకులైతే వాటి వన్నెవన్నెల పువ్వులే మనం మరిచిపోలేని వేల పాటలు.

సృజనాత్మకమైన కథా చిత్రాలు రావడం మొదలయ్యాక ఇప్పటి వరకూ తెలుగు సినిమా సంగీతం నాలుగు మలుపులు తిరిగింది. ఇందులో




తొలిమలుపు సాలూరి రాజేశ్వరరావు గారి సంగీత సారథ్యంలో తిరిగితే, కె.వి. మహదేవన్ రెండో మలుపుకి కారకులు. ఇళయరాజా మూడో మలుపు తిప్పగా నాలుగోది నేటి యువతరానికి Heart beat అయిన A.R. రెహమాన్‌కి సాధ్యమయ్యింది.


సాలూరి రాజేశ్వరరావు, చలన చిత్ర రంగంలో ప్రవేశిస్తూనే సినిమా పాటకో magic touch ఇచ్చారు. తొలి రోజుల్లో ఆయన చేసిన Basic Records వింటే ఈ విషయం అర్థమై పోతుంది. "పోయిరావే కోయిలా" "ఓ విభావరీ" వంటి పాటల బాణీలు అందులో ఆయన ఉపయోగించిన ORCHESTRAL TREND ఇప్పటికీ కొత్తగానే ఉంటుంది. "మన సంగీతం మాత్రమే వింటూ ఉంటే, సినీ సంగీతంలో, వైవిధ్యం కనిపించదు అందువలన విదేశీ సంగీత బాణీలని వినడం వాటిని ఆధారంగా చేసుకొని



ఇళయరాజా



మహదేవన్




ఎ.ఆర్. రహమాన్

పాటల్లో కొత్తదనం తీసుకురావడంలో తప్పులేదని నమ్ముతున్నాను" అన్న సంగీత దర్శకులు సలీల్ చౌధురి మాట అక్షరాలా నిజం అని తెలుగు సినిమా పాటలో ఋజువు చేసినది సాలూరి వారే. Theme from a summer place, Musthafa మొదలైన పాశ్చాత్య గీతాల్లోంచి ప్రాణం పోసుకున్న "ఓ జవరాలా!" (భార్యాభర్తలు), హలో హలో ఓ అమ్మాయి (ఇద్దరు మిత్రులు) పాటలే ఇందుకు నిదర్శనం. ఆ రోజుల్లోనే ఆయన ఉపయోగించిన Saxophone, గిటార్లు, Trumpets వింటుంటే, రాబోయే కాలంలో వచ్చే సంగీతానికి నాంది పలికారు అనిపిస్తుంది. (రాజేశ్వరరావుగారు మల్లీశ్వరి, మిస్సమ్మ, విప్రనారాయణ, భక్తజయదేవ, ఆరాధన, భార్యాభర్తలు, అమరశిల్పి జక్కన వంటి ఎన్నో చిత్రాలకి గొప్ప సంగీతాన్ని అందించారు అని మీకు చెప్పాలనుకుంటే, గాంధీజీ ఎవరో భారతీయులకి చెప్పినట్లు అవుతుందని, ఆ ప్రయత్నం చెయ్యలేదు). వారు సమకాలీన సంగీతయుగం లోంచి ఆధునిక యుగానికి సంగీతాన్ని మళ్లించిన సారథి.

అయితే రాజేశ్వరరావుగారూ, వారి సమకాలీనులు ఒక స్వర్ణయుగం స్థాపించి రాజ్యం చేశారు అన్నది మాత్రం నిజం.

'నీలిమేఘాలలో గాలికెరటాలలో' (బావామరదళ్ళు) అంటూ మనసుని డోలలూగించి '"అనురాగము విరిసేనా ఓ, రేరాజా!" (దొంగరాముడు) అని జాబిలినే లాలించి "రసిక రాజ తగువారము కామా?" (జయభురి) అంటూ రసికులైన శ్రోతల గుండెల్లో జయభేరి మ్రోగించారుపెండ్యాల నాగేశ్వరరావుగారు. ధాటీ అయిన శాస్త్రీయ సంగీతాన్ని అలవోకగా సినిమా పాటగా మార్చిన ఆ మహామనీషి "కొండగాలి తిరిగింది" వంటి Haunting Melodies కూడా చేసి చిరస్మరణీయులయ్యారు. ఆ కాలం సంగీత దర్శకులలోనే కొందరికి కొన్ని ప్రత్యేకమైన పాటలు సుదీర్ఘమైన సంగీత యానంలో మైలు రాళ్ళయ్యాయి. సువర్ల దక్షిణామూర్తిగారు 'సంతానం' చిత్రంలో ఎన్నో మంచి పాటలు చేశారు. వాటిలో లతామంగేష్కర్ చేత పాడించిన 'నిదురపోరా తమ్ముడా" పాట ఇప్పటికీ ప్రతి తెలుగువారికీ జోలపాటే. అలాగే ఆదినారాయణ రావుగారు ఎన్నో చిత్రాల్లో ఎన్నో మధురమైన బాణీలు కూర్చి "హాయి హాయిగా ఆమనిసాగే" పాట ద్వారా (సువర్ణసుందరి- హిందీ) దేశమంతా పాపులర్ అయ్యారు. 'మనోరమ' చిత్రంలో రమేష్ నాయుడుగారు తలత్ మహమూద్ చేత పాడించడం తెలుగు సంగీత చరిత్రలో ఒక గొప్ప సంఘటన. ("మరిచిపోరాదోయి", "అందాలసీమ")కళ్యాణి రాగంలో ఎన్నో వందల పాటలు వున్నప్పటికీ హిందుస్తానీ ఛాయలలో రమేష్ నాయుడుగారు చేసిన రెండు పాటలు "జోరుమీదున్నావు తుమ్మెదా" "మనసా తుళ్ళిపడకే" అన్నవి అవి పాడిన సుశీలగారికి, జానకిగారికి మంచి పేరు తెచ్చిపెట్టాయి. ఆనాటి సంగీత దర్శకులలో పంక్చ్యువాలిటీకి ప్రాధాన్యమిచ్చి, ఎంతో క్రమశిక్షణతో లలిత సంగీతాన్ని చేసిన ఘనత టి. చలపతిరావుగారిదే. రికార్డింగ్ టైముకి పది నిమిషాలు ఆలస్యంగా వచ్చినా, ఎంత పెద్ద విద్వాంసుడికైనా థియేటర్‌లోకిప్రవేశం ఉండేది కాదు. ఇంతటి ఆర్మీ డిసిప్లిన్ వున్న చలపతి రావుగారి సంగీతం ఎంతో మనోహరంగా లలితంగా ఉండేది. "నేడు శ్రీవారికి మేమంటే పరాకా" (ఇల్లరికం) పాట ఒక్కటి చాలు దీనికి నిదర్శనం. ఎక్కువగా కన్నడ చిత్రాలకు సంగీత దర్శకత్వం చేస్తూ తెలుగు సినిమాలో కూడా మంచి పేరు తెచ్చుకున్న రాజన్‌నాగేంద్ర, జి.కె. వెంకటేష్‌లు, తమదైన ఖచ్చితమైన బాణీలు చేశారు. "పాడనా తెలుగుపాట", "ఒక వేణువు" (అమెరికా అమ్మాయి) "మ్రోగిందివీణా" (జమీందారుగారి అమ్మాయి) ఉదాహరణలు. రాజన్ నాగేంద్ర సంగీతంలో సుందరమైన, సున్నితమైన బాణీతోబాటు శంకర్‌జైకిషన్, లక్ష్మీకాంత్-ప్యారేలాల్ పాటలలోలా పాట వెనుక violin Arrangements, అటువంటి బాక్‌గ్రౌండ్ మ్యూజిక్ వినిపిస్తుంది. "ఎన్నెన్నో జన్మలబంధం", "నింగీనేలా" (పూజ), "సిరిమల్లెనీవే", "వీణవేణువైన", "మానసవీణ" (పంతులమ్మ) పాటలు తెలుగువారి హృదయాల్లో ఎప్పటికీ నిలిచేవుంటాయి.

తెలుగు చలన చిత్ర చరిత్రలో అనుకోని అందమైన మలుపు 'మామ' మధుర సంగీతం, "మామా" అని చిత్ర పరిశ్రమలో ముద్దుగా పిలుచుకునే కె.వి. మహదేవన్ 'మంచి మనసులు" చిత్రంతో చిరుగాలిలా వచ్చి సంగీతాన్ని చిలికి చిలికి గాలివానైన సంగీత దర్శకులు. బాబూ మూవీస్ సంస్థకి ఆయన సంగీతం కూర్చిన మంచి మనసులు, మూగమనసులు, తేనెమనసులు, కన్నె మనసులు చిత్రాలు అందరి మనసులనీ దోచుకున్నాయి. మెలొడీ చెయ్యడంలో అనితర సాధ్యమైన కల్పనగల మహదేవన్ పాటలు 'గోరొంక గూటికే చేరావు చిలకా" (దాగుడు మూతలు) "నీవు నా ఊహలందే నిలిచావూ" (ఇల్లాలు) లాంటి మధురమైన గీతాలూ, "అయ్యయ్యో బ్రహ్మయ్య" (అదృష్టవంతులు) "చెంగావి రంగుచీర" (బంగారుబాబు) లాంటి సరదాపాటలు సమపాళ్ళలో చేసి తన సంగీత కరవాలానికి రెండువైపులా పదునే అని చూపించారు. అయితే ముఖ్యంగా మామ శాస్త్రీయ సంగీత పద్ధతిలో తెలుగువాళ్ళకి ఒక కొత్తదనం కనిపించింది. శహనరాగంలో వున్న అతికొద్ది తెలుగు పాటల్లో "చూచి వలచి" (వీరాభిమన్యు), అలాగే పున్నాగవరాళిలో "అమ్మకడుపు చల్లగా" (సాక్షి) మామ మనకిచ్చిన ఆణిముత్యాలు. ఇంకో ముఖ్యమైన విషయం ఏమిటంటే Folk Songs ఆయనలా ఎవరూ చెయ్యలేరు. అని అనిపిస్తుంది. "ఎంకొచ్చిందోయ్ మావా" (దాగుడుమూతలు) "గోదారిగట్టుంది" (మూగమనసులు) "మావా మావా మావా", (మంచి మనసులు) ఎప్పటికీ మరచిపోలేము. 'మామ' గాయకులలో రెండు తరాలవాళ్ళని చూసిన సంగీత దర్శకులు. ఘంటసాల వారి తర్వాత రామకృష్ణ, బాలసుబ్రహ్మణ్యం వంటి కొత్త గొంతులతోచక్కని పాటలు పాడించి 'శంకరాభరణం' చిత్రంతో బాలసుబ్రహ్మణ్యం గారికో ప్రత్యేకస్థానాన్ని కల్పించినది మహదేవన్‌గారే. పాశ్చాత్య ఛాయలు ఏమాత్రం లేకుండా కేవలం తన మెలొడీ సంగీతంతోనే ఎన్నో సంవత్సరాల పాటు తెలుగు వాళ్ళ అభిమాన సంగీత దర్శకులయ్యారు మహదేవన్. రాజేశ్వరరావ్ నుంచి మహదేవన్ వరకూ వున్న transition period లో తెలుగువారిలో కోదండపాణిగారు మరొక గొప్పసంగీత దర్శకులు. వారి "తనివి తీరలేదే" పాటగానీ "మనసే అందాల బృందావనం"గానీ "కన్నుల్లో మిసమిసలు"గానీ వింటుంటే ఆయనదైన ఓ బాణీని మనం గుర్తుపట్ట గలుగుతాం. వీరికి ఇంకొంచెం ముందు కాలానికి వెళితే 'మజా' అయిన సంగీతాన్ని చేసేందుకనే ఇద్దరు సంగీత దర్శకులు వచ్చారు. ఒకరు సత్యం, మరొకరు చక్రవర్తిగారు. దక్షిణాది ఆర్.డి. బర్మన్‌గా పేరు తెచ్చుకుని లయ ప్రధానమైన కమ్మని సంగీతాన్ని సత్యంగారు చేస్తే, అతి తక్కువ కాలంలో ప్రజాభిమానాన్ని పొందిన అత్యంత పాపులర్ మ్యూజిక్ డైరెక్టర్ చక్రవర్తి. చక్రవర్తి స్వరపరిచిన 'శారద', 'చీకటి వెలుగులు', బలిపీఠం' చిత్రాల్లోని



సత్యం

పాటలు మధురమైన వారి సంగీతానికి మచ్చుతునకలు. సరిగ్గా ఇదే కాలంలో అప్పుడప్పుడు ఒక తెలుగు సినిమాకి సంగీతాన్ని కూర్చి మరిచిపోలేని ముద్ర వేసిన సంగీత దర్శకులు ఎమ్.ఎస్. విశ్వనాథన్. నిజానికి 'తెనాలి రామకృష్ణ' చిత్రంతోనే ఎంతో మంచి పేరు తెచ్చుకున్న విశ్వనాథన్-రామ్మూర్తి ద్వయంలో వీరు ఒకరు. తర్వాత కాలంలో ఎమ్.ఎస్. విశ్వనాథన్‌గా ఎన్నో చిత్రాలకి సంగీత దర్శకత్వం వహించి పేరు తెచ్చుకున్నారు.

తెలుగు సినిమా సంగీతం తిరిగిన మూడో మలుపుకి పరోక్షంగా తమిళ సంగీత దర్శకులు ముఖ్య కారకులు. పశ్చిమ దేశాల్లో సమకాలీన సంగీతపు మార్పులని దృష్టిలో పెట్టుకుని రాజేశ్వరరావ్‌గారు తమ బాణీలని ఎలా మార్చుకుంటూ వచ్చారో అలాగే తమిళంలో ఎమ్.ఎస్. విశ్వనాథన్ రెండడుగులు ముందుకెళ్ళి


చక్రవర్తి

ప్రయోగాలు చేశారు. 'లేతమనసులు' చిత్రంలో "ఈ పువ్వులలో" (నాన్‌న్రిసాల్వేన్ అన్న తమిళపాట ఆధారంగా) అన్న పాటలో పియానో అరేంజ్‌మెంట్స్, 'ప్రేమించిచూడు' చిత్రంలో "అందాలే తొంగి చూసే" పాటలో పాడించిన సెకండ్స్, వీటన్నింటినీ మించి "అందమైన అనుభవం"లో "సింగపూరు సింగారి" పాటని హిందోళ రాగంలో చేసి పూర్తి వెస్టర్న్ పాప్ కలర్ ఇవ్వడం ఇవన్నీ చూస్తే ఆయన పాశ్చాత్య సంగీతానికి ఎంత దగ్గరగా వెళ్ళారో అర్థమవుతుంది. అయితే ఇక్కడొక విషయం చెప్పుకోవాలి. విశ్వనాథన్‌గారి సంగీతంలో ఈ ట్రెండ్‌కి కారణం వారి వద్ద వున్న (ఫిలిప్స్, ఛార్లీ వంటి) కొందరు ఆంగ్లో ఇండియన్ కండక్టర్స్. సరిగ్గా ఆ కాలంలో సంగీత దర్శకుడిగా ఒక అత్యంత ప్రతిభాశాలి రంగ ప్రవేశం చేశారు. వారే ఇళయరాజా. మొదట్లో అందరిలాగే చక్కని మెలొడీస్ చేస్తూ ప్రారంభించిన ఇళయరాజా అనతికాలంలోనే తమ విశ్వరూపాన్ని చూపించారు. ఆర్కెస్ట్రాలో ఎన్నో మార్పులు చేశారు. వయొలిన్, వియోలా, బెల్లో, డబుల్ బేస్‌లు ఉపయోగించి (వీటిని స్ట్రింగ్స్ సెక్షన్ అంటారు) ఫోర్ పార్ట్ హార్మనీ (అంటే ఈ నాలుగు వాద్యాలూ నాలుగు వేరేవేరే స్వరాలు వాయించడం) చేసిన మేధావి ఆయన. మన దక్షిణాది వాళ్ళు గర్వించేలా London Philharmonic orchestra కండక్ట్ చేసిన మొదటి భారతీయుడు ఆయననే. సినిమా పాటలలో ఆయన చెయ్యని ప్రయోగం లేదు. ఇళయరాజా పాశ్చాత్య శాస్త్రీయ సంగీతంవైపు మక్కువ చూపించి Orchestrisation లో గొప్ప మార్పులు తెచ్చారు. Bass guitar కి ఓ ప్రత్యేకస్థానం కలిగించారు. Electronic Keyboards తో ఆయన చేసిన ప్రయోగాలు కోకొల్లలు. ఆయన పాశ్చాత్య శాస్త్రీయ సంగీతం లోతుల్లోకి వెళుతూ Symphony కూడా చేశారు, కానీ వెస్టర్న్ పాప్ మ్యూజిక్ Western Pop Mussic వైపు ఎందుకో అంత ఆసక్తి చూపించలేదు. దీనివల్ల యువతరం కాలేజీ పిల్లలు, ఎమ్.టి.వి. లాంటి వెస్టర్న్ మ్యూజిక్ టివి. చానెల్స్ వైపు మొగ్గారు. ఈ వెలితిని ఒక పెర్ఫామింగ్ ఫిల్మ్ మ్యూజీసియన్‌గా ఉంటూనే ఎవరూ ఊహించని విధంగా, దిలీప్ అనే ఓయువకుడు భర్తీ చేశాడు. అతనే నేటి మేటి



టి. చలపతిరావు

సంగీత దర్శకుడు ఎ.ఆర్. రెహమాన్. గులకరాళ్ళ డబ్బా మోగించి గొప్ప సంగీతం అని దబాయించలేదు రెహమాన్. గులకరాళ్ళ శబ్దాన్ని కూడా స్వరాలుగా మార్చి వీనుల విందుగా అందించాడు. ఒక విధంగా అతను శబ్దం మీద పరిశోధన చేసిన ఏకైక సంగీత దర్శకుడు. విదేశీ పాప్ ఆల్బమ్స్‌లో వినిపించినట్లు, మనం రికార్డ్ చేస్తే ఎందుకు ఆ క్వాలిటీ రావడం లేదు అన్న మీమాంసతో శోధించి అఖండ విజయాన్ని సాధించాడు. సంగీతంలో తనది అంటూ ఓ ఖచ్చితమైన ట్రెండ్ స్థాపించి మకుటంలేని మహారాజయ్యాడు. ప్రస్తుతం అందరు నిర్మాతలూ తమ సంగీత దర్శకులని "రెహమాన్ పాటలా ఉండాలి సార్" అని కోరే స్థాయికి ఎదిగిన రెహమాన్ తరవాత మరో మలుపు తిప్పేది ఎవరో వేచి చూడాల్సిందే. ■


ఎస్.పి. కోదండపాణి


Value for Money
Value for Style
The Complete Range Of
◆ Shirts ◆ Trousers
◆ Jeans ◆ T-Shirts
at Unbelievable Prices!
Kumar®
SHIRTS
abc
COMPANYS APPROVED SHOWROOM AT : HYDERABAD ◆ Mubarak Bazar Lane, Abids ◆ Abids to Kothi Road ◆ Balanagar ◆ Chikkadpally ◆ Lakdikapul ◆ Ameerpet ◆ Kachiguda ◆ Malakpet ◆ Chaitanyapuri, Dilsuknagar ◆ Nayapul ◆ Kukatpally (KPHB Colony) ◆ Chandanagar, BHEL ◆ Saidabad Main Road SECUNDERABAD ◆ R.P.Road ◆ M.G. Road ◆ S.D. Road ◆ Pallika Bazar, Station Road


Value for Money
Value for Style
The Complete Range Of
◆ Shirts ◆ Trousers
◆ Jeans ◆ T-Shirts
at Unbelievable Prices!
Kumar®
SHIRTS
abc
COMPANYS APPROVED SHOWROOM AT : HYDERABAD ◆ Mubarak Bazar Lane, Abids ◆ Abids to Kothi Road ◆ Balanagar ◆ Chikkadpally ◆ Lakdikapul ◆ Ameerpet ◆ Kachiguda ◆ Malakpet ◆ Chaitanyapuri, Dilsuknagar ◆ Nayapul ◆ Kukatpally (KPHB Colony) ◆ Chandanagar, BHEL ◆ Saidabad Main Road SECUNDERABAD ◆ R.P.Road ◆ M.G. Road ◆ S.D. Road ◆ Pallika Bazar, Station Road



హైటు ఐదే ఫీట్లు నటన యాభై ఫీట్లు చేత బి.ఎన్. బ్యాటు మూడు పదుల నాటౌట్ !

(మూడు దశాబ్దాల నటుడు చంద్రమోహన్ అనుభవాలు, జ్ఞాపకాలు)

బి. ఎన్. రెడ్డిగారి చిత్రంలో నటించడం వలన పెద్దలందరితోనూ పరిచయాలు అయ్యాయి. అందరూ నన్ను వారి కుటుంబంలో ఒకణ్ణిగా చూసేవారు. "అబ్బాయి యిది సీరియస్ ప్రొఫెషన్! జాగ్రత్తగా వచ్చిన అవకాశాల్ని సద్వినియోగపరచుకో! ముఖ్యంగా నీ కారక్టర్ జాగ్రత్తగా కాపాడుకో" అని హితబోధ చేశారు.

నాకు తేనె మనసులు చిత్రంలో ఛాన్సు తగులుతుందనుకున్నాం నేను- నా ఫ్రెండ్స్. ఏలూరు అగ్రికల్చరల్ ఆఫీసులో సెక్షన్ ఆఫీసర్‌గా ఉద్యోగం చేస్తూ- నాటక ప్రదర్శనలలో పాల్గొంటూ పరిషత్తులలో ప్రైజ్ సంపాదించడమే అప్పట్లో నా పని! బాపట్ల నుంచి నాకు వచ్చిన అలవాటే యీ నాటకాలాడడం!

మా నాన్న వీరభద్రరావుగారు నన్ను బి.యన్ రెడ్డిగారికి పరిచయం చేశారు విజయవాడలో. అయిదు నిమిషాలు టైమ్ ఇచ్చారు నాకు. తీరా గదిలోకి వారి ముందుకు వెళ్ళాక ఇంటర్వ్యూలో ఏ ప్రశ్నలు వేయలేదు. చొక్కా తీసేయమన్నారు. కట్ బనీనుతో నిలబడ్డాను. ప్రక్కనున్న ఫోటోగ్రాఫర్ టక టక నాలుగైదు ఫోటోలు లాగేశాడు నావి. ఎడ్రస్ ఇమ్మన్నారు. ఇచ్చాను. సెలక్ట్ అయితే ఆరునెలలు మద్రాస్‌లో వుండాలి అన్నారో పెద్దాయన. ఆయన లింగమూర్తిగారని తర్వాత తెలిసింది. పేరడిగారు. 'చంద్రశేఖర్ వర ప్రసాద్' అని చెప్పాను. చాంతాడంత పేరు సినిమాలకు పనికిరాదు- నీపేరు ఇక చంద్రమోహన్ అన్నారు బి.ఎన్. రెడ్డిగారు. ఉద్యోగానికి సెలవుపెట్టి- వారి పిలుపు వచ్చాక, మద్రాస్ వెళ్ళాను. రంగులరాట్నంలో నటించాను. ఇది 1966 కథ. అంతా పొట్టివాణ్ణని అంటూ వేషాలు యిచ్చేవారు కాదు మొదట్లో, ఎన్వీఆర్‌తో సుఖదుఃఖాలు, ఎ.ఎన్.ఆర్.తో మంచి కుటుంబంలో చేశాను. ఆ తర్వాత వేషాలు రావడం మొదలయింది. బి. ఎన్. రెడ్డిగారి చిత్రంలో నటించడం వలన పెద్దలందరితోనూ పరిచయాలు అయ్యాయి. అందరూ నన్ను వారి కుటుంబంలో ఒకడుగా చూసేవారు. "అబ్బాయీ యిది సీరియస్ ప్రొఫెషన్! జాగ్రత్తగా వచ్చిన అవకాశాల్ని సద్వినియోగపరచుకో! ముఖ్యంగా నీ కారక్టర్ జాగ్రత్తగా కాపాడుకో" అని హిత బోధ చేశారు. ఇతరుల నటన చూసి, పోల్చుకుని, ఆ పాత్ర నేనైతే ఎలా చేసేవాణ్ణో ప్రాక్టీస్ చేయమనేవారు. అలా అందరితో చనువేర్పడింది, డిసిప్లిన్ అబ్బింది. కాంట్రవర్సీ లేని ఆర్టిస్టుగా పేరు వచ్చింది. అందరూ ప్రోత్సహించేవారు. ఫ్లెక్సిబుల్ ఆర్టిస్టు చంద్రమోహన్ అనేవారు. రేలంగి, సావిత్రి, కాంతారావు, యస్.వి. రంగారావు వంటి ఆనాటి అగ్రశ్రేణి నటీనటులందరితో కలసి నటించే అదృష్టం నాకు లభించింది. 66-76 మధ్య చిత్ర నిర్మాణ పద్ధతిలో ఆప్యాయతలు, ఆత్మీయతలు ఎక్కువగా ఉండేవి. ఓ సినిమా ప్రారంభించారంటే, మనింట్లో ఏదో శుభకార్యం ప్రారంభించినట్లే! పూర్తయిందంటే, ఏదో వెలితి! కన్నీటితో వీడ్కోలు- హీరో నుంచి ప్రతి టెక్నీషియన్, చివరికి లైట్‌బాయ్‌వరకు ఆ అనుబంధంలో మాధుర్యాన్ని మరవలేకపోయేవారు. అందరం ఒకే కుటుంబానికి చెందిన వాళ్ళమనే ఫీలింగ్ వుండేది. ఇక డైరెక్టరైతే తను తీసే చిత్రంపైన, పూర్తి అవగాహనతో వచ్చేవారు. ఆర్టిస్టులకు కరెక్ట్‌గా సీను వివరించి చెప్పేవారు. మూమెంట్స్ చూపేవారు. ఎమోషన్స్

పలికించేవారు. సులభంగా తామనుకున్న విధంగా మమ్మల్ని 'మోల్డ్' చేసుకోగలిగేవారు. మాకు గూడా వారు చెప్పేది జీర్ణం చేసుకొని, మా మానరిజమ్స్‌తో కలగలిపి నటించి చూపడం అతి సులభంగా వుండేది. ఇప్పుడు అదంతా మారిపోయింది. ఈ రెండవ తరంలో శోభన్‌బాబు, కృష్ణంరాజు, కృష్ణ వంటి వాళ్ళు వచ్చారు. సమకాలీనులు, సమవయస్కులు కావడంతో వీరందరితో మరీ చనువు ఏర్పడి, ఎరా అంటే ఏరా అని పిలుచుకొనే అలవాటు వచ్చింది. హీరోల ఎంపికలో నిర్మాతకు ఆల్టర్నేటివ్స్ లభించారు. పగలు, రాత్రికూడా షూటింగ్స్ ప్రారంభమయ్యాయి. ప్రతివారికీ ఊపిరిసలపని పని దొరికింది. పైగా షూటింగ్స్ మద్రాస్‌లోనే- స్టూడియోలలో సెట్స్‌పైనే జరిగేవి. ప్రతిరోజూ రెండు మూడు షిఫ్ట్‌లో పని జరిగేది. స్టూడియోలన్నీ బిజీ- ఆర్టిస్టులంతా బిజీ- దేనికో తెలియకుండా, అనుకోని ప్రొఫెషనల్ జెలసీ ఆర్టిస్టుల మధ్య తమాషాగా తలెత్తింది. 66-73 మధ్య కాలంలో యీ రకం జెలసీలతో గ్రూప్‌లతో చిత్రనిర్మాణ విధానం మారిపోయిందనుకోవచ్చును.

మా తరంవారి వెంట వెంటనే మరీ కుర్ర బాచ్ వచ్చారు. వాళ్లందరూ సినిమా రంగానికి చెందిన వారి సంతానమో- బంధువులో కావడంతో హెరిడిటరీ ట్రెండ్స్ వచ్చాయి. చిత్రాల నిర్మాణ పద్ధతి మారిపోయింది. ఆర్టిస్టుల టాలెంట్ మీద గాక, టెక్నికల్ సైడ్ ప్రయోగాలు పెరిగిపోయాయి. కట్‌షాట్స్ పెరిగాయి. స్పీడ్ వచ్చింది. ఆడియన్స్ అభిరుచికూడా మారింది. ట్రెండ్ మారిపోయింది. టి.వి. ఛానల్స్ ఆదర్శం అయ్యాయి. సజషన్ షాట్స్ చోటుచేసుకున్నాయి. పాటలు, స్టంట్లు, అవుట్‌డోర్ లొకేషన్లు- గ్రూప్ డాన్సులు పెరిగాయి. షూటింగ్ స్టూడియో ఫ్లోర్స్ నుండి వీధి వీధికీ వచ్చింది. 'మేక్ బిలీవ్' గుట్టురట్టయింది. సినిమా వీధినపడింది. గ్లామర్ పోగొట్టుకుంది. పాటచూసినా, ఫైట్ చూసినా, అవన్నీ ఎలా తీస్తారో ప్రజలకు ముందుగా తెలుస్తోంది. దానితో దీనికున్న విలువ, గ్లామర్ కాస్తా 'హుష్‌కాకి' అయిపోయింది. మద్రాస్ నుంచి వచ్చే ఆర్టిస్టులు తమ ఖర్చులతో రావాలని, వారి డబ్బులతోనే తినాలని, వుండాలని, ఏమేమో రూల్సు మార్చారీ మధ్య. ప్రొడ్యూసర్స్ పొదుపు


అమ్మాయిల శపథంలో లక్ష్మితో...

ఉద్యమం అన్నారు దీనిని! ఆ రోజుల్లో యీ 'తిండి' మర్యాదలు అలవాటు చేసిన వాళ్ళు యీ నిర్మాతలే! ఎవరడిగారప్పుడు! దీనివలన బెనిఫిట్ పొందేవారెవరు! సైకలాజికల్‌గా ఆర్టిస్టులపై దీని ప్రభావం ఎల్లా పరిణమిస్తుంది!

బి.ఎన్. రెడ్డి, కె.వి. రెడ్డి, కమలాకర కామేశ్వరరావు, బి.ఎ. సుబ్బారావు, కె.యస్. ప్రకాశరావు, వంటి దర్శకులు ఎంతో సిస్టమేటిక్‌గా దర్శకత్వం నిర్వహించేవారు. కృష్ణవంశీ, సురేష్ వర్మ, రాంగోపాలవర్మ వంటి దర్శకులు రావడంతో స్పాట్‌లోనే షాట్ డివిజన్, షూటింగ్ ప్లాన్ జరుగుతున్నాయి. యిది యీనాటి పద్ధతి. కథా కథనంలోని అసలు త్రెడ్ (సూత్రం) దర్శకుడు. భద్రంగా, ఎక్కడా చిక్కులు పడకుండా, తెగిపోకుండా కాపాడుతూంటాడు. సెట్ మీద యిపుడు హీరోదో భాష, హీరోయిన్‌దో భాష, మరొకరిదింకొక భాష! ఇలా డిఫరెంట్ భాషల వారుంటున్నారు. తెలుగు రాని యీ ఆర్టిస్టుల డైలాగులు పలికించడానికి అసిస్టెంట్స్ అవుట్ బ్లాక్ నుంచి అరుస్తూ వారి డైలాగులు చెబుతూంటే వారు ఆ పలుకులు అంటూ వస్తున్నారు. ఈ గందరగోళంలో ప్రక్కనున్న నా వంటి ఆర్టిస్టుకు డిస్ట్రాక్షన్. ఏ రియాక్షన్ పలకదు- ఎమోషన్ రాదు. కారక్టర్‌లో ప్రవేశించలేడు. ఇదో మార్పు. కాలం తెచ్చే మార్పులకనుగుణంగా మారుతూ వెళ్లడమే మనం చేయాల్సిన పని! ■


66-76 మధ్య చిత్ర నిర్మాణ పద్ధతిలో ఆప్యాయతలు, ఆత్మీయతలు ఎక్కువగా ఉండేవి. ఓ సినిమా ప్రారంభించారంటే, మనింట్లో ఏదో శుభకార్యం ప్రారంభించినట్లే! పూర్తయిందంటే, ఏదో వెలితి! కన్నీటితో వీడ్కోలు- హీరో నుంచి ప్రతి టెక్నీషియన్, చివరికి లైట్‌బాయ్‌వరకు ఆ అనుబంధంలో మాధుర్యాన్ని మరవలేకపోయేవారు.

రెండింటా ప్రకాశించిన వాడు, ఎందరినో అందించిన వాడు, ఎత్తైనవాడు, మిగిలి పోయేవాడు



జన జాగృతికి కళారూపాల్ని ఉపయోగించుకొన్న ప్రజా నాట్యమండలి కార్యక్రమాల్లో ఆ రోజుల్లో చురుకుగా పాల్గొన్న కె.ఎస్. ప్రకాశరావు నాటి సినీ రంగంలో సంచలన వ్యక్తి గూడవల్లి రామబ్రహ్మం గారి ద్వారా 1941లో 'అపవాదు' చిత్రంలోనూ 1942లో 'పత్ని' చిత్రంలోనూ కథానాయకుడుగా నటించారు. అదేసంవత్సరం ఆయన నటించిన మరోచిత్రం ఆర్.ఎస్. ప్రకాష్‌గారి 'బభ్రువాహన'.

1948లో స్వయంగా స్వతంత్ర ప్రొడక్షన్స్ స్థాపించి తను కథానాయకునిగా నటిస్తూ యల్.వి.ప్రసాద్ దర్శకత్వంలో నిర్మించిన 'ద్రోహి' చిత్రం ఆనాడు ఎంతో సంచలనాన్ని సృష్టించింది. సన్నివేశాల్ని ఎల్లా డ్రమెటైజ్ చెయ్యాలి. ఎల్లా పండించాలి అనే విషయం గూర్చి పూర్తి అవగాహన ఏర్పడిన తర్వాత ప్రకాష్ ప్రొడక్షన్ స్థాపించి తాను కథానాయకుడిగా నటించి స్వయంగా దర్శకత్వం వహించి 'మొదటి రాత్రి' చిత్రాన్ని నిర్మించారు. ఆచిత్రం స్టిల్స్ చూసిన వారెవరూ ప్రకాశరావులోని గ్లామరస్ హీరోని మరిచిపోలేరు. తరువాత 'దీక్ష' 'కన్నతల్లి' చిత్రాల్ని అందించారు. 'ద్రోహి' ద్వారా సంగీత దర్శకుడు పెండ్యాల నాగేశ్వరరావును ను 'దీక్ష' ద్వారా రచయిత ఆచార్య ఆత్రేయను 'కన్నతల్లి' చిత్రం ద్వారా గాయని పి. సుశీలను చిత్ర రంగానికి పరిచయం చేసిన విశిష్ట వ్యక్తి కె.ఎస్. ప్రకాశరావు. 'కన్నతల్లి'లో అక్కినేనిచేత బరువయిన పాత్ర ధరింప జేసిందీ ఆయనే. ఆ చిత్రంలో తల్లిగా జి. వరలక్ష్మి చూపిన నటన ప్రశంసనీయం.


'ప్రేమనగర్'లో నాగేశ్వరరావు, వాణిశ్రీ

1954లో పిల్లలకోసం 'బాలానందం' చిత్రాన్ని రసవత్తరంగా నిర్మించారు. ఇది "బూరెలమూకుడు - కొంటె కిష్టయ్య. రాజయోగం అనే మూడు చిత్రాల సమాహారం. 'రాజయోగం' జానపద కథాచిత్రమైతే అందులో నాటి ప్రముఖ హాస్య నటుడు రేలంగి వెంకట్రామయ్య కుమారుడు సత్యనారాయణబాబు ద్విపాత్రాభినయం చేయటం ఒక ప్రత్యేకత.

ఆయన చిత్రాల్లో "తహసిల్దారుగారి అమ్మాయి- ప్రేమనగర్- సెక్రటరీ- విచిత్ర కుటుంబం, చీకటి వెలుగులు- కోడెనాగు-" అన్నీ ఆణిముత్యాలే - దేని ప్రత్యేకత దానిదే! దాదాపు ముప్పై అయిదు చిత్రాలకు దర్శకత్వం వహించగా 'ప్రేమనగర్' ఎవర్‌గ్రీన్ అని చెప్పాలి. 'విధి విన్యాసాలు' నవలను తెరకు మలచిన విధానం అపూర్వం. ఆయన కుమారులలో కృష్ణమోహనరావు నిర్మాత కాగా మరొకరు రాఘవేంద్రరావు తండ్రికి తగ్గ తనయుడుగా దర్శకత్వంలో యెప్పటికప్పుడు కొత్త మార్పులు అన్వేషిస్తూ శభాష్ అనిపించుకున్నారు.

రాష్ట్రప్రభుత్వం కె.ఎస్. ప్రకాశరావును రఘుపతి వెంకయ్య అవార్డుతో సత్కరించింది.

నటన పట్ల, సినిమా టెక్నిక్ పట్ల క్షుణ్ణమయిన అవగాహన వున్న బహుకొద్దిమంది దర్శకుల్లో కె.ఎస్. ప్రకాశరావు ముఖ్యులు. ఆయన అభిరుచికి మద్రాసులో సాలిగ్రామంలో వున్న 'ప్రకాష్ స్టూడియో' అద్దం పడుతుంది. - ఆర్.


■ ఆయన చిత్రాల్లో "తహసిల్దారుగారి అమ్మాయి- ప్రేమనగర్- సెక్రటరీ- విచిత్ర కుటుంబం, చీకటి వెలుగులు- కోడెనాగు-" అన్నీ ఆణిముత్యాలే - దేని ప్రత్యేకత దానిదే! దాదాపు ముప్పై అయిదు చిత్రాలకు దర్శకత్వం వహించగా 'ప్రేమనగర్' ఎవర్‌గ్రీన్ అని చెప్పాలి.





రైతులకు వరప్రసాదం... వినియోగదార్లకు వినూత్న అవకాశం

రైతుబజార్ .... శుభారంభం



ఆంధ్రప్రదేశ్ రైతుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతూ రాష్ట్రమంతటా నేడే ప్రారంభమవుతున్నాయి రైతుబజార్లు. పొలంలో పండిన పంటల్ని, కూరగాయల్ని నేరుగా రైతులే తెచ్చి గిట్టుబాటు ధరల్లో అమ్ముకోగల అపూర్వ అవకాశం కల్పిస్తాయి ఈ రైతుబజార్లు.

అనన్యమైన రీతిలో ఆరంభమవుతున్న రైతుబజార్లవల్ల రైతులకు అనేక ప్రయోజనాలు..... మీ గ్రామ సమీపంలోనే రైతు బజార్ల ఏర్పాట్లు..... పంటలను గ్రామాల నుంచి రైతుబజార్ వరకు రవాణా చేసుకొనేందుకు ప్రత్యేకమైన బస్సు ఏర్పాట్లు..... మార్కెట్లో అమ్మకాలకై షెడ్లు, త్రాసులు, తూనిక యంత్రాల సరఫరా ..... చిల్లర కొరత లేకుండా ప్రత్యేక కౌంటర్లు ..... రైతులే తమకు గిట్టుబాటు ధర నిర్ణయించుకొని ఉత్పత్తులను అమ్ముకొనే అవకాశం..... దళారులను రానివ్వకుండా రైతులకు ప్రత్యేక గుర్తింపు కార్డులజారీ...... ఇంకా మరెన్నో.

రైతుబజార్ల వల్ల వినియోగదార్లకు ఎన్నో ప్రయోజనాలు..... తాజా కూరగాయలను అందుబాటు ధరల్లో కొనుక్కోగలగటం.....ఎంపిక కోసం నాణ్యమైన కూరగాయలు లభ్యం..... వాహనాల పార్కింగ్‌కు సదుపాయాలు ఉండటం .... ఇంకా ఎన్నెన్నో.

రైతుకు లాభాల్ని సమకూర్చడానికి జరుగుతున్న అరుదైన ప్రయోగం ఇది.

వినియోగదారునికి ప్రయోజనం చేకూర్చే అపూర్వ ప్రయత్నం ఇది.

రండి, పాల్గొనండి, ప్రయోజనాలు అందుకోండి.

రైతుబజార్

రైతుకు తగ్గ లాభం... ధరకు తగ్గ ఫలం

జారీచేసినవారు : సమాచార, పౌరసంబంధాల శాఖ

ప్రేక్షకుణ్ణి డిక్కీలో వేసేసుకున్నాడు

'పనికిరావ్ పో!' అంటూ అందరిచేత అనిపించుకుని నిరాశపడక శోధించి సాధించిన తారలు ఎందరో సినిమా పరిశ్రమలో ఎందరెందరో ఉన్నారు. వారిలో ఒకరు రావుగోపాలరావు. ఆయన పేరులో మాత్రం మొదట, చివర 'రావు రావు' అని వున్నా నటనలో ఆయనకు రానిది లేదనేది సినీ పండితులు చెబుతారు. నాటక రంగం మీద విశేషమైన కృషి చేసి లెక్కకు మించిన కప్పులు, చప్పట్లు అందుకున్న నట ఘనాపాటి రావుగోపాలరావు. సినీ జీవితపు ఆరంభంలో చిన్నా చితకా వేషాలకే పరిమితమైన ఆయన నట జీవితం 'ముత్యాల ముగ్గు' చిత్రంలోని కొంపలు కూల్చే కాంట్రాక్టర్ క్యారెక్టర్‌తో గొప్ప మలుపు తిరిగింది. తెలుగు సినీ ప్రేక్షకుల హృదయాలను ఆయన డిక్కీ ఎకౌంట్‌లో వేసుకోగలిగారు. అప్పట్లో ఆంధ్ర దేశమంతటా 'ముత్యాల ముగ్గు' చిత్రంలో రావుగోపాలరావు డైలాగ్స్ మారుమ్రోగిపోయాయి. ఆడియో క్యాసెట్స్, రికార్డుల అమ్మకాలలో రికార్డులు సృష్టించాయి. ఆ తరువాత తెలుగు సినిమా విలనీలోనే కొత్తదనానికి రావుగోపాలరావు కొత్త రూపు, వూపు తీసుకొచ్చారు. ఇదంతా ఆయన డైలాగ్ మాడ్యులేషన్ వల్లేననేది ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. విలనీలో అనేకానేక పాత్రలకు ఆయన బాక్సాఫీసు ముద్ర అయ్యారనేది నిజం. 'వేటగాడు' చిత్రంలో యాస ప్రాసతో కూడిన పెద్ద పెద్ద డైలాగ్స్‌తో రావుగోపాలరావు జనం హృదయాలను మరోసారి కొల్లగొట్టుకున్నారు. కేవలం విలనీకే ఆయన పరిమితం కాకుండా అనేక రకాల క్యారెక్టర్స్ చేసి జనం చేత 'ఆహా' అనిపించుకోగలిగారు. సినిమాల్లో వ్యంగ్యంగా డైలాగ్‌ని చెప్పడంలో రావుగోపాలరావుకి సాటి మరొకరు లేరు. అలాగే నిజ జీవితంలోను అద్భుతమైన జోక్స్ పేల్చడంలో ఆయనకు సాటి మరొకరు లేరు. ఇలా మీరు జోక్స్ తడుముకోకుండా ఎలా చెప్పగలరని ఎవరన్నా అడిగితే 'అంతా మందు మహత్తు' అంటూ మరో జోక్ పేల్చేస్తారు. 'గోపాలరావుగారి అమ్మాయి' చిత్రంలో వయసు మళ్ళినా, వయసులో వున్నట్లు కనిపించే పాత్రలో ఆయన చూపిన అభినయం ఆంధ్రదేశమంతా ఆనంద డోలికలలో ముంచెత్తింది. అలాగే 'మావూళ్ళో మహాశివుడు', 'స్టేషన్ మాస్టర్', 'వింత దొంగలు', 'రావుగోపాలరావు', 'మనవూరి పాండవులు', 'ఈనాడు' లాంటి చిత్రాలలో ఆయన నట విశ్వరూపం కనిపిస్తుంది. రావుగోపాలరావు డైలాగ్స్‌కోసం చెవి కోసుకునే ప్రేక్షక జనానికి ఒక నిజం తెలిస్తే ఎంతో ఆశ్చర్యం వేస్తుంది. కె. రాఘవ నిర్మించిన 'జగత్‌కిలాడీలు'చిత్రంలో ప్రధాన విలన్‌గా రావుగోపాలరావు నటించారు.



చిత్రం పూర్తయిన తరువాత ఆ చిత్రం చూసిన పంపిణీదారులు అతని వాయిస్ బాగాలేదని చెప్పడంతో ఆయనకి నిర్మాత కె. రాఘవ స్వయంగా డబ్బింగ్ చెప్పి చిత్రం విడుదల చేసారు. ఆనాడు వాయిస్ పనికిరాదన్న రావుగోపాలరావు వాయిస్‌కి తరువాత ప్రేక్షకులుబ్రహ్మరథం పట్టడం చిత్రవిచిత్రం. నటుడుగానే కాక నిర్మాతగాను, ప్రజాప్రతినిధిగాను ఆయన విజయాలు సాధించి ఈ రోజు జనం మధ్య లేకపోయినా ఆయన నటన చిరస్థాయిగా నిలిచి ఉంటుంది. ■

సినీవనంలో రోజా


రోజా కాలేజీలో చదువుకునే రోజుల్లో చిత్ర రంగానికి వస్తానని ఊహించలేదు. కాని చిన్నప్పటి నుంచే సినిమాల పట్ల ఆసక్తి ఉండేది ఆమెకు. అందుకే కాలేజీ రోజుల్లో తమ ఊరులో జరుగుతున్న 'ఆలయ శిఖరం' షూటింగ్‌లో చిరంజీవి ఆటోగ్రాఫ్‌ను సంపాదించి భద్రంగా దాచుకుంది.

అనుకోకుండా వచ్చిన అవకాశం 'ప్రేమ తపస్సు' చిత్రంలో హీరోయిన్ చేసింది. ఆ చిత్రంలో ఆమె చూపిన నటన పరిశ్రమ దృష్టి ఆకట్టుకున్నప్పటికీ, ఆశించిన అవకాశాలు లభించలేదు. తరువాత రామానాయుడు రూపొందిస్తున్న 'సర్పయాగం'లో అవకాశాన్ని సంపాదించుకుంది. ఈ చిత్రం రోజా కెరీర్‌ను మలుపు తిప్పింది. ఈ చిత్రం తరువాత చిత్రాల్లో ఆమెకు అవకాశాలు వచ్చాయి. అయితే 'సర్పయాగం' తరువాత ఆమెకు వచ్చిన చిత్రాలన్నీ గ్లామర్ ప్రధానంగా రూపొందినవే.



రోజా అతి తక్కువ వ్యవధిలో సంపాదించుకున్న గుర్తింపు ఆమెను అగ్రశ్రేణి హీరోయిన్ చేశాయి. తాను ఆటోగ్రాఫ్ తీసుకున్న చిరంజీవి సరసన నటించే అవకాశం అంత త్వరగా వస్తుందని ఊహించలేదు. ఆమెకు తన జీవితంలో మరచిపోలేని అనుభూతిగా ఆ సంఘటన నిలిచిపోయింది.

తెలుగు చిత్ర రంగంలో వచ్చిన గుర్తింపు తమిళ రంగంలో అవకాశాలకు నాంది పలకడంతో తెలుగు, తమిళ చిత్ర రంగాల్లో బిజీ హీరోయిన్ అయింది రోజా. గ్లామర్ హీరోయిన్‌గా ఉన్న రోజా ఎన్నో చిత్రాలు చేసినప్పటికీ, వాటిలో ప్రధానంగా చెప్పుకోదగ్గవి కొన్ని మాత్రమే ఉన్నాయి. అలాగే సాంఘిక చిత్రాల వెల్లువలో పౌరాణిక, జానపద చిత్రాలు మృగ్యమైపోయిన తరుణంలో వచ్చిన 'శ్రీ కృష్ణార్జున విజయం', 'భైరవద్వీపం' వంటి చిత్రాల్లో సైతం నటిగా తానేమిటో నిరూపించుకున్న రోజా కెరీర్‌లో ఈ చిత్రాలు మైలురాళ్లుగా నిలిచిపోయాయి. ■



సహజ వికట నట కస్తూరి కాపీ కుదరని దస్తూరి

నిశ్శబ్ద సినిమాలకు వ్యాఖ్యాతగా, సినిమా ఆపరేటరుగా పనిచేసిన కస్తూరి శివరావు 'వరవిక్రయం' (1939) చిత్రంలో చిన్న వేషంలో కనిపించి, అలా అలా హాస్యనటుడిగా మారాడు. శివరావుకు అంతకుముందు నాటకానుభవం ఉండేది. పద్యాలూ పాటలూ పాడుతూ, నాటకాల్లో వేషాలు ధరిస్తూ వచ్చాడు. శివరావుది తమాషా అయిన పర్సనాలిటీ. ఏమీ చెయ్యకుండానే తన రూపం ద్వారా ముఖం ద్వారా నవ్వు తెప్పించేవాడు. "చూడామణి" (1941) సినిమాలో అతను ధరించిన మంగలిశాస్త్రి పాత్రతో జనం దృష్టిలో పడ్డాడు. అలాగే అంతకుముందు అటు తర్వాతా అవీ ఇవీ వేషాలు వేసినా, బిఎన్.రెడ్డి స్వర్గసీమ (1945) తో ఇంకా బాగా తెలిసి హాస్యనటుడు అనిపించుకున్నాడు. అందులో అతను నాటకాల డైరక్టర్‌గా చక్కని కామెడీ చేశాడు. ఆ సమయంలోనే శివరావు - కొన్ని హాస్య గీతాలు గ్రామఫోన్ కంపెనీ వాళ్లకు పాడాడు. ఆ ప్రైవేట్ పాటలు కూడా జనాన్ని ఆకర్షించాయి.

శివరావు కామెడీ స్టార్‌గా మారింది 'బాలరాజు' (1948)తో. ఆ సినిమా సూపర్ హిట్ కావడంతో, ప్రేక్షక జనం శివరావు వెనక పరుగెత్తేవారు! అంత గ్లామరు, ప్రేక్షకాదరణ సంపాయించుకున్న హాస్యనటుల్లో కస్తూరి శివరావే మొదటివాడు. 'బాలరాజు'లో అతనుగా పాడిన "దేవుడయ్యా దేవుడు మాయదారి దేవుడు" మొదలైన పాటల్ని పాటలు రాని వాళ్లు కూడా సులభంగా పాడేవారు. ఆ తర్వాత శివరావు ఎక్కడికి వెళితే అక్కడ 'వీరపూజ'లు మొదలైనాయి. హీరోలకి మించిన స్థానాన్ని ప్రజల దగ్గర్నించి అతను అందుకున్నాడు. అలాంటి దశలోనే వచ్చింది వాహినీ వారి 'గుణసుందరి కథ' (49) అందులో శివరావు హీరో. నిజానికి ఆ పాత్ర హాస్యపాత్ర కూడా కాదు. అవలక్షణాలు గల దైవాధీనం పేరుతో ఉన్న పాత్ర. ఏ మాత్రం 'ఓవర్' చెయ్యకుండా తన పాటల్ని తానే పాడుకుని, ఆ పాత్ర ధరించి - మహ మంచినటుడని పించుకున్నాడు. 'ఒహోరె బ్రహ్మ దేవుడా' 'చిటితాళం వేస్తి నంటె' పాటలు బాగా పాపులర్ అయినాయి. అందులో అతను వాడిన ఊతపదం "గిడి గిడి" జన సామాన్యానికి దగ్గరై, ఇంటింటా, పిల్లా పెద్దా అందరి చేతా, పలకబడింది. ఆ 'పలుకుబడి'లోకి ప్రేక్షకుల్ని తీసుకు రాగలిగాడు శివరావు. 'గుణ సుందరి కథ' కూడా విశేషంగా విజయవంతం కావడంతో శివరావు 'టాప్ స్టార్'గా మారాడు. 'గుణసుందరి కథ' శత దినోత్సవాల్లో అభిమానులు చేసిన 'గిడిగిడి' అల్లరి ఆకాశం అంటింది.

తర్వాత శివరావు 'లైలా మజ్ను' (49) మొదటి రాత్రి (50) 'శ్రీలక్ష్మమ్మ కథ' (50) 'స్వప్న సుందరి' (50) మొదలైన చిత్రాల్లో ముఖ్య హాస్య పాత్రలు ధరించాడు. ఐతే, 'శ్రీలక్ష్మమ్మ కథ'లో శివరావు పాడిన ఒక పాటలో అపశబ్దాలు వినిపించాయనీ, మాటల్లో కూడా చిన్న చిన్న బూతు ధ్వనించిందనీ విమర్శలు వచ్చాయి.

1950లోనే శివరావు సొంతంగా సినిమా సంస్థ ఆరంభించి, "పరమానందయ్య శిష్యులు" తీశాడు. ఆ చిత్రానికి దర్శకుడు కూడా శివరావే. హాస్య నటులంతా అందులో నటించారు; అక్కినేని నాగేశ్వరరావు హీరో పాత్ర ధరించారు. తర్వాత తర్వాత హాస్యనటిగా మారిన గిరిజ - ఆ చిత్రంతోనే సినిమారంగం ప్రవేశించింది. అందులో ఆమె నాయిక. 1959లో వచ్చిన విజయ వారి అప్పుచేసి పప్పు కూడు' వరకూ శివరావు 'స్టార్' శోభాయమానంగా సినీ నీలాకాశంలో వెలిగింది.

'హాస్యం' పేరుతో బూతు చోటు చేసుకోడం బహుశా ఆ చిత్రంతోనే మొదలై అది శాఖోపశాఖలుగా విస్తరించి ఇవాళ 'హాస్యవటవృక్ష'మైందని ఉత్తమాభిరుచిగల ప్రేక్షక వర్గం - అంటూ ఉంటుంది. ఏమైనా, శివరావు పామరజనం మధ్యకి హాయిగా వెళ్లిపోయి, చందమామలా ప్రకాశించాడు.

1950లోనే శివరావు సొంతంగా సినిమా సంస్థ ఆరంభించి, "పరమానందయ్య శిష్యులు" తీశాడు. ఆ చిత్రానికి దర్శకుడు కూడా శివరావే. హాస్య నటులంతా అందులో నటించారు; అక్కినేని నాగేశ్వరరావు హీరో పాత్ర ధరించారు. తర్వాత తర్వాత హాస్యనటిగా మారిన గిరిజ - ఆ చిత్రంతోనే సినిమారంగం ప్రవేశించింది. అందులో ఆమె నాయిక. 1959లో వచ్చిన విజయ వారి అప్పుచేసి పప్పు కూడు' వరకూ శివరావు 'స్టార్' శోభాయమానంగా సినీ నీలాకాశంలో వెలిగింది. చాలా తక్కువ మంది సినిమావాళ్లుపయోగించిన 'బ్యూక్' కారుండేది అతనికి. మద్రాసు రోడ్ల మీద ఆ కారు దూసుకు పోతుంటే అభిమానులు కారువెంట పరుగెత్తేవారు.

'పరమానందయ్య శిష్యులు' లోని హాస్యాన్ని ప్రజ ఆస్వాదించి ఆనందించినా, చిత్రం మాత్రం విజయవంతం కాలేదు. రేలంగి హాస్యం ప్రజల్ని బాగా నవ్వించడం వల్లనో, ఇంకే ఇతర కారణాల వల్లనో శివరావు జోరు తగ్గింది. అక్కడా అక్కడా ఏవో వేషాలు వేశాడు గాని, ముందున్నంత ఊపుతో వెయ్యలేదు. శివరావు మళ్లీ నాటకాల్లో నటించడం ఆరంభించాడు. అంతకు ముందు శివరావుకు ఉన్న అఖండ ప్రఖ్యాతిని ఈ నాటకాలు బాగా ఉపయోగించుకుని, ప్రజా సమూహాన్ని రాబట్టాయి. ఐనా, శివరావు ఆర్థికంగా కూడా చితికాడు, ఆరోగ్య రీత్యానూ చిక్కాడు. 'ఇంటిపేరు కస్తూరి వారు, ఇంట్లో గబ్బిలాల కంపు' అని ఆయనే తన మీద చమత్కార బాణాలు రువ్వుకునేవాడు. శివరావు మళ్లీ డొక్కు సైకిల్ మీదనే పాండీ బజార్లో తిరగ సాగాడు. ఏ రోడ్లమీద, అతను అరఫర్లాంగు సైజులో ఉన్న పెద్ద కారుతో షికారు చేశాడో, అదే రోడ్లమీద సైకిలూ తొక్కాడు; నడవడమూ చేశాడు. 'ఏ కమేడియన్‌కైనా స్టార్ వాల్యూ కొంత వరకే. ఆ పీరియడ్‌లో అది, అందలం ఎక్కించి, ఊరేగిస్తుంది. ఆ పీరియడ్ అయిపోతే అంతే. హీరోయిన్లకు వయస్సున్నంత వరకే గ్లామర్ ఉన్నట్లు హాస్యనటులకూ కొంత కాలమే గ్లామర్ ఉంటుంది. ఇది అన్ని భాషల చిత్రాల్లోనూ కనిపిస్తుంది" అని చెప్పేవారు శివరావు.

శివరావు చరమదశ మాత్రం దారుణంగా ముగిసింది. తెనాలి నాటకానికి వెళ్లడం, అక్కడే మరణించడం, అతని మృతదేహం కారు డిక్కీలో పడి, మూడు రోజులపాటు ప్రయాణించడం - మొదలైన విషయాలు అభిమానులందర్నీ కలత పరచి, కలవరపరిచాయి. స్టార్‌గా ఉన్న రోజుల్లో వేలాది మంది అభిమానుల్ని తన వెంట పరుగెత్తించుకున్న శివరావు తన 'అంతిమ యాత్ర'లో ఆరు ఏడుగురిని మాత్రమే నడిపించుకున్నాడు.

ఒక వెలుగు వెలిగి, హాస్య చక్రవర్తిగా సినిమా రంగాన్ని ఏలిన శివరావు, ఆకాశం పై నుంచి కింద పడి క్రమేణా ఆరిపోయాడు. అసంఖ్యాక అభిమానులు ఆ దశకు తీవ్రంగా స్పందించి, విచారించినా, అతను నెలకొల్పిన ఆ స్టార్‌డమ్‌నూ, అతను పండించిన హాస్యాన్నీ మాత్రం ఎన్నటికీ చెప్పుకుంటూ ఆనందిస్తూనే ఉంటారు.

- ఆర్కే

ఎండలో పాటంతా ఒకే షాట్‌లో

అప్పుడు ప్లే బ్యాక్ లేదు కదండి. అందువలన ఒకటే ట్రాలీ వేసి ఆ ట్రాలీ మీదనే క్లోజప్పు మిడ్‌షాట్, లాంగ్‌షాట్ అన్నీ ఒకే విధంగా రావాలి. ఒకటే షాట్‌లో రావాలి. మధ్యన కట్ చేసేందుకు లేదు. ఎందుకంటారా? కట్ చేస్తే మళ్ళీ మొదలుపెట్టేసరికి స్లోగా ఎత్తుకుంటాము, రెండోది ఫాస్టుగా ఎత్తుకుంటాము రెండు మిక్స్ కావటం కష్టం కదా. అందుకని పాటను పాటంతా పూర్తయ్యేవరకు పాడేవాళ్ళం. పాట వచ్చినవారినే ఆ పిక్చరుకు తీసుకునేవారు. అప్పుడు సంగీతంతో కూడుకున్న పాటలుండేవి. బ్యాగ్రౌండ్ లేదు. ఆ పాట పాడటం మొదలుపెట్టామంటే ఆఖరువరకు అకారలు సహితం వేసి సంగీతమంతా పాడి 'కట్' అన్న తర్వాతనే మేము కట్ చేయవలసి వచ్చేది. ముందుగానే ట్రాలీ ఫిక్సు చేసుకొనేవారు, అయిదారుసార్లు మా చేత పాట రిహార్సల్స్ చేయించేవారు. అది చాలా కష్టమయినపని. ఎండ. అప్పుడు స్టూడియోలు లేవు. లైట్లు లేవు. ఎర్రని కాచేటపుడు రిఫ్లెక్టర్స్ వేసి ఆ లైటులో పిక్చర్లు తీసేవారు, అన్నీ సర్దుకొన్న తర్వాత.

వాయిద్యాలొకచోట, మేము ఒకచోట, మాకొకమైకు, వారికొకమైకు. ఒక పాట ఇప్పుడు పద్నాలుగు ముక్కలు చేసి పెదవులు కదుపుతారు. అందువలన అందంగా తీయడానికి ఇప్పుడు అవకాశముంది. మాకలా కాదే. పాటంతా ఒకటే షాటులో తీయాలి.

అందుకనుగుణంగా మేం పాడేవాళ్ళం. అవి ఒకటేసారి ఒ.కే. రావాలి. హీరోయిన్‌లకు టేకు రెండోసారి వచ్చిందంటే చాలా అవమానకరం. ఆ విధంగా కష్టపడి ఆ పాటలను రికార్డు చేసేవారు. ఆ పిక్చర్లు అంత స్లోగా ఉన్నా కూడా ఈనాటికీ ఆదరిస్తున్నారంటే, అంత బాగా తీసారు మరి.

- పి. శాంతకుమారి.

నాగయ్య

తెరమీద తెరవెనుక పెద్ద దేవుడయ్య

ఆదిభట్ల నారాయణదాసుగారికి ముందు హరికథ చెప్పిన వారుండవచ్చు.


బుర్ర కథ నాజర్‌గారికి ముందు బుర్రకథ చెప్పినవారుండవచ్చు.

ద్వారం వెంకటస్వామి నాయుడుగారికి ముందు వాయులీనం వాయించినవారుండవచ్చు.

బళ్ళారి రాఘవాచారిగారికి ముందు నటించినవారుండవచ్చు. ఇలా చెప్పుకుంటూ వెడితే అనేకుల పేర్లు వస్తాయి. ఉదాహరణకు నాలుగు పేర్లు మాత్రమే ఉటంకించాను.

నేరెళ్ల వేణుమాధవ్

వీళ్ళ పేర్లే ప్రముఖంగా ఎందుకు వినపడతాయంటే అనేక విషయాల్లో వీళ్ళు నూతనత్వాలు చూపించి, ఎన్నో నూతన ప్రక్రియలకు నాంది పలికారు. మంచి పండితులు కావడమే కాకుండా ఎన్నో మంచి లక్షణాలు సొంతం చేసుకున్నారు. సమయస్ఫూర్తి, పాండిత్యం, శక్తియుక్తులు, ముందున్న వాళ్ళలోలేనివెన్నో వీళ్ళలో వుండడంవల్ల పండిత పామరులను ఆకట్టుకోవడంవల్ల ట్రెండ్‌సెట్టర్స్ అయినారు.



డా॥ సర్వేపల్లి, నాగయ్యలతో వేమ...



నాగయ్యగారు తన పాండితీ ప్రకర్షవల్ల నూతనమైన నటనా విధానంలోని లోతుపాతులు అధ్యయనం చేసి సినీవినీలాకాశంలో, ఆద్యులై, సినీ నటులకు పెద్దలై, ఆదర్శప్రాయులయ్యారు. సినీ చరిత్రలో 'పద్మశ్రీ' లభించిన ప్రథమ నటులు ఆయనే. వీరి సాత్వికాభినయం, పద్యపఠనం మహోన్నత ప్రమాణాలతో కూడుకుని ఉండేవి. నాగయ్య నటించిన 'పోతన', 'వేమన', 'త్యాగయ్య', 'రామదాసు', 'సర్వాధికారి', 'అభిమానం', 'అనార్కలి', 'బీదలపాట్లు', 'నా యిల్లు' చిత్రాలు మరపురానివి. వీరి వైవిధ్యమైన నటన నటులకు పెద్దబాల శిక్ష.

వీరు చేసిన దానాలు, గుప్తదానాలు అసంఖ్యాకమైనవి. ఆ రోజుల్లో త్యాగరాయ భాగవతార్‌గారికి ఒక లక్ష రూపాయల పారితోషికం ఇస్తే, నాగయ్యగారికి ఒక లక్షా వెయ్యి నూట పదహార్లిచ్చారు. వారికిచ్చిన పారితోషికాలన్నింటితో సినిమాలు తీసి, దానాలు చేసి, గుప్తదానాలు చేసి నిర్ధనునిగా మిగిలిపోయారు. అనేకమంది బీదవారిని ఆదుకొన్న ఆయన దానాల గురించి ఎంతైనా రాయవచ్చు. స్నేహశీలి, మృదుభాషి, పండితుడు, అహంకారంలేనివాడు, మహానటుడు, గాయకుడు, సంగీత దర్శకుడు, నిర్మాత, సినీఫీల్డులో అన్ని శాఖలను ఔపోసన పట్టిన గొప్ప హృదయమున్న వ్యక్తి. ఆయన గొప్పదనం గురించి ప్రముఖ సినీ ప్రాతికేయుడు బాబూరావు పటేల్ వ్రాస్తూ 'సైగల్‌లో మెలొడీ ఉంది, నాగయ్యలో మెలొడీతోపాటు అపారమైన భక్తి భావాలున్నాయి'. అంటూ నాగయ్యగార్ని 'పాల్‌ముని ఆఫ్ ఇండియా' అని అభివర్ణించారు. సాత్వికాభినయాలతో ఎంత నూతనత్వం చూపించారో పద్యపఠనంలో, త్యాగరాజకీర్తనలలో ఆయన చూపించిన నూతనత్వం, సంప్రదాయభేదం సినీ ప్రేక్షకలోకం, పండితపామరులు మరువరానివి. ఈ రోజుల్లో సినీమ్యూజిక్ దర్శకులు వంద వాద్యాలను వాడుతున్నారు. నాగయ్యగారు అతికొద్ది వాద్యాలతో వంద వాద్యాలు సృష్టించలేని ఎఫెక్ట్ చూపించేవారు. ఎంతగా శృంగారం చూపించే సన్నివేశాలకు అవకాశం వున్నా సభ్యత చెడకుండా,

భారతీయత లోపించకుండా కుటుంబంతో కలిసి చూసే విధంగా తీసేవారు. నాగయ్యగారు నూతన నటులెవ్వరైనా మద్రాసు వస్తే ఉచితంగా భోజనం చేసేందుకు ఒక మెస్ ఏర్పాటు చేశారని, ఒక్కొక్కరి టేస్ట్ ప్రకారం, ఒక్కొక్కరోజు వాళ్ళను అడిగి వంటలు చేయించేవారని లబ్ద ప్రతిష్టులైన నటులు తెల్పగా విన్నాను. 'ఘంటసాలగారూ శృతి సరి చేసుకోండి' అని తంబూరా ఇచ్చి ఆరు నెలలు నాగయ్యగారు అన్నం పెట్టారట. స్వయంగా ఘంటసాలగారు ఈ సంగతి నాతో చెప్పేరు.

నాగయ్యగారి గానం విని, నటన చూసి ముగ్ధులైన ప్రముఖ తమిళ హాస్యనటుడు ఎన్.ఎస్. కృష్ణన్. (ఆయన విగ్రహం మద్రాసులో వాణి మహల్ దగ్గర వుంది) పోతన సినిమా చూసి పరమానందభరితుడై ఒక రోజు వెండి పళ్ళెంలో వెండి నాణాలతో నాగయ్యగారి దగ్గరకొచ్చి దండం పెట్టి 'నేనొక నాస్తికుణ్ణి. కానీ మీ కళాభివ్యక్తిలో దేవుణ్ణి చూస్తున్నాను' అన్నారు. నాగయ్యగారికి జరిగిన సన్మానాల గురించి వ్రాయాలంటే ఓ పెద్ద పుస్తకమే అవుతుంది. ఉదాహరణకు కొన్ని మాత్రమే వ్రాస్తాను. పిఠాపురం మహారాజాగారు 'పోతన' సినిమా చూసి లక్ష రూపాయల చెక్కు ఇచ్చారు ముగ్ధుడై.

తిరుపతిలో మహంతు అఖండ స్వాగతం ఇచ్చారు.

మైసూరు మహారాజాగారు బంగారు పళ్ళెంలో నాగయ్యగారి కాళ్ళు కడిగి నెత్తిన చల్లుకొని సన్మానం చేశారు.

ముమ్మిడివరం బాలయోగి నాగయ్య గారి 'పోతన' చూసి సమాధిలోకి వెళ్ళారు. నేను నాగయ్యగారి పోతన చూసి వారిని ప్రథమంగా అనుకరించి మిమిక్రీ కళాకారుణ్ణయ్యాను. మేమిరువురం నాగయ్యగారి 'పోతన' చూడకుండా ఉంటే ఏమయ్యేవారమో.

గుమ్మడిగారు ఒకసారి నాగయ్యగారికి ఫోన్ చేసి 'నాన్నగారూ మీకొచ్చిన 'పద్మశ్రీ' చూడాలని వుంది మీయింటికొస్తాను' అని అంటే నాగయ్యగారు 'గుమ్మడిగారూ నేనే మీయింటికొస్తాను' అని గుమ్మడిగారింటికి వెళ్ళి 'పద్మశ్రీ' పతకం చూపించి 'గుమ్మడిగారూ ఇది మనందరిది. వయస్సులో పెద్దవాణ్ణి కాబట్టి నాకిచ్చారు' అని అన్న విషయం ఆత్మీయులు గుమ్మడిగారు నాకు చెప్తూ వుంటే నా కళ్ళు చెమ్మగిల్లాయి. నాగయ్యగారి హృదయంలో కల్మషంలేదు. ఎవ్వరు పైకొచ్చినా సంతోషించేవారు మనసారా. ద్రవీభూతమయ్యే హృదయం ఆయనది.

ఈర్ష్యాద్వేషాలెక్కడుంటాయో ఎరుగని వ్యక్తి. వారికి నాకు కలిపి అనేక సన్మానాలు, పౌర సన్మానాలు జరిగాయి. వారితో వున్నంతసేపు నాకు ఆత్మానందం కలిగేది.

నాగయ్యగారి గొప్పదనం గురించి సర్వేపల్లి రాధాకృష్ణతో జరిగిన సన్నివేశంతో ఈ వ్యాసం పూర్తి చేస్తాను.

నేషనల్ డిఫెన్స్ ఫండ్ కోసం ఎన్.టి. రామారావుగారు 'జయంమనదే' నాటకం వేయించారు. అందులో నాచేత సర్వేపల్లి రాధాకృష్ణ వేషం వేయించి, తను సైనికుడుగా, సత్యనారాయణగారితో జె.ఎన్. చౌదరి వేషం వేయించారు. నేను సర్వేపల్లి రాధాకృష్ణ గారి ఆంగ్లోపన్యాసం, తెలుగులో మూడు పేజీల ఉపన్యాసం చెప్పేను. అందరూ రాధాకృష్ణగారే స్వయంగా వచ్చారనుకుని నిలబడేవారు.

యు.ఎన్.ఓ. నా కార్యక్రమం ఏర్పాటు చేసిన సందర్భంలో ఒక సభ్యుడు రిక్వెస్ట్ చేసి నన్ను కెనెడీ మరియు రాధాకృష్ణగార్ని అనుకరించమన్నారు. నేను వారిద్దరినీ అనుకరించాను. ప్రేక్షకులు తమ ఆనందానికి చిహ్నంగా లేచి నిల్చుని చాలాసేపు చప్పట్లు కొట్టడం మరువరాని విషయం. ఈ విషయం రాధాకృష్ణగారికి తెలిసి తనకు అత్యంత సన్నిహితులైన నాగయ్యగారితో 'వేణుమాధవ్‌గారు అచ్చు నామాదిరిగా వేషం వేసి, అచ్చు నా మాదిరిగా ఉపన్యాసం చేశారని విన్నాను. అతన్ని చూడాలని వుంది' అని అన్నారట. నేను మద్రాసులోనే ఉన్నావిషయం తెలుసుకున్న నాగయ్యగారు మరుసటి రోజే మీయింట్లో ప్రోగ్రాం పెట్టిస్తానని చెప్పేరుట. నాగయ్యగారు నాకు ఫోన్ చేసి, నిర్ణీత సమయానికి స్వయంగా వారే నేనున్న హొటల్‌కు వచ్చి కారులో ఎడ్వర్డ్ ఇలియడ్స్ రోడ్‌లో వున్న రాధాకృష్ణగారింటికి తీసుకెళ్ళారు. రాధాకృష్ణగారి ఇంటి ముందు 'గిరిజ' అని తెలుగులో, ఇంగ్లీషులో వ్రాసి ఉన్నది. ముందువారి పి.ఎ. దగ్గరకు వెళ్ళాం. ఎంతో మర్యాదగా రిసీవ్ చేసుకొని ఆయన రూంలో కూర్చోపెట్టారు. తమిళంలో నాగయ్యగారు 'వేణుమాధవ్' గారొచ్చారు అని చెప్పేరు. తమిళులు నాగయ్యగార్ని దైవంతో సమానంగా చూస్తారు. నా మనస్సులో డా॥ రాధాకృష్ణగార్ని చూడాలనే తహతహ. సరాసరి రాధాకృష్ణగారు పి.ఎ. రూంలోకి వచ్చారు. నాగయ్యగారు నన్ను పరిచయం చేశారు. రాధాకృష్ణన్‌గారికి నేను పూలమాల వేసి పండ్లు చేతికిస్తూ 'మీ దర్శనం చేసుకోవడానికి వచ్చాను' అని అన్నాను. వెంటనే రాధాకృష్ణగారు చిత్తూరి నాగయ్యగారి రెండుచేతులు పట్టుకొని వంగి ఆయన చేతులకు మ్రొక్కి ఇలా అన్నారు. "నా దర్శనం చేస్తే ఏముంది నాగయ్యగారి దర్శనం చేస్తే పుణ్యం వస్తుంది' అని అన్నారు. నాగయ్యగారు కుంచించుకుపోతూ 'రామ రామ' అన్నారు. ఒక మహోన్నత కళాకారుడికి రాధాకృష్ణగారు ఇచ్చిన గౌరవం నన్ను పరవశుణ్ణిచేసింది.


లోపలికి వెళ్ళి కూర్చున్నాం. రాధాకృష్ణగారు నాగయ్యగార్ని అనుకరించగలరా? భానుమతిగార్ని అనుకరించగలరా అని అడుగుతూ పోయారు. అన్నీ వినిపించాను. పరమానందభరితులైనారు. చివరకు వారిని అనుకరించమన్నారు. వారి ఉపన్యాసాన్ని నేను వినిపించగానే పరమానందభరితులయ్యారు. ఇంతటి సన్నివేశాన్ని నాగయ్యగారివల్ల చూడగలిగాను.

నాగయ్యగారిది ఎవ్వరేదడిగినా 'కాదు' అనే మనస్తత్వం కాదు. సుహృన్మిత్రులు అల్లు రామలింగయ్యగారు వారి గురించి చెప్పిన విషయాలు మరువరానివి. మల్లెమాలగారు (ఎం.ఎస్. రెడ్డిగారు) నాగయ్యగారి గురించి వ్రాసిన పద్యాలు అక్షరలక్షలు.

పోతన, వేమన, త్యాగయ్య, రామదాసు స్వర్గంలో మళ్ళీ మనం భూలోకానికేం వెళ్తాం అని. అందరం కలిసి నాగయ్యగార్ని పంపిద్దాం అన్న భావనతో వ్రాసిన పద్యం గొప్పగా వుంది.

వేదసారము ఆటవెలది పాదములందు
చిందింపజేసిన సిద్ధుడొకడు
వాకిట నిల్చున్న వాగ్దేవి కాటుక
కన్నీరు తుడిచిన ఘనుడు ఒకడు
తన గానలహరిలో జన సమూహమునెల్ల
ముంచితేల్చిన పుణ్యమూర్తి ఒకడు
అభయమియ్యక ఒక్క అడుగైన దాటనీ
నని రామునొడ్డిన అనఘుడొకడు
అట్టి వేమన, పోతన, త్యాగరాజు,
రామదాసు మరల ఈ భూమిపైన
ఒక్క రూపున, నీవౌచు ఉద్భవించె
నాదుమాట కాదనువారు లేరు.
చలన చిత్ర జగత్తులో అలుపెరుగక
ముఖ్యమౌ పెక్కు శాఖల ముప్పదేండ్లు
కోతి కొమ్మచ్చులాడిన కుర్రవాడా!
లేడు నీ వంటి మొనగాడు లేడు లేడు ■

మీడియమ్ రహస్యం తెలిసిన మాంత్రికుడు




దిగ్గజాల వంటి నటీనటులు (అక్కినేని, జగ్గయ్య, యన్.టి.ఆర్, గుమ్మడి, సావిత్రి, జి, వరలక్ష్మి, భానుమతి, సరోజాదేవి) పాల్గొన్న సన్నివేశాల్ని ప్రేక్షకుల హృదయాల్లో శాశ్వితంగా నిలిచి పోయేలా, స్క్రీన్‌ప్లే ప్రకారం ఆ సన్నివేశాన్ని ముందే మనో ఫలకంపై వుంచుకొని దానికి తగ్గట్టు కెమెరా ద్వారా డైనమిక్‌గా రూపొందించగల దిట్ట వీరమాచనేని మధుసూధనరావు

ఇందుకు ఆయన చిత్రీకరించిన 'ఎక్కడికిపోతావు చిన్నవాడా' (ఆత్మబలం), 'మైకంలో వున్నాను మన్నించాలి' (అంతస్థులు) ; అదే చిత్రంలో గుమ్మడి గాంభీర్యానికి కొడుకు చనిపోయే సన్నివేశం ; 'ఆరాధన', 'రక్త సంబంధం' లోని పతాక సన్నివేశాలు బహుకొద్ది ఉదాహరణలు. సంక్లిష్ట మానసిక వైవిధ్యంగల పాత్రల్ని (ఆత్మబలం జగ్గయ్య; గుడి గంటలు రామారావు; కళ్యాణ మంటపం కాంచన) తెరపై ఆయన మలిచిన తీరు అపూర్వం.


ప్రజా సమస్యల పట్ల చైతన్యంతో ప్రజా నాట్యమండలితో సన్నిహిత సంబంధాలు కలిగిన మధుసూధన రావు చిన్నప్పుడే జీవితంలో కష్టాల కడలిని మధించి, అనుభవాల్ని జీర్ణించుకొని కె.ఎస్. ప్రకాశరావు గారి స్కూల్లో చిత్రీకరణ పాఠాలు నేర్చుకుని మెదటిసారిగా 'సతీ తులసి' పౌరాణిక చిత్రానికి దర్శకత్వం వహించటమే ఒక విశేషమైతే తరువాతి కాలంలో సుందర్‌లాల్ సహతాకు తీసిన మరో పౌరాణికం 'వీరాభిమన్యు' హిట్ చేయటం మరో విశేషం.

జగపతి- మధుసూధన్‌రావు - ఆత్రేయ- మహదేవన్; యీ కాంబినేషన్ చిత్రాలు (ఆరాధన, అంతస్తులు, ఆత్మబలం, అదృష్టవంతులు) జనాదరణ పొందాయి. జగ్గయ్య గారి 'పదండి ముందుకు' ఓ సంచలనం. మరువలేని మరో చిత్రం 'రక్తసంబంధం'. అప్పటిదాకా జంటగా నటించారు రామారావు- సావిత్రి; కాగా అ భావం ప్రేక్షకుల్లో రానీయకుండా అన్నా చెల్లెళ్ళుగా వారిద్దరినీ 'రక్త సంబంధం'లో డీల్ చేయటం ఆయనకే చెల్లింది. భక్తతుకారం ఆయనకు పేరు తెచ్చిన మరో చిత్రం. ఎత్తయితే - ఆంధ్ర రాజధానిలో ఫిలిం ఇన్‌స్ట్యూట్ స్థాపించి ఎందరో నటుల్ని తీర్చి దిద్ది తెరకు అందించటం - మరో ఎత్తు. ఆయన సంస్కారం. సమకాలీన సినీ రంగంలో కురువృద్ధుడైనా (వయసు 75 సం॥ మనసు, భావాలు నిత్యనూతనం) ఆయన వద్ద యువతరం తెలుసుకోదగ్గ 'చిత్ర చిత్రీకరణ రహస్యాలు' ఎన్నో!

- ఆర్



కిషోర్ రాఠీ సమర్పించు
మనీషా ఫిలిమ్స్
కథ-స్ర్కీన్‌ప్లే-సంగీతం-దర్శకత్వం
S.V.కృష్ణారెడ్డి M.COM.,
అభిషేకం
DIGITAL dts SOUND
నిర్మాత: K.అచ్చిరెడ్డి
సహనిర్మాత: V.G.సరోజ
పోసాని కృష్ణమురళి● శరత్● ధాంగోపాల్‌రెడ్డి● రాజు● సుచిత్ర● కుర్రా రంగారావు●
రమేష్ యాదవ్● త్యాగరాజన్● సీతారామశాస్త్రి● భువనచంద్ర● చంద్రబోసు●



డా. ఏ.జె.రావు

ఈ శీర్షికలో డా. ఏ.జె. రావు, ఎయిడ్స్ పై మీ ప్రశ్నలకు సమాధానాలు ఇస్తారు. అయితే, ఎవరికీ వ్యక్తిగతంగా జవాబులు ఇవ్వలేరని గుర్తించగోరతాము.

ప్ర. ఎయిడ్స్‌కు ప్రాథమిక కారణం సెక్స్ అయినట్లయితే, చిన్న పిల్లలకు ఎయిడ్స్ ఎలా వస్తుంది?

-రాజ్ కుమార్, సికింద్రాబాద్

జ. వివాహితులైన ఒక వ్యక్తి - మాటవరసకు ఒక పురుషుడు వివాహ బంధానికి అతీతంగా సురక్షితం కాని సెక్స్‌లో పాల్గొన్నా లేదా అనేకమందితో సెక్స్‌లో పాల్గొన్నా లేదా వ్యభిచారిణులతో లైంగిక సంబంధం పెట్టుకున్నా, అతనికి హ్యూమన్ ఇమ్యునో డెఫిషియన్సీ వైరస్ సంక్రమించగల ప్రమాదం ఉంది. ఇదే చివరకు ఎయిడ్స్‌కు దారితీస్తుంది. ఇలా హెచ్ ఐ వి కి గురైన వ్యక్తి, దాన్ని తన భార్యకు సంక్రమింప చేయవచ్చు. ఆమె దాన్ని, ప్రసవానికి ముందు, ప్రసవ సమయంలో లేదా బిడ్డ పుట్టిన వెంటనే తన బిడ్డకు సంక్రమింపజేయవచ్చు. ఫలితంగా చిన్న పిల్లలు తమ తప్పేమీ లేకుండానే ఈ భయంకర ప్రమాదానికి గురి అవుతుంటారు.

చిన్న పిల్లలకు హెచ్ ఐ వి ఇతర విధాలా సంక్రమించవచ్చు : హెచ్ ఐ వి తో కలుషితమైన రక్తం మరియు రక్త ఉత్పత్తుల మార్పిడి ద్వారా, హెచ్ ఐ వి తో కలుషితమైన సూదులు, మందు సిరంజీల వాడకం ద్వారా, హెచ్ ఐ వి గల దంత వైద్య పరికరాల ద్వారా, హెచ్ ఐ వి గల రేజర్లు, కత్తెర్లు, చర్మంలోకి చొచ్చుకువెళ్లే పరికరాల ద్వారా పిల్లలకు హెచ్ ఐ వి రావచ్చు.

ప్ర. ఎయిడ్స్ తో ఒకరు బాధపడుతున్న సంగతి ఎలా తెలుస్తుంది? అంటే ఎయిడ్స్ లక్షణాలు ఏమిటి?

అరుణ్, గుంటూరు

జ. ఎయిడ్స్ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఒక వ్యక్తిలో కానవచ్చే ప్రాథమిక లక్షణాలు ఇతర సందర్భాలలో కూడా కనిపించవచ్చు. సాధారణంగా ఆ లక్షణాలు ఇవి - అతి తక్కువ సమయంలో 10% కు మించి శారీరక బరువు కోల్పోవటం, ఒక నెలకు మించి అతిసారంతో బాధపడటం, సుదీర్ఘకాలం పాటు జ్వరం ఉండటం. అయితే ఈ లక్షణాలేవీ ఎయిడ్స్ వల్లనే అనుకో నవసరం లేదు.

ప్ర. అన్ని రక్తసంచులు మరియు సీసాలపై హెచ్ ఐ వి పరీక్షలు జరిగాయని మనం ఎంత వరకు విశ్వసించవచ్చు?

రమణ, ఆదిలాబాద్

జ. అధీకృతమైన రక్త నిధుల నుంచి సేకరించిన అన్ని రక్త సంచులు మరియు సీసాలు పూర్తిగా హెచ్ ఐ వి నెగటివ్ అని మీరు ఖాయంగా విశ్వసించవచ్చు. కనుక మీరు రక్తం లేదా ఏదైనా రక్త ఉత్పత్తిని కొనేటప్పుడు కేవలం అధీకృత కేంద్రాలను మాత్రమే సంప్రదించాలి.

ప్ర. కలుషితమైన సూదుల ద్వారా ఎయిడ్స్ ఎలా వ్యాపిస్తుంది?

కరుణాకర్, హిమాయత్ నగర్

జ. ఎయిడ్స్‌కు కారకమైన హ్యూమన్ ఇమ్యునో డెఫిషియన్సీ వైరస్ (హెచ్ ఐ వి), హెచ్ ఐ వి కి గురైన ఒక వ్యక్తి రక్తంలో ఉంటుంది. ఇది ఆరోగ్యవంతులైన ఒక వ్యక్తి రక్తం లేదా మ్యూకస్ మెంబ్రేన్‌తో కలిసినప్పుడు ఈ వ్యాధి వ్యాపిస్తుంది. హెచ్ ఐ వి తో కలుషితమైన సూదులు, మందు సిరంజీలు లేదా చర్మంలోకి చొచ్చుకు వెళ్లే పరికరాలు కనుక మళ్ళీ వాడకానికి మునుపు పూర్తిగా స్టెరిలైజ్ కాకపోతే- దాని ఫలితం హెచ్ ఐ వి సంక్రమించటం కావచ్చు.

ప్ర. దోమ కాటువల్ల ఎయిడ్స్ వస్తుందా?

శ్రీకాంత్, అల్వాల్

జ. ఎయిడ్స్ అనేది హ్యూమన్ ఇమ్యునో డెఫిషియన్సీ వైరస్ కారణంగా వస్తుంది. హెచ్ ఐ వి సంక్రమించిన తరువాత ఆఖరి దశే ఎయిడ్స్. దోమల వల్ల హెచ్ ఐ వి సంక్రమించగల అవకాశం ఉందనేదానికి సాక్ష్యం లేదు. సెక్స్ పరంగా చైతన్యంగా ఉన్న 15నుంచి 45 సం॥ల వయస్కులలో హెచ్ ఐ వి అధికంగా సంక్రమిస్తుంది. దోమటు అన్ని వయసులవారిని కాటువేస్తాయి. అదే గనక హెచ్ ఐ వి కి కారణమైతే, హెచ్ ఐ వి అన్ని వయసు లలోని వారిలోనూ అధికంగా ఉండి ఉండాలి. అంతే కాకుండా దోమ జీర్ణకోశంలో హెచ్ ఐ వైరస్ సజీవంగా ఉండలేదు, పునరుత్పత్తి చేయలేదు. ఈ కారణంగా కూడా దోమల వల్ల హెచ్ ఐ వి సంక్రమించదని మనం నమ్మవచ్చు.

ప్ర. సెక్స్ సమయంలో ఒక వ్యక్తి కండోమ్‌ను ఉపయోగించి నట్లయితే, ఎయిడ్స్ సంక్రమించటం నుంచి అతనికి భద్రత లభించినట్లేనా?

గోపాలరావు, నెల్లూరు

జ. అవును. సెక్స్ సమయంలో ఒక వ్యక్తి కండోమ్‌ను కనుక ఉపయోగిస్తే, అతనికి ఎయిడ్స్ కారకమైన హెచ్ ఐ వి సంక్రమించటం నుంచి భద్రత లభించినట్లే. హెచ్ ఐ వి ప్రధానంగా వ్యాధిగ్రస్తులైన వ్యక్తి రక్తం, వీర్యం లేదా యోని ద్రవాల్లో ఉంటుంది. ఇవి ఏవైనా ఒక ఆరోగ్య వంతులైన వ్యక్తి రక్తంతోగాని లేదా మ్యూకస్‌మెంబ్రేన్‌తో కాని కలిసినప్పుడు హెచ్ ఐ వి వ్యాపిస్తుంది. కండోమ్‌ను ఉపయోగించినట్లయితే ఇలాంటి మార్పిడి నివారింపబడుతుంది.

ప్ర. ఒక రక్త పరీక్షద్వారా హెచ్ ఐ విని దాని ప్రాథమిక దశలో కాని లేదా ముదిరిన దశలో కాని గుర్తించ గలమా?

ధనుంజయ్, విశాఖపట్నం

జ. హెచ్ ఐ వి కి గురైన తరువాత 3 నుంచి 6 నెలల కాలంలో రక్త పరీక్ష ద్వారా హెచ్ ఐ వి ని గుర్తించ వచ్చు.

ప్ర. హెచ్ ఐ వి కి గురైన ఒక వ్యక్తి, ఒక బహిరంగ ప్రదేశంలో ఉమ్మి వేసి నప్పుడు ఆ లాలాజలం ద్వారా హెచ్ ఐ వి వ్యాప్తిస్తుందా?

గురురాజ్, విజయవాడ

జ. లాలాజలం ద్వారా హెచ్ ఐ వి వ్యాపించదు.

ప్ర. హెచ్ ఐ వి తో కలుషితమైన మందు సూదులను స్పిరిట్‌తో శుభ్రంచేసి మళ్ళీ వాడవచ్చా? సూర్యరశ్మిసోకిన మరుక్షణమే హెచ్ ఐ వి మరణిస్తుందా?

సేవక్‌రాం, బోధాన్

జ. హెచ్ ఐ వి లేని స్థితిని నిర్ధారించడానికి- సూదులు, మందు సిరంజీలు 20 నిమిషాల పాటు స్టెరిలైజ్ కావాల్సి ఉంది. సూర్యరశ్మి సోకటమనేది తగిన స్టెరిలైజేషన్ పద్ధతి కాదు.

ప్ర. హెచ్ ఐ వి కి గురైన ఒక వ్యక్తి పెదవులపై ముద్దు పెట్టటం వల్ల హెచ్ ఐ వి సోకుతుందా?

షఫీ, హైదరాబాద్

జ. ముద్దుల వల్ల హెచ్ ఐ వి వ్యాపించదు.

ప్ర. నేను వ్యభిచారిణితో సెక్స్‌లో పాల్గొన్నాను. ఒక వారం తరువాత జ్వరం, అతిసారంతో బాధపడ్డాను. నాకు యాంటీ బయాటిక్స్ ఇచ్చిన డాక్టరుగారు అది కలుషితమైన నీటివల్ల సంక్రమించినదని చెప్పారు. నాకు ఎయిడ్స్ వచ్చి ఉంటుందా?

మహ్మద్, హైదరాబాద్


జ. ఎయిడ్స్ లక్షణాలు ఒక వారం లోపు బయటపడవు. ఎయిడ్స్ రావడానికి కనీసం 10 నుంచి 15 సం॥లు పడుతుంది.

AIDS BE AWARE TAKE CARE

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ

ఎయిడ్స్ మీ ప్రశ్నలకు మా జవాబులు

పై ప్రశ్నలు పంపినవారి అసలు పేర్లను మార్చామని గుర్తించండి. ఈ శీర్షికలో, ఎయిడ్స్‌పై మీకుండే సందేహాలకు, ప్రశ్నలకు డా.రావు సమాధానాలు ఇస్తారు. మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా : ఎయిడ్స్-మీ ప్రశ్నలకు మా జవాబులు, బాక్సు నం. :134, C/o. ఆంధ్రప్రభ, దోమలగూడ, హైదరాబాదు-29.



ఎందరో పాట బ్రహ్మాలు ఎందరికని వందనాలు వందనాలు!

జంధ్యాల



అతిశయించిన తన ఆనందాన్ని వెల్లడించేందుకు మనిషి చేసిన ప్రయత్నంలో కూనిరాగం పుట్టిందంటారు. కొంతకాలమయ్యాక ఆ రాగానికి కొన్ని పదాలు తోడయ్యాయి. స్వరానికి సాహిత్యం జత కలవడంతో అది పాటగా రూపొందింది. రాతియుగంనాటి మనిషినుంచీ అన్నమయ్య, సంగీతత్రయం వంటి వాగ్గేయకారుల వరకు లబ్ధప్రతిష్టులైన అనేకమంది రచయితలు, కవులు పాటకి అందాన్ని అద్ది శోభను కలిగించారు.

తెలుగు చిత్రాలలో మూకీయుగం పోయి శబ్ద చిత్రాలు వచ్చిన రోజుల్లో ప్రథమంగా ఎక్కువ ప్రాచుర్యాన్ని పొందిన పౌరాణిక నాటకాలను చలన చిత్రాలుగా మలిచారు. ఆ కారణంగా రంగస్థలం మీద బాగా పాడగలిగిన నటీనటులే తెరమీద కన్పించారు. తమ పద్యాలు, పాటలు తామే పాడుకున్నారు. కెమెరా ముందు నటిస్తున్న నటో, నటుడో ఫ్లోర్‌లో ఓ పక్క కూర్చుని ఉన్న వాద్యబృంద సహకారంతో స్వయంగా పాడవలసి రావడంతో అప్పట్లో ఎక్కువ ప్రాధాన్యం పాటకి, రాగానికి శృతిలయలకి ఇచ్చారేగాని, చిత్రీకరణ పట్ల ఎక్కువ శ్రద్ధ చూపలేదు. దానికితోడు ఆ తొలి దశలో ఈనాటి సాంకేతిక నైపుణ్యం లేకపోవడం, జూమ్, క్రేన్‌వంటి సాధనాలు లేకపోవడంతో పాట మొత్తాన్నీ ఒకే షాట్‌లోనో, రెండు మూడు షాట్లలోనో చిత్రీకరించేవారు.

రాను రాను చిత్రాల సంఖ్య పెరిగి పోటీ ఏర్పడడం వల్ల పాటలో నాటకీయతను జోడించి పాటలను చిత్రీకరించడం ప్రారంభించారు. పాటకి ఉన్న సంగీత ప్రాధాన్యం కొంత తగ్గి భావ ప్రాధాన్యం పెరిగింది. కవి రాసిన శబ్దానికి అనుగుణంగా చిత్రీకరించడం ప్రారంభించారు.

1946 ప్రాంతంలో నాగయ్యగారి స్వీయ దర్శకత్వంలో విడుదలైన 'త్యాగయ్య' చిత్రంలో అన్ని కీర్తనలలోనూ త్యాగరాజు ఆర్తి కనిపిస్తుంది. భక్తి భావం సాక్షాత్కరిస్తుంది.

1950లో ఎల్.వి. ప్రసాద్‌గారి దర్శకత్వంలో ప్రప్రథమంగా జానకి నటించిన 'షావుకారు' చిత్రంలోని 'ఏమనెనే చిన్నారి ఏమనెనే' పాట చిత్రీకరణలో ప్రశాంతత కన్పిస్తుంది.

1951లో బి.ఎన్. రెడ్డిగారి దర్శకత్వంలో విడుదలైన చిత్రరాజం 'మల్లీశ్వరి'లో 'మనసున మల్లెల మాలలూగెనే' ఎంత ఆనందాన్ని అందించిందో వర్ణించలేము.

అదే సంవత్సరం కె.వి. రెడ్డిగారి అద్భుత సృష్టి పాతాళభైరవిలో 'ఈ జాబిలి, ఈ వెన్నెల, ఈ మలయానిలము' పాట చిత్రీకరణలో మనకి జాబిలి వెన్నెల కనిపించడమే కాక మలయమారుత పవనం గుండెని తాకి సేద తీరుస్తుంది.

1953లో భానుమతి భర్త రామకృష్ణ దర్శకత్వంలో విడుదలైన 'బ్రతుకు తెరువు' చిత్రంలో 'అందమె ఆనందం, ఆనందమె జీవిత మకరందం' అనే ఆనంద సూత్రాన్ని చెప్తే, 54లో రామకృష్ణగారి భార్య భానుమతిగారు తన 'చక్రపాణి' చిత్రంలో 'ఉయ్యాల జంపాలలూగ



రావయా' అన్న పాటతో మనసును ఊయలలూపారు. రామకృష్ణగారు 'విప్రనారాయణ' చిత్రంలో 'చూడుమదే చెలియా' గీతంలో విప్రనారాయణుడి దృష్టికి ఆ వేశ్య శ్రీకృష్ణునిలా కనిపించేలా చిత్రీకరించి విప్రనారాయణుడి ఔన్నత్యాన్ని చూపించారు. అలాగే భానుమతిగారి నిర్దేశకత్వంలో వచ్చిన వరుడు కావాలి చిత్రంలో 'లంబో తళుక్కు చెలుక్కు చూడవయా వణక్క తొణక్క గొణక్క సణక్క చూడవయా' అనే పాట చిత్రీకరణ భానుమతిగారి నృత్యంతో ఆనందకరంగా సాగింది.

బి.ఎన్. రెడ్డిగారి దర్శకత్వంలో 57లో విడుదలైన 'భాగ్యరేఖ' చిత్రంలోని 'నీవుండే దాకొండపై' పాట చిత్రీకరణలోని అన్యాపదేశ పద్ధతి చూపారు. 63లో వచ్చిన పూజాఫలం చిత్రంలోని పగలే వెన్నెలా; నిన్నలేని అందమేదో నిదుర లేచెనెందుకో పాటల చిత్రీకరణలోని భావ వ్యక్తీకరణ అత్యద్భుతం.

మహా రచయిత, మనసుకవి ఆచార్య ఆత్రేయగారి దర్శకత్వంలో 1961లో విడుదలైన 'వాగ్దానం' చిత్రంలో రేలంగి మీద చిత్రీకరించిన 'శ్రీనగజా తనయం' అనే హరికథ పాటల చిత్రీకరణలో కొత్త బాణీని త్రొక్కిందని చెప్పవచ్చు. హరికథలో అక్కడక్కడ హాస్యరసం చోటు చేసుకున్నప్పటికీ, దాని ఇంటర్‌కట్స్‌లో కథానాయకుడు, నాయికల మీద కథ నడిపిన తీరు అమోఘం- ఇక్కడ శివధనుర్భంగాన్ని, అక్కడ నేలలో కూరుకుపోయిన బండిని లేపే ప్రయత్నాన్ని కడు రమణీయంగా చిత్రీకరించారు.

మరో మాన్య దర్శకులు కమలాకర కామేశ్వరరావుగారి చిత్రాలలోని పాటల చిత్రీకరణకు అనేక ప్రత్యేకతలున్నాయి. వారి దర్శకత్వంలో 62లో వచ్చిన గుండమ్మకథలోని పాటలన్నీ మచ్చుతునకలే. 'అలిగినవేళనె చూడాలి, గోకుల కృష్ణుని అందాలు' అన్న పాటలోని శృంగారం, 'ప్రేమయాత్రలకు బృందావనము' అనే పాటలోని అన్యోన్యత, 'లేచింది నిద్రలేచింది మహిళాలోకం' పాటలోని విప్లవ ధోరణి- వేటికవే ప్రత్యేకతని సంతరించుకున్నాయి. వారి 'పాండురంగ మహత్యం'లోని 'హేకృష్ణా ముకుందా మురారీ!'లోని భక్తిభావం, నర్తనశాలలోని 'సలలిత రాగసుధారసం'లో నందమూరి వారి నృత్యహేలను అందంగా తెలివిగా ఉపయోగించిన తీరు, 'పాండవ వనవాసం'లో 'హిమగిరి సొగసులు' అనే పాటలోని సొబగులు, బాల భారతంలో బాల భీముడు ఆకాశానికి నిచ్చెనవేసి ఎక్కే సమయంలో సందర్భోచితంగా వాడిన 'మానవుడే మహనీయుడు' పాటలోని ఆశావాదం- వీటన్నిటికీ మించి 68లో వారి దర్శకత్వంలోనే వెలువడిన 'కలసిన మనసులు' చిత్రంలో శోభన్‌బాబుకు రాధగా, భారతిని కృష్ణుడిగా తీర్చిదిద్ది 'అదిగో మా రాధిక అలవికాని విరహ బాధ నాగక' అన్న గీతంలో రాధాకృష్ణులు వేరు కారన్న తత్వాన్ని అద్వైతంగా చెప్పిన వైనం అద్భుత చిత్రీకరణకు అద్దం పట్టాయి!

బహు ముఖ ప్రజ్ఞాశాలి శ్రీ నందమూరి తారక రామారావుగారి దర్శకత్వంలో విడుదలైన 'సీతారామ కళ్యాణం' చిత్రంలో 'కానరార కైలాస నివాస' అనే మధుర భక్తి గీతాన్ని రావణబ్రహ్మ ఆలపించడం, ఆ పాట చివరలోరుద్ర వీణను వాయించి కైలాస శిఖరాన్ని ఎత్తే ప్రయత్నం- చిత్రీకరణలో ఆణిముత్యాలు. వారి దర్శకత్వంలోని 'శ్రీకృష్ణ పాండవీయం' చిత్రంలో 'స్వాగతం, సుస్వాగతం' అనే గీతం చిత్ర పరిశ్రమలో తొలిసారిగా దుర్యోధనుడి మీద చిత్రీకరించిన గీతం.- అలాగే వారే 77లో విడుదలైన 'దానవీరశూరకర్ణ' చిత్రంలో 'చిత్రం భళారే విచిత్రం' అంటూ ధుర్యోధనుడి మీద తొలి యుగళగీతాన్నీ చిత్రీకరించారు.

1955లో పి. పుల్లయ్యగారి దర్శకత్వంలో విడుదలైన గురజాడవారి అనితర సాధ్య రచన 'కన్యాశుల్కం' చిత్రంలో 'పుత్తడి బొమ్మ పూర్ణమ్మ' అనే పాట ఆర్ద్రంగా చిత్రీకరించి ఆనాటి కన్యాశుల్క వ్యవస్థలో ముక్కు పచ్చలారని పసికందులు ఎలా బలయ్యారో బలంగా చూపారు; అదే చిత్రంలో శ్రీశ్రీగారి మహాప్రస్థానంలోని 'ఆనందం అర్ణవమైతే అనురాగం అంబరమైతే' అన్న గేయాన్ని పాటగా చిత్రీకరించడం కూడా జరిగింది.

1957లో కె.వి. రెడ్డిగారి నిర్దేశకత్వంలో విడుదలైన ఎవర్‌గ్రీన్ ఫిల్మ్, సినిమా కళకి ఒక ఎన్‌సైక్లోపీడియాగా నిలిచే చిత్రరాజం 'మాయాబజార్'లో ఒక్కోపాట చిత్రీకరణ ఒక్కో సుందరకావ్యం కదూ? 'లాహిరి లాహిరి లాహిరి' పాటను మూడు జంటలతో కొంటెగా నడిపిన తీరు, 'ప్రియదర్శిని' పేటికను తెరవగానే 'నీవేనా నను పిలిచినది' అన్న పాటలో సావిత్రి పేటికని మూసేస్తూ మళ్ళీ తెరవగానే వెళ్ళిపోతున్న ఎఎన్నార్ ఆగి వెనక్కి తిరిగి పాడినట్టుగా చూపిన వైనం, 'నీకోసమే నే జీవించునది' గీతంలో విరహాన్ని అందంగా ప్రదర్శించిన రీతి... దేనికదే సాటి!

1953లో వేదాంతం రాఘవయ్యగారి అజరామరసృష్టి దేవదాసు పాటల చిత్రీకరణ ఎన్నదగినది. కథానాయకుడి మానసిక స్థితిని ప్రతిబింబిస్తూ వెలుగు నీడల మధ్య ఒకే చోట కూర్చుని పాడినట్లుగా చిత్రీకరించిన 'కుడిఎడమైతే' పాటగాని, ఆ నాయకుడు

భావస్ఫోరకంగా పాడేపాట జగమే మాయ చిత్రీకరణగాని అద్భుతాలు కావూ? వేదాంతం వారే 55లో అనార్కలిలో 'రాజశేఖరా' పాటని చిత్రీకరించిన తీవి, సువర్ణసుందరిలో 'హాయి హాయిగా ఆమని సాగే' పాట చిత్రీకరణలోని హాయి, 'రహస్యం' చిత్రంలో గిరిజా కళ్యాణాన్ని యక్షగాన పద్ధతిలో ప్రవేశపెట్టిన వైనం మరువలేనివి, మరుపురానివి!

అదే విధంగా మరో దర్శకశ్రేష్టులు శ్రీ పి. పుల్లయ్యగారి 'లవకుశ' చిత్రంలోని పాటల చిత్రీకరణ 'పరమానందయ్య శిష్యుల కథ'లో 'వనిత తనంతట తానే వలచిన ఇంత నిరాదరణా'లోని ఎత్తి పొడుపు, భువనసుందరి కథలోని 'ఎవరికైనా ఎప్పుడైనా తెలియరానిది కాలము' పాట చిత్రీకరణలోని వైరాగ్య ధోరణి ఎన్నదగినవి.

పి. పుల్లయ్యగారి నేతృత్వంలో వచ్చిన సంగీత ప్రధాన చిత్రం 'జయభేరి'లోని 'రసికరాజ తగువారము కామా?', ప్రేమించుచూడు చిత్రంలోని 'బుచ్చబ్బాయ్ పని కావాలోయ్' పాట చిత్రీకరణ భిన్నధృవాలైనప్పటికీ దేనికదే ఆణిముత్యం!

ఎందరో దర్శకులకు మార్గదర్శకులైన ప్రసిద్ధ దర్శకులు ఎల్వి ప్రసాద్‌గారి దర్శకత్వంలో 59లో విడుదలైన అప్పుచేసి పప్పుకూడు చిత్రంలోని 'ఎచటి నుండి వీచెనో ఈ చల్లనిగాలి' పాట చిత్రీకరణ, 55లో వచ్చిన 'మిస్సమ్మ' చిత్రంలోని 'రావోయి చందమామా మా వింతగాథ వినుమా' పాట చిత్రీకరణలోని గడుసుదనం, కరుణించు మేరిమాత పాట చిత్రీకరణలో కలబోసిన హాస్యం మరుపురానివి!

మరో దర్శక ప్రముఖులు బిఎ సుబ్బారావుగారు 54లో దర్శకత్వం వహించిన 'రాజుపేద' చిత్రంలో జేబులో బొమ్మ పాటని హాస్యస్ఫోరకంగా చిత్రీకరించారు. 58లో వచ్చిన 'చెంచులక్ష్మి' చిత్రంలో 'పాల కడలిలో శేషతల్పమున పాట చిత్రీకరణలో పాల సముద్రం మీద పవళించిన శేషతల్పశాయిని మన కళ్లముందు నిలిపారు.


ప్రముఖ దర్శకులు తాపీ చాణక్యగారు 55లో 'రోజులు మారాయి' చిత్రంలో వహీదా రెహమాన్ మీద చిత్రీకరించిన 'ఏరువాకా సాగారో' పాట పండిత పామరుల ప్రశంసలందుకున్నది. వహీదాకు ఒక్క క్లోజ్ షాట్ కూడా లేకపోవడం ఆ పాట ప్రత్యేకత. వారే 'కలసి ఉంటే కలదు సుఖం' చిత్రంలో చిత్రీకరించిన 'ముద్దబంతిపూలు పెట్టి, మొగలి రేకులు జడని చుట్టి' గీతంలో ముద్దబంతిలాంటి తెలుగు కన్నెపిల్ల ముగ్ధ సౌందర్యాన్ని హృద్యంగా చూపారు- 'రాముడు భీముడు' చిత్రంలో తన మారువేషం బైట పడేలాగా భీముడు పాట చివర్లో రాగాల జిలేబి చుట్టలను చుట్టే విధంగా చిత్రీకరించిన 'తెలిసిందిలే, నెలరాజ నీరూపు తెలిసిందిలే' పాట ఓ అద్భుతం!

దర్శక రచయితగా లబ్ధ ప్రతిష్టులైన కె.ఎస్. ప్రకాశ్‌రావుగారి దర్శకత్వంలో విడుదలైన ప్రేమ్‌నగర్ చిత్రంలోని ఏ పాట చిత్రీకరణ గురించి చెప్పాలి? దేనికదే ప్రత్యేకం. 'నేను పుట్టాను' అన్నా, 'లేలేలే నారాజా' అన్నా, కోడె నాగు చిత్రంలో 'జాతి మత భేదాలుండరాదన్న ప్రబోధంతో 'సంగమం-సంగమం' అన్నపాట చిత్రీకరణలోనూ, తాసీల్దారుగారమ్మాయి, చీకటి వెలుగులు చిత్రాలలోని పాటలను చిత్రీకరించడంలలోనూ ఆయన శైలి ఆయనదే.

దర్శకులు ప్రత్యగాత్మగారి భార్యాభర్తలులోని 'జోరుగా హుషారుగా' పాటలోని పాశ్చాత్యధోరణి, కులగోత్రాలు చిత్రంలోని 'చెలికాడు నిన్నే రమ్మని పిలువా' చిత్రీకరణలోని తెలుగుతనం ప్రత్యేకతలు. దర్శకులు వి. మధుసూధనరావుగారి చిత్రాలలోని పాటలన్నీ ఆణిముత్యాలే. 'వీరాభిమన్యు' చిత్రంలో 'అదిగో నవలోకం' పాట చిత్రీకరణలో నవలోకాన్ని టెక్నికల్‌గా చాలా అందంగా ఆవిష్కరించారు. భక్తతుకారాం లోని 'ఘనా ఘన సుందరా' 'పూజకు వేళాయెరా' పాటలు ప్రత్యేకతను సంతరించుకున్నాయి.

ప్రసిద్ధ దర్శకులు తిలక్‌గారి దర్శకత్వంలో 57లో విడుదలైన ఎమ్ఎల్ఏ చిత్రంలో ఎస్. జానకి తొలిసారిగా పాడిన పాట 'నీ ఆశా అడియాశా, చేజారే మణిపూసా' పాట, ఉయ్యాల జంపాల చిత్రంలోని 'కొండగాలి తిరిగింది' పాటల చిత్రీకరణ గ్రామీణ వాతావరణంలో హృద్యంగా సాగింది. 74లో విడుదలైన 'భూమికోసం'లో 'ఎవరో వస్తారని ఏదో చేస్తారని' అన్న మకుటంతో సాగిన ప్రబోధాత్మక గీతం అందంగా వచ్చింది.

మరో మంచి దర్శకులు హేమాంబరధర రావుగారి మర్యాదరామన్న చిత్రంలో ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం తొలిసారిగా పాడిన 'ఏమి ఈ వింత మోహం' పాట చిత్రీకరణ ప్రేక్షకులను సమ్మోహితుల్ని చేయగా, 65లో విడుదలైన దేవత చిత్రంలోని ఆలయాన వెలసిన ఆ దేవుని రీతి' పాట చిత్రీకరణ ఇల్లాలి పట్ల గౌరవభావాన్ని కలిగించే విధంగా కొనసాగింది. సి. పుల్లయ్యగారి సుపుత్రులు సి.ఎస్. రావుగారి శాంతి నివాసం చిత్రంలోని 'రావె రాధా రాణీ రావే', 'రాగాలా సరాగాలా హాసాలా, విలాసాలా' పాటల చిత్రీకరణ హుషారుగా సాగింది. వారి కంచుకోట చిత్రంలో పల్లవిలో చిన్న మార్పుతో కర్తవ్యాదీక్షాపరుడైన రాజు ముందు ఓ నర్తకి 'సరి లేరు నీకెవ్వరూ నరపాల సుధాకర' అని పాడగా వ్యసనపరుడైన ఆ రాజు తమ్ముని ముందు మరో నర్తకి 'సరిలేరు నీకెవ్వరూ రతి రాజ సుందరా' అని నర్తిస్తూ



1953లో వేదాంతం రాఘవయ్యగారి అజరామరసృష్టి దేవదాసు పాటల చిత్రీకరణ ఎన్నదగినది. కథానాయకుడి మానసిక స్థితిని ప్రతిబింబిస్తూ వెలుగు నీడల మధ్య ఒకే చోట కూర్చుని పాడినట్లుగా చిత్రీకరించిన 'కుడిఎడమైతే' పాటగాని, ఆ నాయకుడు భావస్ఫోరకంగా పాడేపాట జగమే మాయ చిత్రీకరణగాని అద్భుతాలు కావూ?

పాడతారు. ఆ అన్నదమ్ముల భిన్న మనస్తత్వాలు ఈ పాట చిత్రీకరణలో వ్యక్తీకరించారు.

జానపద బ్రహ్మ విఠలాచార్యగారు పాటల చిత్రీకరణలో ట్రిక్‌ఫోటోగ్రఫీ సాయంతో కొత్త అనుభూతిని అందించడంలో నిష్ణాతులు- జ్వాలా ద్వీప రహస్యంలో 'రావోయీ' అనే పాటలో తల, మొండెం విడిపోవడం మళ్ళీ అతుక్కోవడం, గురువును మించిన శిష్యుడు చిత్రంలో దయ్యాలు నృత్యం చేసే పాట చిత్రీకరణ గురించి వింతగా చెప్పుకున్నారు ప్రేక్షకులు.

తమిళ దర్శకులైనప్పటికీ ప్రఖ్యాత దర్శక రచయిత బాలచందర్‌గారు తెలుగులో దర్శకత్వం వహించిన 'భలేకోడళ్ళు' చిత్రంలో 'అక్కడ చూసిన ఆట ఏది కృష్ణయ్యా' అనే పాట చిత్రీకరణలో చలం గోడలమీద, సీలింగ్ మీద నడవడం, పరిగెత్తడం ప్రేక్షకులకు అనూహ్యంగా, అద్భుతంగా అనిపించాయి. వారి 'అంతులేని కథ' చిత్రంలో 'తాళికట్టు శుభవేళ' పాటలో మిమిక్రీ కళకు ప్రాధాన్యమివ్వడం విశేషం. అలాగే- వారి మరో చరిత్ర చిత్రంలో తెలుగు, తమిళం కలిసిన పాట చిత్రీకరణ అందమైనది- అలాగే మరో ప్రతిభావంతులైన తమిళ దర్శకులు భారతీరాజా 'సీతాకోక చిలుక' చిత్రంలో పాటలను రసరమ్యంగా చిత్రీకరించారు.

పైన ఉదహరించిన దిగ్దర్శకులందరూ పాటని భావ ప్రధానంగా చిత్రీకరించినప్పటికీ అదుర్తి సుబ్బారావుగారి చిత్ర ప్రవేశం పాట చిత్రీకరణకి మరిన్ని సోయగాలు నేర్పింది. వారి 'మూగ మనసులు' చిత్రంలోని పాటల చిత్రీకరణను ఏ తెలుగువాడు మర్చిపోగలడు? ఆ పాటలలోగల ఆర్ద్రతకు ఏ రాతిగుండె చలించదు? మంచి మనసులు, తేనె మనసులు, దాగుడు మూతలు, డాక్టర్ చక్రవర్తి - ఇలా వారి ప్రతి చిత్రం అర్థవంతమైన పాట చిత్రీకరణకు పెద్ద పీట వేసింది.

వారి తర్వాత చిత్ర రంగ ప్రవేశం చేసిన కె. విశ్వనాథ్‌గారి శారద, ఓ సీతకథ, సిరిసిరిమువ్వ, సీతామాలక్ష్మి, శుభోదయం, శంకరాభరణం, సప్తపది, సాగరసంగమం, స్వాతిముత్యం- ప్రతి చిత్రం సంగీత నృత్య ప్రధానమైనదే. ప్రతి చిత్రంలోని ప్రతి పాట ప్రేక్షకుణ్ణి రసరాజ్య పట్టాభిషిక్తుణ్ణి చేసినదే- శంకరాభరణంలోని 'దొరకునా ఇటువంటి సేవ', సాగర సంగమంలో కమల్‌హాసన్ నూతిగట్టున నృత్యం చేసే 'తకిట తధిమి తకిట తధిమి తందానా'.. ఈ రెండు ఉదాహరణలూ చాలు విశ్వనాథ్‌గారి పాటల చిత్రీకరణలోని నాటకీయతని తెలుపడానికి. పాటని కూడా కథలో అంతర్భాగంగా నడపడం వీరి ప్రత్యేకత. చిత్రకారుడు, చలన చిత్రకారుడు అయిన కొంటెబొమ్మల బాపుగారు పాటలను రసవంతంగా, అర్థవంతంగా చిత్రీకరించడంలో సిద్ధహస్తులు- వారి సంపూర్ణ రామాయణంలో రాముని రాకకోసం నిరీక్షిస్తున్న శబరి కళ్ళనిండా నీళ్ళు నిండగా 'ఊరికేకొలని నీరు ఉలికి ఉలికి పడుతోంది' అని పాడిన పాటను బాపుగారు చిత్రీకరించి శైలి అత్యద్భుతం- అలాగే వారి సీతాకళ్యాణం చిత్రంలో 'గంగావతరణం' పాట చిత్రీకరణ అనితర సాధ్యం. ఆ పాటను లండన్‌లోని ఆర్కైవ్స్‌లో భద్రపరచడం కూడా జరిగిందంటే అది తెలుగుజాతి గర్వించదగ్గ విషయం. అందాల రాముడు, ముత్యాలముగ్గు, పెళ్ళిపుస్తకం, మిస్టర్ పెళ్ళాం. సాక్షి, బంగారుపిచ్చుక- ఈ చిత్రాలలోని పాటలన్నీ హృద్యమైన రసావిష్కరణ గావించాయి.

కమర్షియల్ సినిమా తీసే ఈస్తటిక్ సెన్స్ ఉన్న దర్శక ప్రముఖులు రాఘవేంద్రరావుగారు. పాట వీరి ప్రత్యేకత అని పరిశ్రమ, ప్రజలు దృఢంగా విశ్వసిస్తారు- 'బాబు' అనే చిత్రంనించి అన్నమయ్య చిత్రం వరకూ జ్యోతి, కల్పన, ఆమెకథ, అడవి రాముడు, వేటగాడు, డ్రైవర్ రాముడు, జస్టిస్ చౌదరి, ఆఖరిపోరాటం, జగదేకవీరుడు అతిలోకసుందరి... ఈ చిత్రాలన్నింటిలో విభిన్న నేపధ్యాలతో చిత్రీకరించబడిన పాటలన్నీచిత్ర విజయానికి ప్రాణం పోసినవే... 'షాట్ కటింగ్' వీరి ప్రత్యేకత- సంగీతానికి, సాహిత్యానికి సమస్థాయిలో విలువనిచ్చి పాటని చిత్రీకరించడం వీరి నైపుణ్యం.

ప్రముఖ దర్శక, రచయిత దాసరి నారాయణరావుగారిది పాట చిత్రీకరణలో నాటకీయతను నింపే పద్ధతి- స్వర్గం నరకం, తాతామనవడు, మేఘసందేశం, ప్రేమాభిషేకం, బొబ్బిలిపులి, శివరంజని- దాదాపు 120 చిత్రాలకు దర్శకత్వం వహించిన ఈ దిగ్దర్శకుని చిత్రాలలోని పాటలన్నీ భావ వ్యక్తీకరణ ప్రాధాన్యంతో చిత్రీకరించినవే.

ప్రతిఘటన చిత్రంలో 'ఈ దుర్యోధన దుశ్శాసన' అనే పాటను ఆవేశపరిచి ఆలోచింపచేసేలా చిత్రీకరించిన దర్శకుడు టి.కృష్ణ దేవాలయం, రేపటి పౌరులు చిత్రాలలో చక్కని పాటల చిత్రీకరణ జరిపారు. భావుకుడైన దర్శకుడు వంశీ సితార నుంచి వైఫ్ ఆఫ్ వరప్రసాద్ వరకు ఎన్నో చిత్రాలలో కనులపండువగా పాటలను చిత్రీకరించారు. ఫాస్ట్ కటింగ్... ఒక్కో షాట్‌ని రెండు మూడు ఫ్రేంలతో కట్ చెయ్యడం, తద్వారా పాటలో ఉద్వేగాన్ని కనబరచడం ఈయన ప్రత్యేకత.

ఈ వ్యాసరచయితనైన నేను కూడా ముద్దమందారం, నాలుగు స్తంభాలాట, రెండుజెళ్ళ సీత, ఆనందభైరవి, పడమటి సంధ్యారాగం వంటి చిత్రాలతోప్రేక్షకుల మన్ననలు పొందే విధంగా పాటల చిత్రీకరణ జరిపినప్పటికీ స్వోత్కర్షను మానుకుంటున్నాను. చిత్రకళామతల్లికి ఆపాత మధురమైన పాటల చీరలను చుట్టి సలక్షణంగా అలంకరించి నమస్కరించిన ఎందరో దర్శక పూజారులున్నారు. 'చెంచాతో సముద్రాన్ని తోడ శక్యమా' అని శ్రీశ్రీగారన్నట్టు ఆ అనర్ఘరత్నాలనన్నిటినీ మీముందు ఆవిష్కరింపచేయడం ఈ చిన్న కలానికి సాధ్యమా? మరెందరో మాన్యుల గురించి ప్రస్తావించడం జరిగి ఉండక పోవచ్చు. అందుకు క్షంతవ్యుడను. పైన ఉదహరించిన పాటలుచిత్రీకరణ ఇంత సుందరంగా రూపు దిద్దుకోడానికిగాను, ఆ పాటలను రమ్యంగా వ్రాసిన రచయితల, రసరమ్యంగా స్వరపరిచిన సంగీత దర్శకులు తమ గంధర్వ గానంతో అందాలందించిన గాయనీ గాయకులు, వ్యయ ప్రయాసలకోర్చి, చిత్రాలను నిర్మించిన నిర్మాతల, సాంకేతిక నిపుణుల నిర్విరామకృషి ఎంతైనా ఉంది. సినిమా భిన్న భిన్న శక్తుల సమిష్టి రూపం- ఆ శక్తులకు, ఆ వ్యక్తులకు నా నమస్సులు. ■

యముడికే యముడు వేమూరి యముడు

ధూళిపాళ సీతారామశాస్త్రి





మహోన్నత వేద సాంప్రదాయ భావసంపదను, సత్యాహింసాత్మక ప్రగాఢానురాగ భావ జలధారలను, ప్రపంచానికందించుటలో తనకన్న మరెవ్వరూలేరని చాటిచెప్పింది మన భరతమాత.

అందుకే ఒకప్రక్క మహోన్నత హిమశిఖరాలను, మరొకప్రక్కన అంతుతెలియని అంబుధి జలాలను సాదృశంగా వుంచుకొని చిరకీర్తినార్జించింది భరతమాత.

ఆ అమ్మ అందాలరాణి. కరుణామూర్తి. కనకగర్భ. ధైర్యస్థైర్య గాంభీర్యనిధి. శతాబ్దాలపాటు శతృదేశ సంకెళ్లలో నలిగిపోయినా, కావలసినంత జ్ఞాన, వైరాగ్య, సంగీత, సాహిత్య, నృత్యాది కళాప్రవాహాలను కోకొల్లలుగా అందించింది.

ఆ మాతృగర్భ శుక్తిముక్తాఫలమే ఆంధ్రమాత. సశ్యశ్యామల సహృదయ మాగాణనిలయం. మహావీరులకు జన్మస్థలం. కవులకు, గాయకులకు, నాట్యశాస్త్రవిదులకు, కళానిలయం. త్యాగమూర్తులకు, తపోధనులకు, తత్వశాస్త్ర కోవిదులకు, ముముక్షువులకు ముత్యాలహారం.

ఆనాటి భరతముని ప్రోక్తసూత్ర ప్రాతిపదికగా, ఈనాటికీ కాలిమువ్వల సవ్వళ్లు, మధుర శారీరామృతగాన సునాదాలు, తదనుకూల మృదంగ నిస్వనములు, కూచిపూడి, భరతనాట్య, కధాకళి మొదలగు విభిన్న నామధేయములతో అడుగడుగునా ప్రతిధ్వనిస్తున్నాయి.

ఆంధ్రమాత విరబూసిన కళావనంలో, సుమధురకుసుమాలుగా ఎందరో అసమాన నటులుద్భవించి, ఆంధ్రమాత కళా సౌరభాలను ఖండఖండాంతరాలకు ప్రాకించారు. ఆంధ్రనాటకరంగానికి అందాల సౌధాలను నిర్మించారు. అందుకే ఆంధ్రనాటకరంగం అనూహ్యంగా భాసించింది.

ఆంధ్రనాటకరంగ ఆవిర్భావం 1880వ సంవత్సరం అని చరిత్రకారులు నిర్దేశించారు. ప్రథమ తెలుగు నాటకకర్త శ్రీ కందుకూరి వీరేశలింగం గారినుంచి, యీనాటి ఆధునిక నాటకకర్తల వరకు, అంచనాకు అందని రచయితలు, అలనాటి "నాటక పితామహ" శ్రీ హరి ప్రసాదరావుగారినుంచి, బళ్లారి, మాధవపెద్ది, అద్దంకి, స్థానం - ఆదిగాగల మహానటులెందరో ప్రభవించారు.

ఆంధ్రనాటకరంగం పురుటికష్టాల నధిగమించింది. గద్యనాటకంనుంచి, పద్యనాటకం, పద్యనాటకంనుంచి సంగీత పద్యనాటకం, కన్నుల మిరుమిట్లు గొలిపే సెట్టింగులు, చివరకు కాంట్రాక్టు ఎగ్జిబిషన్ నాటకాలవరకు ఎన్నెన్నో మలుపులు తిరిగింది. నవయవ్వన సౌందర్యరాశిగా సువర్ణాధ్యాయాలను సృష్టించింది. ప్రస్తుతం పూర్వాకర్షణలు తగ్గాయని భావనలున్నాయి. యదార్థమే కావచ్చు. అందుకు కారణాలు అనేకం. ప్రస్తుతమది అప్రస్తుత చర్చ.

నాటకం వ్రాసినంతమాత్రాన రచయితగానూ, రంగుపూసుకున్నంతమాత్రాన నటుడుగానూ అందరూ భాసించలేరు. చరిత్ర సృష్టించలేరు. చరిత్రలో తనస్థానం సుస్థిరం చేసుకోలేరు. అందుకే కొందరి పేర్లు మాత్రమే చరిత్ర ప్రత్యేక పుటలలో సువర్ణాక్షరాలతో లిఖింపబడతాయి. వారుమాత్రమే ఆయా రంగాలలో అనర్ఘరత్నాలై, మృతజీవులై, కలకాలం ప్రకాశిస్తూంటారు.

అదిగో - ఆ కోవకు చెందిన అగ్రనటకోవిదులే వేమూరి గగ్గయ్యగారు.

గగ్గయ్యగారు నాకన్న విద్యలో, వయసులో, అనుభవంలో, కీర్తి వెన్నెలకాంతులలో, అగ్రగణ్యులు. అయినా, నేను బాలుడుగా, రంగస్థలంమీద ఒక మరుగుజ్జుగా నున్నపుడే గగ్గయ్యగారితో పరిచయభాగ్యం, వారి సరసన నటించే మహదవకాశం లభించింది. యీనాడు వారిని గురించి వ్యాసం వ్రాసే సువర్ణావకాశం సంప్రాప్తించింది.

గగ్గయ్యగారు 15.5.1895న గుంటూరుజిల్లా, వేమూరు గ్రామంలో జన్మించారు. వీరు నందవరీక నియోగి బ్రాహ్మణోత్తములు. వీరి తండ్రిగారు గ్రామ కరణీకం చేస్తూండేవారు. సదాచార, సద్భావ, మనస్తత్వ మనూజులు గనుక, ఆర్థికంగా మధ్యతరగతికి చెందినా మంచిపేరు సముపార్జించుకున్నారు. గగ్గయ్యగారికి చిన్నతనంలోనే పితృవియోగం కలిగింది. అన్నగారు ప్రభుత్వ నౌకరీలోవుంటూ, తమ్మునికి విద్యాబుద్ధులు నేర్పించాలని తనవద్దకు తీసికెళ్లారు.

ప్రఖ్యాత నటులై, ప్రపంచంలో తనకీర్తికాంతులను విరజిమ్మవలసిన జాతకులకు పొట్టకూటి విద్యలమీద అభిరుచి కలుగుతుందా ? "బోధావిర్భావ నిధానముల్ చదువులయ్యా? కావు కావు" అన్నారుగా మహాకవి ధూర్జటి.

స్వగృహం చేరారు. 1913లో శ్రీమతి రామలక్ష్మిగారి కరగ్రహణంచేశారు. ఆ వయసుకే గగ్గయ్యగారి కంఠం గణగణ ఘంటా నినాదాలు చేస్తుండేది. దిక్కులు ప్రతిధ్వనించేవి ఆ నినాదాలకు కళాభిరుచి కలిగింది. తన కంఠ గాంభీర్య, మాధుర్యాలకు సంగీత స్వరలయలు మేళవించి దేశానికి వినిపించాలనుకున్నారు." 'గు' శబ్దస్త్వంధకారస్యాత్ "రు" శబ్దస్తన్నిరోధకః" అని సంభావించారు. క్రమశిక్షణ, పాండిత్య ప్రవర్తనలు, గురుసేవలోనే తథ్యమని తలంచారు.

వేమూరులోనే వున్న సంగీత విద్వాంసులు ధేనువకొండ చెన్నయ్యగారివద్ద కొంతకాలం సంగీతాభ్యాసం చేశారు. సాహిత్య జ్ఞానాన్ని సముపార్జించుకున్నారు. చిన్నచిన్న నాటకాలు వేసేవారు.

అప్పటికి ఆంధ్రనాటకరంగంమీద పద్యప్రాముఖ్యం పరిఢవిల్లుతున్నది. సురభినాటక కంపెనీలు దేశంలో విరివిగా సంచారంచేస్తున్నాయి. వెళ్లి సురభి కంపెనీలో చేరారు. తన ప్రతిభా పాటవాలను ప్రదర్శించారు. ఆకాలంలోనే రంగూన్ రంగస్థలి నలంకరించి నాటక ప్రదర్శనలిచ్చే భాగ్యం లభించింది. రంగూన్ ప్రదర్శనల తేదీలు నాకు లభ్యంకాలేదు. ఏమైనా, ఆంధ్రనాటకరంగ నటులలో తొట్టతొలుత, విదేశాలలో పాత్ర ధరించి, మెప్పు వడసిన మహానటులు గగ్గయ్యగారే - అంటే అతిశయోక్తికాదు. ఆ గడ్డమీదనే అగ్రనటుడుగా, ఉగ్రనటుడుగా, గుర్తింపుపొంది, తన కళాపటిమకు గీటురాయిగా స్వర్ణ కిరీట బహుమతినందుకున్నారు. అంటే బాలప్రాయంలోనే అద్వితీయనటుడుగా భాసిల్లారన్నమాట గగ్గయ్యగారు. అది కేవలం కళామతల్లి ప్రయోదభరిత ప్రగాఢాశీఃఫలితమేగాని ప్రయత్నిస్తే అందేదిగాదు.

రంగూన్‌నుంచి తిరిగి వచ్చేసరికి ఆంధ్రనాటక రంగం దేదీప్యమానంగా ప్రకాశిస్తున్నది. ఎక్కడ చూచినా నాటకశాలలే. ఎక్కడ చూచినా నాటక సంస్థలే. సంస్థలు సామూహిక తపస్సు, క్రమశిక్షణ, కలిగివున్నాయి. అట్టి సంస్థలలో తగిన తరిఫీదునిచ్చి, నాటక ప్రదర్శనలిస్తున్న సంస్థ మల్లాది గోవిందశాస్త్రిగారి నేతృత్వంలో నడుస్తున్న తెనాలి ఫస్టు కంపెనీ. అందులో చేరారు గగ్గయ్యగారు. పెద్దల సాహచర్యంతో అనేక నటనానుభవాలు, రంగస్థల రహస్యాలు, వాచక పాఠాలు, పద్యపఠనాలు - మరింతగా తెలుసుకున్నారు. కాలక్రమంలో ఆ కంపెనీకి చరమావస్థ ఏర్పడింది.



అయితే ఏం నిరుత్సాహ పడలేదు. "ధీరుల్ విఘ్ననిహన్యమానులగుచున్ ధృత్యున్నతోత్సాహులై ప్రారబ్ధార్థము లుజ్జగింపరుగదా ప్రజ్ఞానిధుల్ గావునన్" అన్నారు భర్తృహరి. సీతాన్వేషణ ప్రయత్నంలో ఏర్పడిన అవరోధాలనధిగమించుతూ దిగ్విజయం సాధించిన ఆంజనేయస్వామిలాగా ముందుకుసాగారు. అప్పటికే ప్రఖ్యాతులైన గగ్గయ్యగారికి స్వాగతం పలికే సంస్థలు చాలా వుండివుంటాయి.

ఈ పరిస్థితి - ఇలావుండగా - ఆనాటి కళాప్రియులు, రసపిపాసులు, అయిన జమీందార్లు, రాజాలు, కొన్ని నాటక కంపెనీలు నడుపుతున్నారు. వాటిలో, మైలవరం రాజాగారి కంపెనీ, ఏలూరు మోతేవారి కంపెనీ, రాజమండ్రి హిందూనాటక సమాజం, నాగేశ్వరరావు కంపెనీ, గున్నేశ్వరరావు కంపెనీలు ముఖ్యం. వాటి ప్రదర్శనలు బెజవాడలో జరుగుతూవుంటే, కలకత్తానుంచి వచ్చి టిక్కెట్లు కొనుక్కొని నాటకాలు చూసేవారట. ఆ సంస్థలు అర్హులైన కళాకారులనెన్నుకొని, నెలజీతాలిచ్చి, సామూహిక శిక్షణనిచ్చి, ముఖ్యంగా రంగస్థల రిహార్సల్సు చేయించి, అద్భుతమైన ప్రదర్శనలిచ్చేవి. ఆ నటీనటులంతా నటనను వృత్తిపరంగా స్వీకరించి, అహోరాత్రాలు తపస్సు చేసేవారు. అందుకే వారి తపస్సు ఫలించి వారి నాటకాలు ఇంతకాలం ప్రేక్షక హృదయాలలో, అజంతా శిల్పంలాగా చెక్కు చెదరని ప్రభావముద్రలు వేశారు.

మైలవరం కంపెనీ 1913లో ప్రారంభమైంది. 1916-17 సంవత్సరంనాటికి బెజవాడలో మైలవరం థియేటరును నిర్మించి అక్కడనే స్థిరపడింది. ఆనాటికీ రంగస్థలం ముందు, ఒక గుంటలో హార్మోనియం, తబలా మొదలైన వాద్యాలు పెట్టి నటులకు సహకారం యివ్వడం అలవాటయింది. అట్టి ప్రఖ్యాత మైలవరం కంపెనీలో చేరారు గగ్గయ్యగారు. వారి నటజీవితం క్రొత్తపుంతలు త్రొక్కింది. నూతనాధ్యాయం ప్రారంభమైంది. అప్పటికే ఆ సంస్థలో వున్న యడవల్లి సూర్యనారాయణ, జొన్నవిత్తుల శేషగిరిరావు, దైతా గోపాలం, గురజ నాయుడు, ఉప్పులూరి సంజీవరావు, అద్దంకి శ్రీరామమూర్తి, కుంపట్ల సుబ్బారావు, మున్నగు మహానటులతో నటించే భాగ్య మబ్బింది. నాకు తెలిసిననాటికి గగ్గయ్యగారు, క్రూర, ప్రతినాయక పాత్రధారే. ధీర లలితపాత్రలుకూడా సునాయాసంగా నిర్వహించారని తెలియదు. మైలవరం కంపెనీలో, కృష్ణుడు, అర్జునుడు, నారదాది పాత్రలుకూడా ధరించారుట. మైలవరం కంపెనీలో కవులు, సంగీత దర్శకులు, వాద్య నిపుణులకు కూడా మంచి ఆదరణ లభించింది. హైదరాబాదునుంచి సుప్రసిద్ధ వాగ్గేయకారులు పాపట్ల కాంతయ్యగారిని, హార్మోనిస్టుగా రామానుజులుగారిని ప్రత్యేకంగా పిలిపించారు.

మా చిన్నతనంలో హార్మోనిస్టు రామానుజులుగారిని గురించి చెప్పుకుంటుండేవారు. వారందరి సహచర్యం గగ్గయ్యగారి ప్రతిభకు పదునుపెట్టింది. ఆనాటినుంచీ ఈ నాటివరకు రాణిస్తున్న

గగ్గయ్యగారు నాకన్న విద్యలో, వయసులో, అనుభవంలో, కీర్తి వెన్నెలకాంతులలో, అగ్రగణ్యులు. అయినా, నేను బాలుడుగా, రంగస్థలంమీద ఒక మరుగుజ్జుగా నున్నపుడే గగ్గయ్య గారితో పరిచయభాగ్యం, వారి సరసన నటించే మహదవకాశం లభించింది.

"పరబ్రహ్మ పరమేశ్వర""పో బాల పామ్మికన్", "ధిక్కారమును సైతునా" మొదలగు పాటలు పాపట్ల కాంతయ్య సృష్టేనట. మైలవరం కంపెనీలోనున్నప్పుడే శ్రీ గగ్గయ్యగారు ఎన్నో గ్రామఫోన్ రికార్డ్సుకూడా ఇచ్చారు. హెచ్.ఎమ్.వి. వారు అలా రికార్డుచేసి భద్రపరచడంవల్లనే, పాతతరం మహానటులు కొందరి కంఠాలైనా, యీనాటికి కూడా వినగల్గుతున్నాం. అలాగే యీనాటి నటీనటుల కంఠధ్వనులు, వాచక తీరు, స్పష్టత, పద్యగమనం, యీనాటి యూనివర్శిటీలు, అకాడమీలు, సాస్కృతిక శాఖలు, ప్రభుత్వం పక్షాన రికార్డుచేసి, ముందు తరాలవారికి అందించడం చాలా అవసరంగా భావిస్తున్నాను.

ఇక - మళ్లీ గగ్గయ్యగారి చరిత్రకు వస్తే ...

1924 సంవత్సరం ప్రాంతాలకే మైలవరం కంపెనీ మూతపడింది. అయినా గగ్గయ్యగారు స్వయం ప్రకాశకులై నాటకరంగంమీద భాసిల్లారు.

వెండితెర వెలుగు

అదృష్ట దేవత ఆశీర్వదించింది. 1933 సంవత్సరంనాటికి, తెలుగుసినిమాలలో మూకీయుగంపోయి టాకీయుగం స్థిరపడింది. ఖ్యాతిగాంచిన ప్రఖ్యాత నటీనటులనే ఆనాటి సినిమాలకు ఎన్నుకున్నారు. మాటలు, పాటలు, ఆటలు అన్నీ వారి స్వంతాలే. యీనాటిలాగా యు స్మోక్ ఐ స్మెల్ కాదు.

సి. పుల్లయ్యగారు తీసిన "సతీసావిత్రి"లో గగ్గయ్యగారిని యముడుగా బుక్‌చేశారు. ఆ సినిమా దిగ్విజయయాత్ర చేసింది. అసలే టాకీ సినిమాల ప్రథమదశగదా. యముడుగా గగ్గయ్యగారికి వచ్చిన కీర్తిప్రతిష్ఠలకు అవధులులేవు. గగ్గయ్యగారి పేరు వింటేనే జనం భయకంపితులయ్యారు. ఆయన పేరు వేసి సినిమా చూపెడితే కనకవర్షం కురిసేది.

1933నుంచి, 1948 దాకా అంటే ఒకటిన్నర దశాబ్దాలు సినిమా నక్షత్రంగా ప్రకాశించి 1933 సతీసావిత్రి; 1935 - కృష్ణలీలలు; 1936 సతీ తులసి; 1936 - ద్రౌపదీ వస్త్రాపహరణం; 1937 - మోహినీ రుక్మాంగద; జరాసంధ; 1938 - భక్త మార్కండేయ; 1940 -మైరావణ; 1940 - చండిక; 1941 - దక్షయజ్ఞం; 1942 - ప్రహ్లాద; 1943 - గరుడగర్వభంగం; 1944 - సీతారామ జననం; 1948 - భక్త శ్రీయాళ, మొత్తం 14 సినిమాలతో జగద్విఖ్యాతిగాంచారు. సాధారణంగా రంగస్థలంనుంచి, సినిమాకు వెళ్లినవారు సినిమా టెక్నిక్ (మాధ్యమం) తెలుసుకొని, కెమేరా ముందు రాణించడం కొంచెం కష్టం. ఎందుకంటే - రంగస్థలంమీద నటుడు తానే సకల సామ్రాజ్యాధినేతగా వీరవిహారం చేస్తాడు. ఆంగికాభినయంకూడా ఎక్కువగా వుంటుంది. ఉండాలిగూడా. లేకుంటే చివర కూర్చున్న ప్రేక్షకుడికి దూరంగావున్న నటుని ఉనికి తెలియదు. భావప్రకటన అందదు. రసానుభూతి కలుగదు.

నాటక, సినిమా రంగాలలో అద్వితీయ ఖ్యాతి నార్జించినా "జననీ జన్మభూమిశ్చ, స్వర్గాదపి గరీయసి" యని స్వగ్రామం వేమూరు వదలలేదు. మద్రాసుకు మకాం మార్చలేదు. రంగస్థలమాతకు వీడ్కోలు పలకలేదు. అంతేగాదు. వ్యసనదాసుడుగాలేదు. అహంకార, గర్వాంధకారుడై మెలగలేదు. స్వగ్రామంలోనే సుక్షేత్రమైన భూమి కొనుక్కొని పంటలు పండించుకుంటూ సుఖజీవనంచేశారు. వారింటికెవరు, ఎప్పుడు వెళ్లినా వారి శ్రీమతి రామలక్ష్మమ్మగారు, అనవరతం అన్నంపెట్టి ఆదరాభిమానాలు చూపేదట.

గగ్గయ్య గారి మనసు వెన్నపూసగాని, మాట మాత్రం ఒక్కొక్కప్పుడు కఱకుగా వుండేది.

గుంటూరులో 1942 సంవత్సరంలో మేము "శ్రీ స్టార్ థియేటర్" స్థాపించుకొని, చిన్నచిన్న నాటకాలు వేస్తున్నాం. గగ్గయ్యగారితో కలసి నాటకం వేస్తే, మాకు పేరువస్తుందని, పెద్దలచేత మాట్లాడించి, 1వ దుర్యోధనుడుగా గగ్గయ్యగారు, 2వ దుర్యోధనుడుగా నేను, మిగతావారం మా థియేటర్ సభ్యులతో, ఒక ఊళ్లో నాటకం స్వంతంగా ఏర్పాటు చేసుకున్నాం. పబ్లిసిటీ జరిగింది. నాటకం రోజు సాయంత్రానికి, గగ్గయ్యగారితోసహా మేమంతా రైలుదిగాం. అబ్బో! జనం తండోపతండాలుగా వచ్చారు గగ్గయ్యగారిని చూడాలని, ఆ తాకిడికి తట్టుకోలేక గగ్గయ్యగారు కొంచెం విసుక్కున్నారు. అల్లరిమూకలో అనేక రకాలుంటారుగదా. వాటికితోడు స్థానిక రాజకీయాలుగూడా చోటుచేసుకున్నాయి. నాటక ప్రదర్శన జరగనీయకుండాచేశారు. మేమంతా ఎవరిదోవవారు చూచుకొని కొంపలు చేరాం. పాపం - గగ్గయ్యగారు చాలా బాధపడ్డారు. మళ్లీ నాటకం పెట్టుకోండి నేను ఉచితంగా వస్తానని వాగ్దానం చేశారు. మేమే మళ్లీ నాటకం ఏర్పాటు చేసుకోలేకపోయాం.

అలాగే ఒకప్పుడు పి. సూరిబాబు, రాజేశ్వరి కంపెనీవారు బెంగుళూరులో వరుస నాటకాలు ఏర్పాటుచేసి ఎక్కువగా నష్టపోయారుట. ఆ సంగతి తెలిసిన గగ్గయ్యగారు వెళ్లి ఆ నాటకాలలో తాను పాల్గొని వారి నష్టం భర్తీచేసి యిచ్చారుట. అదీ యదార్థమైన గగ్గయ్యగారి మనస్తత్వం. దయార్ద్ర హృదయం.

ఆ తరువాత ఒకచోట "సతీసావిత్రి" నాటక ప్రదర్శన జరిగింది. అందులో గగ్గయ్యగారు, యముడు, నేను 'అశ్వపతి'గా నటించే అవకాశం కలిగింది. అప్పటికి నేను చాలా చిన్నవాణ్ణయినా, నాకు ప్రోత్సాహమిచ్చి నాపాత్రను రాణింపజేశారు.

తండ్రికి తగిన తనయుడు

అలాంటి గగ్గయ్య తనయుడు రామయ్యగారు. రంగస్థలంమీద గగ్గయ్యగారు ధరించిన పాత్రలేగాక, ధీర లలితపాత్రలుకూడా ధరించి, తండ్రి కీర్తికిరీటానికి కలికితురాయిగా ఖ్యాతి గాంచారు. రామయ్యగారు, నేను, పీసపాటి అందరం కలసి వందల వేల సంఖ్యలో నాటక ప్రదర్శనలిచ్చాం.

అట్టి మహనీయ దివ్యతమ నటులు గగ్గయ్యగారు భౌతికంగా ది. 30.12.1955న స్వగ్రామంలో, స్వగృహంలో కళామాత గర్భంలో కలిసిపోయారు. వారు కంటికి కనుపించకపోయినా, వారి కీర్తికాంత మటుకు కళకళలాడుతూ ప్రతి కళాహృదయంలో వసిస్తూనే వుంది. ముందు తరాలకుకూడా మధురానుభూతులనందిస్తుంది.

వారికి ఇద్దరు కుమారులు. రామయ్యగారు పెద్దవారు. రామయ్య రంగస్థలంమీద రాణించి, సినిమాలలో కూడా మంచిపాత్రలు ధరించి లబ్ధ ప్రతిష్ఠులయ్యారు. రెండవవారు స్వగ్రామంలో వ్యవసాయం చూసుకుంటూ వున్నారు.

గగ్గయ్యగారి కళాప్రతిభకు కళాంజలి సమర్పిస్తూ... ■


చందన బ్రదర్స్ ప్యాట్నీ సెంటర్ చందన బ్రదర్స్ ప్యాట్నీ సెంటర్
PATTU & PURE FANCY SAREES, HANDLOOMS, CHUDIDARS, FANCY SYNTHETICS, SUITINGS AND SHIRTINGS
SILKS BEYOND COMPARE
PATNY CENTRE
CHANDANA BROS
SECUNDERABAD
EXCLUSIVE DIAMONDS AND STONE SETS
ADDING BEAUTY TO BEAUTIFUL
CHANDANA BROS JEWELLERS
22 CARET KDM GUARANTEE
PATNY CENTER, SECUNDERABAD
చందన బ్రదర్స్ ప్యాట్నీ సెంటర్ చందన బ్రదర్స్ ప్యాట్నీ సెంటర్



సెలయేటి వాలు పెండ్యాల చేవ్రాలు

- మేడూరి రామకృష్ణారావు

పెండ్యాల వంటి స్నేహశీలి,సరళ స్వభావం గల వ్యక్తులు జీవితంలో మనకి బహు అరుదుగా తారసిల్లుతారు. పెండ్యాల నాగేశ్వరరావు సంగీతం ఎంత మృదు మధురంగా ఉంటుందో అలాగే రూపం కూడా. ఎప్పుడూ తెల్లని గ్లాస్కో పంచె,లాల్చీ ధరించి సింపుల్‌గా హుందాగా ఉండే పెండ్యాలని ఆంధ్రా బర్మన్ అని అభిమానులు ప్రేమతో పిలిచే వాళ్ళు.

1917లో కృష్ణాజిల్లాలోని కాటూరులో సంగీత విద్వాంసుల కుటుంబానికి వారసునిగా (తాతగారు,తండ్రి సీతారామయ్యగారు సంగీతవిద్వాంసులే) జన్మించిన నాగేశ్వరరావుగారు తండ్రిగారి వద్దనే చిన్న తనంలో సంగీతం, హార్మోనియం వాయించడం నేర్చుకొన్నారు. తన కుమారుని అభిరుచిని గమనించిన సీతా రామయ్యగారు ఆనాటి సుప్రసిద్ధ హిందూస్తానీ శాస్త్రీయ పండితులు మాస్టర్ దీనానాథ్ మంగేష్కర్, బాల గంధర్వ గ్రామఫోన్ రికార్డులు తెచ్చి తరచుగా వినిపిస్తూండడం వల్ల చిన్న తనంలోనే శాస్త్రీయ సంగీతం మీద మక్కువ కలిగి అవలీలగా తన సన్నని గాత్రంతో తీయగా పాడేవారు. తండ్రి వెంట వారు పాల్గొనే నాటకాలకి తీసుకెళ్ళడం వల్ల రంగస్థలం మీద పద్యాలు పాడటం, అలనాటి ముఖ్య నటగాయకుల్ని అనుకరించడం తేలికగా అబ్బింది. అలా చాలా చిన్న వయస్సులోనే సంగీత పరిచయం ఏర్పడింది. వారి తండ్రిగారి మిత్రులు కోటమర్తి పూర్ణ చంద్రరావుగారు ప్రఖ్యాత రంగస్థల నటులు కపిలవాయి రామనాథశాస్త్రిగారి వద్ద పెండ్యాల గురించి ప్రస్తావించగా ఆ మహగాయకుడు పెండ్యాలని పిలిపించి 'అబ్బాయ్ ! ఎలా పాడుతావో చూద్దాం' అని పాడించుకొని (తాను అంతకు ముందు స్టేజిమీద పాడిన పద్యాలే) విని ఎంతగానో ఆనందపడి మంచి భవిష్యత్తుందని నిర్ణయించి తమ నాటక సమాజంలో స్త్రీ పాత్రలు ధరించడానికి తీసుకున్నారు. అంతవరకు తుంగల చలపతి రావుగారు ఆ పాత్రలు ధరించేవారు. ఆ విధంగా కీ.శే. ధైతాగోపాలంగారి దృష్టి నాకర్షించారు. వారి శిష్యరికంలోనే సంగీతంలోనూ, నటనలోనూ మెళుకువలు అవగాహన చేసుకున్నారు. అనేక నాటకాల్లో వివిధ పాత్రలు వారి పర్యవేక్షణలో ధరించి ఖ్యాతి నార్జించారు. తరువాతి కాలంలో తనకు సినిమా రంగంలో స్థానం, హోదా పెరిగినా ఎన్నడూ వారిని విస్మరించక జీవితాంతం తన గురువుగా కీ శే ధైతా గోపాలం గారిని స్మరించిన సహృదయులు పెండ్యాల.

1940లో ప్రఖ్యాత నిర్మాత,దర్శకుడూ కడారు నాగభూషణంగారు 'తల్లిప్రేమ' చిత్రం ప్రారంభిస్తూ అందులో హార్మోనిస్టుగా నాగేశ్వరరావు గారికి అవకాశమిచ్చారు. నాగభూషణంగారి పూర్వీలూ, పెండ్యాల అత్తవారు ఒకే ఊరు ఇందుపల్లికి చెందిన వారవడం కూడ సహకరించింది.

హార్మోనిస్టుగా ఉన్నప్పటికీ ఆ చిత్ర సంగీత దర్శకులిద్దరూ (వెంకట్రామన్,దినకర్) ఆంధ్రులవడం వల్ల వారికి సహాయకునిగా తోడ్పడేవారు. తరువాతి చిత్రం 'సుమతి'. రెండవ ప్రపంచ యుద్ధ భయంతో అందరికి మల్లెనే ఆంధ్రకు వచ్చేశారు పెండ్యాల. అప్పట్లో దుక్కిపాటి మధుసూదనరావుగారు, వారిరువురి చిరకాల మైత్రిని పురస్కరించుకొని తమ

ఎక్సెల్షియర్ నాటక సమాజంలో పెండ్యాలని సంగీత దర్శకునిగా నియమించారు. ఆ సంస్థ అనేకగొప్ప ప్రదర్శనలు - ఆశాజ్యోతి, సత్యాన్వేషణ, తెలుగు తల్లి - మొదలైన వాటిని నిర్వహించింది.

ఒకసారి తమ కొత్త నాటకానికి తగిన స్త్రీ పాత్రధారి కోసం మధుసూదనరావు గారు అన్వేషిస్తుండగా పెండ్యాల " ఇక్కడే (గుడివాడ) ఒక అబ్బాయి స్త్రీ పాత్ర అద్భుతంగా చెయ్యడం చూశాను. నాజూగ్గా, అందంగా ఉంటాడు. బాగా పాడగలడుకూడా! అతనికి అవకాశం యిచ్చి చూద్దామా ? నేనతనికి పాడడంలో బాగా తర్ఫీదిస్తాను" అని నచ్చజెప్పి ఒప్పించారు. అతనే ఈనాటి నటసమ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు.

తర్వాత సారథీ సంస్థ 'గృహప్రవేశం' (1945)నిర్మాణం తలపెట్టి బాలాంత్రపు రజనీకాంతరావుగారి ప్రమేయంతో వారికి ఆ చిత్ర సంగీతంలో అసోసియేట్‌గా తీసుకున్నారు. ఆ చిత్రమే ప్రసాద్‌గారికి దర్శకునిగా తొలి ప్రయత్నం. ఆ తర్వాత ఆ యూనిట్ విడిపోయి కె.యస్. ప్రకాశరావు 'స్వతంత్ర ఫిలింస్' పేరిట ద్రోహి నిర్మాణం మొదలు పెట్టి "గృహప్రవేశం" ద్వారా పెండ్యాల ప్రతిభని గుర్తించిన వారవడం వల్ల తన చిత్రానికి స్వతంత్రంగా సంగీత దర్శకత్వం వహించే అవకాశమిచ్చారు. అప్పట్లో 'ద్రోహి' చిత్రమూ, సంగీతమూ గొప్ప సంచలనం కల్గించాయి. టైటిల్ మ్యూజిక్ దగ్గర నుంచీ ఇంటర్‌ల్యూడ్స్ వరకు ప్రతి అంశం అనుభవజ్ఞుల్ని సైతం మరపించే విధంగా పెండ్యాల సృష్టించారు. అనంతరం ప్రకాశరావుగారు నిర్మించిన దాదాపు అన్ని చిత్రాలకి పెండ్యాలే పని చేశారు.


తన జీవిత కాలంలో ఎపుడూ ప్రకాశరావుగారు చేసిన మేలు విస్మరించక కృతజ్ఞతలు తెలుపు కొనేవారు జంధ్యాల. అప్పట్లో "కన్నతల్లి" చిత్రం ద్వారా పి.సుశీలని, యస్.జానకి గళం దర్శకుడు కె.బి. తిలక్ సూచన మేరకు విని ముగ్ధులై ఆమెను 'M.L.A.' ద్వారాను, తదుపరి డి. వసంతను పరిచయం చేశారు. సుశీల పాటంటే ఆయనకు ఎంతో అభిమానం.

పెండ్యాల సంగీతం సమకూర్చిన ప్రతి చిత్రంలోనూ ఏదో ప్రత్యేకత, వైవిధ్యం ఉండేవి - జయభేరి, ఈడు-జోడు, ఉయ్యాల-జంపాల, వెలుగునీడలు, ఆంధ్ర మహావిష్ణువు ఇలా ఎన్నో చిత్రాలకు విభిన్నమైన ప్రయోగాలు చేశారాయన. ఎన్టీఆర్ తన స్వంత చిత్రాల్లో పెండ్యాలకు స్వేచ్ఛనిచ్చి వారి ప్రతిభని పూర్తిగా వినియోగించుకునేవారు. వాటిలో దానవీరశూరకర్ణ, చాణక్య-చంద్రగుప్త, శ్రీకృష్ణసత్య ముఖ్యమైనవి.

ఇక ప్రొఫెషనల్‌గా తన వృత్తిలో పెండ్యాలకి ఒక ప్రత్యేక స్థానమూ, గౌరవమూ ఉన్నాయి. వారు ఆర్కెస్ట్రాని నిర్దేశించేటప్పుడుగాని, రిహార్సల్స్ చేయించేటప్పుడుగాని వాద్య కళాకారులంతా ఎంతో భక్తి, శ్రద్ధలతో కాల గమనాన్ని కూడ విస్మరించి పని చేసేవారు. ఎవరైనా పొరపాటుచేసినా విసుగు కనపరచేవారు కారు. మరోసారి ప్రయత్నించమనేవారు.

అంతేకాదు. స్నేహితుల మధ్య యిష్టాగోష్ఠులలో తనకి నౌషాద్, యస్.డి. బర్మన్‌ల మీద ఉండే గౌరవం వెలిబుచ్చేవారు. ఆనాటి యువతరంలో ఒ.పి. నయ్యర్, ఆర్.డి. బర్మన్‌గార్ల లయజ్ఞానాన్ని అభిమానించేవారు. తాను మరాఠా సంగీత దర్శకుడు, ప్రఖ్యాత సంస్థ 'ప్రభాత్' ద్వారా శాంతారాం నిర్మించిన చిత్రాలకి సంగీత దర్శకత్వం వహించిన మాస్టర్ కృష్ణారావు బాణీ జీర్ణించుకున్నాననీ, వారి ప్రభావం తన మీద ఉండేదని చెప్పేవారు.

బి.యన్. రెడ్డి గారితో 'భాగ్యరేఖ' చిత్రంలో



పెండ్యాల మోగించిన 'జయభేరి'

పనిజేసే అవకాశంలో లభించినందుకు ఎంతగానో సంతోషించేవారు. స్వతహాగా సాహితీ ప్రియులైన బి.యన్. మహాకవి దేవులపల్లివారి గీతాలు రూపొందిన అనంతరమే బాణీలు కట్టించారట. కాని కె.వి. రెడ్డిగారు మాత్రం ముఖ్యమైన పాటలకి 'దొంగ రాముడు' చిత్రంలో వరుసలే ముందుగా కంపోజ్ చేయించారట. ఆరుద్ర, తిలక్, తాను కూర్చుంటే సందర్భం, సాహిత్యం, బాణీల మేళవింపు చాలా సునాయాసంగా స్వేచ్ఛగా సాగేదట. ఇక జగదేకవీరుని కథలో కె.వి. రెడ్డిగారు తనతో ప్రత్యేకంగా రాకుమారుడు తన సంగీత మాధుర్యంతో శిలను కరిగించే సన్నివేశానికి అత్యంత ప్రాముఖ్యత ఉందనీ, ఆ పాట పైనే చిత్ర విజయం ఆధారపడుతుందని అనువైన విధంగా ఎంత వ్యవధి తీసుకునైనా సరే కంపోజ్ చెయ్యమని తెల్పగా సంచలన గీతం 'శివశంకరీ... శివానందలహరి'ని మూడు బాణీలలో శాస్త్రీయ రాగాల్లో ఎంతో ప్రయాసపడి తయారుజేసి వినిపించగా కె.వి. దర్బారీ కానడరాగంలో తయారైన బాణీనే చిత్రానికెన్నుకున్నారు. అంతకు ముందు పి. పుల్లయ్యగారు జయభేరి చిత్రంలో పెండ్యాల వెదజల్లిన పన్నీటి జల్లులు "మది శారదా దేవి" (ఘంటసాల, రఘునాథ పాణిగ్రాహి, శ్రీనివాస్), 'రసికరాజ తగువారము కామా', 'యమునా తీరమున', ప్రమీలార్జునీయంలో మధువంతీ రాగంలో శాస్త్రీయ పోకడలతో సుశీల చేత పాడించిన 'నిను చూసీ చూడగనే పరవశము', 'కాళిదాసు', 'మహామంత్రి తిమ్మరుసు', 'వెలుగునీడలు' పాటలు యిలా ఎన్నైనా పేర్కొనవచ్చు. భగవాన్ బాలాజీ (వేంకటేశ్వర మహత్యం) హిందీ చిత్రం రికార్డింగ్ జరుగుతుండగా ప్రఖ్యాత సంగీత దర్శకుడు రోషన్ వచ్చి పెండ్యాలను అభినందించారు. అలాగే పాడటానికి వచ్చిన ఆశాభోంస్లే అంతకు ముందు వారి 'విక్రమాదిత్య' ట్యూన్స్‌లో లిల్ట్ కి అమితానందపడి హిందీ అనువాదానికి కూడ అవే వరుసలుంచమని, మార్చవద్దని కోరింది. వారి చిత్రాల్లో సంగీత వైఫల్యం కానరాదు. చిత్రాల సంఖ్యకన్నా తమకి విలువలూ, సబ్జెక్టూ ముఖ్యమని వారు వదులు కున్నవెన్నో ...

పెండ్యాల కేవలం ఒక సంగీత దర్శకుడు మాత్రమే కాదు. మంచి మిత్రుడూ, సంభాషణా చతురుడూ. పాత మిత్రుల్ని ఎన్నడూ విస్మరించలేదాయన. ఆ రోజుల్లో (1950-1960) తాను అగ్రశ్రేణి సంగీత దర్శకుడిగా బిజీగా ఉన్నప్పటికీ విజయవాడ వచ్చినపుడల్లా, మా మిత్ర బృందానికి, చెందిన నవ్య కళామండలి, ర.స.న. సమాఖ్యల రిహార్సల్ రూమ్‌కి వచ్చి ప్రఖ్య శ్రీరామమూర్తి, కె. వెంకటేశ్వరరావు, పొట్టి చలపతి, శ్రీరాములూ, రాజారాం, పార్థ సారథీ తదితర సభ్యులతో ఇష్టాగోష్టి జరిపేవారు. తాను రాబోయే చిత్రాల్లో ఏ నూతన ప్రక్రియ తలపెట్టినా బాక్‌గ్రౌండ్ స్కోర్సులో వాడిన నోట్స్‌తో సహా వివరించి సలహా తీసుకొనేవారు. ఓలేటి చేత, బాలా త్రిపుర సుందరి చేత పాడించుకొని తానే హార్మోనియం వాయించేవారు.

తనకి విజయా సంస్థలో ప్రథమంగా అవకాశం వచ్చినప్పుడు తన ఆంతరంగికులతో ఆ సంతోష వార్త పంచుకున్న తీరు మరపురానిది.

పెండ్యాల స్వర్గస్థులైనా వారి శ్రావ్య సంగీత సౌరభాలు మనల్ని పులకితుల్ని చేస్తూనే ఉంటాయి. ■

రంగప్రవేశం!



'ఏ ఊరమ్మా మీది?...'

'విజయనగరమండీ...'

'సంగీతం ఏమన్నా నేర్చుకున్నావా?'

'ద్వారం వెంకటస్వామి నాయుడుగారి దగ్గర అయిదేళ్లు సంగీతం నేర్చుకున్నాను...'

'సినిమాల్లో ఏమయినా విడిగా పాడేవా?'

'లేదండీ! ఇప్పటి దాకా అడపాదడపా రేడియోలో బృందగానాల్లో పాడాను... అంతే!'

'మరి మద్రాసు వచ్చి ఎన్నాళ్ళయిందీ?'

'దాదాపు నాలుగేళ్లు అయింది'

- ఈ సంభాషణలో అడిగినవారు సంగీత దర్శకులు పెండ్యాల. వినయంగా జవాబులు చెప్పినవారు పి. సుశీల.

1951లో కె.యస్. ప్రకాశరావుగారు 'కన్నతల్లి' అనే చిత్రం నిర్మిస్తున్న రోజుల్లో జరిగిన సంఘటన ఇది ఆ చిత్రంలో పసిపాపను దీవిస్తూ... కొందరు ముత్తయిదువలు పాటపాడే దృశ్యం వుంది. ఆ బృందగానం కోసం ... న్యాయపతి రాఘవరావు (రేడియో అన్నయ్య)కి ఫోన్ చేసి... పాటలు పాడే పది మంది అమ్మాయిలను పంపమని అడిగారు పెండ్యాల. ఆ విధంగా వచ్చిన పదిమంది అమ్మాయిల్లో ప్రత్యేకంగా వున్న సుశీల గొంతు విని... పెండ్యాల పై విధంగా ఆ అమ్మాయి వివరాలు తెలుసుకొని- ఆ బృందగానంలోని కొన్ని సోలో బిట్స్ సుశీలచేత పాడించి... ఆనందించి... అదే చిత్రం కోసం.. ఓ పద్యం పాడించి... అది కూడా బాగుందని ఆనందించి... ఎ.ఎం. రాజాతో కలిపి... 'ఎందుకో పిలిచావెందుకో..' అనే యుగళం పాడించారు. సుశీలగారు ఆ విధంగా వెండి తెరకు పెండ్యాల గారి ద్వారా పరిచయం అయ్యారు.

ఆ పాట రికార్డింగ్‌కు వచ్చిన సౌండ్ ఇంజనీర్ నాగరాజన్... సుశీల గొంతు విని... ఏవియం చెట్టియార్‌కు 'ఓ అద్భుతమయిన వాయిస్ వచ్చింది....' అని చెప్పారు. వెంటనే చెట్టియార్ సుశీలను పిలిపించి, పాట విని, వెంటనే మూడు సంవత్సరాల కాంట్రాక్టు రాయించేసుకున్నారు. ఆయన అనుమతి లేనిదే ఏవియం చిత్రాల్లో తప్ప ఇతర చిత్రాల్లో పాడకూడదన్నారు. అయితే ఏవియం వారి అనుమతితో చాలా బయట చిత్రాల్లో పాడింది సుశీల- మూడేళ్ళ కాంట్రాక్టు పూర్తి కాగానే సుశీల విజృంభించింది - తెలుగు తమిళ కన్నడ చిత్రాల్లో పాటలు పాడి అగ్రశ్రేణి గాయకురాలు అయింది.

స్వర్గీయ పెండ్యాల సంగీత పాఠశాలలో విరిసిన మధుర స్వరం శ్రీమతి సుశీల.


- గీతా



రైతులకు వరప్రసాదం...
వినియోగదార్లకు
వినూత్న అవకాశం



రైతుబజార్ .... శుభారంభం



ఆంధ్రప్రదేశ్ రైతుల జీవితాల్లో కొత్తవెలుగులు నింపుతూ రాష్ట్రమంతటా నేడే ప్రారంభమవుతున్నాయి రైతుబజార్లు. పొలంలో పండిన పంటల్ని, కూరగాయల్ని నేరుగా రైతులే తెచ్చి గిట్టుబాటుధరల్లో అమ్ముకోగల అపూర్వ అవకాశం కల్పిస్తాయి ఈ రైతుబజార్లు.

అనన్యమైన రీతిలో ఆరంభమవుతున్న రైతుబజార్లవల్ల రైతులకు అనేక ప్రయోజనాలు..... మీ గ్రామ సమీపంలోనే రైతు బజార్ల ఏర్పాట్లు..... పంటలను గ్రామాల నుంచి రైతుబజార్ వరకు రవాణా చేసుకొనేందుకు ప్రత్యేకమైన బస్సు ఏర్పాట్లు..... మార్కెట్లో అమ్మకాలకై షెడ్లు, చాపలు, తూనిక యంత్రాల సరఫరా ..... చిల్లర కొరత లేకుండా ప్రత్యేక కౌంటర్లు ..... రైతులే తమకు గిట్టుబాటు ధర నిర్ణయించుకొని ఉత్పత్తులను అమ్ముకొనే అవకాశం..... దళారులను రానివ్వకుండా రైతులకు ప్రత్యేక గుర్తింపు కార్డులజారీ...... ఇంకా మరెన్నో.

రైతుబజార్ల వల్ల వినియోగదార్లకు ఎన్నో ప్రయోజనాలు..... తాజా కూరగాయలను అందుబాటు ధరల్లో కొనుక్కోగలగటం..... ఎంపికకోసం నాణ్యమైన కూరగాయలు లభ్యం..... వాహనాల పార్కింగ్‌కు సదుపాయాలు ఉండటం .... ఇంకా ఎన్నెన్నో.

రైతుకు లాభాల్ని సమకూర్చడానికి జరుగుతున్న అరుదైన ప్రయోగం ఇది.

వినియోగదారునికి ప్రయోజనం చేకూర్చే అపూర్వ ప్రయత్నం ఇది.

రండి, పాల్గొనండి, ప్రయోజనాలు అందుకోండి.

రైతుబజార్


రైతుకు తగ్గ లాభం... ధరకు తగ్గ ఫలం

జారీచేసినవారు : సమాచార, పౌరసంబంధాల శాఖ

వెదురు కర్ర కదిలితే సందేహం లేదు, అది రమణారెడ్డి
పొట్టలు పగిలితే అతడి హామీ లేదు అది ఆరడుగుల చిచ్చుబుడ్డి

సన్నగా నిటారుగా ఉన్న వెదురుకర్రకి వేలాడుతున్న రెండు చేతులు తగిలిస్తే, ఆ రెండు చేతులూ తోలు బొమ్మల చేతుల్లా కదిలిస్తూ, నెల్లూరు ప్రాంతీయంలో మాట్లాడేస్తూ నవ్వు తెప్పిస్తే.. సందేహం లేదు అది కచ్చితంగా రమణారెడ్డి. నెల్లూరులో చదువుకుంటున్న రోజుల్లోనూ, తర్వాత ఉద్యోగం చేసిన రోజుల్లోనూ రంగస్థలం మీద నాటకాలు ఆడడం అతని హాబీ. ఆ హాబీయే తర్వాత వృత్తిగా మారుతుందని అతను అప్పుడు ఊహించలేదు. మిత్రుల ప్రోద్బలంతో రమణారెడ్డికి సినిమా ఉత్సాహం కలిగింది. తనకి తెలిసినవాడూ దగ్గరవాడూ అయిన శంకరరెడ్డి ద్వారా 'మాయపిల్ల' (1951) చిత్రంలో వేషం వేశాడు. అది హాస్యపు పాళ్ల గల వేషం; మంచి వేషం. రఘుపతి వెంకయ్య కుమారుడు ఆర్. ప్రకాష్ ఆ చిత్రాన్ని డైరక్టు చేశారు; ఆయనా శంకరరెడ్డీ కలిసి ఆ జానపద చిత్రం నిర్మించారు. ఆ చిత్రం విజయవంతం కాకపోడంతో, రమణారెడ్డి ప్రజల దృష్టిలోగాని, చిత్ర పరిశ్రమ దృష్టిలో గాని పడలేక పోయాడు. ఐతే అవకాశాలు వెంటవెంటనే లభిస్తాయని ఆశించిన రమణారెడ్డి, అవి రాలేదని నిరుత్సాహ పడక, తన పట్టు సడలించకుండా, ఉత్సాహం రెట్టింపు చేసి, ప్రయత్నాలు చెయ్యసాగాడు.

ఆ టైములోనే కొన్ని డబ్బింగ్ చిత్రాల్లోని పాత్రలకి కంఠదానం చేశాడు. 'నిజంగా దానమే చేశాను. కొంతమంది డబ్బులే ఇవ్వలేదు గనక'' అనేవారు రమణారెడ్డి, తన పూర్వ జీవితాన్ని నెమరు వేసుకున్నప్పుడు. తర్వాత అక్కడక్కడా చిన్నా చితకా వేషాలు వేసినా 'బంగారు పాప' (1954)లోని పాత్రతో బాగా తెలిశాడు. అందులో ముక్కు గొంతు పెట్టి మాట్లాడి, సంభాషణల ద్వారా హాస్యం పలికించగలిగాడు. విజయవారి 'మిస్సమ్మ' (55) వచ్చే నాటికి రమణారెడ్డి హాస్యనటుడిగా స్థిరపడి, 'మిస్సమ్మ' లోని డేవిడ్ పాత్రతో ఆ స్థానాన్ని సుస్థిరం చేసుకున్నాడు. వంకర్లు తిరుగుతూ, స్పీడుతో చేసిన ఆ పాత్ర ఆయనకి పేరూ, స్థిరత్వం తెచ్చి పెట్టింది. అప్పట్నించి 'కామెడీ విలన్' పాత్రలు, చాలా చిత్రాల్లో పోషించాడు. రేలంగి, రమణారెడ్డిల 'కాంబినేషన్ చాలా సినిమాల్లో రాణించింది. 'అప్పట్లో నన్ను కె.యస్. ప్రకాశరావు, తిలక్ గార్లు బాగా ప్రోత్సహించారు. బి.ఎన్.రెడ్డి గారు కూడా బాగా ఇష్టపడేవారు'' అని చెబుతూ ఉండేవారు రమణారెడ్డి పాత విషయాలు గుర్తుకు తెచ్చుకుంటూ. ఐతే, ఎన్ని పాత్రలు ధరించినా ఎలాంటి పాత్రలు ధరించినా, ఆయన భాష ఆయనదే - అది మారేది కాదు. పౌరాణికాల్లోనూ, జానపదాల్లోనూ, సాంఘికాల్లోనూ వివిధ హాస్య పాత్రలు ధరించారు రమణారెడ్డి. 'మాయాబజార్' (57)లో ధరించిన చినమయ పాత్ర కూడా నెల్లూరు మాండలీకంలోనే మాట్లాడుతుంది! అదీ ఆయన ప్రత్యేకత. ఆయన అలాగే మాట్లాడాలి. ప్రజలకి ఆయన ధోరణి అలాగే అలవాటు' అని ఒక దర్శకుడు చెప్పారు, 'అన్నిటా రమణారెడ్డిది ఒకటే భాషగా ఉంటుందే' అని ఒకరు అడిగినప్పుడు. వందలాది చిత్రాల్లో నటించిన రమణారెడ్డికి, గుర్తుండి పోయే చిత్రాలు చాలా కనిపిస్తాయి. అందులో కొన్ని : మాయాబజార్, ఎమ్.ఎల్.ఎ., శోభ, అత్తా ఒకింటి కోడలే, పెళ్లి సందడి, జయభేరి, ఇల్లరికం, వెంకటేశ్వర మహాత్మ్యం, రేణుకాదేవి మహాత్మ్యం, ఆత్మ గౌరవం, గుళ్లో పెళ్లి, గుండమ్మకథ, కులగోత్రాలు, రాముడు భీముడు, దాగుడు మూతలు, సత్య హరిశ్చంద్ర, మొదలైనవి. రేణుకా దేవి మహాత్మ్యం (60)లో రమణారెడ్డి నారదుడు. అతని రూపం బక్క పల్చగా ఉంటుంది. చొక్కా విప్పితే బొమికెలు కనిపిస్తున్నట్టుంటాయని, నారద పాత్రకి ఫుల్ షర్టు లాంటిది వేశారు. రమణారెడ్డి దృష్టిలో - 'అదొక అనుభవం ఏ నారదుడికీ దక్కని షర్టు నాకు దక్కింది'. వ్యక్తిగా రమణారెడ్డి సహృదయుడు, సౌమ్యుడు. సినిమా తెర మీద ఎంత అల్లరి చేసి, ఆర్భాటం చేస్తారో, బయట అంత నెమ్మది. సాధారణంగా హాస్య నటులు, బయట కూడా హాస్యంగా మాట్లాడుతూ, నవ్వుతూ నవ్విస్తూ ఉంటారు. రమణారెడ్డి అలాకాదు. సీరియస్‌గా ఉంటూ, నవ్వించేవారు. మనిషి మనసులాగే మాట కూడా నెమ్మది. ఒకరి గురించి చెడు చెప్పడమో, ఒకరిని దుర్భాషలాడ డమో, చేసేవారు కాదు. తన పని తాను చేసుకుంటూ పోయే లక్షణాలు గల అతి తక్కువ



మందిలో ఆయన్ని పేర్కొనవచ్చు.

రమణారెడ్డి మాజిక్ విద్యలో కూడా అఖం డుడు. ఆ విద్యను గురువు దగ్గర అభ్యసించి, ప్రవీణుడై ఎన్నో ప్రదర్శన లిచ్చారు; ఎందరో శిష్యుల్ని కూడా తయారు చేశారు. మామూలుగా మాట్లాడుతున్నప్పుడు కూడా, చేతిలో ఏ అగ్గి పెట్టో ఏ చిన్నవస్తువో పెట్టుకుని, తిప్పుతూ చిన్న చిన్న తమాషాలు చేసేవారు. ఏమీలేని చేతిలోంచి విభూతిని తెప్పించేవారు; చిన్న వస్తువులు తెప్పించి, అందర్నీ ఆశ్చర్య పరిచేవారు. హాస్య నటనతోపాటు, ఇంద్రజాల విద్యలో కూడా ప్రతిభ సంపాదించి ప్రేక్షకులకు దగ్గరైన రమణారెడ్డికి సన్మాన సత్కారాలు అంతగా రుచించేవి కావు. అసలే 'అక్కుపక్షి'లా ఉన్న రమణారెడ్డికి ఆహారం అంతంత మాత్రం. లివర్ వ్యాధితో బాధ పడేవారు. అలా అనారోగ్యంగా ఉంటూనే చిత్రాలలో నటిస్తూ, వ్యాధి తీవ్రం కాగా అస్తమించారు. లిటిగెంట్ గానూ, తిప్పలు పెట్టి తప్పులు వెతికే దుష్ట పాత్రధారి గానూ రమణారెడ్డి చేసిన హాస్యపాత్రలు - ప్రేక్షకులకు కలకాలం గుర్తుండి పోతాయి. బాతులాగా నడుస్తూ, కొంగలాగా రెక్కలు విదిలిస్తూ, సంభాషణలన్నీ ప్రేక్షకులకే చెబుతూ నవ్వించిన రమణారెడ్డి తెలుగు సినిమా మహా సాగరంలో ఉవ్వెత్తున లేచిన ఒక హాస్య తరంగం! ■



విలన్లు వెలిగే రోజులు కావే ఇవి!



తనికెళ్ళ భరణి

వంట వండాలంటే మంట ఉండాలి. అలాగే హీరోయిజం పండాలంటే విలన్ ఉండాలి. నాట్యశాస్త్రం ప్రకారం హీరోకు కొన్ని లక్షణాలున్నాయి. అవి ఏమిటంటే ధీరోదాత్తుడు, ధీరోద్ధతుడు, ధీరశాంతుడు ఇలా కొన్ని. ఇక విలన్ విషయానికి వస్తే దుష్ట స్వభావం కలవాడు ఎవడైనా విలనే. అంటే అతని ప్రవర్తన బట్టి దుష్టుడుగా పరిగణించబడతాడు. మన తెలుగు సినిమా విలన్‌కు సంబంధించినంత వరకు ప్రారంభదశలో గోవిందరాజుల సుబ్బారావునే తీసుకుంటే కత్తిగాటు లేకపోయినా, వికటాట్టహాసం చేయకపోయినా ఆయన సహజత్వానికి ప్రాధాన్యత ఇచ్చారు. 'షావుకారు' చిత్రంలో ఆయన పోషించిన పాత్ర మన నిత్య జీవితంలో తారసపడుతుందనే అభిప్రాయాన్ని కలుగజేస్తుంది. ఆనాటి సామాజిక వ్యవస్థకు అద్దంపట్టే పాత్రలను సహజసిద్ధంగా, తనదైన శైలిలో పోషించారు గోవిందరాజుల సుబ్బారావు.



గోవిందరాజుల సుబ్బారావు


గోవిందరాజుల సుబ్బారావు తరువాత జంధ్యాల గౌరీనాథశాస్త్రిగారి విషయానికి వస్తే మంచి స్ఫురద్రూపి, అందగాడు, నా పరిశీలన ప్రకారం ఈనాటి చాలామందికి వీరిద్దరే స్ఫూర్తి అనిపిస్తుంది. శాస్త్రిగారు పోషించిన పాత్రల్లో 'భక్తపోతన' సినిమాలో శ్రీనాథుడు పాత్ర చిరస్థాయిగా నిలిచిపోతుందని చెప్పవచ్చు. వీరి తరువాత స్థానం సి.ఎస్.ఆర్. ఆక్రమిస్తారు. ఈయన పేరు స్ఫురణకు రాగానే ఎవరికైనా మొదట గుర్తుకు వచ్చేది శకుని పాత్ర. భారతంలో శకుని ఇలానే ఉంటాడేమో అనిపించేటట్టు ఆ పాత్రకు ప్రాణ ప్రతిష్ట చేశారు ఆయన. శకుని పాత్రను చేసి మెప్పించడం అంటే సాధారణ విషయం కాదు. ఎందుకంటే అనుక్షణం మేలు కోరుతున్నట్లు ఉండాలి. అలాగే వాళ్ళ వినాశనానికి పథకాలు వేస్తుండాలి. అందుకే ఆ పాత్రను పోషించడం కత్తిమీద సాములా భావించి వేరెవరూ ధరించడానికి ముందుకు వచ్చేవారు కాదు. సి.ఎస్.ఆర్. పౌరాణికాల్లోనే కాకుండా, సాంఘికాలలో కూడా జిత్తులమారి వేషాలను వేసి మెప్పించడంలో తనకంటూ ఒక స్థానాన్ని సంపాదించుకున్నారు. ఆ రోజుల్లో ఈ తరహా పాత్రలు పోషించడంలో సి.ఎస్.ఆర్., ముదిగొండ లింగమూర్తి, ధూళిపాళ పేర్లు ప్రధానంగా వినిపించేవి. లింగమూర్తి కళ్ళలో క్రౌర్యం ప్రదర్శించడంలో నేర్పరి. ధూళిపాళగారు రంగస్థలంపై సుయోధనుడి పాత్రలు వేసి వచ్చిన నటుడు ఉచ్ఛారణలోగాని హావభావ ప్రకటనలోగాని సహజత్వం ఉట్టిపడేది. విలన్‌గా ఆయన ఏ తరహా పాత్రలు వేసినా పేరు తెచ్చుకున్నారు.

ఇక విశ్వామిత్రుడు పాత్రకు రూపు కట్టిన ఆకారం ముక్కామల ఆయన పలు జానపద చిత్రాలు, సాంఘిక చిత్రాలు చేశారు. కాని నిలువెత్తు కోపానికి నిర్వచనం చెప్పడంలో ఆయన్ను మించినవారు లేరనడం అతిశయోక్తి కాదు. బాపుగారి 'సీతాకళ్యాణం' చిత్రాన్ని నేను చూస్తున్నప్పుడు అందులో విశ్వామిత్రుడే హీరో అనిపించింది. ఎందుకంటే విశ్వామిత్రుడి కథ అది. రాజర్షి అయిన విశ్వామిత్రుడు బ్రహ్మర్షిగా మారడానికి పడే తాపత్రయాన్ని తనదైన శైలిలో అద్భుతంగా పోషించారు ఆయన.


మన ముందు తరాల నటులు కొన్ని పాత్రలు ధరిస్తే, ఆ పాత్రలు వేరెవరైనా పోషించడానికి భయపడేట్టు చేశారు వారు. అయితే అదృష్టవశాత్తు మేము పౌరాణికాలు చేసే అవకాశం లేకపోవడంతో వారికి మాకు పోలిక అనేది లేదు.

వార్థక్యం అతని పాత్రలకు గాని ఆయనకు కాదు అని నిరూపించిన నటుడు గుమ్మడి. సాధారణంగా ఆయన మంచి తండ్రి, ఉత్తముడు వంటి పాత్రలను పోషిస్తూ వచ్చారు కెరీర్ ప్రారంభంలో. తరువాత 'చంద్రలేఖ' చిత్రంలో దుష్ట మాంత్రి కుడు పాత్రను పోషించినప్పుడు ఆయన నటనా వైదుష్యం ఎంత ఉన్నత స్థాయికి చెందిదో తెలిసింది. ఏ వేషాన్ని అయినా అవలీలగా చేసే మరో మంచి నటుడు ఎస్.వి. రంగారావు. ఈయన విలనిజంలోని ప్రత్యేకత ఏమిటంటే రావణాసురుడు పాత్రను పోషిస్తే, మనం రాముడుని ఎంత అభిమానిస్తామో, రావణాసురుని కూడా అదేవిధంగా అభిమానించేట్టు చేస్తారు. దుష్టపాత్రను సైతం ప్రేమించేలా చేయడం అనేది ఆయన నటనలోని వైవిధ్యం. అంటే ఆ పాత్ర దుర్మార్గాలు చేసినా వాటిని అందంగా, హుందాగా చెప్పడంలో ఆరితేరారు ఆయన. పౌరాణికాల్లో కాని, సాంఘికాల్లో కాని ఆయన చేసే విలన్ పాత్రల్లో ఒక విధమైన నిర్లక్ష్యం, అహంకారం ప్రతిఫలించేది. వీటిని ఆయన అలంకారాలుగా చెప్పుకోవచ్చు.

రాజనాల కొన్ని వందల విలన్ వేషాలు వేశారు. దుష్ట మాంత్రికుడు పాత్రను పోషించడంలో నభూతో నభవిష్యతి అన్న రీతిలో పోషించేవారు. ఆయన ఉచ్ఛారణగాని, వికటాట్టహాసం కాని ప్రత్యేకంగా ఉండేవి. అలాగే ఆయన చూపులు కూడా. సినిమా ప్రారంభం నుంచి దుష్టుడు అనే అభిప్రాయాన్ని ప్రేక్షకుల్లో కలగజేయడంలో ఆయన కృతకృత్యుడయ్యేవారు. ఇంతవరకూ నాయకుడు, ప్రతినాయకుడు అనే ఒరవడిలో వెడుతున్న తరుణంలో అటు హీరోగాను, ఇటు విలన్ పాత్రలను పోషించడంలో కొత్త ఒరవడికి నాంది పలికారు జగ్గయ్య. మానసిక సంఘర్షణకు లోనయ్యే పాత్రలు పోషించడంలో ఆయనకు మంచి పేరు ఉంది. దానికి తోడు ఆయన కంఠం పాత్రల విజయంలో ప్రధాన పాత్ర వహించేది. ఇక ఆయన జీవితంలో చిరస్థాయిగా నిలిచిపోయే పాత్ర అల్లూరి సీతారామరాజు చిత్రంలోని 'రూథర్‌ఫర్డ్' పాత్ర. రూథర్‌ఫర్డ్ అనేవాడు ఇలానే ఉంటాడనే అభిప్రాయం కలిగిస్తూ, అతి సౌమ్యంగా,



త్యాగరాజు, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి



ఎస్. వి. రంగారావు

క్రూరమైన మనస్తత్వాన్ని కలిగిన వ్యక్తిగా అద్భుతంగా పాత్ర పోషణ చేశారు.

జగ్గయ్యలాగే హీరోని తలపించే మరొక విలన్ ఆర్. నాగేశ్వరరావు. ఈయన సిగిరెట్ పొగను రింగ్‌లుగా వదలడంలో పేరు పొందారు. ఏదో ఒక సినిమాలో ఇదే ఆయన ఇంట్రడక్షన్ సన్నివేశంగా రావడం నాకు గుర్తు. ఇక్కడ నుంచి చలనచిత్ర రంగంలో కొత్త ఒరవడిని తీసుకుంది డైలాగ్. కేవలం డైలాగ్‌తో ప్రేక్షకులను ముగ్ధులను చేయనారంభించారు నాగభూషణం. ఏ పాత్రనైనా ఒకేవిధంగా పోషించినా ప్రేక్షకులు ఆయన నటనలోకొత్తదనాన్ని చూసేవారు. సీరియస్ విలనిజంలో హాస్యాన్ని జోడించడంతో, ఇంతవరకూ విలన్ అంటే గంభీరంగా ఉండడమే అనుకుంటున్న తరుణంలో డైలాగుల్లో పన్ స్ఫురింపచేస్తూ ఆయన ఒక కొత్త శైలికి శ్రీకారం చుట్టారు. రావుగోపాలరావు కూడా ఇదే కోవకు చెందిన విలన్‌గా అని చెప్పవచ్చు. రావుగారు



ముక్కామల

డైలాగుల్లో 'యాస' అనే కొత్తదనాన్ని ప్రవేశపెట్టారు ముత్యాలముగ్గు చిత్రం ద్వారా. గోదావరి జిల్లాల యాసతో డైలాగులు చెప్పడంలో వినుతికెక్కారు. ప్రతి నాయకుడిని కథానాయకుడు చితక్కొడుతుంటే ఆనందించే ప్రేక్షకులు రావుగోపాలరావును అభిమానించడం నాకు తెలుసు. విలన్‌గా కొన్ని వందల పాత్రలు పోషించిన నటుడు కైకాల సత్యనారాయణ. ఎస్.వి. రంగారావుకు ఈయనకు చాలా దగ్గర పోలికలున్నాయి. డైలాగుల్లో కాని భావ ప్రకటనలో గాని. సత్యనారాయణ ప్రారంభదశలో విలన్‌గా చేసినా, తరువాత ఇతర పాత్రలను కూడా చేస్తూ పేరు తెచ్చుకున్నారు.

తెలుగు సినిమా ప్రారంభం నుంచి ఇప్పటివరకు, మరికొన్ని తరాల వరకు ఏకైక మహిళా విలన్‌గా సూర్యకాంతంను చెప్పుకోవచ్చు. ఆవిడ వికటాట్టహాసం చేయలేదు. అయినా ఆడ విలన్‌గా పేరు గడించారు. ఆవిడ నటనలో నేటివ్ టచ్ ఉండేది. ఆవిడ తెరపైన కనిపించిందంటే కోడలు పని అయిపోయిందని ప్రేక్షకులు ముందే ఊహించేసేవారు. దుర్మార్గపు ఆడవాళ్లకు ప్రతిరూపంగా ఆవిడను చెప్పుకునేవారు. ఆమె తరువాత స్థానాన్ని ఆక్రమిస్తుంది ఛాయాదేవి.


ఇంతవరకూ పలువురు విలన్ల విభిన్న శైలి గురించి చెప్పుకుంటే, మరొక విశిష్ట విలన్ గురించి కూడా చెప్పుకోవాల్సి ఉంది. ఆయనే ఎన్.టి. రామారావు. నాట్యశాస్త్ర ప్రకారం కథానాయకుడికి ఉండాల్సిన లక్షణాలుండి, తద్వారా కీర్తిప్రతిష్టలు సముపార్జించుకున్న ఆయన విలన్ పాత్రల ద్వారా కూడా అంతే అభిమానాన్ని సంపాదించుకోవడం విశేషం. ఆయన రావణాసురుడు పాత్రను పోషిస్తున్నప్పుడు, మూర్తీభవించిన అందానికి, నిర్భీతి శైలికి ప్రేక్షకులు మంత్రముగ్ధులయ్యేవారు. అలాగే సుయోధనుడు పాత్రలో గాంభీర్యం, అహంకారం అలంకారాలుగా భాసిల్లాయి. ఎస్.వి. రంగారావుకు ఈయనకు మధ్య ఉన్న వైశిష్ట్యం ఏమిటంటే అక్కడ నిర్లక్ష్యం ఉంటే, ఇక్కడ క్రమశిక్షణ ఉండేది. కృష్ణుడి పాత్రను ఎన్.టి.ఆర్. పోషిస్తే పాదాక్రాంతమైన ప్రజ, దుష్ట దుర్యోధనుడు పాత్రలో సైతం ఆయనను భక్తిభావంతో చూశారు. ఆయనలోని పట్టుదల, క్రమశిక్షణ మనకు ఎక్కడా కానరావు కనుకనే విలనీలో కూడా ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోయింది. ఇలా చలన చిత్ర సీమలో దుష్టపాత్రలను పోషించడంలో అద్వితీయమైన



నాగభూషణం

ప్రతిభా పాటవాలను చూపారు ఈ మహనుభావులందరూ.

నేను ఇందాక చెప్పినట్లు హీరోయిజం పండాలంటే విలన్ ఉండాలి. కాని విలనిజం పండాలంటే హీరో అవసరం లేదు. హీరో పాత్రలకు సర్వే సర్వత్రా అందరూ ఒకేలా ఉంటారు లక్షణాల రీత్యా. కాని ప్రతీ విలన్‌కు విలక్షణమైన లక్షణం, స్వభావం ఉంటాయి. అయితే విలన్ అనగానే కేవలం దుష్ట స్వభావం మూర్తీభవించినట్టు కనిపిస్తారు కాని అతనిలోనూ కొన్ని మంచి లక్షణాలుంటాయి. ఉదాహరణకు రావణాసురుడునే తీసుకుంటే తన చెల్లిని అవమానించాడని రాముని భార్య సీతను అపహరించినా, అపారమైన దైవభక్తి కలవాడు ఆయన. కైలాసాన్ని కదిలించి ఆత్మలింగాన్ని వశపర్చుకున్నవాడు. అంటే ఆయనలోనూ కొన్ని మంచి లక్షణాలు ఉన్నట్లే కదా! కాని సినిమా విలన్‌లో కేవలం అవలక్షణాలే కనిపిస్తాయి తప్పితే



ఆర్.నాగేశ్వరరావు

■ విలన్ పాత్రలకుండే అదృష్టమేమిటంటే అతి తగ్గుస్థాయిలోను, అతి హెచ్చుస్థాయిలోను అంగికంలో భావ ప్రకటన చేయొచ్చు. అలాగే ఆహార్యంలో కూడా వైవిధ్యాన్ని ప్రదర్శించవచ్చు. అంటే గెటప్‌ల రీత్యా రకరకాలైన గెటప్‌లు వేసుకునే అవకాశం కేవలం విలన్‌లకే ఉంది. హీరోకు అన్ని మంచి లక్షణాలతోపాటు శరీర అవలక్షణం అనేది ఉండకూడదు. కాని విలన్‌కు కన్ను లేకపోవచ్చు. మాట నంగిగా ఉండవచ్చు. దంతాలు, జుట్టు ఊడిపోవచ్చు. ఇలా అవలక్షణాలన్నీ ఉంటే అవి ఆ పాత్ర విజయానికి దోహదపడతాయి.


రాజనాల

సల్లక్షణాలు కానరావు. ఇప్పుడు విలనీ చిత్రీకరణలో ఇదే లోపిస్తోంది. ప్రతీ మనిషిలోను కురుక్షేత్రం ఉందని శ్రీశ్రీ అన్నట్లు ప్రతీ వ్యక్తిలోను, దుర్మార్గం, మంచితనం రెండూఉంటాయి. వీటిలో అధికశాతం ఏదైతే ఉంటుందో ఆ తరహా వ్యక్తులుగా పేరు తెచ్చుకుంటారు. మంచివాడికి కూడా దుర్మార్గపు ఆలోచన రావచ్చు. కాని వాడు ఆచరణలో పెట్టకపోవడం చేత మంచివాడుగానే మిగిలిపోతాడు. అందుచేత విలన్ పాత్రలకుండే అదృష్టమేమిటంటే అతి తగ్గుస్థాయిలోను, అతి హెచ్చుస్థాయిలోను అంగికంలో భావ ప్రకటన చేయొచ్చు. అలాగే ఆహార్యంలో కూడా వైవిధ్యాన్ని


సి.ఎస్.ఆర్.

ప్రదర్శించవచ్చు. అంటే గెటప్‌ల రీత్యా రకరకాలైన గెటప్‌లు వేసుకునే అవకాశం కేవలం విలన్‌లకే ఉంది. హీరోకు అన్ని మంచి లక్షణాలతోపాటు శరీర అవలక్షణం అనేది ఉండకూడదు. కాని విలన్‌కు కన్ను లేకపోవచ్చు. మాట నంగిగా ఉండవచ్చు. దంతాలు, జుట్టు ఊడిపోవచ్చు. ఇలా అవలక్షణాలన్నీ ఉంటే అవి ఆ పాత్ర విజయానికి దోహదపడతాయి.

సినిమా వేరు జీవితం వేరు కాదు. ప్రపంచంలో ఏదైతే ఉందో దానిని సినిమాల్లో కొండంతలు చేయడం జరుగుతుంది. నా అభిప్రాయం ప్రకారం సినిమాల్లో కంటే సమాజంలోనే ఎక్కువ విలనిజం ఉంది. ప్రపంచంలో అందరూ మంచివారు ఉండనట్టే, సినిమాల్లో అందరూ హీరోలు కాలేరు. అలా ఉంటే మిగతా రసాలమాటేమిటి? కనుక ప్రపంచంలో దుర్మార్గం అనివార్యం. ఆటవిక న్యాయం ఏమిటంటే, పులి ఆకలికోసం జింకను చంపుతుంది తప్పితే, కక్షతోనో, కార్పణ్యంతోనో చంపదు. కాని మనిషి అలా కాదు. పగ, స్వార్థం మనకున్నా ముందున్నాడనే ఈర్ష్యతో చంపేస్తాడు. వాడు విలన్ అయితే నేటి సమాజంలో హీరోలు లేరనే చెప్పాలి. చిత్రరంగం నుంచి యూనివర్సల్‌వైపు వెళుతున్నాను. ఇటువంటి విలన్లపై ఆధిపత్యం ప్రకృతి భీభత్సాల వల్ల హీరోయిజం జరగాలి తప్పితే, సామాన్య మానవుల వల్ల సాధ్యపడదు. ప్రపంచంలో నేడు చెడు ఆకర్షించినంతగా, మంచి ఆకర్షించలేకపోతోంది.

ఉదాహరణకు 'గాంధీ' చిత్రం విజయం సాధించినా ఒక్క గాంధీ కూడా అవతరించడం. అదే 'శివ' చిత్రం వందరోజులు ఆడితే వెయ్యిమంది 'భవానీ'లు ఉద్భవిస్తారు. అంటే దుర్మార్గం వైపు మొగ్గు చూపుతున్న ప్రజ సినిమాల్లోని చెడువైపే దృష్టి వేస్తున్నారు. నిజానికి సమాజంలో ఉండే విలనీ సినిమాలో ఉండే విలనీతో పోల్చితే ఉప్మాలో జీడిపప్పు అంతే ఉందని నా అభిప్రాయం. అందుకే సినిమా విలన్లను చూస్తే జాలేస్తుంది ఎంత తక్కువ విలనీ చేస్తున్నారేమిటా! అని. ■

నట 'ఛత్రపతి'

భారతీయ చలనచిత్ర రంగంలో 'నడిగర్ తిలకం' శివాజీగణేశన్‌తో సరితూగగల మహోన్నత నటుడు మరొకరు లేరు. ఇంకొకరు రారు.

1928 అక్టోబర్ ఒకటో తేదీ దక్షిణ అర్కాట్ జిల్లా విల్లుపురంలో స్వాతంత్ర్య సమరయోధులు చిన్నయ్య మండ్రాయర్, రాజామణి అమ్మయార్ దంపతులకు నాలుగో సంతానంగా ఈ కథా నాయకుడు జన్మించారు. పుట్టినప్పుడే తండ్రిని జైలుకు పంపాడన్న అపవాదు తెచ్చుకున్నాడు. గాంధీజీ పిలుపుతో తెల్లదొరలపై సమరం జరిపిన నేరానికి చిన్నయ్య మండ్రాయర్‌కు కోర్టులో ఏడాది కఠిన కారాగార శిక్ష విధించే సమయమూ, శివాజీ జన్మించే వేళా ఒకటే కావటం వల్ల చుట్టుప్రక్కల అమ్మలక్కల నుంచీ ఈ అపవాదు వచ్చింది. రాజామణి అమ్మయార్ ఆ అపవాదులను పెడ చెవినపెట్టి, మగ సంతానం కలిగిందని భర్తకు కబురు పంపింది. జైలులో వున్న చిన్నయ్యా మండ్రాయర్ కొడుకు పుట్టాడన్న సంతోషాన్ని 'వందేమాతరం' నినాదాలతో వ్యక్తం చేసి జైలు గోడలను దద్దరిల్లజేశారు. పోలీసుల లాఠీ దెబ్బలూ తిన్నారు. గాంధీజీకి 'హరిశ్చంద్ర' నాటకంలా గణేశన్‌కు 'కట్టబ్రహ్మన్న' వీధి నాటకం జీవన గమనాన్ని మార్చిందని చెప్పాలి. తెల్లదొరల నిషేధానికి భయపడి ఆ నాటకాన్ని 'కంబళత్తాన్ కూత్తు' అనే పేరుతో ప్రదర్శించేవారు. శివాజీ బడి పాఠాలకు టోకరా ఇచ్చి ఎక్కడ ఆ నాటకం వేస్తే అక్కడ ప్రత్యక్షమయ్యేవాడు. ఆ నాటకంలోని డైలాగులను కంఠస్థం చేశాడు. ఆ నాటకం చూసి ఉత్తేజం పొందిన ఆ కుర్రవాని మదిలో ఏనాటికైనా తాను గొప్ప నటునిగా ఉన్నత శిఖరాలు అందుకోవాలన్న లక్ష్యం స్థిరపడింది. ఇల్లు విడిచి కంబళత్తాన్ కూత్తు (డ్రామా ట్రూపు) బృందం వెంట ఊర్లవెంబడి తిరిగేవాడు. నాటకాలపై గణేశన్‌కు ఉన్న ఆసక్తిని గమనించిన రాజామణి ఏనాడూ అతనిని పల్లెత్తు మాట అనేది కాదు. పైగా అతని ఇష్టంమేరకు నాటకాలలో చేర్పేందుకు ప్రయత్నించారు. వారి కృషి ఫలితంగా శివాజీ శ్రీ బాలగానసభ అనే నాటకాల కంపెనీలో చేరాడు. చిన్న వయసులోనే నాటక రంగంపైగల ఆసక్తితో 10వ ఏటనే ముఖానికి రంగు పులుముకొని రంగస్థల ప్రవేశం చేశాడు. నాటకాలలో శివాజీ రాణించటానికి తీవ్రంగా కృషిచేసింది బాలగానసభ నిర్వాహకులు 'యదార్థం'



పొన్నుసామి పిళ్ళై. అందుకే ఆయన తన తొలి గురువు అని శివాజీ సగర్వంగా చెప్పుకునేవారు. నాటకాల కంపెనీలో చేరిన శివాజీ సగర్వంగా చెప్పుకునేవారు. నాటకాల కంపెనీలో చేరిన శివాజీకి పేరుచెప్పుకునేంతగా వేషాలు రాలేదు. చిన్న చిన్న వేషాలు ఇచ్చి ఆ వేషాలకు తక్కువగా జీతాలు ఇచ్చేవారు. నాటకాల్లో బాలనటునిగా ప్రవేశించిన గణేశన్‌కు క్రమంగా వయస్సు పెరిగేకొద్దీ కథా నాయకుడి మిత్రుడు, కథానాయకురాలి చెలికత్తెలలో ఒకతెగానో చిన్న చిన్న వేషాలు వచ్చాయి. హీరో ఛాన్సు ఎప్పుడొస్తుందా అని ఆయన ఎదురుచూసేవారు. అయితే శివాజీకి హీరో ఛాన్సుకు బదులు హీరోయిన్ ఛాన్సు వచ్చింది. అదీ రామాయణంలో సీత వేషం. వచ్చిన ఛాన్సు ఏదైనా సరే దానిని సవాలుగా తీసుకోవటం చిన్నప్పటినుంచి శివాజీకి అలవాటు. అందుకనే ఆడవేషమైనా అందమైన హావభావాలతో ఆ నాటకంలోని సీత పాత్రను అవలీలగా పోషించి ప్రేక్షకుల మెప్పు పొందారు.

శివాజీ చిత్ర రంగ ప్రవేశం ఏమంత సులువుగా జరగలేదు. తొలి నుంచి ఆటంకాలు, అడ్డంకులు ఎదురయ్యాయి. నేషనల్ పిక్చర్స్ 'పరాశక్తి' సినిమాలో హీరోగా ఎంపికైనప్పటి నుంచి ఆ చిత్రం విడుదల అయ్యేదాకా ఆయన అనుభవించిన వేదనలు వర్ణనాతీతం. మేకప్ టెస్టులో బాగా లేదన్నారు. సినిమా మొదలై న రెండు వేల అడుగుల వరకూ షూటింగ్ జరిగాక హీరోను మార్చేయండి అన్నారు. ఉచ్చారణ పరవాలేదు గాని మనిషి పీలగా వున్నాడంటూ హేళన చేశారు. చివరికి ద్రావిడ మున్నేట్ర కజగం వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి కీ.శే. అణ్ణాదురై ఆయనకు అండగా నిలబడటంతో ఒక మహానటుడు మన ముందుకొచ్చాడు.

శివాజీగణేశన్ నాటకాల్లో శిక్షణపొంది చిత్రసీమలో ప్రవేశించాకా ఆ అనుభవాలు తోడయ్యాయి. కథాబలం వున్న చిత్రాల్లో, మహానటుల మధ్య ఆయన నటించారు. నటనలో వారితో పోటీపడేవారు. ఒరిజినాలిటీకోసం అందరూ తపన పడేవాళ్ళు. 'ఒక కళాకారుణ్ణి ఉత్తమ నటునిగా ప్రజలు గుర్తించినప్పుడే అతను సంపూర్ణ నటుడవుతాడు. ప్రజల గుర్తింపునకు అవార్డులకు మధ్య సంబంధం లేదు. ఎవరో ఇష్టపడి ఇచ్చేది అవార్డులు. అవార్డులు అందరికీ వస్తాయి. వారిలో ఆఅవార్డులకు అన్నివిధాలా అర్హతలు కలిగివున్నవారు ఉన్నారా? లేదే... నటునికి అవార్డులు కాదు జనం అంటే ప్రేక్షకుల గుర్తింపు వుంటే చాలు. ఇక అవార్డులన్నీ రెండో పక్షమే'

అంటారు శివాజీ.

ఎన్టీఆర్, ఏ.ఎన్.ఆర్‌లతో శివాజీకి తొలి నుంచి ప్రేమానుబంధాలు వున్నాయి. శివాజీ నటించిన తమిళ చిత్రాలు తెలుగులో రీమేక్ చేస్తే అందులో నాగేశ్వరరావు నటించేవారు. తెలుగులో నాగేశ్వరావు చేసిన సినిమాలను తమిళంలో తీస్తే వాటిలో శివాజీ హీరోగా వుండేవారు. అలాగే ఎన్టీఆర్ కూడా శివాజీ నటించిన తమిళ చిత్రాల రీమేక్‌లో నటించేవారు. శివాజీ నటన ఎన్టీఆర్‌కు బాగా నచ్చేది. తమిళంలో బి.ఆర్. పంతులు తీసిన 'కర్ణన్' చిత్రంలో శివాజీ కర్ణుడి పాత్రలో, ఎన్టీఆర్ శ్రీకృష్ణుడిగా నటించారు. ఆ చిత్రంలో శివాజీ నటనను చూసి ఎన్టీఆర్ ఆశ్చర్యపోయారు. అందుకనే ఆయన స్వీయ దర్శకత్వంలో రామకృష్ణా సినీ స్టూడియోస్ బ్యానర్‌పై నిర్మించిన 'చాణక్య చంద్రగుప్త' చిత్రంలో శివాజీని అలెగ్జాండర్‌గా నటింపజేశారు. ఆ చిత్రంలో శివాజీ, నాగేశ్వరరావు, ఎన్టీఆర్ పోటీపడి నటించారు. సినిమా ఫెస్టివల్స్‌లోను, ఉత్సవాలలోనూ ఎన్టీఆర్, శివాజీ కలుసుకున్నప్పుడల్లా 'హలో బ్రదర్' అని ఆప్యాయంగా పిలుచుకొని కబుర్లు చెప్పుకునేవారు. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నప్పుడు కాంగ్రెస్ పార్టీ తరపున రాష్ట్రంలోని చిత్తూరు జిల్లాలో శివాజీ ప్రచారం చేశారు. ప్రచారసభలలో కాంగ్రెస్ నాయకులంతా పనిగట్టుకొని విమర్శలతో ఎన్టీఆర్‌పై దుమ్మెత్తిపోసినా శివాజీ మాత్రం ప్రధాని ఇందిరాగాంధీ చేపట్టిన సంక్షేమ పథకాలను స్వచ్ఛమైన తెలుగులో వివరించి వోట్లడిగారు. ఎన్టీఆర్‌పై వున్న అభిమానంవల్లే శివాజీ ఆయనను విమర్శించలేకపోయారు.



చలనచిత్ర రంగంలో మూడు సెంచురీలు (321 చిత్రాలు) సాధించిన శివాజీ గణేశన్‌ను తెలుగు ప్రేక్షకులు కూడా తొలినుంచీ ఆదరిస్తూనే వున్నారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంగా వున్నప్పుడు శివాజీ నటించిన చిత్రాలు ఆంధ్రాలో కూడా విడుదలయ్యేవి. రామదాసు చిత్రంలో ఎన్.టి.ఆర్. రాముడుగా, శివాజీ లక్ష్మణుడిగా నటించారు. తెలుగులో పరదేశి, పెంపుడు కొడుకు, మనోహర, పరాశక్తి, బొమ్మలపెళ్ళి, పిల్లలు తెచ్చిన చల్లనిరాజ్యం, సంపూర్ణరామాయణం, రామదాసు, భక్త తుకారాం, జీవన తీరాలు, చాణక్య చంద్రగుప్త, నివురుగప్పిన నిప్పు, విశ్వనాథ నాయకుడు చిత్రాలలో ఆయన వైవిధ్యమైన పాత్రలను పోషించారు. బంగారుబాబు, మరికొన్ని చిత్రాలలో ఆయన అతిథి పాత్రలను పోషించారు. తెలుగులో శివాజీ నటనకు 'కళావాచస్పతి' జగ్గయ్య కంఠం సంపూర్ణత్వాన్ని కలిగేది. శివాజీ ఏ భాషలో నటించినా ఆ భాషలోనే మాట్లాడి నటించేవారు. తెలుగు డైలాగులుగాని, మళయాళం డైలాగులు గాని తమిళంలో రాసుకొని కంఠస్థం చేసి మరీ నటించేవారు. ఆయనకు మరొకరు డబ్బింగ్ చెప్పినా పెదవుల కదలికలు ఆయా భాషలకు తగ్గట్టు సరిపోయేవి. శివాజీయే ఆ డైలాగులు చెప్పినట్లు ప్రేక్షకులకు భ్రమ కలిగించేవి.


చాణక్య చంద్రగుప్తలో అలెగ్జాండర్‌గా...

ప్రముఖ నిర్మాత డి. రామానాయుడు 'ప్రేమ్‌నగర్' చిత్రాన్ని తమిళంలో శివాజీని హీరోగా పెట్టి 'వసంత మాళిగై' పేరుతో రీమేక్ చేసి తమిళ చిత్రరంగంలో సంచలనం సృష్టించారు. దాసరి నారాయణరావుకు కూడా శివాజీ నటన అంటే చెప్పలేని అభిమానం. అందుకనే 'విశ్వనాథనాయకుడు' చారిత్రాత్మక చిత్రంలో శివాజీని నటింపజేశారు.

భారతీయ చలనచిత్ర రంగంలో ఎంత ఎదిగినా ఒదిగివుండే వినమ్రత శివాజీగణేశన్‌లో కనిపిస్తుంది. పాతతరం నటులు సహస్ర నామం, వి.కె.రామస్వామి, ఎం.ఆర్. రాధా, ఎస్.వి. రంగారావు, నాగయ్య వంటి హేమా హేమీల నుండి ఈతరం కథానాయకులు రజనీకాంత్, కమల్‌హసన్, సత్యరాజ్, నేటి యువతరం కథానాయకులు అర్జున్, కార్తీక్, మురళి, విజయ్ వరకూ అందరూ శివాజీతో నటించినవారే. ఈ మహానటుని నీడలో సేద తీరని హీరోలు, హీరోయిన్‌లు కళాకారులు లేరని చెప్పవచ్చు. చిత్రసీమలో ఏడు దశాబ్దాల అనుభవం సాధించినా ఆయన చేయాలనుకున్న పాత్ర ఒకటి ఇంకా మిగిలిపోయింది. ద్రవిడ ఉద్యమ నేత 'పెరియార్'గా నటించాలన్న కోరిక ఎప్పుడు తీరుతుందా అని ఆయన ఎదురుచూస్తున్నారు.

- ఎ. విజయకుమార్

ప్రేక్షక దేవుళ్లు ఏమంటున్నారు ?

సినిమా అంటే కేవలం దర్శకులు, నటులు, టెక్నీషియన్స్ మాత్రమే కాదు. ప్రేక్షకుడు లేనిదే సినిమా వర్తులం పూర్తికాదు. అన్ని సినిమాలు నైవేద్యంగా సమర్పించాల్సింది ప్రేక్షక దేవునికే. ప్రేక్షకులు లేనిదే సినిమాకు మనుగడ ఏదీ? అందుకే నాటి నేటి సినిమాలపై రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వివిధ వయసుల ప్రేక్షకుల అభిప్రాయాలు సేకరించి ఇక్కడ ఇస్తున్నాం.

అప్పటికీ... ఇప్పటికీ వ్యత్యాసం అంతా.. ఇంతా కాదు

పేరు : **పెండ్యాల శంకరయ్య,**
వయస్సు : 85 సం., హైదరాబాద్.

నాటి సినిమాలకు నేటి సినిమాలకు ఎంతో వ్యత్యాసం ఉంది. కథ, కథనంలో, సంగీతంలో, నటుల హావభావాల ప్రకటనల్లో... ఇలా చెప్పుకుపోతే ఎన్నో అప్పట్లో ఒక లక్ష్యంతో, ఒక ఆశయంతో, సందేశంతో సినిమాలు నిర్మించేవారు, ఇప్పుడు అలాంటివి మచ్చుకైనా కనిపించడంలేదు. పూర్తిగా కమర్షియల్ వ్యాల్యూస్‌తో నిర్మిస్తూ ప్రజలను, సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారు. సినిమాల వల్ల మంచిని గ్రహించకపోగా చెడు ప్రభావానికి లోనై నేటితరం తప్పుదారి పడుతోంది. సమాజానికి చేటు తెచ్చే చిత్రాల ఒరవడి పెరిగింది. దీనితోపాటు ఆటోమేటిక్‌గా క్రైం రేటు కూడా పెరిగింది. తరానికి రుచించకపోయినా... అడ్జెస్ట్ కాక తప్పదు. థియేటర్‌కు పోయి సినిమా చూసి చాలా కాలమైంది. అంత గొప్ప చిత్రాలు రావడం లేదు మరి.

నాకు నచ్చిన చిత్రం 'మల్లీశ్వరి'. దర్శకుడు వేదాంతం రాఘవయ్య. ఆ రోజుల్లోనే ఈ చిత్రం ఎంతో పేరు ప్రఖ్యాతులను సంపాదించింది. నాటి కళాకారులు బహుముఖ ప్రజ్ఞావంతులు అనడానికి ఈ చిత్రం అద్దం పడుతుంది. ఏ విభాగంలోనూ రాజీ ధోరణి లేకుండా సాంకేతిక సిబ్బంది ఈ చిత్రాన్ని నిర్మించారు. పాటలు, మాటలు, దర్శకత్వం, ఆహార్యం ఇలా చెప్పుకుపోతే అన్నింటా ఉత్తమమైన చిత్రం మల్లీశ్వరి. ఎన్ని తరాలు మారినా ఈ చిత్రం విలువ మాసిపోదు.

ఇప్పటి చిత్రాలనూ తీసేయడానికి లేదు

పేరు : **తాడి గడప నిర్మలా శ్రీనివాస్,**
వయస్సు : 28, గృహిణి, హైదరాబాద్.

తెలుగు సినీ చరిత్ర ప్రారంభమైన తర్వాత ఎన్నో చిత్రాలు వచ్చాయి. అయితే ఆయా చిత్రాలు అప్పటి కాలమాన పరిస్థితులకు అనుగుణంగా తీస్తే, ఇప్పుడు వస్తున్న చిత్రాలు నేటి పరిస్థితులకు అద్దం పడుతున్నాయి. గతంలో వచ్చిన చిత్రాలను నేను పెద్దగా చూడలేదు. అయితే అప్పుడప్పుడు ప్రైవేట్ టివి ఛానళ్ళలో ప్రసారమవుతున్న పాత చిత్రాలను మాత్రం తప్పక చూస్తాను. పాటలు అర్థవంతంగా ఉన్నా, ఇప్పటి తరానికి నచ్చవు. ఇప్పటి సినిమాలలో కూడా ఎన్నో విలువలు ఉన్నాయి. చూసే కళ్ళకు వాటి అందం, ఆకర్షణ, తెలుస్తుంది. రుచులలో మార్పులు ఉన్నట్లే మనిషి అభిరుచులలో కూడా మార్పులు ఉండడం సహజం.

నాకు నచ్చిన చిత్రం సాగర సంగమం, దర్శకుడు కె. విశ్వనాథ్, ఆ చిత్రం గురించి చెప్పాలంటే మాటలు చాలవు. అదొక అద్భుత కావ్యం లాంటిది. కమల్‌హాసన్, జయప్రదల నటన, సున్నితమైన హాస్యం, వీనసొంపైన పాటలు, శ్రావ్యమైన సంగీతం.. ఇలా.. అన్నింటా... దానికదే సాటి. అలాంటి చిత్రాలు మళ్ళీ వస్తాయా? అనిపిస్తోంది.

పాశ్చాత్య సంగీతమైనా... ట్యూన్స్‌మాత్రం శాస్త్రీయబద్ధమే

పేరు : **కె.దీప**
వయస్సు : 20 సం. బి.ఏ, విద్యార్థిని, హైదరాబాద్

ఇప్పుడు వస్తున్న చిత్రాలలో సంగీతం కొత్తగా ఉన్నా, ట్యూన్స్ మాత్రం శాస్త్రీయబద్ధంగానే కంపోజ్ చేయబడుతున్నాయి. స్పీడ్ యుగంలోకి అడుగుపెట్టాం. ఇప్పటికీ నాటి గొప్పతనాన్ని గురించి చెప్పుకోవడమే కాదు. నేటి సినిమాలలో ఉన్న గొప్పతనాన్ని కూడా గమనించాలి.

నాకు నచ్చిన చిత్రం: ఆమె, దర్శకుడు ఇ.వి.వి. సత్యనారాయణ. ఇది నిత్య జీవితంలో స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యకు చక్కని ఉదాహరణగా నిలుస్తుంది. ఊహ నటన చాలా గొప్పగా ఉంది. చిత్రాన్ని మలచిన తీరు అద్భుతం.

సినిమాలు చూసి ఎవరూ చెడిపోరు

పేరు : **కాండ్రు శ్రీనివాసరావు,**
వయస్సు : 26 సం, గుంటూరు.

సినిమాల ప్రభావం వల్ల నేటి యువతరం పెడత్రోవ పడుతోందని చాలామంది వాదిస్తుంటారు. కాని ఈ వాదన సరైంది కాదు. సినిమాల్లో హింస పెరగడం వల్ల సమాజం చెడిపోతోందని చెప్పడం అర్థ రహితం. అశ్లీలం విషయానికొస్తే మారుతున్న ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టుగానే చిత్రాలు వస్తున్నాయి.

నాకు నచ్చిన మంచి చిత్రం 'అంతం'. దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ ఈ చిత్రాన్ని సరికొత్త కోణంలో చూపాడు. చిత్ర జయాపజయాలను ప్రక్కనబెడితే అందులో ఉన్న సాంకేతిక ప్రమాణాలు, సందేశం ఉన్నతమైనవి. కరుడుగట్టినకిరాయి హంతకుడు కూడా ప్రేమకోసం తన వృత్తిని మానుకుని సన్మార్గంలో నడపడానికి ప్రయత్నించే తీరును దర్శకుడ అద్భుతంగా తెరకెక్కించాడు.

గాత్రానికి ప్రాధాన్యత పోతోంది

పేరు : **ఎంఎస్. ముస్తాఖ్,**
వయస్సు : 63, రిటైర్డు ప్రధానోపాధ్యాయుడు, విజయవాడ.

ఇప్పుడొస్తున్న సినిమా పాటల్లో గాత్రానికి ప్రాధాన్యం తగ్గుతోంది. పాటల్లో 75 శాతం వాద్య పరికరాలే ప్రధాన పాత్ర వహిస్తున్నాయి. పాత సినిమాల్లో చక్కని సంగీతంతోపాటు అర్థవంతమైన పాటలుండేవి. కాని ఇప్పుడు ఆ తరహా పాటలు అతి కొద్ది మాత్రమే వస్తున్నాయి. సినిమా పాటల్లో పాశ్చాత్య సంగీతానికి పెద్ద పీట వేస్తూ దేశీయ సంగీతాన్ని కించపరుస్తున్నారు. దీని ఫలితంగా యువతరానికి భారతీయ సంగీతంపై మక్కువ పోయే ప్రమాదం ముంచుకొస్తోంది. ఇటువంటి సంగీతాన్ని యువతరం మీద బలవంతంగా రుద్దుతున్నారు. నేటి సినిమాల్లో హింస, అశ్లీలం కూడా పెరిగిపోయాయి.

సాంకేతిక విలువలకే పెద్దపీట

పేరు : **కుమారి సూరపనేని జోషి,**
వయస్సు : 22, ఎం.సి.ఎ. విద్యార్థిని, విజయవాడ.

ప్రస్తుతం సినిమాల్లో వాస్తవ కథలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. నేటి తరంవారు కూడా ఇదే కోరుకుంటున్నారని నా అభిప్రాయం సినిమా నిర్మాణంలో సాంకేతిక విలువలు పెరుగుతున్నాయి. పాటల్లో భావం ఉన్నా, లేకున్నా మ్యూజిక్ బాగుండాలి.

మణిరత్నం నాకు నచ్చిన దర్శకుడు. వాస్తవ సంఘటనల ఆధారం చేసుకుని సహజత్వానికి దగ్గరగా చిత్రీకరించే విధానం అభినందనీయం. లొకేషన్ల

సెలక్షన్‌లో కూడా ఆయన శైలి ప్రత్యేకం. ఇటీవల విడుదలైన సినిమాల్లో 'జీన్స్' బాగుంది. అందులో కంప్యూటర్ గ్రాఫిక్స్‌నుపయోగించి బొమ్మల్ని ఆడించడం వంటి సన్నివేశాలు విజ్ఞానాన్ని పెంచుకోవడానికి ఉపయోగపడతాయి.

కుటుంబ సమేతంగా చూడలేం

పేరు : **టి. పద్మావతి**, గృహిణి, విజయవాడ

ఇప్పుడొస్తున్న సినిమాలు అధిక శాతం కుటుంబ సమేతంగా చూడలేనివిగా ఉంటున్నాయి. ముఖ్యంగా ఆడపిల్లలు అర్థ నగ్నంగా దుస్తులు వేసుకుని ఇంట్లో తల్లిదండ్రుల ముందు తిరిగే సన్నివేశాల్ని చిత్రీకరిస్తున్నారు. ఇప్పుడు తెలుగు సినిమాలపై డబ్బింగ్ సినిమాల ప్రభావం ఎక్కువగా ఉంటోంది. డైలాగ్‌లు కూడా అదే మూసలో ఉంటున్నాయి. ఈ విధానం మారి స్వచ్ఛమైన తెలుగు భాషలో అందరికీ ఆహ్లాదం కలిగించి, అర్థవంతంగా ఉండే డైలాగ్‌లు రావాలి.

నర్తనశాల నాకు నచ్చిన మంచి చిత్రం. అందులో బృహన్నలగా ఎన్టీఆర్ నటన అద్భుతం. అందరూ పోషించలేని పాత్ర అది. ఆ విధంగా ఆకట్టుకునే చిత్రాలు మళ్లీ రావాలి.

నాటి పాటలు బాగుండేవి

పేరు : **ఎం. వెంకటరావు,**

వయస్సు : 17, పాత వెంకోజీపాలెం

'ఇప్పుడు తెలుగు సినిమాలలో అశ్లీలం చోటు చేసుకుంటోంది. అసలు సబ్జెక్టు ఉండడం లేదు. పూర్వం సినిమాలలో సమాజానికి పనికి వచ్చే అంశాలు ఉండేవి. పాటలలో మంచి సాహిత్యం ఉండేది. ప్రస్తుతం పాటలలో అశ్లీలతతో కూడిన ద్వంద్వార్థాలు చోటు చేసుకున్నాయి. కామెడీ అంతగా కనిపించడం లేదు. కుటుంబ సమేతంగా చూడదగ్గ సినిమాలు రావడం లేదు.

నేటి చిత్రాలలోకథాబలం శూన్యం

పేరు : **అంగర సింహాచలం**

వయసు : 37, విశాఖపట్నం.

పూర్వం సినిమాలలో విశిష్టమైన రచన, శైలి ఉండేవి, ప్రస్తుతం కథాబలం లేని తెలుగు సినిమాలు వస్తున్నాయి. ఇప్పటి తరానికి సందేశాన్నిచ్చే చిత్రాలు అసలు రావడం లేదు. అప్పట్లో వచ్చిన సినిమాలలోని పాటలు మరచిపోలేని రీతిలో ఉండేవి. ఆ సినిమాలలో కథ, కథనం, సాహిత్యం బాగుండడంతో ఆ సినిమాలకు ప్రేక్షకుల ఆదరణ ఉండేది.

ఇప్పటి సినిమాలు బోర్... బోర్

పేరు : **కె. సుభద్రా దేవి**

వయసు : 32, విశాఖపట్నం.

ప్రస్తుతం తెలుగు సినిమాలు చూడాలంటేనే పరమ బోర్ కొడుతున్నాయి. కేవలం వ్యాపార దృక్పథంతోనే ప్రస్తుత నిర్మాతలు సినిమాలు నిర్మిస్తున్నారు. సమాజానికి పనికి వచ్చే సినిమాలు లేకపోవడం దురదృష్టకరం. పూర్వం నీతి, సారాంశాన్ని బోధించే సినిమాలు వచ్చేవి. అసభ్యకర సన్నివేశాలు కావాలని ప్రస్తుత సినిమాలలో జొప్పిస్తున్నారు.

సంగీతం, సాహిత్యం కరవవుతోంది...

పేరు : **పెదపాటి అలివేలు మంగతాయారు**

వయసు : 45, విశాఖపట్నం

ప్రస్తుతం సినిమాలలో వీనులవిందైన సంగీతం, మంచి సాహిత్యం అడుగంటిపోయింది. గతంలో సినిమా చూసి వచ్చిన చాలా రోజుల వరకు అందులోని పాటలు, డైలాగ్స్ గుర్తుండేవి. ఇప్పటి సినిమాలలో థియేటర్ బయటకు వచ్చిన వెంటనే ఎన్ని పాటలున్నాయో కూడా గుర్తుకు రావడం లేదు. 'మంచిని సమాధిచేస్తారా, ఇది మనుషులు చేసే పనియేనా', 'ఆడుతు పాడుతు పని చేస్తుంటే అలుపు సొలుపు ఏమున్నదీ', 'ఆడవే అందాల సురభామిని', ఎక్కడ వున్నా ఏమైనా, మనమెవరికి వారైవేరైనా నీ సుఖమే నే కోరుకున్నా' వంటి హృదయాన్ని హత్తుకునే సాహిత్యం నేడుమచ్చుకు కూడా కనబడడం లేదు. గతంలో మంచి పాట రాసి దానికి సంగీతం చేకూరిస్తే ఇప్పుడు ట్యూన్‌లు ముందుగా కల్పన చేసి అందుకు అనుగుణంగా 'హా' 'హు' నానా, తందానా అంటూ బాత్‌రూమ్ హమ్మింగ్‌నే హిట్ సాంగ్స్ అనడం చిత్రసీమ పతనానికి పరాకాష్ట, హింస, అంగాంగ ప్రదర్శనలు వల్ల ఇటీవల సినిమాలకు వెళ్లడమే మానుకున్నాను.

ఎక్స్‌పోజింగ్‌ను ప్రోత్సహించవద్దు

పేరు : **ఎన్. లలితా త్రిపుర సుందరి,**

వయస్సు : 14 సంవత్సరాలు, రాజమండ్రి.

ఈ మధ్య సినిమాలలో హీరోయిన్‌లుగా వస్తున్న అనేకమందికి నటనలో సామర్థ్యం లేకపోతోంది. 'ఎక్స్‌పోజింగ్' ఉంటేచాలు హీరోయిన్‌లు అయిపోవచ్చనే వారిని దర్శకులు ప్రోత్సహించడం మానుకోవాలి.

ఈజీలైఫ్ చూపితే ఎలా సార్!

పేరు : **సి.హెచ్.ఎస్.వి. రమణి కుమారి,**

వయస్సు : 44, టీచర్, రాజమండ్రి.

'ఈజీ లైఫ్'నుఎక్కువగా చూపించే సన్నివేశాలను చిత్రీకరించడం దర్శకులువిరమించుకోవాలి. తొంభైశాతం వరకూ 'చెడు' ఎక్కువగా చిత్రీకరిస్తూ చివరలో పది శాతం మాత్రం చూపిస్తున్నా మార్పు వలన ప్రయోజనం శూన్యమే.ప్రస్తుత సినిమాలు ఆందోళన కలిగిస్తున్నాయే కాని, మానసిక ఆనందాన్ని మిగల్చడంలేదు.

నాటి ఆదుర్తి చిత్రాలు నేటికీ పాతబడలేదు

పేరు : **తంగిరాల సత్యలక్ష్మీదేవి**

వయస్సు : 70, రాజమండ్రి

ఎప్పుడో విడుదలైన ఆదుర్తివారి చలన చిత్రాలు ఇప్పటికీ ప్రేక్షకులకు గుర్తుండిపోయాయి. చక్కని సాహిత్యం కలిగి, మానసిక ప్రశాంతత పెంచే సినిమాలు కరువైపోయాయి. ప్రస్తుతం విడుదల అవుతున్న సినిమాలు యువతను పెడదోవ పట్టిస్తున్నాయి. సినిమాలలో మార్పు రావాలంటూ విజ్ఞప్తి చేసినా ప్రయోజనం శూన్యమే. అందుకే యువతరంలో మార్పు వచ్చినప్పుడే సమాజ కళ్యాణానికి ఉపయోగించే చిత్రాలు విడుదలవుతాయి.

సినిమా బాగు పడాలి

పేరు : **తిరువాలపాటి చక్రపాణి**

వయస్సు : 39,

తిరుపతి.

ఇప్పటి సినిమాలు సమాజానికి మంచి సందేశాన్ని అందించేవిగా ఉండడం లేదు. అరాచకాలు, హింస, దోపిడీలు, రౌడీయిజం, ప్రేమ ఇవి తప్ప మరే అంశం నేటి సినిమాలలో ఉండడం లేదు. ఈ సినిమాలు ఎందుకు తీస్తున్నారో నిర్మాతలకు, దర్శకులకు తెలియదు. ఎందుకు చూస్తున్నారో ప్రేక్షకులకు తెలియదు. కొన్ని సంఘటనలు చూపించడం తప్పని తెలిసి కూడా సినిమాలలో చూపించి, ప్రజలను తప్పుతోవ పట్టిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల నుంచి సినిమా ప్రపంచం బయటపడాల్సి ఉంది.

25 శాతం మంచివే

పేరు : **టి. సౌజన్య**

వయస్సు : 18,

తిరుపతి

సమాజానికి మంచి చేసే సినిమాలు ఇటీవల కాలంలో ఎక్కువగా రాకపోయినప్పటికీ 25 శాతం సినిమాలు మంచివే వస్తున్నాయి. కాలక్షేపం కోసం వచ్చే సినిమాల శాతం కూడా బాగా పెరిగింది. కొన్ని సినిమాలు ఎందుకు తీస్తున్నారో ఎవరికీ అర్థం కావడం లేదు. ముఖ్యంగా స్త్రీని అర్ధనగ్నంగా చూపించి సొమ్ము చేసుకోవడమే ధ్యేయంగా నిర్మాతలు, దర్శకులు పనిచేస్తున్నారు.

కథ, టైటిల్ వేరు వేరే


పేరు : **ఎస్. నాగోజీరావు**

వయస్సు : 60, తిరుపతి

ఇప్పటి సినిమాల కథకు, టైటిల్‌కు ఎలాంటి సంబంధం లేదు. అనవసర పాత్రలు ఎక్కువగా ఉంటున్నాయి. కుటుంబ సమేతంగా చూడదగిన చిత్రాలు రావడం లేదు. అంతా వ్యాపార దృక్పథంతో తీసిన చిత్రాలే వస్తున్నాయి. నీతి నియమాలు అసలు లేవు. పాత సినిమాలతో పోల్చుకోవడానికి నేటి సినిమాలు సాటి రావు. ■

గురజాడైనా ఊహించారా అగ్నిహోత్రంగారు బెజవాడలో పుడతారని?

కె.వి. రెడ్డిగారి 'పాతాళభైరవి శతదినోత్సవ కార్యక్రమాలు విజయవాడలో జరిగినప్పుడు 'నాటకం' అనే నాటకాన్ని ప్రదర్శించారు. దాని రచయిత డి.వి. నరసరాజు. ఆ ప్రదర్శన అందర్నీ ఆకర్షించింది. దాని ఫలితమే రెడ్డిగారి 'పెద్దమనుషులు' ద్వారా నరసరాజు సినీ రచయితగా పరిచయం కావటం.



ఆ కథ అంతటితో ఆగలేదు. అన్నపూర్ణవారి 'దొంగరాముడు' చిత్రానికి కూడా కె.వి.ఆర్- కొంగర నరసరాజు కాంబినేషన్ పని చేసినప్పుడు డాక్టర్ జగ్గయ్యకు అన్నగా ఎవర్ని ఎంచుకోవాలా అనే ఆలోచన వచ్చింది. నాటి 'నాటకం'లో నటించిన విజయవాడ లాయరు విన్నకోట రామన్నపంతులు స్ఫురించారు. (అంతకుముందే ఆ నాటకంలో మరో వేషం వేసిన రామచంద్రకాశ్యపను 'పెద్దమనుషులు'లో హీరోగా పరిచయం చేశారు) ఐతే ఆ వేషాన్ని రామన్నపంతులు హుందాగా పోషించటం- ఆ వెంటనే అంతకుముందు విపరీతంగా రంగస్థల అనుభవం మీదు మిక్కిలి 'కన్యాశుల్కం' నాటకంలో నటించి వున్నందువల్ల పి. పుల్లయ్యగారు తీసిన 'కన్యాశుల్కం' చిత్రంలో రామన్నపంతులు చేత అగ్నిహోత్రావధాన్లుగా నటింపజేశారు. అయితే ఈయన రామన్న పంతులుకాదు నిజంగా అగ్ని హోత్రావధాన్లే అనిపించేలా అద్భుతంగా ఆ పాత్రను పోషించారు లాయరుగారు. అయితే ఆయనకు నటన ప్రవృత్తి మాత్రమే- వృత్తి మాత్రం లాయరే! అందుకే ఆయన ఎప్పుడూ వేషం కోసం విజయవాడ దాటి మద్రాసు చుట్టూ ప్రదక్షిణలు చేయలేదు.


బియన్ రెడ్డిగారి 'బంగారు పాప'లోనూ అన్నపూర్ణవారి 'చదువుకొన్న అమ్మాయిలు'-లోనూ భరణీ సంస్థ నిర్మించిన పరమాద్భుత చిత్రం బాటసారిలోనూ గంభీరమయిన పాత్రల్నే పోషించారు పంతులుగారు.

ఆయనే కావాలి ఆయనచేత ఆ వేషం వేయించాలి అనుకొన్న బాపు- రమణలు పిలిచి 'సాక్షి'లో తడిగుడ్డలతో గొంతు కోసే విలన్ మునసబు పాత్ర ధరింపజేశారు. ఇప్పటి ప్రఖ్యాత దర్శకుడు 'జంధ్యాల'ను కళారంగం వైపు మళ్ళించటానికి రామన్నపంతులు ప్రభావం అజ్ఞాతంగా వుందేమోననిపిస్తుంది.

ఒక ప్రక్కలాయరు ప్రాక్టీసు చేస్తూ మరోవైపు ఔత్సాహిక నాటకరంగానికి నటుడిగా, దర్శకుడిగా, న్యాయనిర్ణేతగా రేడియో ఆర్టిస్టుగా సేవలందించిన రామన్నపంతులు అడపాదడపా జంధ్యాల సినిమాల్లో సరదాగా వేషాలు వేసినా ఆయన ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయింది అగ్నిహోత్రావధాన్లుగానే! ■


■ ఆయనే కావాలి ఆయనచేత ఆ వేషం వేయించాలి అనుకొన్న బాపు- రమణలు పిలిచి 'సాక్షి'లో తడిగుడ్డలతో గొంతు కోసే విలన్ మునసబు పాత్ర ధరింపజేశారు.





రైతులకు వరప్రసాదం... వినియోగదార్లకు వినూత్న అవకాశం

రైతుబజార్ .... శుభారంభం



ఆంధ్రప్రదేశ్ రైతుల జీవితాల్లో కొత్తవెలుగులు నింపుతూ రాష్ట్రమంతటా నేడే ప్రారంభమవుతున్నాయి రైతుబజార్లు. పొలంలో పండిన పంటల్ని, కూరగాయల్ని నేరుగా రైతులే తెచ్చి గిట్టుబాటుధరల్లో అమ్ముకోగల అపూర్వ అవకాశం కల్పిస్తాయి ఈ రైతుబజార్లు.

అనన్యమైన రీతిలో ఆరంభమవుతున్న రైతుబజార్లవల్ల రైతులకు అనేక ప్రయోజనాలు..... మీ గ్రామ సమీపంలోనే రైతు బజార్ల ఏర్పాట్లు..... పంటలను గ్రామాల నుంచి రైతుబజార్ వరకు రవాణా చేసుకొనేందుకు ప్రత్యేకమైన బస్సు ఏర్పాట్లు..... మార్కెట్లో అమ్మకాలకై షెడ్లు, చాపలు, తూనిక యంత్రాల సరఫరా ..... చిల్లర కొరత లేకుండా ప్రత్యేక కౌంటర్లు ..... రైతులే తమకు గిట్టుబాటు ధర నిర్ణయించుకొని ఉత్పత్తులను అమ్ముకొనే అవకాశం..... దళారులను రానివ్వకుండా రైతులకు ప్రత్యేక గుర్తింపు కార్డులజారీ...... ఇంకా మరెన్నో.

రైతుబజార్ల వల్ల వినియోగదార్లకు ఎన్నో ప్రయోజనాలు..... తాజా కూరగాయలను అందుబాటు ధరల్లో కొనుక్కోగలగటం..... ఎంపిక కోసం నాణ్యమైన కూరగాయలు లభ్యం..... వాహనాల పార్కింగ్‌కు సదుపాయాలు ఉండటం .... ఇంకా ఎన్నెన్నో.

రైతుకు లాభాల్ని సమకూర్చడానికి జరుగుతున్న అరుదైన ప్రయోగం ఇది.

వినియోగదారునికి ప్రయోజనం చేకూర్చే అపూర్వ ప్రయత్నం ఇది.

రండి, పాల్గొనండి, ప్రయోజనాలు అందుకోండి.

రైతుబజార్

రైతుకు తగ్గ లాభం... ధరకు తగ్గ ఫలం

జారీచేసినవారు : సమాచార, పౌరసంబంధాల శాఖ

గంధర్వ గోత్రాన పుట్టిన తెరవేలుపులు

వి.ఎ.కె. రంగారావు

తొలినాటి నటీనటులందరూ చిన్నా పెద్దా ఆడా మగా– అందరూ నాటకాల నటీనటులే, స్వయంగా గొంతెత్తి పాడగలిగే వారే. మొదటి యాభై తెలుగు చిత్రాలలో ముఖ్య భూమికలు ధరించినవారు సురభి కమలాబాయ్, యడవల్లి, రామతిలకం, వేమూరి గగ్గయ్య, పారుపల్లి సత్యనారాయణ, సుబ్బారావు, కోటిరత్నం, తుంగల చలపతిరావు, అద్దంకి శ్రీరామమూర్తి, మాధవపెద్ది వెంకట్రామయ్య, స్థానం నరసింహారావు, కపిలవాయి రామనాథశాస్త్రి నాటకాల్లో పేరు గడించి గ్రామఫోన్ రికార్డులకెక్కి ఆ తరువాత సినిమాలలో అడుగు పెట్టినవారే.

వీరు పాడటంలో నాటక రంగధ్వనే గాని సినిమా సౌకుమార్యం మృగ్యం. కన్నాంబ, ఋష్యేంద్రమణి తదుపరి రోజుల్లో అంటే 1940 తరువాత, సినిమాలలో పాడిన పాటల్లో కొంత మార్పు వచ్చింది. కానీ వీరు నాటకాల పాతకాపులే.

సి.ఎస్.ఆర్., రఘురామయ్య కూడా నాటకాల కోవలోని వారే అయినా వారి పాటలలో కూడా 40ల దశకంలో ఆధునికత చోటు చేసుకుంది. ఈ ఆలోచనా విధానమే క్రింది జాబితాను నిర్ణయించింది.


కె. రఘురామయ్య

గుంటూరు జిల్లా సుద్దపల్లిలో జన్మించిన (1900?) కళ్యాణం వెంకటసుబ్బయ్య చిన్న వయసులోనే 'రామదాసు' నాటకంలో రఘురాముని పాత్ర ధరించి దాని ప్రతిభతో క్రమేణా రఘురామయ్య, ఈలపాట రఘురామయ్య, 'కృష్ణుడు' రఘురామయ్య, అయ్యారు. స్టేజీ మీద, తెరపైన అతను వేసిన ఎన్నో కృష్ణ వేషాలలో లాలిత్యం మూర్తీభవించిందంటే దానికి కారణం అంతకు ముందాయన వేసిన స్త్రీ పాత్రలే కారణం.

మొదటి చిత్రం "పృధ్వీపుత్ర" (1933)లో కృష్ణుడు. ఈ చిత్రంలోనూ 'కుచేల' (1935)లోనూ అతని పాటలూ పద్యాలూ నాటకీయ ధోరణిలోనే సాగినవని ఊహించవచ్చు. "రుక్మిణీ హరణ్" (1937)లో కొంత తెలుగు నాటక రంగం కొంతవంగ సంగీత రంగం కలిసినట్లు తెలిపే విషయం (యీ చిత్రం నేషనల్ ఫిల్మ్ ఆర్కైవ్స్‌లో భద్రంగా భవ్యంగా వుంది) రికార్డులకెక్కిన పద్యం; పాట 'మగధనాధు' 'ధన్యమూర్తి' దీనికి దాఖలా.

"తల్లిప్రేమ" (1941) నుంచీ రఘురామయ్య సినిమా పాటల్లో సినిమా ధోరణే ఉంది. 'నావన్ వెదకరా' 'వాదములాడకురా' తత్వాలు వింటుంటే యిది పూర్తిగా సినిమా బాపు అని స్పష్టంగా తెలుస్తుంది. ఇందులోనూ ఆ తదుపరి వచ్చిన ఎన్నో సాంఘిక, పౌరాణిక, జానపద చిత్రాలలో ఆయన పాడిన పద్యాలూ సినిమా పద్యాలే సందేహం లేదు. "శ్రీకృష్ణ రాయబారం" (1960)లో తప్ప.

కాని రఘురామయ్య తెరకోసం పాడిన 50-60 పాటల్లో మణిపూసలు గుది గుచ్చాలంటే 'గొల్లభామ' (1947)తోనే మొదలుపెట్టాలి. కృష్ణవేణి మొదలుపెట్టే 'చందమామ' పాటలో 'దూరాన మేఘాలు' అని రఘురామయ్య అందుకోవడంలో మాటలకందని అనుభవం ఉంది. 'ప్రియతమా' పాట ఒక అమృత కలశం, అందులో ఒక శకలం రఘురామయ్య మరొకటి కృష్ణవేణి. పరిసరాల బరువు తేలికల కలయిక, మఖమల్ మీద కుట్టిన జరీచుక్కలు. పెగ్గు జిన్నులో చెంచాడు నిమ్మరసం చిక్కని పాయసంలో చిటికెడు పచ్చకర్పూరం.


రఘురామయ్య

"అగ్ని పరీక్ష" (1951)లో అతనికి పాటలో ఏమాత్రం సాటిరాని హీరోయిన్లతో పాడిన పాటలు 'ఓ పరదేశీ' (మాలతి), 'కోరికలీడేరే' (మాలతి, లక్ష్మీరాజ్యం), 'మాయా రంభ' (1950)లోని హిందీ వరస 'పోపోరా', గొప్ప పాటలేం కావు. నిజం చెప్పుకోవాలంటే యీ మూడూ అతని కంఠానికే విధమైన న్యాయమూ చేయలేదు.

నారదునిగా నటిస్తూ "దేవాంతకుడు" (1960)లో పాడిన తరంగం 'పూరయ మమకామం'– అనాదిగా ఆంధ్ర దేశంలో వింటున్న వరసే. తరంగ గానంలో ఒక ఉన్నత రంగం. వరవడి త్రిపురారిభొట్ల రామకృష్ణశాస్త్రిదైనా తేనెపాకం రఘురామయ్యదే. అవి సంగతులు కావు. హాయిగొలిపే స్వరజలపాతాలు. కంఠంలో తిరిగే సుడులు తీయని కమ్మని సుస్వర గుండాలు. ఎప్పుడు విన్నా ఆ పాట వెన్నెల్లో స్నానం చేసినట్లు పన్నీట్లో పరవశించినట్లూ ఉంటుంది.

వ్యాయామంతో నియమ నిష్టలతో కూడిన జీవిత విధానంతో ఉక్కుదేలిన శరీరం సడలినా కంచుకంఠం మాత్రం చెదరలేదు. దీనికి తార్కాణం "శ్రీశ్రీశ్రీ మర్యాద రామన్న" (1967) "శ్రీరామాంజనేయ యుద్ధం" (1974) చిత్రాలలో

ఆయన పాడిన నేపథ్య గీతాలు, 'ఏమి యీ వింత మోహం' (పి. సుశీల, పి.బి. శ్రీనివాస్ మొదటి మారుగా వామన గాయకుడు ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యాలతో); 'సాకేత సార్వభౌమా, రామ నీల మేఘశ్యామా'.

ఇంతటి యితని పాటలు ఒక్కటీ కాసెట్టుపై వినవోచుకోలేదు యీనాటి శ్రోతలు. హా విశ్వాసమూర్తీ ఎంత ఘాతుకమునకొడిగట్టితివి! నష్టపోయింది తెనుగుపాటలానందించే ప్రతి చెవి!!

సి.ఎస్.ఆర్. ఆంజనేయులు

సి.ఎస్.ఆర్. పునాదులూ నాటక రంగంలోనే! ప్రప్రథమంగా సినిమాలో నటించింది హీరోగానే (ఈస్టిండియా 'రామదాసు' 1933). స్టేజీపైనా రికార్డులవలనా అప్పటికే పేరు ప్రతిష్టలు స్వంతం చేసుకొన్న వాడే. మొదటి "వెంకటేశ్వర మహాత్మ్యం" (1939)లోని పాటలూ, "జయప్రద ఉరవు పురూరవ" (1939) లోనివీ వింటే ఆ పాడటమింకా నాటక ప్రభావం నుంచి బయటపడలేదని తెలుస్తుంది. "తల్లిప్రేమ" (1941)లో "సతీ సుమతి" (1942)లో కన్నాంబతో పాడిన యుగళగీతాలు, 'ప్రేమవిధానము' 'జయహే త్రిశూలధారి' కొంతనయం (యివి రెండు గ్రామకోవారి కన్నాంబ అలనాటి అందాలు కాసెట్టులో దొరికితే– వినవచ్చు)

ఆ తరువాత హీరో వేషం వేసిన సినిమాల్లో ఆయన పాటలు దొరక్కపోవడమో (భక్త శ్రీయాళ, 1948) ఆయన పాడకపోవడమో (పరమానందయ్య శిష్యుల కథ, 1966) జరిగింది.

ఇన్ని కృష్ణులూ యిందరు హీరోలు ఒప్పించిన గానకోకిల సినిమాకు తగినట్టు పాడిన పాటలు ప్రతినాయకుడూ హాస్య పాత్రా పాడిన కామెడీ గీతాలు! "గృహ ప్రవేశం" (1946)లోని 'టటటటా జానకి నాదేనోయ్', "రత్నమాల" (1947)లోని


సి.ఎస్.ఆర్. ఆంజనేయులు

'ఆగవే మరదలా'. ఆయన రంగస్థలాన ఆలపించిన పద్యాల ప్రత్యేకత యీ పాటల్లోనూ ఉంది. ఆ పాత్రౌచితిని పాటించే గాన పాటవం సన్నివేశానికి తగిన సంగతి, సందర్భ శుద్ధితో కూడిన ఒదుగు ఆ ప్రత్యేకతలు.

తనకు డెబ్బై ఏళ్లు దగ్గరైన తరువాత మద్రాసులో "కురుక్షేత్రం" నాటకంలో శకుని పాత్రధరించి పాండవులనెలా పంచతటాకతీర్థాలు తాగించాలో ధుర్యోధనునకు దుర్బోధ చేసే సమయంలో ఒక పద్యం పున్నాగవరాళిలో చదివి పాములోడు నాగస్వరంతో నాగుపాముని ఊగించినట్లు అటు సుయోధనునీ యిటు ప్రేక్షక సమూహాన్నీ ఊగించడం నాకు బాగా గుర్తు. దీనికి మించిన పరాకాష్ట "ఇరుగు పొరుగు" (1963)లో ఆయన చూపిన నటన. కంట తడిపెట్టించడమే కాదు. గుండెను కోత కొయ్యడమే కాదు జ్ఞాపకాలపై చెరగని ముద్ర వేయగల్గడమే ఆ కళకు గీటురాయి.

పాటలు పాడిన చిత్రాలు వీడియోల మీద దొరకకపోయినా అతని నటనలోని విస్తృత వైవిధ్యం చూపేవి కొల్లలు. ముఖ్యంగా విజయా చిత్రాలు "పాతాళభైరవి" (1951), "మాయాబజార్" (1967), "అప్పు చేసి పప్పుకూడు" (1958) "జగదేకవీరుని కథ" (1961). హేమాహేమీల మధ్య 'తగుదునయ్యా' అని చాటే నటన. ఎటువంటి అనుకరణా అనుసరణా లేని నటన. వాచికం. హావభావ స్ఫోరకమైన సాత్వికాభినయం.

కస్తూరి శివరావు

హాస్య పాత్రధారుల్లోనూ గాయక శిఖామణులు లేకపోలేదు. టాకీల మొదటి దశాబ్దంలోనే డా॥ సి.హెచ్.బి. వెంకటాచలం, లంక సత్యం యిత్యాదులు మెరిశారు. ముప్పైల చివరిలో ప్రవేశించిన వారూ నిలదొక్కుకొన్నవారూ పదికిపైగా ఉన్నా అందులో పాటకు ప్రాధాన్యతనిచ్చిన వాడొక్కడంటే ఒక్కడు కస్తూరి శివరావు.

ఈ మాటకారిది కాకినాడ ప్రాంతం. నాటకాల వేషాలేవి వేసిందీ నికార్సుగా తెలియదు కాని అతని చిత్ర రంగ ప్రవేశం మూకీ చిత్రాల వ్యాఖ్యాతగా. ఈ పనే చేసే మరొకడు కాళ్లకూరి సదాశివరావు (చింతామణి, వరవిక్రయాల కర్త నారాయణరావు కుమారుడు). ఇతను కలకత్తాలో దర్శకత్వం వహించిన 'చింతామణి' (1933)లో శివరావొక పాత్ర ధరించాడని ఆ మూకీ చిత్రాల తెరముందు కూర్చొని హార్మోనియం వాయిస్తూ


కస్తూరి శివరావు

తక్కిన వాద్యగోష్ఠికి నాయకత్వం నెరపిన పి. మునుస్వామి ద్వారా తెలిసింది.

"వరవిక్రయం" (1939), "చూడామణి" (1941) "స్వర్గసీమ" (1945) లాంటి కొన్ని చిత్రాలలో నటించినా అతనికీ అతని పాటకూ గుర్తింపు వచ్చింది 'ముగ్గురు మరాఠీ'ల్లో (1946) తన వేషానికీ 'అప్పనాతనామనా' పాటకూ. హీరో నాగేశ్వరరావుని మించినట్టి పిచ్చి ప్రజలలో ఏర్పడింది 'బాలరాజు' (1948)లో ఎల్లమంద పాత్రకూ పాడిన 'దేవుడమ్మా దేవుడూ' ఒకరిని నానవేశాన్ (నారీమణితో) పాటలకూ ప్రజలలో మొట్టమొదటిమారుగా కామెడీ పాటంటే ఏవగింపు కల్గించిందీ శివరావు పాటే ('శ్రీలక్ష్మమ్మ కథ' 1950). పతనం ప్రారంభమయ్యింది తానే నిర్మాణ దర్శకత్వ బాధ్యతలు మొదటిమారూ చివరిసారిగా చేపట్టిన "పరమానందయ్య శిష్యుల కథ" (1950)తో. పాత 78 ఆర్.పి.ఎం. గ్రామఫోన్ రికార్డుల లేబిళ్లపై నిర్మాతల దర్శకుల పేర్లు వేయడం చాలా అరుదు. నా దగ్గరున్న పద్నాలుగువేల సినిమా రికార్డులలో అలా పేరు వేసినవి సన్ రికార్డు కంపెనీ కాకినాడ సి. పుల్లయ్యగారి తొలినాటి చిత్రాలు. తరువాత హెచ్.ఎం.వి. వారి "పరమానందయ్య శిష్యులు" చిత్రానికి. ఆనాడు శివరావెంత 'ఫైలు'లో ఉండేవాడో తెలియజెప్పే విషయమిది.

శివరావు పాడిన పాటల్లో ఉన్న గొప్పతనమేమిటి హాస్యమే కదా, అదీ సామాన్య రకమే కదా అని యీసడించవచ్చు. "శ్రీ లక్ష్మమ్మ కథ"లోని రెండు పాటల్లో (జిక్కి; సురభి బాలసరస్వతికి పాడిన డ్యూయెట్లు) అపమార్గ దర్శకమైన అశ్లీల పద ప్రయోగం సంగతి వదిలివేస్తే అవి చక్కగా తేలికగా పాడిన పాటలు. 'రాక రాక' 'రావే రమణి ముద్దులగుమ్మ' వెనుక

సంగీత దర్శకుడు సుబ్బరామన్, రచయిత ప్రయాగ నరసింహశాస్త్రి దన్ను ఉన్నదనుకొన్నా చెప్పుకోదగిన లాలిత్యమున్న పాటలవి. పాడటంలో వెకిలితనం లేనివి.

"రక్షరేఖ" (1949)లో తన సోలోలు 'సన్యాసి సుఖీ' 'చలోరే రింగణాఘోడా' రకరకాల ఫిరాయింపులున్న పాటలు. చిత్రమైన మొరాయింపున్న పాట కనకంతో పాడిన 'ఓ మావా' పాట. 'పరమానందయ్య'లో హాస్యం కోసం స్వరాలు వేసి పాడిన పాటలో స్వరస్థానాలు చక్కగా పలకడం గమనించదగ్గది.

శివరావు గురించి యింత చెప్పుకొన్న తరువాత అతనికంటే ఎక్కువ చిత్రాలలోనే సాధారణంగా హాస్యం, కొండొకచో విలనీయం, అరుదుగా నాయకత్వం నిరూపించిన రేలంగిని గురించీ చెప్పుకోవాలి. హాస్య పాత్రలు ధరించి తానుగా పాడిన పాటలు కొన్నే. అందరికీ తెలిసినదొక్కటే 'వినవే బాలా నా ప్రేమగోలా' (పాతాళభైరవి, 1951 తెలుగు, తమిళం 'కన్నియే నానేకాదల్ కొండేనే', హిందీలో జి.ఎం. దుర్రానీ, 'సున్‌లేరాణీ'). ఆ చిత్రంలోనే మాంత్రికుని మాయకులోనై ఆడదై ఆడిన 'నానాదుడేడే ఓయమ్మలారా అన్న హాస్య కూచిపూడి గీత ఖండికా ఉంది. దీనినే ఆర్. బాలసరస్వతీదేవి "మాయలమారి" (1951)లో పాడింది. మరొక వింత. శివరావూ, రేలంగీ, కోలంకరాణి బాలసరస్వతీ కలిసి "ప్రేమ" (1952)కు ఒక రంగస్థల హాస్యగీతం పాడారు. అందులో 'మధురాగనరిలో' 'శివదీక్షాపరురాలనురా'తోబాటు 'ముంతపెరుగండోయి' పాడేదీ ఆ అనుపమ మంద్ర మంద్ర మధుర మధుర కంఠమే.

రేలంగి పాడిన తక్కిన పాటల్లో ప్రజాదరణ పొందినవి "గుణసుందరి కథ" (1949)లో 'అదియే ఎదురై వచ్చేదాకా' (తనకుతానే, గోపేరు సుబ్బారావుకి నేపథ్యం సుప్రసిద్ధ నృత్య దర్శకుడు పసుమర్తి కృష్ణమూర్తి) టి. కనకంతో 'చెంపవేసి నాకింపు చేసితివే.' టివిలో వేస్తున్న 'కీలుగుఱ్ఱం' (1949)లో యీపాట కిందటి మారు కనిపించలేదు.

రేలంగి మొదటి చిత్రం 'శ్రీకృష్ణ తులాభారం' (1935). అందులోనూ తదుపరి రెండు చిత్రాలలోనూ పాటలు పాడిన దాఖలాలు లేవు. "బాలనాగమ్మ" (1942) వేషం గుర్తింపుకు వచ్చినా పాట లేదు. బహుశ: 'పేరంటాలు' (1951)లో నల్లరామ్మూర్తితో కలిసి పాడిన 'నిమ్మచెట్టు', 'అబ్బోరి గుండెలు' చిత్రం


రేలంగి

విజయవంతం కాకపోవటంతో ప్రజలకెక్కలేదు. "విప్రనారాయణ" (1954)లోని 'ఆడది అంటే భయం భయం' రేలంగి పాడిన వాటిలో ప్రజల చెవిలో పడిన చివరి పాట కావచ్చు. ఈ పాటా 'వినవేబాలా' వేర్వేరు కేసెట్లలో దొరుకుతున్నాయి.

రేలంగి గురించి మరోమాట చెప్పుకోవాలి. అరువు తీసుకున్న గొంతుకలకూ అతి చక్కగా రేలంగి పెదవులూ ముఖం కలపడం వలనో, లేక ఆ గాయకులే రేలంగి నటనకు తగినట్లు గాత్రాభినయం చేయడంవలనో కొన్ని పాటలు రేలంగి పాడినట్లు రాణించాయి. పి.బి. శ్రీనివాస్ 'బంగరుబొమ్మా' (భలే రాముడు, 1956), పిఠాపురం 'నిన్నే నిన్నే' (సమాజం, 1960) ఘంటసాల 'నీటైన పడుచున్నదోయ్ (రాణీరత్నప్రభ, 1960) వీటికి మబ్బు తునకలు, మీగడ తఱకలు. "పక్కింటి అమ్మాయి" (1953) యితనికి రాజా పాడినవి పై వాటికన్నా పాటలుగా మేల్తరమైనవే కావచ్చు. కాని ఆ కంఠం యీ ముఖం కలసి రాణించలేదు.

హాస్య పాత్రధారిణులెందరో. వారిలో పాడినవారు బహు కొద్ది. అందులో చెప్పుకోదగిన దొకటే కంఠం టి. కనకానిది. మొదటి చిత్రం "గృహప్రవేశం" (1946) కాని "షావుకారు" (1950) రజకి రామి పాత్రలో ఆమె జీవించలేదు, జ్వలించింది. తన ప్రక్కనున్న పాతవారినీ (గోవిందరాజుల సుబ్బారావు, శాంతకుమారి, శివరాం) కొత్తవారినీ (ఎన్.టి. రామారావు, జానకి, ఎస్.వి. రంగారావు) తనున్న దృశ్యాలలో కనుమరుగు చేసేంది. "మెరుగు చెడని సరి కొత్తదీ యింకెయ్యాల అడిగిన ఉత్తదీ" అంటూ రౌడీ రంగణ్ణి ఊరించిన తీరూ, తెగలూ పయ్యెదా వలిచి చూపినసొరూ, ఆ సన్నివేశాన్ని పండించిన విధమూ భలే నటులకూ అందని అంతస్తు! సందేహం లేదు.

"ప్రియురాలు" (1952)లో వేశ్య మాత వేషంలో సానులు మేజువాణీలపై మోజులు పెంచే సరసమైన జావళి 'సరసుడా నీవేనాకు పతి వెనుకా ముందు!' ఆమె అంత అద్భుతంగానూ పాడింది, ఆడింది, నల్ల రామ్మూర్తి జతులు చెప్పి చిందువేయగా, అసమానంగా అభినయించింది. ఆ చిత్రం ఆడకపోవడం వలనా యీ మణిదీపమూ ప్రజల కంటబడలేదు. రికార్డయితే ఉంది.

పాడిన యీ హాస్య నటీనటుల పాటలు, సంభాషణలూ ఒక గంటకేసెట్టుగా గ్రామకోవారు విడుదల చేస్తారని ఆశించడం గొడ్డావును పాలు పితకబూనటమో?

పి. శాంతకుమారి

నాయికగా ప్రవేశించి మూడు తరాల నాయికా నాయకులకు తల్లై అన్ని రకాల చిత్రాలలోనూ ప్రేమభక్తి వాత్సల్య రసాలను సప్తస్వరాలుగా మార్చిన గాయని, నటి పి. శాంతకుమారి. పక్కు కర్ణాటక సంగీతాన్ని శుద్ధంగా అభ్యసించిన (ప్రొ. పి. సాంబమూర్తిగారి వద్ద; డి.కె. పట్టమ్మాళ్ యీమె సహాధ్యాయిని) ఒకే ఒక తెలుగునటి.

మొదటి చిత్రాలలో (మాయాబజార్, 1936, సారంగధర, 1937) పాటలు అయిపులేవు. "రుక్మిణీహరణ్" (1937)లో పాటలంత గొప్పవేం కావు. కాని "కృష్ణ ప్రేమ" (1943)లో ఆమె పాడిన రెండు పాటలు ఆణిముత్యాలు. అపురూపాలు. 'ఇదే ఆనందమూ' అని 'అహాహా' తను పాడనక్కరలేదు. విన్న శ్రోత అనుకోక మానడు. 'ఊదుము కృష్ణా' వింటే ఆ దొంగవచ్చి ఊదక మానడు. సన్నటి గొంతు, వెండి తీగెలా సాగే గొంతు, వినుకట్టు కట్టి వినువరిని మంత్రముగ్ధుని చేసే గొంతు. "మాయలోకం" (1945)లో


పి. శాంతకుమారి



Grow thin gracefully
Your fat burdens you a great deal. And you're trying all the methods to shed the unwanted flab. Take heart. To relieve you of your agony, presenting Lean Heal - a tasty syrup that works wonders.
Lean Heal regulates body fluids and reduces excess fat in the system. Also it improves the haemoglobin content in the blood. Try it. Stay lean and healthy.
100% natural.
An ayurvedic formula with no side effects
Lean Heal
The fat buster
FORMULA
EFFECTIVE AGAINST BODY FAT
LEAN HEAL
A Product of Heal Ayurveda Pharmacy Limited
Available at select medical outlets.
Visit us at : http://www.avpayurveda.org/avp/products.com
For more information : Tel. - 011-5785687, 022-3420665, 033-2488140.
Where healing is a ritual and nurturing life a tradition



భారతదేశంలో మొదటిసారి పెట్‌బాటిల్స్‌లో సోడా లభ్యం
మురగల తరగల....
SRICO
పెట్ సోడా
మినరల్ వాటర్‌తో తయారీ
HIGHLY CARBONATED
FIRST PET SODA IN INDIA
SRICO SODA
MINERAL WATER
గాజు బాటిల్స్‌తో ఉండే ఇబ్బందులేమి లేవు
డిపాజిట్ కట్టనక్కరలేదు.
బాటిల్ తిరిగివ్వపనిలేదు
ఎప్పుడైనా, ఎక్కడికైనా తీసుకెళ్లే సౌలభ్యం
కావలసినంత సోడా వాడుకొనే వీలు.
పైగా ఎంతో డబ్బు ఆదా.
Manufactured and Marketed by
SRICO FOODS & BEVERAGES (Pvt) Ltd.,
'SRICO HOUSE' Yousufguda Main Road, Hyderabad-73
Ph : 3740309, 3745187
SRICO మినరల్ వాటర్ 250 మి.లీ, 600 మి.లీ, 1 లీ., 1.5 లీ., డిస్పెన్సర్స్ మరియు బల్క్

'మోహనాంగరారా' పాడుతూ వుంటే తల్లీ కొడుకుల్లా తెరపై కనబడుతున్న వారినీ (శాంతకుమారీ, ఎ. నాగేశ్వరరావు) ప్రేయసీ ప్రియులుగా భావించగలిగారు ఆనాటి ప్రేక్షకులు..

ఆ రోజుల్లో సినిమాల్లో దాదాపు అందరూ పాడేవారే అని ముందే తెలుసుకొన్నాము. పాట వచ్చిన వారికే కాదు. పెద్దగా రానివారికీ పెద్ద హిట్లు ఉండేవి. కారణం వారితో పాడించే వారి శ్రద్ధ. పాడే వారి శ్రమ. అంతేకాదు ఆ కంఠం ఎంత తిరగగలదో గ్రహించి ఆ మాత్రమే తిరిగే వరస ఏర్పాటు చేయడం వారి విధి నిర్వహణలో ఒక భాగంగా భావించేవారు.

"గుణసుందరి కథ" (1949) శాంతకుమారీ మాలతీ పాడిన రెండు ప్రేమగీతాలు 'కలకలా ఆ కోకిలేమో' (జుగ్ను, 1947లో రోషనారా బేగం పాడిన 'దేశ్‌కే పురుకైఫ్ వరస) చక్కని దొరవేలే చందమామా' వింటేమెత్తదనానికీ ముతకదనానికీ ఉండే తేడా తెలుస్తుంది.

స్వంతంగా రాగిణీ సంస్థ స్థాపించి కొన్ని చిత్రాలు తెలుగు తమిళాలలో తీసినా అందులో ఒకటే ఆమె స్వరసంపదను పూర్తిగా ప్రదర్శించే అవకాశం యిచ్చింది. ఆ "భక్తజనా" (అరవం, 1948) విజయం అంతంత మాత్రమే.

మళ్లీ ఆమె పాటలకు ప్రజాదరణ లభించింది "శ్రీవేంకటేశ్వర మహత్యం" (1960)లోని వాత్సల్య రాగానికీ (చిరు చిరునగవుల చిందే తండ్రి) భక్తి భావానికి (గోపాలా నందగోపాలా). ఒక విచిత్రమేమిటంటే యీ చిత్రం తమిళంలోనికి అనువదింపబడింది "శ్రీనివాస కళ్యాణం"గా. అందులో పాటలు పాడింది పి. లీల అయితే హిందీ డబ్బింగ్ "భగవాన్ బాలాజీ"లో శాంతకుమారే స్వచ్ఛమైన ఉచ్చారణతో పాడటం!

తరువాత పాటలు 'సిరిసంపదలు' (1962) ప్రాణమిత్రులు' (1967) చిత్రాలలో వున్నా వాటికి రావలసిన రాణింపు రాలేదు.

వాంపు వేషం (సారంగధర, 1937) బ్రహ్మ రాక్షసి వేషం (ప్రేమనగర్, 1971) మూతి విరుపు వేషం (అర్థాంగి, 1955) వేయడం తక్కువే. సంగీతంలో ఆమె యొక్క ప్రపంచం సినిమా ప్రపంచమే కాదు స్వంత సంస్థా సరిగా ఉపయోగించుకోలేకపోయినా శాంతకుమారికి సంగీతంపై నుండే మక్కువ ఎక్కువయిందేగాని తగ్గలేదు. పదిహేనేళ్ల క్రితం మద్రాసులో పి. పుల్లయ్య గారికి సన్మానం చేస్తూ వేదికపైకి పిలవగా వెనుక లీలగా మోహనంగా శాంతకుమారి పాట 'మోహనాంగా రారా' వినబడటం ఆయనా ఆమె యిద్దరూ సిగ్గుపడటం దగ్గరివారు గమనించి సంతోషించారు. ఇలా మీరే వేయించారా అని అడిగితే 'రామ రామ నాకేం తెలియదండీ' అని అన్నారు శాంతకుమారి. ఒకటి మాత్రం నిజం. రెండేళ్ల క్రిందటి వరకూ తమింటి దగ్గరే వున్నా తమ చిరకాలపు అభిమాని లీలా బి. డి. ప్రియకు సంగీత పాఠాలు చెప్పడం, తాను చేసికొన్న పాటలు నేర్పడం. అంతేకాదు. మరొక అభిమాని కోరికపై బి.డి. ప్రియకు 'కల కలా ఆ కోకిలేమో' పాటా అభినయం రెండూ నేర్పారు. ప్రతి ఏటా శాంతకుమారి పుట్టిన దినం మే 17న యిద్దరభిమానులూ కలిసి వారింట్లో నృత్యోపహారంతో అలరించడం రివాజు. సంగీతాభిమానులమీద యిప్పటికీ ఆమె అభిమానం అంతటిది.

పి.కృష్ణవేణి

ఒక పన్నెండేళ్ల పిల్ల ముమ్మూర్తులను పాపడిగా చేసి పాలిచ్చి ఒళ్లో లాలించిన వేషంతో (సతీ అనసూయ ధ్రువ, 1936) చిత్ర రంగ ప్రవేశం చేసింది. 15 చిత్రాలలో హీరోయిన్ వేసింది. నిర్మాత, స్టూడియో అధినేత దర్శకుడూ అయిన మీర్జాపూర్ రాజా వారిని వరించింది. ఒక చిత్రంలో మణికట్టుల వరకూ జాకెట్టు వేసుకొని వాంప్ వేషం వేసింది. (తిరుగుబాటు, పీట్టుకారి, తమిళం)

నిర్మాతగా మారి స్వాతంత్ర్య సమరం గురించి మొట్టమొదటి తెలుగు చిత్రం (మనదేశం 1948) నిర్మించింది. ఈ చిత్రంలో ఘంటసాలనూ "దాంపత్యం" (1957)తో రమేశ్ నాయుడినీ సంగీత దర్శకులను చేసింది. "గొల్లభామ" "కీలుగుఱ్ఱం" (1948)లలో వాంప్‌కి కంఠం అరువిచ్చి అంజలీదేవి అప్సర నాట్యానికి అందంగా జత కలిపింది. తెలుగు సినిమాలలో స్త్రీలు పాడిన పద్యాలకొక తలమానికంగా 'భూపతి జంపితిన్' (గొల్లభామ, 1947) నిలిపింది. తనకంటే పదహారేళ్ల పెద్దయిన హీరో ఎస్.పి. లక్ష్మణస్వామితో తన 16 ఏట నటించి (కచదేవయాని, 1938) 'కచా కచా' అని తపించి తన పాత్రను ఒప్పించింది. తెలుగులోనే కాక తమిళ కన్నడ భాషల్లో విజయవంతమైన చిత్రాలు నిర్మించింది. "గొల్లభామ" "కామవల్లి" (తమిళం, 1948) చిత్రాలలో చక్కగా నాట్యం చేసింది. తన కంఠంలో తియ్యదనం తగ్గిందనుకొనగానే తనకు బాలసరస్వతితో నేపథ్యం పాడించుకొంది (సాహసం, 1952). విజయకుమార్‌ని హీరోగా (దాంపత్యం) పరిచయం చేసింది.

సినిమాలలో నటించడం మానుకొన్నాక 'సక్కుబాయి' నాటకంతో ఆంధ్రదేశం పర్యటించింది. "లేడీ డాక్టర్" "గుడ్ ఈవినింగ్" చిత్రాలు ఆదిలోనే ఆగిపోయినవి కాని అవే పూర్తయి ఉంటే మొదటి ఫెమినిస్ట్ చిత్రాలయేవవి.

ఇదంతా చేసింది కృష్ణవేణి.

తియ్యదనం, సౌకుమార్యం సుడులవలీలగా తిరిగే లాలిత్యం ఆమె కంఠంలో ప్రత్యేకతలు. దేవయానిగా 'ప్రేమ మహిమగన' పాడుతూ మధ్య చెప్పిన సంభాషణలు వింటే (యీ ప్రింటు నేషనల్ ఫిల్మ్ ఆర్కైవ్స్‌లో ఉంది; ఆ సంభాషణలు రికార్డు మీదా ఉన్నవి) ఆమె నటనలో ఉచ్చారణ ఒక భాగమనీ, ఆ ఉచ్చారణలో సూటిదనం ఒక గుణమనీ, యిట్టే తెలుస్తుంది. "గొల్లభామ"లో హీరోయిన్ పాటలు నాయికకు మడిగా వాంప్‌కి 'హాయినిడగా ఋతుశోభ' తడితడిగా పాడింది.


"మనదేశం"లో ఎం.ఎస్. రామారావుతో పాడిన రెండు పాటలూ మంచివే. 'చలో చలో రాజా', 'ఏమిటో యీ అనుబంధం ఎందుకో యీ సంబంధం' కాని రెండవది తెలుగు చిత్రాల్లో చిరస్థాయిగా నిలవగలిగే స్తోమతున్న యిరవై డ్యూయెట్లలో ఒకటి.

"లక్ష్మమ్మ" "పేరంటాలు" (1951) తను పాడిన పాటలు హిట్టవలేదు. నిజమే దానికి కారణం ఆయా పాత్రల విషాదచ్ఛాయలు ఆ పాటల్లో ఆమె అంత ప్రస్ఫుటంగా వెలిబుచ్చడమే.

దర్శకత్వం, సంగీత దర్శకత్వం యీమె చేయని మాట నిజమే. అంత మాత్రాన ఆమె బహుముఖ ప్రజ్ఞకులోటేం లేదు, రాదు.

ఎస్. వరలక్ష్మి

బంగారానికి మెత్తదనం పరిమళం రెండూ తోడయితే ఏమవుతుంది? ఎస్. వరలక్ష్మి



సి. కృష్ణవేణి

కంఠమవుతుంది! మగతనం ధ్వనించని నిండుదనం గాంభీర్యం ఆమె పాటకు పెట్టని సొమ్ములు. ఆమె తలచుకొంటే పలకని సంగతి లేదు. ఆమె ఆధారషడ్జమం పాడితే ఒళ్లు పులకరిస్తుంది తారస్థాయినందుకొంటే తనువు ఏ గంధర్వ లోకాలలోనో విహరిస్తుంది.

ఆమె మొదటి మూడు చిత్రాలలో (బాల యోగిని, 1936, సేవాసదన్, తమిళం, 1938, రైతుబిడ్డ 1939) బాలనటిగా కనిపించింది. ఒకటో అరో పాడింది. 'నేనూ పాడగల'నని చెప్పినది 'ఇల్లాలు' (1940)లో 'కోయిలొకసారొచ్చి కూసిపోయిం'దనే పాశ్చాత్య వరవడి పాటతో. "పల్నాటి యుద్ధం" (1947)లో మల్లాది గంధాలకృతమైన 'చందమామ ఓ చందమామా' 'ఈ కుహు రాతిరి' పాడి యిది విరహగీతాలకు నిర్వచనమనిపించింది. "బాలరాజు" (1948)లో 'తేలియాడుము హాయి'తో జావళికి కొత్త దుస్తులు తొడిగింది. 'ఎవరినే' అని అడుగుతూ 'స్వరవగలా ఎస్వరలక్ష్మినే' అని తెలుగు దేశానికి తెలియజెప్పింది.

కర్ణాటక సంగీతం శాస్త్రీయంగా నేర్చినదేమో 'పతి రూపమునీయరయా' (బాలరాజు) రాగమాలికను, 'నమ్మితినే జననీ' (సతీ సావిత్రి, 1957) సంగీతం నేర్చే పాటను 'నంద గోపాలుడే తనవాడయితే' (శ్రీకృష్ణ తులాభారం, 1955) వీణ పాటను తరువాత వారికి మార్గదర్శకంగా, శ్రోతలకు శ్రుతిపేయంగా పాడింది.

'మీరజాలగలడా' ఆమె పాడిన తీరు అద్వితీయం. రికార్డులపై ఆ పాట స్థానం నరసింహరావు, కపిలవాయి రామనాథశాస్త్రి పాడగా విన్నాను. స్టేజిమీద టి.జి. కమల అనబడే కమలాచంద్రబాబు, సినీనటి జమున పాడటం కన్నాను. తెరమీదనే పి. సుశీల, కొద్దిమార్పుతో ఎస్. జానకి నేపథ్యంతో జముననూ జయలలితనూ చూశాను. జానకి పాటలో మెరుపు మెలికలున్నాయి. సుశీల పాటలో మాధుర్యం, కమల సాధనలో ధీరత్వం. జమునలో ఉత్సాహం, రామనాథశాస్త్రిలో సంగీత సామర్థ్యం బుజ్జగిస్తాయి బుదిరిస్తాయి. ఈ పాట తమది చేసుకొన్న స్థానం స్థానే సత్య, ముఖ్యంగా 'వై' దర్భికి అన్నచోట వెక్కిరింపుతో సహా సాక్షాత్కరిస్తుంది.



ఒక్క ఎస్. వరలక్ష్మి పాటలోనే యివన్నీ కలిసి కట్టుగా వుంటాయి. ఈ సినిమాలో ఆమె పాడిన ఏపాటా రికార్డుకెక్కకపోవడం, ఆ సినిమా యిప్పుడు దొరకకపోవడం దురదృష్టం.

ఎవరూ పట్టించుకోని 'వీరభాస్కరుడు' (1959)లో పి.బి. శ్రీనివాస్‌తో కలిసి 'ఇలాగే సుఖాల', "వీరపాండ్య కట్టబ్రహ్మన్న" (1959)లో బి. గోపాలంతో కలిసి 'విజయ వరదాయక ప్రభో' ప్రణయాగమాన్ని ప్రళయాగమాన్నీ సూచించే పాటలు.

"మహామంత్రి తిమ్మరుసు" (1962) మా గొప్పపాటలు 'లీలాకృష్ణ', 'తిరుమల తిరుపతి వెంకటేశ్వరా' (సుశీలతో). ఈ సినిమా యీ పాటలు మనకందుబాటులో ఉండటం మనం చేసికొన్న పుణ్యం. రెండవదానిలో స్వరఝరి ఆ కోవ పాటలలో గోవర్ధనగిరి.

హీరోయిన్‌గా పలు రసాలొప్పించిన వేషానికీ, చక్కని పాటలకూ పద్యాలకూ దండకానికీ తావిచ్చిన ఆఖరి చిత్రం విజయావారి "సత్య హరిశ్చంద్ర" (1965). ఇది నాటకంలా కాకుండా సినిమాలా ఉండటమే యీ చిత్రం నేరం. అదే దాని అపజయానికి కారణం. దాని తరువాత ఒకటో అరో డబ్బింగ్ చిత్రాలలో పాడినా అవి ఎస్. వరలక్ష్మి పాట అని చెప్పుకొనే స్థాయిలో లేవు.


ఈమె పాడిన మూడు ప్రైవేటు పాటలూ విలక్షణమైనవి. 'కనవోయి వసంతము రేయి', 'నవ వసంత', ఎస్. రాజేశ్వరరావుతో కలిపి 'ఆనందమే లేదా'. అన్నట్టు వసుంధరా వారి "బాల నాగమ్మ" (1942)లో వీరిద్దరూ హీరో హీరోయిన్లుగా పాడిన డ్యూయెట్లూ ఉన్నాయ్!

ఎన్నో తమిళ చిత్రాలలో నటించింది, పాడింది. "భగవాన్ బాలాజీ" లో 'శ్రీదేవిని నీదుదేవేరిని' పాటను హిందీలో 'శ్రీదేవి హమ్ తేరి అర్ధాంగిణి' అని నిబ్బరంగా ఆలపించింది.

ఇటువంటి గాయని పాత పాటల కేసెట్టుకు మనం నోచుకోలేదు!

టి. సూర్యకుమారి

కొలిస్తే ఆ కొలనిదొపరినే కొలవాలి. జాతీయ గీతాలు పాడితే టి. సూర్యకుమారే పాడాలి. దీనికి తిరుగులేదు. ఆమె నటించిన పధ్నాలుగు చిత్రాలలో రెండు హిందీ (వతన్, 1954, ఉడన్ ఖటోలా, 1955 వీటిలో తను పాడలేదు); మూడు అరవం (విప్రనారాయణ, 1937, కటకం, 1947, సంసారనౌక, 1948); ఒకటి కన్నడం (భారతి, 1949) మిగతా తెలుగు చిత్రాలన్నిటిలో పాటల వేషాలే. ఆమె చివరి చిత్రం "రామదాసు" (1964) కోసం ఆమెతో తానీషా భార్యగా పాడిన పాట రికార్డు చేశారుగాని షూట్ చేయలేదు.


టంగుటూరి సూర్యకుమారి

కాంగ్రెసు సభలలో టంగుటూరి ప్రకాశం (వారి సోదరుని కుమార్తె యీమె) గారితో వెళ్లి జాతీయగీతాలు పాడి తెచ్చుకొన్న పేరు విని ఆమె మొదటి చిత్రానికి బుక్ చేశారు. పెద్ద వేషమేంకాదు; విప్రనారాయణునితో కలిసి శ్రీరంగని గురించి పాడే ఆశ్రమవాసి.

ఆమె గానకళానైపుణ్యం సాధించిన వేషాలన్నీ హీరో చెల్లెల్లాంటివే. నాలుగు పాటలూ, ఆరు సీన్లూ. ఆ నాలుగు స్థంభాలమధ్యనుంచీ తన పాట కొంత ఆకర్షించింది "రైతు బిడ్డ" (1939)లో. సంగీతమయమైన సాంఘికం విజయవంతమైన వాహినీ చిత్రంలో ఒకప్రక్క బెజవాడ రాజరత్నం తక్కుతూ తారుతూ పాడిన పాటలూ రెండోప్రక్క సూర్యకుమారి ఊగుతూ ఊగిస్తూ పాడినవీ. 'వెండికంచాలలో 'వేడిబువ్వుందోయి' పాట మాండ్ రాగానికి మరపురాని నిర్వచనం. అందులో మాటలు (రికార్డులోనూ ఉన్నవి; లక్ష్మి! ఈలాంటి వెన్నెల్లోనే అన్నయ్యా నేనూ అన్నంతినేవాళ్లం. అంతా తనే తినేస్తున్నాడని గిల్లి వేసేదాన్ని. మళ్లీ ఆ రోజులొస్తాయా! గిరులెక్కి తరులెక్కి తిరిగి చూసేవేళా... లక్ష్మి అన్నయ్య పూర్తిగా మారిపోయుండడూ! ఓ పెద్ద దొరగారయ్యుంటాడు అబ్బ. ఆ చందమామ ఏమయినా కదులుతున్నాడేమో చూడు. తెల్లారితేనేగాని రైలురాదు... కొండెక్కి పోవోయి, కురువేరు తేవోయి...) చిన్ననాటి జ్ఞాపకాలకు

చిరుతీపి గురుతులు. అశోక బాష్పాలు.

సూర్యకుమారి ముక్కుతో పాడేదనేవారు కొందరా రోజుల్లో. చక్కనమ్మ చిక్కినా అందమే అన్నట్లు అలాంటి కంఠం ముక్కినా అందమే. లేకపోతే హీరో నాగయ్యకు "దేవత"లో ఒకటి ముక్కాలు పాటలూ, సూర్యకుమారి కారూ, రాజరత్నానికి నాలుగూ ఎందుకిస్తారు?

సినిమాల్లో జాతీయ గీతాలనిపించే పాటలు ఆమె పాడకపోలేదు. "మహాత్మా గాంధీ" (1940) అన్న డాక్యుమెంటరీలో "నీవే ధన్యుడవోయీ గాంధీ" 'పాడవేరాటమా' అని రెండు పాటలు రికార్డుగా వచ్చాయి. అయితే యివి అందులో ఆమెపై చిత్రీకరించారా నేపథ్యగీతాలుగా వాడుకున్నారా తేలని విషయం. దీనికై కన్నాంబా ఒక పాట పాడింది.

తను నాయిక వేషం ధరించిన ఒకేఒక తెలుగు చిత్రం "మరదలు పిల్ల" (1951)లో 'నేడు నాటిన మొలక' అంటూ కందా మోహన్ బాబుని లాలిస్తూ లాలపోస్తూ పాడిన పాటా ఒక విధంగా జాతీయగీతమే. ఈ చిత్రానికి సంగీత దర్శకులుగా వి. నాగయ్య, టి. సూర్యకుమారి అని వేశారు. తమిళచిత్రం "సంసారనౌక"(1948)లో 'రఘుపతి రాఘవ రాజారాం వైష్ణవ జనతో' ఉన్నవి. వీటికీ గాంధీజీకి ఉన్న సంబంధంతో యీ పాటలూ – నిజానికి భక్తి గీతాలయినా, మొదటిది రాముని నామావళి (ఒక చదువుకున్న వ్యక్తను కొన్నట్లు యిది నరసింహమెహతా రచనకాదు. 'వైష్ణవజనతో' అతనిదే). రెండవది గుజరాతీ భక్తిగీతం – జాతీయ గీతాలుగానే చలామణీ అయినవి. కన్నడ చిత్రం "భారతి" లోనూ రెండు జాతీయ గీతాల్లాంటివి ఉన్నట్లు ఆమె సరసన నాయకునిగా నటించిన ఎం.వి. కృష్ణస్వామి అన్నారు. అన్నట్లు "భాగ్యలక్ష్మి" (1943)లో ఒకటున్నది, 'వారే ధన్యులుకారా' అన్నది. ప్రైవేటు రికార్డులుగా యీమె అష్టపదులు (ధీరసమీరే', నిందతి చందన), భావగీతాలూ, భక్తిగీతాలూ, జానపదగీతాలూ, తత్వాలు, ప్రేమపాటలూ, విరహగీతాలూ పాడినా ఆమెజాతీయ గీతాలకు వచ్చిన పరపతి మరి దేనికీ రాలేదు. దీనికి కారణం ఆ నేషనల్ సాంగ్స్‌లో చెలరేగిన విప్లవ భావాలూ, సమైక్యతా రాగమూ, దేశభక్తీ ఆమెనంతగా కదిలించి ఉండాలి. దీనికొక్క పాటను పేర్కొంటే చాలు 'మా తెలుగుతల్లికీ మల్లెపూదండా', రచయిత శంకరంబాడి సుందరాచారి వ్రాసింది 'అమరావతీ గుహలనే. అమరావతిలో గుహలు లేకపోవచ్చు. అది వేరే సంగతి. వాస్తవానికి విరుద్ధమని దాన్ని మార్చే హక్కు ఎవరికీ లేదు. దీనికి వరస చేసింది సరస్వతీ స్టోర్స్ ఆస్థాన సంగీత దర్శకుడు (చాలాకాలం అంటే 'జీవితం', 1949, సంఘం 1954 వదిన, 1955,ఎ.వి.ఎం. స్టూడియోస్‌కి కూడా). ఈ వరసే సుంత మార్చి పెండ్యాల సుశీలచేత అదే పాట పాతికేళ్ల తరువాత తిరిగి ప్రైవేటుపాటగా పాడించారు.

సినిమాల్లో మాత్రం సూర్యకుమారి కాంతులీనే దినదిన కనకంలా మ్రోగింది కృష్ణునిపై పాటలతోనే. మొదట "దీనబంధు" (1942) : 'మురళీ మోహనా', 'రావా గోవర్ధన గిరిధారీ', 'మురళీ మురళీ మోహన మురళీ, ఎంతవేడుక' (సుందరాచారి రచనలే చాలమట్టుకు). ఎన్నిసార్లు విన్నా వినాలనిపించే పాటలు. చిత్రం మూణ్నాళ్ల ముచ్చటయినా అయిదేళ్ల పాటు ఆ రికార్డులనమ్మించిన పాటలు.

ఆ తరువాత "కృష్ణప్రేమ" (1943) నారదవేషంలో మరో వెన్నెల వెల్లువ. చెవ్వుల పండుగ. భక్తీ–రక్తీ, వలపూ–వాత్సల్యమూ, అలుకా–కులుకూ పడుగు పేకలుగా నేయబడిన స్వర పీతాంబరాలు. ఇందులో పాడిన తక్కిన వారలూ తక్కువవారేం కారు. శాంతకుమారి, భానుమతి, అద్దంకి శ్రీరామమూర్తి, గాలి వెంకటేశ్వరరావు, కాని నారదగీతాలు మాత్రం నవపారిజాతాలే. వసి వాడక వాసన వీడక నిత్యం అలరించే వనమాలలే. వెన్నముద్దలే. ఉట్టిదించిన గట్టి పెరుగులే. తెలిసినవారు మనసులో వేసుకొనిచూడండి. 'నీ సరిదేవత లేరీ', 'రేపే వస్తాడంట గోపాలుడూ', 'రారాద ఆటలాడి పోరాద', 'నీ మహిమ తెలియ తరమా', 'గోపాలుడే'. ఇవన్నీ ఒక యెత్తు. 'కొంచెము తలపై పింఛము కదలిన పంచభూతములు ప్రపంచమంతా సంచలించునని సజ్జనులందు' రన్న 'జేజేలయ్యా' పాటొకయెత్తు.

అది పాట కాదు ప్రమోద ప్రవాహం. అది సంగీతం కాదు సమ్మోహనాస్త్రం. అది శాస్త్రంకాదు, శాసనం. ఇలాంటి పాటలిలాగే ఉండాలి. ఇలానే పాడాలి. సరిగ్గా నలభై యేళ్ల క్రితం హైదరాబాదునుంచి విజయవాడ జీపుమీద వస్తూ దారిలో ఒక చింకి టెంటుహాలులో "కృష్ణప్రేమ" వేస్తున్నారని మధ్యాహ్నం మూడుగంటల మండుటెండలో గమనించి, అప్పటికప్పుడు అక్కడ మజిలీవేసి ఏడుగంటలకు ప్రారంభమై సింగిల్ ప్రొజెక్టర్‌తో పదకొండున్నర వరకు సాగిన ఆ సంగీత సభను నెమరువేసుకొంటూ మిగతారాత్రి శివరాత్రిగా సుఖజాగరం జేయడం యీ అరవై తొమ్మిదేళ్ల సినిమా వీక్షణంలో ఒక దివ్యమైన క్షణం. చెదారమూ చెవాకులూ విన్న యీ చెవుపాపాన్ని త్రుటిలో దూరం చేసిన మందాకిని కెరటం.

పి. భానుమతి

కేవలం పాటలు పాడే అభినేత్రిగానే భానుమతిని పరిగణించడం కష్టం. శ్రీ లలితదయవల్ల ఆమెకు లభించిన లలితకళలన్నీ ఆమె వేసే పాత్రను చుట్టుకొంటాయి. ఆ పాత్ర ప్రభావం పాట పంక్తి పంక్తినీ చిమచిమలాడిస్తుంది. అంతేకాదు. ఆ పాత్రలో భానుమతి చేతలూ తలపోతలూ అన్నీ యిమడక ఆపాత్రే భానుమతీకాయప్రవేశం చేస్తుంది. దీని ప్రభావమూ ఆ పాటపై పడుతుంది. రాగాలపై ఆమెకున్న యిష్టాయిష్టాలు, తన పాటలను ఒక పరిధికే పరిమితం చేస్తాయి. ఆమె పాడే తీరులో ఒకొక్క మారు భానుమతి వ్యక్తమైనంతగా ఆ చిత్రంలో పాత్ర సన్నివేశం వ్యక్తం కావు.

అయితే ఒకటి మాత్రం నిజం. జిరాఫీ అందుకొన్న ఎత్తు జీబ్రా అందుకోగలదా? రెండూ ఆఫ్రికావాసులే. ఎంత వసంతంలోనైతే మాత్రం కోయిల గానం కాకివలనౌతుందా? రెండూ పక్షులే. జీవనది పారినంత కొండవాగు పారునా! అనంత వాహినొకటైతే అరగంట వరద మరొకదానిది.

1939లో (వరవిక్రయం)తో మొదలైన కళా జీవితం 60 యేళ్లుగా సాగితే ఒడిదుడుకులుంటే ఉండవచ్చుగాక -జీవనది అనక ఏమనగలం?

ఇందరు గాయకులనెరిగి ఉన్నాను నేను. మొదటి స్థానం యింకెందులోనైనా యింకెవరికైనా యివ్వవచ్చు గాని బద్ధకంలో మాత్రం భానుమతిదే మొదటి బహుమతి. తన నాన్నగారి హయాములో ఏం కృషి చేసిందో తెలియదుకాని


భానుమతి

147

గత యాభై ఏళ్లలో తంబురా పట్టుకొనో వేరే శృతి పెట్టుకునో పట్టుమని పది గంటలయినా గాత్రసాధన చేసిందా? రెండుజెళ్లసీత వేషాలిప్పుడు వేయనక్కరలేదు. సీతాకోకచిలకలా ఎగరనక్కరలేదు. తన పాటకోసం తను సినిమాలు తీయనక్కరలేదు. కాని సంవత్సరానికొక పాట చొప్పున గొంతు వంచి యిప్పటివరకూ పాడివుంటే యాభై పాటలయ్యేవి కాదా! వాస్తవానికి ఆమె పాడిన ప్రైవేటు పాటలు పదికి లోపు. చిన్నతనాన రెండు, రజనితో రెండు, సంగీతాకి పురందరభజనలు ఆరు.

ఆమెకున్న అభిమానులు అపారము. వారికామెపై వున్న ఆరాధనా అపారమే. వారిని సంతోషపెడదామని ఎప్పుడైనా ఆలోచించిందా?

ఆమెకంటే తియ్యగా పాడేవారున్నారు. ఆమెకంటే శాస్త్రం తెలిసినవారున్నారు. ఆమెకంటే మంద్రస్థాయిలోనూ, తారస్థాయిలోనూ తారట్లాడగలిగేవారూ ఉన్నారు. కాని యీమెకున్న పాకం వేరెవ్వరికున్నది? ఈమె వేసినట్లు మడత సంగతులు మరెవ్వరు వేయగలరు? (మడత సంగతమంటే 'చిలిపీ చిన్నారులోయ్'లో 'న్నా' మీద పడినదీ, 'ఎందుకే నీకింత' పాడిన తరువాత 'జలజా' అన్న పిలుపులో రెండవ 'జా'కు పాడినదీ). ఆనందభైరవి వంటి నింపాది రాగం, 'మంచిదినము' వంటి తూలే లయగల్గిన పదం ఆమె పాడినట్లు సాహిత్యం స్పష్టం చేస్తూ నాట్యాభినయాలకు వ్రాసిన తాళనియంత్రణ కంఠంలోని ఒదుగులతో సొగసుగా సూచిస్తూ ఎందరు పాడగలిగేరు?

'ఇన్నాళ్ల చెరసాల' యీజామికైనా తీరిందన్న తృప్తిని సంభోగ శృంగారాల సడికి తావీయక ఎందరు మనసున మల్లెల మాలలూగించగలరు?

ఇవన్నీ భానుమతే చేసిందా వెనుక ఎంతటి ఉద్దండులు లేరనేవారికి ఒకే జవాబు. సినిమాలో ఏది సిద్ధించినా మంచీ చెడూ వీటి వెనుక ఎందరో ఉంటారు. కాని అది రాణింపుకి వచ్చేది ఒకరిద్వారానే. "విప్రనారాయణ"లో తొండరడిప్పొడి ఆళ్వారు పాత్ర నిర్వహణలో నాగేశ్వరరావు వెనుక సముద్రాల, రామకృష్ణారావు, ఎస్. రాజేశ్వరరావు, ఎ.ఎం.రాజా, ఎం.ఎ. రహ్మాన్ లేరా?

మొదటి చిత్రం "వరవిక్రయం"లో పాటలు ఆనాడు ప్రేక్షకులు మెచ్చుకొన్నమాట నిజం. కాని యీ రోజవీ, "మాలతీమాధవం"(1940) లోనివీ వింటే నాసికాభూషణి రాగమే వినిపిస్తుంది. ఎటువంటి ప్రత్యేకతా కనిపించదు. "ధర్మపత్ని" (1940) మూడవ చిత్రమే అయినా అందు పాటలూ మంచివి 'అనురాగము లేక ఆనందము ప్రాప్తించునా, 'నిలునిలుమా నీలవర్ణా!' పాడటమూ సమర్థవంతంగా ఉంటుంది. అక్కడనుంచీ మేలురకానివి భానుమతి వలన మేల్తరమయినవని ఎన్నో పాటల్లో తెలుస్తూనే ఉంటుంది. ఎంతో కొంత పాత్ర ప్రతిబింబించే పాటలు "గరుడ గర్వభంగం"(1943)లో, "కృష్ణప్రేమ"(1943)లో "తాశీల్దారు'(1944)లో ఉన్నవి.

"గృహప్రవేశం" (1946) నటనా పాటలూ తళతళ మెరిసే అద్దం. టాలెంటు ఉంది కాని యితరుల చెప్పుచేతలలోనే ఉంది. ఎక్కడా భానుమతి వ్యక్తి తొంగిచూడదు. "రత్నమాల" (1947)లో 'మదనా' అంటూ మల్లాది మాటలలో మన్మథుడిని స్వాగతించినా, 'ఆనందదాయినీ' అంటూ పూర్వి కల్యాణిలో దేవిని ఆరాధించినా పాటా పాడటమూ సమతూకంలో సాగుతాయి.

"మల్లీశ్వరి" (1951) పాటలగురించి తెలుగువారికి చెప్పనక్కరలేదు. కాని కారాగృహంలో కటకటాల వెనుక చిన్ననాటినుంచి ప్రేయసీప్రియులైన మల్లినాగరాజు రేపు మృత్యువు వాత పడనున్నామనే ఎరికతో ఉండగా 'ఓబావా నాబావా' పాడటంలో పాత్రే వినిపిస్తుంది. చూసేవారి కళ్లలో ఒక చెంప కన్నీరు మరోచెంప ఆనందబాష్పాలూ కార్పిస్తుంది.

భానుమతి ఒక కన్నడ చిత్రం "నల దమయంతి" (1957)లోనూ ఎన్నో తెలుగు అరవం చిత్రాలలోనూ, కొన్ని హిందీ చిత్రాలలోనూ నటించింది. మూడు నాలుగు చిత్రాలలో తప్ప అన్నిటిలోనూ కనీసమొక పాటయినా పాడింది. తన స్వంత చిత్రమైన "వరుడు కావాలి" (1957)లో వేర్వేరు భాషలలో అరవం, కన్నడం, మలయాళం, సింహళం– పాడింది. మొదటి మూడు భాషల్లోనూ హిందీలోను రెండేసి పంక్తులు "అపూర్వ సహోదరులు" (1950)లోనూ ఉన్నవి.

వేయాలనుకొని కొంత పని జరిగాక మానివేసిన వేషాలు "లక్ష్మమ్మ"లో, "చెంచులక్ష్మి" లో హీరోయిన్. "పతియే ప్రత్యక్ష దైవం"లో నాగరాణి. ఇందులో రెండు మూడు చిత్రాలకు పాటలుకూడా రికార్డయినవి. అవే ఇప్పుడు దొరికితేనా!

పాత్రకాక భానుమతే ధ్వనించిన పాటలలోకూడా మణిపూసలు లేకపోలేదు. "దివ్యప్రేమ" (ప్రేమ, 1952) దివ్యమైన ప్రేమకు నిర్వచనం. ఆ కొండపిల్ల తక్కిన పాటల్లో కనిపించని 'సాఫిస్టికేషన్' యిందులో వినిపిస్తుంది. అలాంటి రసగుళికే 'నీతిలేని లోకమా.' హార్మోనియంపై వాయిస్తే పదకొండూ స్వరాలూ ఉపయోగించవలసిన పాట సునాయాసంగా ఒలింపిక్ జిమ్నాస్ట్‌లాగా ఎక్కిదిగేస్తుంది భానుమతి.

"వరుడు కావాలి"(1957) 'ది ఫేబ్యులస్ సినోరిటా' (1957) అన్న మెక్సికన్ చిత్రాన్ని అలవోకగా అనుసరించింది, మాతృకలో ఒక వరసను "పాట"గా మలచింది. పెళ్లిచూపులకు చూడవచ్చినవాడు కొత్తరకం ఏదైనా కావాలంటాడు. దానికి జవాబుగా పాడే యీ పాటలో వెక్కిరింత కనిపించదు పిచ్చాసుపత్రి వినిపిస్తుంది. ఒకవేళ అది హాస్యంగా చెల్లిపోతే అది భానుమతి చెయిదమే కాని మరొకటి కాదు. భానుమతే హాస్యం సున్నితంగా చేయాలనుకొంటే ఎలా దివిటీలనే (జగ్గయ్య, అరవంలో శివాజీ) దిగదుడుపు చేయగలదో ఆ సినిమాలోని పోలీసుస్టేషన్ దృశ్యం తెలుపుతుంది.

"మా చిత్రాలన్నిటిలో త్యాగరాజ కీర్తనలో దీక్షితార్ కృతులో క్షేత్రయ పదాలో, జయదేవాష్టపదులో ఉండక మాన"వన్న భానుమతి మాటలో ఎంత నిజముంది? నూటికి తొంభై ఎనిమిది పాళ్లు. "రత్నమాల"లోని 'ఆనందదాయినీ' ఏ వాగ్గేయకారుని రచనకు తీసిపోని మల్లాది సి.ఆర్.ఎస్. మణిపూస. 'పక్కల నిలబడి', 'ఏ తావునరా', 'సావిరహే తవదీనా', 'మీనాక్షి మేముదం దేహి' పై కోవకుచెందినవి. శాస్త్రీయ గాయకులకూ మేలుబంతులే. అంతటివే సినిమాకోసం వ్రాయించుకొన్న 'మేలాయె నీవేళ' (శహానాపదం, చింతామణి, 1956) విప్రనారాయణలోని పదమాలిక, 'ఎవడే వాడెవడే', వీటన్నిటికీ శాస్త్రీయ గాయకులు పాడే వరవళ్లున్నాయి. లేకపోలేదు, కాని యీ పునర్నిర్మాణాలు వాటికెందులోనూ తీసిపోవు. 'రారా నాస్వామి రారా' రెండు క్షేత్రయ పదాల మేళవింపు (యిది ఆరేళ్ల తరువాత నాకోరికపై రామకృష్ణగారు రికార్డులిచ్చారు రెండు ముకుందమాల శ్లోకాలతోబాటు) పదం స్వరూపంలో వినబడదు. జావళికి దగ్గరగా ఉంటుంది. కాని హాయిలో – పాటా పసుమర్తి ఆటా (తిల్లానా, తక్కిన పదాలు కాంచీపురం ఎల్లప్ప నిర్మిత నాట్యాలు) – దేనికీ తీసిపోదు.

'నగుమోము' మాత్రం సంప్రదాయానికి దూరంగా వుంటుంది. ఇందులో చేయబడిన మార్పులు, ముఖ్యంగా 'గగనానికి యిలకూ'

అన్నిచోట్లా కొట్టవచ్చినట్లూ తక్కినచోట్ల కొంత తక్కువగానూ ఉండటం సన్నివేశానికి తగినవే అని సర్దుకోవచ్చు. కాని ముందటివానివలె అందరికీ అనుసరణీయాలు అని చెప్పలేము.

భానుమతికి దర్శకులూ సంగీత దర్శకులూ చెప్పి పాడించిన రోజుల్లో వచ్చిన పాటలకు, భానుమతి చెప్పినది చేసిన పాటకు తేడా వుంది. మొదటికోవలోని వైవిధ్యం రెండవదానిలో లేదు. నాక్కావలసిన రాగాలివీ అని భానుమతి నిర్దేశించడంతో పరిధి చిన్నదయింది. 'పిలచిన బిగువటరా' విన్న తరువాతకూడా 'ఎందుకో తెలియని' పిచ్చి ఆనందం కలిగిస్తుంది. – రెండు కాపి రాగమే – నిజం. కాని ఆ మోహన, కల్యాణి, భైరవి, హిందోళం తిరిగి తిరిగి తడవక వేరేరాగాలు –ఎన్ని లేవు? – ఆశ్రయిస్తే యింకెంతటి పాటలుద్భవించేవో! భానుమతికి పాడితే, తిన్నగా, తియ్యగా, సంప్రదాయబద్ధంగా - అపరాధముల - రసాళి, ఎంతనేర్చిన - ఉదయరవిచంద్రిక, ఎందు కౌగలింతురా - ఎలా ఉండేవో ఎంత ధగద్ధగాయమానంగా రూపొందేవో నేనూహించగలను.

ఇంత సంగీతం యింతటి అభిరుచీ ఉన్న భానుమతి తన స్వంత చిత్రాలలో ఎందుకు
150 పాతవరసలు వాడాలీ అన్న ప్రశ్నకు సమాధానం లేదు. రాదు."రత్నమాల"లోని 'నిలువ నీడలేని' వరస అంతకు కొన్నేళ్ల ముందు బాలసరస్వతి యిచ్చిన ప్రైవేటు పాటది (తలుపు తీయునంతలోన) 'చింతామణి' పాటలకు సి. రామచంద్రను అనుకరించే పనేముంది (పున్నమి చకోరినోయి – దేఖోజి బహార్ ఆయీ, రావోయి రావోయి ఓ మాధవ – రాధానాబోలే–ఆజాద్); హేమంత కుమార్‌ని అనుసరించే అవసరమేముంది (తీయని వేణువు); "బాటసారి" పాటలు సినిమా టైటిల్స్‌లో పాటలపుస్తకంలో రికార్డు లేబుల్‌పైనా పేరు వేసిన వేణు చేయలేదు రామకృష్ణ గారు వేణు కాలేజీలో ఉండగా వేణుపైగల్ పాటలు పాడేవాడు అందుకోసం అతనిపేరు వేశారన్నది భానుమతి అభియోగం! వెయ్యి పాటలు చేసిన వేణు గురించి!!) తన కుమారుడు భరణి పాప్ రికార్డులలో ఒక వరస ఎంచి నేనే చేశానన్న 'ఓ బాటసారి' ఏ మాత్రంపాట? ఆ రచనలో తెలుగుభాష తీరు, ఒదుగు, తెన్ను ఏమైనా ఉన్నవా?

అలాగే జి. రామనాధన్ కృతమైన వరసను (ఇన్బం యిన్బం,యిన్బం, మణిమేకలై, 1959) 'నేనే రాధనోయి'కి ఎందుకు వాడాలి? ఆ ఒరిజినల్ ట్యూనే నా చెప్పుచేతల్లో జరిగిందీ అంటే దానికి జవాబులేదు కాని భానుమతి తలపెట్టితే అంతటి వరస చేయలేదా! గలదు. ముమ్మాటికీ. కాని బద్ధకమో!

డైభ్భైయేళ్ల తెనుగుసినిమాలనుంచి డెభ్భై మంచి పాటలనెన్నితే అందులో కనీసం ఏడు పాటలైనా భానుమతివి ఉంటాయి. అదీ ఆమెకు కితాబు. ఆమే బద్ధకించకుండా శ్రమించి ఉంటే ఎన్నుండేవో' ఇదీ ఆమెపై విమర్శ.

తన యుగళ గీతాల కాంతి కొంత తగ్గిన కారణం కొంతకాలం భానుమతి ఘంటసాలతో పాడనని భీష్మించుకోవడమే. మొదట్లో నాగేశ్వరరావుకి రామారావుకి ఎందరో పాడినా రానురాను ఘంటసాల కంఠం వారిదైపోయింది. ఆ తరువాత వీరికి రాజాచేత , పి.బి. శ్రీనివాస్‌చేత పాడించటం ఎందుకు? కాకతాళీయంగా విప్రనారాయణునికి రాజా పాడటం ఒక హంగే అయింది. పాత్రకు తగినందువలన.

బిల్వమంగళునికలాకాదు. 'అందాలు చిందేటి' రామారావుపై వెలతెలా పోయింది. శ్రీనివాస్ పాడిన 'నీటిలోన'కు యీ గతి పట్టకపోవడానికి కారణం తెలివిగా రామకృష్ణగారు చిత్రీకరించిన విధం. రామారావు ముఖం స్పష్టంగా క్లోజప్‌లో కనిపించడం యీ పాటలోచాలా తక్కువ. రామారావుగారు దీని గురించేమనుకొన్నారో ఏమన్నారో తెలియదు కాని నాగేశ్వరరావు "చక్రపాణి" కోసం కొంతా 'విప్రనారాయణ'కు మరింతా ఘంటసాల కావాలని పట్టుబట్టి రామకృష్ణ భానుమతులను కాదనలేక ఊరుకొన్నారు.

తన పాటలు రూపొందటంలో – భరణీచిత్రమైనా కాకపోయినా – భానుమతికున్న స్వాతంత్ర్యం మరొకరికి లభించలేదనే చెప్పాలి. ఇది యింటర్‌ఫియరెన్స్ అయిపోతూ వరసలను తిరగతోడటమూ అయింది. ఇన్స్పిరేషనై గొప్ప పాటలు పుట్టడానికీ కారణమయ్యింది. 'అనురాగం' (1963) ఒక సన్నివేశానికని సచిన్‌దేవ్ బర్మన్ పాతికేళ్ల పూర్వం పాడిన 'ధీరేసే జానాబగియన్‌మే' పాట వరస తీసికొమ్మని సూచించింది. ఆమోదిస్తూ తయారయిన పాట, మాతృకను ఏమాత్రం జ్ఞాపకం తెప్పించని 'సన్నజాజి తీగలోయ్'. అన్నివిధాలా యిది గొప్ప పాటే. "రాణి" (1952, హిందీ)లో ఆమే పాడిన 'రింతింత' వరసను ఒకతమిళ చిత్రంలోనూ (తెలుగు డబ్బింగ్‌లోనూ) ఉడికీఉడకని వార్పుడు చేయటం జరిగింది. ఎందుకు?

పోనుపోను శృతి తగ్గించడం బదులు ఎక్కించడమూ, అలానే ఉంచడమూ కొన్నిపాటల మాధుర్యాన్ని తగ్గించాయి. కాస్త శ్రుతి తగ్గిస్తే 'నీవేరా' (అంతా మనమంచికే, 1972) వినటానికి కొంచెం హితవుగా ఉండేది. అలాగే 'రామనుక్కు మణ్ణన్ ముడి' దాని తెలుగు వర్షనూ (మాంగల్యభాగ్యం, 1972) అపస్వరం పలికిన చోట తిరిగి రికార్డు చేసి వుంటే ఆ అరుణాచలకవి రామనాటక గీతానికి న్యాయం జరిగుండేది.

ఒక్క విషయం చెప్పి ముగించాలి యీ చర్చ. మొదట యింకొక తారను దృష్టిలో పెట్టుకొని "తోడు–నీడ" (1965) కోసం 'అత్త ఒడి పూవు వలె మెత్తనమ్మ' సుశీలచేత రికార్డు చేయించారు. లాలిపాటలు పాడవలసినంత తియ్యగా కమ్మగా పాడింది. తరువాత ఆ వేషానికి భానుమతిని నిర్ణయించి తీరా ఆమెతో పాడించారు. అదే వరస. అదే సాహిత్యం. కాని భానుమతి తెచ్చిన మార్పుతో ఆ పాట స్వరూపమే మారి ఆ సన్నివేశానికొక కొత్త నిండుదనమిచ్చింది. ఈరెండింటికీ తేడా తెలుసుకోవాలంటే ఒరిజినల్ తమిళగీతం, తెలుగులో భానుమతి పాటా వినాలి.

అనుకొంటే అలాటి మేజిక్కులవలీలగా చేయగలదు భానుమతి. 1964కి ముందు అలాంటి స్వర్ణయోగాలెన్నో? ఆ తరువాత ఎన్ని? ఒక చేతివేళ్లమీద లెక్కించడానికైనా ఉన్నావా అనే ప్రశ్న. అదే బాధ.

జి. వరలక్ష్మి

తెలుగులో యిరవై మంచిపాటలు పాడినా, అందులో రెండో మూడో అజరామరాలైనా, జి. వరలక్ష్మికి గాయనిగా ఒక గుర్తింపు రాకపోవటానికొకే ఒక కారణం. నటిగా ఆమె చూపిన కోటిప్రభలు ఆమె పాట ప్రభను గ్రహణం పట్టించడమే.

ఆమె మొదటి నాలుగు చిత్రాల (బారిష్టర్ పార్వతీశం, 1940, దక్షయజ్ఞం, 1941, భక్త



ప్రహ్లాద, 1942, వనరాణి, 1946) దాఖలాలు తక్కువ. మొదటి చిత్రంలో పధ్నాలుగేళ్ల వయసులో హీరోయిన్‌గా పాడిన 'పోయిరా ప్రియుడా లండన్' అంటూ బహుళ ప్రచారం పొందిన పాట. మూడవ చిత్రంలో ముఖ్య ప్రహ్లాదుడుగా కుర్రవాని వేషం వేయడం చెప్పుకోదగిన విశేషం. "వనరాణి" బొంబాయిలో తయారయిన ఆడ టార్జన్ చిత్రం. ఇవేవీనాడు దొరకవు.

ఇప్పుడు దొరకకపోయినా చూచిన చాలా మంది జ్ఞాపకాలలో జీవించే వున్న చిత్రం "ద్రోహి" (1948). చిన్నప్పుడు విజయవాడలో నాటకాలు వేసినప్పుడు తనకు సంగీతం నేర్పించిన పెండ్యాలే దీనికి సంగీత దర్శకుడు. 'మనోవాంఛలు' విషాదగీతం ఆమె పాడిన తీరు అద్భుతం. తారస్థాయికి తారాజువ్వలా ఎగిసినా గొంతులోని తీపిగాని ఉచ్చారణలో స్వచ్ఛతగాని ఏమాత్రం తగ్గకపోవటం ఒక విశేషం. 'పూవు చేరీ పలుమారు' (ఘంటసాల తొలి డ్యూయెట్లలో ఒకటి) లలిత ప్రణయానికి నిర్వచనం. కాఫీ–సిగరెట్ల గురించి పాడిన పాటలో పార్టీ అట్మాస్ ఫియర్' ఆమె తొణికించిన తీరు అపూర్వం.

"స్వప్న సుందరి" (1950)లో 'నీ సరి నీవేనే' పాడుతూ 'లేనెరజాణవులే' అన్నప్పుడు రెండవ 'లే'పైన ఆమె వేసిన 'కంపిత స్వరం' యిప్పుడు విన్నా చెవుల తుప్పు వదులుతుంది. తొలి ప్రేమ రాజుకొన్న వేడిలో వెచ్చగా పాడిన దీపాటయితే చేతికందుతున్నదనుకొన్న చక్కెర పొంగలి తప్పించుకుపోతే కలిగిన నిరాశా విరహాల అడకత్తెరలో నలుగుతూ పాడినది 'మరలి రావా'. ఆశల కైలాసాన్ని చూపించేదొకటి నిస్పృహతలాన్ని చూపించేదొకటి. ఎక్కడా అతి లేకుండా, తన నటనలాగే.

"పెళ్ళి చేసి చూడు" (1952) ఆమెకు నేపథ్యం ఉద్దేశించి ఉపయోగించిన మొదటిచిత్రం. కాకతాళీయంగా వేషం వేస్తుందనుకొన్న ఎస్. వరలక్ష్మితో పాడించి చివరికా వేషం జి. వరలక్ష్మి వేస్తే తనకు 'ఎస్' కంఠంతో సంక్రమించిన పాట 'ఓ శారదా' (మానవతి, 1952)

ఆ తరువాత పాడిన అతి కొద్ది పాటలలో అద్వితీయమైనది. "జ్యోతి" (1954)లోని 'దేశమును ప్రేమించుమన్నా'. తెలుగు సినిమాలలో వినవచ్చిన యీ చక్కని జాతీయ గీతం చెవి మరుగవడం విచారకరం. తెరపై ఆమె కంఠం వినపడిన ఆఖరి చిత్రం "అంతే కావాలి" (1955). హాస్యచిత్రాలంటే ఎక్కువ ఆదరణ లేని


అక్కినేని నాగేశ్వరరావు

కాలంలో విడుదలవడం యీ చిత్రం చెడు జాతకం. వరలక్ష్మి కంఠం వినిపించిన 'భాగోతం' కూచిపూడి భాగవతుల రాజస్తోత్రాలమీద పేరడీ. కాని ఆ చిత్రంలో నాటకాల శివరామయ్య కూతురు దుర్గగా తనూ సి.ఎస్.ఆర్. ఆంజనేయులూ హిందుస్థానీ సంగీత సాధన చేసిన రెండు మూడు నిమిషాలు, 43 సంవత్సరాల తరువాత కూడా నేను మరచిపోలేదు. ఆ స్వరధార అనర్గళం! రాగం సూచించి నేను వదిలేశానండీ. ఆ తరువాత వాళ్లిద్దరే తేల్చుకొన్నార'ని 1970లో నాతో పెండ్యాల మెరుస్తున్న కళ్లతో చెప్పారు.

అక్కినేని నాగేశ్వరరావు

పై ధీమంతుల సరసన నాగేశ్వరరావు నిలవగలడా, సంగీతంలోగాని పాడిన పాటల సంఖ్యలో గాని? నిర్మొహమాటంగా నిలవలేడు. కాని నేటికీ చెలామణి అవుతున్న వారిలో ఒకే ఒక పాడిన హీరో. ఒకటీ అరా అరసొంపుగా పాడిన యీనాటి హీరోలకన్నా ఎంతో మిన్న.

ఈ చర్చ జరిపేముందు నాగేశ్వరరావు సినిమాల్లో ఏయే పాటలు పాడాడో తెలుసుకుందాం.

1. సీతారామజననం, 1944. 'గురుబ్రహ్మ' అన్న శ్లోకం, తరువాత చిన్న పాట. పాడినది రామలక్ష్మణ పాత్రధారులైన నాగేశ్వరరావు, పొద్దుటూరు రాజు. డైరెక్టు టేక్. అంటే షూటింగ్ జరిపినప్పుడే పాడటమూ రికార్డు చేసినది. ఆడ వేషాలు వేస్తూ అప్పుడే తెరకెక్కిన నాగేశ్వరరావు కంఠం చాలా పీలగా ఉంటుంది.
2. మాయాలోకం, 1945 'ముందుందోయ్ ముందుంది' శరబంది రాజు పాత్ర సినిమాలో ఉపయోగించలేదు.
3. 'రామచాలింక నీదు బీరముల్' పద్యం. సన్నివేశబలం వల్ల రాణించిందని గుర్తు.
4. ముగ్గురు మరాఠీలు, 1946 'చల్‌చల్ వయ్యా రీ షికారీ' ఫిరోజీ, రఘుబాయి పాత్రలు ధరించిన నాగేశ్వరరావు, టి.జి. కమలాబాయి పాడినది.
5. 'జైజై భైరవ త్రిశూలధారి' అన్న టైటిల్ సాంగ్. కన్నాంబతో పాటు నాగేశ్వరరావు, కమలాదేవీ బృందం పాడారు.
6. 'మేతదారినిబడ్డ' యువకుల బృందగీతం
7. పల్నాటి యుద్ధం, 1947. 'ఓహో చారుశీలా' మాంచాల ఎస్. వరలక్ష్మితో యుగళగీతం.
8. 'మానవనైజంబు మానలేనైతి' ద్విపద.
9. 'బంగారు తల్లికీ' మాచెర్ల యువకుల బృందగానం.
10. 'రాకదలిరా' అన్న యుద్ధ సన్నద్ధగీతం. కన్నాంబ, లింగమూర్తిలతోబాటు బృందం.
11. బాలరాజు, 1948 'చాలురా వగలు' అన్నది ఎస్.వరలక్ష్మితో.
12. 'చెలియా కనరావా'
13. మిస్సమ్మ, 1955 'మీకు మీరే మాకు మేమే' సావిత్రి స్వంత కంఠంతో పాట నేర్పే ప్రయత్నం.

ఇందులో రెండు పాటలు మేల్‌భళా అనిపించేవి, రెండూ "పల్నాటి యుద్ధం"లో ఎస్. వరలక్ష్మితో పాడిన యుగళగీతాలే. 'ఓహో చారుశీలా' పాటలో మాంచాల ముగ్ధత్వంతో బాటు బాలచంద్రుని తొందరపాటు, కంఠపరంగా ఆలోచిస్తే ఎస్. వరలక్ష్మి ప్రౌఢతను నాగేశ్వరరావు ముగ్ధత్వం– పాత్రల మనస్తత్వాలను మనోహరంగా వ్యక్తపరుస్తాయి. 'స్వాతంత్ర్య సిద్ధికై'లో కూడా వరలక్ష్మి కంఠానికి సమ ఉజ్జీగా తూగుతాడు నాగేశ్వరరావు. మళ్లీ 'చాలురా వగలూ'లో నాగేశ్వరరావు కంఠం తేలిపోతుంది. పాడటమూ బాగోదు. 'చెలియా కనరావా' సినిమాలో ఒకరూ రికార్డు కోసం ఒకరూ పాడామని నాగేశ్వరరావు అన్నారు. రికార్డు వింటే అది ఘంటసాల కావచ్చు అనిపిస్తుంది. సినిమాలో ఉండే వెర్షను నాగేశ్వరరావుదే అయితే అది రికార్డు పై పాటకు తీసిపోని పాట. "మిస్సమ్మ" పాట ఉద్దేశం హాస్యమే అయినా నాగేశ్వరరావు కావాలని వికారంగా పాడినా స్వరస్థానాలు తప్పని ఆయన సమర్థత వైకల్పికంగా తెలుస్తుంది. అన్నేళ్ల రంగస్థలసాము వమ్ము కాదుగదా!

ఈ మాత్రం యిన్ని పాటలు పాడిన నాయకులు మనకు లేరు. అందుకే యీ జాబితాలో ఆయనకు స్థానం. ■

జంతర్ మంతర్ జానపదాచార్య



"యంప్టీవోడు గుర్రమెక్కి దౌడు తీస్తూంటే నాసామి రంగా హాలంతా ఈలల్తో అదిరిపోయిందనుకో" ఓ రైతు యువకుడు బందిపోటు చూసి చేసిన రిమార్కు; "కత్తి యుద్ధంలో కాంతారావును మించిన మొనగాడు లేడెహె, రాజనాల దుమ్ము దిలిపేశాడనుకో" "గురువును మించిన శిష్యుడు" చూసిన ఓ రిక్షావాలా కామెంట్!

ఈ విధంగా అటు యన్.టి. రామారావుకు ఇటు కాంతారావుకు విపరీతంగా మాస్ ఫాలోయింగ్ ఏర్పర్చిన ఘనత బి. విఠలాచార్యదే అంటే అత్యోక్తి కాదు. ఈ ఇద్దరు హీరోలతో ఆయన తీసిన జానపద చిత్రాల్లోని విన్యాసాలు కోకొల్లలు- ఎల్లలు లేని అభిమానంతో ప్రేక్షకులు వాటిని ఆదరించారు. కనకవర్షం కురిపించారు. జానపద కథలకు సంబంధించి విఠలాచార్య 'టచ్' చేయని పాయింట్ లేదు. ఒక్క భారత దేశానికే కాదు- విశ్వ జానపద సాహిత్యంలోని విశేషాలన్నిటికీ తన చిత్రాల్లో యేదో విధంగా ప్రవేశం కల్పించారు. అందుకే విఠలాచార్య "జానపద బ్రహ్మ" అయ్యారు.

1920లో 'కర్నాటక రాష్ట్రంలోని ఉడిపిలో జన్మించిన విఠలాచార్య ఆ రోజుల్లోనే రంగస్థల ప్రక్రియలైన పౌరాణిక నాటకాలు, గారడి విద్య, హరికథ, జానపద కథలు- వాటి స్వరూప స్వభావాల్ని కూలంకషంగా అధ్యయనం చేశారు.

మొదటగా మాతృభాష అయిన కన్నడ రంగంలో చిత్ర నిర్మాణం ప్రారంభించినా తరువాత ఉత్సాహంతో తెలుగులో స్వంత బేనర్ విఠల్ ప్రొడక్షన్స్ పేరిట 'కన్యాదానం' మలి ప్రయత్నంగా 'వద్దంటే పెళ్ళి' అనే హాస్యరస చిత్రాన్ని నిర్మించారు.

తరువాత పంథా మార్చుకుని ఏ జానపద కథలు తనను జాగృతం చేశాయో వాటితో వ్యాపారం చేయదలచి 'జయవిజయ' జానపద చిత్రం కాంతారావు హీరోగా నిర్మించారు. సాంఘికాల మీద మోజు తీరక 'అన్నాచెల్లెలు', 'పెళ్ళిమీద పెళ్ళి' వంటి చిత్రాలు నిర్మించి లాభదాయకం అనిపించకపోయేసరికి మళ్ళీ జానపదాల వైపు దృష్టి సారించారు. సొంత బేనర్‌మీద గురువును మించిన శిష్యుడు, నవగ్రహపూజా మహిమ, అగ్గి పిడుగు, అగ్గిబరాటా, అగ్గి దొర, అగ్గివీరుడు వంటి చిత్రాల్ని చిక్కడు-దొరకడు వంటి మల్టీ స్టారర్ చిత్రాల్ని డి.వి.యస్. రాజుగారికి మంగమ్మశపథం, పిడుగు రాముడు, గండిపేట రహస్యం వంటి హిట్స్‌ని సుందర్‌లాల్ సహతాకు 'బందిపోటు' చిత్రాన్ని అందించారు. ప్రధాన పాత్రలకు ఎంతటి ప్రాధాన్యత వుందో- అంతటి ప్రాధాన్యతకు హాస్య పాత్రలకు, కెమెరా వర్క్‌కు; ట్రిక్ షాట్స్‌కు ఇచ్చేవారు. రకరకాల జంతువులతో పోరాటాలను పెట్టి సినిమా హాల్లో ముందు వరసల్లో కూర్చున్న ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొన్నారు. మూడవ దశలో నిర్మించిన 'జగన్మోహిని', 'గంధర్వకన్య' కూడా విజయవంతమైనాయి. నాగయ్యగారు ఓహో అనిపించిన 'బీదలపాట్లు' తిరిగి నిర్మించటం ఆయన చేసిన దుస్సాహసమే అనిపిస్తుంది. ఏమైనా ట్రెండ్ సెట్టర్ 'జానపద బ్రహ్మ' బి. విఠలాచార్య !

- ఆర్.


■ ఎన్టీ రామారావుకు ఇటు కాంతారావుకు విపరీతంగా మాస్ ఫాలోయింగ్ ఏర్పర్చిన ఘనత బి. విఠలాచార్యదే అంటే అత్యుక్తి కాదు. ఈ ఇద్దరు హీరోలతో ఆయన తీసిన జానపద చిత్రాల్లోని విన్యాసాలు కోకొల్లలు- ఎల్లలు లేని అభిమానంతో ప్రేక్షకులు వాటిని ఆదరించారు. కనకవర్షం కురిపించారు.





రవీంద్రభారతి : కళాభవన్ ప్రక్కన
"ఖాదీ & సిల్క్" సౌరభాలు
దేశానికి గాంధీ
దేహానికి ఖాదీ
ఝండా ఊంచా రహే హమారా...
भारत खादी केंद्र
భారత్ ఖాదీ కేంద్ర
రవీంద్రభారతి: కళాభవన్ ప్రక్కన
DGP ఆఫీస్ ఎదురుగా, అసెంబ్లీ దగ్గరగా
హైదరాబాద్-4
Ph: 597209
OUR HON'BLE ADVISER: Dr. AKKINENI NAGESHWAR RAO
నిత్యనూతన శ్రేణి & విస్తృతరకాలు
నాణ్యత విషయంలో అపూర్వానుభవం
రాష్ట్రంలో అగ్రగామి

పాటను మకరంద మార్గం పట్టించిన సాలూరును మీటగా...




సైగల్ ఇంట్లోనే ఉన్నారా? వేరెక్కడైనా ఉంటూ ఆయన ఇంటికి వెళ్లి సంగీతం నేర్చుకున్నారా? అనే ప్రశ్న నా నోట్లోంచి బైటకు వచ్చింది కానీ ఆయన ఎటో చూస్తూ ఉండిపోయారు. ఆ ప్రశ్న మళ్లీ వేయలేదు నేను. ఈలోగా ఆయనే శ్రీ కృష్ణ లీలలులో నటించడం, ప్రయివేటు రికార్డులు ఇవ్వడం, చిన్న వయసులోనే సంగీత దర్శకత్వం వహించడం గురించి తనంతట తానుగా చెప్పుకుపోయారు.

సుదూర సుస్వర సంగీత యాత్రలో అలసిపోయి దేహం కదలక, గొంతు వెంటనే పెగలక చక్రాల కుర్చీలో కూర్చున్న రాజేశ్వరరావుగారిని చూడగానే నాకు ఈయనను నేను ఇంటర్వ్యూ చేయడం భావ్యమా ? చేయగలనా? అనే సందేహాలు గొంతుకు అడ్డం పడ్డాయి. కానీ ఆయన కుటుంబ సభ్యులు అందరూ చుట్టూ మూగినన్ను ప్రోత్సహించారు. 'అదేమిటి, అలాంటి పరిస్థితులలో ఉన్న వ్యక్తిని ఇంటర్వ్యూ పేరుతో ఇబ్బందులకు గురి చేస్తామేమో' అన్నాను. ఫరవాలేదన్నారు. ఆయన ఏదైనా మాట్లాడుతుండడం, ఆలోచించడం, జ్ఞాపకాలను నెమరువేసుకోవడం చాలా అవసరం అన్నారు. వైద్యులు కూడా ఆయనకు ఎంతో కొంత మెంటల్ ఎక్సర్‌సైజ్ కావాలన్నారట. ఆయన జ్ఞాపకశక్తిని, విశ్లేషణాశక్తిని మరీ ఎక్కువగా ఇబ్బంది పెట్టకుండా ఉండే రీతిలో నా ఇంటర్వ్యూ సాగాలని నిర్ణయించుకున్నాను.

నేను ఆయన కుటుంబ సభ్యుల సహకారంతో మెల్లగా ప్రశ్నించడం మొదలుపెట్టాను. ఆయన శూన్యంలోకి చూస్తుండిపోయారు. సమాధానం చెప్పలేరేమోననే సందేహం మళ్లీ మొదలు. అంతలో ఆయనే మాట్లాడడం మొదలుపెట్టిరు. 'మా నాన్నగారు నామీద అమితమైన ప్రేమతో చాలా చిన్నప్పుడే నాకు సంగీతం నేర్పించారు. తర్వాత అప్పటికే భారతదేశమంతా ముక్తకంఠంతో కీర్తించే మహాగాయకుడు, నటుడు సైగల్ వద్దకు తీసుకెళ్ళారు. మా అబ్బాయికి తర్ఫీదు ఇవ్వమన్నారు. సుమారు సంవత్సరంపాటు అక్కడే ఉన్నాను' అంటూ ఆగిపోయారు. ఏం నేర్చుకున్నారు? అంటే 'గజల్స్' అని సమాధానం. సైగల్ నేర్పిన గజల్స్ ఏమైనా పాడి వినిపిస్తారా? అని అడిగాను. 'గుర్తు లేవు' అంటూ చెయ్యి అడ్డంగా వూపారు. 'ఆయన చూపిన దారిలోనే కదా చివరిదాకా నేను ప్రయాణించింది' అన్నారు. సైగల్ ఇంట్లోనే ఉన్నారా? వేరెక్కడైనా ఉంటూ ఆయన ఇంటికి వెళ్లి సంగీతం నేర్చుకున్నారా? అనే ప్రశ్న నా నోట్లోంచి బైటకు వచ్చింది కానీ ఆయన ఎటో చూస్తూ ఉండిపోయారు. ఆ ప్రశ్న మళ్లీ వేయలేదు నేను. ఈలోగా ఆయనే శ్రీ కృష్ణ లీలలులో నటించడం, ప్రయివేటు రికార్డులు ఇవ్వడం, చిన్న వయసులోనే సంగీత దర్శకత్వం వహించడం గురించి తనంతట తానుగా చెప్పుకుపోయారు. 'మాయాబజార్'కు ముందుగా తను కొంత వర్క్ చేశాక మానివేయాల్సి రావడం, తర్వాత ఘంటసాల తన అనుమతితో చిత్రాన్ని చేపట్టి పూర్తి చేయడం గురించి చెప్పారు. (లాహిరి లాహిరి, నీ కోసమనే జీవించునది ఆయన బాణీలే) మధ్యలో ఏదో గుర్తొచ్చినట్లుగా పియానో వైపు తిరిగారు. వెంటనే అక్కడున్న వారు పియానోను ఆయనకోసం సిద్ధం చేసి చక్రాల కుర్చీ అటువైపు తిప్పారు. ఆయన తన కుడి చేతితో కొన్ని 'కార్డ్స్' వేస్తూ పోయారు. నాకు తన్మయం కలిగింది. రాజేశ్వరరావు స్వయంగా పియానో వాయిస్తుండగా విన్నందుకు. కానీ ఇంతలో ఆయన ఎందుకో ఎడమ చేతిని చూసుకుంటూ 'ఈ చేయి ఎందుకో మాట వినడం లేదు' అన్నారు. అందరం కంగారు పడిపోయాం. 'బాగా వాయించారు' అంటూ మాట మార్చాల్సి వచ్చింది. మీరు బాగా అభిమానించే రాగం ఏదండీ అని అడిగితే ఠక్కున 'భీంపలాస్' అన్నారు. మరి ఆ రాగం మీద కూర్చిన పాటో? అనగానే 'గగన సీమల తేలు ఓ మేఘమాలా మా వూరి గుడిపైన మసలి వస్తున్నావా'? అంటూ మాట వినని గొంతును సరిచేసుకుంటూ ఆలాపించారు. కళ్యాణి కూడా మీరు ఎక్కువే ఇష్టపడతారనుకుంటా అంటే ఒక్కసారిగా నవ్వి 'నిజమే' అన్నారు. చివరి చిత్రం 'తాండ్రపాపారాయుడు'కు చేసిన, 'అభినందన మందారమాల' అనే పాట గురించి ఆయన తన్మయత్వంతో చెప్పారు. అలాంటి పాట తన జీవితంలో చేయలేదని అంటూ శూన్యంలోకి చూస్తుండిపోయారు. అంతకు మించి ఆయనను ఇబ్బంది పెట్టడం బాగుండదని ఇంటర్వ్యూ ముగించేశాను. నేను బయటకు వస్తుంటే భోజనాలుచేశారా? అని అడిగారు. చేశానంటూ ఆయనకు నమస్కరించి బయటకు వచ్చేశాను.

- టి. రఘురాములు



మా పథకములు :

- శ్రీ వేంకటేశ్వర స్వామి నిత్య అన్నదాన పథకము
- ధన లహరి పథకము
- ధన సాగర్ పథకము
- ప్రత్యేక కాల పరిమితి జమ ఖాతా పథకము
- క్యాష్ కీ పథకము
- రికరింగ్ జమ ఖాతా పథకము
- స్వల్ప కాలిక స్వయం నవీకరణ జమ ఖాతా పథకము

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, 56 సంవత్సరాలుగా, దేశంలో 832 శాఖలతో, దాదాపు 13,000 కోట్లరూపాయల వ్యాపార టర్నోవర్‌తో, 206 కంప్యూటరైజ్డ్ శాఖలతో, స్థాపించ బడ్డ నాటినుండి లాభాలతో మీసేవలో ముందుకు సాగుతోంది.

మీ మరియు దేశ అభివృద్ధికై ఉన్నతవిద్యకు, వినియోగవస్తువులకు, గృహనిర్మాణానికి వ్యవసాయదారులకు, చిన్నతరహా పరిశ్రమలకు, విదేశీ వ్యాపార అవసరాలకు ఋణపథకాలతో బాటు ఆకర్షణీయమైన వడ్డీరేట్లతో వివిధరకములైన జమ ఖాతా పథకములను కూడా అందిస్తోంది.

మరియు ఎ.టి.ఎమ్. కంప్యూటర్ డ్రాఫ్టులు, ఎలక్ట్రానిక్ ఫండ్ ట్రాన్స్‌ఫర్, సింగిల్ విండో సర్వీసులు వంటి ఆధునిక సేవలుకూడా లభించును.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్

STATE BANK OF HYDERABAD

HEAD OFFICE, HYDERABAD - 500 001

In the forefront of Service - సేవా పథంలో అగ్రగామి

నట నారాయణ సత్యానికి ఎస్వీఆర్ ఆది గురువు నేటికీ అదే దరువు, తగ్గలేదు పరువు... బరువు

ఆనాటి చలన చిత్ర రంగంలో నిర్మాతగా డి. యల్. నారాయణగారికి మంచి పేరు వుండేది- యన్.టి. రామారావులాంటి కుర్రాడితో డి.యల్. నారాయణ 'సిపాయి కూతురు' అనే చిత్రం తీస్తున్నారనే వార్త... చిత్రం విడుదలయే వరకూ.. గొప్ప సంచలనం సృష్టించింది-

'ఏమిటీ... మీరు నా పోలికలు వున్న కొత్త హీరోతో సిన్మా తీస్తున్నారా? ఏదీ.. ఆ కుర్రాణ్ని ఓసారి పంపండి... అని యన్.టి. రామారావు డియల్‌ని అడిగారు. పిలిపించి చూశారు- అన్ని వివరాలూ అడిగి 'మా గుడివాడ తాలూకా కుర్రాడే! సినిమా రంగంలో పైకి రావాలంటే... క్రమశిక్షణ ముఖ్యం! బాగా నటించి... మంచి నటుడివి అనిపించుకో..' అంటూ యన్.టి.ఆర్. దీవించి పంపిన ఆ కుర్రాడే సత్యనారాయణ-



ఆనాడు 'సిపాయి కూతురు' చిత్రం విజయం సాధిస్తే.. సత్యనారాయణ హీరోల జాబితాలో చేరిపోయి.. ఈపాటికి వృద్ధ హీరోల జాబితాలో వుండిపోయేవాడు- కానీ.. సిపాయి కూతురు ఫెయిల్ కావడంతో.. హీరోగా వచ్చిన సత్యనారాయణ... విలన్‌గా మారిపోయాడు. ఆ తర్వాత... క్యారెక్టర్ ఆర్టిస్టు అయిపోయి.. పరిశ్రమలో విశ్వవిఖ్యాత నట సార్వభౌమగా గౌరవించబడ్డాడు-

- నేను సినిమా రంగంలోకి రాక ముందు... నాటకాలు వేసేవాణ్ణి. నన్ను చాలామంది యన్.టి. రామారావులా వున్నావు అనేవారు. సినిమా రంగంలోకి వచ్చిన తర్వాత కూడా చాలాకాలం అలాగే అనేవారు- ఆ విధంగా యన్.టి. ఆర్ ద్విపాత్రాభినయం చేసే చిత్రాల్లో డూప్‌గా నటించే అవకాశం కూడా వచ్చింది. యన్.టి. రామారావుగారి మీద వుండే గౌరవంతో డూప్‌గా కూడా నటించాను- ఎందుకంటే.. ఆయన నన్ను తమ్ముడూ... బ్రదరూ అనే పిలిచేవారు. అలాగే ప్రోత్సహించారు- అన్నారు శ్రీ కైకాల సత్యనారాయణ.

మీరు హీరోగా వచ్చారు! విలన్‌గా

మారిపోయారు. దీనికి కారణం ఎవరు? మీరా? మీ నిర్మాతలా?

-సిపాయి కూతురులో హీరోగా వచ్చినపుడు.. డి.యల్.గారు పదేళ్ళు ఎగ్రిమెంట్ తీసుకున్నారు. నెలనెలా జీతం ఇస్తాను అన్నారు. అలాగే అన్నాను. సిపాయి చిన్నయ్య చిత్రంలో నటిస్తుండగా.. చాలా అవకాశాలు వచ్చాయి. డి.యల్.గారు సిపాయి కూతురు కంటే ముందుగా నేను నటించిన మరో చిత్రం విడుదలకు వొప్పుకోలేదు! సిపాయి కూతురు చిత్రం విడుదలై.. ఫెయిల్ కావడంతో... ఇక నాకు ఛాన్సు రాలేదు! హీరోగా తొలిచిత్రం ఫెయిల్ అయితే.. ఎవరు పిలుస్తారు? ఇక లాభం లేదు...ఈ పరిశ్రమలో నిలబడే అదృష్టం నాకు లేదు అనుకున్నాను. తిరిగి మా వూరికి వెళ్ళిపోదాం అనుకుంటున్న తరుణంలో ఎస్.డి.లాల్ సహస్రశిరచ్ఛే అపూర్వ చింతామణి చిత్రంలో ఓ రాకుమారుడి వేషం ఇచ్చారు- ఆ తర్వాత - విఠలాచార్య పరిశ్రమలో హీరోల పోటీ బాగా వుంది. నువ్వు నిలబడి తట్టుకోలేవు? నువ్వు నా మాట విని... విలన్‌గా నటించు!... విలన్‌గా తొలిచాన్స్ నేను ఇస్తాను అని చెప్పి...కనక దుర్గ పూజా మహిమ చిత్రంలో నాకు విలన్ వేషం ఇచ్చారు- అంతే... ఇక అన్నీ విలన్ వేషాలే.

యస్.వి. రంగారావు హఠాన్మరణం తర్వాత- ఆయన వేయాల్సిన పాత్రలు మీరు చాలా ధరించారు...

-రంగారావుగారు మహానటుడు! ఆయనలా డైలాగు చెప్పడం చాలా కష్టం!... తొలిసారిగా ఆయనతో ఆటబొమ్మలు.. అనే చిత్రంలో కలసి నటించాను. నేను డైలాగులు చెప్తుంటే ఆయన విసుక్కున్నారు. నీకు డైలాగు చెప్పడం చేతకాదు అన్నట్టుగా చూశారు. అలా ప్రారంభం అయింది మా తొలి పరిచయం! బ్రహ్మాండంగా డైలాగులు చెప్పి... ఆయన చేతనే శభాష్.. అనిపించుకోవాలనే పట్టుదల పెరిగింది!... ఈ డైలాగు ఎలా చెప్పాలి... అని ఆయన్నే అడిగి... కష్టపడి.. డైలాగులు చెప్పడం ప్రారంభించాను. ఓ రోజు నేను విక్రమ్ స్టూడియోలో... సంసారం సాగరం చిత్రంలో నటిస్తున్నాను. రంగారావుగారు కారులో వచ్చారు- నన్ను పిలిచారు... కంగ్రాచ్యులేషన్స్!... రాత్రి దేవుడుచేసిన మనుషులు చిత్రం ప్రీవ్యూ చూశాను. ఒక నటుడిగా నీకు అభినందనలు చెప్పడానికి వచ్చాను అన్నారు! గబగబా వెళ్ళిపోయారు. నాకు ఆశ్చర్యం వేసింది! అంతటి గొప్ప నటుడు... అపుడేపైకి వస్తున్న నన్ను అభినందిచడానికి ప్రత్యేకంగా వచ్చారంటే... అది నా గొప్ప కాదు!... రంగారావుగారి సంస్కారం... అనుకున్నాను- ఆయన చెప్పిన అభినందనలు.... ఆశీస్సులుగా భావించి మురిసిపోయాను!... ఆ తర్వాత... కొన్నాళ్ళకి మళ్ళీ రంగారావుగారు నన్ను అభినందించారు. జగపతివారి అందరూ దొంగలే చిత్రంలో నువ్వు చాలా బాగా నటించావు! డైలాగు... నటన.. చాలా ఇంప్రూవ్ చేశావు! నువ్వు... పౌరాణిక చిత్రాల్లో నా నటన... నా డైలాగ్ మాడ్యులేషన్ బాగా అభ్యాసం చెయ్యి! ఈ పరిశ్రమలో నీకు తిరుగు వుండదు! ఇన్నాళ్లూ... నా వారసుడు ఎవరా అనుకున్నాను! నా నటనకు నువ్వే వారసుడివి.. అన్నారు!... నా కళ్ళలో నీళ్లు తిరిగాయి. అంతటి మహానటునికి నేను వారసుడినా? నిజంగా అంతవాణ్ణికాగలనా... అని భయపడ్డాను. కానీ- తాయారమ్మ బంగారయ్య శతదినోత్సవ సభలో శివాజీ గణేశన్ మాట్లాడుతూ- తెలుగులో ఇద్దరు మంచి నటులున్నారు. ఒకరు యస్వీఆర్! మరొకరు సత్యనారాయణ! యస్వీఆర్ ఈజ్... ఓన్లీ యస్వీఆర్! సత్యనారాయణ ఈజ్ .. సత్యనారాయణ ప్లస్... ఎస్వీఆర్ అని అభినందించారు. అప్పుడు నాకు ధైర్యం వచ్చింది! ఎస్వీఆర్ పాత్రలు నేను చాలా ధరించాను. శభాష్ అనిపించుకున్నాను. ఇప్పటికీ చాలామంది అంటారు- ఎస్వీఆర్‌లేని లోటు తీర్చారని! నేను వొప్పుకోను! ఆయన మహానటుడు! ఆయన లేని లోటు ఎవరూ తీర్చలేరు! కానీ... ఆయనకి ఏకైక వారసుడుగా ఆయన ధరించిన పాత్రలు నాకు లభించడం... నేను నటించగలగడం... నా అదృష్టం!

మీరు హీరోగా నటిస్తే.. 750 చిత్రాల్లో నటించేవారా?

-తప్పదండి! ఎన్ని పాత్రలు ధరించినా... ఎన్ని చిత్రాలలో నటించినా... హీరో హీరోనే! కారెక్టర్ యాక్టర్ కారెక్టర్ యాక్టరే! నేను 750 చిత్రాలులో నటించినా.. హీరోలాగ సంపాదించలేను కదా! పోనీ.. సంపాదన సంగతి వదిలేద్దాం... హీరోకి వున్న పేరు నాకు రాదుగా! హీరోలకి అభిమాన సంఘాలు.. హీరోయిన్లు.. ఆ ఆనందమే వేరు! కాకపోతే, మీరు చెప్పినట్టుగా 750 రకాల పాత్రలు ధరించడం... అసాధ్యం! క్యారెక్టర్ యాక్టర్‌గా ఇంత మంచి అవకాశం కలిగినందుకు చాలా ఆనందిస్తాను? కాస్త గర్విస్తాను. ఎందుకంటే... నేను క్యారెక్టర్ యాక్టర్‌గా నాలుగు తరాలను చూశాను. అదే హీరో అయితే.. ఈపాటికి రిటైర్ అయి వుండేవాణ్ని! ఇందులో తృప్తి వుంది కానీ.. ఎక్కడో.. ఆ బాధ వుండిపోతుంది!... అయ్యో.. హీరో కాలేకపోయానే అని...

మీరు క్యారెక్టర్ యాక్టర్ కాబట్టి... మీకు డైటింగ్.. ఎక్సర్‌సైజ్‌లాంటి బాధలు లేవు అనుకుంటాను. నిజమేనా?

-అబ్బ... కరెక్టుగా చెప్పారు! కష్టపడి ఆర్జించుకుని.. కడుపునిండా తినకపోతే ఎలా చెప్పండి!... నిజంగా... ఆ హీరోలు ఆర్జించినా సుఖం లేదు! లావు కాకుండా వుండాలని.. గ్లామర్ తగ్గకుండా వుండాలని... నానా అవస్థలు పడతారు! నాకు శోభన్‌బాబుతో బాగా చనువు వుండేది... ఆయన టిఫిన్ తినేప్పుడు.. ఒక ఇడ్లీ తిని... రెండో ఇడ్లీ తినడానికి భయపడేవాడు! మధ్యాహ్నం లంచ్ కూడా అంతే! ఎందుకయ్యా సంపాదన... కడుపునిండా తినకుండా... అనేవాణ్ని. నాగేశ్వరరావుగారూ అంతే! తూచుకొని... కొలుచుకొని... ఆకలంతా ఆపుకుని డైటింగ్ చేస్తారు. నాకు ఆ భయం లేదు! హాయిగా... సుష్టిగా... కావలసినవన్నీ తింటాను! ఆరోగ్యం దెబ్బతినకుండా... రోగం రాకుండా జాగర్త పడతాను. చిన్న చిన్న వ్యాయామం చేస్తాను... అంతే తప్ప.. నో డైటింగ్!


మరి ఆ రోజులకీ ఈ రోజులకీ మీరు గమనించిన మార్పు ఏమిటి?

-నాటికీ నేటికీ పోలికే లేదు! అది ఒక రకంగా స్వర్ణయుగం అయితే... ఇది స్పీడు యుగం! ఎవరు ఏమి తిట్టినా.. నిజం చెప్పేస్తున్నా.. ఆ క్వాలిటీ.. ఇవాళ లేదు! ఆనాటి మహోన్నత వ్యక్తులు.. క్వాలిటీ కోసం కృషి చేసేవారు! ఇవాళ ఎవరికీ టైం లేదు!... గబగబా కథ రాసి.. గబగబా సినిమా తీసి.. గబగబా అమ్మేసి.. గబగబా నాలుగు డబ్బులు జేబులో వేసుకోవాలి! ఈ స్పీడులో క్వాలిటీ రమ్మంటే ఎలా వస్తుంది? ఒక్కటి చెప్పాలి... సాంకేతికంగా చాలా పెరిగిపోయాం... కానీ ... క్రియేటివిటీ తగ్గిపోయింది! ఏదయినా ఆలోచించి చెయ్యడానికి... ఎవరికీ టైం వుండడం లేదు! ఆ రోజుల్లో సంవత్సరానికి 20-25 చిత్రాలు వస్తే గొప్ప? ఇప్పుడు... 200-250 చిత్రాలు వస్తున్నాయి. ఒక సీన్ ఒక టేక్ తీసుకుంటూ... మరో టేకు తీసుకోడానికి టైం లేదు! ఆర్టిస్టులు బిజీ... డైరెక్టర్ బిజీ... ఈ పరిస్థితిలో మనకి స్పీడ్ తప్ప.. క్వాలిటీ రావాలంటే... కష్టమే మరి!

- గీతా సుబ్బారావు

పాటకు చిలుక పచ్చని చీర కట్టిన వారందరికీ ప్రణమిల్లి .....

వేటూరి సుందరరామమూర్తి




కవిజనమంతా దేన్ని ఆశ్రయించి తమ మధుర కవితల్ని వెదజల్లుతూ వచ్చారో, ఏ చెట్టునీడన, ఏ కొమ్మ చాటున వాళ్ల తమ కవితాలాపన చేసి రసిక లోకాన్ని మైమరపించారో, రసజ్ఞలోకాన్ని కూడా మైమరమింపచేసి, చిరకాలం జ్ఞాపకం ఉండేలా తమతమ కవితా వైభవాన్ని చాటారో ఆ సినీ కామధేనువు, కళా కల్పతరువును ఆశ్రయించి ఆ చెట్టునీడలో కాలక్షేపం చేస్తున్న నాబోటివాడు చెపుతున్న మాటలివి.

కవి : కాలస్య కారణం కవిర్మనీషిః స్వయం భుః ఆత్మభుః ఇత్యాదిగా కవిని గురించిన పురాణోక్తులు ఉన్నాయి. కవి అంటే ఇక్కడ రవి అనే అర్థంలో చెప్పినప్పటికీ శుచి రగ్నిః శుచిఃకవిః ఆ రవికీ ఈ కవికీ తేడాలేదు. కవి స్వయం ప్రకాశసమానుడు. He is a star not a planet nor a satellite అని చెప్పే ఆయుక్తులివి. తెలుగు సినీవనంలో కవితా వసంతోత్సవాలు జరిగినప్పటి స్వర్ణయుగాన్ని ఒకసారి అవలోకిస్తే మనస్సు కొంత ఊరట చెందుతుంది. మన పూర్వీకులు ఎలాంటి మహర్దశ చూశారు అనేది కవితాభిమానులందరికీ తెలుసు. తెలుగు సినీ కవితాయానం ఎలా మొదలైందో కూడా అందరికీ తెలిసిన విషయమే. మొట్టమొదటి పాట రాసిన చందాల కేశవదాసు నాటకరంగంలో పాటలు రాస్తూ పేరు పొందారు. అలా వచ్చినవారే పాపట్ల కాంతయ్య, బలిజేపల్లి లక్ష్మీకాంతకవి. బలిజేపల్లి ఆరోజుల్లో నాటకాలకు రాసిన 'మాయామేయ జగంబె నిత్యమని సంభావించి' వంటి పద్యాలు తిరుపతి వేంకటకవుల పద్యాలతో పోటీ పడ్డాయి. ఆయన సినీరంగానికి వచ్చి వాహినీ స్టూడియోలో మట్టినేలమీద కూర్చొని పాటలు డిక్టేట్ చేస్తుంటే వ్రాయసకాళ్లు రాసుకోవడం జరిగేది. అలా కె.వి. రెడ్డిగారు రాసుకుంటుంటే స్వయంగా చూశాను నేను.

ఆ రోజుల్లోనే దైతా గోపాలంగారు పాటలు రాసే తీరు దగ్గరనుండి పరికించే అవకాశం కలిగింది. నాదముని స్ట్రీట్‌లో ఉండేవారాయన. ఆయనదొక గురుకులం. నటనలో, కవితా, కథారచనలో, గానంలో, దర్శకత్వంలో, నటీనటులకు శిక్షణ ఇవ్వడంలో ఆయన అందెవేసిన చెయ్యిగా పేరు గడించారు. నమ్మాళ్వార్ దర్శకత్వంలో వచ్చిన 'శ్రీ రామాంజనేయ యుద్ధం' సినిమాకు అర్థరాత్రిపూట 'కనుగొనవే మానిని ఘనాఘనశ్యాము కళ్యాణ రాముని' అనే పాట రాస్తుంటే (అప్పటికే వృద్ధాప్యం వచ్చేసిందాయనకు. ఉబ్బసంతో బాధపడేవారు) పక్కనే ఉన్నాను. 'మనసిజ శతకోటి సుందరుడే, మన సీతకితడే తగిన వరుడే' అని చెలికత్తెలు పాడే సన్నివేశానికి రాసిన పాట అది. 'ఒహో బంగరు చిలక నీకెందుకె అలుక, చూడవు మాటాడవు మోమాటమా' ఇలా ఎన్నో పాటలు రాశారాయన. ప్రౌఢమైన, సుగమమైన సాహిత్యాన్ని సన్నివేశాన్ని బట్టి రాసే విషయమై నాలో జ్ఞానానికి నారులు పోశారు దైతా గోపాలంగారు. సంగీతం క్షుణ్ణంగా తెలుసు ఆయనకు. సంగీత దర్శకత్వం కూడా వహించారు. గేయ రచనలో, సంగీతం సమకూర్చడంలో సిద్ధహస్తుడు. వాగ్గేయకారుడనవచ్చు ఆయనను. తర్వాత తర్వాత కవులు సంగీతంనుంచి వేరుపడ్డారు. మాటల కవులు, పాటల కవులు అని మళ్లీ విభజన వచ్చింది. ఇచ్చిన ట్యూనుకి సరిపడా పాట కవి రాయలేకపోతే సంగీత దర్శకులు సర్దుకున్న రోజులూ నాకు తెలుసు. సంగీతం బొత్తిగా తెలియకపోయినా మంచి ఆలోచన చేసే కవులు వచ్చారు. వాళ్లని 'థాట్ పొయెట్స్' అని పిలిచేవారు. సంగీత దర్శకుడు సాయంపడితేగాని పాట కుదరని సందర్భాలూ నాకు తెలుసు, కవులూ తెలుసు.

ఇచ్చిన ట్యూన్‌కు భావాన్ని చక్కగా అనుసంధానం చేస్తూ చక్కగా పాట రాయడం గొప్ప విషయం. అలా రాసిన వారిలో సముద్రాల రాఘవాచారిగారు ప్రప్రథములు. పూర్వ కవులలో అన్నివిధాలా అగ్రజులాయన. నేనొక సందర్భంలో ఆయనను అడిగాను 'వైన్ అండ్ వుమన్'కు తెలుగు ఏమిటని. 'ఏముందిరా మదిర, మదవతి' అన్నారు. ఏదడిగినా టక్కున ప్రతిస్పందించే ప్రతిభ ఆయనలో ఉండేది. విశ్వనాథ సత్యనారాయణగారిని ఒకసారి ఇంటర్వ్యూ చేయడానికి వెళితే 'ప్రశ్నలు నువ్వడుగుతావా... ప్రశ్నలూ నేనే వేసి సమాధానాలూ నన్నే చెప్పమంటావా' అన్నారు. సముద్రాలలోకూడా ఇదేధోరణి. తగిన సన్నివేశాన్ని ఆయనే వివరించి పాటరాసేవారు. అలాంటి కవి సముద్రాల. ఆయన తొలి రోజులలో చక్కని పాటలు రాశారు.

చిలిపి చిలిపిగా ఉండే దుష్టసమాసాలు వాడేవారు. అవి నాకు చాలా ఇష్టంగా ఉండేవి. ఆ రోజులలో 'వేదాంత వధువు', 'హృదయ విహార' లాంటి సమాసాలతో పాటు 'మా వదిన, సుకుమారి వదిన, మంగళకర వదిన' లాంటివి కూడా ప్రయోగించిన ఘనత సముద్రాల రాఘవాచారిగారికే దక్కుతుంది. ఆయన ఎంతో చక్కని పాటలు రాశారు. 'ధరణికి గిరి భారమా గిరికి తరువు భారమా, తరువుకు కాయ భారమా, కనిపెంచే తల్లికి పిల్ల భారమా' లాంటి ఎన్నో ఆణిముత్యాల్లాంటి పాటలు రాశారు. ఒక మహా పండితుడు ఏదైనా పాటరాస్తే అతని అంతస్థును తెలిపే పట్లు కొన్ని ఉంటాయి. సముద్రాల రాసిన పాటలనే తీసుకుంటే 'కనులకు దోచీ చేతికందని ఎండమావులున్నై, సోయగముండీ సుఖము నోచనీ బ్రతుకులున్నవీ కొన్ని' (బాటసారి) అనేవి ఆయన కవితా వైభవాన్ని పట్టిస్తాయి. 'సోయగం' అనే మాట అక్కడ ఉపయోగించడం ఆచార్యులవారికీ, ఆ అంతస్థు గల పండితులకే సాధ్యం. అక్కడే వారి స్థాయి మనకు తెలిసే అవకాశముంది. ప్రజలకు సముద్రాలగారి సినిమా సాహిత్యమే తెలుసు. ఆయన సినిమా కథలు, పాటలు, మాటల సాహిత్యం అపారమైన సముద్రం లాంటిది. సముద్రాలవారి పాటలు ఉప్పగా ఉంటాయని ఓ కవి చమత్కరించినట్టు గుర్తు. విస్తీర్ణం ఎక్కువైనకొద్దీ ఏదైనా పలుచబడుతుంది.


వేటూరి

మందెక్కువైతే మజ్జిగ పల్చపడ్డట్టు. కమర్షియల్‌గా స్థిరపడి పుంఖానుపుంఖంగా సవ్యసాచిలా ఆయన మాటలు, పాటలు రాస్తుండేవారు. ఏ సినిమాకు వెళ్లినా ఆయన పేరు కనిపిస్తుండేది. ఆయన పేరు మీద సినిమాలు ఆడేవి. తర్వాత ఆయన కుమారులు సముద్రాల రామానుజాచార్య వచ్చి చేరారు. ఇద్దరూ కలసి సినీ సాహిత్యానికి 'ఆధ్యక్షం' వహిస్తూ వచ్చారు. అయితే, ఇక్కడ ఒక ముఖ్యమైన విషయం. ఇది నాబోటి చాలామందికి తెలిసిందే, కొత్తగా తెలిసినవారు మాత్రం ఆశ్చర్యపోతారు. సముద్రాల అనే ఒక మహాసంస్థ ఒక్కరివల్లా నడవదనేది అర్థం చేసుకోవాలి. ఆయన సాహిత్యం మొత్తం పరిశీలించి చూస్తే శైలీభేదాలు కనిపిస్తాయి. ఒక్కో కవిది ఒక్కో సంతకం. తేడా వస్తే కనిపెట్టడం పెద్ద కష్టమేమీ కాదు. సముద్రాల పేరిట వ్యాప్తిలోకి వచ్చిన అనేక పాటలు ఒక మహామహుడు రాసినవి. అవి మైత్రీబంధంతో ఆయన ఇచ్చిన పాటలని పరిశ్రమలో చాలామందికి తెలుసు. సముద్రాల పేరిట వచ్చి, మల్లాది రామకృష్ణ శాస్త్రి హస్తవాసి పూర్తిగా కనిపించే పాటలు దేవదాసు, విప్రనారాయణ, దొంగరాముడు ఇత్యాది అనేక చిత్రాల్లో మనకు కనిపిస్తాయి.

'చిగురాకులలో చిలకమ్మా
చిన్నమాట వినరావమ్మా
మరుమల్లెలలో మావయ్యా
మంచిమాట సెలవీవయ్యా'

అదే విధంగా

'మొర లాలించవే లాలించవే'

లాంటి ప్రయోగాలు.

కలిమి లేములు కష్ట సుఖాలు
కావడిలో కుండలనీ భయమేలోయి
కావడి కొయ్యేనోయ్ కుండలు
మన్నేనోయ్
కనుగొంటే సత్యమింతేనోయి

లాంటి వేదాంత రహస్యాలను అచ్చతెనుగులో 'కట్టె కొట్టె తెచ్చె' తరహాలో చెప్పిన పాటలు ఎన్నో సముద్రాల సాహిత్యం పేరిట చలామణి అయ్యాయి.

పూజ్యులు, గురుతుల్యులు అయిన మల్లాది రామకృష్ణశాస్త్రిగారు మహా కథకులు. మహా పండితులు. ఇలా మహామహా అనడంలో ఉద్దేశం మహా అనే మాటకు సరిపోయే అతికొద్దిమంది ముఖ్యులలో ఆయన ఒకరు అని నా అభిప్రాయం. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్ల భాషల్లో పండితుడు. కథా సరిత్సాగరాన్ని మధించిన మహానుభావుడు. అన్ని భాషల్లో ఉన్న కథలు చదివారు. అచ్చతెనుగు నుడికారానికి గుడి కట్టిన వారాయన. జాను తెనుగు, తేనె తెనుగు, తేట తెనుగు ఆయన గడించిన సంపదలు, పంచిపెట్టిన ఐశ్వర్యాలు. వారి శిష్యరికం చేసే మహద్భాగ్యం నాకు మద్రాసులో కొన్నాళ్లపాటు కలిగింది. పానగల్ పార్కుకు ఎదురుగా ఉండే పేవ్‌మెంట్ పార్లమెంట్‌లోనూ, ఇతర చోట్లలోనూ వారి సాన్నిధ్య భాగ్యం కలిగింది. ఆంధ్రపత్రికలో పనిచేసే రోజులలో వారిదగ్గరకు వెళ్లి కూర్చోవడం నాకు అలవాటు. ఆయన మాట్లాడినప్పుడల్లా మహత్తరమైన ఎన్నో విషయాలు తెలుసుకునేవాణ్ణి. దరిజేరిన ప్రతిసారీ ఎన్నో జీవన సత్యాల్ని అలవోకగా బోధించిన మహా గురువు. పాటలలో ఆయన నుడికారాన్ని ఇట్టే చెప్పేయవచ్చు.

'తెల్లవారవచ్చె తెలియక నాస్వామి
మళ్లి పరుండేవు లేరా
మళ్లీ పరుండేవు లేరా....'

వంటి శబ్దాలు ప్రయోగించారు. తెలుగు పాట ఎలా రాయాలో ముందుతరాలవారికి తెలిసేలా నిర్దేశకత్వం నెరిపారాయన.

తెలుగు సినిమాపాటకు ఎంతో ఉన్నతినీ, వైభవాన్ని కలిగించిన మహానుభావుడుగా ఆయన గుర్తుండిపోతారు. ఆంగ్లకవుల హృదయవేదనను తెలిగించి అద్భుతమైన గీతాలు సందర్భోచితంగా మల్లాది రాశారు. స్వరపదసంయోగం ఆయనలో చక్కగా కనిపిస్తుంది. మహా సంగీతాభిజ్ఞుడాయన. చివరకు మిగిలేది చిత్రంలో 'ఓ సుధలోక సుహాసినీ మధులోక విలాసినీ' అని ఓ పాట రాశారు. ఒక వంగ సాంప్రదాయపు సంస్కృత సమాసీకరణ ప్రవేశపెట్టి రాశారు ఆపాటను. సిచ్యువేషన్‌కు ఆ పాట చక్కగా అతికింది. చూసి విని ఆనందించిన వారికి తెలుసు ఈ సంగతి. కీట్స్, షెల్లీ వంటి మహాకవుల హృదయవేదన ప్రేమ గీతాల్లో, విరహ గీతాల్లో పునఃస్థాపించి తెలుగు సాహితీ క్షేత్రంలో అరుదైన పంటలు పండించారు. ఉదాహరణకు 'A thing of beauty is a joy forever' అన్న కీట్సు కవితలోని సొగసును 'అందమె ఆనందం ఆనందమె జీవిత మకరందం' అన్న పాటలో ఆయన నిక్షేపించారు. శబ్ద చమత్కారం ఆయనకు కొట్టిన పిండి. 'కన్యాశుల్కం' చిత్రంలో 'చిటారు కొమ్మన మిఠాయిపొట్లం చేతికందదేం గురుడా వాటం చూసి వడుపు చేసి వంచర కొమ్మను నరుడా'

అన్న పాట దీనికి తార్కాణంగా పేర్కొనవచ్చు. కథకులుగా జాను తెలుగు కథకు ఒక రూపాన్నిచ్చి కథనంలో కొత్త ఒరవడి తెచ్చిన మల్లాదిగారి రుణం తెలుగు పాఠకలోకం ఎప్పుడూ తీర్చుకోలేదు. కొమరయ్య కోన, ఖామోష్ మొదలైన చిన్న కథలతోపాటు 'కృష్ణా తీరే' అన్న కథానికల సంపుటి ఇలా ఎన్నైనా ఉదహరించవచ్చును. తిక్కనగారి పుట్టుపూర్వోత్తరాలను చాలా చక్కని చమత్కారంతో వర్ణిస్తూ రాసిన చేయి ఆయనది.

తెలుగు సినిమా సాహిత్యంలో పింగళి నాగేంద్రరావుగారిది ఒక విశిష్టమైన అధ్యాయం. Three dimensions of a concept అనేది నిర్మించి నిరూపించగలిగిన ఏకైక రచయితగా ఆయన దర్శనమిస్తారు. ఉటోపియాలోంచి, ఫాంటసీ లోంచి అనేక కేరక్టర్స్ వాటి స్వరూప స్వభావాలు, వేషభాషలు, కంఠస్వరం దగ్గరనుంచి అన్నింటిని ఆకళింపు చేసుకుని సృష్టించిన మహారచయిత పింగళి అంటే అతిశయోక్తి కాదు. బహుశా కథ, కథనం, సంభాషణలలో ఈ రకమైన ప్రయోగాలు ఆయన ద్వారానే జరిగాయని భావిస్తాను. ముఖ్యంగా 'పాతాళభైరవి'లో మాంత్రికుని పాత్ర. ఆ మాంత్రికుడు నేపాళ మాంత్రికుడు. వామాచార పూజలు చేస్తాడు. వేదం నిషేధించిన పూజలవి. క్షుద్రపూజలు చేసి 'పాతాళభైరవి' అనే గ్రామదేవతను ప్రసన్నం చేసుకోవాలనుకుంటాడు. మంత్రపుష్పంలో సుస్వరంగా పలికే వేద మంత్రాలను తిరగరాసి మాంత్రికుడితో పింగళిగారు ఒక చిత్రమైన భాషగా పలికించారు. హాంఫట్, అలంఅలం, హైహై నాయికా ఇలాంటి కొత్తమాటలెన్నో సృష్టించారు. సంస్కృత, పాళీ, ప్రాకృత భాషలన్నిటినీ ఇందుకు ఆయన వినియోగించుకోవడం విశేషం. మాటలు, పాటలకు సంబంధించి పింగళిని ఒక మహాశిల్పిగా చెప్పవచ్చు. ఆయన చేయని ప్రయోగం లేదు. జానపద, పౌరాణికాలే కాదు, 'పెళ్లినాటి ప్రమాణాలు' వంటి ఒక సాంఘికానికి ఆయన మాటలు సమకూర్చిన తీరు అద్భుతం. వ్యావహారికానికి పెద్దపీట వేయడమే కాదు, పాత్రల ఆకార వికారాలకు తగినవిధంగా మాటలు రాశారు. ఏ పాత్రా, ఏ డైలాగూ కృత్రిమంగా చెప్పినట్టు అనిపించదు మనకు. పాత్రలు కదలుతాయి. జీవిస్తాయి.

'నమస్కారమండీ'

'ఊఁ....'

'మరి ఆ కుర్రవాడు బైట కూర్చున్నాడు'

'కూర్చోబెడితే కూర్చోడూ!, ఇలాంటి డైలాగులు పాత్రధారి టోన్, ట్యూన్ తెలుసుకున్నవారు తప్ప రాయలేరు. 'ప్రకటనలు', 'అమ్మకాలు' (అల్లు, చదలవాడ) వంటి పాత్రలు ఆయనకే ప్రత్యేకం. ఆయన ప్రతి డైలాగు ప్రజలలోకి వెళ్లి స్థిరపడింది. జానపద పాటలు ఉన్నాయని అందరికీ తెలుసు కానీ జానపద మాటలు ఉంటాయని నిరూపించిన మహారచయిత ఆయన. మోసం గురూ, సాహసం శాయిరా డింభకా! ఇలాంటివి ఎన్నైనా ఉదహరించవచ్చు. నలభై ఏళ్లుగా తెలుగు జనం నాలుకలమీద నాట్యాలు చేసే డైలాగులు రాయడం ఆయనకే చెల్లింది. పాటలలో వారు ఉపయోగించే తమాషా వైష్ణవ పరిభాష ఉంటుంది. 'జగమునె ఊటీ శాయగా' అంటారాయన. అక్కడ సంగీతానికి అలా అంటే అనువుగా ఉంటుందని భావించి ఆ మాట వేసి ఉంటారు. ఒక తమాషా అయిన బేఫర్వాతనాన్ని, వయ్యారాన్ని, శృంగారాన్ని వెల్లడించే ధ్వని మహాత్మ్యం తెలిసిన మహానుభావుడు పింగళి.

చలనచిత్ర రంగంలో కొన్ని కాంబినేషన్‌లు ఉంటాయి. అలాంటిదే కె.వి.రెడ్డి పింగళి కాంబినేషన్. వారిద్దరూ కలసిన ప్రతిసారి స్వర్ణధార కురుస్తూనే ఉంటుంది. ఇదొక విడదీయరాని జంట. దర్శకులకు దృష్టిని, కథా రచయితలకు పుష్టిని, ప్రేక్షకులకు అపరిమితమైన సంతుష్టిని ఇస్తుంది నాగేంద్రరావుగారి పునః సృష్టి. ఆ విధంగా ఆయన మరో బ్రహ్మ. పాటల విషయానికి వస్తే పింగళి ఎన్నో చక్కటి సత్యాల్ని, ఎంతో అందంగా తేలికమాటల్లో వెల్లడించేవారు. ఆయన సీదా సాదాగా రాసిన పాటలకూ ఒక పరిమళం ఉండేది. 'పిడికిలి మించని హృదయంలో కడలిని మించిన ఆశలు దాచెను. వేదికలెక్కెను వాదము చేసెను. త్యాగమె మేలని బోధలు చేసెను, అయినా మనిషి మారలేదు, ఆతని కాంక్ష తీరలేదు'. ఇవి మామూలు మాటలుగానే అనిపిస్తాయి. కానీ సంగీతంలో అద్భుతంగా వస్తాయి. Fragrance of Romance ఆయా పాటలలో నిగూఢంగా దాగి ఉండి ప్రేక్షకుల్ని, శ్రోతల్ని ఆకట్టుకుంటుంది. ఈ నైపుణ్యం పింగళిగారిలో ఉన్నట్టు వేరెవరిలోనూ లేదు. 'చల్లగ చూడాలి పువ్వులు అందుకు పోవాలి మల్లె సుగంధం మనసున జల్లి మళ్లీ అల్లరి న్యాయమా' అని 'పెళ్లి నాటి ప్రమాణాలు' చిత్రానికి ఆయన రాసిన మాట ఆ రోజులలో నాబోటి యువకులంతా పాడుకునేవారు.

పింగళి సాహిత్యంలో అనర్ఘమైన రత్నాలెన్నో ఉన్నాయి. శిల్పాలెన్నో ఉన్నాయి. ఆయన శశిరేఖను వర్ణిస్తూ 'చెలువములన్నీ చిత్రరచనలే, చలనము లోహో నాట్యములే' అంటారు. అందాలు కదిలితే అదే నాట్యం, అదే శృంగారం అనే భావనను చక్కగా చెప్పారు. 'బృందావన మది అందరిది గోవిందుడు అందరివాడేలే' అనే పాటకూడా పింగళివారి రచనాశైలిని పట్టిచ్చేపాట.

కవి ఈ రోజు అత్యాధునికమైన సినిమా రంగంద్వారా ఒక కట్టేసిన కుక్కకంటే హీనంగా బతుకుతుండడం, నిర్నామధేయుడు కావడం, నిర్నామ కర్మలాచరించడం, కవిత్వం అనేది ఎంత చవుకబారుతనానికీ, నిరాదరణకీ లోనైందో చెప్పకచెప్పే విషయాలు. ఆనాటి కవులు పూర్తి స్వాతంత్ర్యాన్ని, పూర్తి గౌరవాభిమానాల్ని చూరగొని ఆదరణకు పాత్రులై చేసిన కవితాలాపాలు మనకు తెలుసు.

ఇప్పుడు వారు సర్వవిధాలుగా భ్రష్టత్వం పొందిన కవిత్వాన్ని పట్టుకొని దేహి అనాల్సిన పరిస్థితులు దాపురిం చాయి. ఈ పరిస్థితులు 'కవియై పుట్టుట కన్న కర్మ పరిపాకంబున్నదే' అన్న తిరుపతి వేంకటకవుల మాటలు గుర్తుకు తెస్తున్నాయి. ఆనంద గజపతి దర్శనానికి వెళ్ళినపుడు ఆయన 'నేనీ కవిత్వాలు, గివిత్వాలు వినను పొమ్మని' చెపితే అప్పుడు ఆ మహాకవులు చెప్పిన పద్యం ఒకటి ఈ సందర్భంలో సరిగా సరిపోతుంది.

'సంగర శక్తి లేదు వ్యవసాయము సేయుట సున్న సంతలో అంగడి వేసి అమ్ముటది అంతకు మున్నె హుళక్కి కాన బొంగు భుజాన వేసుకుని పోయెదమెచ్చటికైనగాని ముష్టి చెంబుంగొని పెట్టు మొక్కటి అమోఘమిదేగదా దంతి రాణ్నృపా'.

ఇప్పటి కవులు రానురాను ముష్టి జోలె భుజాన వేసుకొని వెళ్లాల్సిన పరిస్థితులు వస్తున్నాయి. స్వయంగా సృష్టికర్త అయివుండి ఆ సృష్టిలో స్వచ్ఛందంగా జరగవలసిన ప్రసవాలకు సిజేరియన్స్ చేయించుకుంటున్నాడు. కెమికల్స్, శస్త్రాలకు లొంగిపోతున్నాడు. ఆంక్షలు, ఆధిపత్యాలు, అక్రమ క్రమీకరణాలు. శూన్యంలో పాటరాయడం ఏమీ ఉండదు. సందర్భమూ ఉండదు. ఓ కథంటూ ఉంటే సందర్భముం టుంది. కథకే గతిలేనప్పుడు ఇంకా సన్నివేశం ఎక్కడుంటుంది? సన్నివేశం లేందే పాట ఎక్కడుంటుంది? ఒకవేళ సన్నివేశం లేకుండానే రాసే గీతం అకవిత్వం కాక ఏమవుతుంది? ఇదంతా ఇప్పటి గోడు. ■

తొలి చరణాలకు సిరిమల్లెలు కట్టిన వాళ్లు

బి. రజనీకాంతరావు

రంగస్థల నాటకాలలో హార్మోనిస్టులుగా ఉండి పాటలకు, పద్యాలకు సహకార వాద్యం వాయించేవారిలో సమర్థులూ, మూకీ సినిమా హాల్సులో చిత్రంలోని సన్నివేశాలకు అనుగుణమైన నేపథ్య సంగీతం హార్మనీపై ప్రక్కన తబలా సహకారంతో వాయిస్తూ, పాత్రల గురించీ, కథా సన్నివేశాల గురించీ వ్యాఖ్యలు చేసే కామెంటేటర్లలో సమర్థులయినవారూ-1935 ప్రాంతంలో తెలుగు టాకీలు తియ్యడం మొదలుపెట్టడంతో, వాటికి సంగీత దర్శకులుగా పని చేసేవారు. అలాంటి కామెంటేటర్లలో కాకినాడ సినిమా హాల్సులో పేరు పడిన వ్యక్తి కాళ్ళకూరి సదాశివరావు. ఎ.టి. రామానుజులూ, ఆకుల నరసింహారావూ, కొప్పరపు సుబ్బారావుగార్లు రంగస్థల నాటకాల సంగీత గురువులయ్యారు, సినీమాలకి సంగీత దర్శకులయ్యారు.

మొదటి నుంచీ రంగస్థల దర్శకులుగా పని చేస్తూ తరువాత సినీమా సంగీత దర్శకులుగా పేరు పడినవారున్నారు. అలా నిలబడినవారిలో తొలి విడతలోని వారు సాలూరు రాజేశ్వరరావు, చిత్తూరు నాగయ్య, భీమవరపు నరసింహారావు (బి.ఎన్. ఆర్).

ఈ ముగ్గురూ రంగస్థల నాటకాలకి హార్మనిస్టులుగా సహకరించినవారే. వీరిలో బి.యన్. ఆర్. మాలపిల్లకి సంగీత దర్శకుడు. ఇది సారథి వారి చిత్రం. గూడవల్లి రామబ్రహ్మం నిర్మాత. బసవరాజు వెంకట అప్పారావు అనే మహనీయ ఆధునిక గేయకర్త గేయాలు బి.యన్.ఆర్. సంగీతంతో అంతకు ముందరి ఆధునిక గాయకుల వరుసలకన్నా చాలా జనరంజకమైన వరుసలతో ప్రజలలోకి చొరబడిపోయి ఆ పాటలు చిత్రానికీ, పాడినవారికీ కూడా చాలా పేరు తెచ్చిపెట్టాయి.

"నల్లవాడే గొల్ల -పిల్లవాడే చెలియ ;
కల్లగాదే వాని వల్లో జిక్కితినే"

అని అంతకుముందు ఖండగతిలో - (తకిటతక) పాడుతూండే గేయం.

చతురశ్రగతిలో (10+10 మాత్రలకి బదులు) 4+4+4+4 -

అంటే 16 మాత్రలలో సంగీత రచన చేసి బి.ఎన్.ఆర్ ఆ పాటని సుందరమ్మ చేత పాడించి, మంచి పాపులారిటీ కల్గించారు.

ఆయన సంగీతం చేసిన చెంచులక్ష్మి జానపద సంగీత వరుసలతో జనంలో అల్లుకుపోయింది. సంగీతానికి తెలుగుతనంతో నువ్వానేనా అని పోటీపడిన ఆ తొలి రోజుల్లో రెండు చిత్రాలు - చెంచులక్ష్మికి బీయన్ఆర్, భక్త ప్రహ్లాదకి సాలూరు రాజేశ్వరరావు- సంగీత దర్శకులు.

నరసింహావతార కథే గనుక రాజేశ్వరరావు సంగీత దర్శకత్వం వహించిన దానిలో ప్రహ్లాద హిరణ్య కశిపుల పాత్రలూ, హరికథా భాగమూ భాగవతంలోని పోతనగారి పద్యాలూ, ప్రహ్లాదుని భక్తి సంకీర్తనలూ వస్తాయి. ఆ భక్తి కీర్తనలలో ఒకటి-

"పాలకడలిలో శేషశయ్యపై
పవళించేవా దేవా!" అని

ప్రహ్లాద పాత్ర ధరించిన ఒక బాలిక చేత రాజేశ్వరరావు పాడించిన ఈ పాటని విన్నవారు తమలో తాము తిరిగి పాడుకోకుండా ఉండలేరు. యమన్ రాగంలో భక్తి రసం ఉట్టిపడుతూ ఉంటుంది.

ఈ సంగీత దర్శకులకు ముందు హిందీ సినిమాల పాటల రికార్డులు వేసి, వాటి స్వరాలలో తెలుగు మాటలు కూర్చి పాటలు రచింపజేసి, సంగీతం అమర్చే చిత్రాలు హెచ్.ఎమ్. రెడ్డిగారి గృహలక్ష్మి వంటివి. అయితే ఈ గృహలక్ష్మిలో కన్నాంబ పాడినది : "సగము రాతిరి అయ్యెనే జగము కన్నులు మూసెనే నాథా కానవా, పూనవా కరుణను - రోహిణి కలలోని రోదనా మాకు కందోయిలో వేదనా, నీదు ప్రియురాలి కన్నీటి చూపుల పాపము బాపగ రావా, కానవా పూనవా కరుణను" ఇది కలకత్తాలో తయారైన బెంగాలీ పాట వరుసలో కూర్చిన తెలుగుపాట. సినీమాలో కథా సందర్భానికీ కన్నాంబ రసవద్గానానికీ సరిగ్గా సరిపోయినందుచేత - నాకు ఇన్నాళ్ళకీ జ్ఞాపకం ఉండిపోయిందనుకుంటాను.

రేడియోలో నా నాటకాలు ప్రసారం అయ్యాక, నేను - నిలయ కళాకారుడిగా చేరే లోపున పితృమిత్రులయిన ఏవడ్ల మన్నాటి కుటుంబరావు సిఫార్సుతో ఒకటి రెండు నెలలు-రోహిణీవారి (హెచ్.ఎమ్.రెడ్డి) కంపెనీలో సంగీత దర్శకత్వానికి అప్రెంటిస్ చేశాను. శర్మా బ్రదర్స్‌గా తరవాత రేడియోలో పేరు పొందిన సోదరులు వ్యాదగోష్టి నిర్వహిస్తూ, హిందీ సినిమా పాటలేవో గ్రామఫోను రికార్డుపైన పాడించి, హార్మనిస్టు మునిస్వామి స్వరాలు రాసుకోగా ఆ వరుసలో పాట రాయమనేవారు. నాకది నచ్చక, రెండో నెల చివర ఆ కంపెనీ వదలి ఇవతలికి వచ్చేశాను.

రాజేశ్వరరావు తొలి చిత్రంలో ఒకటి (కృష్ణ లీలలు) బొంబాయిలోనూ, మరొకటి (ఇల్లాలు) కలకత్తాలోనూ తీశారు. బొంబాయిలో మరాఠీ పాటల బాణీలూ కలకత్తాలో బెంగాలీ కీర్తన్‌శైలీ రాజేశ్వరరావు సంగీతంలో ప్రతిబింబించేవి. అయితే ఆ వరసలో- ఆత్మీయమైన కర్ణాటకత్వం కూడా ప్రతిబింబించేది.

బి.యన్.ఆర్. సంగీతంలో పూర్తిగా తెలుగుదనం కనబడేది. రైతుబిడ్డ సినిమాలో టంగుటూరి సూర్యకుమారి పాడిన "రావోయి వనమాలీ బిరబిర" అనే పాటా, ఆ చిత్రంలో ఒకటి రెండు దేశభక్తి గీతాలూ, సుందరమ్మ పాడిన "చిలిపి చేష్టలు చేయ చెట్టుకు కట్టారా చిన్ని నా ముద్దు కృష్ణా" వంటి బసవరాజు అప్పారావుగారి పాటా, "ఇన్నాళ్ళవలె కాదమ్మా" అనే క్షేత్రయ్య పదం, కూచిపూడి శైలిలో వేదాంతం రాఘవయ్య ఆమె చేత అభినయం చేయించడమూ మరవరాని సన్నివేశాలు. అంటే నాటకాలలోని సంగీతపు వరసల ప్రభావంలేని సంగీత రచన చేసిన తొలి సంగీత దర్శకుడు బి.యన్.ఆర్ అని చెప్పుకోవాలి.

సావిత్రి, తులాభారం రంగస్థల నాటకాల ఇతివృత్తాలు సినిమాగా, తీసినప్పుడు వాటి సంగీత రచయిత పాపట్ల కాంతయ్యగారి పాటలనే తెరకెక్కించారు. అలాగే సక్కుబాయి నాటకంలోని పాటలు రచించినది దైతా గోపాలం. సంగీతం నిర్వహించినది హార్మనిస్టు ఎ.టి.రామానుజులు. ఈ పాటలు వారి

కర్తృత్వంతోనే తెరకెక్కాయి.

మాలపిల్ల, సుమంగళి చిత్రాలలో దేశనాయకుడి పాత్ర ధరించి సాంఘికోపదేశ గీతాలు పాడే పాత్రలు ధరించిన చిత్తూరు నాగయ్య చిత్తూరులో రామవిలాస సభకు రంగస్థల నాటక సంగీత నిర్మాతగా అనుభవాన్ని పురస్కరించుకుని బి.యన్. రెడ్డి, కె.వి. రెడ్డి వంటి దర్శకుల కంజాయింపులో సంగీత దర్శకుడిగా, కొంత తెలుగుతనం ఉట్టిపడే సంగీతం తయారు చేశారు. సుమంగళి, వందేమాతరం, దేవత వంటి చిత్రాలకు నాగయ్యగారు కూర్చిన సంగీతంలో ఒక గుణం ఉంది. ఒక విధమైన ప్రబోధగేయాలకు ఉపదేశిక గేయాలకు పాడించే స్వభావం గల బాణీలు ఆయన కూర్చారు. "పసుపు కుంకుమబాలా, నీకు జన్మహక్కు గాదా!' ' వంటి పాటలను రైలులో బిచ్చగాళ్ళు కూడా పాడేవారు.

రాజేశ్వరరావు ఇల్లాలులో సాంఘిక చిత్రాలకు సంగీతం సమకూర్చే తొలి ప్రయత్నం కనిపిస్తుంది. వైవిరావు మళ్ళీ పెళ్ళి, తాసిల్దారు, విశ్వమోహిని సినిమాలలో కూడా ఇతర సంగీత దర్శకులు సాంఘిక చిత్ర సంగీత ప్రయోగాలను చేశారు. ఓగిరాల, పద్మనాభశాస్త్రిగార్ల సంగీతంలో "మావారూ తాసిల్దార్" అనే పాటలోను, "వస్తాడే మా బావ" అనే నాగయ్యగారి పాటలోను సాంఘిక చిత్ర సంగీత రచనా ప్రయత్నాలు కనిపిస్తాయి.

వాహినీవారి స్వర్గసీమ, సారథివారి గృహప్రవేశం సినిమాలకి నేను కూర్చిన సంగీతంలో 'ఓహో పావురమా', ఓ తపోధనా సుందరా యౌవన మదభర మధుకరా', హాయిసఖీ, బ్రదుకే హాయిసఖీ" "ఎవని రాకకై ఎదురు చూచెదో ఏకాకివిలే బేలా", "గృహమే కదా స్వర్గసీమా", "వెనుకాడెదేలనోయీ, వెనుకాడెదేలవోయీ నరనారులు సంఘమునకు నయన ద్వయమ్ముకారొ",

"పితకో, పతికో, సుతునకో ఆజీ
వితమూ విధేయతా యుగయుగాలకు
లభింపదో యిక స్వతంత్రతా" - వంటి

పాటలున్నాయి.

వీటి సంగీతంలో విదేశీ వాద్యగోష్ఠి ప్రభావం, పాటలోని రసభావ నిరూపణ చేసే చరణాంతర సంగీతం, సమకాలిక సంగీత దర్శకులకు తరువాతి తరం వారికి క్రొత్త దృష్టినిచ్చాయి. ఈ విధంగా ఒక కొత్త కెరటం సినీ సంగీతంలోకి వచ్చి అప్పటికి ఒక నవయుగాన్ని తీసుకొచ్చే ప్రయత్నం చేసింది. ■

మనోజ్ఞ సంగీత స్రష్ట 'అశ్వత్థామ'



"మనసే నందనవనము" అన్న 'మాయింటి మహాలక్ష్మి" చిత్రంలోని మల్లాది రామకృష్ణ శాస్త్రి రచనకు అందమైన బాణీలు కూర్చిన అశ్వత్థామ సంగీతం అందించిన చిత్రాలు రాసిలో తక్కువైనా 'వాసి'లో మిన్న అని చెప్పాలి. ఆ చిత్రంలోని "ఈల వేసి పిలువకోయీ" అన్న యుగళగీతం "నువ్వంటేనే నాకు మోజు" అన్న ఆరుద్ర రచన ఎన్నదగినవి. నాగయ్య గారి ప్రోత్సాహంతో 'త్యాగయ్య'లో చిన్న వేషాన్ని పోషించి 'బీదల పాట్లు'కు సంగీతం అందించారు. అశ్వత్థామను అమితంగా అభిమానించి ప్రోత్సహించిన వ్యక్తి చిత్తజల్లు పుల్లయ్యగారు. ఆయన తీసిన సంపూర్ణ హాస్య చిత్రం "పక్కింటి అమ్మాయి"కి అశ్వత్థామ సంగీతం అందించారు. ఆ చిత్రంలోని గీతాలు లలితలాలిత్యమైన బాణీలకు సంకేతాలు. అలాగే పుల్లయ్యగారి మరో హాస్యచిత్రం సోషియో ఫాంటసీ "దేవాంతకుడు" చిత్రంలో "జన్మమే తరించినది జవరాలా నీవలన" అన్న పాట "గో గో గో గోంగూర జై జై జై ఆంధ్ర" అన్న హాస్య గీతం ఆయన సంగీత వైవిధ్యానికి నిదర్శనం. "కలిమి లేములు" లోని మల్లాది రచన "కొమ్మల మీద కోతి కొమ్మొచ్చులాడింది" తేట తెలుగుదనానికి ఉదాహరణ.

'ఉమాసుందరి' చిత్రంలోని "మాయా సంసారం తమ్ముడూ" అన్న పాట ఘంటసాల, పిఠాపురం పాడగా ఎన్.టి.ఆర్. నాగభూషణంపై చిత్రీకరించినది అశ్వత్థామ సృష్టి !

అయితే అశ్వత్థామ సంగీత స్రష్టగా అజరామరమైన కీర్తిని సంపాదించిన చిత్రం ఘంటసాల బలరామయ్య తీసిన "రేచుక్క". ఈ చిత్రంలోని పాటలన్నీ షడ్రసోపేత వివాహభోజనం లాంటివి. "ఆ మనసేమో, ఆ సొగసేమో, ఓరయ్య బంగారు స్వామి" "బలే బలే పావురమా" "ఆయె సంబరమె ఆయె పండుగలె" - ఏ పాట సోయగం దానిదే! బహుశా మల్లాది రామకృష్ణశాస్త్రిగారి రచనా మాధుర్యం అందుకు ప్రేరణ పేర్కొనవచ్చు.

'ఆరుద్ర-పెండ్యాల', 'ఆత్రేయ-మహదేవన్' 'వేటూరి-చక్రవర్తి' గొప్ప కాంబినేషన్‌గా చెప్పుకోవాలి. 'మల్లాది-అశ్వత్థామ' వీరిది కూడా అలాగే హాయి గొలిపే కాంబినేషన్! అందులో పైన పేర్కొన్న ఉదాహరణలు బహు కొద్ది మాత్రమే ! ■

నూరు మేడల నాయుడు



జెమినీ వాసన్... ఎవి మెయ్యప్పన్... నాగిరెడ్డి, చక్రపాణి... ఇలా చలన చిత్ర రంగంలో కృషి చేసిన మహానుభావులు నడిచిన మార్గంలో

నడుస్తూ... ఇవాళ చిత్ర పరిశ్రమలో ఒక అగ్రశ్రేణి నిర్మాతగా గుర్తింపుపొందిన శ్రీ డి. రామానాయుడు కీర్తి ప్రతిష్టల వెనుక మూడు దశాబ్దాల కృషి వుంది! ముప్ఫయ్యేళ్ళ సినిమా చరిత్ర ఉంది. తెల్లని మడత నలగని బట్టల్లో.. హుందాగా కనిపించే రామానాయుడు ఈ స్థాయికి చేరడానికి... కారణం కేవలం అదృష్టం కాదు!

1962 జూన్ 24న కారంచేడునుండి మద్రాసు వెళ్ళిన రామానాయుడు... ఈనాటి వరకూ... విశ్రాంతి అనేది లేకుండా... పరిగెడుతూ.. అదృష్టాన్ని ఛేజ్ చేసి పట్టుకున్నారు-

ఇవాళ రామానాయుడు సాధించనిది... ఏదీ లేదు!.. మంచి స్టూడియో, రికార్డింగ్ థియేటర్, డబ్బింగ్ థియేటర్స్, కలర్ లాబ్, ఎడిటింగ్ రూమ్స్, వంద సినిమాలు తీసిన గిన్నిస్‌బుక్ రికార్డు, ఎన్నో అవార్డులు, ప్రింటింగ్ ప్రెస్, డిస్ట్రిబ్యూటింగ్ ఆఫీసులు, చిత్ర పరిశ్రమకు సంబంధించి ఆయనకు లేనిది ఏదీ లేదు. కానీ- ఆయన పరుగులు ఆగలేదు-

'ఇంకా ఎందుకీ పరుగు?... విశ్రాంతి తీసుకోవచ్చుగా...'

రామానాయుడు : విశ్రాంతి అంటే... పనీ పాటా లేకుండా కూర్చోడమా! అలాంటి విశ్రాంతి నాకు వద్దు! నేను కష్టపడి కట్టుకున్న ఈ స్టూడియో చూసుకుంటూ.... అన్ని సాధించినట్టేనా? ఇంకా ఏదయినా మిగిలిపోయిందా అని ఆలోచిస్తాను. నా తర్వాత తరం వారంతా ఇవన్నీ చూసి ఆనందిస్తారు! నా తర్వాత కూడా నన్ను పదే పదే అనుకుంటారు. తలచుకుంటారు! నేను కట్టుకున్న ఈ స్టూడియో రేపటి సినిమా రంగానికి ఎంతో ఉపయోగపడుతుంది నా తర్వాత కూడా ఈ స్టూడియో పదిమంది కార్మికులకు అన్నం పెడుతుంది... అని ఆనందించడంలో వున్న విశ్రాంతి... తిని కూర్చోడంలో రాదు!

నేను శతచిత్ర నిర్మాతగా గిన్నిస్‌బుక్‌లో ఎక్కినంత మాత్రాన నా బాధ్యత తీరిపోలేదు! వృద్ధులకు ఆశ్రమం కట్టినంత మాత్రాన నా ఆశయాలన్నీ నెరవేరవు! ఇంకా ఎన్నో చెయ్యాల్సి వుంది.

ప్రశ్న : మీరు ఈ సినిమా రంగంలోకి ఎలా వచ్చారు? ఎలా నిలబడగలిగారు?

రామనాయుడు: 1962లో ఏదో ఒక వ్యాపారం చెయ్యాలనే మద్రాసు వెళ్ళాను- కానీ... నా మనస్తత్వానికి ఏ వ్యాపారం కుదరలేదు! అప్పుడు సినిమా రంగంలో దిగాలనుకొని.. ఆనాటి దర్శకుడు రామినీడు దర్శకత్వంలో నలుగురు మిత్రులతో కలసి అనురాగం అనే సినిమా ప్రారంభించాను. నేను నా మిత్రులకు ముందే చెప్పాను. నిర్మాతగా నా పేరు వెయ్యకపోయినా ఫర్వాలేదు. కానీ... సినిమా స్క్రిప్టు దగ్గర్నుంచీ... ఫస్టు కాపీ వచ్చేవరకూ ప్రతి శాఖలో నేను పనిచేసి అందులోగల మెళకువలను నేర్చుకుంటాను అని- వాళ్లు సరే అన్నారు- నేను ఆ సినిమాకి అన్ని శాఖలలో సహాయకునిగా వుండి సినిమాకు సంబంధించి ప్రతి విషయాన్ని అధ్యయనం చేశాను- ఒక సినిమా విజయానికి... అపజయానికి గల కారణాలు.. నటీనటులతో, టెక్నీషియన్లతో ఎలా మాట్లాడాలి, ఎవరితో ఎలా పని చేయించుకోవాలి అనే వివరాలు రామినీడుగారు బాగా చెప్పారు-. అలాగే... నేను అనురాగం నిర్మించిన నాలుగు నెలల్లో చాలా విషయాలు తెలుసుకోగలిగాను. అనురాగం సినిమా బాగా వచ్చింది. కానీ... విడుదల చేసిన సమయంలో భారీ వర్షాలు పడడంతో పెట్టుబడి రాలేదు. నా పెట్టుబడి పోయినా దానికి తగిన అనుభవం నాకు మిగిలింది-. వెంటనే మరో సిన్మా తీసి జరిగిన నష్టాన్ని పూడ్చాలని అనుకున్నాను-. మరో సిన్మాకి పెట్టుబడి పెట్టడానికి నా స్నేహితులు ముందుకు రాలేదు- ప్రస్తుతం మాకు సినిమా వద్దు. కావాలంటే నువ్వు స్వంతంగా చేసుకో.. అన్నారు-. ఆ మాట నాకు ఒక సవాల్‌గా వినిపించింది. మా పెద్దబ్బాయి సురేష్‌బాబు పేరుతో బ్యానర్ పెట్టి యన్ టి ఆర్ ద్విపాత్రాభినయంతో 'రాముడు-భీముడు' చిత్రం తీశాను. బాగా సక్సెస్ అయింది. ఆ తర్వాత ఎన్నో మలుపులు... ఎన్నో సమస్యలు... ఎన్నో విజయాలు.... కష్టం.. సుఖం... రెండూ చూశాను- అప్పట్నుంచీ ఇప్పటి వరకూ అంటే వంద చిత్రాలు వరకూ ప్రతి చిత్రం... ఒక పరీక్ష! అయితే... ఈ పరీక్షలో ఫెయిల్ అయితే కృంగిపోవడం, సక్సెస్ అయితే ఎగిరిపడడం నాకు అలవాటు లేదు! నా చిత్రం విజయం సాధించినపుడల్లా నేను జాగ్రత్త పడతాను. ఎందుకంటే.. ఈ సినిమా రంగంలో ముఖ్యమయినది... మొహమాటాలకు పోకూడదు! ఎవరో చెప్పారని చెయ్యకూడదు!... ముఖ్యంగా కథ ఎన్నిక... తారల టెక్నీషియన్ల ఎన్నిక... వారి వారి ప్రతిభను బట్టి జరగాలి తప్ప.. రికమెండేషన్‌లతో చెయ్యకూడదు! అసలు ఇది వ్యాపారం అనుకున్నప్పుడు.. సిన్సియర్‌గా వ్యాపారంగానే చెయ్యాలి! అలాగే... భారం మొత్తం దేవుడిమీద వేయడం కూడా సరిఅయినది కాదు! మన ప్రయత్నం సిన్సియర్‌గా వుండాలి! అప్పుడే దేవుడి మీద భారం వెయ్యాలి!

ప్రశ్న: మీరు ప్రారంభంలో సక్సెస్ తర్వాత 'ద్రోహి' అనే సినిమా తీశారు. అది సూపర్ ఫ్లాప్ అయింది. అప్పుడు మీరు ఎలా ఫీలయారు?

రామానాయుడు: అది నిజంగా పెద్ద దెబ్బ! అయితే... ఫెయిల్యూర్‌కి భయపడి పారిపోకుండా

'ప్రేమ్‌నగర్' చిత్రం ప్రారంభించాను. ఈ చిత్రంతో అటో ఇటో తేలాలని నిర్ణయించుకున్నాను. ఆ చిత్రం పూజనాడే పత్రికల వారికి చెప్పాను. నేను మద్రాసులో వుండాలా, కారంచేడు వెళ్ళిపోవాలా అన్నది ప్రేమ్‌నగర్ జయాపజయాల మీద ఆధారపడి వుందని! నేను ఆ మాట అనుక్షణం అనుకుంటూనే ఆ సినిమా తీశాను. ప్రేమ్‌నగర్ చాలా పెద్ద హిట్ అయింది. రాముడు భీముడు విజయం నా జీవితంలో తొలిమలుపు. అయితే.. ప్రేమ్‌నగర్ నన్ను పరిశ్రమలో నిలబెట్టింది! ఆ సక్సెస్‌తో నేను ఎంత ఆనందించానో అంత భయపడ్డాను! అక్కడి నుంచీ ప్రతి చిత్రం నాకో పబ్లిక్ పరీక్షలాగే భావించి తీశాను.

ప్రశ్న: మీరు హైదరాబాద్‌లో స్టూడియో కట్టాలని ముందునుంచీ అనుకొనేవారా?

రామానాయుడు: లేదు! అన్నపూర్ణా స్టూడియోకి స్థలం మంజూరు చేసినప్పుడు కూడా... జలగం వెంగళరావుగారు నన్ను అడిగారు. స్థలం కావాలా అని! నేను వద్దు అన్నాను. ఎందుకంటే... నాకు అప్పట్లో హైదరాబాద్ వచ్చే ఆలోచన లేదు! నాగిరెడ్డిగారి పిల్లలతో కలసి వుండడం వల్ల వాహినీ స్టూడియోలోనే స్వంత స్టూడియోలాగా నా చిత్రాలు తీసేవాడిని! అయితే... అన్నపూర్ణా స్టూడియో నా చిత్రం 'సెక్రెటరీ'తో ప్రారంభించవలసి వచ్చింది. అప్పుడు అన్నపూర్ణాలో సెట్ వేయడానికి మద్రాసు వాహినీ నుంచి కార్పెంటర్లను, ఆర్ట్ డైరెక్టర్‌ని తెచ్చి సెట్ వేయించుకున్నాను. ఆ చిత్రం ప్రారంభానికి వచ్చిన నాగిరెడ్డిగారు ఈ కొండల్లో స్టూడియో కడితే బాగుంటుంది అన్నారు. అప్పుడు నాలో ఈ ఆలోచన వచ్చింది. భవనం వెంకట్రామ్‌గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు నాకు, పద్మాలయావారికి ఈ స్థలాలు కేటాయించారు. రామారావుగారు ఓసారి ఈ స్థలం చూసి ఈ రాళ్ళలో స్టూడియో ఏం కడతావ్. అని అడిగారు. వ్యూ చాలా బాగుంది... అన్నాను. వ్యాపారం చేస్తావా, వ్యూ చూసుకుంటూ కూర్చుంటావా? మంచి స్థలం చూసుకోరాదా... అని నవ్వారు. కానీ.. నేను ఈ స్థలం బాగుందని అన్నాను. రాళ్ళన్నీ ఊరికే పగలగొట్టవచ్చు అనుకున్నాను.. కానీ... ఒక రాయి పగలగొట్టడానికి ఆర్నెల్లు పట్టేసరికి నాలో చాలా నిరాశ కలిగింది. కానీ.. అప్పటికే సురేష్‌బాబు.. నాతో వుండడం.. వెంకటేష్ హీరో అవడంతో.. వెనుతిరగకుండా.. స్టూడియో కట్టాలనే పట్టుదల పెరిగింది. వున్న డబ్బంతా రాళ్లలో పోశాను- ఈ రాళ్ళతో నేను పడుతున్న శ్రమనుచూసిన పత్రికలవాళ్ళు... ఇంతకీ మీ ఆశయం ఏమిటండీ అని అడిగారు. నేను చెప్పాను... స్క్రిప్టు తీసుకొని నా స్టూడియోలో అడుగుపెట్టిన నిర్మాత... ప్రింట్ తీసుకొని వెళ్ళాలి! అన్ని సౌకర్యాలు... ఈ స్టూడియోలోనే కలిగించాలన్నదే నా ఆశయం.. అని చెప్పాను. చెప్పడం సులువుగానే చెప్పాను... కానీ... ఆ కల నిజం అయేసరికి చాలా కష్టపడవలసి వచ్చింది!

ప్రశ్న: మిమ్మల్ని ప్రోత్సహించినవారు ఎవరు?

రామనాయుడు: నేను ఈ స్థాయికి ఎదగడానికి కారకులు విజయవాహినీ నాగిరెడ్డిగారు. పరిశ్రమలోకి వచ్చిన దగ్గర్నుంచీ వారిని చూసి నేను చాలా నేర్చుకున్నాను. ఆయన్ని చూసి ఎప్పటికయినా ఆయనలాగా అన్ని భాషల్లో సినిమాలు తీయాలి. పెద్ద స్టూడియో కట్టాలి. అనే భావాలు కలిగేవి! అలాగే.. నేను తెలుగు, హిందీ, తమిళం, కన్నడం, బెంగాలీ, ఒరియా అన్ని భాషల్లో సినిమాలు తీయాలని తీశాను. అలాగే... అందరిలో నెంబర్‌వన్ స్థానంలో వుండాలనేది నా కోరిక! అందుకే.. వంద చిత్రాలు తీసి.. గిన్నీస్ బుక్ రికార్డులోకి ఎక్కేను!

ప్రశ్న: టీవీలో వంద ఛానల్స్ వచ్చాయి! పెద్ద పెద్ద థియేటర్లు షాపింగ్ కాంప్లెక్స్‌లుగా మారుతున్నాయి. ఇలాంటి పరిస్థితిలో మన చిత్ర పరిశ్రమ భవిష్యత్తు ఏమిటి?

రామానాయుడు: నిజమే! సినిమా రంగానికి ఇవాళ టీవీ పోటీగా నిలచింది. కానీ.. మంచి కథతో... మంచి సినిమాలు తీస్తే ఇవాళ కూడా సక్సెస్ అవుతున్నాయి- లోగడ - ఏదయినా సినిమా... సుమారుగా ఉన్నా కూడా జనం చూసేవారు. ఇప్పుడు అలా కాదు!.. సినిమా చాలా బాగుంటేనే జనం థియేటర్లో చూస్తున్నారు. లేకుంటే టీవీ దగ్గరే వుండిపోతున్నారు. టీవీల్లో సినిమాలే కాదు.. మంచి సీరియల్స్ కూడా... ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటున్నాయి. అందువల్ల... లోగడలాగా... ఏదో సినిమా హడావుడిగా తియ్యడం... ప్రయోగాలు చెయ్యడం కుదరదు! మంచి కథతో.. ఎంతో బాగా తీస్తే తప్ప జనం చూడరు!

ప్రశ్న: తమిళంలో పెద్ద పెద్ద నిర్మాతలు... దర్శకులు.. టి.వి. సీరియల్స్ తీస్తున్నారు. మీకయితే చాలా నెట్ వర్క్ వుంది. మరి మీరు కూడా టి.వి. సీరియల్స్ తీసే ఆలోచన వుందా?

రామానాయుడు: టీవీ సీరియల్స్‌కు కావలసిన అనుమతి కూడా మాకు వచ్చింది. త్వరలోనే మేము టీ.వీ. సీరియల్స్ ప్రారంభిస్తున్నాం...

ప్రశ్న: మీరు వంద చిత్రాల నిర్మాతగా గిన్నీస్‌బుక్ రికార్డులోకి వెళ్తున్నారు... మీరు అనుకున్నవన్నీ సాధించారు. కానీ.. మీ దర్శకత్వంలో వస్తుందన్న చిత్రం ఇంకా రాలేదు...

రామానాయుడు: వస్తుంది! ... దర్శకత్వానికి తగిన సమయం దొరక్కనే ఈ ఆలస్యం జరిగింది. అంతే!

ప్రశ్న: ఇవాళ రాష్ట్రంలో చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధి గురించి... మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారి కృషి గురించి... ఏమయినా చెప్తారా?

రామానాయుడు: రాష్ట్రంలో చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందడమే కాదు.. మిగతా రాష్ట్రాలతో పోటీ పడి ... నెంబర్‌వన్ స్థానంలో నిలబడుతుందనే నమ్మకం ఏర్పడుతోంది. ఇవాళ... ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న కృషి చూస్తూ వుంటే... ఆశ్చర్యం కలుగుతోంది. ఆయన ఈ రాష్ట్రాభివృద్ధి కోసం... అవిశ్రాంతంగా కష్టపడుతున్నారు. ఆయన శ్రమ... పట్టుదల చూసి.. నేను ఒకరకంగా ఆయన అభిమానిని అయిపోయాను. రాష్ట్రంలో చిత్ర పరిశ్రమాభివృద్ధికి మొదట్నుంచీ... ప్రోత్సాహం లభిస్తూనే వుంది. అయితే చంద్రబాబుగారి హయాంలో పరిశ్రమకు ప్రభుత్వ ప్రోత్సాహమేగాక... ప్రతి ఒక్కరిలో చైతన్యం వచ్చింది. అందువల్ల... రాష్ట్రంలో పరిశ్రమాభివృద్ధికి ఏ ఆటంకమూ వుండదు!!

ప్రశ్న: కోట్ల రూపాయల వ్యయంతో... వందలాది ఎకరాల స్థలంలో శ్రీ రామోజీరావు సృష్టించిన రామోజీరావు స్టూడియో గురించి మీరేమంటారు?

రామానాయుడు: ఊహకందని సాహసం అది! భారతదేశంలోనే... అపూర్వ సృష్టి అది! రాష్ట్రంలో చిత్ర పరిశ్రమ అభివృద్ధికి రామోజీ స్టూడియో ఎంతో ఉపయోగిస్తుంది- రామోజీ స్టూడియో... నభూతో నభవిష్యతి!!


ప్రశ్న: కొత్తగా వచ్చే నిర్మాతలకి మీరేం చెప్తారు?

రామానాయుడు: నిర్మాతలకు ఒకరు చెప్తే తెలిసేది కాదు ఈ వ్యాపారం! అనుభవంతో తెలుసుకోవాలి! ఏ నిర్మాతయినా... దీనిని వ్యాపారంగా భావించాలి! ఇందులో.. మొహమాటాలు.. రికమెండేషన్‌లు వుండకూడదు! లోగడలాగా సినిమా నిర్మాణం.. సరదాగా చేసే వ్యాపారం మాత్రం కాదు!

- గీతా

అప్పుడెప్పుడో డాన్సులు ఉండేవి ఇప్పుడు కవాతులు ఉన్నాయి!

'డాన్సు' గురించి తెలుసుకునేందుకు నాట్య శాస్త్రాల్ని తిరగేయనక్కర్లేదు. మనదేశంలో ఏ గుడికి వెళ్లినా, ఏ గుడి గోడ చూసినా ఈ నృత్య వైభవం కన్నుల పంటగా కనిపిస్తుంటుంది. మన దేవుళ్లందరూ మంచి డాన్సర్స్! శివతాండవం, మోహినీ నృత్యం, బాలకృష్ణుని లీలలు ఇవన్నీ డాన్సులేగదా! అనాదిగా వస్తున్న ఈ కళారూపాల ప్రాతిపదిక మీదే మన సినిమా నృత్యాలు కూడా మొదలయ్యాయి. అందుకే 'డెకరేటివ్' ఆర్ట్‌ఫామ్‌గా మన డాన్సులు పేరు గడించాయి. కూచిపూడి, భరతనాట్యం, కథక్, కథాకళి, మణిపురి వంటి రకరకాల పేర్లతో ప్రత్యేక అభినయ విధానాలు ప్రచారం లోకి వచ్చాయి. జానపద నృత్యాలతో గ్రామాలలో ప్రజలానందించేవారు.



ముక్కురాజు

ఇక మనం సినిమా రంగానికి వద్దాం. సినిమాలు ప్రారంభించిన తొలి రోజుల్లో ఎవరు స్వయంగా పాడగలరో వాళ్లే హీరోయిన్లు. వారికి డాన్సు తెలిసి వుండడం ముఖ్యం. అటువంటి వారికే సినిమాలలో హీరోయిన్లుగా ఛాన్సు లభించేది. థియేటర్ నుంచి (స్టేజి) వచ్చినవారే ఈ రంగానికి రాగలిగేవారు. 'టెక్నికల్‌గా అభివృద్ధి చెందని తొలి రోజుల్లో కథక్, (జయపుర్ ఘరానాలకు) నృత్యాలే సినిమాలలో చూపెట్టేవారు. వీటికి 'ముద్రల'తో నిమిత్తం ఉండేది కాదు. ఖవాలీ స్టైల్లో పాట, ఆట సాగించడం ప్రారంభించారు. కథాపరంగా వచ్చే పాత్రలే డాన్సులు చేయడం తప్ప ఆ రోజుల్లో నాట్యాలకని ప్రత్యేకంగా 'సోలో డాన్సర్సు' ఎవరూ లేరు.

అంజలి, యస్. వరలక్ష్మి, భానుమతి, కృష్ణవేణి, అంతక్రితం రుష్యేంద్రమణి, కన్నాంబ వంటి స్టేజి ఆర్టిస్టులతో మొదలయ్యాయి. డాన్సులు వాటిని నేర్పేందుకు, చేయించేందుకు 'మాస్టర్స్' ప్రవేశించారు. వారంతా చాల కరుకుగా వ్యవహరించేవారు. వెంపటి పెద్ద సత్యం, వేదాంతం రాఘవయ్య, నటరాజు శకుంతల ఆ పైన పసుమర్తి కృష్ణమూర్తి, హీరాలాల్, అటు ఉత్తరాదిన భోలానాథ్, ఉదయ శంకర్ వంటి అగ్రశ్రేణి నృత్య కళాకారులు ఈ డాన్సులు సమకూర్చేవారు. తరం మారుతున్న సమయంలో తళుక్కున మెరుపులా మెరిసి తమకొక పేరు తెచ్చుకోగలిగిన స్టేజి డాన్సర్సు కుమారి కమల, లలిత, పద్మిని, రాగిణి, ఇ.వి. సరోజ, దర్శకుడు రామన్ భార్య బి.వి. సరోజ, మొదలైన వారీ రంగానికి వచ్చారు. దశావతారాల డాన్సు ప్రదర్శించి వేదాంతం రాఘవయ్య, శివతాండవం, హంటర్ డాన్సు నర్తించి వెంపటి పెద్ద సత్యం సంచలనం తెచ్చారు. ఆపైన తమిళ సంప్రదాయపు క్లాసికల్ డాన్సులు వచ్చాయి. ఆ రోజుల్లోని నిర్మాతలందరూ సంస్కారవంతులు. సంగీత ప్రియులు. డాన్సర్సుగా వచ్చేవారంతా స్టేజి డాన్సర్సుగా ఎంతో పేరు సంపాదించిన క్లాసికల్ డాన్సర్సే! అందుకే ఆనాటి సినిమాలలో డాన్సులు క్లాసికల్ స్టైల్లోనే కంపోజ్ అయ్యేవి. పైగా ప్రతి చిత్రంలో ఓ డాన్సు తప్పనిసరిగా వుండాలనే నిర్ణయం కూడా ఉండేది. మోడరన్ థియేటర్స్, రత్నా స్టూడియో (సేలం), పక్షిరాజా స్టూడియో (కోయంబత్తూరు), మేరీలాండ్ స్టూడియో (త్రివేంద్రం) ఈ స్టూడియోలలో నిర్మించే ప్రతి చిత్రంలోనూ తప్పనిసరిగా క్లాసికల్ డాన్సుఒకటి వుండి తీరేది. దిగంబర స్వామి ఆనాటి ఫేమస్ డాన్సు కంపోజర్.

మోడరన్ థియేటర్స్ నిర్మాత సుందరంగారు ఎక్కడ ఏ స్టేజి మీదనైనా ఓ మంచి డాన్సరును చూశారా, వెంటనే ఆ అమ్మాయి డాన్సు షూట్ చేయించి, స్టూడియోలో అట్టే పెట్టేసుకునేవారు. అటువంటి ఆ డాన్సు మెటీరియల్ చాలా వరకు వారి చిత్రాల్లో ఉపయోగించుకునేవారు. అలా ఇప్పటికీ మిగిలిన అటువంటి ఆర్టిస్టుల డాన్సు ఫిలిమ్ బిట్స్ ఇంకా అయిదారు వేలకుపైగా వున్నాయంటే ఆశ్చర్యంగానే వుంటుంది.

రెండవతరం వచ్చేసరికి పాశ్చాత్య నృత్యాలు కూడా సేకరించడం ప్రారంభించారు సుందరంగారు. తర్వాత ఛఛఛ, రాక్ అండ్ రోల్ వంటివి మన దేశానికి దిగుమతి అయ్యాయి. వీటిని ప్రప్రథమంగా మన చిత్రాల్లో ప్రవేశబెట్టిన ఘనత జెమినీ వాసన్‌గారికి దక్కుతుంది. 'అపూర్వ సహోదరులు' చిత్రంలో వెరైటీ మ్యూజిక్ ప్రేక్షకుల్ని మైమరిపించేసింది. జైశంకర్ అప్పటి డాన్సు మాస్టరు. తెలుగు, తమిళం, మళయాళం,

■ వేదాంతం రాఘవయ్యగారు ఫిలిమ్ డైరెక్టర్‌గా తన రూట్ మార్చడంతో డాన్సులు మానేశారు. వెంపటి పెద్ద సత్యం, చిన్న సత్యం, పసుమర్తి వీరంతా తెలుగు వారు కావడంతో, వారికి రావలసినంత పబ్లిసిటీ రాకుండా పోయింది.

కన్నడ చిత్ర పరిశ్రమలో కొత్త రకాల ప్రయోగాలు ప్రారంభమయ్యాయి. ఉదయశంకర్ 'కల్పన'తో ఈ నూతన పోకడలు మొదలయ్యాయి. వేరు వేరు దేశాల నాట్యాలు మన దేశీయ నాట్యంలోకి వచ్చి కలసి పోయాయి. దానితో కాస్ట్యూమ్స్‌లో, లిరిక్స్‌లో మార్పు రావలసి వచ్చింది. 1945-55 మధ్య కాలాన్ని రెండవ తరం సినిమా అనవచ్చును. కలకత్తా నుంచేగాక ఒరిస్సా, సింహళం నుంచి కూడా నిర్మాతలుగా ఎందరో మద్రాస్‌కు వచ్చి చేరారు. అందుకే ఈ వెరైటీ డాన్సులు సినిమాలలో దర్శనమిచ్చాయి. కాండే, ఒడిస్సీ, కథకళి, అలా వచ్చిన నృత్యాలే! భోళానాథ్, గోపీనాథ్, తారా చౌదరి, ఇంద్రాణి రెహ్మాన్, వంటి ప్రముఖులు వారి స్టేజి డాన్సురీతుల్ని సినిమాలకనుసంధించారు. శోభన్‌లాల్, హీరాలాల్ ఎ.కె. చోప్రా, పి.యస్. గోపాలకృష్ణ, దండాయుథ పాణి పిళ్లే మొదలైన డాన్సు మాస్టర్లంతా సినిమాలో నూతన నృత్య రీతులకు వరవడి దిద్ది చూపారు. హీరాలాల్ వంజికోట వాలిబన్, ; నటరాజ శకుంతల 'చంద్రలేఖ' చిత్రాలకిచ్చిన కోరియోగ్రఫీ ఎప్పటికీ మరచిపోలేం. జయశంకర్ వాటిని షూట్ చేశారు.

వేదాంతం రాఘవయ్యగారు ఫిలిమ్ డైరెక్టర్‌గా తన రూట్ మార్చడంతో డాన్సులు మానేశారు. వెంపటి పెద్ద సత్యం, చిన్న సత్యం, పసుమర్తి వీరంతా తెలుగు వారు కావడంతో, వారికి రావలసినంత పబ్లిసిటీ రాకుండా పోయింది. చాలా గొప్ప గొప్పచిత్రాలు చేశారు వాళ్లు. అయినా మనవారి దృష్టికి ఆనలేదు అవి. హిందీ, తమిళ డాన్సు డైరెక్టర్లంతా తెలుగు చిత్రాలకు డాన్సులు కంపోజ్ చేయడం ప్రారంభించారు. మహంతో, పట్నాయక్, బోలానాథ్, హీరాలాల్, చోప్రా, దండాయుధ పాణి పిళ్లై యిటువంటివారే! దేశానికి స్వతంత్రం వచ్చాక మహంతో, పట్నాయక్, బోలానాథ్ వారి వారి స్వస్థలాలకు తిరిగి వెళ్లిపోయారు. దక్షిణాది భాషా చిత్రాలతోబాటు సింహళ భాషా చిత్రాలు కూడా మద్రాస్‌లో నిర్మించడం ముమ్మరమయింది. ప్రాంతీయ భాషాభిమానం, రాష్ట్రాభిమానం పెరిగాయి. ఎవరి ప్రాంతాల్లో ప్రాచుర్యం వహించాయో వాటినే వారి చిత్రాల్లో ఉపయోగించుకునేవారు. ఒక్క తెలుగువారు తప్ప! తెలుగువారు అప్పటికే పర రాష్ట్ర కథానాయికలపైన, వారి డాన్సులపైన ఆధారపడడం అలవాటైపోయింది. స్వరాష్ట్రంలోని టాలెంట్‌ను గౌరవించడం మనకు అప్పుడూ, ఇప్పుడూ, ఎప్పుడూ లేకుండాపోయింది.

హిందీలో తలెత్తిన 'బ్రేక్ డాన్సు' ఏ యితర ప్రాంతాల చిత్రాలకు ఎగబ్రాకినా, ఒడిస్సీ, బెంగాలీ, మళయాళ, కన్నడ చిత్రాలలోకి ప్రవేశించలేకపోయింది. మనవాళ్లు మాత్రం ఈ వ్యామోహంలో బాగా పడిపోయారు. శంకరాభరణం, అన్నమయ్య వంటి చిత్రాలు అయిదేళ్లకోసారి అన్నట్టుగా వస్తూ, మన సంప్రదాయ విలువల్ని ఓసారి గుర్తుకుతెచ్చి వెళ్లిపోతున్నాయి. మన పాత సినిమాలలో శబ్దాన్ని ఆపి కేవలం సైలెంట్ చిత్రంగా డాన్సు చూసినా అది ఎంతో అందంగా, ఆకర్షణీయంగా ఆప్పటికీ కనబడుతుంది. ఇప్పటి చిత్రాల్లో యీ శబ్దాన్ని 'కట్' చేసి చూస్తే పిచ్చి గెంతుల్లా, మదమెక్కిన జంటల్లా కనిపిస్తారేగాని, డాన్సు చేస్తున్న ఫీలింగ్ వుండదు. ఎందుచేత?

కొందరు దర్శకులు మ్యూజిక్-డాన్సు ఎంతో అపురూపంగా చూసేవారు. బి.ఎన్.రెడ్డి, విశ్వనాథ్ వంటి సంగీత నృత్య, సాహిత్యాభిమానులు, కళాభిజ్ఞులు వున్నపుడే మన శాస్త్రీయ నృత్యాలకు పునర్జీవనం కలుగుతుంది.

నాట్యరీతులుగా వీటిని విభజిస్తే కథాకళికి ఆహార్యం ప్రధానం. ఉధృత భావ ప్రకటన వుందా డాన్సులో. కూచిపూడిలో జతులు, ముద్రలు, విశేషంగా వుంటాయి. ఇక భరతనాట్యం నెలట్టూరు వెంకట్రమణ భాగవతులు తంజావూరు రాజుల పోషణలో భరతనాట్య శాస్త్రాన్ని ప్రచారం చేశారు. మీనాక్షి సుందరం పిళ్లై, వడివేలు పిళ్లై, రుక్మిణీ అరండేల్, కృష్ణయ్యర్, ఈ నాట్యానికి వన్నెతెచ్చి ప్రచారంలో పెట్టారు. ప్రత్యేక బాణీ సమకూర్చారు. ఆలయ శిల్పాల్లో కనిపించే ఒడిస్సీ లలితమనోహరంగా వుంటుంది. మొఘల్ సంప్రదాయంనుంచి కథక్ వచ్చింది. పర్షన్, గాంధార నాట్యాల మిశ్రమం ఈ కథక్. ఈతరంతో ఈ నృత్యరీతుల్నిగూడా మనం తెరమరుగు చేసుకుంటున్నాం. ఇప్పుడు మనం చూస్తున్న నాట్యం ఏమిటో మనకే తెలియని స్థితిలోకి వచ్చిపడ్డాం.

ఆంగికం, ఆహార్యం, వాచికం, సాత్వికం, అనే నాలుగు ప్రధాన విషయాలకు నీళ్లు వదిలేసి మరో కొత్తదారికి సినిమా డాన్సు మళ్లిపోయింది. అందమైన అంగవిన్యాసమా? కనిపించదు ! మంచి సాహిత్యమా? వినిపించదు ! మంచి అలంకరణమా ? అసలు లేనేలేదు. ఎంత తక్కువ బట్టలు ధరిస్తే అంత గొప్ప ఆదరణ పొందుతున్న డాన్సులు వచ్చాయి. అరుపులు, కేకలు తప్ప హావభావాలు కనిపించవు. డ్రిల్లు, కరాటే, కవాతు, కుంపూ, కట్టాస్ వంటి మార్షల్ ఆర్ట్స్‌కే డాన్సులని పేరుపెట్టినట్లు తోస్తుంటుంది.

ఇక ముందు ముందేమవుతుందో మన దేశీయనృత్యం తీరు?

మా తరంవారం మ్యూజిక్ సెట్టింగ్‌నుంచి కూర్చుని, కెమేరామన్, డైరెక్టర్లతో సంప్రదించుకుని, కంపోజిషన్ మొదలుపెట్టేవారం. ఇపుడు డైరక్టర్లు డాన్సుల విషయంలో కలిగించుకోవడంలేదు. అందుకే కథకు, డాన్సుకు సంబంధం వుండడంలేదు. ఈ విషమ పరిస్థితి ఏ ఒక్కదేశానికో, ప్రదేశానికో పరిమితమైపోలేదు. ప్రపంచమంతటా యిటువంటి దుస్థితే తలెత్తింది.

ఏ సినిమాలో ఎవరుచేసిన డాన్సు అయినా ఏ ఒక్కరికీ గుర్తుకు రాదు! సంగీతం వలన డాన్సు గుర్తుకు రావచ్చునేమో! ఎందుకని? ఆ రోజుల్లో రేడియోలద్వారా, రికార్డులద్వారా పాటలు గుర్తుపెట్టుకునేవారు. పాడుకునేందుకు ఎక్కడైనా వీలుండేది. 'కల్పన' డాన్సులు గుర్తొస్తాయేగాని ఆ చిత్రంలోని ఆర్టిస్టులు ఎవరో తెలియదు ఇప్పటికీ!

ఉదయశంకర్, మృణాళినీ సారాభాయ్, ఇంద్రాణి రహ్మాన్, తారా చౌదరి, రాంగోపాల్, వంటి వారంతా ఒకటి రెండు చిత్రాల్లోనో - యీ రంగంనుంచి వైదొలగివెళ్లిపోయారు ఎందుకని?

ఆ పైతరంలో వచ్చిన వైజయంతిమాల, తిరువాన్కూర్ సిస్టర్స్ కేవలం నాట్య తారలుగా ముద్రపడినా, టాలెంట్‌చూపి క్రమంగా పెద్ద ఆర్టిస్టులు కాగలిగారు. ఒకప్పుడు ధనవంతులకు మాత్రమే అందుబాటులో వుండే ఈ సంగీత, నృత్యాలు, సినిమాల ధర్మమా అని సామాన్యుడికి, భిక్షాధికారికి కూడా అందుబాటులోకి వచ్చాయి. సామాన్యుడికి ఈశాస్త్రం గురించి అవగాహన కలిగించడంకంటే, అతనిలో ఉత్సాహాన్ని, ఉద్రేకాన్ని రెచ్చగొట్టడమే ధ్యేయంగా సినిమాలలో ఈ డాన్సుల ప్రభావం పరివర్తనమయింది.

ఇది ఇలా కొన్నాళ్లు కొనసాగుతుంది. తిరిగి చక్రం తిరుగుతుంది. అంతా మారుతుంది తప్పదు! - కాని ఎప్పుడు - అనేదే ప్రశ్న !





కత్తివీరుడు



తెలుగులో అగ్రహీరోలుగా కీర్తించదగిన వారిలో మొదటివారుగా ఎన్టీఆర్, ఎఎన్నార్‌ని చెబుతారు. వారిస్థాయికి వారితోబాటు హీరోగా ఎదిగిన మరోనటుడుగా కాంతారావునే చెప్పుకోవాలి. జానపద చిత్ర కథానాయకుడుగా కాంతారావు ఎదిగినంత ఎత్తుకి మరో నటుడు ఎదగలేదని చెప్పడం అతిశయోక్తి కాదనిపిస్తుంది. 'కత్తియుద్ధం' అంటే ప్రతి తెలుగు ప్రేక్షకుడి మదిలో మెదిలే మొదటి పేరు కాంతారావు. జానపద చిత్ర కథానాయకుడిగా మాస్‌నే కాదు క్లాస్‌ను కూడా బాగా ఆకర్షించారు. 'గండరగండడు', 'కత్తికి కంకణం', 'భలే మొనగాడు', 'రణభేరి', 'శ్రీ సింహాచలక్షేత్ర మహిమ', 'సప్త స్వరాలు', 'తోటలో పిల్ల కోటలో రాణి' వంటి పలు చిత్రాల టైటిల్స్‌చెప్పగానే వీటిలో హీరోకాంతారావే అని ఎవరైనా ఠక్కున చెపుతారు. ఎన్టీఆర్‌తో కలిసి సహ నటుడుగా కూడా ఎక్కువ చిత్రాలలోనటించిన ఘనత కాంతారావుదే. జానపద కథానాయకుడిగా ఎంతపేరు సంపాదించారో, పౌరాణికచిత్రాలలో, ముఖ్యంగా నారద పాత్రధారిగా కూడా అంతటిపేరును పొందారాయన. శ్రీకృష్ణుని పాత్రకు ఎన్టీఆర్ పెట్టింది పేరు. అలాంటి శ్రీకృష్ణుని పాత్రను- ఎన్టీఆర్ మరో పాత్రను పోషిస్తూ వున్న చిత్రాల్లో కాంతారావు నటించి మెప్పించారు. 'నేను ఎన్టీఆర్‌గారితో కలిసి అనేక చిత్రాలలో నటించాను. నా చిత్రాలకంటే ఆయనతో కలిసి నటించిన చిత్రాలు నాకు మంచి పేరును గుర్తింపును సంపాదించి పెట్టాయి. శ్రీకృష్ణ పాత్రకు ఆయనకు సాటి ఎవరూ లేరు. అటువంటి నటుడు పోషించవలసిన పాత్రను ఆయన నటిస్తున్న 'నర్తనశాల', 'పాండవ వనవాసం' చిత్రాలలో నేను పోషించవలసి వచ్చినప్పుడు కొంత భయం కలిగింది. ఆ సమయంలో ఆయన నన్ను ప్రోత్సహించారు. ఆ ధైర్యంతో నటించాను. అలాగే 'చిక్కడు-దొరకడు' , 'కదలడు-వదలడు', 'ఏకవీర', 'రక్తసంబంధం' చిత్రాలలోను ఆయనతో కలిసి నటించి మంచి గుర్తింపును పొందాను'' అంటారు కాంతారావు. సాంఘిక చిత్రాల హీరో పాత్రలు కూడా సమర్థంగా పోషించిన కాంతారావు కాలానుగుణంగా తండ్రిపాత్రలు, పెద్ద తరహా పాత్రలను కూడా పోషించారు. పోషిస్తున్నారు పెద్ద తెరకే కాదు బుల్లి తెరకి కూడా ఆయన నటనను అందిస్తున్నారు. కాంతారావు 'సప్తస్వరాలు' ఆయన 'గుండెలు తీసిన మొనగాడు' 'స్వాతి చినుకులు' వంటి చిత్రాలను నిర్మించారు. ఆ చిత్రాల పరాజయమే కాంతారావు ఆర్థికంగా దెబ్బతినడానికి కారణం అంటారు చాలామంది. అభినయంలోను, వాచకంలోను కాంతారావు స్టైల్ అనుకరణకి సాధ్యం కానిదని చెప్పుకోవాలి.

- యం. నరహరిబాబు


రమణీయ నటమూర్తి

నాటక రంగం వెండితెరకు అందించిన ఆణిముత్యాల్లో చెప్పుకోదగ్గ వ్యక్తి జె.వి. రమణమూర్తి. ప్రఖ్యాత శ్రీ.... నాటకం "ఫణి'కి రమణమూర్తి వల్ల ప్రచారం వస్తే నటుడుగా రమణమూర్తికి యశస్సునార్జించిన నాటకం గురజాడవారి "కన్యాశుల్కం' అందులో గిరీశం పాత్ర. ఈతని శక్తి సామర్థ్యాలను చూసిన అనుపమ తిలక్ 'ఎంఎల్‌ఏ' చిత్రంలో రెండవ కథానాయకునిగా పరిచయం చేయగా ఆ వెంటనే యన్.టి.ఆర్.తో 'శభాష్ రాముడు'లోనూ, అక్కినేనితో 'మాంగల్య బలం'లోనూ రెండవ హీరోగా పరిణతి చెందిన నటన ప్రదర్శించటంతో, నటనతోబాటు వాచకం ఉన్నత శైలిలో వుండటంతో గుర్తింపు లభించిన నటుడిగా



స్థిరపడిపోయారు. బి.యస్. రంగా తీసిన 'పెళ్ళి తాంబూలం' విఠలాచార్య నిర్మించిన 'అన్నా చెల్లెలు' వంటి బహు కొద్ది చిత్రాల్లో కథానాయకుడుగా నటించి ఫరవాలేదనిపించుకొన్న సహాయ పాత్రలకే ఆయన్ని దర్శక నిర్మాతలు ఎంపిక చేయటంతో దొరికిన వాటిలోనే తన సత్తా చూపించుకొనేవారు. సినిమా రంగంలో బిజీగా వున్న అడపాదడపా నాటకాలు వేస్తూ నాటక రంగానికి తన కృతజ్ఞత తెల్పుకొం టూనే వున్నారు రమణమూర్తి. సోదరుడు జె.వి. సోమయాజులుతో కలసి ఆ మధ్య మళ్ళీ 'కన్యా శుల్కం' నాయకుడిగా టీ.వీలో దర్శనమివ్వటం మరో విశేషం. ■

పడిపోయింది మన కథ, ఎన్నాళ్లీ వ్యథ!



భమిడిపాటి రాధాకృష్ణ

భారతదేశంలో, అంతకుముందెన్నడూ కనీవినీ ఎరుగనిరీతిలో, మొదటిసారిగా, తెల్లటి తెరమీద, కదిలే బొమ్మలతో కమనీయమైన ప్రదర్శన, బొంబాయిలోని వాట్సన్ హోటల్‌లో 7-7-1896వ తేదీన జరిగింది! ఆ ప్రదర్శన చూసి జనం ఆనందంతో చప్పట్లు కొట్టారు. ముగ్ధులయిపోయారు. టిక్కెట్లు కొనుక్కొని, విరగబడి చూడ్డం మొదలెట్టారు. ఆ హోటల్లో అలా ఆరు చిత్రాలు వరుసగా ప్రదర్శించారు.

అసలు విశేషం ఏమిటంటే, ఈ ఆరు చిత్రాలు కూడా ఒక్కొక్కటి, అయిదారు నిముషాలపాటే ఉన్నాయి! దానికే మురిసిపోయి, ఆ ప్రదర్శనల గురించి కథలు కథలుగా చెప్పుకున్నారు.

ఇల్లా, కొన్నాళ్లు జరిగాక, మనదేశంలో మొట్టమొదటసారిగా, మూకీ చిత్ర నిర్మాణం జరిగింది. దీనికి వారు ఎన్నుకున్న కథ 'రాజా హరిశ్చంద్ర', ఇది 3-5-1913న విడుదలయింది. ఈ చిత్రం ఒక గంటసేపు ఉండేది. ఇది సాధించిన ఘన విజయంతో మూకీ చిత్ర నిర్మాణం ఊపు అందుకుంది. కాలక్రమేణా 1300 మూకీ చిత్రాలదాకా, వరసగా వచ్చేశాయి. దీనివల్ల ఆ చిత్రాల్ని ప్రజలు ఎంతగా ఆదరించారో అర్థం అవుతుంది.

కాని దురదృష్టం ఏమిటంటే, భారతదేశంలోచలనచిత్ర పరిశ్రమకి, నాందిపలికిన, ఈ అపూర్వమైన మూకీ చిత్రాల్లో, మన 'ఆర్కెయివ్స్'లో పన్నెండంటే పన్నెండే చిత్రాల భాగాలు అసంపూర్ణంగా ఓ క్రమం లేకుండా ఉన్నవి మాత్రమే, సేకరించగలిగారంటే, మన చలనచిత్రరంగం ఎంతటి విలువైన చరిత్రను పోగొట్టుకుందా అనిపిస్తుంది.

మరి కొన్నేళ్లకి, ఈ మూకీ చిత్రాల పరంపరని, తోసిరాజని, టాకీ చిత్రాలు దేశంలో జండా ఎగరేశాయి 1931లో. సరిగ్గా, ఆ సంవత్సరమే, దక్షిణభారత చలనచిత్ర పరిశ్రమ కూడా ప్రారంభం అయింది.

తెలుగు సినిమాకే కాక, దక్షిణభారత సినిమాకే, పితామహుడైన హెచ్.ఎం. రెడ్డి, 1931లో, తెలుగులో, 'భక్తప్రహ్లాద' టాకీ చిత్రంగా తీశారు. ఈ చిత్రం సాధించిన విజయంతో, ఉత్తేజితులై, సి. పుల్లయ్య, రాజాశాండో, చిత్రపు నరసింహారావు, హెచ్.వి. బాబు లాంటి దిగ్గజాల దర్శకత్వంలో అనేక పౌరాణిక చిత్రాలు వచ్చాయి.

అంచేత, తెలుగు సినిమా కథకి, ఓంకారం లాంటి చిత్రాకారం 'భక్తప్రహ్లాద'!

అప్పటికే, తెలుగు నాటకరంగం మీద, పౌరాణిక నాటకాలు, వీరవిహారం చేస్తున్నాయి. గయోపాఖ్యానం, పాండవోద్యోగ విజయాలు, కృష్ణరాయబారం, చింతామణి మొదలైనవి, అఖండమైన ప్రజాదరణ పొందాయి.

ఈ పౌరాణిక కథల్లో, మరో విశేషం ఉంది. కథా వస్తువు కన్నా, ఆ పౌరాణిక నాటకాలలో జొప్పించిన పాటలూ, పద్యాలు, మరీ జనాదరణ పొందడంతో, తెలుగు సినిమా నిర్మాతలు కూడా, పాటల్ని, పద్యాల్ని యథాశక్తి తమ చిత్రాల్లో గుప్పించెయ్యడం మొదలుపెట్టారు.

తెలుగులో, కథకన్నా పై హంగుల మీద నమ్మకం పెరగడం బహుశా ఇక్కణ్ణించే ప్రారంభం అయిందేమో!

జనానికి బాగా తెలిసిన పురాణ కథల్ని, సినిమాలుగా తీయడం వల్ల, నిర్మాతల పెట్టుబడికి ఢోకా ఉండేది కాదు. పైగా లాభాల మీద ఓ గ్యారంటీ వచ్చింది!

అప్పణ్ణించీ, ప్రతి చిత్రంలోనూ, ఫార్ములా ప్రకారం ఓ ఇరవై పద్యాలు, పది పాటలు చొప్పున, జొరబడిపోతుండేవి. ఇప్పటికీ గమనించండి. ఈ రోజుల్లో కూడా, ఏదైనా పౌరాణిక సినిమా తీస్తే, పాటలు, పద్యాలు మాత్రం పుష్కలంగా దర్శనమిస్తాయి.

అప్పటి పౌరాణిక చిత్రాల్లో నటించినవారంతా తెలుగురంగస్థల మార్తాండులే! గగ్గయ్య, పారుపల్లి సుబ్బారావు, రఘురామయ్య, సి.ఎస్.ఆర్. పారుపల్లి సత్యనారాయణ, సీనియర్ శ్రీరంజని మొదలైనవారు, తెలుగు చిత్రరంగం మీద కూడా బాగా రాణించారు.

1938లో గూడవల్లి రామబ్రహ్మంగారి 'రైతుబిడ్డ' తెలుగు చలనచిత్రాల్లోని, కథాగమనానికి, కథకి కూడా ఒక కొత్త స్ఫూర్తినిచ్చింది. కొత్తబాట ఏర్పరిచింది. ఆ బాటని రాజబాట చేసి, విజయ దుందుభులు మ్రోగించాయి మాలపిల్ల, వరవిక్రయం, ధర్మపత్ని, స్వర్గసీమ మొదలైనవి. తెలుగు చలనచిత్ర రంగం గర్వపడతగ్గ చిత్రాలివి. వీటి కథా వస్తువుల్లో, సాంఘిక దురాచారాల్ని, రూపుమాపాలనే ఆవేశం, ప్రజల మనసుల్ని ప్రభావితం చెయ్యాలనే తపన, కొట్టవచ్చినట్టు కనిపిస్తాయి.

మరి, ఇవి ప్రజలు ఆదరించినా,

తెలుగు సినిమా కథకి, సెటైర్ (వ్యంగ్యం) తోడయ్యేలా బోలెడు మేటరు సప్లయి చేసిన వాళ్ళే వీళ్ళు! ఈ దౌర్భాగ్యుల ధర్మమా అని, 'పెద్దమనుషులు', 'కథానాయకుడు' వరసగా వచ్చాయి. విజయఢంకా మ్రోగించాయి. హాస్య చిత్రాలకి, సెటైర్ చిత్రాలకి ఆదరణ పెరిగింది.

ఆదరించకపోయినా, తాము నమ్మిన మార్గాన్నే అనుసరిద్దామనే గుండెధైర్యంతో, డబ్బు తీసుకుని వచ్చారు ఆ చిత్రాల నిర్మాతలు!

ఇటువంటి చొరవ, తెగింపు దూసుకువచ్చినప్పుడే కొత్త కథలూ, కొత్త ప్రయోగాలు వెలుగులోకి వచ్చి, మనని గర్వపడేలా చేస్తాయి.

తాపీధర్మారావు, గోపీచంద్, కొడవటిగంటి, చక్రపాణి మొదలైనవారు, ఈ ప్రయోగాల్లో అద్భుతంగా కృతకృత్యులయ్యారు. ముందుతరం కథా రచయితలికి మార్గదర్శకులయ్యారు!

కొంచెం ఇంచుమించు, ఈ సమయంలోనే, జానపద చిత్ర నిర్మాణం అక్కినేని నాగేశ్వరరావుతోనే ప్రారంభం అయింది. ఆయన నటించిన 'రక్షరేఖ', 'బాలరాజు', 'మాయాలోకం', 'సువర్ణసుందరి', పుల్లయ్యగారు తీసిన 'జయభేరి' విజయదుందుభులు మ్రోగించాయి. సముద్రాల రాఘవాచారి, మల్లాది రామకృష్ణశాస్త్రి సత్తా ఉన్న రచయితలుగా బుజువు చేసుకున్నారు.

జానపద చిత్రాలకు కథే-కథానాయకుడు! కథ కల్పనబట్టి, సన్నివేశాల బలాన్ని బట్టి, ఆ చిత్రాలు విజయవంతం అవుతాయి. ఈ జానపదాలు, పండిత పామరుల్నీ, పిల్లల్నీ పెద్దల్నీ కూడా సులభంగా ఆకట్టుకుంటాయి.

సాంఘికంలో ఎంత వాస్తవం ఉందో, జానపదంలో అంత చమత్కారం ఉంది. వింత ఆకర్షణ ఉంది. కథలో ఈ రెండూ సరసంగా, సమానంగా కలబోసినప్పుడే, జానపదం ప్రజలమోదాన్నీ, ఆదరణని కూడా అందుకుంటుంది. గుణసుందరి కథ ఇందుకు మంచి తార్కాణం. ఆధారం ఇంగ్లీషు నాటకం అయినా దాన్ని పక్కా జానపదంగా మలచడంలో అద్భుత ప్రతిభని చూపెట్టారు కథా రచయిత.

ఇలా సాంఘిక, జానపదకథా చిత్రాలు, తెలుగు చిత్రరంగం మీద చెట్టాపట్టాలు వేసుకుని, మురిసి మరిపించాయి తెలుగు ప్రేక్షకుల్నీ! అందుకు ముఖ్య కారకులు, దేవులపల్లి కృష్ణశాస్త్రి, ఆచార్య ఆత్రేయ, మల్లాది, జూనియర్ సముద్రాల, అనిసెట్టి, పినిసెట్టి, ఆరుద్ర, పాలగుమ్మి పద్మరాజు, పింగళి నాగేంద్రరావు మొదలైనవారు.

ఇంతలో విజయా సంస్థ వెలిసింది. తెలుగు చలనచిత్ర పరిశ్రమ చరిత్రను మరో కొత్త మలుపు తిప్పింది. వీరి తొలి చిత్రం 'షావుకారు' 7-4-1950న విడుదలయింది. చక్రపాణి ఈ చిత్రానికి కథ, మాటలు వ్రాశారు. ఈ చిత్ర విజయంతో విజయాసంస్థ నుండి మరింత రసవత్తరమైన కథాచిత్రాలు వరసగా వెలువడ్డాయి. 'పెళ్ళి చేసిచూడు', 'మిస్సమ్మ', 'మాయాబజార్', 'గుండమ్మ కథ', 'అప్పు చేసి పప్పుకూడు' మొదలైనవి. విజయావారు తమ చిత్రాలలో హాస్యరసపోషణకు, ప్రత్యేకంగా కృషి చేసి, తెలుగు సినిమా కథాకథనానికి వన్నెతెచ్చేలా హాస్యాన్ని జోడించారు. వారి చిత్రాలకు ప్రజల హృదయాలలో ప్రత్యేక స్థానాన్ని పొందగలిగారు. 'వినోదం' అనే మాటకి ఆరోగ్యకరమైన అర్థాన్ని అందించారు.

ఈ కోవకు చెందినవే, అన్నపూర్ణావారి దొంగరాముడు, తోడికోడళ్ళు, పి.ఎ.పి. వారి ఇల్లరికం, బ్రహ్మచారి, పల్లెటూరి బావ.

ఈ సమయంలోనే, తెలుగు సినిమా కథ, వార్నింగు లేకుండా మరో మలుపు తిరిగేసింది! ఆ మలుపుని సినిమా రచయితలూ ఊహించలేదు. నిర్మాతలు పసిగట్టలేదు!! ఈ సాయం చేసిపెట్టింది అప్పటి మన రాజకీయ నాయకులు!!!

మనకి స్వాతంత్రం వచ్చింది. గాంధీ, నెహ్రూ, పటేల్, సుభాష్‌బోసు, టంగుటూరి ప్రకాశం, రాజాజీ మొదలయిన మహానుభావులు తమ సర్వస్వాన్ని ధారపోసి, చెప్పలేనన్ని కష్టాలు అనుభవించి, మనదేశ స్వాతంత్ర్యం సాధించారు.

అయితే వీరి తరవాత వచ్చిన నాయకులలో ఎక్కువమంది, గడ్డి తినడానికి బాగా అలవాటు పడ్డవారు, తమ ఓట్లు తరిగిపోకుండా చూడడానికి, రౌడీల్నీ, గూండాల్నీ ఆహ్వానించారు. వాళ్ళ వెధవపనులకి ఆటంకం రాకుండా అభయహస్తం ఇచ్చారు. మొత్తం దేశాన్నీ, దేశప్రగతిని సర్వనాశనం చేస్తున్నారు! చిన్న చిన్న దానధర్మాలతో, బుల్లి బుల్లి ధర్మపన్నాలతో ప్రజల కళ్ళు కప్పి నాటకాలాడ్డం మొదలెట్టారు.

తెలుగు సినిమా కథకి, సెటైర్ (వ్యంగ్యం) తోడయ్యేలా బోలెడు మేటరు సప్లయి చేసిన వాళ్ళే వీళ్ళు! ఈ దౌర్భాగ్యుల ధర్మమా అని, 'పెద్దమనుషులు', 'కథానాయకుడు' వరసగా వచ్చాయి. విజయఢంకా మ్రోగించాయి. హాస్య చిత్రాలకి, సెటైర్ చిత్రాలకి ఆదరణ పెరిగింది. ముళ్ళపూడి వెంకటరమణ, భమిడిపాటి రాధాకృష్ణ గొల్లపూడి మారుతీ రావు, జంధ్యాల, పరుచూరి బ్రదర్స్, యండమూరి వీరేంద్రనాథ్, సత్యానంద్ వీరంతా మంచి సెటైర్ కథల్నీ, హాస్యకథల్నీ అందించారు.

నందనవనంలో పూసిన అన్ని పువ్వులూ మనోహరంగా ఉంటాయన్నట్లు, సముద్రాల నుంచి సత్యానంద్ వరకు- దేవదాసు, ఇల్లరికం, మూగమనసులు, బాటసారి, భార్యాభర్తలు, వెలుగునీడలు, నర్తనశాల, భూకైలాస్, కథానాయకుడు, విచిత్ర కుటుంబం, ముత్యాలముగ్గు, శంకరాభరణం, పండంటికాపురం, అల్లూరి సీతారామరాజు, సర్దార్ పాపారాయుడు, సాగరసంగమం, అడవి రాముడు, జీవనజ్యోతి,-ఇలా ఎన్నో ఎన్నో సుమధుర చిత్రాలు, నవరసాల్నీ నవనవోన్మషితంగా చిలికిస్తూ ప్రేక్షకుల్ని ముగ్ధుల్ని చేశాయి.

ఇన్నాళ్ళు, నిర్మాత, దర్శకుడు, రచయిత కలుసుకుని, కథ మీద, కొన్ని వారాలయినా కంపల్సరీగా చర్చలు జరిపేవారు. కథ నిర్ణయం జరిగాక, సీనిక్ ఆర్డర్లు తయారు చేసి తెచ్చేవాడు రచయిత. దాని మీద మళ్ళీ తర్జనభర్జనలు జరిపి, చివరికి ఫైనల్ సీనిక్ ఆర్డర్‌ని తీసుకొచ్చేవారు. అక్కడే ఒక్కొక్క సీను, తెరమీద ఏమాత్రం టైములో రావాలో కూడా నిర్ణయం జరిగేది. దాన్నిబట్టి, రచయిత డైలాగులు రాసి తేగానే, మళ్ళీ ముగ్గురూ కూచుని, అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకుని, డైలాగ్ వర్కుని కూడా ఒకే చేసేవారు. అప్పటికే హీరో చూచాయిగా బుక్కయి ఉన్నా, మిగతా ఆర్టిస్టుల్ని బుక్ చెయ్యడం, ఆ స్క్రిప్టును బట్టి జరిగేది. ఆ తరువాత నిర్మాణం ప్రారంభం అయ్యేది.

అందుకే ఆ చిత్రాలు వరసగా పోటాపోటీలుగా నెగ్గడం మొదలెట్టాయి. చిత్రాల సంఖ్య జోరుగా పెరిగింది. అర్థంకోసం అర్థంలేని పరుగు మొదలైంది! అక్కడే వచ్చింది అనర్థం!

ఇంక కథ గురించి, క్షుణ్ణంగా ఆలోచించే టైములేదు. నిర్మాణాల సంఖ్య పెరగడంతో, కథకోసం తిన్నగా కూచోకుండానే, లేచి పరిగెత్తడం మొదలెట్టారు పెద్ద హీరోల కాల్‌షీట్ల కోసం. నానా తంటాలుపడి, డబ్బు గుప్పించి, ఆ కాల్‌షీట్లు సంపాదించేవారు. దాంతో మొదలయ్యేది, మరో అవాంతరం. హీరో ఇచ్చిన డేట్స్‌కి షూటింగుకి రెడీ అవ్వాలి, టైమ్ అట్టేలేదు!

ఇప్పుడు, కథ సంగతి ఏమిటో క్షుణ్ణంగా పరిశీలించాలి, క్షుణ్ణానికి టైములేక, కథమీద కూచుంటే లాభం లేదని, నుంచునే నాలుగురోజుల్లో కథని అల్లేశేవారు. ఫస్టు షెడ్యూల్‌కి అవసరమైన డైలాగులు రాసుకుంటూ, చిత్ర నిర్మాణానికి కిందామీదా పడుతూ రెడీ అవుతున్నారు.

ఈ సమయంలో, పాటలు గురించిన పాట్లు

గురించి, కొసరాజుగారు ఒక వ్యాసంలో ఇల్లా రాశారు. 'అప్పుడు ఒక పాట రాయడానికి పదిరోజులు పట్టేది. సంగీత దర్శకులు ట్యూన్ చెయ్యడానికి వారం పట్టేది. మ్యూజిక్ రిహార్సల్సు నెలరోజులు పట్టేవి. తర్వాతే రికార్డు చెయ్యడానికి ముహూర్తం పెట్టేవారు.

ఇప్పుడు రాయడం గంట, మ్యూజిక్ కంపోజ్ చెయ్యడం గంట, పాడేవారికి రిహార్సల్సుచేసే టైము అరగంట! ఈ పద్ధతిలో పాటలు రికార్డయిపోతూ శరవేగాన, పరిశ్రమ పరిగెత్తుతూ ఉంది. క్వాలిటీ అంటారా అది నిర్మాత అదృష్టాన్ని బట్టి పాప్యులర్ కావడం ప్రజలు ఆదరించడం జరుగుతోంది. అంతా దైవాధీనం!'

ఈ పాటల పరిస్థితిల్లోనే మాటలూ ఇరుక్కున్నాయి. మొత్తం చిత్రానికి సంభాషణలు రాయడానికి, నాలుగురోజులు టైము. 'మంచి హాస్య సంభాషణలు బాగా రాయండి పేలిపోవాలి మరి' అని తొందరచేసేస్తారు ప్రొడ్యూసర్, డైరెక్టరు.

అప్పుడా రచయిత పాట్లు ప్రారంభం అవుతాయి. నవ్వడం చాలా తేలిక. కాని నవ్వించడం బాగా కష్టం! దానికి ఎంతో కృషి, చురుకుదనం, పదునైన ఆలోచన, పరిశోధన అవసరం, కాని, ఈ సరంజామాకి, టైములేక, ఇంకేం చెయ్యాలో తోచక, హాస్యానికి నీళ్ళొదిలి, అపహాస్యానికి నీరాజనం పట్టారు. సరసాన్ని ముంచేసి బూతుల్ని తలకెత్తుకున్నారు.

ఈ మాటలకి బూతు ఎల్లా తోడ్పడిందో, అదే నీరస స్థితిలో ఉన్న పాటలకీ, పటాటోపం అంత అవసరమైంది! పైగా ప్రేక్షకుల కళ్ళు చెదరగొట్టెయ్యడానికి, పాటల్లో పైపెచ్చుగా కనీసం 40 మంది మగవాళ్ళు, 40 మంది ఆడవాళ్ళు, రకరకాల రంగురంగుల బట్టల్తో గెంతులెయ్యడం మొదలెట్టారు. వాళ్ళ మధ్య హీరో హీరోయిన్లు 'తీర్థంలో తప్పిపోయిన పిల్లల్లా' కనిపిస్తూంటారు. ఈ పరిణామాన్ని కొత్తగా చూసిన జనం ఓహో! అన్నారు. అంతే ! ప్రొడ్యూసర్ తాహతును బట్టి ఈ ఆడవాళ్ళు మొగవాళ్ళ సంఖ్య పెరగడం మొదలెట్టింది. దాంతో సమయం, సందర్భం హుష్‌కాకీ అయిపోయాయి!

ఓ సినిమాలో సీను ఇది... హీరో హీరోయిన్లకు కొత్తగా పెళ్ళయింది. అనవాయితీ ప్రకారం ఆ తరువాత వచ్చే 'గర్భాదానం' గది సీను ప్రత్యక్షమయింది. రకరకాల పువ్వులతో అలంకరించిన పందిరి మంచం పక్కనే కొత్తబట్టల్తో వధూవరులు మెరిసిపోతున్నారు. హీరో తలుపు గడియవేసి, మెల్లిగా వచ్చి, హఠాత్తుగా హీరోయిన్‌ని కౌగలించుకుంటాడు. ఆ హీరోయిన్ పులకించి, పరవశించి ఓ పాట మొదలెడుతుంది!

'ఇది మధురమైన ఏకాంతం,
మనముండాలిలా జీవితాంతం!'

-ఇదీ పల్లవి, దీన్ని హీరోయిన్ ఆలాపించగానే, మురిసిపోయిన హీరో కూడా ఆ పల్లవి పాడుతూ, ఆమెను ఉక్కిరిబిక్కిరి చేస్తుంటాడు సరసాలతో. అంతలో ఒకవైపు మంచంకింద నుంచి 50 మంది అమ్మాయిలు, మరోవైపు నుంచి మరో 50 మంది అబ్బాయిలూ బిలబిలమంటూ వచ్చి, పిచ్చి గంతులేస్తూ, వాళ్ళ చుట్టూ జేరి ఆ పల్లవిని వాళ్ళూ హోరెత్తించేస్తారు.

ఇది మధురమైన ఏకాంతం
మనముండాలిలా జీవితాంతం

సభ్యత, సంస్కారం మాట అటుంచితే సందర్భానికయినా తగ్గట్టుగా ఉందా ఈ బృందగాన దండయాత్ర?

'ఈ పాత కాకమ్మ కబుర్లు దండగ, జనం గ్యారంటీగా మెచ్చుకుంటారు. అదే మాకు పండగ' అని ధీమాగా చెప్పాడా ప్రొడ్యూసర్!

ఈ విధంగా మాటల్లో బూతులు, పాటల్లో పై హంగులు, జిమ్మిక్కులు ఒకవైపు నుంచి ముంచుకు వస్తుండగా, ఇవి చాలవన్నట్లు, మరోవైపు నుంచి, ఇంగ్లీషు చిత్రాల ప్రభావంతో, మనదేశంలోనే తయారవుతున్న ఇతర భాషా చిత్రాల సపోర్టుతో, మన చిత్రాలు కూడా పోటీపడి, వీలయినన్ని సీన్సులో దోపిడీలు, దుర్మార్గాలు, రేపులు, పొడిచెయ్యడాలు, రక్తపాతాలు యథాశక్తి పెంచేశాయి. ఇదివరకు చిత్రం క్లయిమాక్సులో ఫైట్లు ఉండేవి. ఇప్పుడు ప్రతి చిత్రంలోనూ అయిదారు పెద్ద ఫైట్స్ ఫీట్సులా పెరిగిపోయాయి! ఒక్క హీరో బయల్దేరి, పది, పదిహేను మంది గూండాగాళ్ళని గుండకింద కొట్టేస్తుంటాడు! ఇవన్నీ కొత్తలో ఓ వింతగా ఆకర్షించాయి.... ఇప్పుడు మొహంమొత్తే పరిస్థితి వచ్చింది. ఆఖరికి బక్క హీరో కూడా బస్తాల్లాంటి పాతికమంది రౌడీల్ని చావబాదేస్తుంటాడు. ఆ బాదడంలో, అప్పుడప్పుడు తన చెయ్యి, కాలు అవతలవాడికి తగలకపోయినా, వొళ్ళు పేలిపోయినంత చప్పుడు, దాంతో అవతలవాడు కిందపడి, బాధతో అరుపులు, ఏడ్పులు! ఇవి కూడా మెచ్చుకోమంటే ఎల్లా?!

ఈ పరిస్థితులన్నీ, మన తెలుగు సినిమాని ఎందుకు చుట్టుముట్టాయంటే, ఒకే ఒక్క కారణం. ఆ సినిమాలో కథలేదు. కథాబలం లేదు. ఆ లోట్లు కప్పెట్టెయ్యడానికి, ఈ పాట్లన్నీ పడవలసి వస్తోంది.

ఈ పరిస్తితుల్ని సమీక్షిస్తూ మన అక్కినేని ఇలా అన్నారు.

'ఆ రోజుల్లో నిర్మాతలు, మంచి కథలు ఎన్నుకుని, అన్ని హంగులూ సమకూర్చుకుని, నిర్మాణానికి దిగేవారు. అప్పుడు 'ఇంటర్నల్ డెకరేషన్' ప్రాధాన్యత ఎక్కువగా ఉండేది. ఇప్పుడు 'ఎక్స్‌టెర్నల్ డెకరేషన్'కు ప్రాధాన్యత పెరిగింది. ఇక్కడే అపజయం ప్రారంభం అవుతుంది. ఈ అపజయాల పరంపర చూడలేకుండా ఉన్నాను' అని దిగులుపడుతూనే ఆగి తట్టుకుని మరోమాట అన్నారు.

'కానీ ఈ రోజులు ఎల్లప్పుడూ ఇలాగే ఉంటాయనీ, మనం ఇంకా లోయల్లోకి, కూరుకుపోతామనీ, నేను అనుకోవటం లేదు. నేను ఆశావాదిని. మాయమయిన మునుపటి శిఖరాలు, మళ్ళీ మనకళ్ళముందు అవతరిస్తాయి. అనివార్యంగా ఉత్తమ కళాత్మక విలువలు, మేల్కొంటాయి. మంచి చిత్రాల నిర్మాణం జరుగుతుంది. మునుపటికన్నా మంచి పాత్రల సృష్టి జరుగుతుంది. మంచి సాహిత్యం ఉద్భవిస్తుంది.

ఇవాళ బ్రహ్మాండంగా పెరిగిన, సాంకేతిక విలువలతో, సమానంగా నైతిక విలువలు కూడా పెరుగుతాయి. అభివృద్ధి అనివార్యం. ఎవరూ ఆపలేరు. కాకపోతే, నేను అప్పటికి పరిశ్రమలో ఉండకపోవచ్చు. అప్పుడు వచ్చే మంచి పాత్రలను పోషించే స్థితిలో లేకపోవచ్చు. కాని, నా ఈ కళ్ళతోనే మళ్ళీ మంచి రోజులను చూస్తాను. శిఖరాలను దర్శిస్తాను మరోసారి ఆనందంతో మైమరిచిపోతాను'

ఉద్వేగభరితమైన, ఆయన మాటల్లో ఆవేదనతోపాటు, నిండుహృదయంతో, అందిస్తున్న శుభాశీస్సులున్నాయి! ఈ నటశిరోమణి మాటలు చదివాక, సరిగ్గా అవే మాటలు, గుడిలో గంటల్లా, నా గుండెల్లో కూడా ప్రతిధ్వనించాయి!

కళకి మనసావాచా అంకితమైన ఆ మహనీయుడి మాటలు ఊరికేపోవు. మన తెలుగు జాతిశక్తి సామాన్యమైనది కాదు. ఈ తాత్కాలిక వ్యామోహాల వలల్లోంచి, మనం బయటపడి తీరతాం. మన తెలుగు చలనచిత్ర కీర్తిపతాకాన్ని గర్వంగా మళ్ళీ ఎగరేస్తాం! తథాస్తు!

■

నిలిచి పోవాలని నా పేరు - నిర్మించాను ఈ స్వప్నలోకం

మయూరి పంపిణీ సంస్థ వ్యవస్థాపకుడుగా, ఉషాకిరణ్ మూవీస్ అధినేతగా సినిమా రంగంలో తన ఉనికిని చాటుకున్న పత్రికాధిపతి రామోజీరావు భాగ్యనగరానికి తలమానికం అనతగిన రామోజీ ఫిలింసిటీని అపూర్వంగా తీర్చిదిద్దారు. ఆయన 'ఆంధ్రప్రభ'కు ఇచ్చిన ఇంటర్వ్యూ....



'ఫిలిం సిటీ ని ప్రారంభించాలన్న ఆలోచన మీకు ఎప్పుడు ఎట్లా కలిగింది?'

'ఇది నిన్ననో మొన్ననోవచ్చిన ఆలోచన కాదు. హైదరాబాదులో చలనచిత్ర పరిశ్రమ స్థిరపడాలని నాలుగు దశాబ్దాలనుంచి కృషి జరుగుతోంది. కొంతమంది రిస్క్ తీసుకొని ఇక్కడకు వచ్చి స్థిరపడ్డారు. ప్రభుత్వం నిర్మాతలను రప్పించాలని, ఆకర్షించాలని సబ్సిడీలను కూడా ప్రవేశపెట్టింది. అయితే, ఒక్క విషయం గమనించాలి. నిర్మాతలకు ఎక్కడ సౌకర్యంగా వుంటుందో ఎక్కడ ఖర్చు తక్కువగా వుంటుందో - అక్కడకే వెడతారు. ఈ రాయితీలు - సబ్సిడీలవల్ల అనుకున్న పనులు జరగవని నా ఉద్దేశం.

ఈ రకంగా ఆలోచిస్తుంటే మనం హైదరాబాదులో ఏమైనా ఎందుకు చేయకూడదు? అన్ని హంగులతో చేస్తే నిర్మాతలు తప్పకుండా వస్తారని నా నమ్మకం.

ఆ రకంగా నా ఆలోచనలకు ఒక రూపం రావడంతో ప్రారంభించిందే ఫిలిం సిటీ!

'సాధారణంగా ఫిలిం స్టూడియోలను కట్టాలంటే ప్రభుత్వ భూముల్ని ఆశిస్తారు. మీరుమాత్రం స్వంతంగా ప్రారంభించడంలో ఉద్దేశం?'

'నా పద్ధతికి అది వ్యతిరేకం, నేను పత్రికాధిపతిగా వున్నాను. అలా వున్నప్పుడు ప్రభుత్వం నుంచి భూమి తీసుకుంటే ఆబ్లిగేషన్ అవుతుంది. అలాంటివి నాకు ఇష్టంలేదు. పత్రికాధిపతిగా రాజీ లేకుండా వుండాలనే ఉద్దేశంతో నేనే స్వంతంగా స్థలంకొని ప్రారంభించాను.

'నగరానికి అంత దూరంగా భూమి తీసుకోవడంవల్ల నిర్మాతలకు అసౌకర్యంగా ఉండదా?'

స్టూడియోకోసం చాలా స్థలాలు చూశాము. అందులో ఏవీ నాకు నచ్చలేదు. ఎక్కడచూసినా చదునుగా వున్న భూములే వున్నాయి. స్టూడియో అంటే కొండలు - గుట్టలు - పల్లాలు వుంటే వీటిని సహజంగా తీర్చిదిద్దితే బాగా వస్తాయనే నమ్మకం వున్నవాడిని కాబట్టి నా ఆలోచనలకు దగ్గరగా అనాజ్‌పూర్‌లోచూసిన స్థలం నచ్చి కొనడం జరిగింది.

ఇక దూరం అంటారా? బొంబాయి తీసుకుంటే ఇంటిదగ్గర బయలుదేరిన తారలు షూటింగ్ స్పాట్‌కు చేరాలంటే ఆ ట్రాఫిక్‌లో రెండు గంటలు పడుతుంది. అలా చూసుకుంటే హైదరాబాదునుంచి గంటన్నర ప్రయాణం ఫిలింసిటీకి. అదీకాక, ఒకసారి వస్తే షెడ్యూలు అయిపోయిందాక వెళ్లే అవసరం లేదు కదా!'

'దాదాపు వెయ్యి ఎకరాల స్థలంలో రూపుదిద్దుకున్న ఫిలింసిటీ విషయంలో మీరు పొరపాటు అంచనావేశారేమో అనే విమర్శలు విన్పిస్తున్నాయి? మీ అభిప్రాయం ఏమిటి?'

'నేను ఏదిచేసినా ఇలాంటి విమర్శలు వస్తూనే ఉంటాయి. మిత్రులు - శ్రేయోభిలాషులు కానివారుకూడా ఈ రకంగా వ్యాఖ్యానిస్తూనే వుంటారు. నాకిది కొత్తకాదు.

ఏదైనా ప్రాజెక్టు చేపడితే దానిని నంబర్‌వన్ చెయ్యాలనేది నా కోరిక. అందుకోసం నిరంతరం కృషి చేస్తాను.

ఫిలింసిటీ విషయంలో కూడా ఇదే చేశాను. ఇలాంటి ఫిలిం సిటీ ఇంక ఎక్కడా వుండకూడదు. దేశానికి ఒక గర్వకారణం కావాలి.

మీరు అన్నట్టు దీని విషయంలో నా అంచనా తప్పుకాలేదు. కాబోదు కూడా. మేము ఈటీవీని ప్రారంభించినప్పుడు ఇలాగే అన్నారు. అయితే, పద్దెనిమిది నెలలలోనే లాభాలలోకి అడుగుపెట్టాము.

అలాగే స్టూడియో విషయంలో కూడా నా నమ్మకం వమ్ముకాదు, నేను ప్రారంభించినప్పటి కన్నా ఇప్పుడు స్పష్టమైన సూచనలు కన్పిస్తున్నాయి. చాలా తొందరలోనే స్టూడియో స్వయం సమృద్ధి అయ్యే అవకాశం వుంది.

'మీరు అంతర్జాతీయ స్థాయిలో కొందరితో కలసి ఇంగ్లీషు చిత్రాలు చేస్తున్నారు...

అవును చేస్తున్నాం. అంతర్జాతీయ స్థాయిలో

ప్రమోట్ చెయ్యడానికి అమెరికా, యూరప్‌లలో మా సంస్థ కార్యాలయాలను ప్రారంభించాము. ఇటలీనుంచి కొంతమంది నిర్మాతలు వచ్చి ఫిలింసిటీని చూసి వెళ్లారు. ప్రఖ్యాత్ హాలీవుడ్ దర్శకుడు రోజర్ కార్మన్ నైట్ ఫాల్ అనే సినిమా తీస్తున్నారు. ఇది ఉషాకిరణ్ మూవీస్, రోజర్ కార్మన్ కలిసి చేసే చిత్రం. త్వరలో మరిన్ని ఇంగ్లీషు చిత్రాలు ఫిలింసిటీలో ప్రారంభం అయ్యే అవకాశం వుంది. వచ్చి చూసినవారు ఎంతో సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రెయిన్‌బో అనే లాబ్‌ను ప్రారంభించాం. ఇది ఆసియాలోనే నంబర్‌వన్. అలాగే స్పెషల్ ఎఫెక్ట్స్‌కూడా ప్రపంచంలోనే నంబర్‌వన్‌గా వుండేలా చూసుకుంటున్నాం. ఏరకంగా చూసుకున్నా క్వాలిటీ విషయంలో కాంప్రమైజ్ అన్నది లేదు.

'స్క్రిప్టుతో వస్తే ప్రింటుతో వెళ్లవచ్చు అన్న స్లోగన్‌నుమీరు నిజం చెయ్యబోతున్నారా?'

'నూటికి నూరుపాళ్లు. సౌకర్యాల విషయంలో, లొకేషన్లలో ఎవరికి ఏది కావాలన్నా మేము సమకూరుస్తున్నాము.'

అలాగే ఇంగ్లీషు చిత్రాలను తీసుకుంటే వారికి అమెరికాలో చేసిన దానికి ఫిలింసిటీలో చేసిన దానికి బడ్జెట్ విషయంలో చూసుకుంటే ఎంతో కలిసివస్తుంది. చాలా తక్కువ అయ్యే అవకాశం వుంది. స్క్రిప్టుతో వచ్చిన ఏ నిర్మాత అయినా ప్రింటు తీసుకొని ఫిలింసిటీనుంచి వెళ్లవచ్చు.'

'గతంలో ఉషాకిరణ్ మూవీస్ హిందీ చిత్రాలను చేశారు. మళ్లీ చేసే అవకాశం వుందా?'

'ప్రస్తుతం కథలను ఎంపిక చేయడం అయ్యింది. త్వరలో షూటింగ్ మొదలుపెట్టవచ్చు. ఒక్కహిందీ భాషలోనే కాదు, భారతీయ భాషలన్నింటిలో చిత్రాలు తీయడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నాము.

బెంగాలీలో ఒక చిత్రం చేశాము. మరోటి ప్రారంభించబోతున్నాము. అలాగే కన్నడంలో ఒక చిత్రం నిర్మాణంలో వుంది.'

'ఇంగ్లీషు చిత్రాల నిర్మాణం ఎక్కువ చేసే ఆలోచన ఏమైనా వుందా?'

స్టూడియో నా జీవితాశయంగా నిర్మాణం చేపట్టాను. దీనిని తీర్చిదిద్దాల్సిన బాధ్యత నాపై వుంది. అలాగే భారతీయ భాషలన్నింటిలోనూ చిత్రాలు చెయ్యబోతున్నాము.

ఇంగ్లీషు చిత్రాల మార్కెట్ అర్థంకాకుండా చిత్రాలు చెయ్యాలని లేదు. అంటే ప్రస్తుతం రోజర్ కార్మన్‌తో చేస్తున్నాము. కాబట్టి ఈ అనుభవంతో ముందు ముందు స్వంతంగా చేయవచ్చు. ప్రస్తుతం మా పంపిణీ రంగాన్నికూడా విస్తరించబోతున్నాము. మా చిత్రాలను మేమే పంపిణీ చెయ్యబోతున్నాము.

'ఈ టీవీతోపాటు మరో ఛానల్‌ను ప్రారంభించబోతున్నారని విన్నాము. నిజమా?'

కన్నడ, తమిళ, మరాఠీ, బెంగాలీ భాషలలో ఛానల్స్‌ను ప్రారంభించబోతున్నాము. దీనికి తగిన సాఫ్ట్‌వేర్ అంతా ఫిలింసిటీలోనే రూపొందించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

'ఫిలిం సిటీకోసం ఇంతవరకు ఎంత ఖర్చు చేశారు? ఇంకా ఎంత చెయ్యబోతున్నారు?'

'అది నేను చెప్పను, చూసినవాళ్లు ఒకొక్కరు ఒక్కో అంచనా వేసుకుంటున్నారు.

ఇప్పటి వరకు ఒక రూపానికి వచ్చినట్టే, అయితే ఎల్లప్పుడూ మార్పులు, చేర్పులు అనేవి జరుగుతూనే వుంటాయి కాబట్టి ఇంకా ఎంత ఖర్చు చెయ్యాలన్నది ఎవరూ చెప్పలేరు.'

'ఫిలిం సిటీకి మీ పేరు పెట్టుకోవడంలో ఉద్దేశం ? గతంలో ఏ సంస్థకీ మీ పేరు లేదుకదా?'

'నిజమే గతంలో నేను ప్రారంభించిన సంస్థలకు నా పేరు పెట్టుకోలేదు. నా జీవితం ముగింపుకొచ్చింది. నేను పోయిన తరువాతకూడా మిగలాలనే ఉద్దేశంతో లేదా స్వార్థంతో అనుకోండి నాపేరు పెట్టుకున్నాను.

- భగీరథ

సినీ పాట కోటికి పదిలమైన గుడి


సినీ 'పాట కోటి'ని రాస్తున్న భైరవ భొట్ల నారాయణరావు స్వస్థలం గుడివాడ. చిన్నతనంలో సినిమా పాటలంటే అభిమానంతో ఇంట్లో చిరుతిండి కొనుక్కోవటానికి ఇచ్చిన డబ్బులతో పాటల పుస్తకాలు కొనేవారు ఆయన. గుడివాడ ఎ.ఎన్.ఆర్. కళాశాలలో డిగ్రీ పూర్తిచేసే నాటికి దాదాపు 1000 (వెయ్యి) పుస్తకాలు ఆయన సేకరించారు. హిందీలో ఎమ్.ఎ. చెయ్యాలని మద్రాసు వెళ్లిన భైరవభొట్ల ఆచార్య ఆత్రేయ ప్రోత్సాహంతో 'ఆయేదిన్ బహార్‌కే', 'త్రిమూర్తి' అనే హిందీ చిత్రాలకు మాటలు, పాటలు తెలుగులోకి అనువదించారు. తదనంతరం కుటుంబ పరిస్థితుల కారణంగా ఎమ్.ఎ. పూర్తయిన తరువాత సినిమా పాటల మీద పరిశోధన చేయాలన్న తన ఆశయాన్ని విరమించుకుని లెక్చరర్‌గా ఉద్యోగంలో చేరారు. 1984లో 'శంకరాభరణం' చిత్రాన్ని హిందీలోకి అనువదించే అవకాశం లభించింది. అప్పటి నుంచి మళ్లీ పుస్తక సేకరణ కొనసాగించారు.

ఆనాడు అణాలతో ప్రారంభించిన పాటల పుస్తకాల సేకరణ నేడు 100 బైండ్లుగా దాదాపు పదివేల పాటల వరకు విస్తరించింది. సినిమా గీతాలకు, సినిమాలకు, సినిమా నృత్యాలకు సంబంధించిన 500 వీడియో క్యాసెట్లు, 200 ఆడియో క్యాసెట్లు ఒక క్రమం చేసి పెట్టారు. భక్తి పాటలు, విషాదగీతాలు, ప్రేమ గీతాలు, జానపదగీతాలు, జావళీలు ఇలా వివిధ రకాలుగా, ప్రింట్, సౌండ్, విజన్‌గా విభజించారు. పాటల సమాచారం పదుగురికీ ఉపయోగపడాలనే సదుద్దేశంతో కొంగర జగ్గయ్య గౌరవాధ్యక్షులుగా 1988లో 'ఫిల్మ్ రీసెర్చ్ సెంటర్'ని విజయవాడలో తన స్వగృహంలో ప్రారంభించారు భైరవభొట్ల. ఈ రీసెర్చ్ సెంటర్ సినీ గేయ పరిశోధనావ్యాసాల రచనకు తోడ్పడుతోంది. తాను సేకరించిన గీతాలని రచయితల వారిగా విభజించి చక్కని నిఘంటు పద్ధతిలో ఆచార్య ఆత్రేయ సినీ



గేయాలు, కొసరాజుగేయ కోశం, శ్రీశ్రీ గేయకోశం దేవులపల్లి, డా॥ సి. నారాయణ రెడ్డి గార్ల పాటల సంకలనాలుగా రూపొందించారు. వేటూరి సుందరరామమూర్తి సిరివెన్నెల సీతారామశాస్త్రి గార్ల పాటల సంకలనాలు ప్రస్తుతం కూర్పులో ఉన్నాయి.

- జయంతి చక్రవర్తి



మా పథకములు :

- శ్రీ వేంకటేశ్వర స్వామి నిత్య అన్నదాన పథకము
- ధన లహరి పథకము
- ధన సాగర్ పథకము
- ప్రత్యేక కాల పరిమితి జమ ఖాతా పథకము
- క్యాష్ కీ పథకము
- రికరింగ్ జమ ఖాతా పథకము
- స్వల్ప కాలిక స్వయం నవీకరణ జమ ఖాతా పథకము

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, 56 సంవత్సరాలుగా, దేశంలో 832 శాఖలతో, దాదాపు 13,000 కోట్లరూపాయల వ్యాపార టర్నోవర్‌తో, 206 కంప్యూటరైజ్డ్ శాఖలతో, స్థాపించబడ్డ నాటినుండి లాభాలతో మీసేవలో ముందుకు సాగుతోంది.

మీ మరియు దేశ అభివృద్ధికై ఉన్నతవిద్యకు, వినియోగవస్తువులకు, గృహనిర్మాణానికి వ్యవసాయదారులకు, చిన్నతరహా పరిశ్రమలకు, విదేశీ వ్యాపార అవసరాలకు ఋణపథకాలతో బాటు ఆకర్షణీయమైన వడ్డీరేట్లతో వివిధరకములైన జమ ఖాతా పథకములను కూడా అందిస్తోంది.

మరియు ఎ.టి.ఎమ్. కంప్యూటర్ డ్రాఫ్టులు, ఎలక్ట్రానిక్ ఫండ్ ట్రాన్స్‌ఫర్, సింగిల్ విండో సర్వీసులు వంటి ఆధునిక సేవలుకూడా లభించును.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్

STATE BANK OF HYDERABAD

HEAD OFFICE, HYDERABAD - 500 001

In the forefront of Service - సేవా పథంలో అగ్రగామి

మాయ చేసే మహాకళ

సి. మాధవరావు

మేకప్ అనేది ఓ అద్భుతమైన ప్రక్రియ. సామాన్యుణ్ణి అసామాన్యుడుగా చేసి చూపించేది. పేదను రాజుగా మలిచేది మేకప్పే అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. మనిషి రూపు రేఖల్ని మార్చే మాయాజాలం అని కూడా చెప్పుకోవచ్చు. ఈ కళ ఇవ్వాళ్టిది కాదు. చాలా పాతదని చెప్పగలను.

మన గ్రామాలలో ఇవ్వాళ్టికి మనం పగటి వేషగాళ్లను చూస్తూనే ఉంటాం. రకరకాల గెటప్పులలో వచ్చి ప్రజలకు వినోదాన్ని అందిస్తూ జీవనం చేసే కళాకారులు ఉన్నారు. వాళ్ల వేషాలు చాలా చిత్రంగా ఉంటాయి. పెద్దవాళ్లనే కాక పిల్లల్ని కూడా అవి విశేషంగా ఆకర్షిస్తాయని చెప్పవచ్చు. ముఖానికి వీరు వేసుకునే మేకప్, ధరించే దుస్తులు, నగలు అన్నీ కూడా ఆయా పాత్రలను బట్టి ఉంటాయి. ఉదాహరణకు ఓ రాజు వేషం వేస్తే అందుకు తగ్గట్టుగా నగలు, బట్టలు మేకప్ ఉంటాయి. అదే పిట్టల దొర వేషం అయితే చేతిలో కట్టె తుపాకి, చిరిగి పోయిన కోటు, పైకి మడిచిన ప్యాంట్‌తో వస్తారు.

అంటే పాత్రను బట్టి వేషం అన్నది ఆనాటి నుంచే ఉన్నదనేది మనకు స్పష్టం.

ఆ తర్వాత నాటకాలు ప్రారంభమైన నాటి నుంచి మేకప్‌కు ఒక రకమైన గుర్తింపు వచ్చిందని చెప్పాలి. దీనిని ఒక కళగా గుర్తించడం ప్రారంభించారు.

అయితే నాటకాల తొలి రోజుల్లో మేకప్ అంటే చాలా కష్టపడాల్సి వచ్చేది. కారణం ఆ రోజుల్లో మేకప్‌కి మెటీరియల్ అంటూ లేదు. అంచేత ఎవరికి వారే స్వంతంగా తయారు చేసుకోవలసి వచ్చేది.

జింక్ పౌడర్‌ని తీసుకొని అందులో రెడ్‌ని కలుపుకునేవారు. అలా తయారైన మేకప్ పెట్రొమాక్స్ లైట్ల దగ్గరగా పెట్టేవారు కొంచెం వేడి కాగానే దానిని తీసుకొని ముఖానికి రాసేవారు. ఆ తరువాత ముఖంపై బాగా కొట్టేవారు. అప్పుడే అది ముఖానికి అంటుకొని ఉండేది. అలాగే కాల్చి పారేసిన అగ్గిపుల్లలను తీసుకొని ఐబ్రోస్‌కి రాసేవారు. మేకప్ ఎంతో మందంగా వేసేవారు. కారణం రంగస్థలంపై నుంచే నటీనటులు దూరం నుంచి చూసే ప్రేక్షకులకు కన్పించాలంటే మేకప్ బాగా చేయవలసి వచ్చేది. పెట్రోమాక్స్ లైట్ల కాంతిలో ధగ ధగ మెరిసి పోతుండేవి ముఖాలు.

అప్పట్లో మేకప్ అంటే ఎంతో సమయం తీసుకునేది. ముఖ్యంగా పౌరాణిక పాత్రలకు మేకప్ అంటే నాలుగు ఐదు గంటలు పట్టేదంటే ఈ తరం నమ్మక పోవచ్చు. కానీ, నాటకం తొలి రోజుల్లో మేకప్ ఎంతో సేపుపట్టేది.

ఆ తర్వాత 1931లో మనకు టాకీ చిత్రాల యుగం ప్రారంభమైంది. అంతకు ముందు మూకీ సినిమాలకు రంగస్థలం పద్ధతినే అవలంభించారని చెప్పవచ్చు.

టాకీ ప్రారంభమైన తరువాత మేకప్ కళకు నిజంగా గుర్తింపు వచ్చింది. దానికోసం ప్రత్యేకమైన కృషి చేయడం ప్రారంభమైంది.

అయితే ఆ రోజుల్లో ఫిలిం స్పీడు తక్కువ కనుక మేకప్ ఎక్కువగా ఉండాల్సిన అవసరం ఉండేది. రానురాను ఫిలిం స్పీడు పెరిగే కొద్దీ మేకప్ కూడా తగ్గుతూ రావడం ప్రారంభమైంది.

అలాగే మరో విషయాన్ని కూడా మనం చెప్పుకోవాలి. సినిమా ప్రారంభమైన తొలి నాళ్లలో విగ్‌లు, మీసాలకు వెంట్రుకలను ఉపయోగించేవారు కాదు.

అప్పట్లో క్రేప్ హెయిర్‌ను తీసుకొచ్చి జడలు జడలుగా చేసేవారు. దీనిని ఇస్త్రీ చేసి కావలసిన విధంగా గడ్డం, మీసాలకు వాడుకొనేవారు. వీటిని అంటించడానికి తగిన గమ్‌ని కూడా మేకప్‌మన్‌లే తయారు చేసుకొనేవారు.

మనకి అరవయ్యో దశకం వరకు తెలుపు నలుపు చిత్రాలు వచ్చాయి. ఆ చిత్రాలలో మేకప్ చేయడానికి మేకప్‌మన్‌లు ఎంతో ఆలోచించి చేయవలసి వచ్చేది. కారణం నటీనటులలోని లోపాలను మేకప్ ద్వారానే సవరించ డానికి వీలయ్యేది. అదీకాక లైట్ అండ్ షేడ్స్ వర్క్ చేసేవారు. దానివల్ల ఆయా నటీనటుల ముఖాలు ఎంతో అందంగా కన్పించడమేకాక లోపాలు కూడా సవరించడానికి వీలయ్యేది.

ఈ రోజుల కన్నా ఆ రోజుల్లో మేకప్ చేయడం ఎంతో కష్ట సాధ్యమైన పనిగా ఉండేది. ఒక రకంగా చెప్పాలంటే కత్తిమీద సాములాంటిది. కారణం ఫిలిం స్పీడు లేకపోవడం, కెమెరాలు ఇప్పుడున్నంత షార్పుగా లేకపోవడం - ఏ



లోపాలనైనా మేకప్ ద్వారానే కవర్ చేయవలసి వచ్చేది. అలా చెయ్యాలంటే మేకప్‌మన్‌లో ఎంతో సామర్థ్యం, అనుభవం కావాలి.

ఇంకో విషయం కూడా ఇక్కడ చెప్పాలి. మేకప్‌మన్ సూచనలను దృష్టిలో పెట్టుకొని కెమెరామన్ లైట్స్ ఏర్పాటు చేసుకునేవాడు. ఎక్కడైతే లోపాలను మేకప్‌మన్ కవర్ చేసేవాడో ఆ లోపాలను కెమెరామన్ కూడా కన్పించకుండా చెయ్యాల్సిన అవసరం ఉండేది.

అదే ఈ రోజుల్లో అయితే నటీ నటులకు ఎంత తక్కువ మేకప్ వేస్తే అంత బాగుంటుంది. ఎందుకంటే ఇవ్వాళ మనకున్న కెమెరాలు అత్యంత శక్తివంతమైనవి. చిన్న లోపం కూడా స్పష్టంగా కన్పిస్తుంది. కాబట్టి దీనిని దృష్టిలో ఉంచుకొని మేకప్ చెయ్యాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అయితే ఈ రోజుల్లో ఉన్న లోపాలను కూడా జాగ్రత్తగా సరిచేయవచ్చు. ఫిలిం స్పీడ్ కూడా బాగా పెరిగింది కాబట్టి దానిని దృష్టిలో ఉంచుకొని మేకప్ చెయ్యాలి. మనం చేసిన మేకప్‌ని దృష్టిలో పెట్టుకొని కెమెరా మన్ లైట్ అండ్ షేడ్స్‌లో లైటింగ్ ఏర్పాటు చేసుకుంటాడు.

నటీనటుల స్కిన్ కలర్‌ను బట్టి మేకప్‌మెన్ మ్యాచింగ్ కలర్స్ వాడాల్సిన అవసరం ఈ రోజుల్లో ఎక్కువ ఉంది.

మేకప్ అంటే మొదట చెప్పినట్టు ముఖంపై వేసే రంగు మాత్రమే కాదు. దుస్తులు, నగలు కూడా ఈ కళ క్రిందనే వస్తాయి. అయితే ఈ రోజున మేకప్‌ని మూడు పాయలుగా విడతీశారు. ఒకటి మేకప్ , రెండు దుస్తులు, నగలు, మూడు హెయిర్ డ్రెస్సర్. ఇలా ఒక హీరో, హీరోయిన్‌కు ముగ్గురు మనుషులు ఉండటం జరుగుతోంది. పూర్వపు రోజుల్లో ఈ మూడింటినీ మేకప్‌మన్ చూసేవాడు. మంది ఎక్కువైతే మజ్జిగ పలచన సామెత మనకు ఉంది. ఇప్పుడు దానిని నిజం చేస్తున్నారు.

ఇందాక నేను పేర్కొన్నట్టుగా మేకప్ అనేది శరీర తత్వాలనుబట్టి వేయవలసి ఉంటుంది. అంటే డ్రై స్కిన్, ఆయిలీ స్కిన్ అని రెండు రకాలుగా ఉంటాయి. ముందు అది తెలుసుకోవాలి. అందుకు తగ్గ మేకప్ వాడాలి. లేకపోతే మేకప్ వేసినట్టు తెలిసి పోతుంది.

ఆధునిక పద్ధతుల్లో మేకప్ అంటే చాలా తక్కువగా వేయడం, వేసినట్టు అన్పించకపోవడం. ఈ రోజుల్లో సహజంగా ఉండాలని నటీనటులు కోరుకుంటున్నారు. దర్శకులు కూడా అలాగే ప్రోత్సహిస్తున్నారు.


స్కిన్ కలర్‌ని బట్టి టింట్‌ను వాడాలి. అలా వాడేటప్పుడు కళ్ల క్రింద ఏర్పడే నల్లటి ఛాయలు - మెడ క్రింద ఏర్పడే మచ్చలు లాంటివి కన్పించకుండా చెయ్యాలి.

అలాగే ముఖాన్ని అందంగా తయారు చేయడం ఒక్కటే కాదు. దానికి తగ్గట్టుగా ఆకర్షణీయంగా ఉండే విగ్, ఐబ్రో, లాంటి వాటిని తీర్చి దిద్దడం కూడా ఎంతో అవసరం.

కొత్తగా చిత్ర పరిశ్రమలోకి ప్రవేశించే వారికి మేకప్ టెస్ట్‌లను పెడుతుంటారు. అంటే వాళ్లు నటీ నటులుగా పనికి వస్తారా లేదా అని పరీక్షించడం అన్నమాట.

అలాంటి వారికి మేకప్ టెస్ట్ అనగానే ముందు వాళ్లకు కొన్ని ఫొటోలు తీయిస్తారు. ముఖం ముందు భాగం, ఒక వైపు, ప్రొఫైల్ అనే మూడు రకాల ఫోటోలు పంపించమనేది ఇందుకోసమే. అలా వచ్చినవి బాగుండకపోతే కొన్ని క్లోజప్స్ స్టిల్ ఫొటోగ్రాఫర్‌తో తీయిస్తారు. అలా తీసిన తరువాత వాటిని పరిశీలించడానికి దర్శకుడు మేకప్‌మన్‌కు అందజేస్తారు. మేకప్‌మన్ ఆ ఫొటోలను పరిశీలించి లోపాలు ఏమైనా ఉన్నాయా అని ముందుగా పసికడతాడు. ఆ తరువాత వాటినెలా కవర్ చేయాలో ఆలోచించి నిర్ణయించుకుంటాడు. అప్పుడు మేకప్ వేసుకొని చూసుకుంటాడు. అందులో ఉన్న లోపాలను మరలా పరిశీలించుకున్న తర్వాత మరొక రోజు మేకప్ వేసి అప్పుడు స్టిల్స్ తీయిస్తాడు. మేకప్‌కు ముందు మేకప్ తర్వాత స్టిల్స్ పరిశీలిస్తే ఆ తేడా ఏమిటో తెలుస్తుంది.

మనకి అరవయ్యో దశకం వరకు తెలుపు నలుపు చిత్రాలు వచ్చాయి. ఆ చిత్రాలలో మేకప్ చేయడానికి మేకప్ మన్‌లు ఎంతో ఆలోచించి చేయవలసి వచ్చేది. కారణం నటీనటులలోని లోపాలను మేకప్ ద్వారానే సవరించడానికి వీలవుతోంది. అదీకాక లైట్ అండ్ షేడ్స్ వర్క్ చేసేవారు.



ఇకపోతే సాంఘిక చిత్రాల గురించి ఇంతవరకు చెప్పుకున్నాం. పౌరాణిక చిత్రాల విషయానికొస్తే ఆయా పాత్రల రూపకల్పన చేయడం చాలా కష్టమైన పని. ఎందుచేతనంటే పురాణ పురుషులను ఆరాధ్య దైవాలుగా చూస్తున్న సంగతి మనకు తెలిసిందే. అందుకే ప్రేక్షకులు ఆ పాత్రలు చూస్తుంటే సాక్షాత్తు శ్రీకృష్ణుడు, శ్రీరాముడు, వెంకటేశ్వరుడు ఇలకు దిగివచ్చాడా? అన్నంత భ్రమను కలిగించాలి.

దీనికి ఎంతో ఓర్పు, నేర్పు, ప్రజ్ఞ కావాలి. నిజానికి పురాణ పాత్రల రూపకల్పనకు చిత్రకారుడు రవివర్మ కారణమంటాను. ఆయన వేసిన బొమ్మలను దగ్గర పెట్టుకునే దుస్తులు, నగలు మిగతా అలంకరణ అంతా తయారు చేసేవారు. అయితే దర్శకులు కొన్ని పాత్రలకు మార్పులు చేర్పులు చెబితే తదనుగుణంగా కళా దర్శకులు బొమ్మలు వేసి ఇస్తే దాని ప్రకారం మేకప్ చేయడం జరుగుతుంది. ఈ రోజుల్లో పౌరాణిక పాత్రకు మేకప్ చేయడానికి నలభై ఐదు నిమిషాల నుంచి గంట వరకు పడుతుంది.





ఒకే నటుడు - రెండు రూపాలు
'మేకప్ మేజిక్'

మేకప్ కళకు పితామహులుగా మంగయ్య, గోపాలరావు, హరిబాబులను పేర్కొనవచ్చు.

ఆ రోజుల్లోనే హరిబాబు భక్త శబరికి ప్లాస్టిక్ మేకప్ వేసి అందర్నీ ఆశ్చర్య చకితులను చేశారు. అంటే ముసలి రూపం తీసుకు రావడానికి, ముడతలు, ముడతలుగా వేయడం అన్నది తేలికైన విషయం కాదు మరి.

పీర్రాజు, భద్రయ్య, పోతరాజు కూడా మేకప్ కళలో ప్రావీణ్యం, ప్రాచుర్యం పొందిన వారే ఎన్నో గొప్ప పాత్రలకు వారు జీవం పోశారు.

ఏ పాత్ర అయినా ప్రేక్షకుడు చూడగానే ఆ పాత్రలాగే కన్పించాలి. అంటే ఉదాహరణకు అల్లూరి సీతారామ రాజును తీసుకున్నామనుకోండి. ఒక హీరోకు మేకప్ వేసి ప్రేక్షకుల ముందుకు తీసుకు రాగానే అతను అల్లూరి సీతారామ రాజులాగానే కన్పించాలి. అప్పుడే ఆ పాత్ర పండుతుంది. ఆ చిత్రం విజయవంత మవుతుంది. అందుకే మేకప్‌మన్‌లను రూపశిల్పి అంటారు.

ఇవ్వాళ మేకప్‌లో ఎన్నో అధునాతన పద్ధతులను ఉపయోగిస్తున్నారు. నటీనటుల విజయానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా దోహద పడుతున్నారు రూపశిల్పులు.

యంగ్ హీరోని ఏజ్డ్‌గా చూపించడం, ఏజ్డ్‌మన్‌ని యంగ్‌గా చూపించడం చాలా కష్టమైన ప్రక్రియ. దీనికి ఎంతో ప్రావీణ్యం కావాలి. విదేశాలలో ఇలా రూపొందించడానికి టెక్నిక్ ఉంది. మన దేశంలో కూడా హీరోలను ఇలా చూపించడానికి విదేశీ సహాయం తీసుకుంటున్నారు. నిజానికి ఇది ఖరీదైనదే అయినా ప్రేక్షకులకు థ్రిల్లింగ్ అన్పిస్తుంది. ఆ మధ్య 'భారతీయుడు' చిత్రంలో కమల్ హాసన్‌కి సుకన్యకి వేసిన మేకప్‌ను చెప్పుకోవచ్చు.

కాలానుగుణంగా వచ్చే మార్పులకు మేకప్ కళ కూడా ఒదిగి పోతూ నూతన పంథాలో సాగిపోతోంది. ■

తెరపైన 'అత్త' - తెరవెనుక 'అమ్మ'




తెరపై గయ్యాళి అత్తగా రౌద్రంగా కన్పించే సూర్యకాంతం నిజజీవితంలో ఎంతో సౌమ్యంగా వుండేవారు.

సినిమాలో అత్తగా నటించినా అందరూ ఆమెను ఆప్యాయంగా "అమ్మా" అని పిలిచేవారు.

హీరోలను 'అయ్యా' అని, హీరోయిన్‌లను 'అమ్మా' అని పిలవడం ఆమెకు అలవాటు. అంతేకాదు షూటింగ్‌లకు వచ్చేటప్పుడు ఇంటినుంచి కంది, మామిడికాయ, అల్లం, గోంగూరలాంటి పచ్చళ్ళను చిన్న బాక్స్‌లలో వేసి తీసుకొచ్చేవారు. మరో చిన్న డబ్బాలో ఘుమఘుమలాడే నేతిని తీసుకొచ్చేవారు.

భోజనం సమయంలో అందరూ ఆమె చుట్టూ చేరేవారు పచ్చళ్ళకోసం. అప్పుడప్పుడు పులిహోర తీసుకొచ్చి అందరికీ పంచిపెట్టేవారు. పులిహోరను చేయడంలో ఆమె సిద్ధహస్తురాలు. ■

తెరమీద కనిపించడు గోఖలే
దాగి ఉంటాడు ఫ్రేములో ప్రతి ఫ్రేములో



గోఖలే ఊహలో రూపుదాల్చిన బ్రహ్మనాయుడు

ఎస్.వి. రామారావు (ప్రముఖ నైరూప్య చిత్రకారుడు చికాగో, యు.ఎస్.ఏ.)

షావుకారు, పాతాళభైరవి, మాయాబజార్, గుండమ్మకథ, జగదేకవీరుని కథ లాంటి విజయవంతమైన చిత్రాలను నిర్మించిన విజయా స్టూడియోలో మాధవపెద్ది గోఖలే పర్మనెంట్ ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేశారు. ఆ రోజుల్లో పౌరాణిక, చారిత్రక చలన చిత్రాలను ఎక్కువగా నిర్మించేవారు. సాంఘికాలు కూడా వచ్చేవి.

పౌరాణిక, చారిత్రక చిత్రాల నిర్మాణంలో ఆర్ట్ డైరెక్టర్ పాత్ర కీలకమైనది. ఆ కీలకమైన పాత్రను విజయా సంస్థలో మాధవపెద్ది గోఖలే (మా. గోఖలే)గారు సమర్ధవంతంగా నిర్వహించారు. ఇతర ఆర్ట్ డైరెక్టర్లకు ఆదర్శంగా నిలిచారు.



మా గోఖలే

మా. గోఖలేగారు చలన చిత్రాల సెట్లకు సంబంధించి ఆయా పాత్రలు ఎలా ఉండాలో తెలిపే వివరణాత్మకమైన స్కెచ్‌లు వేసేవారు. కథాకాలాన్ని ఊహించి ఏవో స్కెచ్‌లు వేయడం, పాత్రలను రూపొందించడం ఆయనకు నచ్చేది కాదు. అందుకే ఆయన కథాకాలాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసి, పుస్తకాలు తిరగేసి, అవసరమైతే మ్యూజియాలను సందర్శించి, మిత్రులతో చర్చించి ఎక్కడా రాజీ పడకుండా స్కెచ్‌లు గీసేవారు. ప్రతి వివరాన్ని ఆయన అందులో పొందు పరిచేవారు. ఎంతో అధ్యయనం, పరిశీలన అనంతరమే సెట్స్ వేయించేవారు, పాత్రల ఆహార్యానికి రూపకల్పన చేసేవారు.

విజయావారి చిత్రాలు విజయవంతం కావడం వెనకాల సమిష్టికృషి ఉన్నప్పటికీ మా. గోఖలేగారి కృషి ప్రత్యేకంగా కనిపిస్తుంది. ప్రతి ఫ్రేములోనూ ఆయన శ్రమ, కృషి ద్యోతకమవుతుంది. ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేసే ఆ సెట్స్ వేయడం వెనకాల, ఆ పాత్రలు పూర్తిగా సహజమైనవి అన్న భావన కలిగించడం వెనకాల మా గోఖలేలోని చిత్రకారుడే కాదు, సాహితీవేత్త, జర్నలిస్టు, మానవతావాది దాగి ఉన్నారు.

విజయావారి చిత్రాలు విజయవంతం కావడం వెనకాల సమిష్టికృషి ఉన్నప్పటికీ మా. గోఖలేగారి కృషి ప్రత్యేకంగా కనిపిస్తుంది. ప్రతి ఫ్రేములోనూ ఆయన శ్రమ, కృషి ద్యోతకమవుతుంది. ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేసే ఆ సెట్స్ వేయడం వెనకాల, ఆ పాత్రలు పూర్తిగా సహజమైనవి అన్న భావన కలిగించడం వెనకాల మా గోఖలేలోని చిత్రకారుడే కాదు, సాహితీవేత్త, జర్నలిస్టు, మానవతావాది దాగి ఉన్నారు. అందుకే సంపూర్ణత్వం ప్రతి సెట్‌లో, ప్రతి సన్నివేశంలో కనిపిస్తుంది. పాతాళభైరవి, మాయాబజార్ తదితర చిత్రాల్లో కథాకాలంనాటి పరిస్థితులు ప్రస్ఫుటంగా కనిపించేందుకు మా. గోఖలేగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. పాత్రధారులు ధరించే దుస్తులు, వేసుకునే నగలు, పెట్టుకునే బొట్టు, వారి కట్టూ అచ్చం తెలుగుదనం ఉట్టి పడేది.

సినీ నటుల బట్టల కొనుగోలు కోసం గోఖలేగారు బట్టల షాపుకు వెళుతూ కూడా నన్ను తీసుకెళ్ళారు. సినిమాలోని పాత్రలను దృష్టిలో పెట్టుకుని, నటీనటుల రంగు, ఆకారం మనసులో ఉంచుకుని వారికి ఏ రకమైన బట్టలు నప్పుతాయో? ఆ బట్టల్లో పాత్రల స్వభావం ఎలా స్పష్టమవుతుందో? అలాంటి బట్టలను గంటల తరబడి ఆ దుకాణంలో పరిశీలించి ఎంపిక చేసి కొనుగోలు చేశారు. ఆ బట్టలను దుస్తులుగా కుట్టించేప్పుడు కూడా తన స్కెచ్‌లకు అనుగుణంగా కుట్టించడంలో ఎక్కడా రాజీ పడేవారు కాదు.

జీవితంలో దుబారా ఖర్చు అంటే ఆయనకు గిట్టేది కాదు. అందుకని సినిమాకోసం కొన్న వాటిలో కూడా ఆ సూత్రం పాటించేవారు. సినిమా నిర్మాణంకోసం కొన్న బట్టలు, నగలు ఇతర సామాగ్రి నటులకు, సెట్లకు ఉపయోగపడేవి, సరిపోయేవి మాత్రమే కొనేవారు. నిర్మాణ సంస్థకు ఆయన పూర్తిగా సహకరించేవారు. దాంతో స్టూడియోలో పని చేసే ఉద్యోగులు, కార్మికులు, సెట్లు వేసే కళాకారులు ఆయనను ఎంతో గౌరవించేవారు, ప్రేమించేవారు.

చాలా విషయాల్లో తనకే ఎక్కువ విషయాలు తెలిసినప్పటికీ తోటి వారిపై ఆ 'అహం' చూపకుండా తనకు తోచిన సలహాలు ఎదుటివారికి ఇచ్చేవారు. అందరూ కలిసి సినిమాను విజయవంతంగా రూపొందించాలన్న తపనతో పని చేసిన నిగర్వి, మహావ్యక్తి ఆయన. చారిత్రిక సినిమాల ఖర్చును బాగా తగ్గించేందుకుగాను, అద్భుతాలను చూపేందుకుగాను ఆయన మినియేచర్ బొమ్మల్ని గీసేవారు. నాగిరెడ్డి, చక్రపాణిగారి విజయా స్టూడియోలోనే పర్మనెంట్ కెమెరామన్‌గా ప్రముఖ కెమెరామన్ మార్కస్ బారట్లే ఉండేవారు. ఆయన ట్రిక్ ఫోటోగ్రఫీతో ఆ మినియేచర్ చిత్రాలను చిత్రీకరించి ఎంతో 'ఎఫెక్ట్' తీసుకొచ్చేవారు. ఈ 'కళ'లో బారట్లే నిష్ణాతుడు.

నిజానికి నేను ఎందరో ఆర్ట్ డైరెక్టర్ వేసిన సెట్లు చూశాను. స్కెచ్‌లు చూశాను. వాటిల్లో మా. గోఖలే వేసిన సెట్లు ప్రత్యేకంగా అగుపించేవి. ఇతర ఆర్ట్ డైరెక్టర్లు వేసే సెట్లు ప్రజలను భ్రాంతి కలిగించే 'పంథా'లో ఉండేవి. మా. గోఖలే వారు వేసిన సెట్లు చరిత్రకు దగ్గరగా ఉండాలన్న ఉద్దేశ్యంతో వేసినట్టు అనిపించేవి. గోఖలేగారు ఒక స్కూల్ ఆఫ్ ఆర్ట్స్‌లో శిక్షణ పొందినవారు. ఎక్కువమంది ఆర్ట్ డైరెక్టర్స్ అలాంటి శిక్షణ లేకుండా చిత్రరంగంలోకి వచ్చినవారు. ఆ వ్యత్యాసం స్పష్టంగా వారి వారి సెట్లలో కనిపించేది.

ఇతర ఆర్ట్ డైరెక్టర్లు సంవత్సరానికి ఎన్నో సినిమాలకు పని చేసేవారు. ఆ విధంగా వారికి డబ్బు వచ్చేది- కీర్తి లభించేది. కానీ గోఖలేగారు సంవత్సరానికి ఒకటి, లేదా రెండు చిత్రాలకు తప్ప పని చేసేవారు కాదు. ఎక్కువ సినిమాలు ఒప్పుకుంటే అంగీకరించిన పనికి న్యాయం చేకూర్చలేమనే భావనతో ఆయన తక్కువ సినిమాలకు ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేశారు. అందుకే ఆయన వేసిన చిత్రాలు, స్కెచ్‌లు గొప్ప గొప్ప చిత్రకారుల చిత్రాల పక్కన మ్యూజియాలలో ప్రదర్శించే స్థాయిలో ఉన్నాయి.

ఆయనింట్లో ఆయన వేసిన 'బ్రహ్మన్న' పెయింటింగ్ ఉండేది. అది ఎందరో చిత్రకారులకు స్ఫూర్తిదాయకంగా ఉండేది. 'జీవం' ఉట్టిపడేట్టు ఉండేది. రాయలసీమ ప్రాంతానికి చెందిన భూమి పుత్రుడు బ్రహ్మన్న బాసంపట్టు వేసుకుని గడ్డం కింద చేయి పెట్టుకుని దీర్ఘాలోచనలో మునిగిన ఆ భంగిమను చూస్తే ఎన్నెన్నో విషయాలు మనసులో మెదిలేవి. మట్టి రంగులతో చిత్రించిన ఆ పెయింటింగ్‌లో వీరుని పౌరుషం స్పష్టంగా కనిపించేది. అతని ముందు డాలు, ఒరలో కత్తి, తలకు పాగా, పంచె తెలుగుదనం ఆ ఆకారంలో కొట్టొచ్చినట్టు కనిపించేది. ఆ బొమ్మకు చారిత్రక న్యాయం చేకూర్చాలన్న తపనతో గీసినట్టు ప్రస్ఫుటంగా కనిపించేది. అలా ఆయన ఎన్నో, ఎన్నెన్నో మరపురాని, మరువలేని చిత్రాలను గీశారు. స్కెచ్‌లు వేశారు. అవి చాలావరకు తెలుగువారికి తెలియకపోవడం దురదృష్టకరం. వాటర్‌కలర్స్‌లో, ఆయిల్ కలర్స్‌లో ఆయన అపురూప చిత్రాలను గీశారు. వాటి ఎవాల్యుయేషన్ జరగనేలేదు... ఆయన ఇంటికి ఎందరో ప్రముఖ రచయితలు, కవులు, కళాకారులు వస్తూ వుండేవారు. కొడవటిగంటి కుటుంబరావు గోఖలే గారింటికి తరచూ వస్తూ ఉండేవారు. వారిద్దరి భావాలు దాదాపు ఒకే తీరుగా ఉండేవి. దాంతో తరచూ వాళ్ళు కలుసుకుని మాట్లాడుకునేవారు.

నా ఉద్దేశ్యంలో చిత్రకారుడిగా మా. గోఖలేగారికి దక్కవలసిన గౌరవం దక్కలేదు. ఆయన ఎంత గొప్ప వ్యక్తో ఆంధ్రదేశానికి పూర్తిగా తెలియకపోవడం దురదృష్టకరం. రచయితగా, చిత్రకారునిగా ఆయన సంపూర్ణ జీవితం గడిపారు. ఆయన నేర్చుకున్న విద్యలు, కళలు ఏ పంథాలో ఉండాలో నిర్ణయించుకుని ఆ పంథాలోనే ప్రజలకు వివిధ మాధ్యమాల ద్వారా తన అనుభూతులను అందజేశారు...

సాహిత్యం, కళలు ప్రజలకు దగ్గరగా ఉండాలని, ప్రయోజనకరంగా ఉండాలని, అర్థమయ్యేట్టుగా ఉండాలని భావించేవారు. వారి రచనల్లో కళాకృతుల్లో ఈ విషయం ప్రతిబింబించేది.

గోఖలేగారి ఇంటిముందు సినిమా రచయిత పింగళి నాగేంద్రరావుగారు ఉండేవారు. విజయా సంస్థలో ఆయన కూడా పర్మనెంట్ స్క్రిప్టు రచయితగా ఉండేవారు. పింగళి నాగేంద్రరావు గొప్ప కవి, పండితుడు. సాహిత్యంపై ఏవైనా చర్చలు, సంవాదాలు జరిగినప్పుడు వాళ్ళిద్దరూ ఒకే 'స్థాయి'లో కనిపించేవారు. గోఖలేగారికి కళా రంగంలో ఉన్నంత అభినివేశం సాహిత్యంలో కూడా ఉంది. ఆయన కథా రచయితగా ఈ తరంవారికి సైతం ఆదర్శప్రాయంగా కనిపిస్తారు. ప్రజల భాషలో ఆయన సృజించిన కథలు, అద్భుతాలు.

ఆయన జర్నలిస్టుగా కూడా ఉత్తమ ప్రమాణాల్ని నెలకొల్పారు. ప్రజాశక్తి, ఆంధ్రపత్రికల్లో ఆయన జర్నలిస్టుగా పని చేశారు. ఆయన విశిష్ట వ్యక్తిత్వం, సమస్యలపై సంపూర్ణ అవగాహన ఆయన రచనల్లో కనిపించేది.

ఆయనది భారీ విగ్రహం, ఆకర్షణీయమైన ఆకారం. తిన్నటి ముక్కు, తీక్షణమైన, నిశితమైన పరిశీలన చేసే కళ్ళు, ఒక మాటలో చెప్పాలంటే ఆయన స్ఫురద్రూపి. ఆయనను చూస్తే నాకు సత్యజిత్‌రే జ్ఞాపకం వచ్చేవారు. ఇద్దరిలో పోలికలు ఎక్కువగా ఉన్నాయి. మద్రాసు నగరానికి కళాత్మకమైన చలన చిత్రాలు వస్తే, గొప్ప దర్శకులుగా పేరు మోసిన వారు తీసిన చలన చిత్రాలు వస్తే ఆయన వాటిని తప్పకుండా చూసేవారు. వాటిలో తెలుసుకోవడానికి ఎంతో ఉందని చెప్పేవారు.

మా గోఖలేగారితో నాకు ఎనిమిది సంవత్సరాల పరిచయం ఉంది. నేను 1956 వేసవిలో నా స్వస్థలమైన గుడివాడ నుంచి మద్రాసుకు చేరుకున్నాను. అప్పటికి నేను బి.ఏ., బి.కాం. పూర్తి చేసి జి.డి. (ఆర్ట్స్) అనే డిగ్రీని చిత్రలేఖనంలో పూర్తి చేశాను. ఆ రోజుల్లో సినిమాల్లో ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేయాలన్న తపన చాలామంది చిత్రకారుల్లో ఉండేది. నాలో కూడా అలాంటి తపన ఉంఏది. ఆ ఉద్దేశ్యంతోనే మద్రాసులో దిగాను.

చిత్రసీమలో నా అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి కొందరు ఆర్ట్ డైరెక్టర్లను కలిశాను. అప్పటికే నేను గీసిన చిత్రాలను, స్కెచ్‌లను చూసిన ఒక మిత్రుడు నన్ను మాధవ పెద్ది గోఖలే వద్దకు తీసుకెళ్ళి పరిచయం చేశారు. గోఖలేగారు అప్పటికే చిత్రసీమలో గొప్ప ఆర్ట్ డైరెక్టర్‌గా గుర్తింపు పొందారు. ఆయన దగ్గరికి వెళ్ళినప్పుడు నా కలలు ఫలించవచ్చనిపించింది. అయితే ఆయన నా బొమ్మలను, స్కెచ్‌లను చూసిన తరువాత వెలిబుచ్చిన అభిప్రాయం అప్పుడు కొంత మింగుడు పడకపోయినా అనంతరం ఆ అభిప్రాయం నా జీవితాన్ని పూర్తిగా మార్చేసింది. 'చిత్రకళారంగంలో ఉన్నత

ఆయనది భారీ విగ్రహం, ఆకర్షణీయమైన ఆకారం. తిన్నటి ముక్కు, తీక్షణమైన, నిశితమైన పరిశీలన చేసే కళ్ళు, ఒక మాటలో చెప్పాలంటే ఆయన స్ఫురద్రూపి.

విద్యనభ్యసించిన చిత్రకారులు తక్కువగా ఉన్నారు. చిత్ర లేఖనంలోని ఒడుపులన్నీ తెలిసినవారు, అంతర్జాతీయ కళారంగంలోని మెళకువలన్నీ తెలిసినవారు సినిమా ఆర్ట్ డైరెక్టర్‌గా వస్తే బాగుంటుంది. అందుకని మద్రాసులో ఉన్న మద్రాసు స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్‌లో చేరండి. అక్కడ దేవీ ప్రసాద్‌రాయ్ చౌదరి అనే ప్రముఖ బెంగాలీ చిత్రకారుడు, శిల్పి ప్రిన్సిపల్‌గా ఉన్నారు. ఆయన దగ్గర చిత్రకళ నేర్చుకోవడం ఒక వరం....' అని ప్రోత్సహించారు. 'ఆ స్కూల్లో చిత్రకళను అభ్యసించిన తరువాత సినిమా రంగంలోకి రండి అప్పుడు మీకు ఈ రంగంలో గుర్తింపు, గౌరవం ఎక్కువగా లభిస్తాయి...' అని కూడా సూచించారు. చివరికి మా నాన్నగారిని గుడివాడ నుంచి పిలిపించారు. మద్రాసు స్కూల్లో చేర్పించేందుకు మా నాన్నగారిని ఒప్పించారు. ఆ రకంగా నేను దేవీ ప్రసాద్ రాయ్ చౌదరి ప్రిన్సిపల్‌గా ఉన్న ఆ స్కూల్లో చేరాను. మద్రాసులో మాధవ పెద్ది గోఖలేగారు నన్ను కంటికి రెప్పలా చూసుకున్నారు. నేను మౌంట్ రోడ్డులోని అపార్ట్‌మెంట్‌లో ఉండేవాడిని. అయినప్పటికీ తరచూ టి. నగర్‌లోని గోఖలేగారి ఇంటికి వెళ్ళేవాడిని. అక్కడే భోజనం చేసేవాడిని. ఆయన భార్య కామాక్షమ్మ గొప్ప ఇల్లాలు. ఆ మహావ్యక్తికి అనుగుణంగా మసులుకున్న ధర్మపత్ని. వారికి ఇద్దరు ఆడ పిల్లలు- ఒక మగ పిల్లవాడు. నా ఉద్దేశ్యంలో చిత్రకారుడిగా మా. గోఖలేగారికి దక్కవలసిన గౌరవం దక్కలేదు. ఆయన ఎంత గొప్ప వ్యక్తో ఆంధ్రదేశానికి పూర్తిగా తెలియకపోవడం దురదృష్టకరం. రచయితగా, చిత్రకారునిగా ఆయన సంపూర్ణ జీవితం గడిపారు. ఆయన నేర్చుకున్న విద్యలు, కళలు ఏ పంథాలో ఉండాలో నిర్ణయించుకుని ఆ పంథాలోనే ప్రజలకు వివిధ మాధ్యమాల ద్వారా తన అనుభూతులను అందజేశారు... 1956లో నేను మాధవ పెద్ది గోఖలేగారి సలహాను పాటించి ఉండకపోతే ఇలా చిత్రకారుడిని అయి ఉండేవాడిని కాదు. ఏదో అసిస్టెంట్ ఆర్ట్ డైరెక్టర్‌గానో, ఆర్ట్ డైరెక్టర్‌గానో ఉండేవాడినేమో. అందుకే ఆయన పేరు తలచుకున్నప్పుడల్లా నిండుగౌరవంతో మనసులో ఆయనకు నమస్కారం పెట్టుకుంటాను. మాధవ పెద్ది గోఖలే అనేది ఆయనపేరు. మా. గోఖలేగా ఆయన అందరికీ పరిచయం. నా జీవితానికి భిక్షపెట్టిన ఆయన నాకు మాత్రం 'నా' గోఖలే. ■

ప్రగతి పథంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ డివిజన్ - సిద్ధిపేట



శ్రీ నారా చంద్రబాబునాయుడు
రాష్ట్ర ముఖ్యమంత్రి



శ్రీ కోడెల శివప్రసాద్
పంచాయతీరాజ్ శాఖమాత్యులు



శ్రీ కె. చంద్రశేఖర్‌రావు
రాష్ట్ర రవాణాశాఖ మాత్యులు

పంచాయతీ రాజ్ డివిజన్. సిద్ధిపేట యొక్క 1998-99 సంవత్సరానికి వివిధ కార్యక్రమాల క్రిందగల అభివృద్ధి కార్యకలాపాలు

ఈ డివిజన్‌లోని పంచాయతీ రాజ్ పనుల నిర్వహణ కొరకు ఆఫీసర్స్ ఇన్‌చార్జీగా దిగువవారు ఉన్నారు.

1. శ్రీ బి. చంద్రయ్య బి.ఇ (సివిల్)
   ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (పి. ఆర్) డివిజన్. సిద్ధిపేట.
2. శ్రీ ఖాజా వహీదుద్దీన్
   డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (పి. ఆర్) సబ్ డివిజన్, సిద్ధిపేట.
3. శ్రీ ఎ.జి. సంజీవరావు బి.ఇ (సివిల్)
   డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (పి. ఆర్) సబ్ డివిజన్, దుబ్బాక.
4. శ్రీ జి. కృష్ణారెడ్డి బి.ఇ (సివిల్)
   డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (పి. ఆర్) సబ్ డివిజన్, గజ్వేల్

పైన తెలిపిన సబ్ డివిజనల్ ఏరియాలో 3.4 మరియు 5 మండల పరిషత్‌లు ఆయా అధికార పరిధిలో ఉన్నాయి. ప్రతి ఒక మండల ఇంజనీరింగ్ ఆఫీసర్ మరియు ఒక ఎ.ఇ.ఇ./ఎ.ఇ కలిగి పంచాయతీరాజ్ ప్రత్యేక పనులను ప్రతి సబ్ డివిజన్‌లో నిర్వహిస్తారు.

ఆఫీసు అడ్మినిస్ట్రేషన్ కొరకు డివిజనల్ అకౌంట్స్ ఆఫీసరు శ్రీ అబ్దుల్ రవూఫ్ ఆర్థికశాఖ నుండి పని కోసం నియమించబడినారు.

పంచాయతీ రాజ్ డివిజన్. సిద్ధిపేట యొక్క 1998-99 సంవత్సరానికి వివిధ కార్యక్రమాల క్రింద గల అభివృద్ధి కార్యకలాపాల సంక్షిప్త వివరణ.

సిద్ధిపేట డివిజన్‌లో 17 మండలాలు ఉన్నాయి. ఇవి మూడు సబ్ డివిజన్‌లుగా విభజించబడి సిద్ధిపేట, దుబ్బాక. గజ్వేల్‌లలో హెడ్ క్వార్టర్స్ కలిగి ఉన్నాయి. పంచాయతీ రాజ్ రోడ్ల యొక్క రోడ్ మైలేజి మొత్తం పొడవు 1509.15 కి.మి.

రోడ్ల వివరాలు దిగువ విధంగా ఉన్నాయి.

క్రమ సంఖ్య	రోడ్డు స్వభావం	కిలో మీటర్లలో
1	బి.టి	44.40
2.	డబ్ల్యు.బి.యం.	368.80
3.	మోటారబుల్	722.55
4.	అన్ మోటారబుల్	373.40
	మొత్తం	1509.15

1. ఆర్.ఆర్. యం. గ్రాంట్ రోడ్లు :

రూ. 76.80 లక్షల అంచనా వ్యయంతో (40) స్పిల్ ఓవర్ పనులు ఉన్నాయి. మరియు రూ.81.00 లక్షలకు 25 కొత్త పనులు మంజూరయ్యాయి. ఆ విధంగా మొత్తం 157.80 లక్షలు ఖర్చు అవుతుంది. 1.4.1998 నాటికి ఓపెనింగ్ బ్యాలన్స్ రూ. 1.04 లక్షలు ఉండగా రూ.88.70 లక్షలు గ్రాంట్ విడుదలయింది. ఆ విధంగా రూ. 89.74 లక్షలు వచ్చింది. ఉన్న గ్రాంట్‌లలో రూ. 40.68 లక్షలు మొత్తం 99 ఫిబ్రవరి వరకు ఖర్చయ్యాయి. ప్రస్తుతం రూ.49.06 లక్షలు బ్యాలన్స్ ఉంది. 18 పనులు పూర్తయ్యాయి. మిగిలిన పనులు వివిధ దశలలో అభివృద్ధిలో ఉన్నాయి.

2.ప్రత్యేక ఆర్.ఆర్. యం. గ్రాంట్ :

1998-99 సం॥లో (13) స్పిల్ ఓవర్ పనులు రూ. 50.45 లక్షల అంచనా ఖర్చుతో చేపట్టబడినాయి. రూ. 102.00 లక్షల అంచనా వ్యయంగల కొత్తగా 11 పనులు మంజూరైనవి. దరిమిలా మొత్తం వ్యయం రూ. 152.45 లక్షలు వచ్చింది. 1.4.1998 నాటికి ఓపెనింగ్ బ్యాలన్స్ రూ. 0.73 లక్షలు ఉండగా రూ. 161.00 లక్షలు గ్రాంట్ విడుదలయింది. ఆ విధంగా రూ.161.73 లక్షలు వచ్చింది. ప్రస్తుతం రూ. 165.90 లక్షలు బ్యాలన్స్ ఉంది. 4 పనులు పూర్తయ్యాయి. మిగిలిన 20 పనులు వివిధ దశలలో అభివృద్ధిలో ఉన్నాయి.

3. నాబార్డ్:

ఎ) ఆర్.ఐ.డి.ఎఫ్.-2 రోడ్లు

1998-99 సంవత్సరములో (3) స్పిల్ ఓవర్ పనులు రూ. 14.86 లక్షల అంచనా ఖర్చుతో చేపట్టబడినవి. 1.4.98 నాటికి ఓపెనింగ్ బ్యాలన్స్ 14.86 లక్షలు ఉన్నది. ఉన్న గ్రాంట్‌లో రూ. 13.94 లక్షలు 99 ఫిబ్రవరి వరకు ఖర్చు అయినాయి. ప్రస్తుతం రూ. 0.92 లక్షలు బ్యాలన్స్ ఉంది. 3 పనులు పూర్తిఅయ్యాయి.

బి) ఆర్.ఐ.డి.ఎఫ్.-3

ఈ హెడ్ కింద (2) స్పిల్ ఓవర్ పనులు రూ. 99.00 లక్షల అంచనా ఖర్చుతో వివిధ దశలలో జరుగుతున్నాయి. రూ. 55.80 లక్షల నిధులు విడుదల అయినవి. రూ. 44.27 లక్షలు 2/99 వరకు ఖర్చు చేయబడినవి.

సి) ఆర్.ఐ.డి.ఎఫ్.-4

ఈ కార్యక్రమం క్రింద రూ. 220.00 లక్షల అంచనా ఖర్చుతో 4 పనులు ప్రతిపాదించబడినవి. ప్రభుత్వం నుండి మంజూరు కోసం నిరీక్షించబడుతుంది.

4. వరల్డ్ బ్యాంక్ రుణ సహాయం

1998-99 సంవత్సరకాలంలో రెండు రోడ్డు పనులు మరియు 7 పాఠశాల భవనాలు వరుసగా రూ. 82.00 లక్షలు మరియు 14.60 లక్షలు అంచనా ఖర్చుతో చేపట్టబడినవి. పాఠశాల భవనాలు మరియు రోడ్డు పనులు వివిధ దశలలో జరుగుతున్నాయి.

5. 20 శాతం జై.ఆర్.వై.

ఈ హెడ్ క్రింద రూ. 56.88 లక్షల అంచనా ఖర్చుతో (76) స్పిల్ ఓవర్ పనులు చేపట్టబడినవి. అందులో 30 పనులు పూర్తయ్యాయి. మిగిలిన 46 పనులు వివిధ దశలలో జరుగుతున్నాయి. 1.4.98 నాటికి ఓపెనింగ్ బ్యాలన్స్ రూ. 8.01 లక్షలు రూ. 10.57 లక్షలలో తదుపరి మొత్తం ఫిబ్రవరి 99 వరకు విడుదలయింది. ఆ మొత్తం 18.51 లక్షలకు చేరింది. యావత్ మొత్తం ఖర్చు చేయబడింది. 30 పనులు పూర్తి అయినవి. మిగిలిన 46 పనులు జరుగుచున్నాయి.

6.ఇ.ఎ.ఎస్.కార్యక్రమం:

1998-99 కాలంలో (52) స్పిల్ ఓవర్ పనులు జరుగుతున్నాయి. రూ. 122.96 లక్షల అంచనాఖర్చుతో 24 కొత్త పనులు చేపట్టబడినవి. అందులో 24 పనులు పూర్తి అయ్యాయి.మిగిలిన 52 పనులు వివిధ దశలలో జరుగుతున్నాయి. 1.4.98 నాటికి ఓపెనింగ్ బ్యాలన్స్ రూ. 19.88 లక్షలు, రూ. 80.00 లక్షలకు గ్రాంట్ విడుదలయినవి ఆ విధంగా మొత్తం రూ. 99.88 లక్షలు వచ్చింది. ఇంతవరకు ఫిబ్రవరి 99 వరకు అయిన మొత్తం ఖర్చు రూ. 83.67 లక్షలు.

7. ఎం.పి.ఎల్. ఎ.డి.పి:

ఈ హెడ్ కింద (61) స్పిల్ ఓవర్ పనులు మరియు 42 కొత్త పనులు రూ. 25.00 లక్షల అంచనా ఖర్చుతో మంజూరు అయినవి. అందులో 47 పనులు పూర్తి అయినవి. మిగిలిన 56 పనులు జరుగుతున్నాయి. 1.4.98 నాటికి ఓపెనింగ్ బ్యాలన్స్ రూ.17.16 లక్షలు కాగా రూ. 37.00 లక్షలు గ్రాంట్ విడుదలయింది. ఆవిధంగా మొత్తం రూ. 54.16 లక్షలు వచ్చింది. ఉన్న గ్రాంట్‌లో రూ. 29.22 లక్షల మొత్తం 99 ఫిబ్రవరి చివరివరకు ఖర్చు అయింది. ప్రస్తుతం ఈ హెడ్ కింద 24.94 లక్షలు బ్యాలన్స్ ఉంది.

8. సిద్ధిపేటలో స్పోర్ట్స్ స్టేడియం:

సిద్ధిపేటలో రూ. 50.00 లక్షలు ఖర్చుతో నిర్మాణం కోసం మంజూరుకు ప్రభుత్వం అంగీకరించింది. అందుకోసం సిద్ధిపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద సర్వే నెం. 1855/2లో 12 ఎకరాల విస్తీర్ణం గల తగిన భూమి జి.ఒ.ఎం.ఎస్.నం.482 తేదీ 29.6.98లో గుర్తించబడింది. మొదటి విడతగా ప్రభుత్వం 10.00 లక్షలు కూడా విడుదల చేసింది. స్టేడియం నిర్మాణానికి ప్రాథమిక చర్యలు చేపట్టబడుతున్నాయి.

9. రాష్ట్ర ఆర్థిక కమీషను:

ఈపథకం కింద ప్రభుత్వం పాఠశాల భవనాల నిర్మాణానికి మరమ్మత్తులకు మంజూరు చేయడానికి అంగీకరించింది. తదనుసారంగా రూ. 142.40 లక్షలు అంచనా ఖర్చులో 40 పనులు కేటాయించబడినవి. దీనికి తోడు రూ. 36.81 లక్షలు ఈ డివిజన్‌లోని పాఠశాల భవనాల నిర్వహణకొరకు కూడా కేటాయించబడినవి.



బి. చంద్రయ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
పంచాయతీరాజ్, సిద్ధిపేట

పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ (సిబ్బంది)
సిద్ధిపేట, మెదక్ జిల్లా

తారలు ఆకసాన పుట్టలేదు రంగభూమి రుణాలెన్నటికీ తీర్చలేరు

జవ్వాది రామారావు



నాటకరంగం సినిమారంగానికి ఏం ఇచ్చింది అని ఎవరయినా అడిగితే చాలా ఇబ్బంది... వెలకట్టలేని విలువైన ఆభరణాలనెన్నింటినో ఇచ్చింది అని సగర్వంగా చెప్పుకోవచ్చు.

సినిమారంగం మూకీయుగంనుండి టాకీ యుగంలోకి ప్రవేశించగానే నిర్మాతలు పౌరాణిక ఇతివృత్తాలతోనే సినిమాలు నిర్మించారు. అందులో స్వంతంగా పాడగలిగేవారే అవసరం అయినందున ఆంధ్రదేశంలో పేరెన్నికగన్న ఎందరో పౌరాణిక నటులు తమ నట సంపదద్వారా చిత్రరంగాన్ని సుసంపన్నంచేసి తెలుగు సినిమా ఖ్యాతికి కారకులయ్యారు.

ఇది పూర్వ రంగం -

సాంఘికాలు ప్రారంభం అయ్యాక సినిమా రంగానికి ఔత్సాహిక నటీనటులే ప్రాణప్రతిష్ఠ గావించారు. ముందుగా చెప్పుకోవలసింది కాలేజి రోజులలోనే నాటకాలలో ఉత్సాహంగా పాల్గొంటూ తర్వాత, విజయవాడలో నేషనల్ ఆర్ట్ థియేటరు ప్రారంభించి 'దారిన పోయే దానయ్య' 'అల్లీముఠా' మొదలగు నాటకాలను ప్రదర్శించి ప్రజల మన్ననలు పరిషత్తుల బహుమతులు అందుకున్న శ్రీ నందమూరి తారకరామారావు, ప్రజా నాట్యమండలికి దర్శకత్వం చేపట్టకముందే ముదినేపల్లిలో నాటక సమాజానికి దర్శకత్వ బాధ్యతలు చేపట్టిన శ్రీ కోడూరి అచ్చయ్యగారి శిక్షణలో 'తెనుగు తల్లి' నాటకంలో భారతిగా రంగప్రవేశంచేసి ఎన్నో నాటకాలలో పాత్రధారిగా చేసి ఆంధ్రప్రదేశ్ అంతటా ప్రదర్శనలిచ్చి కళాభిమానుల ప్రశంసలు, బహుమతులు అందుకుని ఈనాటికి ఏ సభలో ఉపన్యసించినా నా కన్నతల్లి నాటకరంగం అని గర్వంగా చెప్పుకునే శ్రీ అక్కినేని నాగేశ్వరరావు సినిమారంగంలో నాటకరంగానికి సంబంధించిన మకుటంలేని మహారాజులు.

కాలేజీలో చదివే రోజుల్లో ఇంగ్లీషు నాటకాలలో పాత్రధారణ చేసి 'వరూధిని' సినిమాలో హీరోగా రంగప్రవేశం చేసి తర్వాత తెలుగు, తమిళ సినిమాలలో క్యారెక్టరు ఆర్టిస్టుగా మన్ననలందుకుని 'నర్తనశాల'లో తన నటనకు నవరస నటుడిగా జకార్తాలో పురస్కారం అందుకుని తెలుగు సినిమా నటనకు అంతర్జాతీయ ఖ్యాతి కలిగించిన మహానటుడు శ్రీ. ఎస్.వి రంగారావు. సినిమాలలో బిజీగా ఉన్న సమయంలో కూడా 'భూకైలాస్' 'పంజరంలో పక్షులు' మొదలైన నాటకాలను ప్రదర్శించడమేగాకుండా ఏ మాత్రం సమయం చిక్కినా చిన్నా-పెద్ద తారతమ్యం లేకుండా అన్ని నాటక ప్రదర్శనలకు హాజరై సొంతం ప్రదర్శనలు తిలకించి అందులో నటించిన కళాకారులను అభినందించే సంస్కారం కలిగిన మంచి మనిషి-

తెలుగు సినిమా హాస్య నటనకు మొట్టమొదటగా 'పద్మశ్రీ' గౌరవం దక్కించిన శ్రీరేలంగి వెంకట్రామయ్య యంగ్ మెన్స్ హ్యాపీ క్లబ్‌ప్రదర్శించిన నాటకాలలో నటించి, సినిమా రంగ ప్రవేశం చేసి తెలుగు హాస్యాన్ని ఎవరెస్ట్ శిఖరం అధిష్ఠింప చేసిన మరపురాని నటుడు-

నెల్లూరు జిల్లాలో జన్మించి వెంకటగిరి నాటక సమాజం ద్వారా రచయితగా, నటునిగా, నాటకరంగంలో విజయవిహారంచేసి 'దీక్ష' సినిమాద్వారా గీతరచయితగా పరిచయం అయి తర్వాత ఎన్నో సినిమాలకు కథలు, మాటలు సమకూర్చడమే గాకుండా కొన్ని సినిమాలలో పాత్రధారణకూడా చేసి 'వాగ్దానం' అనే సినిమాకు నిర్మాతగా, దర్శకునిగా మారి తెలుగు సినిమాలో తన ప్రతిభను ప్రదర్శించారు ఆచార్య ఆత్రేయ.

సాంఘిక నాటకం అనగానే ఆనాడు, నేడు కూడా గుర్తుకువచ్చే పాలకొల్లు పట్టణంనుండి 'కులంలేని పిల్ల', 'పల్లె పడుచు', 'అన్నా చెల్లెలు' నాటకాలను వ్రాసి దర్శకత్వం వహించడమేగాకుండా ముఖ్యపాత్రలు పోషించి ఆంధ్రదేశంలోను, ఆంధ్రనాటక కళా పరిషత్తు పోటీలలోను పాల్గొని ఎన్నో బహుమతులందుకున్న శ్రీ పినిశెట్టి శ్రీరామమూర్తి 'రాజు-పేద' సినిమా ద్వారా రంగప్రవేశంచేసి రచయితగా రాణించారు. 'చిలక-గోరింక' లాంటి కొన్ని సినిమాలలో నటించారు. దర్శకునిగా 'నిత్య కళ్యాణం - పచ్చతోరణం' సినిమాద్వారా హీరో రామకృష్ణ (భీమవరం)ను నాటకరంగంనుండి సినిమా రంగానికి తీసుకువచ్చారు.

అంతకుముందే తన నాటకసంస్థలో నటించే చలం, కోళ్ల సత్యం మొదలైన ఎందరో రంగస్థల నటులను సినిమారంగానికి తీసుకువచ్చారు. వీరి కుమారులే ఈనాటి మేటి దర్శకుడు రవిరాజా పినిశెట్టి - కెమెరా మన్ రాము పినిశెట్టి - 'పేదపిల్ల' నాటకంద్వారా వేల ప్రదర్శనలిచ్చిన శ్రీ మల్లాది సత్యనారాయణ పాలకొల్లుకు చెందిన సినిమా నటులే.

కొత్తవారితోను, రంగస్థల నటులతోను సినిమా నిర్మించాలనే ఆలోచన ప్రప్రథమంగా డా॥ గరికిపాటి రాజారావుగారికి రావడం... 'పుట్టిల్లు' సినిమా ప్రారంభించి హీరోయిన్‌గా జమునను రంగప్రవేశం చేయించడమేగాకుండా రంగస్థల ప్రముఖులయిన శ్రీయుతులు అల్లురామలింగయ్య, మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి,

రామకోటి, నాజరు, కాకరాల, వల్లం నరసింహారావు మొదలైనవారిని తెచ్చారు. తర్వాతకాలంలో నవీనలక్ష్మి, బీరం మస్తాన్‌రావులు రంగప్రవేశం చేయడానికి కారకులయ్యారు.

శ్రీ ఆదుర్తి సుబ్బారావుగారు 'తేనె మనసులు' ద్వారా కృష్ణను హీరోగానే గాకుండా జి.ఎస్.ఆర్.మూర్తి, కోనేశ్వర శాస్త్రి, చలపతిరావు, పి వెంకటేశ్వరరావు, వాణిబాల పుష్పకుమారి తదనంతరం 'సుడిగుండాలు' సినిమా ద్వారా నాటక రచయిత శ్రీ ఎన్.ఆర్. నంది, 'మరో ప్రపంచం' ద్వారా శ్రీ మోదుకూరి జాన్సన్, 'ఆత్మ గౌరవం' ద్వారా శ్రీ గొల్లపూడి మారుతీరావులను సినిమారంగానికి పరిచయం చేసారు. బహుశా ఎక్కువమంది రంగస్థల ప్రముఖులను సినిమారంగానికి పరిచయం చేసిన ఘనత ఒక్క 'ఆదుర్తి'కి మాత్రమే దక్కుతుంది.

'స్వప్న' సినిమా ద్వారా శ్రీ దాసరి నారాయణరావు శ్రీ చాట్ల శ్రీరాములు, రాజా లాంటి రంగస్థల నటులకు అవకాశం కల్పించడమేగాకుండా అంతకుముందే నిర్మించిన 'స్వర్గం-నరకం' ద్వారా మోహన్‌బాబు, ఈశ్వరరావు, అన్నపూర్ణలాంటి నటులను పరిచయం చేసారు. చాటపర్రులో ఉండగానే 'రాళ్ల రత్నాలు' నాటకంలో హీరోగా నటించి, వ్యాపారరీత్యా విజయవాడచేరి, తర్వాత 'మరో మొహంజొదారో' మొదలైన అనేక నాటకాలలో నటించి సినిమారంగంలో అజాత శత్రువుగా పేరుపొందిన ఈనాటి ఎఫ్.డి.సి. ఛైర్మన్ శ్రీ మురళీమోహన్ పశ్చిమగోదావరిజిల్లా రంగస్థలంనుండి వచ్చిననటుడే. ఈనాటికి నాటకరంగానికి తన పూర్తి సహకారం అందించడం ఆయన సంస్కారానికి నిదర్శనం.

శ్రీకాకుళంలో నటరాజ కళా సమితిని స్థాపించి ఎన్నో నాటకాలను ప్రదర్శించడమే గాకుండా గురజాడ రచించిన 'కన్యా శుల్కం' నాటకం 100 ప్రదర్శనలకు పైగా ఇచ్చి, ఈనాటికీ ప్రదర్శిస్తూ సినిమారంగంకంటే నాటకరంగానికే ప్రథమ ప్రాధాన్యతనిచ్చి ఎమ్.ఎల్.ఎ. సినిమా ద్వారా హీరోగా సినిమారంగ ప్రవేశంచేసిన శ్రీ జె.వి. రమణమూర్తి, 'శంకరాభరణం' సినిమాలో శంకరశాస్త్రిగా సంచలనం కలిగించిన శ్రీ జె.వి. సోమయాజులు నాటకరంగానికి గర్వకారకులు. విజయనగరం నుండి శ్రీ రావికొండలరావు శ్రీమతి రాధాకుమారి, శ్రీ పి.జె.శర్మ, శ్రీ గరిమెళ్ళ రామమూర్తి ఈనాటికీ నాటకరంగంపట్ల అభిమానం చూపే సినిమా నటులే. అలాగే అందరికీ ఆత్మీయుడైన మరో మంచినటుడు శ్రీ శరత్‌బాబు కూడా రంగస్థలం నుంచి వచ్చిన వారే.

■ కొత్తవారితోను, రంగస్థల నటులతోను సినిమా నిర్మించాలనే ఆలోచన ప్రప్రథమంగా డా॥ గరికిపాటి రాజారావుగారికి రావడం... 'పుట్టిల్లు' సినిమా ప్రారంభించి హీరోయిన్‌గా జమునను రంగప్రవేశం చేయించడమేగాకుండా రంగస్థల ప్రముఖులయిన శ్రీయుతులు అల్లురామలింగయ్య, మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి, రామకోటి, నాజరు, కాకరాల, వల్లం నరసింహారావు,తర్వాతకాలంలో బీరం మస్తాన్‌రావులు రంగప్రవేశం చేయడానికి కారకులయ్యారు.

రసన సమాఖ్యద్వారా ఆంధ్ర నాటకరంగంలో ఉత్తుంగ తరంగంగా ప్రవేశించి నాటకరంగంలో సంచలనం కలిగించి ఎందరో శిష్యులను ఏకలవ్య శిష్యులను తన నటన ద్వారా నాటక రంగానికి ప్రసాదించిన శ్రీ కె. వెంకటేశ్వరరావు 'ఇద్దరు మిత్రులు' 'వాగ్దానం' సినిమాలలో నటించినా సినిమారంగంలో సిపాయిగా బ్రతకడం కంటే నాటకరంగంలో మహారాజుగా బ్రతకడమే మంచిదనుకున్నారేమో తిరిగి, నాటకరంగ ప్రవేశంచేసి ఆంధ్ర యూనివర్శిటీ స్టేజి డైరెక్టరుగా నియమితులై ఎందరో నటులను తయారుచేశారు. అలా తయారై సినిమారంగానికి వచ్చినవారే నట రచయిత గణేష్‌పాత్రో, వంకాయల సత్యనారాయణమూర్తి, మిశ్రో, కృష్ణ చైతన్య మున్నగువారు. ఈ నటరాజు శిక్షణలోనే మంచినటుడిగా తయారై 'దొంగ వీరుడు' నాటకంలో నాగబసవయ్యగా నటించి నాటకరంగంలో తళుకులీన మెరిసి సినిమారంగంలో ప్రవేశించి ఎంతోకాలం తన హాస్య నటనతో ప్రేక్షకులకు గిలిగింతలు పెట్టి తన ప్రతి పుట్టినరోజున రంగస్థల ప్రదర్శనలను ప్రోత్సహించిన రాజబాబు.

మాజీమంత్రి శ్రీ దాడి వీరభద్రరావు రచించిన 'పలుకే బంగారం' నాటకంలో నిర్మాతగా మరెవరూ మరువలేనంతటి నటనను ప్రదర్శించి శ్రీ రావుగోపాలరావు ప్రోత్సాహంతో సినీరంగ ప్రవేశం చేసి ఎన్నో సినిమాలలో నటించి 'బట్టల సత్తిగాడు'గా ప్రేక్షకుల మనస్సులో స్థిర నివాసం సంపాదించుకున్న మల్లికార్జునరావు రంగస్థల నటుడే.

కళాప్రపూర్ణ బళ్లారి రాఘవ కళా సమితిని కాకినాడలో ప్రారంభించి 'ఇన్‌స్పెక్టర్ జనరల్' మొదలగు ఎన్నో నాటకాలను ప్రదర్శించి నటుడిగా సినిమారంగ ప్రవేశంచేసి, 'శంకరాభరణం' నిర్మాతగా తెలుగు సినిమా రంగానికి అంతర్జాతీయ ఖ్యాతిని తీసుకువచ్చిన శ్రీ ఏడిద నాగేశ్వరరావు, హీరో హరనాథ్, కె.కె. శర్మ, క్రీస్తు, సాయిబాబా, ప్రకాశం పాత్రలకు ప్రాణప్రతిష్ఠగావించిన విజయచందర్ కాకినాడకు చెందిన రంగస్థల నటులే. ఎన్నో నాటకాలలో నటించి వక్తగా, నటునిగా, దర్శకునిగా పేరుగాంచి శ్రీ భమిడిపాటివారి 'కీర్తి శేషులు' నాటకంలో 'మురారి' పాత్రను నభూతో నభవిష్యతి అనే విధంగా నటించి శ్రీ రామినీడు ద్వారా దర్శకత్వశాఖలో ప్రవేశించి శ్రీ వి.ఎన్.రెడ్డిగారి ప్రోత్సాహంతో నటుడిగా రూపాంతరంచెంది విభిన్నపాత్రలకు ప్రాణంపోసిన శ్రీ రావు గోపాలరావు కాకినాడకు చెందిన రంగస్థలనటుడు.

సాంఘిక చిత్రాల ప్రారంభదశలోనే అనన్య సామాన్యమైన నటనను ప్రదర్శించిన శ్రీయుతులు విన్నకోట రామన్న పంతులు, రామచంద్ర కాశ్యప, కె.వి.ఎస్.శర్మ, పుండరీకాక్షయ్య, నిర్మల, సావిత్రి... తర్వాత దశలో మంచి నటుడిగా పేరుగాంచిన పొట్టిప్రసాద్ విజయవాడకు చెందిన రంగస్థల ప్రముఖులుకావడం విశేషం. తర్వాత తరంలో 'ఏక్‌దిన్‌కా సుల్తాన్' నాటకరచనతో రంగప్రవేశం గావించిన జంధ్యాల ఎన్నో నాటకాలు వ్రాసి ప్రదర్శించి సినిమారంగప్రవేశం రచయితగా చేసినా దర్శకత్వ బాధ్యతలు చేపట్టి ఆరోగ్యవంతమైన హాస్య చిత్రాలను నిర్మించడమేగాకుండా సుత్తిజంటగా ఖ్యాతిగాంచిన వేలు, వీరభద్రరావు ప్రదీప్, విన్నకోట విజయరాం, యం.సి.దాస్, నరసింగరావులాంటి ఎందరో రంగస్థలనటులను సినిమారంగప్రవేశం చేయించారు. తనుతీసే ప్రతి సినిమాలోను రంగస్థల ప్రముఖులకు పెద్దపీఠంవేసే జంధ్యాల ఇటీవల గజల్ శ్రీనివాస్‌ని హీరోగా పరిచయం చేయడమే ఇందుకు నిదర్శనం.

తన గురువు దాసరి తర్వాత 100 సినిమాలు పూర్తి చేయబోతున్న శ్రీ కోడి రామకృష్ణ విద్యార్థిదశలోనే రంగస్థలనటుడిగా

రూపుదిద్దుకుని, తను స్థాపించిన "లలిత కళాంజలి' సంస్థ ద్వారా ఎన్నో నాటకాలు ప్రదర్శించడమే గాకుండా తన సంస్థ తరపున తన జన్మస్థలం అయిన పాలకొల్లులో అఖిల భారత స్థాయిలో నాటకపోటీలను నిర్వహిస్తూ ఎంతోమంది రంగస్థల నటులకు ప్రోత్సాహం అందజేస్తూ ఈనాటికీ నాటకరంగాన్ని మరచిపోని మంచి మనిషి... ఈయనద్వారానే అలనాటి రంగస్థల నటుడు శ్రీ పోకల నరసింహారావు సినిమా నటుడిగా పరిచయం అయ్యారు. పాలకొల్లు రంగస్థలం నుండి సినిమా రంగానికి వచ్చిన ప్రముఖులే రేలంగి నరసింహారావు, సారిక రామచంద్రరావుచంద్రరావు, బందెల ఈశ్వరరావు, రంగస్థలంమీద నటుడిగా రాణించి సినిమా రంగంలోచిత్రకారుడిగా పేరుగాంచిన ఈశ్వర్ - దర్శక, రచయిత శ్రీ ధవళసత్యం. అత్తిలి కాలేజీలో లెక్చరర్‌గా పనిచేస్తూ రంగస్థల నటుడిగా, మిమిక్రీ కళాకారునిగా పేరు తెచ్చుకుని దశాబ్దకాలంగా ఎదురులేని కమెడియన్‌గా ఖ్యాతిగాంచి మరో దశాబ్దంకూడా తన ప్రతిభను ప్రదర్శించగల మరో నటుడిగా, రచయితగా రంగస్థలంలో కృషి చేసి హాస్యనటుడిగా తన ప్రత్యేకత సంతరించుకున్న శ్రీ ఎం.ఎస్. నారాయణ, 'కళ్లు' నాటికలో నటించి అదే 'కళ్లు' సినిమా ద్వారా హీరోగా పరిచయం అయి హీరోగా, కమెడియన్‌గా పేరు తెచ్చుకున్న శ్రీ శివాజీరాజా ప॥గో॥ జిల్లాకు చెందిన రంగస్థల కళాకారులే. రచయితగా, జర్నలిస్టుగానే కాకుండా రంగస్థల నటుడిగా, మిమిక్రీ కళాకారునిగా, అనేక ప్రదర్శనలిచ్చి అన్ని రకాల పాత్రలను అవలీలగా పోషించి ప్రేక్షకుల ప్రశంసలందుకోవడమే గాకుండా అతి తక్కువ సమయంలోనే 'సెంచరీ' పూర్తి చేసిన 'ఎ.వి.యస్' తెనాలి- ఆంధ్రలలిత కళాసమితి నిర్వాహకుడిగా ఎన్నో కళారంగ

గాయకుడిగా-నటుడిగా తన విశ్వరూపం ప్రదర్శిస్తున్న ఎస్.పి బాలసుబ్రహ్మణ్యం, సినిమా రంగంలో విభిన్న పాత్రలు నటించి శెభాష్ అనిపించుకున్న నూతన్‌ప్రసాద్ సినిమా రంగానికి రంగస్థల వరప్రసాదమే.

కార్యక్రమాలను నిర్వహించి ఆంధ్రదేశంలో ఎందరో ఔత్సాహిక నటుల ప్రదర్శనలను తెనాలి పట్టణ ప్రేక్షకులకు పరిచయం చేసిన రంగస్థల పిపాసి.

గుడివాడ పట్టణంలో ఎన్నో నాటకాలను ప్రదర్శించి హీరోగా రంగప్రవేశం చేసి అనేక ఆటుపోట్లకు తట్టుకుని క్యారెక్టర్ నటుడిగా మారి కొన్ని పాత్రలు తను తప్ప మరెవరు చేయలేరు అనుకునేంతగా నటించే శ్రీ కైకాల సత్యనారాయణ రంగస్థల ప్రముఖులే గాకుండా తమకు నట జన్మను ప్రసాదించిన గుడివాడ పట్టణంలో తనపేరున రంగస్థలం నిర్మించిన రంగ రంగస్థల ప్రముఖుడు.

ప్రజా నాట్యమండలిలో తన నటనకు పదును పెట్టుకుని కావలి- కళాపరిషత్తులో 'మంచుతెర' ప్రదర్శించి సినిమా రంగంలో ప్రవేశించి విప్లవ సినిమాలకు .... నర్రా వెంకటేశ్వరరావులాంటి రంగస్థల నటులను, అదృష్టదీపక్‌లాంటి అభ్యుదయ రచయితలను, సినిమా రంగానికి పరిచయం చేసిన రంగస్థల ప్రముఖుడు శ్రీ మాదాల రంగారావు. ప్రజా నాట్యమండలి అందించిన మరో మణిపూస టి. కృష్ణ. నాటకాలలో తన ప్రత్యేకతను నిలుపుకుంటూ నాటక రంగంలో నటులను, రచయితలను పరిచయం చేయడమేగాకుండా 'నేటి భారతం' సినిమాద్వారా సినీ దర్శకునిగా మారి జేజేలు, జండాలు లేకుండా విప్లవ సినిమాలు కూడా తీయవచ్చు. అని నిరూపించడమేగాకుండా యం.వి.ఎస్. హరనాథరావు, వి. కామేశ్వరరావులాంటి రంగస్థల రచయితలను, మరెందరో నటులను సినిమా రంగానికి పరిచయం చేసారు. బ్యాంకులో ఉద్యోగం చేసుకుంటూ ఎన్నో నాటకాలు ప్రదర్శించి టి. కృష్ణ 'ప్రతిఘటన' సినిమాలో చిన్న వేషం వేసినా అందరికంటే ముందు ప్రేక్షకుల గుర్తింపు తెచ్చుకునేలా నటించి తర్వాత ఎన్నో విలక్షణమైన పాత్రలకు ప్రాణం పోస్తున్న శ్రీ కోట శ్రీనివాసరావు అతని సోదరుడు కోట శంకరరావు, నట రచయిత శ్రీ దివాకరబాబు రంగస్థల ప్రముఖులే. ఎ.జి. ఆఫీసులో ఉద్యోగిగా ఉంటూనే ఎన్నో నాటకాలు వ్రాసి ప్రదర్శించిన శ్రీ పరుచూరి వెంకటేశ్వరరావు, లెక్చరర్‌గా ఉద్యోగం చేస్తున్నా నాటకాలు వ్రాసి విద్యార్థులను నటులుగా తీర్చి దిద్దిన శ్రీ పరుచూరి గోపాలకృష్ణ కీర్తిశేషులైన తన తనయుడు రఘుబాబు పేరున రాష్ట్ర రాజధానిలో ప్రతి సంవత్సరం భారీ ఎత్తున పరిషత్తు నిర్వహిస్తూ రఘునాధరెడ్డి, శివపార్వతి మొదలైన అనేకమంది రంగస్థల ప్రముఖులకు సినిమారంగ ప్రవేశం కల్పించడానికి కారణం రంగస్థలం మీద అభిమానమే. నెల్లూరు జిల్లా సినిమా రంగానికి పరిచయం చేసిన రంగస్థల ప్రముఖులే ప్రఖ్యాత విలన్‌గా రాణించిన రాజనాల, సినిమా రంగంలో హాస్యనటుడైనా నాటక రంగంపై సీరియస్ పాత్రలనే నటించిన రమణారెడ్డి - చదువుకునే రోజుల్లోనే రంగస్థల నటుడిగా రాణించి సినిమా రంగంలో గాయకుడిగా తెలుగు సినిమా రంగానికి అంతర్జాతీయ ఖ్యాతి తెచ్చి ఇపుడు గాయకుడిగా-నటుడిగా తన విశ్వరూపం ప్రదర్శిస్తున్న శ్రీ ఎస్.పి బాలసుబ్రహ్మణ్యం. సినిమా రంగంలో విభిన్న పాత్రలు నటించి శెభాష్ అనిపించుకుని దురదృష్టవశాత్తు షూటింగ్‌లో జరిగిన ప్రమాదంలో అంగవైకల్యం కలిగినా గుండెదిటవుతో ఈనాటికి సినిమా నటుడిగా తన ప్రత్యేకతను నిలుపుకుంటూ ఇప్పటికి రంగస్థల ప్రదర్శనలకు తన పూర్తి సహకారం అందిస్తున్న నూతన్‌ప్రసాద్ సినిమా రంగానికి రంగస్థల వరప్రసాదమే.

చదువుకునే రోజుల్లోనేగాకుండా ఉద్యోగం చేసే సమయంలో కూడా నాటకాలు వ్రాసి ప్రదర్శించి సినిమా రచయితగా నటుడిగా రాణిస్తున్న శ్రీగొల్లపూడి మారుతీరావు, నాటకాలు వ్రాసి నటించి సినిమా రంగంలో కూడా తన కత్తికి రెండువైపుల పదునుందని నిరూపించిన విలక్షణ నటుడు శ్రీ తనికెళ్ల భరణి, తెలుగు సినిమా నటనకి అఖిల భారత స్థాయిలో గౌరవం తెచ్చిన నటుడు, రచయిత శ్రీ పి.ఎల్. నారాయణ, నాటకాలలోను, సినిమాలలోను తను నమ్మిన సిద్ధాంతాలను త్రికరణ శుద్ధిగా ప్రదర్శించే సంజీవి, నాటక రంగంలో నటుడిగాను, రచయితగాను పేరు తెచ్చుకుని సినిమా రంగంలో తన పెన్నుని భద్రంగా భద్రపరచి నటుడిగా కొనసాగుతున్న రాళ్లపల్లి, ఎందరో నటీనటులకు తమ ఇనిస్టిట్యూట్ ద్వారా సినిమా నటులుగా జన్మ ప్రసాదిస్తున్న శ్రీ దేవదాస్ కనకాల, శ్రీమతి లక్ష్మి కనకాల... సినిమా నటుడయినా నాటకాలంటేనే ప్రాణంపెట్టే భాను ప్రకాష్ ఇలా ఎందరో.. మరెందరో సినీ రంగానికి నాటక రంగం ప్రసాదించిన మణి రత్నాలను చూచి నాటక రంగం గర్వపడుతోంది.

(నాకున్న అతి కొద్ది పరిజ్ఞానంతో వ్రాసిన ఈ వ్యాసంలో ఎందరో రంగస్థల మహానటులను మరచివుంటే మన్నించమని కోరుకుంటూ...)

నాటి ఆప్యాయతలు పోయాయి ఆదరణలూ కరువయ్యాయి - జయంతి

"సుమారు 20 ఏళ్లు వెండి తెరపై కథానాయికగా వెలిగాను. లక్ష్మి, పార్వతి మొదలైన దేవతలు రాజకుమారి, గంధర్వకన్య నుంచి మధ్య తరగతి ఇల్లాలు వరకు ఎన్నో... ఎన్నెన్నో పాత్రలు ధరించాను. తెలుగు, కన్నడం, తమిళం, మలయాళం, హిందీ మొదలైన ఆరు భాషల చిత్రాల్లో నటించాను. లెక్క వేసుకుంటే 500 కావొచ్చు. మొత్తం మీద సినిమా రంగంలో నా పాత్ర, జీవితం నాకు ఎంతో తృప్తినిచ్చాయి- అంటారు జయంతి. దాదాపు 40 ఏళ్ళ నట జీవితాన్ని సింహావలోకనం చేసుకొన్న జయంతి ముఖంపై చిరునవ్వు, తృప్తి తొణికిసలాడాయి. ఆమె

ఘట్టమరాజు

నేటి కర్నాటకలోని బళ్ళారిలో పుట్టి పెరిగిన కమల కుమారి బాల్యం కొంత చిత్తూరు జిల్లాలోని కాళహస్తిలో కూడా గడిచింది. బడి పిల్లలతో కలిసి



మద్రాసుకు విహారయాత్ర వెళ్లినప్పుడు నాటికే సూపర్‌స్టార్‌గా విరాజిల్లుతున్న ఎన్.టి. రామారావుగారిని చూడటం తటస్థించింది. ఆ మహానటుడు పిల్లలందరికీ 'చల్లని మజ్జిగ ఇచ్చి, వాళ్ళతో కాస్సేపు ముచ్చటించారు. తర్వాత బొద్దుగా, ముద్దుగా కనపడుతున్న కమలకుమారిని దగ్గరకు తీసుకొని 'నాతో హీరోయిన్‌గా వేస్తావా సినిమాల్లో?' అని యథాలాపంగా అన్నారు. పన్నెండేళ్ల పాప - కమలకుమారి- బుగ్గలు ఎరుపెక్కాయి. ఆ అమ్మాయి సిగ్గుతో ముఖం కప్పుకొందే తప్ప 'ఆ' అనలేదు. 'ఊ' అనలేదు. మహానటుడు ఎన్టీ రామారావు ప్రశ్నకు కమలకుమారి బదులివ్వాలని భగవంతుడు రాసిపెట్టాడేమో! ఆమె తల్లిదండ్రులు కాళహస్తి నుంచి మద్రాసుకు మకాం మార్చారు.

మద్రాసులో బడికి వెళ్తూ కమలకుమారి నాటి ప్రముఖ నర్తకి, నాట్య విదుషీ చంద్రకళ వద్ద నాట్యం నేర్చుకోసాగింది. రెండు, మూడేళ్లు ఆమె వద్ద నృత్యం అభ్యసించిన తర్వాత ఓ కన్నడ సినిమా షూటింగ్ చూడటానికి తోటి డ్యాన్స్ స్కూలు విద్యార్థినులతోపాటు వెళ్లింది. ప్రముఖ కన్నడ చలనచిత్ర దర్శకుడు వై.ఆర్. స్వామి కమల కుమారి రూపు రేఖల్ని చూసి 'జేనుగూడు' అనే సినిమాలోని ముగ్గురు నాయికల్లో ఒకరిగా ఎంపిక చేశారు. కమలకుమారి అన్నపేరు లోగడ చాలామందికి అచ్చి రాలేదని ఆమె జయంతిగా మారారు. అంతే జయంతి తర్వాత ముందుకు... మునుముందుకు సాగిపోయింది.

జయంతి తెలుగు చిత్ర రంగం ప్రవేశం సూపర్‌హిట్ అయిన 'జగదేకవీరుని కథ'-లో గంధర్వకన్య పాత్ర ధరించడంతో మొదలయింది. తర్వాత ఆమె ఒక్క అక్కినేని నాగేశ్వరరావు తప్ప మిగతా అందరు హీరోల సరసన నటించారు. కాలేజి విద్యార్థిని నుంచి కన్నీళ్లు తెప్పించే... విషాదాంత హీరోయిన్ వరకు వివిధ పాత్రలు ధరించారు. పాత్ర పెద్దదయినా, చిన్నదయినా... తనదంటూ ఓ విశిష్ట ముద్రను వేశారు. కొండవీటి సింహం, కులగౌరవం, జస్టిస్ చౌదరి మొదలైన చిత్రాల్లో జయంతి నటన మరపురానిది. చిలిపితనం, గాంభీర్యం, హుందా, ఠీవి... అన్ని రకాల హావభావాలు అద్వితీయంగా ప్రకటించగల జయంతి తెలుగు చక్కగా మాట్లాడుతుంది. ఆమె మాతృభాష తెలుగే. ఇంట్లో తెలుగే మాట్లాడతారు. కన్నడం కూడా చాలా చక్కగా మాట్లాడతారు. ఆమె అసలైన సిసలైన కన్నడ నటి అని కన్నడ ప్రేక్షకులు భావిస్తారు. తమిళం, మళయాళం కూడా మాట్లాడతారు. కన్నడంలో మేటి తారగా వెలిగారు. నేటికీ కన్నడ చిత్ర రంగంలో జయంతి స్థానం ఉన్నతమే.

జయంతి గత స్మృతుల మధుర ప్రపంచంలోకి వెళ్లిపోయి నాటి సినిమా యూనిట్ ఓ వ్యాపార విభాగంగా కాకుండా ఓ యింటి వాతావరణాన్ని, జ్ఞప్తికి తెచ్చేది అంటారు ఆర్ద్రంగా. జగదేకవీరుని కథ'లో సరోవరంలో స్నానం చేసే దృశ్యం చిత్రీకరించేటప్పుడు జయంతికి 103 డిగ్రీల జ్వరం. దర్శకులు కె.వి. రెడ్డిగారు ఇద్దరు డాక్టరులను, ఓ నర్సును పిలిపించి ప్రతి అరగంటకు ఆమెను పరీక్షింపచేస్తూ, సరోవరంలో వేడి నీళ్లను పోయిస్తూ, నీళ్లు చల్లబడితే, పైకి తోడించి మళ్లీ వేడి నీళ్లు పోయించి, తాను నీటి వేడిని చూస్తూ, ఆ షాట్‌ను ముగించారు. అలా నటీనటుల్ని కన్నబిడ్డలుగా చూసుకొనేవారు ఆనాటి పెద్దలు అంటారు కృతజ్ఞతా భావంతో.

సాటి నటీనటులతో, దర్శక నిర్మాతలతో ఎంతో మంచి సంబంధాలు వుండేవన్నారు. ఎవరింట్లో పెళ్లి పేరంటాలు జరిగినా, మిగతావారు బాగా అలంకరించుకొని, కార్యక్రమం ప్రారంభం నుంచి చివరిదాకా వుండి తమ వంతు బాధ్యతను నిర్వహించేవారన్నారు. కాలక్రమంలో ఆ ఆప్యాయత, ఆదరణలు అదృశ్యమయ్యాయన్నారు.

మహానటి సావిత్రి ఇంట్లో దసరా సందర్భంగా బొమ్మల కొలువుకు వెళ్లడం నిజంగా పండగే అన్నారు. యస్వీరంగారావుగారు నాలుగైదు వాక్యాల్లో చెప్పే భావాన్ని ఒక్క చెయ్యి వూపుతో కాని, ఓ మాటతోకాని ప్రదర్శిస్తారు. తానూ ఓసారి ఆయన ఎదురుగా నటిస్తూ ఆయన చేసే ఎక్స్‌ప్రెషన్ తానూ చేస్తే, ఆయన అది నా స్టైల్ అని అభ్యంతరం చెప్పారు. కాని తాను ఆ సందర్భంలో ఆ ఎక్స్‌ప్రెషనే సబబని తాను వాదించి నెగ్గాననీ, యస్వీఆర్ హుందాగా నవ్వి, నావీపు తట్టారని జయంతి ఎంతోమురిపెంగా చెప్పారు. కన్నడం , తమిళం, హిందీ భాషల్లో నిర్మింపబడి, ఇటీవలే విడుదలయిన 'మిస్టర్ కోకిల' బాగా నడుస్తూందని చెప్పారు. 'యాంటీ కేరక్టర్'- పాత్ర నాకెప్పుడూ ఓ సవాలుగా వుంటుంది. నా ప్రతిభా సామర్థ్యాల్ని నిరూపించుకొనేందుకు మంచి అవకాశం అంటారామె.

గత పార్లమెంట్ ఎన్నికల్లో లోకశక్తి తరపున చిక్‌బళ్లాపురం (కోలారు జిల్లా, కర్నాటక) నియోజకవర్గంలో హేమాహేమీలతో పోటీ చేయడం, తనకొక కొత్త ప్రపంచపు తలుపులు తెరవడంగా భావిస్తున్నానని అన్నారు. ■

విజయ 'క్రాంతి'




ప్రతిభ, అదృష్టం కలిస్తే ఆ తారకు తిరుగుండదు అనడానికి నిదర్శనం విజయశాంతి. రెండు దశాబ్దాల క్రితం ప్రారంభమైన ఆమె చిత్ర జీవితం అనేక మలుపులు తిరిగి నేడు ఒక విశిష్ట కథానాయికగా నిలబెట్టిందని చెప్పవచ్చు.

తెలుగు సినిమాలో విజయశాంతిది ఒక విభిన్నమైన శైలి. గ్లామర్ పాత్రలతో పాటు, బరువైన పాత్రలను పోషించడంలో అందెవేసిన చేయి. ఏ పాత్ర పోషించినా ఆ పాత్రలో ఒదిగిపోయే నటి. 'పెళ్లి చూపులు' చిత్రంలో అమాయకమైన గ్రామీణ యువతి పాత్ర పోషించిన ఆమే 'కర్తవ్యం', 'సూర్య'లాంటి చిత్రాలలో కరకు గుండెగల పోలీసు పాత్రలను సునాయాసంగా పోషించి జనాన్ని విశేషంగా మెప్పించింది.

టి. కృష్ణ దర్శకత్వంలో వచ్చిన 'నేటి భారతం, 'రేపటి పౌరులు', 'దేవాలయం', 'ప్రతిఘటన' లాంటి చిత్రాలలో ఆమె పోషించిన పాత్రలు ఆమెకు మంచి పేరును తీసుకొచ్చాయి. 'అరుణ కిరణం' చిత్రంలో వెన్నెముక లేని భర్తను ఎదిరించి నిలిచిన ధీరవనితగా ఆమె నటన ప్రశంసనీయం. 'ఒసే రాములమ్మ' చిత్రం విజయశాంతి నటనకు కలికితురాయి. 'ఛాలెంజ్', 'శ్రావణ సంధ్య', 'జమదగ్ని', 'కుంతిపుత్రుడు', 'జానకి రాముడు' లాంటి చిత్రాలలో గ్లామర్ డాల్‌గా నర్తించిన విజయశాంతి హీరోల షాడోగానే ఉండిపోయింది. అయితే ఆ తర్వాత ఆమె తన పంథాను మార్చుకుంది. హీరోకు అంతగా ప్రాధాన్యత లేని కథల్ని నాయిక ప్రాధాన్యతను పెంచే పాత్రల్ని ఎంపిక చేసుకోవడం ప్రారంభించింది విజయశాంతి. ఈ పోటీ రంగంలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవడానికి అహర్నిశలు ప్రయత్నిస్తున్నా - ఆమె కొంత వరకే తను అనుకొన్నది సాధించగలిగింది.

-శైలి


The One Stop
Location
for
Film Shooting
Located at Kompally, 11kms from Secunderabad on the Nagpur Highway. Dhola-ri-Dhani an ideal place for shooting in a cost effective way. No hassles of erecting sets etc. Enjoy the Rajasthani ambience in Hyderabad. Rajasthani folk artistes are also available. A perfect setting for a good film Many super hit films like Ooyala, Kanyadanam, Suryavamsham, Ulta Pulta, Chandralekha, Sivayya etc., have been shot here.
No wonder then that this place is being visited by many people and is also a major locale for film shooting.
Dhola-ri-Dhani
Ethnic Rajasthani Village,
Kompally Village, Medchal Road,
Secunderabad, Andhra Pradesh, India.
Ph.: 040-7866019, 7866020, City Office. Ph.: 040-845453
Fax.: 040-867305
CENTUM

భారత చలనచిత్ర రథసారథి, అభినవ సవ్యసాచి,
దర్శక బ్రహ్మ శ్రీ.శ్రీ. దాసరి నారాయణరావుగారు



నాటక రంగంపై 300 ప్రదర్శనలతో పాటు 17 నాటికల రచయితగా
ఆంధ్రనాటక రంగానికి అనుపమానమైన సేవ.
1972లో సినీప్రపంచ ప్రవేశం. నిరంతర కృషికి, సృజనాత్మకత జోడించి
తెలుగు, తమిళ్, కన్నడ, హిందీ భాషలలో 132 చిత్రాలకు దర్శకత్వం వహించి
"వరల్డ్ గిన్నిస్ బుక్"లో స్థానం సంపాదించిన ప్రప్రథమ భారత దర్శకునిగా
తెలుగు వారికి గర్వకారణం, భారత చలనచిత్రసీమకు మకుటమైన
నిత్యప్రకాశిత భాస్కరుడు.

అవార్డులకే రివార్డుగా నిల్చిన దర్శకరత్న

1974 —వెండినంది —తాతమనవడు
1976 —బంగారునంది —స్వర్గం— నరకం
1982 —బంగారునంది —మేఘసందేశం
1986 —డాక్టరేట్ —కళాప్రపూర్ణ
1991 —రఘుపతి వెంకయ్య అవార్డు —ఆం.ప్ర. ప్రభుత్వం
1992 —బెస్ట్ యాక్టరు —నందిఅవార్డు —మామగారు
1994 —బంగారు నంది —నాన్నగారు
1976 —1984 దక్షిణ భారత దర్శకుల సంఘం —ప్రెసిడెంట్

దక్షిణ భారత సినీ కార్మికుల సంఘానికి
అధ్యక్షుని హోదాలో నిరంతర సేవా తత్పరత

దక్షిణ భారత సినిమా వాణిజ్య సంఘానికి అధ్యక్షునిగా సినీ పరిశ్రమ పలు సమస్యల పరిష్కారకర్త.

చిత్రసీమకే కాక ఒక జర్నలిస్టుగా సాంఘిక అరాచకత్వంపై తన కలం ద్వారా నిరంతర పోరాటం సాగిస్తున్న ధీరుడు.

పలు విద్యాసంస్థలకు (ఆంధ్ర, ఉస్మానియా, మద్రాసు, కేరళ విశ్వవిద్యాలయాలకు) భూరి విరాళాలద్వారా విద్యకు సముచిత స్థానం కల్పించి, స్త్రీ విద్యకై తన స్వస్థలమైన పాలకొల్లులో దాసరి నారాయణ మహిళా కళాశాల స్థాపన. చెన్నైలో పేద విద్యార్థులకై "పద్మ విద్యాలయ" స్థాపన. ఆపన్నుల పాలిట ఆపద్బాంధవునిగా, తానే ఒక మహాసంస్థగా నిరంతరకృషికి రూపంగా కారుచీకటుల ఛేదించి ఆర్తులకు వెలుగు చూపుతున్న

దర్శకబ్రహ్మ శ్రీ.శ్రీ. దాసరినారాయణరావు.